నవనాథ చరిత్ర

కావ్యానుశీలనము



డాక్టర్ కె. ఓబిరెడ్డి

నవనాథ చరిత్ర—కావ్యానుశీలనము



డాక్టర్ కె. ఓబిరెడ్డి

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం
పిహెచ్.డి. పట్టా పొందిన సిద్ధాంత వ్యాసం

ప్రతులు: 1000
ప్రథమ ముద్రణ: 1991

వెల : 65-00

ప్రతులకు :
శ్రీమతి కె. వరలక్ష్మి
షిరిడిసాయి ప్రచురణలు
17/370 D 4.2
శ్రీసాయినాథ నిలయం,
నీరుగంటి వీధి, పాతవూరు
అనంతపురం - 515001.

ముద్రణ:
శారదా ప్రింటింగ్ ప్రెస్,
కమలానగర్, 14-295,
అనంతపురం.

" THIS BOOK IS PUBLISHED WITH THE FINANCIAL ASSISTANCE OF TIRUMALA TIRUPATI DEVASTHANAMS UNDER THEIR SCHEME AID TO PUBLISH RELIGIOUS BOOKS "



ఈ గ్రంథం శ్రీ తిరుమల-తిరుపతి దేవస్థానం వారి
ఆర్థిక సహాయంతో ముద్రితం.

ఆచార్య తుమ్మపూడి కోటీశ్వరరావు
ప్రాచార్య - కళాపీఠం ; డీన్ - ఆర్ట్స్ ఫ్యాకల్టీ
ఆంధ్రభారతి విభాగం ; శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం
అనంతపురం - 515 003.

నవనాథ చరిత్ర - ఒక పరిశీలన

ఆంధ్రభారతికి శిష్యుడు, ప్రస్తుతం ఆ శాఖలో ఉపాధ్యాయుడు అయిన డా॥ ఓబిరెడ్డి ప్రస్తుత గ్రంథకర్త.

తెలుగు ఎం.ఏ లో ఉత్తీర్ణత పొంది తరువాత పరిశోధన చేయడమన్నది పరిపాటైన విషయమే. కొత్తేమీ కాదు. వింత అంతకన్నా కాదు. కానీ శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయములో ఉపాధ్యాయేతర లేదా అనుపాధ్యాయ (Non - Teaching) వృత్తిలో ఉంటూ పరిశోధనా వ్యాసంగాన్ని అవిరామంతంగా కొనసాగించడం అద్భుత విషయం కాకపోయినా ప్రశంసించతగ్గ విషయం మాత్రం కాకపోదు. అందునా ఈ పద్ధతిగా పరిశోధన చేయడం చాలా ప్రశస్తమైన విషయం.

కావ్యానుశీలనంలో అనేక మార్గాలు ఉన్నాయి. భక్తి, మత, సాంఘిక, సాంస్కృతిక అలంకారికాది అధ్యయనాలనేకం నేడు విమర్శ క్షేత్రంలో చూస్తున్న మల్లెపొదలు. ఈ దృష్టులన్ని ఈ గ్రంథ రచనలో ప్రాధాన్యం వహించడం చాలా విశేషమైన అంశం. గ్రంథంలో మొదటి 90 పుటలు నాథ సంప్రదాయాన్ని గురించి కూలంకుషంగా చేసిన వివేచన. ఈ సంప్రదాయాన్ని గురించి తెలుగులో మనకు తెలిసినంతవరకు ఈ పీఠికా కర్త వ్రాసిన నవనాథ చరిత్ర పీఠిక. ప్రథమమైన విమర్శ (తెలుగు అకాడమీ ప్రచురణ.) ఆ రోజులలోనే ఓబిరెడ్డి కూడా ఈ పరిశోధన మొదలు పెట్టాడు, కొంతకు కొంత స్ఫూర్తిని పొందినట్లు అతడే గ్రంథంలో సాక్ష్యం చెబుతున్నాడు. తరువాత నవనాథ చరిత్రంపై ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తి గారు వ్రాసిన పరిశోధనా గ్రంథం 'నాథయోగి మత వేదన.' ఈ సంప్రదాయాన్ని గూర్చి వివేచించిన తెలుగు గ్రంథాలు ఈ మూడు.

డా॥ ఓబిరెడ్డి చేసిన విమర్శ అతడు పరిశీలించిన గ్రంథ సంపుటి పరిశీలనంలోని సూక్ష్మత ఆధునిక పాఠకునకు ఆశ్చర్యం కలుగక మానదు. సాంస్కృతిక అధ్యయనానికి ఈ గ్రంథం, మంచి ఉదాహరణ.

యోగి సంప్రదాయం, ఆచార్య సంప్రదాయం రెండు భిన్న ధృవాలు. మొదటిది సంచార సంప్రదాయాలు వీళ్ళకు పీఠాలుండవు. అద్భుత యోగశక్తులు కలిగి విశ్వమంతా తమదిగా భావించి సంచారం చేస్తూ ప్రజాసంరక్షణ బాధ్యతగా దేశమంతా తిరిగే సన్యాసులు దేశ ద్రిమ్మరులు. వీరికి వర్ణ వ్యవస్థతో సంబంధం లేదు. శిష్య సంచారముండదు. ఒక పీఠాన్ని పెట్టి ఒక మతాన్నో, సిద్ధాంతాన్నో ప్రచారం చెయ్యడం వీరిపనికాదు. వీరికి పుస్తకం ప్రమాణం కాదు. అందుచేత వీరు సంచార యోగులు బాల యోగులు. వీరు సిద్ధుల కోవకు చెందినవారు. కనుక వీరి ప్రబోధంలో వ్యవస్థను అధిగమించిన లక్షణముంటుంది. మహిమలు ప్రకటిస్తూ అంతటితో ఆగక మానవజాతిని ఆధ్యాత్మిక మార్గంలోకి ప్రబోధ ప్రచారం లేకుండానే మళ్లించడం వీరి పని. కనుక వీరి చరిత్ర కొక్కిబిక్కిగా ప్రజల నాలుకలపై నిలిచిపోతుందే తప్ప తర్కబద్ధమైన జీవితచరిత్రలుగా రావు.

గౌరన ప్రసిద్ధ పురాణ కథాదులను వదలి అంటే శ్రీనాథాది మార్గాన్ని కాదని నవనాథులను గురించి రాయడం తెలుగు సారస్వతంలో జరిగిన ఒక అపూర్వ సన్నివేశం. గౌరన కావ్యము దానిపై వచ్చిన ఈ అనుశీలనము ఒక ప్రత్యేక జాతికి చెందినవి. కనుకనే గౌరన ఈ కథలు శ్రీగిరి కవి నుండి స్వీకరించినా కథల్లో ఒక ప్రాచీనవాసన (Primitive element) ఒక జానపద కథాతత్త్వం, ఒక అద్భుతాంశం సమ్మిశ్రితమై ఉన్నాయి. అంటే కథలో ఒక పౌరాణిక లక్షణం (Mythological element) తో కూడుకొని ఉంటుంది. ఈ కథలను వ్యాఖ్యానించడానికి హేతువాదం పనికిరాదు. ఆలంకారిక విమర్శ అంతకంటే పనికిరాదు. ఆధునిక నృశాస్త్ర, మనస్తత్వ శాస్త్ర పరిశోధన ఫలదృష్ట్యా వీటిని వివేచించాలి. ఉదాహరణంగా ఈ గ్రంథంలో 98వ పుటలో (2) మత్స్యయంత్ర నాథుని కథ చెప్పబడింది. ఆ కథలో ఒక చేప, ఒక జాలరి, ఒక నది, ఒక కొండ వచ్చాయి. ఇవన్నీ పురాణకథల్లో ప్రతీకలు. దశావతారాల్లో మత్స్యావతారం మొదటిది. నవనాథుల్లో మత్స్యేంద్ర నాథుడు ప్రథముడు. మత్స్యము సృష్టి శక్తికి ప్రతీక, గర్భకోశములకు ప్రతీక, విశ్వమంతా నీటి నుండే ఏర్పడింది. కనుక మత్స్యము సృష్టిలో ప్రథమ సంతానము. ఇలా ప్రతీకా దృష్టితో కథా వ్యాఖ్యానం చేయడం ఆధునిక కాలంలో బహిర్గమించిన పరిశోధన సత్యము. అందుకే నవనాథులు శాక్తమతంలోను అంటే వైష్ణవాదుల్లో కూడా ఉన్నారు, కాని వారు ఈ నవనాథులు వేరు. అలాగే తంత్ర విద్యాగురువులూ

నవనాథులున్నారు, అసలు నవసంఖ్య సంపూర్ణతకు, నవీనతకు ప్రతీక. కనుకనే ప్రతి మతంలోను నాథ నవకమున్నది.

నవనాథ చరిత్రలో నాథులందరూ ఒకేసంప్రదాయానికి సంబంధించిన వారు కారు. మత్స్యేంద్రనాథుని, గోరఖ్‌నాథుని సంప్రదాయాల్లో చాలా వారడి ఉంది. మత్స్యేంద్రనాథుని సంప్రదాయాల్లో స్త్రీ శక్తిగా మోక్షసాధనంగా ఉండగా గోరక్షుని సంప్రదాయాల్లో స్త్రీ విరహితమైన హఠయోగ ప్రక్రియే ప్రధానమైంది కొందరు రసవిద్యా సిద్ధులున్నారు. ఈరస విద్యను గురించి ఆధునిక మనస్తత్వ శాస్త్ర పరిశీలన చాలా వుంది. దీన్నే స్వర్ణకార విద్య అనికూడా అంటారు. దీనికి ఆధ్యాత్మిక పారమార్థికమైన అర్థం - స్వర్ణమంటే ఆత్మపదార్థం. యోగ సాధనతో మృణ్మయ శరీరం నుండి ఆత్మ సువర్ణాన్ని బహిర్గతం చెయ్యడం ఈ విద్యకు పరమార్థమన్నది. ఇందుకే నవనాథ చరిత్రలో ఈ రసవిద్య సిద్ధుడు మరణించినట్లుగా కవి చిత్రించాడు. కనుక అనేక సంప్రదాయాలు నవ నాథుల జీవితాల ద్వారా మనకు సంక్రమించాయి. వాటినన్నిటినీ ఈ సిద్ధాంత గ్రంథం చాలా చక్కగా ఆవిష్కరించింది.

దాదాపు 350 పుటల మీద విస్తరించిన ఈ విమర్శ గ్రంథంలో సుమారు సగభాగం సాంస్కృతిక అధ్యయనానికి మిగిలిన సగభాగం ఆలంకారిక విషయాలకు వెచ్చింపబడింది. కావ్యంలోని వర్ణనలు పాత్రచిత్రణ రసము అలంకారము మొదలైన కావ్యాంగాలను ఈ గ్రంథం లలిత లలితంగా వివేచించినది. అలంకార వివేచనలో లక్షణపు పరామర్శతో పాటు ప్రయోజన దృష్టిని వ్యక్తీకరించడం ద్వారా కావ్యాత్మ తత్త్వాన్ని విమర్శకుడు వ్యాఖ్యానించడం చాలా అందమైన విషయం

చివర 60 పుటల్లో గౌరన నవనాథ చరిత్రలోని సారంగధరుని కథ, చేమకూర సారంగధరుని కథ తారతమ్య పరిశీలన కావింపబడ్డాయి. తరువాత గౌరన వ్రాసిన రెండు కావ్యాలకున్న తారతమ్య వివక్ష, ప్రభులింగ లీలకు నవనాథ చరిత్ర కున్న భేదసాదృశ్యాలు విచారించడం ద్వారా పరిశోధకుడు కావ్యాన్ని అన్ని కోణాల ద్వారా పరిశీలించినట్లయినది. ఈ గ్రంథకర్త నుండి భవిష్యత్తులో ఇంకా ఉత్తమ గ్రంథాలనేకం రావాలని అభిలషిస్తున్నాను.

— ఆచార్య తుమ్మపూడి కోటీశ్వరరావు

డాక్టర్ హెచ్.ఎస్. బ్రహ్మానంద
రీడర్, ఆంధ్రభారతి,
శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం,
అనంతపురం - 515 003.

నవీన పంథా

డా॥ ఓబిరెడ్డి ఆంధ్రభారతిలో గత మూడేళ్ళుగా మాతోపాటు పాఠాలు చెబుతున్నాడు. విద్యావిషయకమైన ఆసక్తి, బోధన రంగంమీదవున్న మక్కువ, వినయశీలం డా॥ రెడ్డిని ఒక గుమస్తాగిరినుంచి అధ్యయనరంగంలోకి ఎదిగేట్టుగా చేశాయి. ఈ విజయానికి కారకులైన, పిహెచ్.డి. పరిశోధన సారథ్యం వహించిన డా॥ పి.యల్. శ్రీనివాసరెడ్డి అభినందనీయులు. నాథ చరిత్రలతో పరిచయం చేయించి మౌలిక జ్ఞానాన్నందించిన కామ్రేడ్ శ్రీ ఓబులరెడ్డి గారు వందనీయులు. డా॥ ఓబిరెడ్డికే కాకుండా మా అందరికీ సాధభిక్ష పెట్టిన ఆచార్య తుమ్మపూడి కోటీశ్వరరావు గారికి కృతజ్ఞతా ప్రసూనాలు.

ఈ పరిశోధన ఒక నవీన పంథాలో జరిగింది. ఈ పద్ధతిలో వేరే విశ్వవిద్యాలయాల్లో ఇప్పుడిప్పుడే పరిశోధన జరుగుతోంది. ఈ పద్ధతికి నాంది పలికిన వారు ఆచార్య తుమ్మపూడి కోటీశ్వరరావుగారే. 'ఆముక్తమాల్యదా సౌందర్యం' (1971) లో వారీ పద్ధతిని మొదలు పెట్టారు. ఏ కావ్యానికయినా తత్త్వనేపథ్య దర్శనం ప్రాథమికమని వారి ప్రతిపాదన. అందుకే ఆముక్తంలో ప్రధాన రసం శృంగారమని, విశిష్టాద్వైత దర్శనం శృంగారానికి మతపరమైన ముఖమని వారు సహస్ర ముఖాలుగా నిరూపించారు.

ఈ మార్గంలోనే ఒక కొత్త కోణాన్ని డా॥ ఓబిరెడ్డి ఈ సిద్ధాంత వ్యాసంలో ఆవిష్కరించారు. ఆకోణమే 'నాథపంథా', బ్రిగ్స్, లామాతారనాథా, శశిభూషణదాస్‌గుప్త, గూరె, ఫర్క్యుహార్, నాగేంద్ర ఉపాధ్యాయ, రాంగీయ రాఘవ, హజారీ ప్రసాద్ ద్వివేదీ, ప్రభృతులైన పరిశోధకులు నాథసంప్రదాయాన్ని ఎన్ని విధాలుగా గుర్తించారో, ఆ సంప్రదాయంలో ఎన్నిమతాలు, సంప్రదాయాలు కలిసిపోయాయో' శైవ పద్ధతిలో అదిఎలా మిగిలిందో, వైష్ణవంలో ఎలా పరిణమించిందో 95 పుటలలో వివరంగా ప్రస్తావించారు. నిజానికి ఈ ప్రకరణం

ప్రత్యేకంగా ఒక గ్రంథంలో ముద్రించదగ్గది. తులనాత్మక సాహిత్య దృష్టితో ఈ అధ్యాయం చాలా వరకు సమగ్రంగా వుంది. ఇలా ఒక 'Cult' మీద అఖిల భారతీయ స్థాయిలో పరిశోధించటం ఇతరులకు మార్గదర్శక గా కూడా వుంది.

కౌలమార్గాని గురించి ప్రస్తావిస్తూ నన్నెచోడుడు కౌలసంప్రదాయాన్ని తెలిసినవాడుగా రచయిత గుర్తించాడు. (పుట 83) ఇది చాలా మంచి 'observation.'

కౌలసంప్రదాయంలో పంచమకారపు సిద్ధివుంది. మద్యమాంసమైథున మత్స్యముద్రలు - ఈ పంచమకారాలు. కాముక కామినీజనం శివగౌరులను తలచి భైరవ యోగీంద్రులను పూజించి యోగినులను వీరులను తృప్తిపరచి ఆదినాథాదిసిద్ధులకు నివేదించి, ఆసన పాత్రాన్ని చేబూని ఆశీర్వదించర. (కుం.సం.9.128).

కౌళులు మద్యాన్ని 'వస్తు' వంటారు. వారి పూజామార్గం చక్రయాన (శ్రీ చక్రా)ర్చన ఇక్కడినుంచీ పరిణామం పొందింది. మౌలికంగా ఇది యోగ పూజావిధానం) (కుం.సం. 9-130 శివపార్వతులు మాత్రం మద్యం తాగినట్టు నన్నెచోడుడు చెప్పలేదు అలాగే శ్రీకృష్ణుడు సత్యారుక్మిణులుగా మదిరోన్మత్తులై గోపకులతో కూడి దైవతాది పూజ చెయ్యలేదనే వర్ణించాడు నన్నయ (1-8-174) వారూ ఈ పూజల్లో పాల్గొనే వుంటారు. పాల్గొన్నట్టు చెబితే జానపద సాహిత్యం లేకపోతే శిష్ట సాహిత్యం. (బ్రహ్మానంద శిష్ట సాహిత్యంలో జానపద ధోరణులు 1989 అధ్యాయము 1)

ఈ విషయాన్ని ఎందుకు ప్రస్తావించానంటే నాథులు' శైవులు తాంత్రికులు - వీరందరూ మౌలికంగా నిమ్న వర్గాల నుంచీ పుట్టినవారు తెలుస్తున్నారు. అంచేతనే తంత్రసాధనకు 'నీచకులస్త్రీ' పరమ శ్రేష్ఠమని ఆచారం తాంత్రికుల్లో వుంది. (నూ. ఒబిరెడ్డి పు. 20) మంత్రం బ్రాహ్మణులకూ, తంత్రం మాత్రం అట్టడుగువర్గాలదే అందుకే ఒక చిత్రమైన విషయం బంజారా పరిశోధనలో బయటపడ్డది.

బంజారాల్లో నాథ్ బంజారాఅని ఒకతెగవుంది. మధుర ప్రాంతంలో ఆంధ్రలో అదిలాబాద్ ప్రాంతంలోనూ వీరున్నారు. 'Rope trick' i

వారుగా వీరు ప్రసిద్ధులు. కాని యోగులుగా కనిపిస్తున్న వారూ కొందరున్నారు. (నిజానికి సిద్ధులు, తాంత్రికులు, యోగులు నిమ్నవర్గాలలోనే అధికం. బంజారాల్లో హఠయోగులూ ఉన్నారు. (షిర్డీ సాయినాథుడు తన గురువు 'బంజారా' అని చెప్పిన సందర్భముంది.) బ్రిగ్స్, కాన్‌ఫటా యోగుల్ని గురించి రాసిన పుస్తకంలో 'భాయ్‌రోమ్' అనే నాథయోగిని గురించి ప్రస్తావించారు. రోమ్ అనేమాట యూరోపియన్ జిప్సీలకున్న జాతివ్యవహారనామం (రామానిఖాపే అని.)

'రామ' శబ్దానికి పూర్వరూపమిది - తిరిగేవాడని అర్థం (roam=to move about) అటు బంజారాలు, ఇటు జిప్సీలు - ఎప్పుడూ సంచార జీవనులే. రాముడు కూడా ఒక దేశ సంచారే. కుదురుగా ఒకచోట ఉన్నవాడు కాడు. రామకథే నిదర్శనం. దీనికి పండితులిచ్చిన వ్యుత్పత్తి యోగుల హృదయాల్లో రమిస్తాడు. కాబట్టి 'రాము'డని ఈ నిర్వచనం నుంచి బంజారా - జిప్సీ వ్యుత్పత్తిని గుర్తిస్తేతప్ప మనకి సాహిత్య పరిణామం అర్థంకాదు. ఇద్దరు బంజారాలు కలుసుకోగానే 'రామ్ రామ' అని పలకరించుకొంటారు. అనాదిగా వారిలో వున్న సంచార జీవనానికి ప్రతిబింబం ఈ పలకరింత.

ఈ విషయాన్ని గుర్తించటంలో మరొక ప్రయోజనం వుంది. మన దేశంలోని శిష్టసాహిత్యమంతటా జానపద సంస్కృతే వున్నది. జానపద గాథలను, జనశ్రుతులను ఆధారంగానే మనకవులు కావ్యనిర్మాణం చేసింది కూడా. అందుకే ఇప్పటికీ సారంగధరుని కథ ఎక్కడ జరిగిందో చెప్పలేము. రాజమహేంద్రు డెవరో నిర్ధారించలేము. చిత్రాంగి మేడ అటు కంపిలి రాజ్యంలో, ఇటు వేంగిలో ఎందుకు కనిపిస్తుందో చెప్పజాలము. 'మధుర' అటు వుత్తరంలోనూ, 'మధురై' ఇటు దక్షిణంలోనూ ఎందుకున్నాయో వివరించలేము.

ఇంతకీ ఈ నవనాథులెవ్వరో, ఎంతమందో నిర్ధారించలేము. ఇలా చెయ్యలేక పోవటాన్నే జానపద సాహిత్యలక్షణంగా చెబుతాము. నవనాథ చరిత్ర పీఠికలో ఆచార్య తుమ్మపూడి కోటీశ్వరరావుగారు గుర్తించిన పద్ధతే సబబుగా కనిపిస్తోంది.

"ఈ నవరంధ్రాలు, నవగురువులు శ్రీచక్రంలో నవకోణాలు"

(పు. XXV)

ఇలా ఆధ్యాత్మిక భావ సంకేతాలుగా 'పేర్లు పెట్టడం కూడా జానపద సంస్కృతిలో భాగమే. ఇండియాలోనేకాదు, పాశ్చాత్య దేశాల్లో కూడా పేర్లు పెట్టడంలో ఇలాంటి 'Mystic' ధోరణి వుంది.

శివుని రేతస్సును చేప మింగగా పుట్టినవాడు మీననాథుడు, పార్వతికి శివుడు ఆధ్యాత్మ విద్యను బోధిస్తుండగా జలంలోనున్న మీననాథుడు వినటం. ఇలాంటి Motifs ని Stith Thampson కొన్నిచోట్ల గుర్తించాడు.

అలాగే 'మాళవ' దేశం 'మాంధాత రాజ/పురం ఈ పేర్లు జానపద కథల్లో చాలాచోట్ల కనిపిస్తుంది. గుజరాత్ రాజస్థాన్ ప్రాంతాలు రెండూ చాలా ప్రాచీనకాలం నుంచీ వలసలకు కేంద్రాలుగా గ్రియర్‌సన్ ఒకచోట గుర్తించాడు. సంచార జీవనులంతా ఆప్రాంతాలనుంచే వలసవెళ్ళారని అందుచేతే ఈప్రాంతాల్లోని భాషల్లో భిన్నప్రాంతాల లక్షణాలు కలిసిపోయాయని ఆయన గుర్తించాడు. ఈ నేపథ్యంలో ఆలోచిస్తే ఐతిహ్యాలలో చాలా వరకు మధ్యపశ్చిమ ఇండియానుండి ఇతరప్రాంతాలకు తరలి పోయాయని గుర్తించాలి. సారంగధర కథా ఇంతే. రాజ మహేంద్రవరన్న పేరూ ఇంతే. ఐతిహాసిక వ్యక్తుల్ని, చారిత్రక వ్యక్తుల్ని ఒకటిచేసి చూడలేము. అందుచేత సారంగధరకథ, కుమార రాముని కథ ఒక Model కలిగిన ఐతిహ్యాలు. పినతల్లి - కొడుకుల మధ్య ప్రణయం అన్న ఇందులోని 'Motif' దీనికి సమీపమైన పౌరాణికాంశం తారాశశాంకుల నడుమ పుట్టిన శృంగారం.

ఈనాడు సాహిత్యంలోని మౌలికాంశాల్ని గుర్తించాల్సిన పద్ధతి ఇది గౌరన రచ్యాంగానే రాసిన ఇది రామకథలాగా ప్రసిద్ధం కాదు, సీతారాముల్లా నాయికా నాయకుల్లేరు. అందుచేత రసదృష్టికూడా ఇందులో ప్రధానంకాదు ద్విపద రాయటంలోనే గౌరన ఏ మహాభినివేశంతో రచన మొదలు పెట్టారో తెలుస్తుంది. శివకవుల వరుస ఇది. గౌరన చేసిన స్వతంత్రప్రయోగాలు, రికా చేసిన మార్పుమూల రూపాలు శివకవుల పద్ధతే.

భాషా ప్రయోగంలో వ్యాకరణాలు చూపేదారికన్నా సంప్రదాయ చూపేదారిబలవత్తరమైంది.

'చర్య' అనేమాట ఇలాంటిది. 'చేష్ట' అని ఆరుద్ర - 'గీత' యని కోటీశ్వరరావు గారు ప్రతిపాదించారు. 'చరిత' శబ్దమే చరిలగా మారింది. సీతారామ్ > సియారామ్‌గా మారినట్లు చరిత-చరిల చరియ-చర్యగా మారిందన్నది చారిత్రక సత్యం.

మహదేవుడు, మహరాష్ట్రము, మహదేశము - మొదలగు రూపాల్లో మహాలోని దీర్ఘం తెలుగువారి వ్యవహారంలో అప్పుడూ పోయింది. ఇప్పుడూ పోతోంది (చూ.పు. 75,211,211).

చౌసీతి బంధాలు (పు. 45) - 84 బంధాలు.

బారహకన్యకా పట్టణము (పు. 180) - 12 మంది కన్యగలపట్టణము.

ఉత్తర దేశంలోని నాథసంప్రదాయం ఎలా ప్రవేశించిందో అలాగే ఈ ఔత్తరాహరూపాలు వచ్చిచేరాయి.

కడపట గుర్తించాల్సిన అంశం నాల్గవ ప్రకరణం. తులనాత్మక ప్రణాళికలో ఈ అధ్యాయం రచింపబడ్డది. తెలుగు శాఖల్లో భవిష్యత్తులో జరగబోయే కృషి అంతా తులనాత్మక, జానపద, గిరిజన సాహిత్యాలకు సంబంధించే వుంటుందని ఈ పంథానుబట్టి అర్థం చేసుకోవచ్చు.

అందుకే ఇది 'నవీన పంథా' - నవనాథులకు సంబంధించింది కాబట్టి ప్రజా ఉద్యమంగా దీనికొక ప్రత్యేకత వుంది. పరిశోధనలో కొత్త పుంతగా దీనికొక వైశిష్ట్యం వుంది.

రచయితకు శుభాకాంక్షలు,

అనంతపురం,
12-5-91

హెచ్.ఎస్. బ్రహ్మానందం

డాక్టర్ పి. ఎల్. శ్రీనివాసరెడ్డి,
అధ్యక్షులు, ఆంధ్రభారతి,
శ్రీ కృష్ణదేవరాయ విశ్వ విద్యాలయం,
అనంతపురం - 515 003.

అనంతపురం,
తేది 27-9-91

అభినందన

వీనుల తేనెసోనలై కురియ వింతగు కావ్యరసంబు గ్రోల్చి య
మ్మానవ కోటికిన్ పశు సమానత మానగ జేసె నెవ్వడె
వ్వానికి నీడు లేరు ముని వర్గము లోపల నమ్మహాత్ము మే
ధానిధి నాద్యు రాఘవ కథా నిధి కీర్తి ధురీణు గొల్చెదన్
(నృసింహ పురాణము, పీఠిక — 7)

తన కావ్యం ద్వారా మానవ కోటిలోని పశు సమానత్వాన్ని మాన్పే ప్రయత్నం చేసినందుకు వాల్మీకి మహర్షికి నమస్కరించాడు ఎర్రన మహాకవి. ప్రజలకు ఉపయోగ పడడం, సంఘాన్ని సంస్కరించడం కావ్యానికి పరమ ప్రయోజనాలని పై పద్యం చెబుతోంది.

దీనికి ఉదాహరణంగా నిలిచే కావ్యం నవనాథ చరిత్ర. నవనాథులు కేవలం యోగులు కాదు. వాళ్లు స్వార్థ త్యాగులు. "పరార్థమై తనూధనము వ్యయింప గల్గుట గదా జనసైక ఫలంబు" అని నమ్మి, ప్రవచించి, పాటించిన మహానుభావులు. వీళ్ళు ఆసేతు శీతాచలం వ్యాపించి ఉన్నారు. వీళ్ళకు సంబంధించిన సాహిత్యం, వివరాలూ అటు ఉత్తరంలోను (హిందీ, మరాఠీ మొదలైన భాషల్లో), ఇటు దక్షిణంలోను (కన్నడాంధ్రాల్లో) వున్నాయి. ఈ అంశాలన్నిటినీ తన పరిధిలో ఈ పరిశోధకుడు సమీకరించి, సమగ్రంగా విశ్లేషించి, తులనాత్మక అధ్యయనం యొక్క అవశ్యకతను చవి చూపించినాడు.

దేశమంతా వుండిన, భారతీయ సాహిత్యమంతా నిండిన వీళ్ల గురించి సమగ్రంగా చేసిన ఈ పరిశోధన జాతి సమైక్యతకు అద్దం పడుతున్నది. అంతేగాక అనాటి ఆర్థిక, సాంఘికాది పరిస్థితుల అవగాహనకు ఈ పరిశోధన గ్రంథం పరిపూర్ణంగా దోహదంచేస్తూ, ప్రాచీన కావ్యాలు మన సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక అధ్యయనాలకు మూలసామాగ్రి (Source Material) కాగలవనే అంశంవైపు పరిశోధకుల దృష్టిని ఆకర్షించింది. డాక్టర్ కె. ఓబిరెడ్డి అత్యంత ప్రయాసకు ఓర్చి ఈ విషయాలన్నిటినీ సేకరించాడు, విశ్లేషించాడు, అందుకే ఈ పరిశోధన గ్రంథం ఈ విషయం మీద విజ్ఞాన సర్వస్వంగా వుందని ప్రసిద్ధ పరిశోధకులచేత ప్రశంసలందుకొన్నది.

కావ్యానికున్నట్లే పరిశోధనకు ఒక పరమ ప్రయోజనముంది. అచుంబిత మైన కావ్యాన్ని గ్రహించి ఆ కావ్యంలో ఉండే చిక్కు ముళ్ళను విడదీసి — కాదు ఆ కావ్యాన్ని మథనం చేసి — ఆ కావ్యోద్దేశ్యాన్ని, తన్మాధుర్యాన్ని పాఠకులకు అందించడమే ఆ పరమ ప్రయోజనం. అతి గహనమైన ఈ కావ్యవిషయం అత్యంత సున్నితమైన, సుందరమైన భాషలో వ్రాయబడింది. అందుకు ఈ పరిశోధకునికి హార్దికమైన అభినందనలు.

ఇంత మంచి పరిశోధన చేసిన డాక్టర్ కె. ఓబిరెడ్డి ఇక ముందు కూడా ఇతోధికమైన కృషిచేసి, మంచి పరిశోధన ఫలాల్ని అందిస్తాడని ఆకాంక్షిస్తూ, శుభాశీస్సులతో—

పి. ఎల్. శ్రీనివాసరెడ్డి

మీతో నాలుగు మాటలు

చిరంజీవి ఓబిరెడ్డి నాకు పుత్రసమానుడు. అతనికి అధ్యయనం పట్ల గల అభిరుచి, శ్రద్ధ, తపన వల్ల అతను నాకు చాలా దగ్గర అయ్యాడు. జీవిత సంధ్యాకాలంలో వుండే నాలాంటి వానికి యువతరం మంచిపని చేసినప్పుడు వాళ్లను ఆశీర్వదించే దానికంటే ఆనందించే విషయం వేరొకటి లేదు. ఇది ఒకటే నాకున్న అర్హత అని తెలుసుకొన్నాను.

నేను ఆశావాదిని. మానవుడు తన సుదీర్ఘ ఇతిహాసంలో అనేకచోట్ల పొరపాటు పడ్డాడు. కాని వాటిని సరిదిద్దుకొంటూ తన అనుభవాన్ని శ్రీమంతం చేసుకొన్నాడు. తనకు కలిగిన బాధ తన ముందు తరం వాళ్లకు రారాదని జాగ్రత్త పడ్డాడు. ఈ దృష్టితో చూస్తే మాకాలం కంటే ఇప్పుడు అధ్యయనాలకు చాలా మంచి అవకాశాలు, అనుకూలాలు ఉన్నాయి. యువతరం శ్రద్ధతో శ్రమ వహించి పనిచేస్తే వెనుకటి వాళ్లకంటే ఎక్కువ ప్రగతిని సాధించవచ్చు. ఉత్తమ భవిష్యత్తును పొందవచ్చునని నా నమ్మకం. కాని వస్తుస్థితి మాత్రం ఇందుకు భిన్నంగా వుంది. దీనికి చాలా కారణాలు ఉండవచ్చు. నేడు చాలా లఘువైన, సులభమైన విషయాలను ఎన్నుకొని, చాలా తేలికగా త్వరితంగా పరిశోధన గ్రంథాలను నిర్మించే ఒక ప్రవృత్తి కనిపిస్తుంది. ఇది పది సమాధుల నుంచి అస్థులను సంగ్రహించి ఒక అస్థిపంజరాన్ని చేసి దానికి కొత్త సమాధిని నిర్మించే ప్రయత్నంగా నాకు కనిపిస్తుంది. ఈ నా హీనోపమకు మీరు నన్ను మన్నిస్తారని ఆశిస్తాను. నిజం ఎల్లప్పుడు చేదుగా ఉంటుంది గదా!

ఏదైనా ఒక అంశాన్ని తీసుకొని లోతుగా, విస్తారంగా అధ్యయనం చేసే ప్రయత్నాలు చాలా అరుదుగానైనా కనిపిస్తున్నాయి. అంతవరకు నాకు సంతోషం. మన పరిశోధకులు సోదరభాషలైన కన్నడ, తమిళం, మరాఠీ మొదలైన భాషా సాహిత్యాలవైపు వెనుకటితరం వాళ్లకంటే చాలా తక్కువగా ఆసక్తి చూపుతున్నారు. అనేక అవకాశాలు ఉన్నప్పటికి వీళ్లు కేవలం తెలుగు భాష చుట్టూ తిరుగుతూవుండేది చూస్తే "అయ్యో" అనిపిస్తుంది. ఈ నేపథ్యంలో చూచినప్పుడు చిరంజీవి ఓబిరెడ్డి రచన నాకు సంతోషం కలిగించింది. అంతేకాదు యువతరంపట్ల నాకున్న నమ్మకం రెండింతలయింది. ఇందులో వున్న అన్ని

అంశాలను నేను అంగీకరిస్తానని కాదు - అన్ని అంశాలు సమగ్రంగా ఉన్నాయని కాదు. విషయసేకరణలో ఆయన చూపిన శ్రద్ధ, వహించిన శ్రమ, విశ్లేషణలో ఆయన చూపిన తార్కిక గుణం — ఇవి నన్ను ఆకట్టుకొన్నాయి. పరిశోధనకు అద్భుతమైన ప్రతిభ, వ్యుత్పత్తి వుండవలసిన అవసరంలేదు. కానిశ్రమ వహించే ఓపిక, తనకు తెలియని విషయాలను తెలుసుకొనే ప్రయత్నంలో వుండవలసిన తపన, వినయం, చేపట్టిన పని 'ఆరు నూరు కాని, నూరు ఆరు కాని' ముగిస్తానన్న ఆత్మ స్థైర్యం - ఇవి అవశ్యంగా ఉండాలి. ఈ గుణాలు బీజరూపంగా డాక్టర్ ఓబిరెడ్డిలో నాకు కనిపిస్తున్నాయి.

డాక్టర్ ఓబిరెడ్డి మనముందు ఒక సిద్ధాంతాన్ని వుంచి కొత్త వెలుగు వైపు మన దృష్టిని మళ్ళిస్తున్నాడు. ఆయన ఈ గ్రంథాన్ని విద్వాంసులు విమర్శనాత్మకంగా చదివి, నిర్మాణాత్మకమైన సలహాలను ఇచ్చి, ఆయనలోని పరిశోధన జిజ్ఞాసను మరింత పెంచాలని, తద్వారా నాథ సంప్రదాయంపట్ల మరింత వెలుగును వెదజల్లుతారని ఆశిస్తున్నాను. ముందు వచ్చేతరం వాళ్ళు మనల్ని గుర్తించేది వ్యక్తిగతంగా కాకుండా, వాళ్లకు మనం వారసత్వంగా యివ్వబోయే జ్ఞానాన్ని బట్టి మాత్రమే. లేకపోతే ఈ చరిత్రలో చరిత్ర హీనులు గతి ఏమి?

— బండ్లపల్లె ఓబుళరెడ్డి

ఇంటి నెంబరు 12/310 ఎ1,
అశోక్ నగర్,
అనంతపురం.



శ్రద్ధ (నమ్మకం) సబూరి (ఓపిక) అనే ఈ రెండు పదాలను
మానవాళికి బోధిస్తూ, నిరంతరం భక్తలోకాన్ని
కాపాడుతున్న అభయ ప్రదాత సమర్థ సద్గురు
శ్రీ షిర్డి సాయినాథునికి అంకితం.

కృతజ్ఞతా కుసుమాంజలి

పరిశోధన చేయడానికై అవకాశం కల్పించిన శ్రీకృష్ణదేవరాయ
్యాలయానికి, ఆంధ్రభారతిశాఖకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

నా పరిశోధనకు పర్యవేక్షకులుగా నుండుట కంగీకరించి, పరిశోధ
తోపాటు నాకన్ని విధాల చేయూత నిచ్చి, నన్ను తీర్చిదిద్ది, గమ్యానికి
అమృతహృదయులు, గురువర్యులు డాక్టర్ పి. యల్ శ్రీనివాస రెడ్డి
ాపాంజలి.

పరిశోధనాంశంపై సముచితరీతిని సలహాలనిచ్చిన గురువర్యులు
తుమ్మపూడి కోటేశ్వరరావు గారికి మరియు సలహాలనిచ్చి, సందేహాలను
ంచి శిష్యవాత్సల్యంతో నన్ను ప్రోత్సహించిన ఆంధ్రభారతి అధ్యాపక
నికి నా కృతజ్ఞతలు.

ఈ పుస్తకాన్ని రచించుటలో హిందీ, మరాటీ, కన్నడ, ఆంగ్ల
లు అధికంగా నాకు తోడ్పడ్డాయి. అందుకు ఆ గ్రంథకర్తలకు మరియు
గానికి తగ్గట్టు పైభాషలలోని పుస్తకాలను ఇతర గ్రంథాలయాలనుండి
చి ఇచ్చిన శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ గ్రంథపాలకులు డాక్టర్
ామయ్య గారికి, వీరశైవ సాహిత్యానికి సంబంధించిన పుస్తకాలను
ంగా ఇచ్చిన శ్రీ రాజేంద్రప్రసాద్ గారికి నానమస్సులు.

పరిశోధనలో నాకు కావలసిన విషయాన్ని హిందీ, మరాటీ, కన్నడ
నుండి శ్రమ అనుకోకుండా తెలుగులోనికి అనువాదం చేయడంలో సహాక
మధుర హృదయులు, సాహిత్యపిపాసి శ్రీ బండ్లపల్లి ఓబులరెడ్డి గారికి,
ృదయ పూర్వక ధన్యవాదాలు.

పరిశోధనాసిద్ధాంత గ్రంథానికి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన
్శ జి. వి. సుబ్రిమణ్యం, ఆచార్య కేతవరపు రామకోటి శాస్త్రి మరియు
చిలుకూరి సుబ్రిమణ్య శాస్త్రి గార్లకు నానమస్సుమాంజలులు.

పరిశోధనాంశాన్ని సూచించి, తగిన సలహాలనిచ్చి వెన్నుతట్టి ప్రోత్సహించిన పరమగురువులు కీర్తిశేషులు ఆచార్య జి.యన్. రెడ్డి (శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతి తిరుపతి) పుస్తక ముద్రణలో తగు సూచనలిచ్చిన శ్రీ డి. నాగసిద్ధారెడ్డి (ఓరియంటల్ కాలేజి మాజీ ప్రిన్సిపాలు, తిరుపతి) గార్లకు నా హృదయ పూర్వక నమస్సుమాంజులులు.

పుస్తకాన్ని చదివి అమూల్యమైన అభిప్రాయాలను అందించిన ఆచార్య శ్రీ తుమ్మపూడి కోటీశ్వరరావు, డాక్టర్ హెచ్. ఎస్. బ్రహ్మానంద, డాక్టర్ పి.యల్. శ్రీనివాసరెడ్డి గార్లకు నా కృతజ్ఞతాభివందనాలు.

ఈ పుస్తక ముద్రణకు ఆర్థిక సహాయం అందించిన శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులకు, ఎడిటర్ కె. సుబ్బరావు గారికి, సకాలంలో చక్కగా ముద్రించిన శ్రీ శారదా ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యానికి మరియు పుస్తక ముద్రణకు సంబంధించిన సర్వబాధ్యతలను స్వీకరించిన డాక్టర్ ఆర్. రాముడు గారికి.

ఇంకా ఈ పుస్తక రచనకు, ప్రచురణకు తమవంతు బాధ్యతగా భావించి సహాయ సహకారాలందించి తోడ్పడిన నా సహధర్మచారిణికి, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ బోధన, బోధనేతర సిబ్బందిలోని మిత్ర శ్రేయోభిలాషులందరికీ నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

ఈ పుస్తక రచనలో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో నాకు తోడ్పడిన వారందరికీ నా హృదయ పూర్వక నమస్సులు.

ఇందేదైనా ముద్రణా దోషాలున్నచో క్షమించమని కోరుతూ,

— కె. ఓబిరెడ్డి

ముందు మాట

నాథ సంప్రదాయము గూర్చి మహారాష్ట్ర, హిందీ భాషలలో అనేక రచనలు వెలువడినవి. ఉదాహరణకు మహారాష్ట్ర భాషలోని 'నవనాథ భక్తిసార' మను గ్రంథములో పేర్కొనబడిన నవనాథులు కలియుగ జనోద్ధరణకై శ్రీ మహావిష్ణువు యొక్క ఆదేశానుసారము నరనారాయణుల అంశములుగా ఆవిర్భవించిరి. తెలుగు సాహిత్యములో క్రీ.శ. 16 వ శతాబ్దములో గౌరన నవనాథ చరిత్రను ద్విపద కావ్యముగా రచించెను. ఆ గ్రంథములో ఆదినాథుడైన శివుని నుండి మత్స్యేంద్రనాథుడు (మీననాథుడు) ఆధ్యాత్మిక విద్యను బడసి, విశ్వనాథుని శాసనమునను సరించి ఎన్నో తీర్థయాత్రలుచేసి కాళింగ, బంగాళ, కరహాట, లాట, గౌళ, కేరళ, చోళ, కర్ణాట, ఘోట, కుకురు, కోంకణ, పౌండ్ర, కురు, కోసలాది సకల దేశములు, సాగరములు, దీవులు, పురములు తీర్థములు, గిరులు, దేవాలయములు తిరుగుచు చౌరంగి, గోరక్ష, విరూపాక్ష, మేఘ, నాగార్జున, ఖణిక, సిద్ధబుద్ధ, మంజునాథులను ఎనమండుగురిని తన శిష్యులుగా స్వీకరించెను. ఆ ఎనమండుగురు శిష్యులే మత్స్యేంద్రనాథునితో కలిసి నవనాథులుగా లోకమున ప్రసిద్ధి పొందిరి.

ఈ నవనాథులు ప్రజాహిత కార్యములను నెరవేర్చు చుండెడివారు. నేపాలులో శైవ బౌద్ధ మతములు ఏకముకాగా 9-10 శతాబ్దిలో ఈనాథ సంప్రదాయము ఆవిర్భవించినదని నాథ సంప్రదాయ చరిత్రను బట్టి తెలియుచున్నది. ఈ సంప్రదాయము ఆసేతుశీతాచలము విస్తృతముగా వ్యాపించి ఉండినది. ఉత్తర భారతదేశములో పుట్టిన ఈ సంప్రదాయము దక్షిణ దేశములోని సర్వజన జీవితముపై ప్రభావమును నెరపడము ఆశ్చర్యమును కలిగించును. ఇంత విస్తృతముగా వ్యాపించిన ఈ సంప్రదాయమును గురించిన విషయము తెలుగు సాహిత్యములో చాలా తక్కువ. కావున తెలుగు వారికి ఈ సంప్రదాయమును గురించి సమగ్రముగా తెలియజేయడము ఈ గ్రంథ ముఖ్యోద్దేశ్యము.

అంతియే గాకుండా ఈ నాథ సంప్రదాయమును గురించి తెలుగు సాహిత్యలోకమునకు తెలియజేయడము వలన ఉత్తర దక్షిణ భారతదేశములోని ప్రాంతీయ భేదము ఎంతైనా విస్మరించబడే అవకాశ మేర్పడును. ఆవిధముగా ప్రజలలో సంఘీభావమును, సమైక్యతను పెంపొందించడము ప్రత్యక్షమైన సాంఘిక ప్రయోజనము కాగలదనిగ్రంథకర్త భావన.

వి ష య సూ చి క

మొదటి ప్రకరణము :-

రెండవ ప్రకరణము :-

మూడవ ప్రకరణము :-

నాలుగవ ప్రకరణము :-

నవనాథ చరిత్ర — కావ్యానుశీలనము

మొదటి ప్రకరణము

నాథ సంప్రదాయమునకు పూర్వరంగము

(భూమిక)

"గౌతముని కాలమున త్రిషష్టి శ్రమణ సంఘములుండె క్రీ.శ. 8వ శతాబ్దిలో శంకరుని శ్రౌత–స్మార్త ధర్మము అవతరిం తరువాత బౌద్ధ ధర్మము తన పూర్వ వైభవమును కోల్పోయినది బుద్ధుని నిర్యాణానంతరము మధ్యమ మార్గమేర్పడెను. మహాయ హీనయాన, వజ్రయాన, మంత్రయాన, సహజయానములనెడి మార్గములుగా బౌద్ధమతము చీలిపోయెను. ఇవి సాధనా తంత్రములు."

"భారతదేశములో శంకరాచార్యులు, కుమారిల భట్టు, ఉదయ మొదలైన వేదాంతులు, మీమాంసకుల బోధల ముందు మతానుయాయుల బోధలు వెలవెల బోయినవి. అనేక బౌద్ధారామ శైవ మఠములుగా రూపొందినవి. క్రీ.శ. 8–9 శతాబ్దముల నాటికి మతములో మహాయాన శాఖ ఉదయించెను.[2] ' అది మంత్ర తంత్రము ఇంద్రజాలములతో ప్రజలముందుకు వచ్చెను "క్రీ.శ. 8వ శతా బెంగాలు 'పాలరాజు' బౌద్ధమతము నుండి వైదొలగి శైవమత ఆశ్రయమిచ్చెను. తదనంతరము నేపాలు, టిబెట్టు (భోట)లు తా వాదము వైపు మ్రొగ్గినవి. ఆకాలమునందే బెంగాలు, మగధ, ఒరిస్సా ప్రజలు తాంత్రిక విద్యలకు ఆకర్షితులైరి. క్రీ.శ. 9–10 శతాబ్దము నేపాలులో శైవ బౌద్ధమతములు ఏకముకాగా నాథ సంప్రదా అవతరించెను.[3]" నేపాల మాహాత్మ్యమును అనుసరించి శివుడు బ ఒకటే అయిరి.

ప్రజలముందు నిలిచిన మహాయాన హీనయాన శాఖలు రె మహాయానమునకు విశేషాదరణము లభించినది. కారణమేమనగా ఉ

భేదములు లేక ప్రజలందరు నిర్వాణ పదవికి అర్హులని ఈ శాఖ నొక్కివక్కాణించెను. హీనయానము సంకుచితముగా కేవలము సన్యాసులకు, విరక్తులకు మాత్రమే మూల బుద్ధ ధర్మములను ఉపదేశించెను కావున దీనికంటె మహాయానమే అధిక మాననీయము, సహజము. ప్రాచీన బౌద్ధ ధర్మము సర్వవాసనలను త్యజింపవలెనని ప్రజలను కోరెను. కాని మహాయాన తాంత్రిక శాఖలు తాంత్రికాచారములను ధర్మములు, మద్యపానము, రతి సుఖలాలసత్వము, ఇంద్రజాల మాహాత్మ్యములు, క్షుద్రసిద్ధి గూఢ చమత్కారములను ఆశ్రయించెను.

'యాన' మనగా వాహనము, తరించు సాధనము, నావ అని అర్థము. మహాయానమనగా మధుర యానము, దీనిలో లౌకిక వాసనలు, వికారములు అన్ని చేరినవి. మహాయాన మార్గమును టిబెట్టు, నేపాలు, చైనా, జపాన్, కొరియా, ఉత్తర భారత దేశములంగీకరింపగా, హీనయాన మార్గమును సయాం, జావా, బ్రహ్మదేశ (బర్మా), సింహళము మొదలైన దేశములు స్వీకరించినవి. గ్రంథ రచన సంస్కృతములో సాగెను బుద్ధ విగ్రహములు అనేకము ప్రతిష్ఠింపబడినవి. బుద్ధుడు, బోధిసత్త్వుడు, దేవ, దేవత, యక్షుడు, తార, ప్రజ్ఞ, ప్రజ్ఞాపారమిత మొదలైన దేవతలు, బౌద్ధమతములో వెలసిరి. పెద్ద పెద్ద విహారములు, మందిరములు నెలకొనెను. వానిలో దివ్యశక్తి, మంత్ర తంత్రములు గుప్తాచారములు, భైరవి, చక్రము, మద్యపానము, స్త్రీ పూజ మొదలైన విధులు నిర్వహింపబడినవి ఇంద్రజాల మాహాత్మ్యములు, మద్య మాంసాదులు, స్త్రీ సంభోగము, వశీకరణము మొదలైన తాంత్రిక విద్యలు ప్రసిద్ధిచెందినవి. మూలబౌద్ధ మతమునకు చెందిన ఉదాత్త తత్త్వములు అదృశ్యమైనవి. వానిస్థానములో రిక్తాసనము, చక్రము, కమలపుష్పము, పదచిహ్నములు పూజింపబడెను.

హీనయాన శాఖలో జ్ఞాననిష్ఠ, ఆచారములు ప్రధానముగా నుండి అది భక్తిమార్గములో నడచెను. ఈ సందర్భములో తంత్రమంత్రములను సైతము అనుసరించెను. భక్తి కామసహితమైయుండవచ్చునని ఆ మార్గీయులు చెప్పిరి.

మహాయానశాఖవారు అష్టసాహస్రత్రింశిక, ప్రజ్ఞాపారమిత, సద్ధర్మ పుండరీక, లలితవిస్తర, లంకావతార సూత్ర, సువర్ణప్రభాస, గండవ్యూహ, తథాగతగుహ్యక, సమాధి రాజ మొదలైన గ్రంథములను రచించిరి. ఇవి తత్త్వ జ్ఞానమును, సాధనాపద్ధతిని ఉపదేశించును. నాగార్జున, ఆర్యదేవ, వసుబంధు, దిజ్నాగ ధర్మపాల, చంద్రకీర్తి, శాంతిదేవ, దీపంకర, అశ్వఘోష, శాంతిరక్షితాది ఆచార్యులు మహాయాన మార్గములో వాఙ్మయమును వృద్ధిచేసిరి. పౌరాణిక పద్ధతిలో కథలు, స్తోత్రములు, మాహాత్మ్యములు, ప్రార్థనలు ఇత్యాది కర్మకాండ బయలు దేరెను. నామ జపమునకు చెందిన యాంత్రిక చక్రము నిర్మింపబడెను.

అనంతరము మహాయాన మతము విచ్ఛిన్నమయ్యెను. మంత్రయాన, వజ్రయానమను ఉపశాఖలు బయలుదేరెను. అల్పాక్షరి లేక మంత్రజపము ద్వారా మహాయానులు అలౌకిక సిద్ధిని సాధించుచుండిరి "క్రీ.శ. 5వ శతాబ్దిలో మంత్రయాన శాఖ ఉదయించెను. దీనికి ఆధార గ్రంథము 'మంజుశ్రీ కల్పము.' ఈ గ్రంథములో అనేక ముద్ర, యంత్ర, క్రియ చర్యల వివరణ, శీలపాలన, వ్రతాచార నియమ, హోమ, జప ధ్యానాదులున్నవి శ్రీశైల పర్వతమునకు సమీపమున ఈ మంత్ర విధుల ఫలము లభించుచుండెనట[4]." యోగ సాధనను ధ్యేయముగా నెంచిన ఈ మతములో కాలక్రమమున దురాచారము బయలుదేరెను. "మానవ స్వభావానుసారము భోగలోలుపత్వము వృద్ధిచెందెను సుఖవాదితత్త్వ జ్ఞానము ప్రబలెను. పిమ్మట ఈ మంత్రయానము వజ్రయానముగ పరిణతి చెందెను. బుద్ధుని సర్వశక్తిమంతుడైన అవతార పురుషునిగ భావించి ఈ మార్గీయులు జపములు చేయదొడగిరి[5]" మంత్ర తంత్రములను రచించిరి.

"ఓం మునే మునే మహా మునే స్వాహా,"
"ఓం అం హుం,"
"ఓం తారే తుత్తారే తురే స్వాహా" అను మంత్రములద్వారా కాలక్షేపము చేసిరి, వేలకొలది దేవతలను సృష్టించిరి. ధనసంపాదన

ఎన్నో వక్రమార్గములను తొక్కిరి. వీరు స్త్రీలోలురు కూడ అయిరి. ఇది క్రీ.శ. 8నుండి 12వ శతాబ్ది వరకు కొనసాగెను.

శ్రీ పర్వతమును ఆశ్రయించి వజ్రయానము అభివృద్ధిచెందెను. ఆ శాఖలో ప్రసిద్ధులైన ఎనుబదినలుగురు సిద్ధులు అవతరించిరి. 'సరహప' లేక ఆదిసిద్ధుడు ప్రజలభాషలో అద్భుతమైన కవిత్వము చెప్పెను. గుప్తముగా ఆచరింపబడిన వజ్రయాన సాధన సార్వజనికమయ్యెను. వజ్రయానములో తథాగత బుద్ధునికంటె వజ్రధర బుద్ధుడు కడుశ్రేష్ఠుడు. 'గుహ్య సమాజ తంత్రము' వారి తత్త్వజ్ఞానమునకు మిక్కిలి ప్రామాణిక గ్రంథము. దానిలో అనేకమంది సిద్ధుల చర్చ క్రోడీకరింపబడినది. దానిలో శక్తి తత్త్వమునకు ప్రాధాన్యమీయబడినది. వజ్రయానులు శూన్యవాదులు, స్త్రీ జననేంద్రియమును పద్మస్వరూపముగా, పురుష జననేంద్రియమును వజ్రప్రతీకగా భావించిరి. సాధనలో చండాలి లేక డొంబిక స్త్రీ ఉత్తమమైనదని చెప్పిరి. "ధ్యానములో ఏకాగ్రతకు మద్యపానము, మాంసభక్షణ, బిందురక్షణ, స్త్రీ సేవన అగత్యమని చెప్పిరి. "ప్రజ్ఞోపాయ వినిశ్చయసిద్ధి' అను గ్రంథములో ఇవన్నియు చర్చింపబడినవి." ప్రజ్ఞ, ఉపాయ, సంసార, నిర్వాణ, తత్త్వచర్య, దీక్ష, వజ్రాచార్యపూజ మొదలైనవి ఈ గ్రంథములోని విషయములు. ఇంద్రభూతి అనునతడు జ్ఞానసిద్ధి అను గ్రంథములో తాత్త్వక, సాధనాత్మక విషయములను వేచించెను. గుప్తయౌగిక క్రియ, స్త్రీసంబంధము ఈ మతములో ముఖ్యమైనది. వైరోచన, రత్నసంభవ, అమితాభ, అమోఘసిద్ధి, అక్షోభ్య అను దేవతలకు ఒక్కొక్క సహచరి దేవి ఉండును, లోచనవజ్రధాత్రీశ్వరి, పాండరా, తార, మాయకి–వీరు సహచరి దేవులు. సంభోగ కాలమునందు అనేక ఆసనములలోనున్న మూర్తి శిల్పములు నేటికిని అగపడును. ఏ జాతికి చెందిన అందమైన స్త్రీ వీరి సాధనకు అవసరమట. యోగధారణ, ధ్యానాసిద్ధి, కాయసాధన, తంత్రమంత్రము, ఇంద్రజాలము, జారణ, మారణము మొదలైన వానిని నాథ మార్గీయులు వజ్రయానమునుండే స్వీకరించిరి.

''వజ్రయానము, శైవమార్గము – ఈ రెండింటి సద్గీకరణ ప్రవృత్తియే సహజయానము "జ్ఞానేశ్వర'' (మహారాష్ట్ర) మహారాజు నాథ సంప్రదాయము సహజయాన సంపర్కముతోనే ఉదయించెను7.'' వామ మార్గమునకు చెందిన తాంత్రిక శాక్తములలో గూఢమైన ఆచార ధర్మములను విముక్తి చేయుటకు ప్రయత్నము జరిగెను. ఈ కర్తవ్యమును సహజయానమార్గీయులే చేపట్టిరి. క్రీ శ 8వ శతాబ్దమునుండి వైదిక లేక పౌరాణిక ధర్మముతో ప్రభావితమైన బౌద్ధ శాక్త మార్గములను జనులకు సులభగ్రాహ్యము చేయుటకు వీరు ప్రయత్నించిరి. ఈ సందర్భములోనే ఇస్లాంమతప్రభావము కూడ పెచ్చరిల్లినది సూఫీలు పంథీలు (సాధువులు) ఒక నూతన మార్గమును త్రొక్కిరి. ఈ సందర్భములో ఏ మతమును సర్వజనామోదముపొందజాలక పోయెను. ఇట్టి పరిస్థితులలో గోరక్షనాథుని మతము సహజయాన మార్గీయుల పంథాను అనుసరించెను.

వజ్రయానములో వజ్ర సంజ్ఞలైన అచ్ఛేద్య, అభేద్య, అవినాశి అనువానిని దృఢతరము చేయుటకు సరహప, కన్హప, ఇంద్రభూతి మొదలైన బౌద్ధసిద్ధాంతులు దీనికి 'సహజ' అను నామకరణము చేసిరి. బెంగాలు, బీహారు, ఒరిస్సా ప్రాంతములలో సహజయానము విస్తరించెను. జయదేవ, చండీదాసు అను వైష్ణవ కవులు 'రాధాకృష్ణుల ప్రేమ' సహజమైనదని ఉద్ఘాటించిరి. 'విద్యాపతి' మైథిలీ భాషలో రచించిన శృంగార కావ్యము మానవ సహజప్రేమను ఆవిష్కరించెను వైష్ణవులలో కృష్ణుడు, రాధ; శైవులలో శివుడు, శక్తి సహజప్రేమ గలవారు. దివ్యదేహధారణ నిమిత్తము కాయావేధను, ధనప్రాప్తి నిమిత్తము లోహవేధను సంపాదింప దలచిరి. దీనికై శ్రీ పర్వతములో, నాగార్జున కొండలో కృషిచేసిన సిద్ధులు సహజయాన సంప్రదాయమునకు చెందినవారు. క్రీ శ. 769 నుండి 809 వరకు జరిగిన కాలములో సరహపాదుడు సహజయాన సిద్ధుడుగా పరిగణింపబడెను. గురుకృప కావలెనని సహజయానులు కోరుదురు. ఇది నాథ సంప్రదాయమునకు అనుగుణమైనది.

వజ్రయాన పరంపరలో ప్రథమ ఇతిహాసిక సిద్ధ పురుషుడు 'సరహపాద.' సరహపాదుని గురువు శాంతి రక్షితుడు. ఇతని కాలము క్రీ.శ. 693 అని కొందరు చరిత్రకారుల మతము. సరహపాదుడు మగధ (త్రిపుర) బ్రాహ్మణుడు. అతని నాథపరంపర యిది—సరహపాద, శబరపాద, లుఈపా, విరూపా, దారికాపా, ఘంటాపా, మత్స్యేంద్రనాథ, గోరక్షనాథ, గహినీనాథ, నివృత్తినాథ, జ్ఞానేశ్వరులు. సరహపాదుని కాలము క్రీ.శ. 769—809 అని కొందరు చరిత్రకారుల **మతము.**

నాగార్జునుడు క్రీ.శ. 7వ శతాబ్దినాటి ప్రసిద్ధ రసాయన శాస్త్రజ్ఞుడు. సిద్ధనాగార్జునుడు వేఱు, ఆదినాగార్జునుడు వేఱు (ఆదినాగార్జునుని కాలము క్రీ.శ. 175—విజ్ఞాన సర్వస్వము సంపుటము—7 పుట.) సిద్ధనాగార్జునుడు తంత్రశాస్త్రజ్ఞుడు. ఇతడు శ్రీ పర్వతములో నుండి తారాదేవిని ఉపాసించెను. ఇతడు తాంత్రిక సాధనలో ప్రవీణుడు "బౌద్ధ నాగార్జునుడు వేఱు. ఇతడు క్రీ.శ. 10వ శతాబ్దిలో బ్రాహ్మణ కులమున జన్మించెను. ఇతడు శాస్త్ర సంపన్నుడు, మాంత్రికుడు. ఇతడు బౌద్ధ మతమును ప్రచారముగావించెను. మహాయాన సంప్రదాయమునకు అంతర్గతముగా 'మాధ్యమిక శాస్త్రము' ను లేదా శూన్యవాదమును నెలకొల్పెను ఇతని రచనలలో ప్రజ్ఞామూలశాస్త్ర టీక, ప్రజ్ఞాపారమిత శాస్త్రము, ప్రజ్ఞాప్రదీప శాస్త్రము, మూలమాధ్యమిక శాస్త్రము, మధ్యంతానుగమశాస్త్రము, దశభూమి, విభాషశాస్త్రము, ద్వాదశనికాయశాస్త్రము, మహాయానవింశిక మొదలైన అనేక గ్రంథములను రచించెను, ఇతడు మహాయాన మతప్రచార నిమిత్తము మాళ్వ, ఒరిస్సా, బెంగాలు మొదలైన ప్రాంతలములో పర్యటించెను ఇతడు అనేక విహారములను స్థాపించెను. ఇతడు ఆంధ్రదేశములో శ్రీపర్వతమునందు శతవర్షములు కాలము గడిపెనట." ఇట్లు నాథ మార్గమునకు చారిత్రక నేపథ్యము కన్పించుచున్నది.

శైవ మార్గము - నాథపంథా

నాథమార్గము శైవసంబంధమైనది.

పురాణోత్తర కాలములో విభిన్న శైవసంప్రదాయములు ఆవిర్భవించినవి. దానిననుసరించి క్రీ.శ. 10వ శతాబ్దమునకు పూర్వమే అన్ని శైవ సంప్రదాయముల స్వరూపము మనకు స్పష్టముగా అగపడును. ఒక అభిప్రాయమును అనుసరించి మాహేశ్వరుల వర్గములు రెండుగా నున్నట్లు కనబడును - పాశుపతశైవము, ఆగమశైవము. పాశుపతశైవులలో పాశుపతులు, లాకులీశులు, కాపాలికులు, నాథులు, రసేశ్వరులు ఉండిరి. ఆగమ శైవులలో శైవసిద్ధాంతులు, తమిళశైవులు, కాశ్మీరశైవులు ఉండిరి. పాశుపతులు శివావతారమును స్వీకరించుచుండిరి. ఆగమశైవులు శివావతారమును స్వీకరింపరైరి. వారు ఆగమములను తమ మూల గ్రంథములుగా పరిగణించుచున్నారు.

గోరక్షుడు శంకరుని అనంతరము జీవించినవాడు. శంకరుడు తన భాష్యములో పాశుపత సంప్రదాయమును విమర్శించెను. పాశుపతులు ఈశ్వరుని ఉపాదానకారణముగా లెక్కింపరని, వారి మతము 'ఔపనిషద' మతమునకు విరుద్ధమైనదని అతని అభిప్రాయము. ఆగమములను స్వీకరింపని ఈ మతము గుజరాతులో ఆవిర్భవించెను. అటుపిమ్మట నిది దక్షిణభారతదేశము, రాజస్థాన్ మున్నగు ప్రాంతములకు వ్యాపించెను. వీరు శివావతారమును కూడ స్వీకరించుచుండిరి. "కాపాలిక మతము ప్రాచీన పాశుపతమతమునకు చెందిన రెండవ సంప్రదాయము. ఇవి క్రీ.శ. 6వ శతాబ్ది ఉత్తరార్థములో ఆవిర్భవించినట్లు అగపడును. వీరి దర్శనములు, సాధనములు వామమార్గశాక్తేయుల దర్శనములను, సాధనములను పోలియున్నవి. భవభూతి 'మాలతీమాధవ' నాటకములో అఘోరఘంట, కపాలకుండల మనకు ప్రత్యక్షమగును[9]." కాపాలిక సంప్రదాయములో 'సోమ సంప్రదాయము' అనునది కూడ నుండెను. దక్షిణ దేశమునకు చెందిన కొన్ని శిలాశాసనములలో అరు శైవ సంప్రదాయముల ఉల్లేఖనము కలదు. అవి 1, భైరవ, 2. వామ 3. కాలాముఖ 4. మహావ్రత

5. పాశుపత 6. శైవసంప్రదాయములు. క్రీ.శ. 13వ శతాబ్దినాటికి భారతదేశములో కాలానన, కాపాలిక, లకులీశ, పాశుపత శైవ సిద్ధాంతము లను పేర్లుగల ఐదు శైవ సిద్ధాంతములు అధికప్రచారములో నుండినట్లు తెలియును. పాశుపత మతము క్రీ.శ. ప్రథమ శతాబ్దికి పూర్వమేయుండి నటుల మహాభారతమునుబట్టి స్పష్టమగును. పాశుపాత మతమును శ్రీకంఠ, లాకులీశులతో పాటు గోరక్షుడు కూడ ఆదరించెను. పాశుపతమతములో నాథ సంప్రదాయమను నేదేని ఒక సంప్రదాయముండెనని అంగీకరించినచో మత్స్యేంద్ర గోరక్షుల కాలము వరకు కేవలము గోరఖనాథులు వానికి ప్రతినిధులు.

"మూలపాశుపత మతము ఐదు తత్త్వములతో కూడినదని శంకరుడు నిర్వచించెను. వానిలో యోగము కూడ ఒకటి లాకులీశ సంప్రదాయసిద్ధాంతములు ప్రాయికముగా పాశుపతములవే, కేవలము సాధనలో మాత్రము కొంత అంతరము కలదు. క్రీ.శ. 9–14 శతాబ్దుల వరకు మాహేశ్వర సంప్రదాయములలో మిక్కిలి క్రియాశీలురైన వారు నాథ మార్గీయులు మరియు కాపాలికులు. నాథులకు కాపాలికులకు పరస్పరము సన్నిహిత సంబంధములుండెనని డాక్టర్ పర్కుహర్ అభిప్రాయము*10.*" "గోరఖనాథునికి పూర్వము నాథులు సుసంఘటితులై యుండలేదని, అదివారి ప్రాథమిక దశ అని తెలియును. ఈ సందర్భమున డాక్టర్ జె.ఎన్. పర్కుహర్ 'సర్వదర్శన సంగ్రహము' లో వర్ణింపబడిన 'రసేశ్వర దర్శనము'ను కూడ ఉల్లేఖించెను*11.*" మత్స్యేంద్ర గోరక్షాదులకు ఆగమములతో, కాశ్మీరశైవులతో సంబంధముండెనని తెలియును.

పాశుపత మత ప్రవర్తకుడు ఆచార్య శ్రీకంఠుడు. అతనికి లకులీశవసుగుప్తులతో సన్నిహిత సంబంధముండెను. వసుగుప్తుని గురువు శ్రీకంఠుడని చెప్పుదురు. శ్రీకంఠుడు తంత్రాగమముల ప్రవర్తకుడు. శివ సూత్ర రచయిత. వసుగుప్తుడు (క్రీ.శ. 9వ శతాబ్ది పూర్వార్థము) శివ సూత్రములను తన ప్రతిభతో సాక్షాత్కరింపజేసికొనెనట. శ్రీకంఠుడు

పాశుపత మతమునకు త్రికదర్శనమునకు ప్రవర్తకుడు ఆచార్యుడైనట్లు తెలియును. శ్రీకంఠుని కాలము వివాదాస్పదము. కాశ్మీరశైవమతములోనే కొందరు ఆచార్యులు కేవలము మోక్షమును లక్ష్యముగా పెట్టుకొనిరి; మరికొందరు భోగమును మోక్షమును రెంటిని లక్ష్యముగా నిడుకొనిరి. వారి సంప్రదాయములు భిన్నమై ఉండవచ్చును. మత్స్యేంద్రనాథుని కౌలమార్గము భోగమోక్ష ప్రాప్తికమైనది. గోరక్షనాథుడు అతని శిష్యుడే అయినను భోగమును సాధనమార్గములో హేయమైనదిగా భావించుచుండెను. త్ర్యంబకుని ద్వారా ప్రవర్తింపబడి, శ్రీకంఠ వసుగుప్తులద్వారా అద్వైత శైవ దర్శనముతో పరిపుష్టి నొందింపబడిన పాశుపతమత యోగ ప్రధానశాఖకు చెందిన ప్రసిద్ధ అనుయాయులలో గోరక్షనాథుని పరిగణన మిక్కిలి సమీచీనమైనది. "మత్స్యేంద్ర నాథుడు ఈ మాహేశ్వర మతమునకు చెందిన భోగమోక్ష శాఖ (కౌల మార్గము)కు ఒకానొక ప్రసిద్ధ ఆచార్యుడు, అభినవగుప్తుడుకూడ ఆపరంపరలోనివాడే."12 మత్స్యేంద్రుని వృత్తాంతమును విశ్వసించినచో అతడు తన పూర్వ సంప్రదాయమైన త్ర్యంబక మతమునకు అనుయాయి అని; అటుపిమ్మట అర్ధత్ర్యంబక కౌలమతమునకు ఆచార్యుడయ్యెనని తదుపరి గోరక్షుడతనిని పూర్వ సంప్రదాయమునకు మరలించెనని ఊహించుట మిక్కిలి సులభము.

ప్రాచీన మాహేశ్వర మతము అభివృద్ధి చెందుచు వచ్చినకాలములో వేదములపట్ల విముఖత, విరోధభావము అనుప్రవృత్తులు కనబడును. వర్ణాశ్రమ వ్యవస్థను కొందరు మన్నింపగా మరికొందరు మన్నింపరైరి. "సంస్కృత మహాభారతము శాంతి పర్వములో 'శివసహస్రనామ' ప్రసంగము కలదు. దానినిబట్టి స్వయముగా భగవంతుడైన శివుడు పాశుపత సిద్ధాంతమును ప్రకటించెను. అది కొన్నివిధముల వర్ణాశ్రమ ధర్మమునకు అనుకూలమైనది, కొన్నివిధముల ప్రతికూలమైనది13." తదనంతర కాలములో విభిన్న శైవసంప్రదాయములను పరిశీలించిన యెడల పరస్పర విరోధప్రవృత్తులు జీవించినట్లు కనిపించును. ఇది వేద విరోధమునకు వేద అనుకూల్యమునకు కూడ వర్తించును పాశుపత మతముకూడ ఈ విధమైన అపశ్రుతులను ఎదుర్కొనవలసివచ్చెను.

గోరక్షనాథుడు మాహేశ్వర, త్ర్యంబక మతానుయాయి, అద్వైతవాది, ఆగమానుయాయి. "పాశుపత మతమునకు ఆగమ మతమునకు భేదమున్నను నాథసంప్రదాయములో ఈ రెంటికి చెందిన కొన్ని ప్రవృత్తులు అభివృద్ధి చెందినవి. అందువలన గోరక్షుడు ఈ రెంటికి మధ్య ఒక సేతువుగా నిలిచెనని చెప్పవచ్చును. 14 గోరక్షుని సాధనము భోగమునకు ఎడమీయని యోగమోక్ష ప్రాప్తమైన సాధనము. మత్స్యేంద్రుని మతమును భోగమోక్షములు రెంటికి విహితమైన అర్ధత్ర్యంబక మతము బహుశః అతడు శాక్తమతానుయాయియై. దానికి అనురూపమైన సాధనకు ప్రచారకుడుగా నుండెను. ఒక విశేష పరిస్థితిలో శివశక్తులకు అభేదముండును. సాధకుడు కూడ అట్టి అనుభూతినే పొందును. అట్టి జీవనమునే గడుపును. అయినను సంప్రదాయిక దృష్ట్యా వానిలో భేదము తప్పక ఉన్నది. అందువలన ఒకవైపు మనము మత్స్యేంద్రనాథుని గురుత్వమును స్వీకరించుచు, రెండువైపున గోరక్షుడు అతని పూర్వ సంప్రదాయమునకు శిష్యుడని అంగీకరింపవలసి వచ్చును. శంకరాచార్యుడే క్రీ.శ. 8–9 శతాబ్దములలో తొలిసారిగా శైవసన్యాసులను సంఘటిత పరచెను. క్రీ.శ. 8వ శతాబ్ది వరకు భారతదేశములో బౌద్ధ జైన పాశుపతి కాపాలిక సన్యాసులుండిరి. సుమారు క్రీ.శ 11వ శతాబ్ది వరకు సన్న్యాసివర్గములు పూర్తిగా సంఘటితము కాలేదు' గోరక్షనాథుడుకూడసన్యాసియే. శంకరాచార్యునివలె జ్ఞానేశ్వరుడు కూడ సన్యాసియే. బౌద్ధులు క్షీణించిన పిమ్మట జైన సన్యాసులేకాక మరి రెండు సన్యాసి వర్గములుండెను. వారికి శివవిష్ణుదేవతలతో సంబంధముండెను. శైవసాధువులు సన్యాసులని, వైష్ణవ సాధువులు బైరాగులని పిలువబడిరి. జోగులు, యోగులు శైవసన్యాసులే. సన్న్యాసము తొలుత శైవ మతమునకు సంబంధించి ఉండెను. నాథమార్గ సాధువులకు కూడ సన్న్యాసి శబ్దము వ్యవహృతమగుచుండెను. ఈవిధముగానే అవధూత శబ్దము కూడ శైవ సన్న్యాసులకు అంతర్గతమైన 'కాన్‌ఫటా' యోగులకు వ్యవహృతమగుచుండెను. నాథులు ప్రాచీన మాహేశ్వర, పాశుపత, కాపాలిక సన్న్యాసుల వికసిత రూపమని కొందరు పెద్దల అభిప్రాయము.

"నాథయోగులకు కాపాలికులతోను, పాశుపతులతోను అఘోరులతోను సన్నిహిత సంబంధముండెను. దీనికి ప్రబలదృష్టాంతము లెన్నియో కలవు వీరికి వైష్ణవులలో కూడ సంబంధమున్నట్లు దృష్టాంతములు లభించును 15."

బెంగాలు వైష్ణవులలో యోగసాధన ప్రసిద్ధిచెందెను. కాపాలికులు కూడ యోగసాధన చేయుచుండిరి నాథుల వలెనే వారుకూడ హఠయోగ శిక్షణ పొందుచుండిరి. నాథుల శక్తుల దక్షిణాచారము, వామాచారము ఈ రెండు పద్ధతులు అల్పముగానో అధికముగానో వారిలో తప్పక కనబడును. దీనిని బట్టి పాశుపత, కాలాముఖ, కాపాలికాది విభిన్న శైవమతములు కూడ నాథసంప్రదాయమునకు పూర్వము నగల మూలసంప్రదాయములని స్పష్టమగును. ప్రాచీన కాలములో ప్రసిద్ధి చెందిన మాహేశ్వర శబ్దము పాశుపత పర్యాయవాచియే. ఈ విధముగా లకుల శబ్దము శైవ సంప్రదాయములకు వ్యవహరింపబడసాగెను. 'అధర్వ శిరస్ ఉపనిషత్తు'లో పాశుపతుల సాధన పద్ధతి విస్తృతముగా వర్ణింపబడినది. నాథయోగులకు చెందిన రెండు వర్గములలో ఒకటి 'కాన్‌ఫటా' రెండవది 'ఔఘడ్.' ఔఘడులు నాథ సంప్రదాయ దీక్ష ప్రక్రియలో పూర్తిగా పాల్గొనరు. వారు నాథుల జీవన పద్ధతిని కూడ పూర్తిగా అంగీకరింపరు. వారు తమ నామాంతములందు నాథస్థానములో 'దాస' శబ్దమును ప్రయోగింతురు. అయినను తాము నాథ పంథీయులమని చెప్పుదురు; గోరక్షనాథుని పట్ల శ్రద్ధాభక్తులను ప్రదర్శింతురు. "డాక్టర్ వి.ఎస్. పాటక్ 'కూర్మపురాణము" ఆధారముగా చేసిన విభజనను బట్టి గోరక్షనాథుడు పాశుపతులలో ఒకడుగా పరిగణింపబడును, ఇదే సమయములో అతడు వైదికుడని కూడ చెప్పబడును 16"

ఈ విధముగానే కాపాలిక మతమును తాంత్రిక మతమని, గోరక్షనాథుడు అవైదికుడని భావింప వలసియుండును. జాలంధరనాథుని శిష్యపరంపర జాలంధరుని కాపాలికునిగా భావించును. కావున జాలంధరుడు అతని శిష్య పరంపర అవైదికము,దానితోపాటు తాంత్రికము కూడ అగును.

'చిత్రా ప్రశస్తిలో గోరక్షనాథుడు పంచపాశుపతులలో ఒకడుగా చెప్పబడెను.'17

మత్స్యేంద్రుడు కౌలుడను సంగతి వనక ఖచితమే హర్షుని శాసనము బట్టి పాశుపతులకు కౌలులకు అత్యంత సన్నిహితత్వముండెను. గోరక్షనాథుడు సంఘటితపరచిన నాథ సిద్ధ మతముల కాపాలిక, లాకులీశ, అఘోర, సిద్ధయోగీశ్వరాది మతములు అంతర్భాగములుగా నుండెను. ఈ కారణము వలన నాథుల సాధన పద్ధతిలో అనేక విధములైన వైదిక, అవైదిక, తాంత్రిక, దక్షిణాచార, వామాచార తత్త్వములు అగపడును.

శైవ సన్యాసుల చరిత్రను బట్టి అనేక వైదిక శైవ సన్యాసులను శంకరాచార్యుడు పునస్సంఘటితము గావించెను. ఈ వైదికులు జ్ఞానకాండ యందు విశ్వాసము గలవారు. కొంతకాలమైన తరువాత దాదాపు క్రీ॥శ. 10వ శతాబ్ది ప్రారంభములో గోరక్షనాథుడు వైదికవ్యవస్థను, వైదిక జీవన పద్ధతిని వ్యతిరేకించు సన్యాసులను పునఃసంఘటితముగావించెను.'18

'నాథ సంప్రదాయము తాత్త్వికముగా ఒక యోగ సంప్రదాయము. ఈ సంప్రదాయము సిద్ధమతములోని ఒక విశేషరూపమునకు ప్రాతినిధ్యము వహించుననని డాక్టర్ శశిభూషణదాసుగుప్త అభిప్రాయము. ఈ సిద్ధమతము అతిప్రాచీనమైనదని, కాయసాధన అను పేరుగల ఒక విశేషమనో రసాయనిక ప్రక్రియకు ప్రాధాన్యమిచ్చునని డాక్టర్ గుప్తగారి అభిప్రాయము'19 దానిలక్ష్యము అచల పూర్ణ కాయము ద్వారా అమర ఆధ్యాత్మిక జీవనమును పొందుట. డాక్టర్ గుప్తను అనుసరించి ఈ సిద్ధ మతము ప్రాచీన రసేశ్వర మతముతో కూడ సంబంధము కలిగియుండెను.

'మత్స్యేంద్రనాథుని 'కౌల జ్ఞాన నిర్ణయము'లో ఉల్లేఖింపబడిన కౌలమతమే ముమ్ముందు నాథ పరంపర రూపములో అభివృద్ధి చెందెనని కొందరి అభిప్రాయము.'20 ఈ రెండు మతములను గూర్చి అధ్యయనము చేసినయెడల కౌలమతమే కాలాంతరములో సిద్ధ మతముగా ప్రసిద్ధిచెందినట్లు స్పష్టమగును. ''సిద్ధ దేహమునకు, దివ్యదేహమునకు భేదమున్నట్లు

డాక్టర్ దాసుగుప్త చెప్పుచు, నాథసిద్ధులకు రససిద్ధులకు భేదమున్నట్లు కూడ తెలిపిరి21.'

సిద్ధమత రసాయన మతములనుండి నాథమతమునకు పూర్వ పరంపర ఏర్పడినది. 'గోరక్ష సాహిత్యము చదివిన యెడల దానిలో ప్రాణాయామము లేక హఠయోగమునకు సంబంధించిన వివిధసాధనం వర్ణనయే ప్రముఖముగా కనిపించును, అయినను అచ్చటచ్చట నాగ, బంగ వనస్పతుల ప్రయోగముద్వారా కాయపరివర్తనము నందించు విషయము కూడ చెప్పబడినది. అయినను అది ప్రముఖముగా అగపడదు'22

ఈ విషయమును ఔషధ ప్రయోగముగా గ్రహింపవలెను. దీనిని పతంజలికూడ తన సూత్రములలో వివరించెను. 'గోరక్షనాథుడు ఒకచోట పారదసిద్ధిని గూర్చి చర్చచేసెను. కాని అది బిందు రక్షయొక్క ఔపమ్య విధానములో ఉన్నది. అది అప్రస్తుతముగానే వచ్చినది.'23

"భంగ ముఖి బ్యంద అగని ముఖి పారా!
జోరాపై సోగురు హమారా"

'భంగి, వనస్పతి, అగ్ని, పారదము — వీని ప్రయోగము ద్వారా కాయ పరివర్తన చేయవచ్చును అట్లెవరు చేయుదురో వారే మనగురువని''— (తాత్పర్యము) - కావున అది గోరక్షుని ఉపదేశము కాదు. రెండవది ముక్తి, కాయసిద్ధి, సూర్యచంద్రసాధన, సోమరసపానము లేక అమృతపానము మొదలైన విభిన్న క్రియలు మిక్కిలి వ్యాపకమైనవి, సర్వ ప్రసిద్ధమైనవి. వాని నాధారముగా చేసికొని ఏమతమునైనను సంప్రదాయము నైనను రసేశ్వర మతము నుండి ఉద్భవించినదని చెప్పజాలము. దీనిని ఆధారము చేసికొని నాథమతమును పతంజలికి పూర్వము వరకు తీసికొనిపోజాలము.

మత్స్యేంద్రనాథుడు ప్రాచీన సిద్ధ మతమునకు లేదా సిద్ధామృతమార్గమునకు అనుయాయి. దానిలో కులసాధనకు గాక అకుల సాధనకే ప్రసిద్ధి కలదు. దానినే గోరక్షనాథుడు అభివృద్ధిచేసెను. ఈవిధముగా సిద్ధామృతమార్గము ప్రతిష్ఠింపబడుచున్నది. ఆవిధముగానే

మత్స్యేంద్రుని గురుత్వము కూడ ప్రతిష్ఠింపబడుచున్నది. 'శైవులలో కొందరు ఘోర వేద విరోధులుండిరి. కొందరు అతివాద సాధనలకు వాసికెక్కిరి. వారిలో అనేకమంది శాక్తులు కూడ ఉండిరి. మత్స్యేంద్రుడు కౌల్జ్ఞాన నిర్ణయములో కొన్ని కౌల సంప్రదాయములను గూర్చి చర్చించెను.'24 ఇటువంటి సంప్రదాయములకు చెందిన ఏదోయొక వామమార్గమునకు చెందిన సంప్రదాయములో మత్స్యేంద్రుడు చేరి యుండెను. తన గురువును కాపాడిన పిమ్మట గోరక్షుడు శోధించిన శైవశాక్త సంప్రదాయములను పునస్సంఘటన చేయు కార్యములను ఆరంభించెను. ఎందుకనగా కాపాలికాది వివిధ మతములు మత్స్యేంద్రుని పూర్వము వరకు గోరక్షునికి ఎదురొడ్డి నిలిచియుండెను.

లాకులీశము పాశుపత సంప్రదాయమునకు వారసురాలు. దాని పరిణామమేమనగా ఈ సంప్రదాయములో గోరక్షనాథుడు లకులీశ అవతార ముగా భావింపబడెను. లకులీశ పాశుపత సంప్రదాయము కూడ తరువాత సిద్ధ సంప్రదాయములో విలీనమైపోయెను. భారతదేశములోని కాపాలిక మతమునకు సంబంధించిన ఘోర సాధనలకు తగినంత ప్రసిద్ధి చెందినవి. కాని మనకు శైవ కాపాలికుల వర్ణనమే లభించును. జాలంధర కృష్ణపాదులు రచించిన గ్రంథములను బట్టి వారు కాపాలికులు, వారి రచనలన్నియు వజ్రయాన మతమునకు చెందినవి. దీనిని బట్టి వారు బౌద్ధ కాపాలికులని ఊహింపవలసియుండును. " 'మాలతీ మాధవ' మను బట్టి సౌదామిని' అను ఒక బౌద్ధ భిక్షుణి శ్రీపర్వతముపై కాపాలిక సాధన నేర్చుకొనుటకై వచ్చినదట. అప్పుడు అచ్చట శైవ కాపాలిక సాధన ప్రసిద్ధి చెంది యుండెను.' 25 దీనిని బట్టి ఆకాలమున శైవ కాపాలిక సాధనయే ప్రసిద్ధి చెందెనని, దానితోబాటు వేర్వేరు సాధనలను స్వీకరించి బౌద్ధులు శైవులు పరస్పర సంబంధములను అభివృద్ధి గావించుకొనిరని స్పష్టము కాగలదు. మొదట మత్స్యేంద్రనాథుడు గోరక్షనాథుని పరంపరకు భిన్నముగా నుండెను. ఆ పిమ్మట అతడు గోరక్షనాథుని శాఖలో గలిసి పోయెను. సిద్ధమతము మిక్కిలి వ్యాపకమైన సంస్థగా నుండి యుండును. దానికి అనేకశాఖలు ఏర్పడి యుండును వానిలో జాలంధరనాథుని 'పా-పంథా' కృష్ణపాదుని భామారక, మత్స్యేంద్రనాథుని సిద్ధామృత

మార్గము, సిద్ధయోగినీ కౌలమార్గము, గోరక్షుని గోరఖనాథ శాఖ, ఆయీపంథ మొదలైనవి అనేకములుండెను. దీనిలోనే లాకులీశాది మతములు కూడ కొంచెము రూప భేదముతో లీనమై ఉండెను.

అతి ప్రాచీన మాహేశ్వర మతములో అంతర్గతముగా క్రీ.శ. 6వ శతాబ్ది వరకు కాపాలిక, పాశుపత, కాలాలన మొదలైన సంప్రదాయములు సంఘటితమై ఉండెను. పురాణోక్త రకాలములో విభిన్న శైవ సంప్రదాయము లేర్పడెను. పాశుపతులలో లాకులీశులు, కాపాలికులు నాథులు, గోరఖ నాథులు, రసేశ్వరులు చేరగలరు.

గోరక్షనాథుని వ్యక్తిత్వమును బట్టి, కృతులను బట్టి అతడు సంపూర్ణముగా పాశుపతశైవుడనిగాని, ఆగమిక శైవుడని గాని చెప్పుటకు వీలుపడదు అతడు ఈ రెండిటికి సేతువుగా కనబడును. శైవసన్యాసులలో పాశుపత కాపాలిక సన్యాసులకు విశేష ప్రాముఖ్యముండెను. ఈచర్చను బట్టి నాథ సంప్రదాయము ప్రాచీన మాహేశ్వర మతమునకు అంతర్గతముగా అభివృద్ధి చెందిన ఒక శైవ సంప్రదాయమని, కాలక్రమములో అనేక వైదిక, అవైదిక సంప్రదాయములు దానిలో విలీనమై, అది ఒక యౌగిక సంప్రదాయ మయ్యెనని స్పష్టమగును.

నాథ సంప్రదాయమునకు ఇతర సంప్రదాయములతో గల సంబంధము

కాశ్మీరులో వసుగుప్తుడు నెలకొల్పిన శైవ మతమునకు మూలము 'ప్రత్యభిజ్ఞా దర్శనము, సంవిత్ తంత్రము, స్పందశాస్త్రము, శాంభవాద్వైత దర్శనము, త్రికదర్శనము, ఈ శివ సూత్రములకు భట్ట భాస్కరుడు, వరదరాజు వార్తికములను వ్రాసిరి. క్షేమరాజు అను కాశ్మీర పండితుడు 'శివసూత్ర విమర్శిని' అను పేరుగల సవిస్తర గ్రంథమును రచించెను. 'క్రీ.శ. 854 లో భట్ట కల్లటాచార్యుడు 'స్పంద కారిక' ను రచించెను. "క్రీ.శ. 880 లో సోమానందాచార్యుడు 'శివదృష్టి' ని రచించి,

ఈ సంప్రదాయ మాహాత్మ్యమును విశదీకరించెను 26 ఉత్పలదేవుడు 'ఈశ్వర ప్రత్యభిజ్ఞ' అను ప్రౌఢ గంభీర గ్రంథమును, అభినవగుప్తాచార్యుడు "ఈశ్వర ప్రత్యభిజ్ఞావిమర్శిని" అను గ్రంథములను రచించిరి. ఆ విధముగానే తంత్రాలోక, తంత్రసార, స్వచ్ఛంద తంత్రాద్యనేక గ్రంథములు వెలువడినవి. వీనిపై గోరక్షనాథుని సంప్రదాయ ప్రభావము కలదు. కాశ్మీర శైవాగములలో 'ప్రత్యభిజ్ఞా దర్శనమే' ప్రథమ గ్రంథము.

పాశుపత సంప్రదాయము :- "పశుపతి లేక రుద్ర–శివోపాసన" అనునది మరియొక మార్గము ఇది పాశుపతమని పిలువబడినది. "యజుర్వేదములో శివుని 'పశుపతి' అని పేర్కొనిరి." 27 కార్య, కారణ, యోగ, విధి, దుఃఖాంత–మను ఈ ఐదు పదార్థముల స్వరూపమును పాశుపతమతము వివరించును. ఈ మతములో భస్మస్నానము, భస్మశయనము, ఉపహారము, జపము, ప్రదక్షిణ, హసిత, గీత, నృత్య, నమస్కార, డుడుఃకార (నాలుకతో, తాలువులతో ఎద్దు వలె శబ్దము చేయుట) మొదలైన వ్రత విధులకు ప్రాధాన్యమునిచ్చును.

"పాశుపతులు శైవమతము నందొక శాఖకు చెందిన వారు. ప్రారంభమునుండియు వేదవిహితమైన పూజా విధానమును నిరాకరించుట, ప్రకృతి శక్తులను దేవతలుగా, లేదా వారికి ప్రతినిధులుగా భావించి యోగము నొనరించుట మొదలగునవి ఈ మతస్థులకు సమ్మతము కాదు. విశ్వరూపుడగునీశ్వరుని యర్చించుట, ధ్యానించుట వీరి పూజా విధానము. శైవమత పారిభాషిక పదములు పతి, పశువు, పాశము, పశుపాశ విమోక్షణము మొదలగునవి వాడబడినవి. ఈ మతసిద్ధాంతములు 'శ్వేతాశ్వతరోపనిషత్తు' నందు సాధారణముగను, 'అథర్వ శిఖోపనిషత్తు' నందు స్పష్టముగను చెప్పబడినవి. ఈ ఉపనిషత్తు పాశుపతవ్రతమును గూర్చి యిట్లు ఆదేశించుచున్నది. "హృదయమందు లోభాగమున సూక్ష్మ శరీరమున్నది. అచ్చట క్రోధము, ఆశ, సహనము గలవు సమస్తములైన చేష్టలకు, కోరికలకు హేతువైన ఆశను నిర్మూలన మొనరించి మానవుడు త్రాగుట, తినుట, విహరించుటయందు పరిపాటిగ మెలగవలెను." 28

భస్మమును దేహమునిండ పూసికొని ప్రణవమంత్రమును ఉచ్చరించుచు, ఈశ్వరుని ధ్యాన మొనరించి ప్రత్యక్ష మొనరించు కొనవలెనని వీరి ఉపనిషత్తు బోధించును. పాసపతి శాఖ క్రీ పూ. 2వ శతాబ్దమునందేర్పడినదనియు, లకుల లేదా లకుట అను సంఘమును స్థాపించిన లకులీసుడు ఈ మత స్థాపకుడని తెలియును.

"పాసపతులకు దైవ నిర్ణయమునందు లేదా విధియందు పూర్ణ విశ్వాసము కలదు. జీవుని పుణ్య లేదా పాప కర్మముల మీద ఈ విధి ఆధారపడియుండదు "29 దైవము మీదనే ఆధారపడియుండును. ఈ విషయమునందు ఇతర వేదాంత మతసిద్ధాంతములతో నిది ఏకీభవింపదు ఇతర సిద్ధాంతములలో కారణము వలన కలిగినది కార్యము. కాని వీరికి ఇతరుల మీద నాధారపడియుండునది ప్రతిదియు కార్యము. ఇట్లు జీవాత్మ పరమాత్మ నాధారముగ గలిగియుండునది గనుక నిదియు కార్యమని వీరి సిద్ధాంతము. కార్యము మూడు విధములు — విద్య, కల, పసువు. విద్యయనగా ఎరుక లేదా జ్ఞానము, కలయనగా చైతన్య వంతులైన జీవుల మీద నాధారపడునట్టి అచేతన సృష్టి, పసవనగా బంధితుడైన జీవాత్మ.

ముక్త స్థితిలో జీవులు భగవంతునితో సమానులగుచు, ఆయనకు ప్రతినిధులవలె కర్తవ్యములను నెరవేర్తురు. సుఖదుఃఖములు అనుభవించి క్రమముగా విరక్తి చెంది మోక్షప్రాప్తికై దీక్షను గ్రహింతురు. ఆటివారు కుటుంబ భారమును పుత్రులకప్పగించి సన్యాసులగుదురు. పాసపతము కూడ నాథ సంప్రదాయముతో సంబంధము కలిగియున్నది.

కాపాలిక — కాలాముఖ సంప్రదాయము :— ప్రాచీన కాలమునుండి శివుని ఉగ్రప్రకృతిగా భావించు మత మొకటి గలదు. మనుష్య కపాలమును ధరించు శివభక్తులు కాపాలికులు. వీరికి అఘోర పంథులను మరియొక పేరు గలదు. ఈ సంప్రదాయాల బసుల ఆచారములు అతి ఘోరముగా నుండును. అట్టి ఘోరాచారములను కూడ ఘోరముగా పరిగణింపకుండుట వీరిమతము యొక్క విశిష్ట లక్షణ మగుటచే వీరి మతమునకు 'అఘోర మతమని' పేరు వచ్చియుండును "వీరు మద్య మాంసములను

స్వీకరింతురు. నరబలి, నరమాంస సేవనము, శ్మశాననివాసము, నరకపాలనములో భోజనము, మలమూత్ర భక్షణము, చితాభస్మధారణ, మంత్ర తంత్రములు, ఇంద్రజాలము మొదలగు విషయములలో వారు గోరక్షనాథుని గురువుగా భావింతురు. [30] భవభూతి 'మాలతీ మాధవ' నాటకములో కాపాలికుల వర్ణన గలదు. నరబలికి కేంద్రస్థానము శ్రీశైల పర్వతము.

మహా భైరవ, చాముండీ తదితర ఉగ్రదేవతలను వీరు ఉపాసింతురు. "ప్రబోధ చంద్రోదయ' నాటకములో కూడ కాపాలికుల వర్ణన గలదు ఆ నాటకములో మెదడు, ప్రేవులు, మహామాంసము — అనగా క్రొవ్వుతో యజ్ఞము చేయుదురు. బ్రాహ్మణుడు సురాపానము చేయును. మనుష్యుని తలతెగనరికి 'రుధిరాభిషేకము' చేయబడును. ఒక పురుషుని మహాభైరవునికి నైవేద్యము చేయుదురు. ఒక ఉన్మత్త భైరవునితో ఉజ్జయినిలో శంకరాచార్యులు వాదోపవాదములు చేసినట్లు తెలియును "[31]

"వర్ణాశ్రమాభినివేశము గల బ్రాహ్మణ మతమునకు ప్రతిద్వంద్విగా వెలుగుచూచిన మతములలో నిది యొకటి. భేద భావమునకవకాశమీయక యన్ని జాతులను, అన్ని వస్తువులను ఏవగింపు లేనపరుపకుండ ఏక రూపముగా భావి చవలెనని వీరి సిద్ధాంతము 'సమత్వదర్శనము' యొక్క అతి వాదముగా కన్పట్టుచున్నది."[32]

"కాపాలిక మతమునకు బౌద్ధుల సహజయాన, వజ్రయాన శాఖలకు సంబంధము కలదు. అవిధముగానే గోరక్షనాథుని సంప్రదాయమునకు, కాపాలిక సంప్రదాయమునకు సంబంధము కలదు. మాల, అలంకార, కుండల, చూడామణి, భస్మ, యజ్ఞోపవీతములతోపాటు ముద్రాధారణ కూడ గోరక్ష సంప్రదాయమునకు కలవు."[33] "మద్యపానము, స్త్రీ సంగమముతో మోక్ష ప్రాప్తి కలుగునని కాపాలికుల దృఢ విశ్వాసము. గాథాసప్తశతి' లో ఒక తరుణ కాపాలికుని వర్ణన కలదు "[34]

కాలముఖ సంప్రదాయము కూడ ఒక వామ మార్గశాఖ. క్రీ. శ. 10-12 శతాబ్దములలో ఈ మతము ప్రముఖముగా దక్షిణదేశమున ప్రచారము పొందినది. చిత్రదుర్గ, మైసూరు, బెంగుళూరు, తుంకూరు, కు, శిమొగ్గ, పానగల్లు, గదగ్, శ్రీశైలము మొదలగు ప్రాంతములు కేంద్రములుగా నుండెను ఈ మతము ముఖ్యముగా నిమ్న జాతులలో రము పొందినది."35

—తాంత్రిక సంప్రదాయములు :— శాక్త, తాంత్రిక మతములకు సంప్రదాయముతో సంబంధము కలదు. శక్తిని ఉపాసించుట వలన శాక్తులను పేరు కలిగినది. దుర్గ, ఉమ, భైరవీ, త్రిపురసుందరీ, చాముండ అను నామాంతరములతో శక్తిని వీరు పూజింతురు. శివుని నే 'శివశక్తి' వాస్తవములో స్త్రీ, పురుషులు వేర్వేరు అని వీరు ంతురు. శైవ, శాక్త, గాణపత్య, సౌర, వైష్ణవ ధర్మమార్గములనుండే త్రిక దేవతలు అవతరించిరి. వీరు స్త్రీ పూజను ప్రచారము నందుంచిరి. నవిధి, నిత్యార్చన, గ్రహణ, భూతశుద్ధి, న్యాసవిధి, యంత్రపూజ, ంలి, హోమ, మంత్ర, జపము మొదలైన వానికి వీరు ప్రాధాన్యమిచ్చిరి.

మద్య, మాంస, మత్స్య, ముద్ర, మైథున, అను పంచ ములకు శాక్త తాంత్రిక సాధనములలో విశేష ప్రాధాన్యమీయబడెను. రమే ముక్తిదాయిని. మద్యపానము వలన అష్టైశ్వర్యములు, మోక్షము ంచునని వీరి విశ్వాసము మాంస భక్షణము వలన సాధకుడు రాయణ' స్వరూపమును పొందగలడట. మత్స్య భక్షణము వలన దర్శనము లభించగలదట. ముద్రాధారణము వలన విష్ణు స్వరూపమును దగలడట మైథునము వలన సాధకుడు శివ సదృశుడు కాగలడట. ర్ణవ తంత్రము, ఆగమసారము, మేరు తంత్రము, విజయోత్తంత్రము నిర్వాణ తంత్రము, మొదలైన గ్రంథములను వీరు రచించిరి. లతో తాంత్రికులతో నాథ మార్గీయులు సంబంధమును పెట్టుకొనిరి. స్యేంద్రనాథుడు ఈ విధముగానే వామ మార్గావలంబి అయ్యెను.

కౌలమార్గీ తాంత్రికులు :— కౌలమార్గ తాంత్రిక సంప్రదాయములో మలమునకు శక్తికి ప్రాధాన్యమీయబడెను. కులశబ్దమునకు మూలాధారము క్రమము, జీవము, త్రికోణి, యోని; యోనిని ప్రత్యక్షముగా పూజించుట తాంత్రికుల కౌల మార్గము. ఆ పూజ శ్రీచక్రము నందు త్రికోణాకృతిలో యుండును. ఒక అందమైన యువతి యోనిని వారు ప్రత్యక్షముగా పూజింతురు. 'కుల' అనగా శక్తి, 'అకుల' అనగా శివుడు. వీని సామరస్యమే కౌలమార్గము. మద్యమాంసాది కులద్రవ్యములను కౌల మార్గీయులు సేవింతురు. ఈ సాధనలో భోగమే త్యాగమగును సంభోగ సుఖము సమాధి సుఖ మార్గము. "పంచమకారములు ప్రమాణముగా విష్ణము, వారామృతము, శక్తము, రక్తము, మజ్జలు అనునవి పంచపవిత్రములు. కులార్ణవ తంత్రమును' బట్టి —

"సురాదర్శన మాత్రేణ సర్వ పాపైః ప్రముచ్యతే।
తద్ గంధా ఘ్రాణ మాత్రేణ శతక్రతు ఫలం లభేత్."

భగలింగాత్మక సామరస్యమే శివశక్తుల సామరస్య స్వరూపము. ఈ మార్గమే శ్రద్ధ కౌల సాధనలో 'చాండాలి' యే బ్రాహ్మణ స్త్రీ కంటె శ్రేష్ఠము."36

కౌల సాధకుడు నిత్యము మద్యము సేవించును వారిమతము ప్రకారము మద్యమే శక్తి, మాంసము శివుడు, భోక్త సాక్షాత్ భైరవుడు. "కులార్ణవ తంత్రము" లో ఇవన్నియు చెప్పబడినవి ఎవరి నోటినుండి మద్య గంధము వెలువడునో వాడు స్వయముగా 'పశుపతి' అయిన శివుడు కాగలడు. కౌలికుల ప్రకారము ఈ అనాచారములే సదాచారములు. అకార్యములే సత్కార్యములు. అసత్యమే సత్యము, అభక్ష్యమే భక్ష్యము అపేయమే పేయము. అగమ్యమే గమ్యము వీరికి విధినిషేధములు లేవు. పుణ్య పాపములు లేవు. స్వర్గ నరకములు లేవు. సర్వ శోషణ చేయువాడు సూర్యుడు. సర్వభోగములను అనుభవించు వాడు అగ్ని. అందువలన సర్వభోగములను అనుభవించుటలో పాపము లేదని కౌల మార్గీయులు భావించి అలిప్తులుగానే యుందురు. ఈ విధముగా వారి దృష్టిలో మూర్ఖుడే సర్వజ్ఞుడు, అధముడే ఉత్తముడు "37

కులార్ణవ తంత్రములో 'యోని పూజా విధి' సవిస్తరముగా వర్ణింపబడినది.38

వీరి ముఖ్య సంప్రదాయ విధి భైరవ చక్రము, స్త్రీ, నటి, కాపాలికి, వేశ్య, రజకి, నాపిత, బ్రాహ్మణి, శూద్ర, గోపాల, మాలకార, వనకన్య -వీరిలో ఒకరు భైరవ పూజకు ఉపయోగింపబడుదురు.

సర్వ పురుషులు భైరవులు, సర్వస్త్రీలు భైరవినులు అగుదురు. అర్ధరాత్రి వేళ మద్యసేవనానంతరము భైరవి భైరవుల కామక్రీడ ప్రారంభము కాగలదట. ఇది సురత యజ్ఞము. చాతుర్వర్ణ్యాలకు వెలిగా నున్న స్త్రీని 'సహజాసహజీ' అందురు. ఇట్టి విధులెన్నో తాంత్రికాంతములు శాక్తాంతములుగా, ముఖ్యముగా కౌల మార్గాంతములుగా ఉన్నవి. శ్రీచక్ర పూజలో జాతి భేదములు లేవు పురుషులందరు శివస్వరూపులు, స్త్రీలందరు శక్తిస్వరూపిణులు.

స్త్రీ పూజ, యోని పూజ, పంచమకారాత్మక సేవనము మధ్య యుగములలో జరుగుచుండెను. ఇది తాంత్రిక, వామాచార పద్ధతి. మధ్య యుగములనాటి శాక్త, తాంత్రిక పద్ధతి యిది. "మహానిర్వాణ తంత్రము'39లో ప్రియే, మద్యము అనగా తేజస్సు, మాంసమనగా వాయువు, మత్స్యమనగా నీరు; ముద్ర అనగా పృథ్వి, మైథునమనగా అన్నిటికి ఆధార భూతమైన ఆకాశము ఓ దేవీ! ఈ పంచ తత్త్వములను ఎఱిగి కౌలధర్మమును ఆచరించిన మనుష్యుడు "జీవన్ముక్తుడగును" అని చెప్పబడినది.

వీరశైవ లింగాయత మతములు :

క్రీ.శ. 12వ శతాబ్దిలో బసవేశ్వరుడు వీరశైవ మతమును స్థాపించెను. దీనికి పూర్వము పంచాచార్యులు స్థాపించిన శైవ మతముండెను. "బసవేశ్వరుని భక్తిమార్గ షట్ స్థల సిద్ధాంతము ప్రసిద్ధి చెందినది. అవి భక్తస్థల, మహేశ్వర స్థల, ప్రసాదీస్థల, ప్రాణలింగిస్థల, శరణస్థల, ఐకస్థలములు. భక్తి మార్గము ఈ ఆరు విధములుగా విభాగింపబడినది. ఈ సిద్ధాంతములో కర్మ, భక్తి, జ్ఞాన మార్గముల సమన్వయము కలదు".40

బసవని మార్గము అస్పృశ్యులకు సంపూర్ణముగా తెఱువబడె
స్త్రీలకు కూడ దాని యందు ప్రవేశముండెను. ఆ మతములలో గృహ
శ్రమ ధర్మమునకు ప్రాధాన్యము కలదు. వారు మానవ శరీరమునే కై
ముగా పరిగణించిరి. వర్ణధర్మములను, మూర్తిపూజను, వారు వదలి
మెడలో లింగధారణ చేసిరి. వారందరు లింగాయతులు. వారు సద్
పాకులు. వారు జాతిభేదములను పాటించినవారు కారు. గురు, లి
జంగమ, పాదోదక, ప్రసాద, విభూతి, రుద్రాక్ష, ఓం నమశ్శివా
ఇత్యాది మంత్రములు వారి మతమునందు కలవు.

ఈ మతమునకు కూడ నాథ సంప్రదాయముతో సంబం
కలదు. వీరశైవ మతమునకు పంచాచారములు కలవు-సదాచార, గణా
నిత్యాచార, శివాచార, లింగాచారములు. వారు శుద్ధ నైతిక జీవనవ
కోరుదురు. సత్యధర్మములను రక్షింపగోరుదురు. లింగపూజకు
ప్రాధాన్యమిచ్చెదరు. పంచాచార్యుల పేర్లు ఇవి- 1. రేణుకారాధ్యు
2. మరుళారాధ్యుడు 3. ఏకోరాముడు 4. పండితారాధ్యుడు 5.
రాధ్యుడు. మహారాష్ట్రలో 'సుధాకర యోగశ్వర' అనునతడు 'వీర
ధర్మ పతః ఇతిహాస ఎ తత్వజ్ఞాన అను గ్రంథము రచించెను.

రసేశ్వర సంప్రదాయము :

ఆదినాథ శంకరుని పూజించు సంప్రదాయమునకు రసేశ్వర
దాయమని పేరు. వారిలో సక్రి, సోమేశ్వర, గోవింద భగవత్పాదా
గోవిందనాయక, చర్పటి, కపిల, వ్యాళి (గౌరన నవనాథ చరిత్రలో
పాత్ర), కాపాలి, కుండలాయన మొదలైన ఆచార్యులు కలరు.
నాగార్జునుని 'రస రత్నాకర', గోవింద భగవత్పాదాచార్యుని 'రసహృద
విష్ణుస్వామి 'సాకారసిద్ధి' వీరి ముఖ్య గ్రంథములు

'జీవేశ్వరైక్యతకు మానవ దేహము సుస్థిరముగా ఉండవ
వీరు వాదింతురు. దేహము సమర్థవంతముగా తేజోవంతముగా సుం
నవినవో, నానావిధములగు రోగముల నుండి వ్యాధుల నుండి శరీర
కాపాడుకొనవలెనవినవో, మోక్షసాధనకు దానిని యోగ్యముగా చేసికొ

ననిసబో. పారద భస్మముద్వారా సాధ్యముకాగలదని వీరు చెప్పిరి."41 పారద రసాయనమును సేవించిన యెడల శరీరము దృఢముగా, రోగరహితముగా వుండగలదని చెప్పిరి. సర్వవ్యాధులు నివారణ అయి ఆత్మజ్ఞానము సులభమగునని నుడివిరి. అభ్రకము, పారద —ఈ రెండిటి మిశ్రణముతో ఒక రసాయనమును చేయుదురు. అది అజరామరమైనది. చనిపోయిన వారిని కూడ బ్రతికించునట. దీనిని సేవించిన యెడల ఆకాశగమనము చేయవచ్చునట

గోరన నవనాథ చరిత్ర యందు నాథసిద్ధులకు సంబంధించిన విద్యలు పలుచోట్ల వర్ణింపబడినవి. ఈ విద్యలు రసేశ్వర వాదులయందును ఉండుటవలన నాథ మార్గేయుల హఠయోగమునకు, రసేశ్వర వాదుల మార్గమునకును సన్నిహిత సంబంధము కలదు.

	పుటలు
సంధానకరణి	– 104, 251
సంజీవశక్తి	– 119
సంజీవకరణి	– 251
శల్యకరణి	– 251
వజ్రకర్ణి	– 251
పరుసవేది	– 125, 218, 221
చింతామణి వరము	– 125
చింతామణి వేదికాస్థలులు	– 218
కాలవంచక శక్తి	– 112
సిద్ధరసకూపములు	– 218
ప్రకటసమాధి	– 112
పరకాయప్రవేశము	– 178
దివ్యౌషధములు	– 196
చతుర్విధ యోగముఖ్య సిద్ధులు	– 196
చతుర్విధ యోగభేదములు	– 249
కాయసంసిద్ధి	– 225

	పుటలు
కాయసిద్ధి	– 247
దేహసిద్ధి	– 226, 228, 249
ఘనవజ్రదేహుడు	– 249
కారణాఖ్య కాయము	– 231
సిద్ధ సూక్ష్మ స్థూల తనువు	– 231
రాజయోగము	– 176, 231
అణిమాది సిద్ధులు	– 176, 232
ఆకర్షణ విద్య	– 256
రసవాదము	– 232
రసవాదసారము	– 232
రసయోగవాదము	– 243
వయస్తంభవాదము	– 234
యోగభేదము	– 243
ధాతువాదము	– 242
మణిమంత్రయోగాది మర్మకర్మలు	– 232
సిద్ధ హేమ వాదము	– 238
ఆకలి నీరు వట్టును జరయు దనుకక పెక్కు వత్సరములు బ్రతుకుట	– 136

తన కావ్యమునందు పైన తెల్పిన సిద్ధుల విద్యలకు సంబంధించిన కథలను వివరించెను.

1. నిధానదర్శనుని కథ - తృతీయాశ్వాసము - పుట 122
2. కపోత వృత్తాంతము - తృతీయాశ్వాసము - 159
3. మీననాథుని పరకాయప్రవేశము - చతుర్థాశ్వాసము - 178
4. గోరక్ష, అల్లమప్రభువుల సంవాదము - పంచమాశ్వాసము - 223
5 నాగార్జున శిష్యుడు - రసవాదము - పంచమాశ్వాసము - 232
6. వ్యాళి సిద్ధుడు - కాయసిద్ధి - పంచమాశ్వాసము - 247

పైన తెల్పిన సిద్ధుల మహిమలు, వారు ప్రదర్శించిన విద్యలను బట్టి గౌరన నవనాథ చరిత్రలోని నవనాథసిద్ధులకు రసేశ్వర సిద్ధులకు సన్నిహిత సంబంధము కలదని ధ్రువపడును.

నాథ సంప్రదాయ అవతరణకు కారణమైన సాంఘిక రాజకీయ పరిస్థితులు

భారతదేశము విభిన్న జాతుల నివాస భూమి. గుప్త సామ్రాజ్యము విచ్ఛిన్నమైన తరువాత వచ్చిన హూణులు కూడ భారతీయ భాషను, మతమును, సామాజిక సంబంధమును, ఆహారపానీయములను, వేషభూషణలను స్వీకరించిరి. వారు బ్రాహ్మణులతోను, క్షత్రియులతోను వైవాహిక సంబంధములు ఏర్పాటు చేసికొనసాగిరి. మధ్యయుగములో సమాజ నిర్మాణములో జాతికి సంబంధించిన రెండు సమస్యలు ఎదురైనవి. మొదటిది –బయటి నుండి వచ్చిన హూణాది జాతులను సమాజములో కలిపివేయుట; రెండవది –సంప్రదాయ వ్యతిరేకులైన, ఆచార భ్రష్టులైన అనేక భారతీయ వర్గములను సంపూర్ణముగా స్వీకరించుట. రెండవ సమస్యతో బౌద్ధ, జైన, లోకాయత, పాశుపత తదితర వామమార్గ సంప్రదాయములు ముడిపడి యుండెను. "ఆచార గతి భేదములు ఉన్నందు వలన వీని సమాజీకరణలో తొట్రుతొటత అరుదికలిగెను. కాని తరువాత అన్ని సంప్రదాయములు ఒకదానితో నొకటి సంబంధమును నెలకొల్పుకొనెను *42*"

నాటి ధర్మ శాస్త్ర గ్రంథములన్నిట వర్ణముల, వర్ణ సంకరముల వివరణ కనిపించును. "మహాభారతము నందలి 'నహుషోపాఖ్యానము' బట్టి ఆకాలమందే వర్ణ సంకరము, జాతిమిశ్రణము నానాటికి పెరుగుచుండెనని తెలియును.*43*" "క్రీ.శ. 5-8 శతాబ్దుల మధ్య రచించిన 'శుక్రనీతి'లో ప్రతిలోమ అనులోమక్రమములో సంకర జాతులు వృద్ధియగుచున్న జాడలు అగపడును"*44*. క్రమక్రమముగా శూద్ర, అతిశూద్ర, అనచ్ఛూద్ర, పంచమ, అంత్యజ, అస్పృశ్య, అదృశ్య, చాండాల, విగర్హిత–ఇట్లు భేదోప భేదములు

పెరిగి పోవుచుండెను, వారి సంఖ్యకూడ అభివృద్ధి చెందుచుండెను. "సకుని మతము ననుసరించి జన్మతః ఉత్తమ వ్యక్తి యితరుల సంపర్కముచే నీచుడు కాగలడు. కాని జన్మతః నీచవ్యక్తి యితరుల సంపర్కముచే అధికుడు కాజాలడు"45. ఈ విధముగా వ్యష్టి వికేంద్రీకరణ విభాజన ప్రవృత్తి పెంపొందుచుండెను. విదేశీజాతులు మన దేశములోనికి వచ్చినందువలన సామాజికవ్యవస్థలో శిథిలత్వము ఏర్పడెను. వర్ణవ్యవస్థకు సంబంధించిన నియమములలో ఈషణ్మాత్రము ఉల్లంఘన జరిగినను విభిన్న సమూహములను, జాతులను శూద్రులుగా పరిగణింపసాగిరి. ఈ కాలమునకు చెందిన ధర్మశాస్త్రములలో పూర్వముకంటె అధికముగా శూద్రుల అయోగ్యతలను పరిగణనలోనికి తీసికొనసాగిరి.

ఈ విధముగా మధ్యయుగ పూర్వార్థము నందే సామాజిక విఘటనము, విభాజనముల ఫలితముగా జాతుల ఉపజాతుల సంఖ్య పెరిగిపోవుచుండెను. జన్మము, స్థానము, వృత్తి, సంప్రదాయము, ఆచారము మొదలైన వానిని ఆధారము చేసికొని నూతన జాతులు ఏర్పడసాగెను. ఆ విధముగానే వర్ణములలో కూడ **భేదోపభేదములు వృద్ధి చెందసాగెను.** సంకర వర్ణముల కాల్పనిక సిద్ధాంతము నూతన జాతుల నిర్మాణమునకు మిక్కిలి తోడ్పడెను. ఇదే విధముగా అనాచారము, భోజనము, వివాహము, సంపర్కము —వీని నిషేధము కూడ అంత్యజుల అస్పృశ్యుల అదృశ్యుల సంఖ్యను వృద్ధిచేసెను.

వర్ణవ్యవస్థవలెనే ఆశ్రమ వ్యవస్థ కూడ మధ్యయుగములో తన కఠోరత్వము వలన జాతుల సంఖ్యను అధికముగావించెను. వర్ణములు మౌలికముగా ఆర్యుల సహజ ప్రవృత్తిపైన వారి కర్మలపైన ఆపిమ్మట జన్మముపైన ఆధారపడియుండెను. ఆశ్రమములకు మూలాధారము సంస్కారము. జైన, బౌద్ధ సంస్కృతులు ఆశ్రమ వ్యవస్థపై తొలిసారిగ దెబ్బ కొట్టెను. ఈ సంస్కృతులలో వ్యక్తి ఏ వయస్సులోనైనను పరివ్రాజకుడు లేదా శ్రమణుడు అగుచుండెను. అతనికి ఎట్టి సంస్కారమును అడ్డు రాకుండెను. అపరిపక్వమైన శరీరము, అపరిపక్వమైన మనస్సుతో కూడిన భిక్షువులు దేశములో నిండిపోయిరి. అంతట భంగ కాలములో 'మనువు'

'ఆశ్రమాత్ ఆశ్రమం గచ్ఛేత్' అను సిద్ధాంతమును మరల పటిష్ఠము చేయ వలసి వచ్చెను. మధ్యయుగములో శంకరాచార్యులు బౌద్ధ, జైన శ్రమణుల సిద్ధాంతమును అపారముగ ఎదిరించినను ఆచరణలో అతడు అదే విధమైన శ్రమణ పరంపరకు పుష్టిని కలిగించినవాడయ్యెను. అది కేవలము బ్రాహ్మణుల కొరకే స్వీకరింపబడెను. వైష్ణవ శైవ శాక్త పాశుపత కాపాలిక ఇతర మతములలో సాధు సన్యాసుల సంఖ్య పెరిగిపోసాగెను. బౌద్ధ జైన శ్రమణుల లోటు వాటితో పూర్తి అయ్యెను.

భారత దేశములో క్రీస్తుకు పూర్వము రెండవ శతాబ్ది మొదలు ఏడవ శతాబ్ది వరకు సాంప్రదాయిక సన్యాసుల వివరణ ఏదియు లభించదు. ఏడవ శతాబ్దికి చెందిన సన్యాసులను సూచించు గ్రంథమును బట్టి రెండు శైవ సన్యాసి సంప్రదాయముల జాడ తెలియను. వారు పాశుపత, కాపాలిక మతములకు చెందిన వారు. "హ్యూయన్‌స్సాంగ్" వీనిని 'అబౌద్ధ సన్యాసి సంప్రదాయములు' అని చెప్పెను. అనగా 'హ్యూయన్‌స్సాంగ్' కాలమున ఉత్తర భారతదేశములో అత్యంత ప్రముఖ సన్యాసి సంప్రదాయములు ఇవేనని తోచును. ఈ విధముగా ఈ యాత్రికుడు జాలంధర (పంజాబు), అహిక్షేత్ర, వారణాశి మొదలైన ప్రదేశములలో సంచరించెను. అక్కడ తాను చూచిన పాశుపతమాహేశ్వర సన్యాసుల సంఖ్యను చెప్పెను. వారికి వివిధ శైవ మందిరములతో సంబంధమున్నట్లు తెలియును"*46*. ఈ విధముగా "క్రీ.శ. 8వ శతాబ్ది వరకు భారతదేశములో బౌద్ధ జైన పాశుపత కాపాలిక సన్యాసులు విశేషముగా అగపడుచుండిరి"*47*. అదే పరిస్థితి క్రీ.శ 11వ శతాబ్ది వరకు కొనసాగెను. దాదాపు 14వ శతాబ్ది ప్రారంభము వరకు ప్రతిభావంతుడైన సన్యాసి ఎవ్వరును మనకు లభింపరు. ఈ 11–14 శతాబ్దులమధ్య కాలములో పరమహంస విజ్ఞానేశ్వర్, గోరఖనాథుడు (జి.ఎస్. ఘురె ప్రకారము అతని కాలము క్రీ.శ. 11–12 శతాబ్దులు) తప్ప ఇతర మహాసన్యాసి ఎవ్వరును మనకు అగపడరు. "ఉత్తర భారతదేశములో ముఖ్యముగా ఈశాన్య భారతములో బౌద్ధమతముపైన అందరి కంటె గొప్ప దెబ్బకొట్టిన వాడు గోరఖనాథుడే"*48*. దాదాపు 13–14 శతాబ్దుల వరకు జాతుల వర్ణముల పరిస్థితి యిదే. మహమ్మదీయుల దాడులు క్రీ.శ. 8వ శతాబ్దము నుండి ప్రారంభమైనవి. కాని వారు భారత

దేశములో కాలూని నిలిచినది పృథ్వీరాజు కాలములోనే. నూతన పరిపాలన నూతన సంస్కృతుల సంపర్కము వలన సమాజములో మార్పు వచ్చినది ధార్మిక మర్యాదలు తత్కాలీన విధి నిషేధములలో ఏవిధమైన ఉల్లంఘన జరిగినను జాతిచ్యుతికి, వర్ణచ్యుతికి ప్రమాద మేర్పడుచుండెను. భారతదేశములో ప్రజలు నూతన పాలకుల మతమును ఏదో ఒక విధముగా స్వీకరించసాగిరి 'యథా రాజా తథా ప్రజా' అను సిద్ధాంతము ప్రాచీన కాలము నుండి ఉన్నది. కాని ఇది భారతదేశములో మహమ్మదీయుల ఆక్రమణలో నిజార్థమైనదని చెప్పవచ్చును.

"సామూహికముగా మతమును స్వీకరించుటలో ఒక జాతి యావత్తు నూతన మతమునైనను స్వీకరించును. ప్రాచీన జాతి, నూతన మతము — ఈ రెండింటి సమన్వయము వలన నూతన జాతులు ఆవిర్భవించెను. తరువాత భారతీయ మహమ్మదీయులను మూలమహమ్మదీయుల నుండి వేరుచేసి చూడ సాగిరి ఈ విధముగా ఆ యుగములో ఉత్తర భారతదేశములో హిందూ సమాజము రెండు వర్గములుగా విభజింపబడెను. మొదటి వర్గముపై బ్రాహ్మణులు పెత్తనము, మనుస్మృత్యాది మతగ్రంథముల పెత్తనముండెను. ఈ వర్గమునకు చెందినవారు తమ జీవితమును నియమములను ఈ మతగ్రంథము ననుసరించియే పాటించుచుండిరి. రెండవ వర్గముపై ఈ మత గ్రంథముల పెత్తనము ఏమియు లేకుండెను. వారిలో 'అకాల సన్యాసము' కూడ వెల్లుబడి అగుచుండెను. ఈ రెండవ వర్గము మోక్షసాధన కొరకు మానవ జీవితమును నియమబద్ధముచేయు వర్ణాశ్రమ వ్యవస్థను ఉపయుక్తమైనదిగా భావింపలేదు, స్వీకరింపలేదు"49. ఈ వర్గమునకు మతగ్రంథముల ఆవశ్యకత్వము కూడ గిట్టలేదు. "మోక్ష సిద్ధిని ముఖ్య లక్షణముగా నెంచు మతములు, సంప్రదాయములు ఈ మత గ్రంథములను యథాస్థితిని కాపాడు రక్షకులుగా పరిగణించుచుండెను. వీరు యోగాది శాస్త్రములను మోక్షరక్షకులుగా పరిగ్రహించిరి. యోగి మోక్షరక్షకమైన శాస్త్రమునకు అనుయాయి యగును"50 ఈ యోగులు, సిద్ధులు వర్ణాశ్రమ వ్యవస్థను స్వీకరింపరైరి. వారు తమ్ము 'అతి వర్ణాశ్రయులు' అని చెప్పుకొనుచుండిరి. వీరిననుసరించి పక్షపాతరహితమైన పిమ్మటనే బ్రహ్మప్రాప్తి లభించును. పక్షపాతమనగా

దేహాభిమానము. "నేను బ్రాహ్మణుడను, నేను క్షత్రియుడను; నేను సన్న్యాసిని' —ఇత్యాది సంకల్పమే దేహాభిమానము. అందువలన యోగి అతి వర్ణాశ్రమి కావలెనని చెప్పిరి"51. ఈ అత్యాశ్రమ శబ్దప్రయోగము ప్రాచీన సాహిత్యములో కూడ లభించును. చతుర్థాశ్రమ రూపములో 'సన్న్యాసము' అత్యధిక ప్రాచీనమైనది 'శ్వేతాశ్వతరోపనిషత్తు'లో జ్ఞానము అత్యాశ్రయుల కొరకే స్వీకరింపబడినది. (ఇక్కడ పరమహంస సన్న్యాసియే అత్యాశ్రమి). శంకరాచార్యులు దీని భాష్యములో అత్యాశ్రమి అనగా అత్యంత పూజనీయమైన ఆశ్రయముగలవాడని స్పష్టపరచెను. సాధన చతుష్టయ సంపత్తి మాహాత్మ్యము చేత తన దేహాదికములో జీవన భోగాదికములో విశ్వాసము లేన్నివారే అత్యాశ్రయులని పిలువబడుదురు. అనగా ఇది పూర్ణ వైరాగ్య అత్యాశ్రమి ముఖ్యలక్షణమని తాత్పర్యము. "స్మృతిని ప్రమాణముగా భావించి, మనస్సులో సర్వ వస్తువుల యెడల వైరాగ్యము కలినగిప్పుడే విద్వాంసుడు సన్న్యాసమును స్వీకరింపవలెనని 'శ్వేతాశ్వతరోపనిషత్తు' టీకాకారుడు వ్యాఖ్యానించినాడు"52.

అత్యాశ్రమి లేక అతివర్ణాశ్రమి శబ్దవ్యాఖ్యను బట్టి ప్రాచీన కాలములో యాజ్ఞిక క్రియల యందు విశ్వాసములేని లేదా వానిని వ్యతిరేకించు సన్న్యాసి వర్గమొకటి ఉండెనని స్పష్టమగును. అంతియేకాదు జీవితమునకు చెందిన ఏదశలోనైన (ఏ వయస్సులోనైన) వైరాగ్యము కలిగినచో సన్న్యాసమును స్వీకరింపవలెను. చాతుర్వర్ణ ఆశ్రమ సంపత్తి చేత పూర్ణ వైరాగ్యము కలిగి పరమహంస అయినప్పుడు అతడు అత్యాశ్రమి అగును. ఈ విధముగా అత్యాశ్రమి శబ్ద వికాసమును దృష్టియందుంచుకొనిన యెడల నాథసిద్ధుల స్థితి మనకు స్పష్టమగును. నాథమతము లేక గోరక్షనాథుని మతము దాదాపు క్రీ.శ. 10వ శతాబ్దములో ప్రచారము పొందెను. అది జాతి వర్ణ ఆశ్రమములకు సంబంధించినంతవరకు ఇట్టిమతమునే ప్రచారము చేయదొడగెను.

"గోరక్ష సిద్ధాంత సంగ్రహము' లో నాథమతము దృష్ట్యా ఈ శబ్దమునకు వ్యాఖ్యానము లభించును. ఈ గ్రంథములో గోరక్షుడు, మత్స్యేంద్రుడు, జాలంధరుడు, భర్తరీ, (భర్తృహరి) మొదలైన ప్రాచీన

నాథ సిద్ధుల సిద్ధాంతములు సంగ్రహింపబడినవి"53. నాథ సిద్ధుల మత మునుబట్టి నాథ సంప్రదాయములో ఏ జాతికి, వర్ణమునకు, ఆశ్రమమునకు చెందినవాడైనను దీక్షపొందవచ్చును. దీక్షితుడైన పిమ్మట యోగిలో జాతి, వర్ణ, ఆశ్రమ భేదముండదు. యోగి వీనికన్నిటికి అతీతుడు, అతి వర్ణాశ్రమి, ఇందువలన అతనిని 'పంచమాశ్రమి' అని పిలిచిరి. "బ్రిగ్స్" యోగులను సన్న్యాసులుగానే పరిగణించెను. వారి పరంపర శైవ సన్న్యాసులకు పాశుపతులకు చెందినదని నిశ్చయించెను"54. ఈ యుగమునకు చెందిన సామాజిక జాతీయ పరిస్థితులలో నాథ సంప్రదాయము, తదితర సంప్రదాయములు అవిర్భవించెను. యోగి శబ్దము మిక్కిలి విశాలమైన అర్థమును కలిగియున్నది ఈ శబ్ద వాచ్యులు కాన్‌ఫటులే గాక ఇతర సంప్రదాయములకు చెందిన యోగులు కూడ ఈ పరిధిలోనికి వత్తురు. కాని ఈ అన్నిటిలో గోరఖనాథ లేదా 'కాన్‌ఫటా' యోగులకు ప్రాధాన్యము కలదు. హిందూ, మహమ్మదీయ లిరువురు 'కాన్‌ఫటా' యోగుల సంప్రదాయములో చేరుచుండిరి. జన్మ లేదా కర్మను అనుసరించి కఠోర విభజన మేదియు లేకుండెను. వర్ణ విభజనమునకు మూలాధారము 'అర్థము'. చెందనవి ఈ మతములో హిందూ సమాజమునకు చెందిన కఠోర వ్యవస్థచే పీడితులైన వారికి, తిరస్కృతులైన వారికి కూడ స్థానము లభించుచుండెను. ఒక విధముగా ఇది నాథ సమాజము —'నా హిందూ నా ముసల్మాన్' సమాజము అయినను దాని జీవన పద్ధతి, సాధనా పద్ధతి, దర్శన పరంపర అన్ని విధముల ఆర్య జాతికి చెందినవి.

"మధ్యయుగములో మహమ్మదీయ దండయాత్ర, వారి పరిపాలన అనేక విధములుగా అనేకోపాయములతో హిందువులచే మహమ్మదీయ మత మును స్వీకరింపజేసెను. ఈ పరివర్తన సామూహిక రూపములో కూడ జరుగుచుండినటుల మహమ్మదీయ మత గ్రంథము చెప్పెను"55 మహ్మమ దీయుల పరిపాలనాకాల మంతట మహమ్మదీయ పరిపాలకులందరు తమ మత నియమములను పాటించిరి. ఈ యుగములో రెండు విషయములు ముఖ్యముగా గోచరించును. 1. జాతి భేదము విస్తరించును 2. పరస్పర సాపేక్షమైన మతగ్రంథముల మధ్య సంఘర్షణ జరిగెను. విజేతయైన జాతి మత గ్రంథము తన రాజకీయ బలముచే తన శక్తిని పెంచుకొనెను.

క్రీ. శ. 8–9 శతాబ్దములలో వర్ణాశ్రమ మర్యాదను పాటించని సాంప్రదాయిక వర్గములు ఆవిర్భవించినటుల మనము తెలిసికొంటిమి. వారిలో ఒక వర్గము వర్ణాశ్రమ మర్యాదనే గాక సిద్ధాంతమును కూడ పూర్తిముగా వ్యతిరేకించు చుండును. వారు తాము చతుర్వర్ణ ములకు, ఆశ్రమములకు సర్వదా అతీతులమని చెప్పిరి. ఈ రెండవ వర్గములోనే జోగులు, నాథమార్గీయులు, కాన్‌ఫటులు ఉండిరి. యోగులలో మహమ్మదీయులు, హిందువులు మున్నగు వారందరు చేరినట్లు జనగణన (Census) ను బట్టి స్పష్టమగును. "నేడుకూడ భారతీయ మహమ్మదీయులలో 'జఫర్ జోగి' అను సంప్రదాయముకున్నది. దాని అనుయాయులు యోగసాధన కూడ చేయుదురు. గోరక్షనాథుడు 'మక్కా' యాత్రకూడ వేసినటుల తెలియును. గోరక్షనాథులకు (గోరఖ్ నాథులకు) చెందిన కొన్ని కేంద్రముల ప్రధానులను 'పీర్' అని కూడ పిలుతురు. ఈ శబ్దప్రయోగము సామాన్యముగా మహమ్మదీయ సాధువులకు వర్తించును. ఇతరుల బారి నుండి కాపాడుకొను నిమిత్తము నాథ పంథీయులు 'పీర్' శబ్దమును గ్రహించినట్లు తెలియును"56.

నాథ మార్గీయుల ముఖ్యకేంద్రములు మహమ్మదీయ బాహుళ్యము గల ప్రాంతములలో నుండెను. ఆఫ్గనిస్థాన్, పశ్చిమ పంజాబు, కచ్ (కచ్ఛ) మొదలగు ప్రదేశములలో మహమ్మదీయుల సంఖ్య అధికము. ఈ ప్రదేశములలో కందహార, టిల్లా, ధినోధర్ (Dhinodhar) మొదలైన చోట్ల నాథ మార్గీయుల ముఖ్యకేంద్రములున్నవి. నాథ జోగుల సముదాయములో మహమ్మదీయులు కూడ దీక్షితులైనప్పుడు వారి ప్రభావముతో ఆయా మతముల ప్రధానులను 'పీర్' అని పిలువసాగిరి. 'గోరఖపూర' మఠాధిపతిని 'మహంతు' అనియే పిలుతురు కాని 'పీర్' అని పిలువరు.

నాథ మార్గయోగులు ఆచారహీనులైన, ప్రాచీన పరంపరకు వ్యతిరేకులైన సన్న్యాసులు. వీరు మొదట ఒక సంప్రదాయ రూపములో నుండిరి. పిమ్మట ఒక సాంప్రదాయిక జాతి రూపములో అభివృద్ధి చెందిరి. బ్రాహ్మణ 'వర్ణాశ్రమ వ్యవస్థ' నుండి వేరుచేయబడిన లేదా హీనులని పరిగణింపబడిన జాతులు, ఉపజాతులు ఈ అతి వర్ణాశ్రమి లేదా పంచమాశ్రమి సంప్రదాయాను యాయులైనవి. నాథమత సముదాయమంతయు

నాథమతమును స్వీకరించినందువలన గృహస్థ జీవితమును గడుపుచున్నందు వలన ఒక స్వతంత్ర సాంప్రదాయిక జాతి అయినది. దీనిని 'నాథమార్గ జోగి' లేదా 'జుగిజాతి' అని కూడ పిలుతురు. ఇది పాలవంశ రాజుల కాలములో ప్రసిద్ధిచెందెను. నాథమత మును స్వీకరించిన మహ్మమదీయులలో అధికులు మొదట హిందువులేనని తోచును. క్రీ. శ. 1891 నాటి జనాభా గణనను బట్టి భారతదేశములో యోగుల సంఖ్య 2,14,546. వీరిలో ఆగ్రా, అయోధ్య ప్రాంతములలో ఉన్న ఔఘడులు (కర్ణకుండలములులేని వారు) 5,319. గోరఖనాథులు 28,816. యోగులు (వీరిలో గోరఖ నాదులు కూడ ఉన్నారు) 75,387. యోగులలో 'కాన్‌ఫటా' సాధువుల సంఖ్య అత్యధికము.57

నాథ సంప్రదాయ ప్రవర్తకులు

నాథ సంప్రదాయమును గూర్చి భారతదేశములో ముఖ్యముగా మహారాష్ట్రమున ప్రచారము గావించిన ప్రథమ కవి మాలూ పండితుడు. అతడు మహారాష్ట్ర భాషలో ఓవీ వృత్తములో 'నవనాథ భక్తిసారము' అను పేర క్రీ. శ. 1319లో నాథుల చరిత్రను కావ్యబద్ధముగావించెను. కాలక్రమములో ఈ సంప్రదాయమును గురించి సంస్కృత హిందీ తదితర భాషలలో ఎన్నియో గ్రంథములు వెలువడినను అవి కేవలము సిద్ధాంత పరమైనవి. ఇట్టి పరిస్థితిలో నవనాథుల చరిత్రమును ఆంధ్రభాషలో కావ్యబద్ధము చేసిన ప్రథమాంధ్రకవి గౌరన అనిచెప్పవచ్చును. తన కావ్యమునకు శ్రీగిరి రచించిన గ్రంథము మాతృకయని అతడు చెప్పినను అది ఇంతవరకు లభ్యము కాలేదు. నవనాథులను గురించి ఆంధ్రులకు తొలిసారిగ పరిచయముచేసిన కీర్తి గౌరనకే దక్కినది. అతని అనంతరము అనంతామాత్యుడు (క్రీ. శ. 1435) 'భోజరాజీయము'లో భోజుని మృగయా వినోదమును వర్ణించుచు ఒక సిద్ధుని ప్రస్తావించెను 58 భోజుడు అలసి ఒక చెట్టు క్రింద విశ్రమించు చుండగా ఆ సిద్ధుడు తలక్రిందులుగా తపస్సు చేయుచుండెను. అతని పేరు 'సర్పటి'. అతడు ధారానగరమునకు పోయి

భోజుని కొలువు చవికెను సువర్ణము గావించెను మహారాష్ట్ర భాష నుండి తెలిగించబడిన 'భక్తి సార నవనాథ చరిత్రము' నందలి రససిద్ధుడైన చర్పటి నాథుడే ఈ సర్పటి కావోలును.

నాథులలో మిక్కిలి ప్రసిద్ధిచెందిన గోరక్షుడు అస్తవ్యస్తముగా నున్న పండ్రెండు శాఖలను ఒకటిగాచేసి వానికి 'బారాహపంథీ' యోగులని పేరు పెట్టినట్లు మనకు నాథ సంప్రదాయ చరిత్రను బట్టి తెలియును.59 దక్షిణ భారతదేశములో ముఖ్యముగా ఆంధ్రదేశములో శాఖలలో నేదియు స్థాపింపబడలేదని రొత్త రాహులు రచించిన నాథసంప్రదాయ చరిత్రలనుబట్టి స్పష్టమగును. కాని ఆంధ్రదేశమున నాథ సంప్రదాయముల కేంద్రమేదియు లేని యెడల, అది అల్పముగానో, అధికముగానో నాథ సంప్రదాయమును గూర్చి ప్రచారము చేయనియెడల గౌరన నవనాథ చరిత్రను ఏల వ్రాసి యుండునో అనూహ్యము. దీనినిబట్టి ఆంధ్రదేశములో నాథసంప్రదాయము సర్వత్ర వ్యాపించియుండకపోయినను పరిమిత ప్రదేశములోనైన దానికి స్థాన ముండెనని అది శ్రీశైల పర్వత ప్రాంతమే కాగలదని తోచును.* శ్రీశైల మల్లికార్జునుడు నాటినుండి నేటివరకు శైవులచే ఆదినాథునిగా పూజింపబడు చుండుట కూడ ఒకానొక కాలమున అచ్చట నాథ సంప్రదాయ కేంద్రము నెలకొని యుండెనని భావించుటకు వీలగు చున్నది.

నవనాథ చరిత్ర రచనకు గౌరనను ప్రోత్సహించిన శ్రీముక్తి శాంత భిక్షావృత్తి రాయడు ఆకాలమున శ్రీశైల మఠాధిపతిగా నుండెను. అతని పేరులోని శాంత, భిక్షావృత్తి శబ్దములు అతడు కాపాలిక మతమునో, పాశుపత మతమునో అనుసరించినట్లు తెలియజేయును. "బౌద్ధమతము ముక్కలు చెక్కలై పోగా మహాయాన, హీనయాన, సహజయాన, వజ్రయానములను ఉపమతములు వెలసినవి. ఆ మతమునకు అనుసరించిన వారిలో శాంత

---

* కర్ణాటకమున ఈ మత ప్రసిద్ధి శాసనములవల్ల తెలియుచున్నది. కర్ణాటక మునకు శ్రీశైలము సరిహద్దు గనుక -శ్రీశైల లింగమును నకలవర్ణాల వారును ముట్టుకొనవచ్చును. ఈ సంప్రదాయము శైవమే కనుక ఆంధ్ర ప్రాంతమున ఇందునుకనే నాథమత వ్యాప్తి అనుకొనవచ్చు.

పూర్వపదముగా పేరుగల వారు అనేకులున్నట్లు చరిత్రనుబట్టి తెలియును. దీనినిబట్టి ముక్తిశాంత భిక్షావృత్తి రాయడు బౌద్ధమత ఉపశాఖలలో ఏదో ఒక దానిని అభిమానించినాడని తోచును. "మహాపండిత రాహుల్ సాంకృత్యాయన్ ప్రకటించిన సహజయాన సిద్ధులలో 'శాంతిప' ఒకరు"60.

నన్నయ తిక్కనల మధ్యకాలములో ఆంధ్రదేశమున వ్యాపించిన అనేక మతములలో బౌద్ధమత ఉపశాఖలు కూడ కలవు. ఆ శాఖలతో కాపాలికులకు పాసపతులకు నిత్యసంబంధమున్నట్లు ఊహించుటకు నవనాథ చరిత్రయే ప్రబల తార్కాణము. ముక్తిశాంత భిక్షావృత్తి రాయడు శ్రీశైల మఠాధిపత్యము వహించిన కాలములో భారతదేశములోని పలుప్రాంతముల నుండి యోగులు, సిద్ధులు మొదలైనవారు శ్రీశైలమునకు వచ్చుచుండిరి. 'దక్షిణ కాశి' యని ప్రసిద్ధి చెందిన శ్రీశైలమునకు చైనా, టిబెట్టు (భోటా), నేపాలు, ఆఫ్ఘనిస్తాన్ మొదలగు దూరదేశముల నుండి యాత్రికులు వచ్చుచుండిరనుటలో సందేహము లేదు. నవనాథ చరిత్రకారుడగు గౌరనకు వారితో సంబంధమేర్పడి యుండును. వారు అందించిన సమాచారమును అనుసరించి అతడు ఈ ద్విపద కావ్యమును నిర్మించినట్లు విశదమగుచున్నది. అతడు మహారాష్ట్ర భాషలో రచించిన నవనాథ భక్తిసారము, సంస్కృత స్కంద, నారద పురాణములను, కన్నడములో చామరస (క్రీ.శ. 1450)లో రచించిన 'ప్రభులింగ లీలె' ను కూడ తన కథా రచనకు కొంత వరకు ఉపయోగించుకొన్నట్లు అనేక దృష్టాంతములు గలవు.

ఆంధ్ర దేశములో తిక్కన అనంతరము వైదిక మతమే గట్టిగా వేరూనినది. ఆ వటవృక్షఛాయలో నాథ సంప్రదాయము ఎదుగుబొదుగు లేక నశించిపోయినదని చెప్పవచ్చును. మనుమసిద్ధి తండ్రి 'చోడతిక్కరాజు' పరిపాలన కాలమునందు క్రీ.శ. 1245 లో ఒక శాసనము వెలసినది. అది నెల్లూరు జిల్లా ఉదయగిరి తాలూకాలో బయటపడినది. దీనిలో రసాయన, పదాంజన, ఘుటిక, కన్యకావాద, మంత్రవాద, ధూమ్రవాద, రసవాద, గారుడవాద మొదలగు విద్యలు ప్రచారము పొందినట్లు పేర్కొనబడినది. దీనితోబాటు ఆ శాసనమున సిద్ధవ్యాళి, నాగార్జున, సిద్ధ బుద్ధుల నామములు చోటుచేసికొన్నవి. "సహజయాన సిద్ధులలో వ్యాళి (భలిప) ఒకరు అని

ంపాదిత రాహుల్ సాంకృత్యాయన్ రచించిన పట్టికనుబట్టి తెలియును"61
న నవనాథ చరిత్రలో ఈ ముప్పురు కథా నాయకులుగా నున్నారు.
ంబట్టి క్రీ.శ. 15వ శతాబ్దికి పూర్వము వారు ఆంధ్రదేశములో ప్రసిద్ధి
ంనట్లు విశదముకాగలదు. గౌరన వారిని నాథులుగా పేర్కొనినాడు.
కి శిష్య సంతతి కూడ కలదు.

నాథులెవరు?

"విక్రమార్క చరిత్రము"ను పద్యకావ్యముగా రచించిన జక్కన
నకు కొంచెము పూర్వుడో లేక సమకాలికుడో అగును. శ్రీగిరి కవి
ంచిన పద్య 'నవనాథ చరిత్రము' జక్కన కాలము (క్రీ.శ. 1380-
ం0) నాటికి ఆంధ్రదేశములో ప్రసిద్ధిచెందినటులు ఇతని రచనను బట్టి
యును. నవనాథులు ఎవ్వరు? అను ప్రశ్నకు గౌరన నవనాథ చరిత్ర
 సమాధానము లభించుట కష్టము. జక్కన 'విక్రమార్క చరిత్రము'
క్రింది పద్యములో తొమ్మండు గురు నవనాథుల పేర్లు గలవు.

సీ. ఆదినాథునియవరావతారము పూని
మత్స్యేంద్రనాథుని మహిమ దనరి
సారంగనాథుని సామర్థ్యమును బొంది
గోరక్షనాథుని గుణము చాల్చి
సిద్ధ బుద్ధుని బుద్ధి చిత్త మునం జేర్చి
ఖరుని విద్యాధిక ఘనత జేర్చి
మేఘనాథుని మంత్ర వైఖరి వహియించి
నాగార్జునుని కళాశ్రీగమించి

తే. యా విరూపాక్షు డితడననతిశయిల్లి
యర్తి నవనాథ సిద్ధులకైక్యమైన
మోహనాకృతి యితడను మూర్తి దనరి
చిన్మయస్వాంతుడగు నొక్కసిద్ధవరుడు (వి చ. 6-4)

ఈ పద్యములో ఉదాహరించిన నవనాథుల నామములు గౌరన కావ్యములో గల నవనాథుల నామములతో కొలదిగా సరిపోలుచున్నవి. జక్కన పేర్కొనిన ఖరుడు గౌరన పేర్కొనిన ఖణికుడు ఒకడేనని తోచును. గౌరన నవనాథ చరిత్రమును పరిశీలించిన యెడల ఈ క్రింది నామములును నవనాథులవిగా పేర్కొనవచ్చును. 1. మత్స్యేంద్రనాథుడు (మీననాథుడు) 2. చౌరంగి (సారంగధరుడు) 3. గోరక్షనాథుడు 4. మేఘనాథుడు 5. విరూపాక్షనాథుడు 6. నాగార్జునుడు 7. ఖణికుడు 8. మంజునాథుడు 9 బుద్ధసిద్ధుడు (సిద్ధ బుద్ధుడు). గౌరన నవనాథ చరిత్రములో ఆదినాథుడు సాక్షాత్ శివుని నుండి ఉపదేశమును పొందినవాడు మత్స్యేంద్రనాథుడు అవిరళ యోగ విద్యాధికుడగు నితడు తక్కిన శివ యోగులందరికి (నాథులందరికి) మార్గదర్శకుడు. ఈతడు తానే స్వయముగా చౌరంగి, గోరక్షనాథులకు మాత్రమే ఉపదేశమిచ్చి, వారిని శిష్యులుగా స్వీకరించెను. మిగిలిన నాథులందరికి శిష్యులైన గోరక్ష, నాగార్జున నాథులచే ఉపదేశమిప్పించెను. కావున గౌరన నవనాథ చరిత్రములోని నవనాథుల నామములు పైన పేర్కొనబడిన తొమ్మండుగురు మాత్రమేనని తోచును. కాని జక్కన పేర్కొనిన నవనాథుల పేర్లు ఇవి 1. ఆదినాథుడు 2. మత్స్యేంద్రనాథుడు 3. సారంగధరుడు 4. గోరక్షనాథుడు 5. సిద్ధ బుద్ధుడు 6. ఖరుడు 7. మేఘనాథుడు 8. నాగార్జునుడు 9. విరూపాక్షుడు.

గౌరన రచించిన 'నవనాథ చరిత్ర' లోని నవనాథుల పేర్లను పలువురు పలువిధములుగా గుర్తించిరి. నవనాథులను గురించి మహారాష్ట్ర హిందీ, తెలుగు భాషలలో గ్రంథములు రచింపబడినవి. కాని అన్ని సాహిత్యములలోను వీరి నామములు కలియుట లేదు. ఈ నాథ మతమునకు మూల పురుషుడైన మీననాథుడు (మత్స్యేంద్రనాథుడు), చౌరంగి, గోరక్షుడు మొదలగు కొన్ని నామములు మాత్రము అన్ని భాషలలోను సమానముగా నున్నవి.

నవనాథ చరిత్రములోని పేర్లను ఈక్రింది విధముగా పలువురు పలు విధములుగా గుర్తించినారు—

1. డా. జి. నాగయ్యగారు 'ద్విపదవాఙ్మయము'లో (పుట 125) పేర్కొన్న పేర్లివి.

1. మీన (మత్స్య) నాథుడు 2. చౌరంగి (సారంగధరుడు) 3. గోరక్షుడు 4. మేఘనాథుడు 5. విరూపాక్షుడు 6. నాగార్జునుడు 7. ఖణికుడు 8. వ్యాళిసిద్ధుడు 9. గోరక్కుడు

2. డాక్టర్ టి. సుశీలగారు 'ఆంధ్ర ద్విపద సాహిత్య చరిత్ర'లో (పుట 95)

1. మీననాథుడు 2. సారంగధరుడు 3. గోరక్షసిద్ధుడు 4. మేఘనాథసిద్ధుడు 5. విరూపాక్షుడు 6. నాగార్జునుడు 7. ఖణికుడు 8. వ్యాళిసిద్ధుడు 9. గోరక్కునాథుడు అని పేర్కొనిరి.

3. 'సాహితీమంజూష' —సారస్వతవ్యాస సంపుటి అను గ్రంథములో గౌరన కవితా గౌరవమును గూర్చి వ్యాయము భాషాప్రవీణ తంగిరాల ఆంజనేయశాస్త్రిగారు (పుట 82) లో నవనాథులనిట్లు పేర్కొనెను.

1. శివనాథుడు 2. మీననాథుడు 3. సారంగధరుడు 4. గోరక్షనాథుడు 5. మేఘనాథుడు 6. నాగార్జునుడు 7. సిద్ధబుద్ధుడు 8. విరూపాక్షుడు 9. ఖణికుడు (కణికుడు)

గౌరన నవనాథ చరిత్రకు తొలిసారిగా పీఠికను వ్రాస్తూ డాక్టర్ కోరాడ రామకృష్ణయ్య గారు తమ పీఠికలో నవనాథుల పేర్లను గురించి ప్రస్తావించలేదు.

గౌరన నవనాథ చరిత్రకు మలిసారిగా పీఠికను వ్రాస్తూ ఆచార్య తుమ్మపూడి కోటీశ్వర రావుగారు నవనాథుల పేర్లిట్లు ఉగ్గడించిరి. (అముద్రిత పీఠిక)

1. మీననాథుడు–కావ్యనాయకుడు 2. చౌరంగి 3. గోరక్షుడు 4. విరూపాక్షనాథుడు 5. మేఘనాథుడు 5. నాగార్జునుడు 7. ఖణికనాథుడు 8. మంజునాథుడు 9. బుద్ధనాథుడు (సిద్ధబుద్ధుడు)

నాథ శబ్దార్థము ;

నాథ మతము లేక నాథ సంప్రదాయమునకు సంబంధించిన ప్రామాణిక గ్రంథములలో నాథ సంప్రదాయమునకు శాబ్దిక, సైద్ధాంతిక అర్థములు లభించును. 'రాజగుహ్యము' ననుసరించి 'నా' అనగా అనాది రూపము, 'థ' అనగా భువనత్రయమును స్థాపించుట. అనాదిగా నున్న తత్త్వమే నాథతత్త్వము. అది భువనత్రయస్థితికి కారణము.

"నకారో నాదిరూపం థకారః స్థాప్యతే సదా
భువనత్రయమేవైకః శ్రీ గోరక్ష నమోస్తు తే"62.

'శక్తి సంగమ తంత్రము' అనుసరించి 'నా' అనగా నాదబ్రహ్మము. అది మోక్షప్రదానము చేయును. దానిని గురించి జ్ఞాన బోధచేయును. 'థ' అనగా అజ్ఞాన సామర్థ్యమును నిలుపుదల చేయును.

"శ్రీ మోక్ష దాన దక్షత్వాత్ నాద బ్రహ్మమ బోధనాత్
స్థగిత జ్ఞానవిభవాత్ శ్రీనాథ ఇతిగేయత్"63.

ఈ రెండు గ్రంథములననుసరించి నాథతత్త్వము పరమతత్త్వము, అది భువనత్రయ కారణము, పరమజ్ఞానదాత, మోక్షదాత. "దీనిని 'గోరక్ష సిద్ధాంత సంగ్రహము' కూడ బలపరచును. ఆ గ్రంథముననుసరించి సృష్టి స్థితిలయ ప్రక్రియలో శక్తి విశ్వమును సృజించును శివుడు దానిని పరిపాలించును. కాలుడు దానిని సంహరించును. నాథుడు ముక్తినొసగును"64. "ఈ నాథునికి మూడు రూపములుండును. అద్వైతపరమైన నాథుడు ప్రాప్యదేవత. నిరాకార జ్యోతిరూప నాథుడు ధ్యేయము. ఆదిగురు రూపములో సాకారనాథుడు ఉపాస్యము"65. "ఈ అద్వైత పరమైన నాథుడు ద్వివిధములైన (నాదరూప, బిందురూప) సృష్టికి మూలము"66. సంసార సంబంధమైన పద్ధతి ఒడుదొడుకులతో కూడి యున్నదని ఒకచోట చెప్పబడినది"67. ఉదాహరణార్థము సంసారపద్ధతిలో ధర్మ, అర్థ, కామ, మోక్ష క్రమము స్వీకరింపబడును. కాని ఈ క్రమములో మోక్షమునకు ప్రథమ స్థానమీయక అంతిమస్థానమీయబడినది. "నాథ మతమును అనుసరించి వీనిక్రమ మిది –మోక్షము, ధర్మము, అర్థము, కామము. ఈ మతము

నకు అన్నిటికంటె ముఖ్యమైన పురుషార్థము మోక్షము. అనగా మోక్షదాత నాథుడే ఈ మతమునకు సర్వస్వము"68.

నాథశబ్దమునకు చేసిన శాబ్దిక, సైద్ధాంతిక వ్యాఖ్యలలో భేదమేమియు అగపడదు. ఉభయ వ్యాఖ్యలలోను నాథ శబ్దము పరమతత్త్వమును సూచించును. బౌద్ధ సహజసిద్ధుల 'బౌద్ధగాన ఓ దోహ'లో నాథ శబ్ద ప్రయోగము కలదు. సంస్కృత టీకాకారుడు మునిదత్తుడు నాథ శబ్దమునకు 'సద్గురు అని అర్థము చెప్పెను. నాథుల సంప్రదాయిక అర్థమునకు దీనికి పొత్తుకుదురుట లేదు.

గోరక్షనాథుడు కూడ నాథ శబ్దమును ప్రయోగించెను. 'గోరఖ బాణి'లో సంగ్రహింపబడిన రచనలలో నాథ శబ్దము రెండు అర్థములలో వ్యవహృతమైనది 69. ఒక అర్థమేమనగా రచయితయే నాథుడు. రెండవ అర్థమేమనగా బ్రహ్మ లేక పరమతత్త్వము. దీనికి ఉదాహరణము—

"తే నిశ్చల సదా నాథ కీసంగ।
నాథ కహంథా సచ్ జగనాథాన్॥

నాథ సంప్రదాయమునకు సంబంధించిన సాహిత్యములో ప్రయుక్తమైన నాథ శబ్దమునకు పరమతత్త్వము లేక బ్రహ్మ, గురువు అను నర్థములున్నట్లు స్పష్టమగును.

"నిర్గుణ సంత (సాధు) సాహిత్యములో కూడ ఈ నాథ శబ్దము ప్రయోగింపబడినది. రామానందుని పేర ప్రసిద్ధిచెందిన 'రామరక్ష' రచనలో నాథ శబ్దము నిరంజనుడు, ప్రాణపిండ రక్షకుడు అను అర్థములో ప్రయోగింపబడినది 70 కబీరదాసు నాథ శబ్దమును మాయావిజేత అను నర్థములో ప్రయోగించెను. నాథుని త్రిభువన యతి అని చెప్పెను"71. ఇది గోరక్ష సిద్ధాంత సంగ్రహములోని వాక్యములకు అనుగుణముగా నున్నది.

'యోగశాస్త్రములో" గోరక్ష సిద్ధాంత సంగ్రహము'ను అనుసరించి సృష్టిక్రమము ఇట్లున్నది. —శివుడు—భైరవుడు—శ్రీకంఠుడు—సదాశివుడు —ఈశ్వరుడు—రుద్రుడు—విష్ణువు—బ్రహ్మ—సృష్టి. ఈ క్రమములో నాథుడు ఈ సృష్టి క్రమమునకు పూర్తిగా అతీతుడు"72.

సిద్ధులు స్త్రీని స్వీకరింపలేదు. బ్రహ్మ, విష్ణువు, రుద్రుడు, దేవతలు, శేషాదినాగులు, మనుష్య, మొదలైన నరులు, అన్యపశుపక్ష్యాది జీవులు -- ఇవన్నియు స్త్రీలయందు ఉద్భవించినవి. కేవలము నాథుడొక్కడే మాయా విజేత అని 'గోరక్ష సిద్ధాంత సంగ్రహము'లో చెప్పబడినది"[73]. నాథుని పరమతత్త్వముగా స్వీకరించి అతనిని ప్రసన్నునిచేసికొనుటకై యోగ సాధనచేయు సాధకుల సంప్రదాయమే నాథ సంప్రదాయము. దీక్షానంతరము నామాంతములో నాథుడను బిరుదమును దాల్చిన వారి సంప్రదాయమే నాథ సంప్రదాయము. హఠయోగ సాధన చేసినందు వలన వారు యోగులని చెప్పబడిరి "ఈ యోగి శబ్దమునకు అత్యంత విశాలమైన అర్థము కలదు. 'కాన్‌ఫటులు' కాని సాధకు లెందరికో యోగశబ్దము వ్యవహృతమగు చున్నది. సాధువులకు, చమత్కారము చేయువారికి; సన్న్యాసులకు కూడ ఈ శబ్దము ప్రయోగింపబడినది. "కర్ణములకు రంధ్రములు పొడిపించుకొనిన వారు 'కాన్‌ఫటులని' పిలువబడుదురు. దీక్షా సమయమున ఈ క్రియ యాచరింపబడును. ఈ 'కాన్‌ఫటులు' భిక్షకుల రూపములో సన్న్యాసుల రూపములో మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర గంబానదీ ప్రాంతములో, నేపాలులలో కలరు''[74]. బెంగాలుకు చెందిన 'రంగపుర' యోగులు శైవులు. వారు గోరక్షుని తమ ఆదిగురువుగా పరిగణింతురు. తాము 'కాన్‌ఫటా' సంప్రదాయమునకు చెందినవారమని చెప్పుదురు. "'కాన్‌ఫటులు' గోరక్షనాథుని సంప్రదాయ పునఃసంఘటన కర్తగా లెక్కింతురు''[75]. దర్శని శబ్దమునకు మూలము దర్శనము. ఈ దర్శనమును 'కుండలము' అని కూడ పిలుతురు. కర్ణములకు రంధ్రములు వేయించుకొని స్ఫటికము లేక తదితర ధాతువు లేక దంతముతో కుండలధారణ చేయుచున్నందు వలననే వీరిని "దర్శనీలు' అందురు. ధనికులైన మహంతులు స్వర్ణ ముద్రను కూడ ధరింతురు. 'కాన్‌ఫటులు', 'దర్శనీలు' ఒక విధమైన సంస్కారమును పొందినవారు అగుదురు. కాని "దర్శనము' నకు ఆధ్యాత్మిక వ్యాఖ్యలు నాథ సంప్రదాయ గ్రంథములలో లభించును. ఈ దర్శనమును యోగులు దీక్షా సమయమున ధరింతురు. సాధకునికి పరమాత్మ దర్శనము లభించినదని దీని తాత్పర్యము. నాథ మార్గీయులు దీనిని అతి పవిత్రముగా పరిగణింతురు. అందుచేత దీనిని "పావిత్రీ'' అని కూడ పిలుతురు. కర్ణభేదనము

వలన నాడీ భేదనము జరుగును. దానివలన యోగసిద్ధులు లభించునట
వివిధ ప్రదేశములలో నాథ మార్గీయులు వివిధ నామములతో వ్యవహరిం
బడుచున్నారు. ''బ్రిగ్స్' అభిప్రాయము ప్రకారము వీరు పంజాబ
హిమాచలప్రదేశ్, బెంగాలు, బొంబాయి మొదలైన ప్రాంతములలో 'నాథ
పేరుతోను, పశ్చిమ భారతములో 'ధర్మనాథి' తదితర ప్రాంతములలో
'గోరఖ్ నాథి' 'కాన్ ఫటా' అను పేర్ల తోను వ్యవహరింపబడుచున్నారు''7
'గోరఖ్ నాథి' అను నామకరణము సంప్రదాయ ప్రవర్తకుడు లేక సంఘట
కర్త కారణముగానే జరిగినదని నిస్సందేహముగా చెప్పవచ్చును. ''పంజా
ప్రాంతములో మహమ్మదీయ వర్ణములో కూడ యోగులు లభింతురు. వారి
'రావల్' అను పేరుతో వ్యవహరింతురు''77. నాథ సాహిత్యము
ఈ పేర్ల ప్రయోగము కనబడదు. సిద్ధాంత ప్రతిపాదన సమయము
సామాన్యముగా 'నాథ సంప్రదాయము, సిద్ధ మార్గము, యోగమార్గ
యోగ సంప్రదాయము, అవధూతమతము అవధూతసంప్రదాయము' మె
లైన నామప్రయోగములు గోచరించును. సిద్ధాంత ప్రతిపాదన దృష్ట్యా 'మ
మహోపాధ్యాయపండిత గోపీనాథకవిరాజ్' సంపాద కవిత్వమున వెలువ
'గోరక్ష సిద్ధాంత సంగ్రహము' ప్రామాణిక గ్రంథము. దీనిలో ప
పాదింపబడిన సిద్ధాంతములు గోరక్షాది సిద్ధులచే అనుసరింపబడినవి. న
సంప్రదాయమునకు సిద్ధమత శబ్ద ప్రయోగము ఈ గ్రంథములోనే లభించ
ఇతర మతములను, సంసార నిమగ్నమైన సంప్రదాయములను త్యజి
సిద్ధమతమునే ఆశ్రయింపుడని ఈ గ్రంథములో చెప్పబడినది.

"హఠయోగ ప్రదీపిక' టీకలో ఆదినాథుడే ప్రథమనాథు
చెప్పబడినది. అతడు స్వయముగా శివుడని నాథ సంప్రదాయ వా
విశ్వాసము, మౌలికముగా సమగ్రనాథ సంప్రదాయము శైవమే. సర
మూల ఉపాస్య దేవత శివుడు.

నాథ మతమునకు చెందిన మరియొక అత్యంత ప్రామా
గ్రంథము 'సిద్ధ సిద్ధాంత పద్ధతి'. దీనిని పదునెనిమిదవ శతాబ్ద అం
భాగములో వారణాశికి చెందిన 'బలభద్ర పండితుడు' సంక్షేపించి,
సిద్ధాంత సంగ్రహము' అను పేరున రచించెను. ఈ గ్రంథనామము

క్యంత ప్రాచీన కాలము నుండి ఈ మతమును సిద్ధ మతమని పిలుచు
ం తెలియును. సిద్ధాంతమనగా వస్తుతః వాదిప్రతి వాదుల ద్వారా
ంబడిన అర్థమును చెప్పుట. ఈ సంప్రదాయములో ఈ అర్థము
బడలేదు. వీరి అభిప్రాయమును అనుసరించి సిద్ధుల ద్వారా
ంబడిన తత్త్వమే సిద్ధాంతము అందువలన వీరు తమ సంప్రదాయ
ములనే సిద్ధాంత గ్రంథములని చెప్పుదురు. "శంకరాచార్యుడు
ం దశలో నాథ సంప్రదాయ అనుయాయి అయినట్లు, ఆ దశలో
'సిద్ధాంత బిందు' గ్రంథము రచించినట్లు నాథ సంప్రదాయములో
వీరు తమ మతమును 'అవధూత' మతమని కూడ చెప్పుదురు.
సిద్ధాంత సంగ్రహము'లో తమ మతము అవధూత మతమేనని
డినది)

"అస్మాకమ్ మతమ్ త్వవధూత మేవ"78. (నామతము అవ
నే) కబీరుదాసు అవధూతను సంబోధించినప్పుడు ఈ మతమునే ఎల్ల
దృష్టి యందుంచుకొనెను. అప్పుడప్పుడు ఈ మతమునకు చెందిన
సాధువులను అతడు 'వచ్చిసిద్ధులు' (కచ్చేసిద్ధులు) అని పిలిచెను.
దాసు తన 'రామ చరితమానస' ప్రారంభములో నే సిద్ధమతములోని
గాసతవై పు వ్రేలెత్తి చూపినాడు.

గోరక్షనాథుడు యోగమును మేల్కొలిపి భక్తిని దూరము చేసెనని
దాసు అభిప్రాయమైనట్లు కనబడును. తులసీదాసు తన 'కవితావళి'లో
జగాయో భోగ భగతి భగాయోలోగ్' అని (ఉత్తరకాండ పుట 84)
్యానించినాడు మత్స్యేంద్రనాథుని కౌలజ్ఞాన నిర్ణయమును బట్టి అతడు
ాల సంప్రదాయమునకు అనుయాయి అని తెలియును. కాలక్రమములో
ం నూతనముగా వెలువరించిన సంప్రదాయము పేరు 'యోగిని కౌల
ము' అని డాక్టర్ 'బాగ్చి' అభిప్రాయము ఈ సిద్ధ కౌల మతమే
ందు నాథ పరంపరగా వికసించినది.

'సిద్ధ సిద్ధాంత పద్ధతి'లో ఈ మతమును సర్వశ్రేష్ఠముగా భావించు
కారణమేమి? కర్కశ తర్క ప్రాయులైన వేదాంతులు మాయగ్రస్తులు
మీమాంసకులు కర్మఫల చక్రములో పడిరి. వైశేషికులు తమద్వైత

బుద్ధిచేతనే కొట్టబడిరి. ఇంకను ఎంతో మంది దార్శనికులు కూడ తత్త్వ వంచితులైరి. సాంఖ్య, వైష్ణవ, వైదిక, వీరశైవ, బౌద్ధ, జైనులు -వీరందరు వ్యర్థముగా కష్టకల్పిత మార్గములో సంచరించుచుండిరి. హోమముచేయు అనేక దీక్షితాచార్యులు, నగ్నవ్రతులైన తాపసులు నానాతీర్థములలో సంచరించుచు పుణ్యార్థుల దుఃఖ భారముతో నలిగిరి. ఇందువలన ఏకైక మైన స్వాభావికమైన, అనగరణ సాధ్యమైన సిద్ధ మార్గమును ఆశ్రయించుటయే ఉపయుక్తముగా తోచినది. సిద్ధమార్గము అయిన ఈ నాథమతము అట్టిది.

'గోరక్ష సిద్ధాంత సంగ్రహము'లో శంకరాచార్యుని అద్వైత మతమునకు ఓటమి జరిగిన గాథ ఈయబడినది.79 "ఈ పరాభవము ఒక కాపాలికుని ద్వారా జగిగినది. ఈ గాథ చెప్పిన తరువాత గ్రంథకారుడు తనను అపార్థము చేసికొన కుండునట్లు తాను కాపాలిక మతమును అంగీ రించినట్లు భావింపవలదని, తాను అవధూత మతమునకు చెందినవాడినని చెప్పెను. కాపాలిక మతమును కూడ 'నాథుడే' ప్రకటించెను. ఎందుకనగ పండ్రెండుగురు కాపాలికాచార్యులలో మొదటి పేరు ఆదినాథునిదే పండ్రెండు గురు శిష్యులలో అనేకులు నాథ సంప్రదాయమునకు ప్రధాన ఆచార్యులు శాక్తమతము తంత్రానుసారి. దాని ఉపదేష్టలు కూడ నాథులే. నాథు తంత్రమును రచించెను. ఏలయనగా షోడశనిత్యాతంత్రములో శివుడు తాను చెప్పిన తంత్రమునే నవనాథులు లోకములో ప్రచారము చేసినట్లు తెలిపెను". శాక్తమతము ననుసరించి ప్రధాన ఆచారములు నాలుగు 1. వైదికాచారము 2. వైష్ణవాచారము 3 శైవాచారము 4. శాక్తాచారము. శాక్తాచారములు కూడ నాలుగు. 1. వామాచారము 2 దక్షిణాచారము 3. సిద్ధాంతాచారము 4. కౌలాచారము. వైదికాచారమున కంటె వైష్ణవాచారములు శ్రేష్ఠమైనవని, వీని కంటె గానపత్య, వానికంటె సౌర వానికంటె శైవము, వానికంటెను శాక్తాచారములు శ్రేష్ఠమైనవని 'షట్ శాంభవ రహస్య' అను గ్రంథములో చెప్పబడినది. "శాక్తాచారములలో కూడ వామ, దక్షిణ, కౌలాచారములు ఉత్తరోత్తర శ్రేష్ఠమైనవి. కౌల మార్గమే అవధూత మార్గము. ఈ విధముగా తంత్ర గ్రంథములననుసరించి కూడ కౌలమార్గము లేక అవధూత మార్గము శ్రేష్ఠమైనది. అందువలన శాక్త తంత్రముకూడ నాథానుయాయియే"80. తాంత్రిక అవధూత మా

ముల మధ్యభేదము కూడ చెప్పబడినది. తాంత్రికులు మొదట బహిరంగో పాసన చేయుచు, అంతములో క్రమముగా సిద్ధిపొందుచు 'కుండలినీ' శక్తిని ఉపాసింతురు. సారాంశమేమనగా ఇది అవధూత మార్గోపాసనమే.

ఈ విధముగా తాంత్రికుల కౌల 'మార్గము, కాపాలికమతము నాథ మతానుయాయులే యని నాథ సంప్రదాయ గ్రంథములే సాక్ష్యమిచ్చు చున్నవి. "కౌలజ్ఞాన నిర్ణయము'ను బట్టి అనేక కౌల మతములలో కౌలమత మొకటి. గోరక్షనాథుని గురువైన మత్స్యేంద్రనాథునికి ఈ యోగినీ కౌలమార్గముతో సంబంధమున్నట్లు కౌలజ్ఞాన నిర్ణయములో చెప్పబడినది. ఈ మార్గము కామరూపదేశములో ఉద్భవించినది. త్రిపుర సముదాయము నకు చెందిన అనేక మంది సిద్ధులపేర్లు నాథ మార్గీయులవే. కాశ్మీర కౌల మార్గములో మత్స్యేంద్రనాథుని మిక్కిలి భక్తి శ్రద్ధలతో స్మరింతురు.

భవభూతి రచించిన 'మాలతీ మాధవము'లో కాపాలికుల వర్ణన గలదు. అది చాలా భయంకరమైనది. వారు నరబలి చేయుచుండిరి గౌరన 'నవనాథ చరిత్ర'లో కూడ నరబలి ప్రస్తావన కలదు. కృష్ణకంధార భూపతి త్రవ్వించు తటాకమునకు నరబలి నిమ్మని జలదేవత కోరగా రాజు ఎవ్వరిని బలి ఇచ్చునోయని ప్రజలు భీతిల్లసాగిరి అట్టి తరుణము గోరంటకుడు రాజుతో తటాక బిలమార్గమున ఒక శివాలయమును కట్టించుమ నేను అందులో ప్రవేశింతునని చెప్పెను. గోరంటకుడు చెప్పినట్లు రాజ చేయగా అతడు దానిలోనికి పోయి తలుపులు మూసికొనెను. అంత జల దేవత సంతోషించి, మడుగంతయు నీరు నిండునట్లు చేసెను. అప్పుడ రాజు హర్షపులకిత గాత్రుడయ్యెను. కాని వారి మతము కాయాయోగమ నకు చెందినది. ఈ యోగము నాథ మార్గీయుల విశిష్టత. బౌద్ధ సిద్ధులలో ఇరువది నాలుగు (24) మంది సిద్ధులు రచించిన పదములు 'చర్యాచర వినిచ్ఛయ' అను గ్రంథములో సంగ్రహింపబడినవి. ఒక సిద్ధుని పేర కాహ్నపాద లేక కృష్ణపాద. ఆ గ్రంథములో ఇతని పదములే ఎక్కువగా నున్నవి. అతడు తనను కాపాలి లేక కాపాలిక అని, తన గురువు జాలం ధర నాథుడని చెప్పికొన్నాడు. "స్కంధ పురాణ కాశీఖండములో నవనాథు విన్యాస సందర్భములో జాలంధర నాథుని పేరు కనబడును. 'జాలంధ వసేన్నిత్య ముత్తరా పథమాశ్రిత"[81]

కాపాలిక మతము బయలు దేరుటకు ఒక మనోరంజకమైన కారణ మున్నట్లు 'గోరక్ష సిద్ధాంత సంగ్రహము' తెలుపును. 82 ''శ్రీ మహా విష్ణువు ఇరువదినాలుగు అవతారములు ధరించెను. మత్స్య, కూర్మ, నృసింహ మొదలగు రూపములలో తిర్యక్ జీవులవలె క్రీడ చేయసాగెను. కృష్ణుని రూపములో వ్యభిచారభావమును గ్రహించెను. పరుశరాముని రూపములో నిరపరాధులైన క్షత్రియులను రూపుమాపదొడగెను. అప్పుడు శివుడు కోపించి ఇరువదినలుగురు కాపాలికులను పంపెను. వారు విష్ణువు ఇరువదినాలుగు అవతారములతో యుద్ధముచేసి వారి తలలు నరికి వారి కపాలములు ధరించిరట. ఇందువలన వీరికి కాపాలికులని పేరు కలిగెను''.

జనశ్రుతిని బట్టి పండ్రెండు నాథ సంప్రదాయములలో ఆరు స్వయముగా ఆదినాథుడగు శివుడు నెలకొల్పెను. మిగిలిన ఆరు గోరక్ష నాథుడు నెలకొల్పెను జాలంధరనాథుని సంప్రదాయము నాథమార్గమునకు భిన్నమైనది, స్వతంత్రమైనది. జాలంధరనాథునకు కర్ణకుండలములు లేవు. కాని మత్స్యేంద్ర గోరక్ష నాథులకు కర్ణ కుండలములుండెను. వారిని 'కాన్‌ఫటా' అని పిలిచిరి. చెవులకు రంధ్రములను పొడిసించుకొని ముద్రా ధారణము చేసిన యోగిని 'కాన్‌ఫటాయోగి' అని పిలువసాగిరి. కర్ణకుండలములు లేనివారిని 'ఔఘడ్' అని పిలిచిరి.

గౌరన నవనాథ చరిత్రములో మీననాథుని వర్ణన ఇట్లు కలదు.

పొలుచు త్రిపుండ్రంబు పూఁతవిభూతి
తళతళమించు దంతంపు లాతాము
పొలుపారుపటికెంపుఁ బూసలపేరు
చెలుత కెంజడలును సింగినాదంబు
స్త్రైపట్టుగంతయు నిగనిగమించు
లడరెడుమణుల కామాక్షులు మెఱయఁ
దొడలపైఁజేతు లొత్తుగ నూఁది నడుము
నిక్కించి నిజముఖ నీరజం బెత్తి
తక్కకదృష్టిలోఁ దగుల మగుడిచి
మహనీయ యోగ సమాధిఁగూర్చున్న
యహిమాంశుతేజుని నామీననాథు (పుటలు 27–28)

కుఱుచ కెంజడల లోఁ గొప్పుగా నివిరి
చిఱుకొమ్ము లలవడఁ జేరిచి వెన్నెలలు
మునుముగా ననలొత్తు భూతి మైనెల్ల
నునుపుగా నలఁదె వీనులఁ గ్రొత్తమించు
దళుకొత్తు చంద్రకాం తంపుఁగామాక్షు
లలవడ నించి కట్టాణి ముత్యములఁ
బోలఁజాలెడు శంఖు పూసలమాల
మాలికగాఁబూని మఱి సమానంబు
గౌళరుద్రాక్షలు గరుడపచ్చలును
జాలఁగూర్చిన పేరు జాతిగాఁబూని
కడునొప్పు పద్మరాగంబులడాలు
కడలొత్తు నెరిపట్టు గంత వహించి
యలఘువిచిత్ర దివ్యౌషధమణులు
గల కక్షపాలయుఁ గరపంకజమున
లాగైన పిటికంపు లాతంబు వింత
బాగుగాఁగైకొని పచ్చవన్నియలఁ
బసను మించిన యోగ పట్టె బిగించి
మిసమిసమని జిగి మీఱెడు పొడల
నొఱపైన యొడ్డాణ మొనర బిగించి
మెఱుఁగులు గిఱికొని మెఱయు దంతముల
పోగుల రవము గొబ్బున మ్రోయ మెట్టి (పుట 82)

పై వర్ణనలనుబట్టి నాథసిద్ధులు ధరించెడు 'కుఱుచకెంజడలు, శరీరమునకు విభూతినలదికొనుట, శంఖుపూసలమాల, గౌళ రుద్రాక్షలు, కక్షపాల, యోగపట్టె, దంతపులాతాము, సింగినాదము మొదలగునవి నవనాథ ప్రథమాచార్యుడైన మీననాథుడు ధరించినట్లు స్పష్టమగును.

స్వతంత్రముగానున్న కాపాలిక మార్గము కొంత కాలమునకు గోరక్షమార్గములో అంతర్భాగమైపోయెను. కాని గోరక్షమార్గీయులకు కాపాలికులకు కొన్ని భేదములు నేటికిని నిలిచియున్నవి. గోరక్షమార్గీయులు

చెవి మధ్యభాగములోనే కుండల ధారణ చేయుదురు. కాని కానీఫాలు చెవి కొనలలో కూడ వాటిని ధరింతురు. జాలంధర నాథుని శిష్యుని పేరు కానీపా, కానుఫా, కాన్హాపా. కాలంతరములో జాలంధరనాథుని మతము కూడ గోరక్షనాథుని శాఖలో విలీనమైనది. ముద్రాధారణకు చెవికి రంధ్రము పెట్టుట అవశ్యకము. ఈ పని చిఱుకత్తితో గావింతురు. అందువలన 'క్షురికోపనిషత్తు'లో కత్తి మాహాత్మ్యమును గూర్చి వర్ణింపబడినది.

"ఈ కుండల ధారణ క్రొత్తదేమియు కాదు. ఎల్లోరా గుహకు చెందిన కైలాస శివ మందిరములో 'శివుని మహాయోగిముద్ర' కనబడును. ఇందు శివుని చెవిలో పెద్దపెద్ద కుండలములున్నవి. ఈ మందిరము క్రీ.శ. 8వ శతాబ్దిలో నిర్మింపబడినది. కాని ఈ కుండలములు 'కాన్‌ఫటా' యోగులవలె ధరింపబడియుండలేదు. కాని 'బ్రిగ్స్' ప్రకారము అవి 'కాన్‌ఫటా, యోగులవలె ధరింపబడినవి. అంతియేగాక తమిళనాడుకు చెందిన ఉత్తర్ ఆర్కాట్ జిల్లాలో 'పరశురామేశ్వర' మందిరము కలదు. దానిలోని శివమూర్తికి చెవులలో 'కాన్‌ఫటా యోగులకువలె కుండలము లున్నవి. ఈ మందిరమును క్రీ.శ. 1126లో పునర్నిర్మించిరి. దీనినిబట్టి ఆ మూర్తి అంతకు చాల పూర్వమే స్థాపింపబడి యుండెనని తెలియును. శ్రీ టి. ఎ. గోపీనాథరావు ఈ లింగమును వర్ణించుచు ఇది క్రీ.శ. 2 లేక 3వ శతాబ్దికి పూర్వమే వెలసినదని చెప్పిరి"[83]. మత్స్యేంద్రనాథునికి పూర్వమే కూడ కర్ణకుండలములు ధరించిన శివమూర్తులు ఉన్నట్లు దీనినిబట్టి ధ్రువపడును.

గౌరన నవనాథ చరిత్రలో మీననాథుడు మత్స్యోదరము నుండి వెలువడి, శివుని చూచిన సందర్భములో శివుని వర్ణన ఇట్లు గలదు:

''జడలలోఁ గడలొత్తు జాహ్నవి పెంపు
నొడిఁమై తెలిమించు నుడురాజుసొంపు
మరుని నెమ్మదమెల్ల మడఁచినకన్ను
నురురత్నకుండల యుగళంబు చెన్ను
మెడ నీలమణిలీల మించినకప్పు
కడునొప్పఁగట్టిన కరితోలువిప్పు

కురుఁ బున్కపూసలు గుచ్చిన పేరు
మరలఁ జర్మముకాసె మడఁచిననారు
నరుదుగా భూతిమై నలఁదినబాగు
సురగేంద్రు నందెగా నునిచినలాగు
గలమహాదేవుని కళ్యాణమూర్తి (పుట 20-21)

పై వర్ణనలో శివుడు రత్నకుండలములను ధరించినట్లు తెలియుచున్నది. శివునివలె నాథ సిద్ధులు కూడ చెవులలో కుండలములను ధరించెడివారు.

గోరక్షనాథానుయాయులు పండ్రెండు శాఖలుగా ఉన్నారు. జనశ్రుతినిబట్టి అస్తవ్యస్తముగానున్న నాథమార్గీయులను గోరక్షనాథుడు పునఃసంఘటన మొనరించెను. వారిని - 1. సత్యనాథీ 2. ధర్మనాథీ 3. రామపంథ 4. నటేశ్వరీ 5. కన్హడ్ 6. కరిలానీ 7. భైరాగ 8. మాననాథీ 9. ఆయీపంథ 10. పాగలపంథ 11. దజపంథ 12. గంగానాథీ అను పండ్రెండు శాఖలుగా విభాగించెను. ఈపండ్రెండు శాఖల కారణముగానే శంకరాచార్యుని దశనామ సన్యాసులవలె వీరిని 'బారహ పంథీ' యోగులని పిలిచిరి. ప్రతిశాఖకు ఒక నిర్దిష్ట ప్రదేశము కలదు. దీనిని వారు తమ పుణ్యక్షేత్రముగా భావించుచున్నారు. ఒకానొక పౌరాణిక దేవతనుగాని లేక మహాత్మునిగాని తమ మత ప్రవర్తకునిగా భావించుచున్నారు. ఆంధ్ర దేశములో ఇట్టిది ఉండినట్లు కనబడదు. పాగల పంథకు చెందిన ప్రవర్తకుడగు చౌరంగీనాథుడు (పూరణ్ భగత్-పంజాబు), గొంసి నవనాథ చరిత్రములో ఒక ప్రముఖ పాత్ర. ఇతని జన్మస్థానము 'అభోహర్' అయినట్లు అది పంజాబులోనున్నట్లు చెప్పబడినది. 'దజ పంథ'కు ప్రవర్తకుడు 'హనుమాన్ జీ' అతనిస్థానము గాని ప్రదేశముగాని తెలియదు.

"సంప్రదాయక గ్రంథములలో శివునికి (ఆదినాథునికి) ఇద్దరు ప్రధాన శిష్యులున్నట్లు పేర్కొనబడినది. వారు మత్స్యేంద్రుని, జాలంధర నాథులు. మత్స్యేంద్రుని ప్రియతమ శిష్యుడు గోరక్షనాథుడు. జాలంధర నాథుని శిష్యుడు కానుపా లేక కృష్ణపాద్. జాలంధరనాథుని సంప్రదాయము

కాపాలిక మార్గమును. ఈ కాపాలికులకు 1. ఆదినాథుడు 2. అనాది 3. కాల (కాలనాథ – టిబెట్టు – తారానాద్) 4. అతికాల 5. కరాళ 6. వికరాళ 7. మహాకాల 8. కాలభైరవనాథ 9. వటుకనాథ 10. వీరనాథ 11. శ్రీకంఠ 12. - - - - - - - - - అను పండ్రెండుగురు ఆచార్యులున్నారు. వీరికి 1. నాగార్జున 2. జఢభరిత 3. హరిశ్చంద్ర 4. సత్యనాథ 5. భీమనాథ. 6. గోరక్షనాథ 7. చర్పట 8. అవధ్య 9. వైరాగి (కర్ణరిపా – టిబెట్టు తారానాథ్) 10. కంథాదారి 11. జాలంధర 12. మళయార్జునులను పండ్రెండు గురు శిష్యులుండిరి. ఈ పట్టికలో అనేకులు నాథయోగులు కలరు." *84*

"గోరక్షనాథుని పండ్రెండు శాఖలపేర్లు పైన ఈయబడినవి. అవి కడుప్రాచీనమైనవి. కాని నేడు ప్రసిద్ధి చెందిన శాఖలివి — 1. సత్య నాథ 2. రామనాథ 3. ధరమనాథ 4. లక్ష్మణనాథ 5. దరియా నాథ 6. గంగానాథ 7. భైరాగనాథ 8. రావల్‌కేక నాగనాథ 9. జాలందగిప 10. ఆయీపంథ 11. కపిలానీ 12. దజనాథ. వీనిలో ఎన్నో ఉపశాఖలు కూడ కలవు. ఇవి అఫ్ఘనిస్థాన్ వరకు కూడ వ్యాపించినవి. మరియొక జనశ్రుతిని బట్టి మత్స్యేంద్ర నాథుడు నాలుగు సంప్రదాయములను నెలకొల్పెను. 1. గోరఖనాథీ 2. పగల్ లేక హర జనంగ (రావల్) 3. మీననాథ శివ తోర 4. పారశనాథ పూజ (పార్శ్వనాథ పూజ) చివరి రెండుశాఖలు జైనమతమునకు సంబం ధించినవి." *85*

నాథ మతమును అనుసరించిన చాల జాతులు గృహస్థ జీవన మును గడుపుచున్నారు. యోగులలో వివాహ సంప్రదాయము కూడ బయలుదేరినది. అక్కడక్కడ బ్రాహ్మణులు వివాహ సంస్కారములు చేయించుచున్నారు. కొన్నిచోట్ల నాథ బ్రహ్మణులను వారే ఆపని నిర్వ హించుచున్నారు. పంజాబులో గృహస్థ యోగులను 'రావల్' అని పిలుతురు. వీరు భిక్షాటనము చేయుదురు. ఏవో వింతలు చూపిగాని, చేతులు చూచి గాని తమ పొట్టను పోషించు కొందురు. సాలెలు, గొల్లలు మొదలైన జాతులవారు గృహస్థయోగులు గానున్నారు. నూలు వ్యాపారము యోగి

జాతుల ప్రాచీన వృత్తి. వీరిలో అనేక మంది గృహస్థ యోగులు మహమ్మదీయులైనారు. వివాహ మంత్రములలో గోరక్ష మత్స్యేంద్ర నాథుల పేర్లు వినబడును. క్రీ.శ.1921లో బెంగాలులోని గృహస్థ యోగుల సంఖ్య 3,65,910. నేడు వీరు తాము యోగి బ్రాహ్మణులమని చెప్పెదురు కర్నాటకలో 'తొగట' అను పేరుగల గృహస్థ యోగుల సంఖ్య 6,45,000 వీరు నూలు వ్యాపారము ద్వారా జీవింతురు. క్రీ.శ. 1901 నాటి జనాభ లెక్కలను బట్టి ఈ విషయము మనకు తెలియును. ఈ విధముగానే ఉన్ని వ్యాపారము చేసి జీవించు గృహస్థ యోగులు పంజాబు తదితర ఉత్తర భారతదేశ ప్రాంతములలో ఉన్నారు.

శూన్య లక్ష్యము :

గౌరన నవనాథ చరిత్రలో అల్లమ ప్రభువు గోరక్షునికి 'శూన్య లక్ష్యంబు మోచి దా శివ మార్గ మోక్షంబు' (నవ. చరిత్ర పుట 231) ను ఉపదేశించినట్లు వ్రాసెను. కనుక శూన్య లక్ష్యమునుగూర్చి వివరించుట కొక ప్రయత్నము చేయబడుచున్నది.

పిడుపర్తి సోమనాథుడు తన ద్విపద ప్రభులింగలీలలో 'శూన్య లక్ష్యము' నకు మాఱుగా 'శూన్యతత్త్వము' అనెను.

పాల్కురికి సోమనాథుడు తన గురుదేవుడు 'శివతత్త్వ సంపాది' (బసవ పురాణము - పుట 1) అని బసవపురాణ కృత్యాదిలోనే చెప్పెను. అతడు అల్లమప్రభువును నిశ్శరీరి—శరీరి, నిర్నామి - నామి, నిశ్శబ్ది–శబ్ది, వినిర్భావి - భావి, ద్వైతయోగ క్రియాద్వైతయోగక్రియాతీత యోగ క్రియాన్వితుడు '(బసవ 2-32) అని పేర్కొనెను. అల్లమప్రభువు బసవనికి 'నిరంతర పరమానంద సుఖము నూనిన శివభక్తి యుక్తి మార్గమును తెలిపినట్లు చెప్పెను.' (బసవ 2-36).

గౌరన ప్రయోగించిన శూన్యలక్షమునకును ఈ వర్ణనలకును సన్నిహిత సంబంధము కలదు. వీరశైవ గ్రంథములలో పలుచోట్ల శూన్యము, శూన్యపీఠము శూన్యబ్రహ్మ, శూన్యలింగ, శూన్యసమాధి, శూన్య

సంపాదన, శూన్యసంబోధ, శూన్య సింహాసన, శూన్యస్థల, శూన్యేష్ట లింగా
పారిభాషిక పదములు కనబడును.

బౌద్ధ దర్శనములో జీవాత్మ, పరమాత్మ, జగత్తు, పరలోకమ
వీనినిగూర్చి చర్చచేయదురు. అన్నియు అశాశ్వతమైనవని, అన్నివస్తువులును ప్రతిక్షణము నాశన మొందు చుండునని చెప్పుదురు. అనగా వస్తువు ఉన్న ఉన్నటులనే అగపడును. ఇది సూక్ష్మ వినాశము. సర్వము శూన్యమ అని బౌద్ధులు చెప్పుదురు. లోకములో గృహములు, మఠములు, ధ ధాన్యములు, పశుపక్షి, మృగకులము – మనుష్యులు – ఎల్లవస్తువులు నాశ మగును. ఇట్లు వస్తువుల పరిణామ స్వభావమును లక్ష్యించి బౌద్ధుల సర్వము శూన్యమందురు. దీనిని బట్టి శూన్యవాదమనీ ఒక సిద్ధాంతమున్న దని స్పష్టమగును. శూన్యతత్త్వము అనగా 'తత్త్వములు లేనేలేవు' అ అర్థము; దీనిని అసద్వాదమని పిలుతురు. ఇతర దర్శనములన్నిటిని 'సద్వా దములు' అని పిలుతురు. సద్, అసద్ అనుపదములకు వరుసగా ఉన్నది లేదు, వస్తువు - అవస్తువు, సత్యము – శూన్యము అని అర్థము.

"శూన్యతా వాసాన దానత్ హీయతే భావవాసన
కించిన్నాస్తీతి చాభ్యాసాత్ సాపి పశ్చాత్ ప్రహీయతే."

అనగా శూన్య భావన చేత భావ వాసనలన్నియు శాంతమగునని అర్థము. శూన్యమనునది వస్తురూపమని చెప్పుటను తత్త్వజ్ఞులు అంగీకరింపనేరరు. శరీరములో ఆత్మలేదు; ప్రాణులు కర్మాను సారము పూర్వ జన్మమును బడయును. మనుష్యులు దయార్ద్ర హృదయముతో జీవింపవలెనునది బౌద్ధ ధర్మ సారాంశము. వారు సన్యాసమును గౌరవింతురు. వీరశైవులు శూన్యతత్త్వమును వివేచించు రీతియే వేఱు. బౌద్ధ శూన్యవాదమే శంకరా చార్యుని మాయా వాదమైనది. 86

శివాగమములలో అనాదిశైవము, ఆదిశైవము, అనుశైవము, మహాశైవము, యోగశైవము, వీరశైవము - అను ఏడు భేదములు చెప్ప బడినవి. వీరశైవమును శివాద్వైతమని, శక్తి విశిష్టాద్వైతమని పిలుతురు.

'శూన్య' మను పదము సామాన్యముగా 'ఏదియులేదు' అను
ర్థమును సూచించును. కాని వీరశైవమున ఈ శబ్దము ఏదో ఒక
గేషార్థము నిచ్చును.

"....జీవన్ముక్త స్థితియే లింగాంగ సామరస్యము. కైవల్యా
ందస్థితి. ప్రతి వీరశైవుడు సాధింపవలసిన పరమోచ్చస్థితి యిది. ఈ
వజీవైక్య స్థితియే నిరంజన స్వరూపము. ఈ స్థితిలో సచ్చిదానందాను
వము కలదు. ఇదియే పూర్ణ సిద్ధాత్మ." 87 నిరాకార నిర్గుణ వస్తు
ను హృదయ గుహలో ప్రతిష్ఠించి సాధకుడు ధ్యాన నిరతుడు కావలెను.
కని హృదయమే శూన్య సింహాసనము. శూన్య స్వరూపమే అత్మ
ంగము.

శరణులు సృష్టి మూలస్వరూపమును శూన్యమని చెప్పుదురు.
శూన్యమును మహాలింగ రూపమును భావించి ఆరాధింతురు. అల్లమ
సవు ఆ వస్తువును 'నిరాకార, నిర్గుణ, నిరవయవ'మని చెప్పెను. ఆదే
క్యము. నాథ పంథీయులు కూడ ఇదేవిధముగా చెప్పుదురు.

"ఆది యాధార విల్లదందు; హమ్మ బిమ్మగళిల్లదందు,
సురాళ నిరాళ విల్లదందు, శూన్య నిశ్శూన్య విల్లదందు,
సచరాచార వెల్ల రచనెగె బారదందు, గుహేశ్వర నొబ్బనే
ఇద్దె యల్లా ఇల్లదందె" (అల్లమ ప్రభు వచనము—11)

గా ఆ శూన్యము ఉండియు లేదని, లేకుండియు ఉన్నదని అర్థము.
ఉపమాతీతమైనది. అనిర్వచనీయమైనది. అగోచరమైనది. అయితే
ీక్ష జ్ఞాన వేద్యము. శూన్యస్థితిలో నాదబిందు వులుండవు. అహంకార
కారములుండవు. సాకార నిరాకారము లుండవు. అప్పుడు పరమ
ొక్కడే నిష్కలుడై ఉండును.

'చామరస ప్రభులింగలీలె', నిరూపాక్ష పండితుని చెన్నబసవ
ము, శూన్య సింహాసనమును చిత్రించినవి. జైనతీర్థంకరుల 'సమవ

నరణ'ను పోలినదే శూన్య సింహాసనము. * ఆట్టి సింహాసనమునే అల్లమ ప్రభువు అధిష్ఠించెను. అతడు చేసిన బోధనలకు 'శూన్య సంపాదనె' అ పేరు. అల్లమ ప్రభువు ఒక్కొక్కరికి చేసిన సంపాదనెలను ఒక్కొక్క ఉపదేశముగా గూళూరు 'సిద్ద వీరణ్ణొడయరు' (క్రీ.శ: 15వ శతాబ్ది) ప్రభు దేవర శూన్య సంపాదనె' అను పేర సంగ్రహించెను. అది అనేక సంపు టములుగా ముద్రింపబడినది. శూన్య పీఠమునకు ప్రథమ గురువు అల్లమ ప్రభుదేవర. ఆ పరంపరకు 'ప్రభుసంప్రదాయ' మని పేరు.

శూన్య సింహాసనము కాలక్రమములో విరక్త ధర్మ సింహాస మయ్యెను. పిడుపర్తి సోమనాథ కవి కృత 'ప్రభులింగలీల' కు కీర్తిశేష బండారు తమ్మయ్య గారు రచించిన పీఠికలో ఇట్లు వ్రాసిరి. "ఆనా అల్లముడధిష్ఠించిన శూన్య సింహాసనమునకు ప్రతీకగా నేడు మైసూరు రాష్ట్ర మండలి చిత్రదుర్గములో శూన్యసింహాసన పీఠము నెలకొని యున్నది. వీ శైవ జగద్గురు పంచాచార్యుల వలెనే ఈ పీఠము యొక్క విరక్త మ స్వాములు గూడ జగద్గురు బిరుద గౌరవములతో విరాజిల్లుచు భక్తలోకము పూజింపబడుచున్నారు.'' ఇది విచార్యము. ఈ మఠము క్రీ.శ. 1715 స్థాపింపబడినది.

"వీరశైవము భక్తి జ్ఞాన వైరాగ్య ప్రధాన మయినదను సర్వవిదితము. ఇందు సాధకుడు ఇష్ట, ప్రాణ, భావలింగత్రయమున స్థూల, సూక్ష్మ కారణ శరీరత్రయమున సర్వదా సావధానముగ సంధిం చేసికొని. తను మనోధనముల తగులును బాసి, అవి గురు చరణ లింగాధి ములని తలంచి, అష్టాంగ యోగ విధులచే నిరంతర ధ్యాన సమా యందుండి లింగాంగ సామరస్య రూపకమైన యనంతానంద సామ్రాజ్యవ నధిష్ఠించి మోక్షము నేక జన్మమునందే సాధించుట విహితముగా విధిం

---

* తత్త్వ చింతనకు ఉద్దేశింపబడిన సభ. అవసరమును బట్టి అదికొని దినములైనను, వారములైనను, నెలలైనను జరుగును. దానిలో జైన చార్యులు గంభీరోపన్యాసము చేయుదురు.

బడినది. ఇందుచేతనే 'అన్యేషామపి శైవానాం వీరశైవం మహోత్తమం ఏకేన జన్మనా ముక్తిర్వీరాణాంతు మహేశ్వరి! అన్యేషామపి శైవానాం ముక్తిర్జన్మత్రయేణచ'. అని పరమేశ్వరుడు పార్వతికి బోధించినట్లు శివాగమములుద్ఘాటించుచున్నవి. వీరశైవాచార విధులను సిద్ధాంతములను బోధించుటలో నీ ప్రభులింగలీల ఉన్నతస్థానము వహించుచున్నది." *88*

'సంపాదన' అనగా అల్లమ ప్రభువు తన అనుయాయుల కిచ్చిన జ్ఞానోపదేశమని అర్థము. 'శూన్య సంపాదన పరామర్శ' అను గ్రంథములో ఆచార్య సం. శి. భూసనూరమఠ శూన్యమునకిచ్చిన నిర్వచనమిది

"లికారవే శూన్య బిందువె లీలె, గకారవె బిత్తు 'అనగా 'లి' కారమే శూన్యము బిందువే లీల, 'గ' కారమే విత్తు అని అర్థము. ఆ గ్రంథకర్త ఇచ్చిన రెండవ నిర్వచనమిది. 'ఊర్ధ్వ శూన్య మధః శూన్యం మధ్యశూన్యం నిరామయం సర్వ శూన్యమనా భాసం....' శూన్యమనగా లేదు (ఇల్ల), బయలు అను అర్థములు కూడ ఈయబడినవి." *89*

"శూన్యమనగా లింగవంత ధర్మము ననుసరించి 'బయలు' అని అర్థము. దీనినే 'దేవరు' అని వ్యవహరించెదరు. ఈ దృష్ట్యా 'శూన్య' మనగా 'దేవర' అని 'సింహాసన' మనగా శ్రేష్ఠమైన ఆసనమని అర్థమగును. ఇది అవస్థయే తప్ప కూర్చుండు ఉపకరణము వంటిది కాదు." *90*

"శరణ ధర్మ సంకేతమే శూన్య సింహాసనము. ఇది తత్త్వ ప్రకాశము, భావ భద్రాసనము. ఇది ఏ విరక్తుని సుఖాసనము కాదు."*91*

"కన్నడ భాషలో 'అల్ల' 'ఇల్ల' అను శబ్దములు శూన్యార్థ వాచకములు. కావున అల్లముడను నామమే శూన్యతాద్యోతకమై యా ప్రభుని సాకార నిరాకార నిరంజనతకూ వ్యంజకముగా నున్నది." *92*

"బసవన అల్లమప్రభు దేవుని కొరకు శూన్య సింహాసనమును నిర్మించెను. శూన్యమనగా 'ముక్తి' అని అర్థము. నిజముగానే శూన్య సింహాసన మనునది ఉండినదో లేక ఇది కేవలము సంకేతాత్మకమైనదో

తెలియదు. శూన్య సింహాసనమును అధిష్ఠించిన అల్లముని వచనముల ప్రామాణికములై ఆనాటి శివ శరణులకు శిరోధార్యములయినవి. *93*

మత్స్యేంద్ర నాథుడు — సిద్ధకౌల మార్గము

నాథ సంప్రదాయ ప్రవర్తకుడు మత్స్యేంద్రనాథుడు. కను అతనిని గూర్చి తెలిసికొనుట అత్యంతావశ్యకము. "మత్స్యేంద్రనాథు స్వయముగా రచించిన "కౌలజ్ఞాన నిర్ణయము" ననుసరించి అతడే కౌ మార్గప్రథమ ప్రవర్తకుడు. తంత్రాలోక టీక లో అతడు సకలకులశాస్త్ర ప్ర మాచార్యుడని చెప్పబడినది." *94* 'కౌలజ్ఞానము 'కర్ణాకర్ణి', (గురువు నుం శిష్యునకు సంక్రమించునది.) ఈ పద్ధతి చిరకాలమునుండి వచ్చుచున్నద కౌలజ్ఞాన నిర్ణయములో చెప్పబడినది. ఈ గ్రంథములో అనేక కౌల సం దాయములను గూర్చి చర్చ చేయబడినది. ఇందు 14వ పటలముల రోమకూపాది కౌల, వహ్నికౌల, కౌల సద్భావ, పదోత్తిష్ఠకౌల శబ్దము గోచరించును. *95* (విద్వాంసులు వీనికి సంప్రదాయపరమైన తాత్పర మున్నట్లు చెప్పిరి. కాని ఇవి అట్లుగాక సిద్ధిపరమైనవిగా గోచరించును.)

"ఆది యుగములో నున్న కౌలజ్ఞానము త్రేతాయుగముల 'మహత్కౌల'గా ప్రసిద్ధిచెందినది. ద్వాపరయుగములో 'సిద్ధామృతము పేర, కలియుగములో 'మత్స్యోదర కౌల మార్గము' పేర ప్రసి చెందినది.' *96* ప్రజలందరు భక్తియుతులై సమాన భావముతో త ము వినవలెనని కౌలజ్ఞాన నిర్ణయము చెప్పును. భైరవుడు (శివుడు) ఇప్ప వరకు కేవలము పార్వతి షడాననుడు (కార్తికేయుడు) మొదలగు వా నుపదేశించినదే ఈ తత్త్వము. మహాకౌలుని తర్వాత సిద్ధకౌలుడు, సిద్ధకౌల తర్వాత మత్స్యోదరుడు అవతరించిరి. ఈ విధముగా నాల్గుయుగముల శివుడు నాలుగు అవతారములు దాల్చెను. చతుర్థయుగములో ప్రచార హొందిన పేరు 'మత్స్యోదర కౌల మార్గము' అని తెలిసికొన్నాము. మత్స్యోదర వినిర్గత జ్ఞానముపేరు 'యోగినికౌల'.

మత్స్యేంద్రనాథుడు సిద్ధుడు లేక సిద్ధామృత మార్గానువర్తి. అతడు 'యోగినీ కౌలమార్గము'ను ప్రచారముచేసెను. నాథసంప్రదాయానుయాయులు తాము సిద్ధమార్గీయులమని చెప్పికొందురు. అనంతరము వెలసిన సాహిత్యములో 'సిద్ధ' శబ్దము నాథ సంప్రదాయమునకు చెందిన సాధువులకే ప్రయోగింపబడినది. ద్వాపరయుగమునాటి సిద్ధమార్గము మత్స్యేంద్రనాథుడు కలియుగములో తన కౌలజ్ఞానరూపములో వెల్లడించిన తరగతికి చెందినవికాదు. దంతకథలను బట్టి మత్స్యేంద్రనాథుడు తన సహజమతమును విడిచి కదళీదేశ స్త్రీలమాయలో చిక్కెను ఈ కదలీదేశ స్త్రీలు యోగినులు. ఈ విషయము గోరక్ష విజయము మున్నగు గ్రంథముల వలన స్పష్టమగును. "సాధన మార్గపరమైన శాస్త్రచర్చ కామ రూపదేశము లోని యోగినుల యింట నిత్యము జరుగుచుండెనని కాలజ్ఞాన నిర్ణయమును బట్టి కూడ తెలియును. మత్స్యేంద్రనాథుడు ఆ కామరూప దేశ స్త్రీల ఇంటనే అనాయసముగా ఆ శాస్త్రమును గ్రహింపగలిగినట్లు ఈ క్రింది శ్లోకములను బట్టి స్పష్టమగును, *97*

"తస్యే మధ్యే హిమం నాథ సార భూతం సముద్ధృతం
కామరూపే ఇదమే శాస్త్రం యోగినీనాం గృహేగృహే'' (22–20)

మత్స్యేంద్రనాథుడు కామరూపదేశములో సాధనచేసినట్లు తంత్రాలోకమును బట్టి కూడ విశదమగును. కామరూప యోగినుల మాయా జాలమునుండి గోరక్షనాథుడు మత్స్యేంద్రనాథుని ఉద్ధరించెను. 'వామ మార్గీయులు గోరక్షనాథుని తమమార్గమునకు త్రిప్పుకొనదలచి నట్లు 'యోగ సంప్రదాయాలు విష్కృతి' (49 అధ్యాయము)లో చెప్పబడినది. *98* తరువాత జరిగినదేమి? ఈ విషయమై ఆ గ్రంథము మౌనము పాటించినది. ఏది ఏమైన మత్స్యేంద్రనాథుడును మొదట సిద్ధుడు లేక సిద్ధామృత మార్గానుయాయి. అటు పిమ్మట అతడు కామ రూపదేశములో వామమార్గ సాధనములో నిమగ్నుడయ్యెను. అప్పటినుండి అతడు కౌలమార్గమును ప్రచారము గావించెను. తదనంతరము తన ప్రధాన శిష్యుడగు గోరక్షనాథుడు మేల్కొలుపగా మరల తన ప్రాచీన మార్గమును అనుసరించెను.

'కుల' శబ్దము భారతీయ సాధనా సాహిత్యములో ఎక్కు ప్రయోగించబడినది. కాని క్రీ.శ. 8వ శతాబ్దికి పూర్వము ఈ విధ అర్థములో అరుదుగా (కదాచిత్‌గానే) జరిగినది. 'బౌద్ధ తాంత్రికు 'డొంబ హేరుకుడే' కాబోలు ఈ శబ్దప్రయోగమును దాదాపు ఈ అర్థమ చేసినాడు. 'సాధన మాలలో' ఒక సాధన ప్రసంగములో అతడు కుల ద్వారానే సర్వకామ ప్రదాయిని అయిన శుభసిద్ధి ప్రాప్తించునని పేరొ నాడు.

'కులసేవాత్ భవేత్ సిద్ధిః సర్వకామ ప్రదాశుభా'

ఈ శబ్దమును అతడు వ్యాఖ్యానించుచు ఐదుగురు ధ్యాన బుద్ధులన అయిదుకులముల ఉత్పత్తి జరిగినదని * అక్షోభ్యుని నుండి వజ్ర అమితాభుని నుండి భావరత్నకుల, వైరోచనుని నుండి చక్రకుల, అవె సిద్ధినుండి కర్మకులయుత్పన్నమైనట్లు అతడు తెలిపెను. 99

డొంబిహేరుకుని కాలము క్రీ.శ. 777 అని ఆచార్య వి తోషభట్టాచార్య తెలిపినారు. కొల్జాన నిర్ణయము ద్వారా ఇట్టి వివరణ పడు. కాని ఆదిలో వారు సిద్ధమార్గము లేదా సిద్ధకౌల మార్గమునుపాసి వారని, జ్ఞానము వారి పరివర్తి బహుశః మధ్యవర్తి జీవనజ్ఞానమని తెలియ

మత్స్యేంద్రనాథుడు అనుసరించిన సిద్ధమతము ఏది? అ అన్యమార్గమును వేబట్టుటకు పూర్వము అనుసరించిన సిద్ధమతమేది? ప్రశ్నలు కలుగును. దంత కథలనుబట్టి ఆ మార్గము సంపూర్ణ బ్ర చర్యముపైన ఆధారపడి యుండెను. దేవి అనగా శక్తి. అది బ్రహ్మచర నకు ప్రతిద్వంద్విని. ఆ మార్గము ప్రకారము స్త్రీ సాంగత్యము సం ముగా నిషిద్ధము. గోరక్షనాథుడు కామరూప నుండి మత్స్యేంద్రనా ఉద్ధరించి అతనిని ఈ మతములోనికే క్రమ్మరించియుండెను.

---

* అక్షోభ్య వజ్రమిత్యుక్తమ్ అమితాభః పద్మమేవచ
రత్న సంభవో భావరత్నః వైరోచన స్తథాగతః
అమోఘః కర్మ మిత్యుక్తమ్ కులాన్యేతాని సంక్షిపేత్' (సాధనమా

కౌలజ్ఞాన నిర్ణయములో సృష్టి, ప్రళయము, మానసలింగము నంగమునకు మానసోపచారము ద్వారా పూజ. నిగ్రహ అనుగ్రహ, కామ హరణము, ప్రతిమాజల్పనము, ఘటపాషాణ స్ఫోటనము మొదలైన సిద్ధులు, భ్రాంతినిరసనస్థానము, జీవస్వరూపములు, జరామరణములు, ఫలితకేశముల నివారణ (వెంట్రుకలు నెఱసిపోకుండ నివారించుట) అకులనుండి కుల శబ్ద వ్యుత్పత్తి, కులపూజ మొదలైన గురు పంక్తి, సిద్ధపంక్తి యోగినీపంక్తి, చక్రధ్యానము అద్వైతచర్య పాత్రచర్య, న్యాసవిధి, శీఘ్రసిద్ధి కలిగించు జ్ఞాన ముద్ర, మహాప్రళయకాలమున భైరవుని ఆత్మరక్ష, భక్ష్యవిధానము, కౌల జ్ఞాన అవతరణము, ఆప్తవాదము, సిద్ధపూజ, కులదీప విజ్ఞానము, దేహస్థ చక్రహస్త దేవులు (స్త్రీ) కపాలభేదము కౌలమార్గవిస్తారము, యోగినీ సంచారము, దేహస్థ సిద్ధుల పూజమున్నగు విషయములు విస్తారముగా వర్ణింపబడినవి.

వీనిని (పైవిషయములను) బట్టి కౌలజ్ఞానము సిద్ధిపరమైన విద్య అని తెలియను, శాస్త్రములో అద్వైత భావము గూర్చి చర్చ జరిగినను ముఖ్యముగా యిది కుల, అకుల శక్తి, శివ – వీనిభేదమును **విస్మరింప** జాలని అధికారులకు మాత్రమే యిది వ్రాయబడినది. అద్వైత జ్ఞానము పొందినవాడే భేదమేమియు లేదని బాగుగా గ్రహించినవాడే. శివశక్తులు అవిచ్ఛిన్నభావముతో నుందురని, బాగుగా గ్రహించినవాడే 'అకుల' వీర తంత్రమున'కు అధికారి. కౌలజ్ఞాన నిర్ణయము హృదయగతమైన అనేక పద్మచక్రములను గూర్చి చర్చజరిపినను 'కుండలీ' శబ్దముకూడ దానిలో నిక్కి రాలేదను సంగతి గుర్తుపెట్టుకొనవలయును. కుండలీ యోగము లేక కుండలినీ యోగము ఆ తర్వాత వెలసిన నాథ సంప్రదాయకులు సర్వ సామాన్యముగా అనుసరించు సాధనము మగల 'సమరస' లేదా సామరస్య శబ్దములను గురించికూడా ఏవిధమైన చర్చ జరుపలేదు. 'అకులవీర తంత్రము'లోనే ఈ రెండు శబ్దములు వచ్చును అక్కడ 'కుండలి' మరియు 'సహజము' – ఈ రెండు యోగములు కౌలమార్గమునకు విహిత మైనవని స్పష్టముగా వ్రాయబడినది. కుండలీ కృత్రిమ (కృతక) అనగా కఠిన సాధన ద్వారా లభించు యోగము. 'సహజము'లో అది లుప్త

మగును. కౌలావలి నిర్ణయములో ఈ ప్రేమప్రేరక భావమునకు మద్య అధికారియగు వానికి చక్రధ్యాన సాధన విహితమైనది. కాని అకులవీర తంత్రములో ప్రేమ ప్రేరకరూపద్వైత భావనకు అతీతమైన సహజసాధన శక్తి యున్నది. దీనిలో ధ్యాన ధారణ, ప్రాణాయామముల అవశ్యకతలేదు. ఇడా, పింగళా, చక్రధ్యానములు అనావశ్యకములు. ఇది సహజ సమరసానందమును కలిగించు 'అకుల వీర మార్గము'. కౌల మార్గమునకు చెందిన సమస్త విధులు నిక్కడ అనావశ్యకము. ఈ తంత్ర స్వరము గోరక్ష సంహితతో సంపూర్ణముగా ప్రతి కలుపును. కౌలజ్ఞాన నిర్ణయము మత్స్యేంద్ర నాథుని ద్వారా ప్రవర్తింపబడిన యోగినీ కౌలవ్యాఖ్యానమా? అకుల వీర తంత్రము అతనికి పూర్వము త్యజించబడి ఆ పిమ్మట అతనిచే స్వీకరింపబడిన సిద్ధమతమా? ఈ రెంటిని మేళవించిన మీదట ఈ అభిప్రాయము దృఢతరమగును.

బౌద్ధ సహజయాన వజ్రయాన సిద్ధులకు ఈ మతముతో సంబంధమేమి అను ప్రశ్నకూడ ఉదయించును. డాక్టర్ 'బాగ్చి' కౌలజ్ఞాన నిర్ణయమునకు రచించిన భూమికలో బౌద్ధ సిద్ధులకిట్టి సంబంధము కలదని తెలిపినాడు.

1. సహజత్వమును గురించి నొక్కివక్కాణించుట.
2. బాహ్యాచారమును విరోధించుట.
3. కులక్షేత్ర పీఠములను గురించి చర్చ.
4. వశీకరణ ప్రయోగము.
5. పంచ పవిత్రములు మున్నగు బౌద్ధ పారిభాషిక శబ్దములు —

వీనిని బట్టి ఈ సాధనకు బౌద్ధ సాధనతో సంబంధము తప్పక ఉండెనని తెలియును. మత్స్యేంద్రనాథుడు అవతరించినప్పుడు బౌద్ధ బ్రాహ్మణ తంత్రములలో అనేక విషయములు పరస్పరము పొత్తు కలిగియుండు ననుటలో సందేహము లేదు. మత్స్యేంద్ర నాథుడు టిబెట్టు సంప్రదాయములో కూడ చాల గొప్ప సిద్ధుడుగా పరిగణింపబడుచున్నాడు. నేపాలు బౌద్ధులు మత్స్యేంద్రనాథుని అవలోకితేశ్వరుని అవతారముగానే లెక్కించుచున్నారు. అందువలన విశుద్ధ బౌద్ధమని ప్రజలు గ్రహింపగల విషయ

మేదియో నొకటి అతడు ప్రవర్తించిన సాధనలో తప్పక ఉండును. పేర్కొన్న ఐదు విషయములు బౌద్ధ తంత్రములలో కూడ వానిని తీయుట కష్టమేమి కాదు. నాథ సంప్రదాయమునకు చెందిన వ భాండాగారమునుంచి వచ్చి మాలినదో ప్రాచీన సిద్ధ మార్గము ప్రధానమ యోగపరమైనదని, పంచమకారములకు చేసిన వ్యాఖ్య దానిలో ఎల్లప రూపక రూపములోనే ఉండెనని తోచుచున్నది. మత్స్యేంద్రనాథుడు పా కౌల మార్గమును గురించి చేసిన చర్చ నిశ్చయముగా శాక్తమతము, బౌద్ధమతము మాత్రము కాదు. 'అకుల వీర తంత్రము'లో బౌద్ధ విధ్యా వాదులని, ముక్తికి అపాత్రులని చెప్పబడినది.

కుల, అకుల శబ్దార్థములను గురించి గూడ ఆలోచి వలసినది. 'కౌలుల మతము ననుసరించి కుల శబ్దమునకు శక్తి' అని శబ్దమునకు 'శివుడు' అని అర్థము. కులముతో అకులమును సమ యించుట 'కౌలమార్గము' అని సౌభాగ్య భాస్కరములో చెప్పబడిన హజరీ ప్రసాద్ ద్వివేదీ గారు పేర్కొనిరి. 100

కులం శక్తి రితి ప్రోక్తమ కులం శివ ఉచ్యతే
కులే కులేస్య సంబంధః కౌలమిత్య భిదీయతే'

అందువలన 'కుల అకులములను' కలిపి సమరసము చేం టయే కౌలసాధనా లక్ష్యము. కుల అకుల సామరస్యమే కౌలజ్ఞాన కుల శబ్దమునకింకను అనేక అర్థములు చేయబడినవి కాని ముఖ్య అర్థము శివుని పేరు 'అకుల' మగుట ఉచితమే. ఏలననగా ఆయనకు కులగో ములు ఏవియు లేవు. ఆద్యంతములు లేవు. శివుని సిసృక్ష అనగా సృ చేయవలెనను కోరిక, దాని పేరే శక్తి. శక్తి నుండి సమస్త పదార్థములు ఉత్పన్న మైనవి. శక్తి శివుని అర్థాంగి. అయితే శివశక్తులకు భేదమేమియులేద చంద్రునకు వెన్నెలకు గల సంబంధమే శివశక్తులకున్న సంబంధము. 10 సిద్ధసిద్ధాంత సంగ్రహము' ననుసరించి శివుడు అనన్యుడు, అఖండుడు అద్వయుడు, అవినశ్వరుడు, నిరంగుడు. అందునలన అతనిని అకులుడ అందురు. శక్తియే సృష్టికి హేతువు. ఈ జగత్తు సమస్తము రూపవే

ప్రపంచమునకు వ్యవర్తిక." 102 ఈ శక్తినుండియే సమస్త పదార్థ
లను ఉత్పన్నములయినవి. అందువలన దానిని 'కులము' (వంశ
అందురు. శక్తిలేనిదే శివుడు ఏమియు చేయలేడు. 'ఇ' కారము శక్తి వా
కము. 'శివ' నుండి 'ఇ' కారమును తొలగించిన 'శవ' అగును.

'శివోపి శవతాం యాతి కుండలి న్యా వివర్జితః'

అందువలన శక్తియే ఉపాస్యము. ఈ శక్తి నుపాసించు శాక్తులే కౌలులు. 1(
ఈ మతము బౌద్ధ ధర్మ సాధనకు మౌలికముగా భిన్నమైనది. ఈ సాధ
లక్ష్యములు ఏవనగా అఖండుడు, అద్వయుడు, అవినశ్వరుడైన శివు
బౌద్ధ సాధనాలక్ష్యము 'నైరాత్మ్య' భావము వారు అవినశ్వరమైన శక్తి
విశ్వసింపరు. కౌలజ్ఞాన నిర్ణయములో కూడ శివశక్తుల సంబంధము ప
పాదింపబడినది. వృక్షము లేనిదే నీడలేనట్లు, అగ్నిలేనిదే పొగ ఉం
నట్లు శివశక్తులు అవిచ్ఛేద్యులని, ఒకరు లేనిదే మరియొకరిని ఊహించ
అసంభవమని కౌలజ్ఞాన నిర్ణయము చెప్పును.

కౌలమార్గమునకు అత్యంత సంక్షిప్తమైన శక్తిమంతమై
ఉపస్థాపనము 'కౌలోపనిషత్తు'లో చేయబడినది. ఈ ఉపనిషత్తు ననుసరి
ఈ మతసాధకుల దృఢ విశ్వాసము సాంప్రదాయక విరోధమైన మనోభావ
స్పష్టమగును. బౌద్ధ నైరాత్మ్య వాదముతో ఈ మతము మౌలికముగ
భేదించునని తెలియును. ఈ ఉపనిషత్తు సూత్రరూపములో రచింపబడిన
ప్రారంభములో బ్రహ్మ విచారము ముగిసిన పిమ్మట బ్రహ్మశక్తి
(ధర్మము) గూర్చి జిజ్ఞాస కలుగును. జ్ఞానము, బుద్ధి – ఇవి రెండే ధర్మశ
స్వరూపములు. వానిలో జ్ఞానమొక్కటే మోక్ష కారణము. మోక్షము
వస్తుతః సర్వాత్మతా సిద్ధి అందురు. ప్రపంచమనగా శబ్ద స్పర్శ రూప
గ ధములనెడి ఐదు విషయములకు సంబంధించినది. వీనినెఱిగిన ప్ర
విశిష్ట జీవుడు కూడ అభిన్నుడే. యోగ మోక్షములు రెండును జ్ఞానము
అధర్మమునకు కారణము అజ్ఞానము కాని ఈ అజ్ఞానము కూడ జ్ఞానము
భిన్నమైనది కాదు. సారాంశమేమనగా బ్రహ్మకు ధర్మమేది
లేకపోయినను అవిద్య కారణముగా బ్రహ్మనే మనుష్యుడు నానారూప ధ
రూపముతో చూచును. ఈ అవిద్య కూడ జ్ఞానమే. అనగా బ్ర

శక్తియే. ప్రపంచమే ఈశ్వరుడు. అనిత్యము కూడ నిత్యమే. ఏలనన అదికూడ బ్రహ్మశక్తి రూపమే. అజ్ఞానమే జ్ఞానము. అధర్మమే ధర్మము. సారాంశమేమనగా బ్రహ్మకు బ్రహ్మశక్తికి భేదమేమియు లేదు. అధర్మమే ముక్తి. జీవునికి (5) బంధనములున్నవి.—

1. అనాత్మలో ఆత్మ బుద్ధి
2. ఆత్మలో అనాత్మ బుద్ధి
3. జీవులలో పరస్పర భేద జ్ఞానము
4. ఉపాస్యుడైన ఈశ్వరునికి ఉపాసకుడైన ఆత్మకు భేద బుద్ధి
5. చైతన్యము అనగా బ్రహ్మ ఆత్మ ఇవి రెండు వేర్వేరు అని తెలుసుకొను బుద్ధి,

ఈ ఐదు బంధనములు కూడ జ్ఞానరూపమే. ఏలనన ఇవి అన్నియు బ్రహ్మ శక్తి విలాసములు. ఈ బంధనములు కారణమున మనుష్యుడు జనన మరణముల చక్రములో పడును. ఈ దేహములో మోక్షమున్నది. జ్ఞాన మనగా ఇది. సమస్తేంద్రియములలో నయనము ప్రధానమైనది. నయన మనగా ఆత్మ, ధర్మ విరుద్ధ కార్యములు కరణీయములు కావు. ధర్మ విహిత కార్యములు కరణీయములు. ఇక్కడ ధర్మమనగా ధర్మశాస్త్రము. అది విధినిషేధముల వ్యవస్థాపకము. సమస్తము శాంభవి (శక్తి) రూపము. ఈ మార్గ సాధకునికి వేదము అంగీకారము కాదు. గురువు ఒక్కడే వుండును. అంత్యమున సర్వైక్యత్వ బుద్ధి లభించును. మంత్రసిద్ధికి పూర్వము వేదా దులను త్యజింపవలెను. ఉపాసనా పద్ధతిని ప్రకటింపకూడదు. అన్యాయమే న్యాయము. దేనిని పరిగణనకు తీసికొనరాదు. తన రహస్యమును శిష్యునకు తప్పమరెవ్వరికిని వెల్లడింపరాదు. ఆంతరికముగా శాక్తుడు బాహి రముగా శైవుడు, లోకములో వైష్ణవుడైయుండుట — ఇదే ఆచారము ఆత్మ జ్ఞానము వలననే ముక్తి లభించును. లోకనింద విసర్జింపదగినది. వ్రతా చరణ అక్కరలేదు. నియమపూర్వకముగా నుండనవసరము లేదు. నియ మము మోక్షమునకు బాధకము. ఎన్నడును కౌలసంప్రదాయమును స్థాపింప కూడదు అందరిలో సమతాబుద్ధి నుంచవలయును. ఇట్టివాడే ముక్తుడగును, సంక్షిప్తముగా కౌలోపనిషత్తు చెప్పిన సారాంశమిదే.

1. దార్శనిక అర్థము :

ప్రపంచములోని పదార్థములన్నియు జ్ఞాతా, జ్ఞేయము జ్ఞానము - ఈ మూడు విభాగములతో విభక్తమైనవి. జ్ఞాతజ్ఞానమునకు కర్త. జ్ఞేయము దాని విషయము. తెలిసికొను క్రియపేరు జ్ఞానము. జ్ఞానము స్వయం ప్రకాశము. భిన్న భిన్న పదార్థములను ప్రకాశింప జేయుటకు దీపము అవసరమైనట్లే, దీపమును ప్రకాశింపజేయుటకు వేరొక దీపము అక్కరలేదు. ఏలయనగా అది స్వయంప్రకాశమైనది. ఇదేవిధముగా జ్ఞానము తన్నుతానే ప్రకాశింపజేయును. కావున ఈ జగత్తు జ్ఞాత, జ్ఞేయ, జ్ఞాన రూపములకు త్రిపుటీకృతము, ఈత్రిపుటీకృతజగత్తుకు చెందిన సమస్త పదార్థములు జ్ఞాన రూప ధర్మమునకు ఒకటే అయినందు వలన సజాతీయము. అందువలననే అవి 'కుల' (జాతి) అని పిలువబడుచున్నవి. ఈ కులసంబంధ జ్ఞానమునే 'కౌల జ్ఞానము' అని చెప్పుదురు. "అనగా సమస్త ప్రాపంచిక పదార్థములు త్రిపుటీ భావముతోగల జ్ఞానమే కౌలజ్ఞానము. మఱింత స్పష్టమైన మాటలలో చెప్ప వలెననిన బ్రహ్మజ్ఞాన స్వరూపము. జగత్తు బ్రహ్మమయము. అది బ్రహ్మకు భిన్నముకాదు. ఈ విధముగా పరిపూర్ణ అద్వైత జ్ఞానమే కౌలజ్ఞానము". *104* ఈజ్ఞాన సాధకులు 'కౌలులు' అని పిలువబడుదురు.

2. వంశపరమైన అర్థము :

కుల శబ్దమునకు వంశమని అర్థము. అది రెండు విధములు. 1. విద్యద్వారా కులము 2. జన్మము ద్వారా కులము, గోరక్షసిద్ధాంత సంగ్రహమును బట్టి సృష్టి రెండు విధముల జరుగును. 1. నాదరూపము 2. బిందు రూపము. "నాద రూప సృష్టి గురు పరంపరవలన, బిందురూప సృష్టి జన్మ పరంపర వలన జరుగును." *105* ఈ మార్గములో పరమ శివుని మొదలు పరమ గురువు వరకు వచ్చుచున్న జ్ఞానపరంపరకే ప్రాధాన్యము. అందువలన విద్యాక్రమమునకే కులమని పేరు. ఈ కులాను వర్తులే కౌలులు.

3 గుప్తార్థము :

కులమునకు జాతి అని అర్థము. ఒకే జాతికి చెందిన వస్తువులలో అజ్ఞాన వశమున భిన్న జాతీయత కన్పించును. ఉపాస్యము చేతనము. ఉపాసకుడు కూడ చేతనము. ఈ రెండింటిని ఒకే కులమునకు చెందిన వస్తువులు అని చెప్పెడి శాస్త్రములు కూడ కుల శాస్త్రములయినవి. ఈ శాస్త్రములను అంగీకరించు వారు కూడ కౌలులని పిలువబడుదురు.

4. యోగపరమైన అర్థము :

సౌభాగ్యరాయ అను మహారాష్ట్ర పండితుడు (కాశీ) లలితా సహస్ర నామస్తోత్రమునకు 'సౌభాగ్య భాస్కరము' అనుపేరుగల టీకను రచించెను. దానిని బట్టి కులశబ్దమునకు యోగపరమైన అర్థము కూడ ఉన్నది. 'కు' అనగా పృథ్వి. 'ల' అనగా లీనమగుట. పృథ్వీ తత్వము మూలాధార చక్రములో నుండును. అందువలన మూలాధార చక్రమును 'కుల' మందురు. "ఈ మూలాధారముతో సుషుమ్నా నాడి కలసి ఉన్నది. దానిలో నుండి లేచి కుండలినీశక్తి సహస్రాకార చక్రములో పరమశివునితో సామరస్యము పొందును. అందువలన సుషుమ్నను కూడ 'కుల' మని పిలుతురు."106 తత్త్వసార గ్రంథములో 'కుండలినీ'ని శక్తి రూపముగా పేర్కొనినారు. శక్తియే సృష్టి. సృష్టియే కుండలి. అందువలన 'కుండలినీ' కూడ 'కుల కుండల' అందురు.''107

5. దార్శనిక సిద్ధాంతము :

తంత్ర మతము దార్శనిక దృష్టితో సత్కార్యవాది. ఎన్నడు లేని వస్తువుల ఎన్నటికి ఉండజాలవు. కార్యము యొక్క అవ్యక్తావస్థ పేరే కారణము. కారణము యొక్క వ్యక్తావస్థపేరే కార్యము.

ప్రళయ కాలములో పరమశివుడు ఈ సమస్త ప్రపంచమును తనలో లీనముచేసుకొనును. సమస్త ప్రాణుల కర్మఫలమును సూక్ష్మ రూపమున తనలో స్థాపనము చేయును. అప్పుడు ఏకమాత్రుడై [illegible]

తీయదై న పరమశివుడొక్కడే మిగులును. సృష్టి చక్రము మరల ప్రారంభ మగును. అప్పుడు శివునిలో అవ్యక్త రూపములో నున్న శక్తి మరల సిసృక్ష రూపములో వ్యక్తమగును. ఈ ప్రథమ అవిర్భూత ఆద్య శక్తియే త్రిపుర. పరబ్రహ్మ నిత్యమునున్నను ఈ త్రిపుర శక్తిలేదే అతడు ఏమియు చేయజాలడని తాంత్రిక సిద్ధాంతము. మత్స్యేంద్రనాథుని కౌలజ్ఞాన ములో శక్తిని 'త్రిపుర' అని పేర్కొనబడలేదు కాని తాంత్రికుల సృష్టి సిద్ధాంతమును అతడు కూడ అవిధముగానే అంగీకరించెను. కౌలజ్ఞాన నిర్ణ యములో శివుని కోర్కెతో సమస్త జగత్తు సృష్టింపబడుననీ, దానిలోనే సమస్తము లీనమగుననని మత్స్యేంద్రనాథుడు చెప్పెను. దీనినిబట్టి శక్తియే జగత్తునకు కారణమని అతని అభిప్రాయము. ఏలయన శివునికోరికయే శక్తి. కౌలజ్ఞాన నిర్ణయమును బట్టి శివశక్తులు పృథమతత్త్వములు. వీరిలో ఒకరు లేని యెడల రెండవ వారు ఉండరు. శక్తి తనలో సమస్త విశ్వమును ధరించును. శక్తి ద్వారా జగదభివ్యక్తి జరుగును. అప్పుడు శివుని రూప ములు రెండు వెల్లడికాగలవు. 'నేనే శివుడు' అను భావము మొదట కలుగును. ఇది సదాశివ తత్త్వము.

కౌలసాధన :

గోరక్ష సంప్రదాయమును బట్టి వారి యోగ మార్గము, కౌల మార్గ చరమ లక్ష్యముతో భేదమేమియు లేదు. అయినను విశేషమేమనగా యోగి మొదట అంతరంగోపాసన చేయును, కాని తాంత్రికుడు మొదట బహిరంగోపాసన చేయును. అపిమ్మటనే అంతరంగ (కుండలీ) సాధన చేయును, అయినను తాంత్రిక కౌలులకు కూడ ఈ మతము అంగీకారమని భావింపరాదు. యోగి లక్ష్యము కౌల లక్ష్యము ఒక్కటేనని కౌలమార్గము చెప్పెను.

కౌలసాధకుని లక్ష్యము :

తర్క శాస్త్రములో ఏడు విధములైన ఆచారములు చెప్ప బడినవి. 1. వేదాచారము 2. వైష్ణవాచారము 3. శైవాచారము 4. దక్షిణాచారము 5. వామాచారము 6. సిద్ధాంతాచారము 7. కౌలా

నారము. వీనిలో వేదాచారమునకు వైదిక కర్మలు యజ్ఞ యాగాదులు విహితమైనవి. ధర్మమునసనుసరించి అది అన్నిటికంటె నిమ్నకోటికి చెందిన ఉపాసన వైష్ణవాచారములో శాకాహారము, పవిత్రభావముతో వ్రత ఉపవాసములు, బ్రహ్మ చర్యము భజనాశక్తి విహితమైనవి. శైవాచారములో యమనియమములు, ధ్యాన ధారణ సమాధి, శివశక్తుల ఉపాసన విహితమైనవి. దక్షిణాచారములో పైన చెప్పిన మూడు ఆచారములు పాటింపబడును. రాత్రికాలమందు 'భంగు' మొదలైనవి సేవించు యిష్ట మంత్రములను జపించుట కూడ విహితమైనవని. వామాచారములో ఆత్మను వామరూపముగా భావింతురు. సిద్ధాంతాచారములో మనస్సును శుద్ధిచేయుదురు. ఈ అన్నిటిలో శ్రేష్టమైనది కౌలాచారము. దీనిలో ఏనియమమును లేదు. ఈ ఆచారములో సాధకుడు సాధన యనెడు సర్వోచ్చదశలో నుండును. 'జ్ఞానచూడామణి'లో చెప్పినట్లు కర్దమములోను, చందనములోను, పుత్రునిలోను, శత్రువులలోను, స్మశానములోను, గృహములోను, స్వర్గములోను, తృణములోను లేశమాత్రమైన భేద బుద్ధిని కౌల మార్గీయులు తోపనియ్యరు.

కౌల సాధకుల యొక్క ప్రధాన కర్తవ్యము కుండలినీ శక్తిని మేల్కొల్పుటయే. శక్తియే మహాకుండలినీ స్వరూపమున జగత్తునందు వ్యాపించినది. ఈ కుండలినీ శక్తియున్న స్థలమునే శివశక్తులు కలియుచున్నవి శివశక్తుల యొక్క ఈ సామరస్యమే పరమానందస్థితి ఈ ఆనందము లభించిన పిమ్మట సాధకునికిక చేయదగినదేమియును లేదు. 108

కౌలమార్గ సాధకులు మొదట బహిరంగముగా రమింతురు. నాథపంథీయ యోగులు యమ నియమాది సాధన, ఇంద్రియ నిగ్రహము నవలంభింతురు. 'కౌలమార్గీయులు మద్య, మాంస, మైథున, మత్స్య ముద్రలను కులద్రవ్యములను సేవింతురు. వారు ఈ పంచమకారములకే ప్రాధాన్యమిత్తురు. 'విష్ట ధారామృతం, శుక్రం, రక్తం, మజ్జా, అను ఈ ... పవిత్రమైనవి. గోమాంసము, గోఘృతం, గోరక్తం, గోక్షీరం, గోదధీ - ఇవి సర్వోత్తమమైన భోజ్యపదార్థములు. శ్వానము మార్జాలము, ఉష్ట్రము, అశ్వము, కూర్మము, కచ్ఛపము, వరాహము, బకము – వీని మాంసమును వీరు ఉత్తమమైనదిగా భావింతురు.'' 109 భక్ష్య

భక్ష్యములు, కార్యాకార్యములు, వర్జ్యా వర్జ్యములు – అనుభేదము కౌల సాధకులకు లేదు' అని అకుల వీర తంత్రము–'ఎ' (పుట 66–68) ద్వారా తెలియును.

'బ్రిగ్స్' 'గోరఖ్ నాథ్ అండ్ ది కాన్‌ఫటా యోగిస్' అను గ్రంథములో చెప్పిన దానిని బట్టి 'కాన్‌ఫటా యోగులు' లింగమును, యోనిని పూజింతురు. ఇట్లు వాసనను (విషయ వాంఛను) తృప్తిచెందించు మార్గములో వారు సాధన చేయుదురు. వీరిపై మత్స్యేంద్రనాథుని కౌల మార్గ ప్రభావమున్నది.

కౌలమార్గ ప్రథమచార్యుడగు మత్స్యేంద్రనాథుడు తన 'అకుల వీర తంత్ర' మందు కౌలసాధనకు ద్వంద్వాతీతుడగుటయే పరమ లక్ష్యముగ పేర్కొనినాడు.

"అధకింబహు నోక్తేన సర్వద్వంద్వ వివర్జితం".

ఇట్లు సాధకుడు అద్వైత జ్ఞానమును సంపాదించి ద్వంద్వాతీతుడై పరమానందమునసుభవింపవలెను.[110]

మత్స్యేంద్రనాథుడు ఎంత కౌలమార్గియో అంత బౌద్ధ తాంత్రికుడు, యోగి శైవుడు, వైష్ణవుడు. కౌలాచారమువలన ఆతడు సిద్ధ పురుషుడయినాడు. నేపాల పరంపరలో అవలోకితేశ్వరునిగా పూజింపబడినాడు. కాశ్మీరశైవ పరంపరలో గౌరవస్థానమును పొందినాడు. మత్స్యేంద్రనాథుడు వస్తుతః మధ్యయుగమునకు చెందిన సంధికాలములో జన్మించెను. అతడు అనేక సాధన మార్గములకు ప్రవర్తకుడని పిలువకతప్పదు. ఈ ప్రమాణములనుబట్టి యోగి మత్స్యేంద్ర నాథుడు ఒక పర్యాయము శైవుడగును, మరియొక పర్యాయము వైష్ణవుడగును, మరియొక పర్యాయము బౌద్ధతాంత్రికుడు, మరియొక పర్యాయము కౌలమార్గి'[111] అగును.

అనుబంధము :

గౌరనకు పూర్వుడైన నన్నెచోడుడు కౌల సంప్రదాయము నెఱిగినట్లుతోచును. పంచమకారములతో కౌలులకు సంబంధమున్నదని

స్పష్టమైనది. ప్రంచమకారములనగా మద్య, మాంస, మైథున, మత్స్య ముద్రలు)

శివపార్వతులు వివాహ సందర్భములో కాముక కామిని జనములు ఎన్నో క్రీడలాడినట్లు నన్నెచోడుడు వర్ణించెను. వారు వనకేళి సలిపిన పిమ్మట మధుపాన గోష్ఠికి ఉపక్రమించిరి. మధువును పాత్రలలోనించిరట. అటు పిమ్మట వారు—

మ. శివుగౌరీ సహితంబు నన్మనములం జింతించి మైతెంచి భై
రవు యోగీంద్రుల గొల్చి యోగినుల వీర వ్రాతముందన్పి యా
నవ నాథాదులనాది సిద్ధులకు నానందించె విందిచ్చియా
నవ పాత్రల్ నతులర్థి నె త్తికొని యాస్వాదించి మోదించుచున్
(కు. సం 9-128)

ఈ కాముక కామినీ జనములు కౌల సంప్రదాయము ననుసరించి ఇట్లు చేసినట్లు స్పష్టమగును. వీరు ఇతరులతోబాటు నవనాథాదులను కూడ ఈ సందర్భములో కొలిచినట్లు నన్నెచోడుడు వర్ణించెను. నవనాథాదులను పేర్కొనిన పిమ్మటనే వారు తమ చషకములను పైకెత్తి ఆస్వాదించిరి. వారి దృష్టిలో మద్యము ఎంత గొప్పదో నన్నెచోడుడు ఈ దిగువ విధముగా వర్ణించెను.

క. ముంచిన జప్పుడు విని కం
పించు శరీరములు దీనిఁ బ్రీతిగ బైఁ జి
ల్కించిన జొక్కగు నటు సే
వించిన సంభ్రమము గాదె వేల్పులకై నన్ (కు.సం. 9-129)

చ. అమరులు ద్రావుచో నమృత మందురు దీని సహా వ్రజంబజ
క్రమముగొని యానువో నిదిరసాయనమందురు భూ సురౌఘ మా
గమ విధి సోమపానమని గైకొని యానుదు
రెందుఁ జిక్కియా గముసెడ వస్తువందురిది కౌళికులీసుర పేర్మి వింతయే.
(కు. సం 9-130)

చక్రయాగమునందు ఈ మద్యమును 'వస్తువు' అని కౌలికు లందురట. ఈ మద్య మహత్త్వము వింతఏమి కాదని నన్నెచోడుని అభిప్రాయము ఈ సందర్భములో స్త్రీలు మదిరోన్మాదితులై ఒడలుమఱచి శంకరు సంకమాలికలు పాడసాగిరట. (కు. సం 9–134) ఈశ్వరుడు వారికి అనేకవిధములైన వస్త్రాభరణములను బహూకరించెనట. ఈ సందర్భములో శివపార్వతులు మద్యపానము చేయలేదు.

గోరక్షుని యోగమార్గము

విక్రమ సంవత్సరము 10వ శతాబ్దములో భారతదేశమునందు మహాగురువైన గోరక్షనాథుడు జన్మించెను. శంకరాచార్యుని తరువాత ఇంతటి ప్రతిభాశాలి, మహిమాన్వితుడు పుట్టలేదు. నేటికిని దేశము నలు మూలల అతని అనుయాయిలు కన్పింతురు. *112* భక్తి ఉద్యమమునకు పూర్వము అన్నిటికంటె శక్తిమంతమైన ధార్మికోద్యమము గోరక్షనాథుని యోగ మార్గమే. భారత దేశములో గోరక్షనాథుని గూర్చిన కథలు లేని భాషయేలేదనిన అతిశయోక్తి కాదు. ఈ కథలలో పరస్పర విరుద్ధమైన ఇతిహాసిక విషయములు ఎన్నియో ఉన్నమాట నిజమే కాని గోరక్షనాథుడు తన కాలములో మహాచార్యుడనుట విస్మరింపరానిది.

జైన, శివ సిద్ధులు హిందీ సాహిత్య చరిత్రలో ప్రథమ స్థానమును అలంకరింతురు: హిందీ భాషలో తద్భవ శబ్దములను ప్రయోగించిన సిద్ధులలో గోరక్షనాథునిది ప్రథమస్థానము అతడు సంస్కృతములో కూడ అనేక గ్రంథములను రచించినట్లు తెలియును. అతని కవితలు 'గోరఖ బాణీ', 'సబదీ' అను పేర సంగ్రహింపబడినవి. తెలుగులో మనము వేమన పద్యములను సంకలనము చేసినటులే హింది భాషీయులు కూడ అతని కవితలు 18 లేక 19వ శతాబ్దిలో సంకలనము చేసిరి. 'అతడు రచించినట్లు చెప్పబడు సంస్కృత గ్రంథములు దాదాపు ముప్పది వరకు

లభ్యమైనవి, ఇవి దేశములోని వివిధ గ్రంథాలయములలో భద్రపఱుపబడి యున్నవి.[113] వానిలో కొన్ని ఇవి – 1. అమనస్క 2. అమరౌఘ శాసనము 3. అవధూతగీత 4. గోరక్షకల్ప 5. గోరక్ష కౌముది 6. గోరక్ష గీత 7. గోరక్ష చికిత్స 8. గోరక్షపంచక 9. గోరక్ష పద్ధతి 10. గోరక్షశతక 11. గోరక్ష శాస్త్ర 12. గోరక్షసంహిత 13. చతుర శీత్యాసన 14. జ్ఞానప్రకాశ శతక 15. జ్ఞానశతక 16. జ్ఞానామృతయోగ 17. నాడీజ్ఞాన ప్రదీపిక 18. మహార్థమంజరి 19. యోగ చింతామణి 20. యోగమార్తాండ 21. యోగ బీజ 22. యోగశాస్త్ర 23. యోగ సిద్ధాసన పద్ధతి 24. వివేకమార్తాండ 25. శ్రీనాథసూత్ర 26. సిద్ధ సిద్ధాంత పద్ధతి 27. హఠయోగ 28. హఠసంహిత. వీనిలో కొన్ని గోరక్షనాథునివి కావని కూడ కొందరు వాదింతురు. కాని అమనస్క, అమరౌఘ శాసనము, గోరక్షపద్ధతి, గోరక్ష సంహిత, సిద్ధసిద్ధాంత పద్ధతి చాల మహత్త్వ పూర్ణమైనవి. వీనిలో కొన్ని శ్లోక రూపములో, కొన్ని వచన రూపములో నున్నవి. మహార్థ మంజరి భాష కాశ్మీరీ అపభ్రంశము.

సంస్కృతములో లభించిన యోగుల గ్రంథములు సాధారణ ముగా సాధనాపరమైనవి. వాని వలన యోగుల దార్శనిక నైతిక ఉపదేశ ముల ఆభాసము లభించును. హిందీలో గోరక్షనాథుని పేర అనేకపదములు సబదీలు, మొదలైనవి ప్రచారము పొందినవి. అవి ఎంత పురాతనమైనవో చెప్పుట కష్టము. వానిలో కొన్ని 'దాదు దయాల్' పేర, కొన్ని కబీరు, నానక్‌ల పేర నున్నవి. కొన్నిలోకోక్తుల రూపమున నున్నవి.

"గోరక్షనాథుడు ప్రవేశపెట్టిన సంప్రదాయమునుబట్టి అతనికి 'చాతుర్వర్ణాశ్రమ ధర్మము'లో విశ్వాసము లేదు. ఇతడు వర్ణాశ్రమ ధర్మము నకు అతీతుడు. అనేక కుటుంబములనుండి, జాతులనుండి, వృత్తులనుండి సిద్ధులు జన్మించినట్లు నాథ సంప్రదాయ చరిత్రను బట్టి తెలియును."[114]

గోరక్షనాథునికి సప్రకర్మకాండలు, మంత్రతంత్రములు, ఇంద్రజాలములు, పంచమకారాది అనాచారములు నచ్చలేదు. భంగుమద్యము మాంసము మొదలైనవానిని అతడు సేవించునట్లు దృష్టాంతములు ఏమియు

లేవు. అతడు నిత్య సంచారము చేయుచు అశేషజనసందోహముతో సంబంధమును పెట్టుకొనెను.

గోరక్షనాథుడు భారతదేశమంతట సంచరించెను. అతడు నిష్కళంక చరిత్రుడు, ఉదారబుద్ధి, సంగీత వాద్యప్రవీణుడు, స్వయంప్రజ్ఞ గలవాడు, నైష్ఠిక బ్రహ్మచారి, గురు భక్తియందు అతని ఆదర్శము సాటి లేనిది. ఈ విధముగా అతని వ్యక్తిత్వము ఆకర్షణీయమైనది, ప్రభావోత్పాదకమైనది.

"సమకాలీన ప్రాకృత అపభ్రంశ భాషలలో గోరక్షనాథుడు రచించిన 'పద'ములు మిక్కిలి లోక ప్రియమైనవి. అతని కవితల ప్రభావము కబీరు మొదలైన సంత (సాధు) కవులపై కలదు. అంతేకాదు మహారాష్ట్ర కవియగు జ్ఞానేశ్వరుడు కూడ అతనిని అనుసరించెను. గోరక్షనాథుడు నిర్గుణోపాసకుడు. "దేవుడు నీలోపలనే ఉండగా పుణ్యతీర్థములను సేవించుట వ్యర్థమని చెప్పెను.'' "పంథీ చలయి చలి పవనాం తూటై నాథ బింద అరుబాయీ. ఘటహీ బీతరి అఠసఠ తీరథ కహాం భ్రమైరే బాయీ'115

<u>తాత్పర్యము :</u> యోగికి మానసికముగా శుద్ధత్వము దృఢత్వము అవసరము. అతడు దివారాత్రులు సంచరింప వలసిన అవసరముగాని, నానాతీర్థములలో సేవించవలసిన అవసరముగాని లేదు. ఎందుకనగా మార్గ సంచారములో పవనసాధన ఆగిపోవును. నాద బిందు వాయు సాధన శిథిలమగును. సంపూర్ణ తీర్థము ఘటములోపలనే యుండగా ఎక్కడైనను ఎందుకు తిరుగవలెను?.

"కోయీ వాది కోయి వివాది జోగి కౌం వాదన కరనా
అఠసఠీ తీరథ సమంది సమావై యుం జోగీ కోం గురుముఖి జరనా'116

<u>తాత్పర్యము :</u> యోగి వాద వివాదములలో తలదూర్చవలసిన పనిలేదు. తీర్థములు 68 యున్నను అవి తుదకు సముద్రములోనే లీనమగును. ఆ ప్రకారమే యోగి గురుముఖవాణిలోనే జీర్ణమైపోవలెను.

ఈ మార్గములో నింకను, కఠోర బ్రహ్మచర్యము, వాక్ సంయమనము, శారీరిక శౌచము, మానసికసద్భత్వము, నిష్ఠ, బాహ్యాచార ముల యెడల అనాదరణ, ఆంతరిక శద్ధి, మద్యమాంసాదులను పూర్తిగా బహిష్కరించుట మొదలగు విషయములను గూర్చి 'సబదీ'లలో నొక్కి వక్కాణింపబడినది.

'గోరక్ష సిద్ధాంత సంగ్రహము' అను గ్రంథ ప్రారంభము లోనే గురుమహిమ ఎక్కువ చెప్పబడినది. గురువే సమస్త శ్రేయస్సులకు మూలము. అందువలన బాగుగా ఆలోచించి గురువును ఎన్నుకొనవలెను. అవధూతయే గురువు కాగలడు. అవధూత చెప్పు ప్రతివాక్యములోను వేదము నివసించును. ప్రతి పదములోను తీర్థములుండును. ప్రతి దృష్టి లోను కైవల్యము విరాజమానమగును. ఒక చేతిలో త్యాగము రెండవచేతిలో భోగముండును. కాని అతడు త్యాగభోగములు రెండింటికి దూరముగా నుండును (అలిప్తుడు). అతడు వర్ణాశ్రమ ధర్మములకు అతీతుడని 'సూత సంహిత'లో చెప్పబడినది. అతడు సమస్త గురువులకు సాక్షాత్ గురువు. అతనికంటె గొప్పవారు లేరు. సమానులు కూడ లేరు, ఇట్టి వ్యక్తినే 'అవధూత' యని చెప్పవచ్చును, అతనికే 'నాథ' పదము లభించును. ఈ అవధూత పరమపురుషార్థము ముక్తి. అతడు ద్వైతాద్వైతములను ద్వంద ముల కతీతడు, కొందరు అద్వైతమును మరికొందరు ద్వైతమని కోరుదురు. కాని ద్వైతాద్వైత విలక్షణ స మ న్వ య ము ను ఎవ్వరును నెఱుగరని 'అవధూత'లో చెప్పబడినది."117

"గోరక్షనాథుడు నాథ మార్గము ద్వారా బోధించిన తత్త్వ జ్ఞానము ద్వైతమా? అద్వైతమా? అను ప్రశ్న ఉదయించును. వాస్తవములో అది ద్వైతము – అద్వైతము, సగుణము – నిర్గుణము అగును. శంకరా చార్యుని అద్వైతమునకు నాథ తత్త్వ జ్ఞానమునకు ఏకరూపత కలదని విద్వాంసులనేకుల అభిప్రాయము. నాథ సిద్ధులు స్వతః ద్వైతాద్వైత విలక్షణవాదులు".118 'నాథపురాణ మేఘమాల' అను గ్రంథములో ఒకశ్లోకమిట్లున్నది.119

"ద్వైతాద్వైతా వివర్జితా పునరియం యాద్వైత ద్వైతాస్పదా
రూపారూప వివర్జితా పునరియం యా రూపరూపాన్వితా
ధర్మా ధర్మ వివర్జితా పునరియం యా ధర్మధర్మాస్థితా
సాద్వైతో పరిదేవతా విజయతే కైవల్య చూడామణిః

ద్వైతాద్వైతములను వర్జించినచో ద్వైత అద్వైతములకు ఆధారమగును. రూపి అరూపములను వర్జించినచో రూప అరూపములకు తగియుండును. ధర్మ అధర్మములను వర్జించినచో ధర్మ అధర్మములకు యుక్తమగును. అద్వైతమునకు అతీతమైనవాడు కైవల్య రూపి, దేవతా చూడామణి అగునని దీని భావము.

హఠయోగసాధన :

గోరక్షునికి పూర్వము పౌరాణిక హిందూ సంప్రదాయములు ఆచరింపబడుచుండెను. "యోగ పద్ధతి సైతము హిందూ సంప్రదాయమును అనుసరించి యుండెను. తాంత్రికవామాచార పద్ధతి ఆచరింపబడుచుండెను. ప్రజలు ఎన్నో వ్రతములను ఆచరించుచుండిరి. శాక్తుల పంచమకారములు ఆచరణ యందుండెను. భారతీయులు యజ్ఞ యాగాదులు ఆచరించుచుండిరి. భక్తి సంప్రదాయ బద్ధముగా నుండెను."120 ఇవి అన్నియు నిర్జీవమైనవి, నిస్తేజమైనవిగాను ండెను. లింగ, యోని పూజలు జరుగుచుండెను. ఇది వికృతాచరణగా పరిగణించెను. బౌద్ధ మతము క్షీణించిన తరువాత వజ్ర యాన, హీనయాన, సహజయాన అను ఉపమార్గములు తలెత్తెను. ఎన్నో మఠములు, విహారములు, మందిరములు నెలకొల్పబడెను. తద్వారా ఈ మార్గీయులు భౌతిక సుఖములను అనుభవింపదొడగిరి. వీరందరు ప్రజాభి మానమును కోల్పోయిరి.

తాంత్రికులు లతాసాధనను, నాథ యోగులు హఠయోగ సాధ నను, సహజయానులు స్త్రీ సాధనను, వైష్ణవులు మధుర భక్తి సాధనను అను సరించిరి. స్త్రీ పూజ, లింగపూజ, యోనిపూజ, రజస్స్రావ విధి, లతాసాధన ప్రజ్ఞోపాయ, శివశక్తి సామరస్యములు మున్నగునవి గోరక్షునకు పూర్వము గల సాధనములు''.121

గోరక్ష యోగములో రెండు ప్రధానమైన సాధనలు అగపడును అవి హఠయోగము, లయయోగము; ఆవిధముగానే రెండు కార్యములుకూడ అగపడును, అవి 1. బిందు రక్ష, 2. నాదాను సంధానము. 'గోరక్షుని యోగ సాధనలో ముఖ్యతత్త్వము' – 'ప్రాణాయామము' రస (పార-అభ్రక)

దీనిని సేవించినందు వలన సిద్ధదేహప్రాప్తి కలుగునని నమ్మకము. ఈ విధముగా గోరక్షనాథుని తత్త్వజ్ఞాన దర్శనము, సాధన భారతీయ వైదిక పరంపరకు భిన్నమైనవి.122

గోరక్షనాథుడు ఉపదేశించిన 'హఠయోగము' ప్రాచీన పరంపరకు అత్యంత భిన్నమైనదేమియుకాదు. సాధారణముగా శాస్త్రగ్రంథములలో ప్రాణ నిరోధ ప్రధాన సాధనయే హఠయోగమని చెప్పుదురు. సిద్ధ సిద్ధాంత పద్ధతిలో 'హ' అనగా సూర్యుడు, 'ఠ' అనగా చంద్రుడు. అనగా సూర్య చంద్రుల సంయోగమే హఠయోగము.

"హ కారః కథితః సూర్యష్ఠ కారశ్చంద్ర ఉచ్యతే ।
సూర్యా చంద్ర మసో యోగాత హఠయోగోని గద్యతే ॥''

'కొందఱి అభిప్రాయము ననుసరించి సూర్యుడనగా ప్రాణ వాయువు చంద్రుడనగా అప్రాణవాయువు. ఈ రెండింటి సమ్మేళనమే హఠయోగము. అనగా ప్రాణాయామముచేత వాయు నిరోధనమే హఠ యోగము. మరికొందఱి అభిప్రాయమునుబట్టి సూర్యుడనగా 'ఇడా-నాడి', చంద్రుడనగా 'పింగళ'. (హఠయోగ ప్రదీపిక 3-15) ఇందువలన ఇడా పింగళ నాడులను నిరోధించి సుషుమ్నా మార్గముచేత ప్రాణవాయువును సంచరింపజేయుట కూడ హఠయోగము. దీనిని 'హఠ సిద్ధి' అని కూడ చెప్పుదురు.'123

"యోగ స్వరోదయము'లో హఠయోగము రెండు విధములని చెప్పబడినది. మొదటిది ఆసనము, ప్రాణాయామము, ధౌతి, మొదలైన షట్‌కర్మ విధానము కలదు. వీని వలన నాడులు శుద్ధమగును. శుద్ధనాడిలో పూరితమైన వాయువు మనస్సును నిశ్చలముగా నొనరించును. అటుపిమ్మట పరమానంద ప్రాప్తి కలుగును. రెండవది – నాసిక అగ్రభాగములో దృష్టిని నిబద్ధించి ఆకాశములో కోటిసూర్యుల ప్రకాశమును స్మరణకు తెచ్చి కొనవలెను. శ్వేత, రక్త, పీత, కృష్ణవర్ణములను ధ్యానింపవలెను. ఇట్లు చేయుటవలన సాధకుడు చిరంజీవి అగును. హఠాత్తుగా జ్యోతిర్మయుడై శివ

రూపమును పొందును. ఈ కారణము చేతనే ఈయోగమును హఠయోగమని చెప్పిరి. ఇది సిద్ధ సేవిత మార్గము.[124]

హఠ యోగమును అభ్యసించువాడు శరీర నిర్మాణముతో అపరిచితుడైయుండి సిద్ధిపొందజాలడు. 'మేరు దండము తిన్నగాపోయి పాయూపస్థ మధ్య భాగమునకు తగులును. అక్కడ ఒక స్వయంభూలింగమున్నది. అది ఒక త్రికోణ చక్రములోనున్నది. దీనిని అగ్ని చక్రమందురు ఈ త్రికోణ లేక అగ్ని చక్రములో గల స్వయంభూ లింగమును మూడున్నర వలయములలో చుట్టుకొని సర్పమువలె 'కుండలీ' కలదు. ఇది అప్పుడప్పుడు అష్ట వలయములలో చుట్టుకొని నిద్రించునట్లుండును."[125] శక్తియే బ్రహ్మ ద్వారమును నిరోధించి నిద్రించి యుండును. దీనిని మేల్కొలిపి శివునితో సమరసము చేయుట యోగి చరమ లక్ష్యము. ఇతర పద్ధతుల ద్వారా కూడ మోక్షము పొందవచ్చును, కాని తాళము చెవితో తాళము హఠాత్తుగా తెరువబడినట్లు కుండలినీ మేల్కొలుపుట ద్వారా హఠాత్తుగా మోక్ష ద్వారము తెరువబడును. ఇట్టి పద్ధతి చెప్పునది అగుటచేత కూడ ఈ యోగమునకు హఠ యోగమని పేరు.

"యోగ శిఖోపనిషత్తు'లో యోగములు నాలుగు విధములుగా చెప్పబడినవి – మంత్ర, హఠ, లయ, రాజయోగములు. జీవి విశ్వాస ప్రవిశ్వాసము (విశ్వాస నిశ్వాసముల) లలో 'హ' వర్ణ 'స' వర్ణముల ఉచ్చరింపబడును. 'హ' కారముతోపాటు ప్రాణవాయువు బయటకు వచ్చును 'స' కారముతో బాటు లోపలికి పోవును. ఈ విధముగా జీవుడు సహజముగానే 'హం-సః' అను మంత్రమును జపించుచుండును. గురు వాక్యము ఎఱిగిన పిమ్మట 'సుషుమ్నా' మార్గములో ఇదే మంత్రము విరుద్ధ దిశలో ఉచ్చరింపబడి 'సోఽహం' అగును. ఈవిధముగా యోగి 'వహ (సః)కు 'మై (అహమ్) కి అభేదానుభవము పొందసాగును. ఈ మంత్ర యోగము సిద్ధించిన పిమ్మట హఠయోగము పట్ల విశ్వాసము కలుగును. ఈ హఠ యోగములో 'హ' కారము సూర్యవాచకము. 'స' కారము చంద్రవాచకము ఈ రెండింటి సంయోగమే హఠయోగము. హఠయోగములో 'జడిమ నశించును. ఆత్మ పరమాత్మలకు భేదము కలుగదు. దాని పిమ్మట లయ

యోగము ప్రారంభమగును. దానిలో వాయువు స్థిరముగా నుండును. ఆత్మానంద సుఖము లభించును. దీని అంతిమ మార్గము రాజ యోగము."126 'యోని' మహాక్షేత్రములో జప, బంధూక పుష్పములవలె ఎఱ్ఱని రజస్సుండును. అది దేవీతత్త్వము. ఈరజస్సుతో రేత స్సంయోగమే రాజయోగము. దీనివలన అణిమాది సిద్ధులు లభించును. నిశ్చయముగానే ఇక్కడ పారమార్థిక అర్థములో రజస్సు, రేతస్సు (శుక్ర) శబ్దముల ప్రయోగము అపూర్వమైనది, అర్థపూర్ణమైనది. ఉపనిషద్బ్రహ్మ యోగి శిశ్నమూలరేతస్సు 'శివతత్త్వమని' చెప్పెను.

షట్చక్రములు షోడశ ఆధారములు రెండు లక్ష్యములు వ్యోమ పంచకము – వీనిని ఎఱుగని వాడు సిద్ధి పొందజాలడని గోరక్ష నాథుడు స్వయముగా చెప్పెను.

"గోరక్షనాథునికి పూర్వము యోగ సంప్రదాయముండెనని వేరుగా చెప్పనవసరములేదు. అది బ్రాహ్మణులకు, బౌద్ధులకు సమానముగా అంగీకారమైనది. గతములో దీనికి సంబంధించిన విస్తృతమైన సాహిత్యముండెడిది. అనేక ఉపనిషత్తులలో అనేక విధముల యోగ చర్చ జరిగినది. బౌద్ధసాధకుల యొద్ద 'కాయా యోగ సాహిత్యముండెడిది."127 గోరక్ష నాథుడు వీని సారమునంతటిని సంగ్రహించి యుండును. దురదృష్టవశాత్తున అతనికి పూర్వమునగల అనేక గ్రంథములు లుప్తమైపోయినవి. ఎక్కడ నుండి ఎంత అమృతమును సంగ్రహించెనో చెప్పుటకు మనయొద్ద ఏ సాధనము లేదు. నేటికిని యోగసాధనను గూర్చి తెలుపు ఉపనిషత్తులు కొల్లలుగా నున్నవి. దీనిలో ఏది గోరక్షనాథునికి పూర్వము లభింపబడెనో, చెప్పుట చాల కష్టము.

....

దక్షిణ దేశములో నాథపంథ

గౌరన 'నవనాథ చరిత్ర' పంచమాశ్వాసములో అల్లమ ప్రభువు గోరక్షుల సంవాదము' కలదు. కొబట్టి అల్లమ ప్రభువుని గూర్చి విస్తృతముగా అధ్యయనము చేయవలసిన అవసమేర్పడినది.

విరక్త పంథకు మూలపురుషుడు అల్లమ ప్రభువుని చిత్రవర్గ మురుగా మఠమువారు నమ్ముచున్నారు. ఇది నిజమైనదని ఒప్పకొనవచ్చును. అయితే అల్లమ ప్రభువును శ్రీ వీర శైవ మత స్థాపనాచార్యవర్య అని వారు సూచించిరి. కాని ఈ విషయమును గూర్చి శ్రీ ఓ.యన్. లింగణ్ణయ గారు తన కన్నడ గ్రంథము 'శూన్య సింహాసన' పీఠికలో తన భిన్నాభిప్రాయమును ప్రకటించిరి.

"పంచవిరక్త సమయ మఠములలోకెల్ల హుబ్లీ మూరు సావిర మఠము అత్యంత ప్రాచీనమైనది. వారును శూన్య సింహాసనాధీశ్వరులే అదియును ప్రాచీన జంగమ మఠమే. కాని వారు మురుగా మఠమువారివలె అల్లముని శ్రీ వీర శైవ మత స్థాపనాచార్యవర్యుడని అమోదింపరు"128

అల్లమ ప్రభువు విరక్త పంథను పరిష్కరించి దానికి పూర్ణ రూపమును కల్పించెను. అతనిని ఈ విరక్త పరంపరకు మూలపురుషుడని గౌరవింతురు. అతడొక సిద్ధ పురుషుడు, శివసిద్ధుడు, నవనాథ పంథకు చెందిన పరమ నైష్ఠికుడు. ఆత్మజ్ఞాని, మహావైరాగ్యమూర్తి, యోగిరాజు, నిరంజనమూర్తి. అతడు పండ్రెడవ శతాబ్దిలో 'బనవాసి' నాడుకు చెందిన బల్లిగావిలో (నేటి బెల్గామ్) పుట్టెనని హరిహరుడు తన ప్రభుదేవర రగళె'లో చెప్పెను. అతని కులగోత్రములు, అతని తల్లిదండ్రుల వివరములు నిఖరముగాతెలియవు. అతడు మృదంగ వాదన వృత్తిగా స్వీకరించి 'నట్టువకాండ్ర' జాతికి చెందినవాడని కొందరు చెప్పుదురు. అతడు శైవబ్రాహ్మణ జాతికి చెందినవాడని శ్రీ టి. జి. సిద్ధపారాధ్యరు తమ 'శివతత్త్వ చింతామణి' గ్రంథములో చెప్పెను. అతడు జన్మతః వీరశైవుడు కాడు. అతనిలో ఆధ్యాత్మిక తేజస్సు తొణికసలాడు చుండెను. అతడు ఆత్మజ్ఞాని పరిపూర్ణుడు.

అతను హ్యాయములో 'కామలత' అను అందగత్తెను మోహించెను. ఆమెతో నాలుకాలము సాం సారిక సుఖములనుభవించెను. ఆమె అకాల మరణము చేత అతనిలో తీవ్ర వైరాగ్యము కలిగెను. అతడు బల్లిగావెను వదలి ఎచ్చటికో పోయెను. పిమ్మట 'బనవాసి' మధుకేశ్వర దేవస్థానములో అతనికి ఆ దేశ రాజపుత్రి మాయాదేవి పరిచయమైనది ఆమె మోహ జాలములో అతడు చిక్కలేదు. అతనికి అనిమిషార్య శివయోగి దర్శనము లభించెను. 'శివయోగి ఇష్టలింగ ప్రభయే జ్యోతిర్లింగ రూపమున అల్లమ ప్రభువులో చేరిపోయెనని వీరశైవ సాహిత్యమును బట్టి తెలియును."129

అల్లమ ప్రభువు తమిళశైవ గుహేశ్వర సంప్రదాయమునకు చెందినవాడు. 'పార్వతీనందనః, స్కందః, సేనానీ, రగ్నిభూర్గుహః' నామ లింగాను శాసనము. ఆ కాలమున 'అఱువత్తు మువ్వరు' పురాతనుల శైవ మార్గము కన్నడ నాడులో వ్యాపించెను. కుమారస్వామియే గుహేశ్వరుడను నామముతో తమిళశైవములో ఆరాధ్య మూర్తి అయ్యెను. తమిళ శైవములో ఇష్టలింగధారణ ప్రధానమైనది కాదు. వారు స్థావర లింగారాధకులు. అయితే నిర్గుణ శివుని తమ హృదయ గుహలో పరిభావించి ఏకాంతములో ఆ జ్యోతిర్లింగమును ధ్యానింతురు. అనిమిషార్యుని ఆత్మ శక్తియే జ్యోతి ర్లింగరూపమున అల్లమప్రభువును చేరినదనుటను ఈ గుహేశ్వర సంప్ర దాయము సూచించును. కాలక్రమములో ఈ అల్లమ ప్రభువు ఇష్టలింగధారణ మును ప్రతిపాదించు పాశుపత మత ధర్మమును అంగీకరించి శరణు ధర్మ మున ఉజ్జీవింపచేసినట్లు తెలియును. ఆ పాశుపత మతమే సనాతన వీరశైవము బసవన్న వలన విశాల లింగాయత మతమైనది.

అల్లమ ప్రభువు గుహేశ్వరుడను మకుటముతో తన శివ ధర్మ మును ప్రచారము చేయుచుండెను. అది తమిళశైవ కుమార పంథ; అది స్కాంద మతము. స్కాందమతములో గురునాథ పంథ, యోగినాథ పంథ అను రెండు శాఖలున్నవి. బౌద్ధమతములో మహాయాన, హీనయానమను శాఖలున్నట్లే, వీరశైవ పంచాచార్యులు గురునాథ పంథకు చెందినవారు. విరక్తులు యోగినాథ పంథకు చెందినవారు.

జాతి వర్ణభేదములు ఇతరులకున్నట్లు వీరశైవ మతములో జ్ఞానులైన ఆరూఢులకు మాత్రము జాతిభేదము లేదు. 'కర్మి, ముముక్షువు, అభ్యాసి, అనుభవి, ఆరూఢు'లను ఐదు విధములైన సాధకులలో ఆరూఢునికి జాతిభేదములేదు. అతనికి జాతి, ఆశ్రమ, కులగోత్రములి వేవియులేదు. అవధూత లేక ఆరూఢ పంథకు విరక్తపంథకు పెద్ద భేద మేమియులేవు. నాథ సంప్రదాయమునకు చెందిన ఆరూఢ పంథ నేటికిని హుబ్లీ, ఆదిచుంచనగరి పీఠములలో వ్యక్తమగును. "సనాథన వీరశైవ జంగముల జాడలలోనే విరక్త పంథ నడచినది. ఇది నాథపంథకు ఆత్మ, వైదిక పంథకు ఛాయ, తాంత్రిక పంథకు హృదయము.''*130*

అల్లముని గురువైన అనిమిషార్యుడే నాథ సంప్రదాయ స్థాపకుడగు మత్స్యేంద్రనాథుడు కావచ్చునని విద్వాంసుల అభిప్రాయము. ఈ పరంపరలో చేరిన జ్ఞానేశ్వరుని అభంగములలో గురువు, లింగము, జంగమము అను పదములున్నట్లు, జ్ఞానేశ్వరిలో శూన్య విచారము వచ్చినట్లు నాథపంథకు చెందిన బైరాగులు 'అల్లఖ్' అని ఘోషించునట్లు తెలియును.

నాథపంథ పండ్రెండవ శతాబ్దిలో కర్ణాటకములో వ్యాపించెను. శివుడే ఆదినాథుడై అవతరించెను. 'నాథమత' మనగా 'యాచకుడు, ఉపతాపకుడు, ఈశ్వరుడు, ఆశీర్వాద దాత' అను నాలుగు అర్థములున్నట్లు 'సిద్ధ సిద్ధాంత పద్ధతి' అను గ్రంథములో చెప్పబడినది. దీనిని యోగ సంప్రదాయమందురు. 'ఓం శివ గోరక్ష' అనునదే వీరి పంచాక్షరీ మంత్రము. వీరు గోరక్షుని 'శంభుయతి' అని పిలుతురు. ఆదినాథుడనగా మహేశ్వరుడని ఈ సిద్ధాంతములో చెప్పబడినది సిద్ధ సంప్రదాయములో హఠయోగాది విద్యలకు ఆదినాథుడైన శివుడే 'ప్రథమాచార్యుడని' నమ్ముదురు. ఈ విద్యలన్నియు శివుని కృపచేత మత్స్యేంద్రనాథ, జ్వాలేంద్ర (జాలంధరనాథ) నాథాది సిద్ధులకు లభించినవి. ఆ సర్వేశ్వరుడైన ఆదినాథుడే సర్వకారణుడు. అతనికి ఎవ్వరును కారణులు కారు. అతని మీద ఎవ్వరి అధికారమును లేదు. అతడు అసంగుడు, శక్తియుతుడు అతడు సమస్త చరాచర ప్రపంచమును లీలమాత్రమున రచింపగలడు. 'శివోఽపి శక్తి రహితః కర్తుమ్ శక్తోన కించన' అని ఆదినాథుడే చెప్పెను.*131*

మహాప్రళయములో ఆదినాథుడైన శివుడు కులాకుల భా
రహితుడై యుండును. కులమనగా వ్యక్తము, అకులమనగా అవ్యక్తము
అనగా అతడు శూన్య స్వరూపుడు.

విరక్త సంప్రదాయమునకు యోగినాథ పంథకు పెద్దభేదమేమి
యును లేదు. శైవులలో 'అల్ల సంప్రదాయ'మున్నదా? అను సందేహము
కలుగును. 'అల్ల' – ఇది ఒక మహాపురుషుని పేరు. శైవాచారములలో ఈ
పేరు విశేషముగా రూఢికెక్కినట్లు కనబడును. శివుడే అల్లముడను పేర
అవతరించినట్లు 'ప్రభులింగలీల' లో చెప్పబడినది.

శైవులలో అనేక శాఖలు కలవు. 'అల్ల సంప్రదాయము'
ట్టిదే ఒకశాఖ అనితోచును. 'అల్ల' అను పేరు ప్రాచీన భారతీయ సంప్ర
దాయముల్లో ఎచ్చటను లభించదు. ఇది క్రీ. శ. 6వ శతాబ్దములో అగ
డును. ఇది మహమ్మదీయుల దేవతానామమును పోలును. ఈ 'అల్ల
ంప్రదాయము' లాట (నేటి గుజరాత్) మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతము
లో బహుళ ప్రచారము నందునట్లు ఈ శైవ వాఙ్మయమును బట్టి
లియును.

"నాథ పంథ ఈ అల్లమ సంప్రదాయముపై తన ప్రభావమును
పినది. ఇది మిక్కిలి ప్రబలమైన పంథయని చెప్పవచ్చును. సాక్షాత్
డే ఈ నాథ పంథకు ప్రథమాచార్యుడని, ఆ పంథకు చెందిన తత్త్వ
ంథములలో చెప్పబడినది. అల్లమ ప్రభువు పండ్రెండవ శతాబ్దములో
చారముచేసిన శరణ సంప్రదాయములో అనేక శైవ సంప్రదాయముల
ప్రసారము సుమధురముగా చెప్పబడినది. అల్లమ బసవన్నల సమాగ
ుచేత 'కుమార పంథ' కర్నాటకములో యోగినాథ పంథగా వ్యాపించెను.
శైలోని మూరుసావిర మఠము కుమార పంథకు మూలకేంద్రమని
ంశయముగా చెప్పవచ్చును. బసవన్నకు పరమారాధ్యుడైన సంగమ
కు ఈ ఊహను దృఢపఱచును. నాథపంథ కుమార సంప్రదాయములో
వది. అల్లమ సంప్రదాయములో పల్లవించినది."132 గురునాథ పంథ
క మార్గము, యోగినాథ పంథ ద్రావిడ మార్గము. నేటికిని మైసూరు

జిల్లా 'నంజనగూడు' ప్రాంతమందలి దేవనూరు శరణ మఠములో 'అలఖ్ నిరంజన, 'గురుమల్లేశ్వర మహాప్రభో' అని జయఘోషచేయుదురు. పూలి మఠగురు పరంపరలో కుమారస్వామియే మొదటి గురువని ఆ పీఠ చరిత్రను బట్టి తెలియును. ఇది కాశీవిశ్వారాధ్య గురుపీఠ పరంపరకు చెందినది. కాశీ మఠముల ఆచార్యులు పరమ శివుని ఈశానముఖము నుండి అవతరించి విశ్వనాథ లింగము నుండి ఉద్భవించిరి, వీరు స్కంద గోత్రజులు. పంచ వక్త్ర గణేశ్వరులు శివుని ఈశాన ముఖోద్భవులే. వారును స్కంద గోత్ర జులే అగుదురు. వీరిరువురు అభిన్నులు. అందుచేత 'కుమార పంథ' అత్యంత ప్రాచీనమైనదనుటలో ఎట్టి అనుమానము లేదు. విరక్త పంథ 'వీర శైవ యోగినాథ పంథ'గా ప్రారంభమైనట్లు తెలియును. ఈ నిరంజన పరం పర ఆత్రేయునుని అల్లమ ప్రభువు చెప్పెను. నాథ పంథ గ్రంథములలో నిరంజనస్థితి వర్ణింపబడినది.

"కృతయుగదల్లి నాను భక్తి కారణ
స్థూల కాయ నెంబ గణేశ్వర నాగిర్దె నయ్యా
త్రేతాయుగ దల్లినాను భక్తి కారణ
శూన్య కాయ నెంబ గణేశ్వరనాగిర్దెనయ్యా.
ద్వాపరదల్లి నాను భక్తి కారణ
అనిమిషనెంబ గణేశ్వర నాగిర్దెనయ్యా.
కలియుగ దల్లినాను భక్తి కారణ
అల్లమ ప్రభునెంబగుహేశ్వర నాగిర్దెనయ్యా"
(శూన్య సింహాసన పుట - 44)

అను వచనములో అనిమిషుడు ద్వాపరయుగములో నుండెనని అల్లమయే ఆ యుగములో అనిమిష గణేశ్వరుడయ్యెనని అర్థమగును. అటులైన కలియుగములో అల్లమ చూచిన (అనిమిషుడు) ఎవరు? అను సందేహము కలుగును. మత్స్యేంద్రనాథునికి అనిమిషుడను పేరుండెనని కొందరు భావించుచున్నారు. మత్స్యేంద్రనాథుడే అనిమిషుడని అంగీకరించిన యెడల ఎట్టి సందేహమును ఉండనేరదు. ద్వాపరయుగములోని అని మిషుడు వేరు, కలియుగములోని అనిమిషుడు వేరని చెప్పవచ్చును. సత్యనాథ

సత్యానాథ, ఆదినాథ, అనాదినాథ, అకులిత నాథ, మాతంగ నాథ, మత్స్యేంద్రనాథ గోరక్షనాథ అను నాథ సంప్రదాయమునకు చెందిన నాథ సిద్ధులపేర్లు నిజగుణ శివయోగి 'వివేక చింతామణి'లో చెప్పబడినవి. అల్లమ నాథులు తమపరంపర అనాదిగణ నాథుని నుండి ప్రారంభమైనదని స్పష్ట పఱిచిరి. 'ఆదయ్యణ వచనములో' వ్యాళినాథ, కోదండనాథ, రత్న ఘోష, భూతనాథ, నాగార్జున, మత్స్యేంద్ర, గోరక్ష, మంజునాథ – అను నవనాథ సిద్ధులపేర్లు గలవు. పండ్రెండవ శతాబ్దిలో ఆదినాథ, మీననాథ, గోరక్ష నాథ, విరూపాక్ష సిద్ధ, మేఘనాథ, నాగార్జున, అల్లాలసిద్ధ, బళ్లాలసిద్ధ, కటిలసిద్ధ, యుద్ధకోలాహల సిద్ధ, నంజనసిద్ధ, దేవర సిద్ధ అను అనేకమంత్ర సిద్ధులున్నట్లు తెలియును. వీరందరు లకులీశ, కాలాముఖ, కాపాలికా పంథానుయాయులని తెలియును.

"అనాది గణనాథన శిష్యను ఆదిగణనాథను
ఆదిగణనాథ శిష్యను అధ్యాత్మగణనాథను
అధ్యాత్మ గణనాథన శిష్యను వ్యోమసిద్ధ గణనాథను.
వ్యోమ సిద్ధ గణనాథన శిష్యను బసవనెంబ గణనాథను
బసవనెంబ గణనాథన శిష్యను అనిమిషనెంబ గణనాథను
అనిమిషనెంబ గణనాథన శిష్యను అల్లమ ప్రభు వెంబగణనాథను
ఇంతు అనాది విదిదు బంద అనుపమలింగవు
గుహేశ్వర నెంబ హెసర నాళ కొండు
ఎన్న కరస్థలక్కె సాధ్య వాయిత్తు కాణా, సిద్ధరామయ్యా"
(శూన్య సింహాసన పుట – 45)

అని ప భునాథుడు (అల్లమ ప్రభువు) తమ కరస్థల లింగ పూర్వాపరములను స్పష్ట పరచెను. వీనిలో బసవన పేరు మాత్రము అచ్చ గన్నడపదము. 'బసవ' అను పదమునకు మారుగా 'వృషభ' అను పదముగాని, 'నంది' యను పదమును గాని చేర్చవచ్చును. అనేకులు భావించునట్లు ఈ బసవడు కళ్యాణబసవడు కాదనుట నిజము. ఈ వచనములో ప్రతి యొక్కరి నామాంతములో 'నాథ' అను పదము కలదు. ఈ ప్రాచీన విరక్త నాథ పంథను శరణులందరు ఒకే విధముగా చెప్పలేదు, వీరిలో అనేక భేదములు కనిపించును.

"నవనాథులనగా నాథ సంప్రదాయమునకు చెందిన తొమ్మండు గురు యోగి పురుషులు. దత్తమూర్తియే (దత్తాత్రేయుడే) ఈ మహాత్ముల గురువు. 'అలఖ్ నిరంజన' అని ఉచ్చరించుచు ధర్మరక్షకులై, మహాసిద్ధ పురుషులై, దేశమెల్ల సంచరించి, తుదకు ఠాణా వద్దగల 'వజ్రమాత' క్షేత్రములో సమాధి పొందిరి. ఈ తొమ్మండుగురు సిద్ధపురుషులు మిక్కిలి ప్రచండ తత్త్వవేత్తలై, భరతఖండమంతటను పర్యటించి, హిందూధర్మ రక్షకులై వేద మతతత్త్వములను ప్రచారము చేయుచు అచ్చటచ్చట దేవాలయములను, మందిరములను నెలకొల్పిరి. అవి నేటికిని ప్రసిద్ధ క్షేత్రములై ఒప్పుచున్నవి. వారు సంచరించిన స్థలములందెల్ల నాథ సంప్రదాయ తత్త్వమును అనగా నిరాకార బ్రహ్మ (అలఖ్ నిరంజన్) తత్త్వమును బోధించి అచ్చటచ్చట యోగి మతములను నెలకొల్పిరి. ఈ మహాత్ములలో మత్స్యేంద్రనాథుడు పరమేశ్వర సంభూతుడని తెలియును. అతని శిష్యుడు గోరక్షనాథుడు మహా హఠయోగి, 'మంగళూరు' నగర స్థలపురాణములో ఈఇద్దరి పేర్లు కలవు. వీరేకాక జాలంధరనాథ, కానీపనాథ, చర్పట నాథాది ఇతర ఏడుగురు సిద్ధపురుషులు 'ఠాణా' వద్దగల వజ్రేశ్వరి జగన్మాతలో ఐక్యమైరి. ఈ నవనాథులు ఐక్యమైన శక్తిని 'నవశక్తి' అని పిలుతురు."*133*

'అనిమిషయ్య' మత్స్యేంద్రనాథుడని కొందరు ఊహించినట్లు చెప్పబడినది. నన్నెచోడుడు కుమారస్వామిని 'గుహేశుడ'ని పేర్కొనెను, గుహుతేజము (కు. సం. 10-53), 'పాలుదెంచె....గుహుడు తల్లిదండ్రుల కడకు' (కు. సం. 10-77). పరమేశ్వరుడు కుమారునికి శక్త్యాద్యనేక రాజ చిహ్నములు, దివ్యశస్త్రాస్త్రములు హస్త్యశ్వరథ పదాతి చతుర్బలమును దయచేయగా పార్వతి 'వజ్రమయ వర్మ భర్మమయ మయూర వాహకుక్కుట ధ్వజ దవళాత పత్ర పంచ మహాశబ్దాద్యనేక రాజ చిహ్నములను' దయచేసి తారకుని సంహరించుటకై వీడ్కొలిపెనని (కు. సం. 10-116) చెప్పబడినది. కాని కుమారుడు ఏనుగు నెక్కి తారకాసురునితో యుద్ధము చేసినట్లు కలదు. పార్వతి ఇచ్చిన మయూర వాహనమును అతడేమిచేసెనో తెలియదు. దాక్షిణాత్యులు 'మురుగ' అను రాక్షసుడు కోడియై సంచరించినట్లు అతనిని కుమారస్వామి సంహరించినట్లు చెప్పుదురు. ఈ భావమున కనుగుణముగా నన్నెచోడుని కుమార సంభవములో కుమార స్వామిది 'కుక్కుట' ధ్వజము.

పాల్కురికి సోమనాథుని త్రయోదశగణ సంకీర్తనములో (పం. చ - మహిమ ప్రకరణము పుట-95) అనిమిషయ్య పేరు గలదు. యోగాచార్య గణ సంకీర్తనములో (పుట - 93) 'మురుఘు' అను పేరు గలదు. శైవ కవిత్రయములో తిరుమూలదేవుడు, పిల్లనైనారులు (తిరుజ్ఞాన సంబంధర్) కూడ ఈ సంకీర్తనములో కలరు. వీరి కాలము సుమారు క్రీ.శ. 8-9 శతాబ్దములు. పాల్కురికి సోమనాథుడు పేర్కొనిన 'అనిమిషయ్య', మురుఘు' పేరుసగా మత్స్యేంద్రనాథ కుమారస్వాములు అగుదురో కాదో తెలియదు.

మంగళూరు కదిరే దేవస్థానము నందును, చిత్రదుర్గము జోగి మఠమునందును నవనాథుల విగ్రహములు నేటికిని కనబడును. చిత్రదుర్గజోగి మఠమును 'జోగిమఠ' అని పిలుతురు. చిత్రదుర్గ గిరి సమూహము రససిద్ధుల ఆవాసస్థానమని ప్రసిద్ధి ఈ విషయము స్థల పురాణములో కూడా చెప్పబడినది. నవనాథ పంథ ఇక్కడ వ్యాపించినట్లు చరిత్ర కూడ ధ్రువపరచును. నవ నాథ పంథను అనుసరించియే విరక్త పంథ ఇక్కడ నెలకొన్నట్లు ఊహించు టకు అవకాశము కలదు.

నాథ పంథకు చేరిన అల్లమప్రభువు కళ్యాణ పట్టణమునందున్న కాలములో ఆ శరణ గోష్ఠి వాతావరణములో నాథ పంథను సంస్కరించి విరక్త పంథను అంగీకరించినట్లు తోచును. అల్లమ ఎనిమిదవ వచనములో 'అనిమిషంగె లింగవ కొట్టుత బసవణ్ణ' అని కలదు. అతని ఐదవ వచన ములో వ్యోమ సిద్ధ గణనాథన శిష్యను బసవనెంబ గణనాథను, బసవనెంబ గణనాథన శిష్యను అనిమిష నెంబ గణనాథన' అని చెప్పబడినది. దీనినిబట్టి అల్లమ అనిమిషుని శిష్యుడనుటలో ఎట్టి సందేహము లేదు. అయితే అనిమి షుడు ద్వాపర యుగమునాటి వాడని, అతడు బసవని శిష్యుడని చెప్పుట సరికాదు.

నాథ సంప్రదాయముపైన బసవని ముద్ర కలదు ఇది విరక్త సంప్రదాయమైనది. నాథసిద్ధుడైన అల్లమ ప్రభువు శివసిద్ధుడయ్యెను. నాథ సంప్రదాయమునకు చెందిన గురులింగ జంగమతత్త్వములకు విరక్త సంప్రదాయమునకు చెందిన గురు లింగ జంగమ తత్త్వములకు భిన్నమేమియు

కని తోచును. 'నాథ పంథకు చెందిన గురులింగ జంగమ శూన్య తత్త్వ వారములలో అల్లమ ప్రభువు అపారమైన జ్ఞానమును సంపాదించెను. తత్త్వ వారములో ఎట్టి సందిగ్ధ పరిస్థితులలోనైనను సరే అతడు సర్వసమ్మతమైన ర్ణయములను వెల్లడించు చుండెను. అల్లమ పరివర్తనచేత విరక్త సంప్రదాయము పల్లవించెను. కేదారము నుండి రామేశ్వరము వరకు, సౌరాష్ట్రము నుండి శ్రీశైలము వరకు, కళ్యాణ పట్టణము నుండి వారణాశి వరకు ఈ విరక్త పంథ లోకపావనము చేసినది. జాతిమత కులగోత్ర భేదములను విసర్జించి మానవకులమునే ఉద్ధరించినది. దానివలన పతితులెల్లరు పావనులైరి. కల్యాణ పట్టణములో బసవన్న గృహమగు 'శివానుభవమంటపము' భూకైలాసమయ్యెను. దక్షిణ తమిళ శైవము, ఉత్తరకాశ్మీర శైవము, వీర శైవములయినవి. అనేక జంగమ సంఘములు తమిళనాడులో * పర్యటించి శివతత్త్వమును వ్యాపింపజేసెను. విరక్త పంథ నానాముఖములు విస్తరించెను.*134*

కళ్యాణ పట్టణములోని శూన్య సింహాసనమునకు పదియవ అధ్యక్షుడు ఆధ్యాత్మ్య గణనాథుడు. అతడు తమిళనాడులో సంచరించెను. అరుణాచలములో శివయోగి నిరతుడై చాలకాలము గడిపెను. అతడు రుద్ర ముని స్వామికి పీఠాధిపత్యము అప్పగించి అచ్చటనే లింగైక్యమయ్యెను. అతని గద్దియ 'తిరువన్నామలై'లో నున్నది. అతడు నివసించిన గవిని 'కెంగె నమశ్శివాయ గవి' అందురు.

"బసవన్న కాలములో నానాశైవ పంథలు వీరశైవములో చేరుచుండెను. అట్లుచేరి వీరశైవమును అనుసరించిన పంథలలో నాథ పంథ ఒకటి. నాథ పంథ ప్రాచీన కేంద్రమొకటి నేటికిని 'ఆదిచుంచనగరి'

---

* స్కందుడు అనగా కుమారస్వామియే ఈ సంప్రదాయమునకు మూల పురుషుడని గమనింపవలెను. స్కంధుడు సనాతన వీరశైవములో గోత్ర పురుషుడు కూడ అయ్యెను. వీరశైవులు పునర్జన్మమును అంగీకరింపరు. స్కందుడు ఒక్కొక్క యుగములో ఒక్కొక్క పేరుతో అవతరించును. స్కాంద మతము అతిప్రాచీనమైనది. దానికి చెందిన నాథ పంథయే విరక్త సంప్రదాయమై వీరశైవములో చేరినదని చెప్పవచ్చును.

(ఆదిచుంచనగిరి)లో నున్నది. ఇది మాండ్య జిల్లా 'నాగమంగల' తాలూకాలో నున్నది. ఇది ఒక పుణ్యక్షేత్రము, సిద్ధక్షేత్రము. శివుని కపాలమునుండి ఉద్భవించిన సిద్ధయోగి ఇచ్చట తపస్సు చేసెనని, ఇచ్చటనే సమాధి యోగములో ఉన్నారని స్కాంద పురాణములో చెప్పబడినది. నాగంగనాథుడు, అఘోరనాథుడు అనునిరువురు ఈ సిద్ధయోగి అంశము నుండి పుట్టినవారు"135 నవ నాథులు కూడ ఆదిచుంచనగిరి గిరిపై తపస్సు చేసినట్లు తెలియును. నవనాథులను కలుపుకొని ఈ పండ్రెండుగురు పండ్రెండు స్థలములలో తమ తమ పీఠములను స్థాపించిరి. సిద్ధయోగి ఆదిచుంచనగరి పీఠ ప్రథమ గురువు. ఈ పరంపరలో అఱువది ఎనిమిది మంది గురునాథులు ప్రసిద్ధులు. వారందరికి నాథులనియే పేరు. అఱువది ఎనిమిదవ పీఠాధీశ్వరుడైన శ్రీ భక్తనాథుడు సుమారు ఏడాది క్రిందట మహాసమాధి పొందిరి. శ్రీ చంద్రశేఖర నాథస్వామి ఈ సిద్ధ సింహాసనమును ఇప్పుడు అలంకరించి యున్నారు. ఈ సిద్ధ సింహాసనము జ్వాలా పీఠమని కూడ ప్రసిద్ధి చెందినది. దీనిని 'ఉరిగద్దుగె' (జ్వాలా పీఠము) అని పిలుతురు. ఈ పీఠ మహాత్మ్యము అపారమైనది. యోగనిష్ఠలేని వారు ఎవరైనను ఈ గద్దియు తాకిన యెడల అనేక కష్టముల పాలగుదురని భక్తకోటి విశ్వాసము. వీరు మంత్రోపదేశముచేత, దీక్షాసంస్కారముచేత భక్తులను ఉద్ధరించుచున్నారు. ఇది నవనాథ సంప్రదాయము.

> "అస్మిన్ మతే దాస యోగ జంగమ శ్రవణస్తథా
> సన్యాసి కాళము ఖాచదర్శనాని వదంతిః ॥

దాసయోగ, జంగమ, శ్రవణ, సన్యాసి, కాళముఖ్ అను ఐదు మతములు నాథపంథలోనివేయని పై శ్లోకము చెప్పబడినది. 'ఎడయూరు' సిద్ధలింగేశ్వర తపోభూమి, అతని గద్దియ 'ఆదిచుంచనగరి' కి అనతి దూరములోనున్నది. అంతియేకాదు ఇచ్చట గంగాధరేశ్వర, చంద్రమౌళీశ్వర, మల్లీశ్వర సిద్ధేశ్వర, సోమేశ్వర అను పంచలింగములున్నవి. వీనిని శివుడే స్థాపించెనని స్థలపురాణములో చెప్పబడినది. ఈ ఐదును వీరశైవ పంచ పీఠములకు ప్రతీకలని స్పష్టమగును. ఆది శక్తి పార్వతిని 'కంబదమ్మ' అని ఇచ్చట ఆరాధించుచున్నారు. సిద్ధేశ్వరలింగమే సిద్ధనాథయోగి స్మారక

లింగము. 'అదిచుంచనగరి' నవనాథ సంప్రదాయమునకు చెందిన కాపా శైవపంథ కేంద్రము. ఇచ్చట కాలభైరవస్వామి దేవాలయము కలద శైవులు కాపాలి పంథను వీరశైవములో విలీనము చేసిరి. ఈ పీఠాధీశ్వరు 'జగద్గురు' వని గౌరవింతురు. వీరు లింగధారులు కారు. కాని లింగపూ నిరతులు.

"కన్నడ నాడులో నాథ పంథ ఉచ్చస్థితిలో నుండెను. అది క్ర మగా వీరశైవములో లీనమయ్యెను. మంగళూరు నగరమునందును నా పంథ కేంద్రపీఠము కలదు. ధర్మస్థల మంజునాథ స్వామి నాథపంథ సిద్ధు గమనింపవలెను. 'శిరా' తాలూకాలోని 'హేమావతి' కూడ నాథసిద్ధ కేంద్రము. నాథ పంథలో కాపాలికులు మిక్కిలి ప్రసిద్ధి చెందిరి. 'ఆదిచు నగరి' పీఠమునకు కర్ణాటక, ఆంధ్ర, తమిళనాడు, మహారాష్ట్ర ప్రాంత లలో శిష్యులు అధికముగానున్నారు. ఇది సిద్ధ సింహాసనము. లో హనిరి మైనది. మైసూరు రాజు సింహాసనము వలె ఇదియును భవ్యమైనది.136

అల్లమ ప్రభువు నవనాథ పంథ అనుయాయి అం కాలములో పశ్చిమ సముద్ర తీరమున 'గొహె' (నేటి గోవా) అనుపురమ నిర్మించి, అచ్చట గుహేశ్వర దేవాలయమును నిర్మించినట్లు తెలియ సహ్యాద్రి శ్రేణి పర్వత ప్రాంతములో నవనాథ పంథకు చెందిన అ క్షేత్రములు, మఠములున్నవి. మంగళూరు, ధర్మస్థల, గోకర్ణ, గ (గొహె) వజ్రేశ్వరి, పూనా, షిర్డి, కొల్హాపురము, అథణి, సౌందత్తి, పు హుబ్లి, పానగల్లు, బళ్ళిగావి, చిత్రదుర్గ, ఆదిచుంచనగరి, సండూరు లైన స్థలములలో నాథపంథ మఠములు కలవు. గోవా (గొహె) గుహేశ్వర దేవాలయమును కట్టించి స్థావరలింగ ప్రతిష్ఠచేసిన తర అల్లమ ప్రభువు విరక్త పంథానుయాయి కాలేదు.

మురుగ మఠము 'మురగ' అను ద్రావిడ పురాతనుల మున రూపొందిదుకొన్నదని నిర్వివాదముగా చెప్పవచ్చును. అది ప్ర మఠము. క్రీ శ. 12వ శతాబ్దములోనే అది బసవన్న శరణ ధర్మమ చేరిపోయినందు వలన 16 వ శతాబ్దములో దానికి కన్నడనాడులో వ్యవస్థారూపము సిద్ధించెను. అది 'నాథ సిద్ధ సంప్రదాయమును' ె

మహానుభావ పంథల తత్త్వ సారమును గ్రహించెను. శరణ ధర్మములో అంతః శక్తి యై విరక్తి పంథలో విరాజిల్లుచు వీర శైవములో కాలూనెను. మురుగా మఠము సుమారు నాలుగు వందల ఏండ్ల క్రిందటనే 'అథణి'లో రూపు దిద్దుకొన్నట్లు అగపడును. మురుగా మఠమునకు చెందిన 'రేవణ' సిద్ధస్వామి' అను నాథుడు కళ్యాణపట్టణము నుండి వచ్చి 'అథణి'లో స్థిర పడెను. ధార్వాడమురుగా మఠములో 'అఅవత్తు ముప్పర' పురాతనుల పేర అరువత్తు మూడు కోట్టిడీలు (గదులు) నిర్మింపబడినవి. ఈ మఠమునకు చెందిన మఠములు కర్ణాటకములో అనేకము గలవు. ఇట్టి మఠములలో 'శివమొగ్గ' జిల్లాలోని అనంతపుర (అనందపుర) మురుగా మఠము అత్యంత ప్రాచీన మైనది. 'ప్రభులింగ కంద' మను గ్రంథములో 'శివపూజ' యోగశాస్త్ర క్రమములో నిరూపింపబడినది. ఈ గ్రంథమునకు 16వ శతాబ్దిలో పర్వత శివయోగి వ్యాఖ్యానము రచించెను. 'మురిగె దేశ కేంద్ర' (క్రీ.శ. 1560) అను వీరశైవ కవి 'రాజేంద్ర విజయము'ను రచించెను. శివమొగ్గ జిల్లా తుంగభద్రా నదీతీరమున 'బొక్కెన కల్లు' జంగమ మఠము ప్రసిద్ధమైనది. ఎల్లమ్మగుడ్డ ప్రాంతము నాథ సిద్ధుల ఆవాస్థానము. అచ్చటికి అతి సమీప ముననే 'మలప్రభా' నదీ తీరమున సిద్ధాచలమున్నది. ఎల్లమ్మగుడ్డలో జోగి నాథ, ఏకనాథ సిద్ధుల దేవాలయములు కలవు. పండ్రెండవ శతాబ్దిలో ఈ నాథ పంథ వీరశైవ మతములో కలసిపోయెను.

'సిద్ధగంగ, శివగంగ, హరదనహల్లి'లో గల విరక్త మఠ ములు దక్షిణ మైసూరు ప్రాంతములో అతి ప్రాచీన హన్య సింహాసన మఠములు.

తమిళ సంస్కృతి ప్రభావము వీరశైవ మతము పైనున్నందు వలన తమిళ శైవ సంతులు 'దేవర్' అని చెప్పుకొను సంప్రదాయమున్నట్లే కన్నడ శైవమునులు (సిద్ధులు) తమ పేరుకు 'దేవరు' అను పదమును కలుపు కొందురు.

నాథపంథ కర్ణాటకములో వైరీతిగా ముడిపడినదని చెప్పుటకు క్రింది శాసనమే సాక్ష్యము.

దేవగిరి యాదవ (సేవుణ) రాజ్యవంశమునకు చెందిన వీర రాయ రామచంద్ర దేవ (క్రీ.శ. 1279) కాలమునకు చెందిన ఒక శాసన ములో (మైసూరు ఆర్కియాలాజికల్ సీరిస్ ఎపిగ్రాఫికా కర్ణాటికా, వాల్యూమ్ చిత్రదుర్గము జిల్లా, పుటలు 232–234) మైసూరు గవర్నమెంటు సెంట్రల్ ప్రెస్, 1903–బి లెవిస్ రైస్. అదే హొబళి కల్లే దేవర పురద కల్లేశ్వర దేవస్థానద వళగె ఉత్తర దిక్కి నల్లి నట్టకల్లు ప్రమాణ 5/24") గోరఖ నాథునితో బాటు పలువురు నాథుల పేర్లు గలవు.

"ం; అదిగదె ఎదునాథ; చతురథగినాథ; గోగఖనాథ; విస్తరాదేవి నాథ; సుర్వాణనాథ; లోకనాథ; నరనాథ; పంథమమాణ ఘోషనుం; మంత తంత్ర యంత్ర స్వతంత్ర నిదర్షణ; రత్నదర్షనం; కందఖపాయ కంబళి పాయ భూదరపాయ మాహలు పాయ తంత్రిపాయ గుప్తా పాయ నాడపాయ పూజపాయావి........". (22-25 పంక్తులు)

గౌరన నవనాథ చరిత్రలో పేర్కొనబడిన గోరక్షుడు ఈశాసన ములోని గోరఖనాథుడు ఒకరే అవునో గాదో తెలియదు కాని గోరక్షుని శిష్యులలో ఒకరైన లోకనాథుని పేరు (నవ.చ.పుట 212) ఈ శాసనములో కూడ ఉండుట గమనార్హము. నాగార్జుని శిష్యులనేకులు 'పాయ' నామాంత ముగా కలిగియున్నట్లు నవనాథ చరిత్రను బట్టి తెలియును. (పుట 213) దీనికి అనుగుణముగనే ఈ శాసనములో నాథుల పిమ్మట పాయల పేర్లున్నవి. ఈ పాయలు బహుశా నాథుల శిష్యులేమో.

అథస్సూచికలు

మొదటి ప్రకరణము :—

1. భగవాన్ బుద్ధ - ధర్మానంద కోశంబి - పుట 34
2. నాథసంప్రదాయ్ - (మరాఠి) డా॥ ప్రహ్లాద నరహరి జోషి - పుట 85
3. హిందీ సాహిత్యకీ భూమిక - హజారీ ప్రసాద్ ద్వివేదీ - పుట 6
4. నాథ సంప్రదాయ్ - డా॥ పహ్లాద నరహరి జోషి - పుట 87
5. ,, - ,, - పుట 87
6. ,, - ,, - పుట 88
7. జ్ఞానదేవ సంశోధన - సహజయానీ ప్రభావ - డొంగె సుభాంతి డిసెంబరు 1973, జనవరి, 1974
8. నాథసంప్రదాయ్ - డా॥ పహ్లాద నరహరి జోషి, - పుటలు 222-223
9. గోరక్షనాథ్ - డా॥ నాగేంద్రనాథ ఉపాధ్యాయ్ - పుట 89
10. యాన్ అవుట్ లైన్ ఆఫ్ ది రిలిజియస్ లిటరేచర్ ఆఫ్ ఇండియా డా॥ జె.యన్. ఫర్కుహార్ - పుటలు 251-254
11. గోరక్షనాథ్ - డా॥ నాగేంద్రనాథ్ ఉపాధ్యాయ్ - పుట 72
12. భారతీయ దర్శన్ - పండిత బలదేవ ఉపాధ్యాయ్ - పుట 456
13. శైవమత్ - డా॥ యదువంశీ - పుట 153
14. గోరక్షనాథ్ - డా॥ నాగేంద్రనాథ్ ఉపాధ్యాయ్ - పుట 74
15. ,, ,, - పుట 76
16. శైవ కల్ట్స్ ఇన్ నార్తరన్ ఇండియా - డా॥ వి.యస్. పాటక్ - పుట 26
17. ,, ,, - పుట 26
18. గోరక్షనాథ్ - డా॥ నాగేంద్రనాథ్ ఉపాధ్యాయ్ - పుట 78
19. అబ్‌స్క్యూర్ రిలిజియస్ కల్ట్స్ - డా॥ శశిభూషణదాసు గుప్త - పుటలు 191-193
20. నాథ సంప్రదాయ్ - హజారీ ప్రసాద్ ద్వివేదీ - పుట 2

21. అబ్స్క్యూర్ రిలిజియస్ కల్ట్స్ - డా॥ శశిభూషణ దాసుగుప్త
-పుటలు 251-255

22. గోరఖ్ బాణి - డా॥ పీతాంబర్‌దత్ బడత్వాల్, -పుట 32, సబదీ 92

23. ,, ,, -పుట 40, సబదీ 142

24. నాథ సంప్రదాయ్ - హజారీ ప్రసాద్ ద్వివేదీ -పుట 57

25. ,, ,, -పుట 82

26. నాథ సంప్రదాయ్ - డా॥ ప్రహ్లాద నరహరి జోషి -పుట 74

27. ,, ,, -పుట 76

28. విజ్ఞాన సర్వస్వము, సంపుటము 7, -పుట 530

29. ,, ,, -పుట 530

30. నాథ సంప్రదాయ్ - డా॥ ప్రహ్లాద నరహరి జోషి -పుట 70

31. ,, ,, -పుట 77

32. విజ్ఞాన సర్వస్వము, సంపుట 7, -పుట 350

33. నాథ సంప్రదాయ్ - డా॥ ప్రహ్లాద నరహరి జోషి -పుట 77

34. ,, ,, పుట 77

35. ,, ,, పుట 78

36. ,, ,, -పుట 79

37. ,, ,, -పుట 80

38. ,, ,, -పుట 80

39. ,, ,, -పుట 81-82

40. ,, ,, -పుట 82

41. ,, ,, -పుట 83

42. హిందీ సాహిత్యకా బృహత్ ఇతిహాస, ప్రథమ భాగము -
డా॥ రాజబలి పాండేయ, -పుట 99-100

43. ,, ,, -పుట 99

44. గోరక్షనాథ్ - డా॥ నాగేంద్రనాథ్ ఉపాధ్యాయ్ -పుట 54

45. ,, ,, -పుట 54

46. ఇండియన్ సాధుజ్ (స్) - జి. యస్. ఘురె -పుటలు 48-49

47. ,, ,, -పుట 52

48. ఇండియన్ సాధుజ్ (స్) - జి యస్. ఘురె -పుట 59-60
49. గోరక్షనాథ్ - డా॥ నాగేంద్రనాథ ఉపాధ్యాయ్ -పుట 56
50. గోరక్ష సిద్ధాంత సంగ్రహము - సం డా॥ గోపీనాథ్ కవిరాజ్ -పుటలు 20-22
51. ,, ,, పుటలు 2-3
52 శ్వేతాశ్వతరోపనిషద్ - టీకాకారుడు ప్రభావదేవ ప్రసాదచ్చ బ్రహ్మ -పుట 6-21
53. గోరక్ష సిద్ధాంత సంగ్రహము - సం. డా॥ గోపినాథ్ కవిరాజ్ -పుటలు 1-2
54. గోరఖ్‌నాథ్ అండ్ ది కాన్‌ఫటా యోగీస్ - బ్రిగ్స్ -పుట 218
55. ఔరంజేబు- డా॥ జదునాథ్ సర్కార్ -పుటలు 179-180
56. గోరక్షనాథ్ - డా॥ నాగేంద్రనాథ ఉపాధ్యాయ్ -పుట 59
57. నాథ సంప్రదాయ్ - హజారీ ప్రసాద్ ద్వివేదీ -పుట 10
58. భోజరాజీయము - (అనంతామాత్యుడు) - సం. కొండూరు వీర రాఘవాచార్యులు -2-53-97
59. నాథసంప్రదాయ్ - హజారీ ప్రసాద్ ద్వివేదీ -పుట 10
60. పురాతత్వ నిబంధావళి - రాహుల్ సాంకృత్యాయన్ -పుట 146
61. ,, ,, -పుటలు 148-154
62. నాథసంప్రదాయ్ - హజారీ ప్రసాద్ ద్వివేదీ -పుట 3
63. ,, ,, -పుట 3
64. గోరక్ష సిద్ధాంత సంగ్రహము - సం. డా॥ గోపీనాథ్ కవిరాజ్ -పుటలు 49-54
65. ,, ,, -పుట 51
66. ,, ,, -పుట 72
67. ,, ,, -పుట 72
68. ,, ,, -పుట 58
69. గోరఖ్ బాణి - సంపాదక్ ఔర్ టీకాకార్ - డా॥ పీతాంబర్ దత్ బడత్వాల్ -పుట 4
70. రామానంద్ కీ రచనాయో - సం. డా॥ పీతాంబర్ దత్ బడత్వాల్ -పుట 3

71. కబీర్ గ్రంథావళి - సం. శ్యామసుందరదాసు -పుట 199

72. గోరక్ష సిద్ధాంత సంగ్రహము - సం. డా॥ గోపీనాథ్ కవిరాజ్ -పుట 59

73. ,, -పుట 66

74. గోరఖ్‌నాథ్ అండ్ ది కాన్‌ఫటా యోగిన్ - బ్రిగ్స్ -పుట 1-2

75. నాథ సంప్రదయోర్ ఇతిహాస్, దర్శన్ ఓ సాధనా ప్రణాలి - డా॥ కల్యాణి మల్లిక్ -పుట 4

76. గోరఖ్‌నాథ్ అండ్ ది కాన్‌ఫటా యోగిన్ - బ్రిగ్స్ -పుట 1

77. నాథ సంప్రదయోర్ ఇతిహాస్, దర్శన్ ఓ సాధనా ప్రణాలి - డా॥ కల్యాణి మల్లిక్ -పుట 9

73. గోరక్ష సిద్ధాంత సంగ్రహము - డా॥ గోపీనాథ్ కవిరాజ్ -పుట 18

79. ,, ,, -పుట 18

80. ,, ,, -పుట 19

81. నాథ సంప్రదాయ్ - హజారీ ప్రసాద్ ద్వివేదీ -పుట 6

82. గోరక్ష సిద్ధాంత సంగ్రహము - సం. డా॥ గోపీనాథ్ కవిరాజ్ -పుట 20

83. ఇండియన్ యాంటిక్వరీ, సంపుటము 40 - టి.ఎ. గోపీనాథరావు

84. నాథ సంప్రదాయ్ - హజారీ ప్రసాద్ ద్వివేదీ -పుట 12

85. ,, ,, -పుట 13

86. శూన్య సింహాసన - ఓ.యన్. లింగణ్ణయ్య -పుట 9

87. ,, ,, -పుట 33

88. ద్విపద బసవపురాణము - (పిడుపర్తి సోమన) పీఠిక - శ్రీ బండారు తమ్మయ్య -పుటలు 3-10

89. శూన్య సంపాదన పరామర్శ - ప్రొఫెసర్ సం. శి. భూసనూరమఠ -పుటలు 62-63

90. శూన్య సింహాసన - మున్నుడి హెచ్. గంగాధరన్ -పుట 2

91. శూన్య సింహాసన - ఓ.యన్. లింగణ్ణయ్య -పుట 8

92. ద్విపద ప్రభులింగలీల - (పునర్ముద్రి సో॰న) పీఠిక -
బంగారు తమ్మయ్య -పుట 1
93. కన్నడ సాహిత్య చరిత్ర - డా॥ ఆర్వి. యస్, సుందరం -పుట 86
94, నాథ సంప్రదాయ్ - హజారీ ప్రసాద్ ద్వివేదీ -పుట 57
95. కౌలజ్ఞాల నిర్ణయ భూమిక - బాగ్చి -పుటలు 33-35
96. నాథ సంప్రదాయ్ - డా॥ ప్రహ్లాద నరహరి జోషి -పుట 267
97. నాథ సం పదాయ్ - హజారీ ప్రసాద్ ద్వివేదీ -పుట 53
98. ,, ,, -పుట 58
99. ,, ,, -పుట 59
100. ,, ,, -పుట 61
101. గోరక్ష సిద్ధాంత సంగ్రహం - సం. డా॥ గోపీనాథ్
కవిరాజ్ -పుట 67
102. సిద్ధ సిద్ధాంత సంగ్రహం ,, -పుటలు 4/20-22
103. నాథ సంప్రదాయ్ - హజారీ ప్రసాద్ ద్వివేదీ -పుట 62
104. కౌలమార్గ రహస్య - సతీష్ చంద్ర విద్యభూషణ్ -పుటలు 4-6
105. గోరక్ష సిద్ధాంత సంగ్రహం - సం, డా॥ గోపీనాథ్
కవిరాజ్ -పుట 71
106. ,, ,, -పుట 13
107. సిద్ధ సిద్ధాంత సంగ్రహం ,, -పుట 4/30
108 ఆంధ్ర ద్విపద సాహిత్య చరిత్ర - డా॥ టి. సుశీల -పుట 123
109. నాథ సంప్రదాయ్ - డా॥ ప్రహ్లాద నరహరిజోషి -పుటలు 267-268
110. ఆంధ్ర ద్విపద సాహిత్య చరిత్ర - డా॥ టి. సుశీల -పుట 123
111. నాథ సంప్రదాయ్ - డా॥ ప్రహ్లాద నరహరి జోషి -పుటలు 264-265
112. నాథ సంప్రదాయ్ - హజారీ ప్రసాద్ ద్వివేదీ -పుట 96
113. ,, ,, -పుట 97
114. నాథ సంప్రదాయ్ - డా॥ ప్రహ్లాద నరహరి జోషి -పుట 305
115. గోరఖ బాణీ - సం. పీతాంబర్ దత్ బడత్వాల్ -పుట 55
116. గోరఖ బాణీ - సం పీతాంబర్ దత్ బడత్వాల్ -పుట 5
117. నాథసంప్రదాయ్ - హజారీ ప్రసాద్ ద్వివేదీ -పుట 134

118. నాథ సంప్రదాయ్ - డా॥ ప్రహ్లాద నరహరి జోషి -పుటలు 316-317
119. ,, ,, -పుట 319
120. ,, ,, -పుట 295
121. ,, ,, -పుట 296
122. ,, ,, -పుట 327
123. నాథ సంప్రదాయ్ - హజారీ ప్రసాద్ ద్వివేదీ -పుట 123
124. ,, ,, -పుట 123
125. గోరక్ష పద్ధతి - మహీధర్ శర్మకే భాషానువాద సంహిత 1-47
1.0. నాథ సంప్రదాయ్ - హజారీ ప్రసాద్ ద్వివేదీ -పుటలు 127-129
127. ,, ,, -పుట 133
128. శూన్య సింహాసన పీఠిక - శ్రీ ఓ. యన్. లింగణ్ణయ్య -పిట 25
120. ,, ,, -పుటలు 36-37
130. ,, ,, -పుటలు 28-29
131. ,, ,, -పుట 40
132. ,, ,, -పుట 43
133. ,, ,, -పుట 46
134. ,, ,, -పుటలు 50-51
135. ,, ,, -పుట 204
136. ,, ,, -పుటలు 206-207

రెండవ ప్రకరణము

నవనాథ చరిత్రకు మూలము

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలము 'భూకైలాసమని' ప్రసిద్ధి. ఇందలి శ్రీ మల్లికార్జున జ్యోతిర్లింగము ద్వాదశ జ్యోతిర్లింగములలొ ఒకటిగా, శ్రీ భ్రమరాంబాదేవి పీఠము అష్టాదశ మహాశక్తి పీఠములలో ఒకటిగా వెలసి, తమ్ము సేవింపవచ్చు సమస్త జనులకు పవిత్రమై వెల్గాం భారతదేశములోని పలు ప్రాంతముల నుండి (కర్ణాటాంధ్ర మహారాష్ట్రములనుండి) యోగులు, సిద్ధులు మొదలైనవారు శ్రీశైలమునకు వచ్చి భ్రమరాంబా సహిత శ్రీమల్లికార్జునుని కొలిచి తరించుచుండిరి. అంతియేగాక నాటికి చాల దూర ప్రాంతముల నుండి చైనా, టిబెట్టు (భోటా), నేపాల దేశముల నుండి కూడ యాత్రికులు వచ్చుచుండిరనుటలో ఎట్టి సందేహము లేదు. నవనాథచరిత్రను రచించుటకు ప్రోత్సహించిన శ్రీశైల మఠాధిపతి యగు శాంత భిక్షావృత్తిరాయని కాలములో విదేశ యాత్రికులలో గౌరనకు పరిచయ మేర్పడి యుండును. వారందించిన సమాచారము ననుసరించి ఈ ద్విపద కావ్యమును రచించి యుండవచ్చును. ఆ కాలమున నవనాథులను గూర్చి వ్యాపించియుండిన గాథలే మహారాష్ట్ర భాష యందలి 'నూలూ పండితుని భక్తిసారము' నకు కూడ మూలమై యుండవచ్చును. గౌరనకు పూర్వము శ్రీగిరి కవి నవనాథుల చరిత్రమును తెలుగున పద్యకావ్యముగా రచించెనని గౌరన నవనాథ చరిత్రను బట్టి తెలియును.

> " అవికళ యోగ విద్యాధికులైన
> నవనాథ వరుల పుణ్య ప్రవర్తనలు
> పరగ, శ్రీగిరి కవి పద్య బంధములు
> విరచించినాఁడది ద్విపద కావ్యమునఁ
> జెప్పింపవలయు ప్రసిద్ధి పెంపలర " [పుట-]

అని ముక్తిశాంత భిక్షావృత్తిరాయడు తలంచెను. కాని ఆ శ్రీగిరి కవి కావ్యము మనకు నేటికిని అనుపలబ్ధము, వాస్తవముగా శ్రీగిరి కావ్యమునకుప

గాథలే మూలమై యుండవచ్చును. తెలుగు సాహిత్యములో గౌరనకు పూర్వుడైన నన్నెచోడుడు తన కుమారసంభవములో (12 వ శతాబ్ది ఆరంభమున) 'ఆనవనాథాదులనాది సిద్ధులకు నానందించి వందిచ్చి' (కు. సం. 9-128) అనెను. జక్కన (క్రీ॥శ॥ 1375-1404) 'విక్రమార్క చరిత్రము'న (6-4) నవనాథులను గురించిన ప్రస్తావన కలదు. దీనిని బట్టి నవనాథ సిద్ధుల మహిమలు, వారి దివ్య చరిత్రములు ఆకాలమున ప్రచారములో నున్నట్లుకూడ తెలియుచున్నది.

డాక్టర్ భూపేంద్రనాథ దత్త గారు ఆంగ్లభాష లోనికి అనువదించిన 'మిస్టిక్ టేల్స్ ఆఫ్ లామా తారానాథ్' అను గ్రంథము ననుసరించి టిబెట్టు గాథలు శ్రీగిరి కావ్యమునకు మూలమై యుండవచ్చునని చెప్పనొప్పును. ఈగ్రంథములో రచింపబడిన మత్స్యేంద్ర, గోరక్ష, చౌరంగుల కథల ననుసరించి మనమిట్టి నిర్ణయమునకు రావచ్చును. ఆ గ్రంథములోని ఈ మువ్వురి కథలను పరిశీలింతము—

1. మత్స్యేంద్రనాథుడు మత్స్యుని శిష్యుడు. అతడు తూర్పు భారతదేశంలో జాలరిగా నుండెను. అతడు గంభీర చింతనములో మునిగినప్పుడు ఒడలు (శరీరము) జారి నదిలో పడెను. అతనిని ఒక చేప లోపలికి ఈడ్చుకొనిపోయి మ్రింగెను. ఆ సమయమున అతడు కర్మను గూర్చి గంభీర చింతనలో మునిగి యుండినందువలన నతడు మరణించలేదు. కామరూప దేశము (అస్సాము)లో 'లోహిత' యను పేరుగల నది (దీనినే టిబెట్టులో గ్త్సాన్‌పో అందురు.) ప్రవహించుచుండెను. దానిలోగల ఒక చిన్న కొండ 'ఉమాగిరి' అని పిలువబడు చుండెను. దేవేశ్వరుడు (మహాదేవుడు) ఆ కొండలో అమితోత్సాహముతో 'ఉమకు' ఉపదేశము చేయుచుండెను. మత్స్యోదరము నందున్న జాలరి ఆ ఉపదేశమును వినెను. దానిని గూర్చి ఆలోచించి దానివలన లాభమును పొందెను. వేరొక జాలరి మత్స్యమును పట్టుకొని చంపివేసెను. దానిలో ఒక వ్యక్తి ఆగుపడెను.........(పుట-56)

గౌరన నవనాథ చరిత్రములో వసంత వర్ణన అనంతరము పార్వతీపరమేశ్వరుల జలక్రీడ వర్ణింపబడినది. పరమేశ్వరుడు పార్వతితో కేళికిడాయగా వేగిరపాటున రేతః స్ఖలనమయ్యెను. అది నీటిలో తేలుచుండగా ఆమిషమను బుద్ధిచే ఒక పెంటి మీనము దానిని మ్రింగెను. దానికి సద్యోగర్భ మయ్యెను. పార్వతీ పరమేశ్వరులు జలక్రీడ చాలించి ఒక సైకత స్థలిని విశ్రమించిరి. ఈ

సందర్భమున శివుడు 'ఉమ' కోరిక ననుసరించి ఆధ్యాత్మ విద్యను ఉపదేశము చేయ దొడగెను. మత్స్య గర్భము నందలి జ్ఞాన సంపన్నుడు ఆ ఉపదేశమును వినెను. దీనికిని పైన వివరించిన టిబెట్టు గాథకును ప్రధాన విషయములో సామ్యము కలదు.

2. 'మత్స్యేంద్రుని శిష్యుడగు చౌరంగి యొక రాజపుత్రుడు.. ఒకనాడు రాజు పరదేశమున కరిగెను. అప్పుడు రాజు ద్వితీయ పత్ని రాజకుమారునితో కామ క్రీడ వాంఛించెను. ఆమె నిత్యము రాజకుమారుని రాకకై నిరీక్షించుచుండెను. కాని అతడు రాణి కోరికను నెరవేర్చలేదు. అప్పుడామె క్రుద్ధురాలయ్యెను. రాజు తిరిగివచ్చుచున్నాడని తెలిసికొని ఆమె తన వస్త్రములను చింపివేసి, శరీరముపై బూడిద అలదికొనెను. ఆమె తన ఒడిలోని సెత్తురంతయు గడ్డకట్టిపోయినట్లు ఒక మూల పడియుండెను. రాజు అంతఃపురములో ప్రవేశించి ఆమెను 'నీకు అపకారము చేసినవారెవ్వరు?' అని అడిగెను. ఆమె 'రాజపుత్రుడు' అని సమాధానమిచ్చెను. 'అతడు (రాజపుత్రుడు) తన కోర్కెను నెరవేర్చుకొనుటకై నా యొద్దకు వచ్చెను. నేను అతని కోర్కెను నెరవేర్చనందున నన్నిట్టి దుర్గతిపాలు చేసె'నని చెప్పెను. అప్పుడు రాజు తన పుత్రుడు 'నిరపరాధి' అని ఆలోచింపక అతని కరపాదములు ఖండించి దరి ప్రక్కన పారవేయుడని తన భటుల కాజ్ఞాపించెను. రాజాజ్ఞ ప్రకారమే భటులతని కరపాదములను ఖండించి అతని మొండెమును దరి ప్రక్కన పారవేసిరి, మత్స్యేంద్రుడు అచ్చటి కేతెంచెను. రాజకుమారుడు అతనికి తన వృత్తాంతమును తెలియజేసెను. మత్స్యేంద్రుడు అతనితో నేను ద్వాదశాబ్దముల వరకు నీకు భోజనము పెట్టెదను. మరి నీవు ద్వాదశాబ్దముల వరకు ధ్యానము జేసెదవా? అని అడిగెను. రాజకుమారుడు దీనికి అంగీకరింపగానే మత్స్యేంద్రుడు తన వెంటనున్న గోపాలకుని(గోరక్షకుని)తో 'నీవు ద్వాదశ వర్షముల వరకు రాజకుమారునకు భోజనము పెట్టుమని చెప్పెను. 'గురునాజ్ఞ ప్రకారమే గోపాలకుడు అతనికి భోజనము పెట్టుచుండెను.

ద్వాదశాబ్దములు గడచిన పిమ్మట ఒకనాటి రాత్రి చాలా మంది వ్యాపారులు ఆ మార్గము మీదుగా పోవుచుండిరి. చౌరంగి వారిని మీరెవ్వరని అడిగెను. అతడు సుంకరియై వుండునని భావించి, ఒక వ్యాపారి తాను బొగ్గుల వ్యాపారినని చెప్పెను. అప్పుడు చౌరంగి తనలో 'అదంతయు బొగ్గయిపోవునుగాక' అని తలచెను. వ్యాపారులు విపణి వీధిలోనికి ప్రవేశించి తమ సామాగ్రిని బయటికి తీసి చూడగా అది అంతయు బొగ్గు; వారు ఆశ్చర్యచకితు

తైరి. ఇది 'చౌరంగి పాణ్మాహాత్మ్యము' అని వారు భావించిరి. అంత వ్యాపారులందరు అప్పటికి వచ్చి చౌరంగిని క్షమాపణ కోరిరి. అతనికి భిక్షనిడిరి. అప్పుడు చౌరంగి 'అంతయు పూర్వము వలె అగునుగాక' అని తలంచెను. వ్యాపారులు ఇంటికి పోవుటకు ముందుచూడగా వారి సామానులన్నియు పూర్వము వలె నుండెను. ఇదంతయు ఆచార్యుని (చౌరంగి) కృపవలన జరిగెనని వారు భావించిరి. చౌరంగికి వారు కానుకల రూపములో కొంత ధనధాన్యములనీయ దలచిరి. కాని చౌరంగి దానికి నిరాకరించెను. పిమ్మట అతడు తన అంగము లన్నియు పూర్వమువలె అగునుగాక అని తనలో తాను అనుకొనెను. ఆ ప్రకారమే అవి పూర్వము వలె అయ్యెను. అనగా తన కరచరణములు మొలచిన్వెను. పిమ్మట చౌరంగి సర్వప్రాణులకు సేవచేయుచు దేశ సంచారము గావించెను. తుదకు అతడు స్వర్గలోకమున కేగెను.' (పుటలు 57-58)

గౌరన వచనంలోను, టిబెట్టు గాథలోను గల చిన్న భేదములు :

గౌరన	టిబెట్టు గాథ
1] చిత్రాంగి రాజమహేంద్రునికి భోగసతి	- ద్వితీయ పత్ని
2] చిత్రాంగి రాజకుమారునితో కామక్రీడలాడ సంకల్పించిన సందర్భము రాజు వేటకు వెళ్ళినప్పుడు	- రాజు పరదేశమేగినప్పుడు
3] రాజు సారంగధరుని కరచరణములను నడురేయి ఘోరాటవిలో ఖండింపుడని తలవరులకు ఆజ్ఞాపించెను	- భటులతో కరపాదములను ఖండించి దారి ప్రక్కన పడవేయుడనెను
4] చౌరంగికి కనిపించిన వ్యాపారులు వైశ్యులవారు	- దొంగలవారు
5] మత్స్యేంద్రనాథునికి చౌరంగి ప్రత్యక్ష శిష్యుడు	- గోరక్షకుడు (గోపాలుడు) ప్రత్యక్ష శిష్యుడు
6] మత్స్యేంద్రనాథుడు గోపాలకునితో చౌరంగికి ప్రతి దినము పాలుతెచ్చి యిచ్చుచుండుమని ఆదేశించెను	- ద్వాదశాబ్దముల వరకు భోజనము పెట్టుమని ఆదేశించెను

3. సిద్ధ గోరక్షకుడే గోపాలకుడు. అతడు చౌరంగికి ద్వాదశ వర్షములవరకు భోజనము పెట్టెను. అతడు మత్స్యేంద్రుని నుండి యోగోపదేశమును బడసెను. బాహ్యకర్తవ్యములన్నియు నిర్వహించిన పిమ్మట అతడు సిద్ధులన్నిటిని పొందెను. తదనంతరము గోరక్షకుడు తన ఆధ్యాత్మిక సిద్ధులను ఇతరులకు కూడ పంచిపెట్ట దలచెను. ఇతరులకు ఉపదేశము చేసి వారిని రక్షింపగోరెను. స్వర్గమునకు పోవుటకు పూర్వము లక్షమందిని రక్షింపవలెనని నిశ్చయించెను. ఈ విధముగా అతడు లెక్కలేనంత మందికి ముక్తిప్రదానమును చేసెను. అతనికి విశ్వాసపాత్రులైన పన్నెండుగురు శిష్యులుండిరి. (పుట-58)

గౌరన గోరక్షనాథుని రాజమహేంద్రుని గోపాలకుడని రచించెను. ఈగోపాలకుడే మీననాథుడు మాంధాతపుర పరిసర ప్రాంతమునగల ఒక గుహలో తపస్సు చేసికొనుచుండగా అచ్చటికి పోయి అతనిని గాంచెను' ఈతడే మాంధాతపురమున మీననాథునకు ప్రతిదినము రహస్యముగా పాలుతెచ్చి ఇచ్చుచుండెను. మీననాథుడు మాల్యవంతమున కేగుచు గోపాలునకు దీక్ష నొసగుమని చౌరంగితో చెప్పి, గోరక్షకునితో కూడ తనకు పాలు యిచ్చుచుండినటులనే చౌరంగికికూడ యిచ్చి జాగ్రత్తగా కాపాడుచుండుమని చెప్పెను. కాని చౌరంగి మీననాథుని చూడవలెనను కుతూహలముతో గోరక్షకునకు చెప్పకుండ వెళ్ళిపోయెను. ఈతని భక్తితాత్పర్యములకు మెచ్చి మీననాథుడే స్వయముగా దీక్షనొసగి 'గోరక్షు'డని నామమిడి శిష్యునిగ స్వీకరించెను. ఈ గోరక్షకుడే మహా యోగిపుంగవుడై యుండుటయేగాక, గురువగు మీననాథుడు మంగళాపృతమున రాజు శరీరములో ప్రవేశించి సంసార సుఖములందు నిమగ్నుడైనప్పుడు అతనిని మరల యోగ మార్గమునకు త్రిప్పెను. పిమ్మట ఇతడు గురువు ఆనతి ప్రకారము దేశాటనము చేయుచు అనేకులకు దీక్షనొసగి శిష్యులుగా స్వీకరించెను. శ్రీశైలమున కేగి మహాత యోగానంద మగ్నుడై యుండగా. అల్లమ ప్రభువు అచటికేతెంచి అతనికి యోగతత్త్వమును, శివమోక్ష మార్గమును తెల్పి అహంకారమును పారద్రోలినాడు.

ఈ విధముగా గౌరన నవనాథ చరిత్రలోని గోరక్షుని కథకును 'మిస్టిక్ టేల్స్ ఆఫ్ లామా తారానాథ్' గ్రంథములోని గోరక్షకునకును కేవలము నామమునందు మాత్రమే సామ్యము కలదు. కాని కథ యందు పోలిక లేదు. కాని రెండు గ్రంథములలోను గోరక్షకుడు మీననాథుని (మత్స్యేంద్రనాథుని) శిష్యుడని పేర్కొనబడినది. 'లామా తారానాథ్' గ్రంథములో మత్స్యేంద్రుడు

చౌరంగికి ద్వాదశ వర్షముల వరకు భోజనము పెట్టుమని గోరక్షకునితో చెప్ప? గొలిన గ్రంథములో 'పాలు తెచ్చియిచ్చి జాగ్రత్తగా కాపాడుమని చెప్పెను.'

'బ్రిగ్స్ 'గోరఖ్‌నాథ్ అండ్ ది కాన్‌ఫటా యోగిస్' అను గ్రంథములో 'గోరఖ్‌నాథ్' శీర్షిక క్రింద రచించిన భాగమునకు ఇది సంక్షిప్త అనువాదము (పుటలు 228-233).

బ్రహ్మ విష్ణు మహేశ్వరులు గోరఖ్‌నాథుని ప్రథమ శిష్యులు. గోరఖ్‌నాథునకు దేశకాలావధులు లేవు. అతడు కలియుగములో శేషనాగుని రూపమున అవతరించెను. అతడు మానవాతీతుడు. అతడు పంజాబు నుండి ఖాట్మండుకు వచ్చినట్లు, అక్కడ పశుపతినాథ దేవాలయ సమీపమున నివసించినట్లు నేపాలురు చెప్పుదురు. అతడు నేపాలు నుండి పంజాబునకు వచ్చి అటుపిమ్మట భారతదేశములోని ఇతర ప్రాంతములకు పోయినట్లు నాసిక్ యోగులు తెలుపుదురు. అతడు పంజాబ్ వాస్తవ్యుడని బ్రిగ్స్ అభిప్రాయము (పుట-229). గోరఖ్‌నాథ్ భారతదేశములోని తూర్పు భాగము నుండి పంజాబునకు వచ్చినట్లు తెలియును. అతడు ప్రారంభములో వజ్రయాన సిద్ధుడుగా అగుపడును. అతనికి మత్స్యేంద్రనాథుని ద్వారా శైవ మతముతో సంబంధముండెను. (పుట-229)

ఆదినాథుడు మత్స్యేంద్రనాథునికి పూర్వము జీవించిన యోగిపుంగవుడు. ఇతడు యిప్పుడు శివుడుగా పరిగణింపబడుచున్నాడు.

మత్స్యేంద్రనాథుడు గోరఖ్‌నాథునికి సన్నిహితుడు. అతడు నేపాలుకు రక్షణ దేవత (గార్డియన్ డైటీ). అతడు బౌద్ధ సన్యాసిగా, పద్మపాణి అవతారముగా, లేక బోధిసత్త్వుని చతుర్థ అవతారమైన అవలోకితేశ్వరునిగా పరిగణింప బడుచున్నాడు. అతడు బుద్ధుని ఆహ్వానమును పురస్కరించుకొని స్వదేశము నుండి నేపాలునకు వచ్చినట్లు చెప్పుదురు. అవలోకితేశ్వర పద్మపాణిబోధిసత్త్వ శివునికి యోగులను చేసినట్లు నుడివెదరు. స్వగృహోన్ముఖుడై పోవుచు సముద్రతీరమున శివుడు పార్వతికి ఆధ్యాత్మిక విద్యాప్రబోధము చేయదొడగెను. పార్వతి ప్రబోధము వినుచు నిదురింపగా లోకేశ్వరుడు దానిని విని, మత్స్య రూపములో శివునితో చర్చ జరిపెను. తత్ఫలితముగా లోకేశ్వరుడు మత్స్యేంద్రనాథునిగా భావింపబడుచున్నాడు, (పుటలు 231-232)

మత్స్యేంద్రనాథుడు కామరూప ప్రాంతము నుండి అనగా అస్సాము

నుండి వచ్చినట్లు తోచుచున్నది. 'రామాఖ్యాలయము'లో ఒక కిటికీ క్రింద సముద్ర తరంగములు చిత్రింపబడినవి. (పుట-232)

గోరక్ నాథు నేపాలులో ద్వాదశ వర్ష దుర్భిక్షమును సృష్టింపగా దానిని నివారించుటకై పంజాబులోని 'కపోతల్' పర్వతము నుండి మత్స్యేంద్రనాథుని పిలుచుకొని వచ్చినట్లు ఒక గాథ కలదు. నేపాలులోని 'పాటన్' (ఖాట్మండు)లో ఏటేట మత్స్యేంద్రనాథుని స్మారకోత్సవము జరుగును. ఆ సందర్భములో ఒక విగ్రహమును ఊరేగింతురు. అది పూర్వము బౌద్ధమతము నకు చెందినది., అత్యంత పురాతనమైనది. బౌద్ధ మతము క్షీణించిన తరువాత అది శైవ మతములోనికి స్వీకరింపబడెను. పిమ్మట మత్స్యేంద్రనాథుని గౌర వార్థము ఒక దేవాలయము నిర్మింపబడెను. అతని సంస్మరణ నిమిత్తము ఒక పర్వదినము ప్రవేశ పెట్టబడెను. ఆ విగ్రహము చాల చిన్నది. దానికి ఎరుపు రంగు వేయబడినది. మత్స్యేంద్రనాథుని విగ్రహము ఊరేగించినతోడనే వానలు కురియును.

మత్స్యేంద్రనాథుడు యోగులందరికి ప్రథమ గురువుగా ప్రసిద్ధి చెందెను. మత్స్యేంద్రనాథుడు తనకు గురువని, అతడే కాన్‌ఫటా మత స్థాపకు డని గోరక్షనాథుడు చెప్పినట్లు తెలియును. మత్స్యేంద్రనాథుడే నేపాలులో శైవ మతమును ప్రవేశ పెట్టినట్లు చెప్పుదురు. (పుట-233)

మత్స్యేంద్రనాథుడు సింహళమునకు పోయినట్లు ఒక గాథ కలదు. అతడు సింహళరాణిని ప్రేమించి ఆమెతో సుఖముగా కాలము గడుపుచుండగా గోరక్‌నాథుడు అతనిని అన్వేషించుచు అచటికేగెను. మత్స్యేంద్రనాథుడు సహరో సుండగా అతనికి గతమును గుర్తుచేసెను. అంతట మత్స్యేంద్రనాథుడు ఆ రాణిని విడిచిపెట్టి తనకు పుట్టిన ఇద్దరు కుమారులను వెంట గొనిపోయెను. వారు పార్శ్వనాథ, నేమినాథులుగా ప్రసిద్ధి చెందిరి. వారే జైనమత స్థాపకులయి నట్లు ఈ గాథ తెలుపును.

నేపాలుల కథనము ప్రకారము మత్స్యేంద్రనాథుడు తన యోగబల ముచే స్వశరీరమును శిష్యుడైన గోరక్‌నాథుని స్వాధీనము నందుంచి, అప్పుడే మరణించిన ఒక రాజు కళేబరములో ప్రవేశించెను. ఇట్టి పరిస్థితిలో మత్స్యేంద్ర నాథుడు మోహాంధుడుకాగా అతని కళేబరమును కాపాడుచున్న గోరక్‌నాథుడు అతనిని మేల్కొలిపి స్వశరీరమునకు మరలునట్లు చేసెను.

ఇవి అన్నియు మత్స్యేంద్ర, గోరక్షనాథుల మధ్య గల సంబంధమును, దేశాలలో బౌద్ధ శైవ మతముల మధ్య జరిగిన సంఘర్షణలను ఋజువు పరచును.
(పుట 233)

కర్ణాకర్ణిగా వ్యాపించు గాథలు అనేక పరివర్తనములతో కూడి యుండును. కాని భేదసాదృశ్యములను పరిశీలింపగా చౌరంగి వృత్తాంతము ఉభయ గాథలందును ఇంచుమించుగా ఒకేవిధముగా నున్నది. టిబెట్టు గాథనే గౌరన గ్రహించెనని తోచుచున్నది. 'దక్షిణకాశి' యని పిలువబడిన శ్రీశైలమునకు టిబెట్టు వంటి దూరప్రాంతముల నుండి కూడ యాత్రికులు వచ్చిపోవుచుండుటయే దీనికి కారణమనిపించును. గౌరన తన కావ్యములో చేసిన శ్రీశైల వర్ణనను బట్టి అతడు దీర్ఘకాలము శ్రీశైలములో భ్రమరాంబామల్లికార్జునుల సేవాతత్పరుడై యుండెనని భావింపనొప్పును.

అన్యగాథలను విన్నవి విన్నట్లుగా గాక కొన్ని మార్పులు చేసి గౌరన ఈ కావ్యమును రచించినట్లు ధృవపడును. తన సమకాలికుడో లేక కించిత్పూర్వుడో అగు కన్నడ కవి చామరసు 'ప్రభులింగలీల' నుండి అల్పమైన మార్పులతో ఒక గతినే (అధ్యాయము) పూర్తిగా స్వీకరించి 'అల్లమ ప్రభుపురాణ', 'గోరక్ష ప్రభువుల సంవాదము' అను శీర్షికలక్రింద అనువదించుట ఈ కావ్యములో గానవచ్చును. దక్షిణదేశ సారస్వతములో హరిశ్చంద్రోపాఖ్యానము మిక్కిలి ప్రసిద్ధి పొందినది. కన్నడ కవి రాఘవాంకుడు (క్రీ.శ. 1225-1300) ప్రప్రథమముగా హరిశ్చంద్ర కావ్యమును తొలిసారిగా రచించెను. అది దక్షిణ దేశమంతటను ప్రసిద్ధిగాంచినది. అతని కావ్యమును అనుసరించని కవియే లేడనినచో అతిశయోక్తి కాజాలదు. ఇట్టి స్థితిలో గౌరన సహితము అతని కావ్యమునుండి అనేక భావములను స్వీకరించి హరిశ్చంద్రోపాఖ్యానము రచించెను. ధర్మరాజునకు మార్కండేయుడు ఈ గాథను వినిపించెననుట తప్ప తక్కిన భావములన్నియు ఇంచుమించు కన్నడ కావ్యమునుండి స్వీకరింపబడినవేయని కంఠోక్తిగా చెప్పవచ్చును. ఇది గౌరన చేసిన భావానువాదమే కాని భాషానువాదము మాత్రము కాదని తెల్లమగును. హరిశ్చంద్రోపాఖ్యాన రచన ద్వారా గౌరన గొప్ప ప్రతిభా సంపన్నుడని ఋజువగును. కాని నవనాథ చరిత్రము రచించునప్పుడు చామరసు [illegible] అతని రచనలో దాదాపు ఒక అధ్యాయమును అనువదించెనని స్పష్టమగును.

నవనాథ చరిత్రములోని 'పంచమాశ్వాసము 210 నుండి 232 పుటలు వరకు' గల వృత్తాంతమంతయు 'గోరక్షాది గళిగె ఉపదేశ' అను శీర్షిక క్రింద చామరసు రచించిన 13 గతికి ఇది సంపూర్ణ అనువాదము. (చతుర్థాశ్వాసము నందు కూడ గౌరన కొన్ని భాగములను చామరస గ్రంథము నుండి స్వీకరించి నటుల తెలియును.)

చామరసు ప్రభులింగలీలెను పిడుపర్తి సోమనాథుడు (క్రీ॥శ॥ 1530-1560 శ్రీ బండారు తమ్మయ్యగారి అభిప్రాయము. ద్విపద ప్రభులింగలీల పీఠిక పుట-4) తెలుగులోనికి అనువదించెను. ఈ సందర్భములో అతడు కూడ కొన్ని చిన్న చిన్న మార్పులను చేసెను. అయినను అది చామరసు కావ్యానుసరణ అను వాదమే. ఈ విషయము సోమనాథుడు కావ్యాదిలోనే చెప్పెను.

చామరసు 'ప్రభులింగలీలె'ను గౌరన పూర్తిగా ఉపయోగించుకొన్నట్లు పిడుపర్తి సోమన రచన తిరుగులేని సాక్ష్యము నిచ్చుచున్నది. పిడుపర్తి సోమ నాథుడు గౌరన అనువాద భాగమునకు '10 గోరక్షుని గతి' అని శీర్షికనిచ్చెను. (పుటలు 133-140)

చామరస, గౌరన ఉభయులు శివాద్వైతులే అయినను రవి స్తుతిలో గౌరన చామరసను స్తుతింపక పోవుటకు కారణము అనూహ్యము. సంస్కృత కవుల నుండి పద్యములను గ్రహింపకయే గౌరన కాళిదాసాదులను స్మరించి ఒక్క అధ్యాయమునే చామరస కావ్యము నుండి స్వీకరించియు అతనిని స్మరింపకపోవుట ఆశ్చర్యకరము. రాఘవాంకుని కావ్యము నుండి కేవలము భావములనే స్వీకరించి హరిశ్చంద్రోపాఖ్యానమును మనోరంజకముగా చెప్పిన గౌరన చామరస కావ్యమును అల్పమైన మార్పులతో ననువదించుట విస్మయము.

గోరక్షవిధానము :

'గోరక్ష' నామమును గూర్చి పలువురు వివిధాభిప్రాయములను వ్యక్త పరచిరి. అవి ఇవి,

---

• 4వ అధ్యాయమున ఈ చర్చ కావింపబడనందున ఇక్కడ దీని సూచనమాత్రమే చేయబడినది.

'గోరక్ష' శబ్దము ప్రాచీన సాహిత్యములో కలదు. 'అథర్వవే బ్రహ్మాండ పురాణము, స్కాంద పురాణము నందలి కేదార ఖండము (అధ్యాయము 42, 45, 46, 71), శివపురాణము, మహాకాళయోగ శాస్త్ర కల్పద్రుమ గోరక్షగీత, మార్కండేయ పురాణము, శాక్త ప్రమోదము" - మొద గ్రంథములలో గోరక్షుని ప్రసక్తి కలదు.

'గో' అనగా గోవు లేక ఇంద్రియములు అని అర్థము. 'రక్ష' రక్షించువాడు లేక జయించువాడు అని అర్థము. కావున గోరక్షుడనగా గోవు రక్షించువాడు లేక ఇంద్రియ నిగ్రహము గలవాడు. జితేంద్రియు అర్థము. శివపురాణములో గోరక్షుడు శంకరుని అవతారమని పేర్కొన బడినది గోరక్షనాథ స్తోత్రమును బట్టి 'గ' కారమునకు గుణసంయుతుడని, 'ర' కారము రూపరక్షణుడని, 'క్ష' కారమునకు 'అక్షయబ్రహ్మ' మని అర్థము. 'గ గ్రంథమాల' ను బట్టి గవాం రక్షతీతి గోరక్షః, రక్షతీతి రక్షః, గవాం ర గోరక్షః యావత్ గో పద వాచ్య" అని చెప్పబడినది. 2

"పెంటకుప్పలో గోమయాంతర్గతుడై ప్రకాశించుచున్న బాలుం అతనికి 'గోరక్షనాథుడని' మత్స్యేంద్రుడు నామకరణ మొనర్చి న వ్రాయబడినది." 3

తెలుగు 'నవనాథ చరిత్ర' కారుడగు గౌరన గోరక్షుని మొ గోపాలుడని చెప్పుట సమంజసముగా నున్నది. గోపాలుడు మీననాథుని ఉపదేశమును పొంది అతని శిష్యుడయిన పిమ్మట (గౌరన) అతనిని గోరక్ష పేర్కొనెను. ఇది యుక్తి యుక్తముగా నున్నది. గోపాలకుడు గోవుల రక్షించు చుండెడివాడు కావుననే గోరక్షనాథుడయ్యెను.

మీననాథుడు గోపాలకునికి ఉపదేశమీయదలచి, తనకు శిష్యులైన సిద్ధులన్నిటిని ప్రదర్శనము చేసెను. నీవు సిద్ధు లందరిలో ప్రసిద్ధుడగుదువు గా అని దీవించెను. 'ఎప్పుడు గోవులను, ఇంద్రియములను వదలక రక్షించు వా కావున గోరక్ష' డను నామమిచ్చెను.

"…. …. …. …. ఎప్పు
డెడిగడి గోవ్రజం బింద్రియంబులను

వదలక రక్షించువాఁడు గావునను
అచ్చుగా గోరక్షుడనియెడి నామ
మిచ్చితిననుటయు .... (నవ. చ. పుట. 112)

ఈవిధముగా పలువురు కవులు తమ కావ్యములందు 'గోరక్ష' శబ్దమును గూర్చి వ్రాసిరి.

గౌరన నవనాథ చరిత్ర—బచ్చురామన్న గుప్త భక్తిసార నవనాథ చరిత్రలందలి భేద సాదృశ్యములు :—

గౌరన నవనాథ చరిత్రమునకు (మహారాష్ట్ర) భాష నుండి బచ్చురామన్న గుప్త తెనుగునకు వచనముగా ననువదించిన (భక్తిసార నవనాథ చరిత్రమునకు నామము నందును, గ్రంథస్థమైన తదితర విషయములందును కొన్ని సాదృశ్యములున్నను భేదములే ఎక్కువగా గలవు. ఆ భేదసాదృశ్యములిచట పరిశీలించబడును.

భేదములు :

గౌరన నవనాథ చరిత్ర	బచ్చురామన్న గుప్త భక్తిసార నవనాథ చరిత్రము.
1. శివపార్వతులు జలకేళి సల్పు చుండగా శివుని వీర్యము స్ఖలితమై జలములలో పడగా ఆమిష బుద్ధిచే నొక పెంటి మీనము మ్రింగగా, దానికి మత్స్యేంద్రుడు జన్మించెను.	- ఉపరిచరవసువు ఊర్వశిని వీక్షించగా అతని వీర్యము గళితమై యమునా నదిలో పడగా ఒక మత్స్యము మ్రింగగా దాని యందు 'కవి నారాయణుడు' ప్రవేశించి మత్స్యేంద్రుడుగా జన్మించెను.
2. మత్స్యేంద్రుడు సాక్షాత్ శివుని కుమారుడు, శివుని వలన ఆధ్యాత్మ విద్య తెలిసికొని, శివుని ఆనతి ప్రకారం దేశాటనము చేసెను.	- కవి నారాయణుని అంశమున జన్మించి, బదరికాశ్రమమున దత్తాత్రేయుని కలిసి అతనిచే మంత్రార్థ రహస్యములనెరిగెను.

3. మత్స్యేంద్రుడు అమాయకుడైన గోరక్షునికి దీక్షనొసగి, గోరక్షుని నామమున శిష్యునిగ స్వీకరించెను.	- మత్స్యేంద్రుడు చంద్రగిరిలో సరస దేవియను బ్రాహ్మణ స్త్రీకి ఆమె సంతానరహితత్వమును పోగొట్టుటకై భస్మప్రదానము చేసెను. ఆమె దానిని పెంటకుప్పలో వేసెను. హరి నారాయణాంశవలన పుట్టిన వానిని ఆ పెంటకుప్ప నుండి వెలికి తీసి వానికి గోరక్షుడని నామమిడి శిష్యునిగా స్వీకరించెను.
4. మంగళాపురమును పాలించు నొక రాజుని మత్స్యేంద్రుడు పరకాయ ప్రవేశము చేసెను.	కాశీపురమున త్రివిక్రముడను రాజునం పరకాయ ప్రవేశము చేసెను.
5. మత్స్యేంద్రుడు పరకాయప్రవేశము చేసి సుఖించినది రాజు పెద్ద భార్య [illegible]దేవి.	త్రివిక్రముని పట్టమహిషి రేవతీదేవి.
6. మత్స్యేంద్రుడు పరకాయప్రవేశము చేసినప్పుడు రాణివాసంతలను ముట్టక సోదరినిగా సంతోషింపుగురిని [illegible], వారికి 'కాంచన కిన్నెర' పట్టము కట్టించెను.	రాజు పట్టమహిషిని ముట్టెను.
7. మత్స్యేంద్రునకు పరకాయప్రవేశము చేసినప్పుడు పుట్టిన కుమారుడు 'మీనానాథుడు'	ధర్మనాథుడు
8. గోరక్షుడు రాజమహేంద్రుని గోపాలుడు.	చంద్రగిరిలో సంతానమునకై సరస్వతీదేవికి, మత్స్యేంద్రుడు భస్మమీయగా 'హరి నారాయణు'ని అంశమున జన్మించినాడు.

9 చౌరంగి నవనాథులలో ఒకడు	నవనాథులలో చేరడు
10. చౌరంగి మొదటి పేరు సారంగధరుడు	కృష్ణాగరుడు
11. సారంగధరుడు మాంధాత పురాధిపతియైన రాజమహేంద్రుని కుమారుడు.	- కౌండిన్య నగరాధిపతియైన శశాంకుని కుమారుడు
12. రాజమహేంద్రుని భోగసతి చిత్రాంగి	- శశాంగుని చిన్నభార్య భుజావంతి
13. చిత్రాంగి దుర్బోధలచే రాజు సారంగధరుని కరపాదములను ఖండింపజేసెను.	- భుజావంతి దుర్బోధలచే రాజు కృష్ణాగరుని కరపాదములను ఖండింపజేసెను'
14. బాధపడుచున్న సారంగధరుని మత్స్యేంద్రుడు రక్షించి, తిరిగి అవయవములు మొలుచునట్లు చేసి శిష్యునిగ స్వీకరించెను.	- బాధపడుచున్న కృష్ణాగరునిమత్స్యేంద్ర గోరక్షనాథులు రక్షించి తిరిగి అవయవములను మొలుచునట్లు చేసి శిష్యునిగ స్వీకరించిరి.
15. సారంగధరుని 'మొండ్లను నాల్గింటి యందును రంగవర్ణంబులై ఎరుపుగా నున్నందువలన 'చౌరంగి' యని మత్స్యేంద్రుడు నామమిడెను	- కృష్ణాగరునకు చతురంగ పీఠము పై కరచరణములు ఖండింపబడినందున 'చౌరంగి' యని మత్స్యేంద్రుడు నామమిడెను.
16. నవనాథులు- మత్స్యేంద్ర, గోరక్ష, చౌరంగి, మేఘనాథ, విరూపాక్ష, ఖణికుడు, నాగార్జున, మంజునాథ, సిద్ధబుద్ధులు.	- మత్స్యేంద్ర, గోరక్ష, గహినీ జాలంధర, కానీప, భర్తృరీ, వటనాగసిద్ధ; రేవణ సిద్ధ, చర్పటనాథులు.

రెండు గ్రంథములందును గల నవనాథుల నామములతో మత్స్యేంద్ర, గోరక్ష నాథుల నామములు రెండు మాత్రమే సంవదించు చున్నవి. తక్కిన ఏడును భేదించు చున్నవి.

సాదృశ్యములు :—

1. మత్స్యేంద్రనాథుని కథలో —
   1. వీర్యము జలములో పడగా మీనము మ్రింగుట, మీన గర్భమునుండి మత్స్యేంద్రుడు జన్మించుట.
   2. పరకాయ ప్రవేశము.
   3. ఖండితాంగుడైన చౌరంగిని రక్షించి శిష్యునిగ స్వీకరించుట.

2. గోరక్షుని కథలో — శిష్యుడైన గోరక్షుడు మత్స్యేంద్రుడు పరకాయ ప్రవేశము చేసినపుడు అతనిని స్త్రీ వ్యామోహము, సంసార సుఖముల నుండి తిరిగి నిజ శరీరమునకు రప్పించుట.

3. చౌరంగి కథలో — సామ్యమున్నదిగాని నామములలో భేదము కలదు
   1. రాజు స్త్రీల దుర్బోధలను విని రాకుమారునికి కరపాద ఖండనము చేయుట.
   2. ఖండితాంగుడై, బాధపడుచున్న వానిని మత్స్యేంద్రుడు రక్షించి, శిష్యునిగ స్వీకరించుట.
   3. మత్స్యేంద్రుడు రాజు కరపాదములను ఖండించిన వానికి తిరిగి అవయములు మొలుచునట్లు చేయుట. కాని 'చౌరంగి' యని పేరు పెట్టుటలో భేదము కలదు.

వివిధ భాషా సాహిత్యములలో మత్స్యేంద్ర గోరక్షనాథులను గురించిన గ్రంథములు

గౌరన రచించిన 'నవనాథ చరిత్ర' లోని నాథసిద్ధులలో ప్రసిద్ధులైన మత్స్యేంద్ర గోరక్షనాథులను గురించి మహారాష్ట్ర, హిందీ, వంగ భాషలలో అనేక పుస్తకములు వెలువడినవి. వానిని ఈ క్రింద పరిశీలింతము.

1. మహారాష్ట్ర భాషలో మత్స్యేంద్రనాథుని గురించిన గ్రంథములు :-

1. ఆదినాథభైరవుడు (క్రీ.శ. 1834) రచించిన 'శ్రీనాథలీలామృతము' లో మత్స్యేంద్రనాథుని పేరు కనిపించును. మొదటి మూడు అధ్యాయములలో మత్స్యేంద్రనాథుని కథ ఉన్నది. ఆదినాథభైరవుడు చెప్పిన దానినిబట్టి మత్స్యేంద్రనాథుడే శివుని అవతారము, గోరక్షుడే విష్ణ్వవతారము.

2. శ్రీపతినాథుని (క్రీ.శ. 1833) 'శ్రీ సిద్ధచరిత్ర' లో మత్స్యేంద్రనాథుని గురించి విస్తారమైన వర్ణన కలదు. సహజ సమాధి యోగమును గురించి తనకు తెలుపవలసినదని ఆదిమాత శివశంకరుని ప్రార్థించినది. శివశంకరుడు ఆమె కోరిక ప్రకారము ఆ యోగమును వివరింపదొడగినాడు. మధ్యలో ఏదో ఒక హుంకార ప్రతివచనము వినిపించినది. "హుంకార ప్రతివచన, కవణేంమటి నీ దిధలేన్" (పుట 4-41). సిద్ధయోగియైన మత్స్యేంద్రనాథుని రూపములో విష్ణువు ప్రత్యక్షమయ్యెనట అప్పటి విష్ణు వర్ణన ఇట్లున్నది.

"బాల దివాకర ఆరక్త నయన
చారు గాత్ర ఆనంద ఘన
హాస్య సుందర సుహాస్య వదన
పీతవసన తటిత్ సమ
ప్రచండ కుండలేన్ మకరాకార
పదయుగ సాజిరేం సుకుమార ।
వ్యాఘ్ర చర్మాది అంబర శుభ్ర
కీర్తి కర శు చిహ్నాం....
ముకుటీన్ జలకే దివ్యమణి
తోహా యోగిరాజ శిరోమణి
వృత్తీల ధనిష్ఠార్థ జానో
క్షేమాలింగనిం మిశలత (4-46 - 4-48)

ఆదినాధుడగు శివుడు మత్స్యేంద్రుని (మచ్ఛీంద్రుని) ఆశీర్వదించి లోకోద్ధరణ నిమిత్తము భూలోకమునకు పంపెను. మత్స్యేంద్రనాధుడే సాక్షాద్విష్ణ్వవతారమని ఈ మహారాష్ట్ర గ్రంథములో సైతము పేర్కొనబడినది. మత్స్యేంద్ర

నాథుడు దేశసంచారము చేయుచు 'శిరాలే' అను గ్రామమునకు వచ్చెను. అప్పుడు ఒక బ్రాహ్మణ స్త్రీకి సంతానము లేకపోగా మత్స్యేంద్రనాథుడు విభూతి ఇచ్చిపోయెను. వారికి ఒక కుమారుడుదయించగా అతనికి గోరక్షుడని పేరు పెట్టెను. కొంత కాలమునకు మరల మత్స్యేంద్రనాథుడు వచ్చి గోరక్షుని వద్ద గృహములో జ్ఞానోపదేశము చేసిపోయెను.

3. మహారాష్ట్ర భాషలో వెలువడిన గ్రంథములలో ముఖ్యముగా జ్ఞానేశ్వరు మార్గమునకు చెందిన గ్రంథములలో మత్స్యేంద్రనాథుని గురించిన వర్ణన విశేషముగా గలదు. జ్ఞానేశ్వరిలో మత్స్యేంద్రనాథుని గురించిన ప్రశంస కలదు (18-175 1-53)

4. మహారాష్ట్రలో చాంగదేవ, శివదిన నాథ, చింతామణి నాథ, రాజారామ ప్రసాది, రామసుత, సోహిరోబానాథ మొదలైనవారు మధ్యయుగ అర్వాచీన నాథ పంథకు చెందినవారు. వీరు రచించిన గ్రంథములలో మత్స్యేంద్రనాథుని గురించిన ప్రశంస కలదు. ముఖ్యముగా రాజారామ ప్రసాది రచించిన శ్రీ భక్త మంజరీ మాలలో "శ్రీనవనాథ చరిత్ర" కలదు. ఈ గ్రంథము శక. సం. 1756 లో రచింపబడెను. ఇందు మత్స్యేంద్ర (మచ్ఛీంద్ర) గోరక్ష వృత్తాంతము కలదు. మత్స్యేంద్రనాథుని జన్మవృత్తాంతము వివరముగా వివరింపబడినది. (87-12-21)

5. చింతామణినాథుడు రచించిన 'జ్ఞానకైవల్యము' అను గ్రంథములో కూడ (శక.సం. 1682) మత్స్యేంద్రనాథుని వర్ణన కలదు.

6. హఠయోగ ప్రదీపికకు టీకను రచించిన బ్రహ్మానందుడు మత్స్యేంద్రనాథ అవతార కథను సంక్షిప్తముగా వర్ణించెను. అందు ఒక దినము ఆదినాథుడు ఒకానొక ద్వీపమునకు పోయెను. అచట విజనస్థలములో గిరిజకు యోగ మార్గము నుపదేశించెను. సమీపమున గల నీటిలో ఒక చేప ఉండెను. ఆ చేప యోగోపదేశమును ఏకాగ్రచిత్తముతో వినెను. ఆదినాథుడు ఆ జలములను ప్రోక్షించగా మత్స్యేంద్రుడను సిద్ధుడవతరించెను.

7. మహారాష్ట్ర భాషలో మాలూ నరహరి పండితుడు క్రీ.శ. 1819 లో రచించిన 'నవనాథ భక్తిసార' మను గ్రంథములో మత్స్యేంద్ర గోరక్షనాథుల

గూర్చిన వర్ణన విస్తారముగా గలదు. ఇది వైష్ణవసిద్ధులకు నవనాథుల చరిత్ర. ఇది జన ప్రియమైన గాథ. మాలూ నరహరిపండితుని 'నవనాథ భక్తిసారము' ను బచ్చురామన్న గుప్త తెలుగునకనువదించిన 'భక్తిసార నవనాథ చరిత్రము' లో మత్స్యేంద్రనాథుని గురించిన కథ కలదు.

వంగ సాహిత్యములో మత్స్యేంద్ర గోరక్షులు :

వంగీయ పరంపరలో మత్స్యేంద్ర గోరక్షులకు సంబంధించిన వివిధ కథలు ప్రచారమునందున్నవి. పైజుల్లా రచించిన గోరక్షవిజయము, శ్యాముదాసు రచించిన మీనచేతనము ప్రసిద్ధగ్రంథములు. ఈ గ్రంథములను బట్టి మత్స్యేంద్ర, (మీననాథ) గోరక్షనాథ, జాలంధరనాథ (హాడిపా), కానుపా (కృష్ణపాద) —ఈ నలుగురు సిద్ధులు వాయ్వుభక్షణము చేయుచు యోగాభ్యాసము చేసిరి. ఒక సారి శివుడు గౌరీసమేతుడై క్షీరసాగరములో నావలో కూర్చుండి 'ఆత్మ చర్చ' చేయదొడగెను. గౌరి వినుచుండగానే కొలదిగా కునుకుపట్టెను. అప్పుడు మీననాథుడు హుంకరించెను. తరువాత అతడు శివుని ఉపదేశమును ధ్యానచిత్తముతో వినెను. ఆ విషయము నెరిగి గౌరి నీవు పొందిన మహాజ్ఞానము నశించు గాక అని మీననాథుని శపించెను. అటుపిమ్మట శివపార్వతులిరువురు కైలాస పర్వతమునకు పోయిరి.

మీననాథుడు కదళీరాజ్యములో 'మంగళ, కమల' అను రాణులతో విలాసమైన జీవితమును గడుపుచుండెను. కదళీరాజ్యము నుండి తన గురువైన మత్స్యేంద్రనాథుని తోడ్కొని వచ్చు నిమిత్తము గోరక్షనాథుడచ్చటికి పోయెను. అట గోరక్షనాథుడు మృదంగాచార్యుడై, నర్తకియై మీననాథుని మేల్కొలిపెను. అతనిని కదళీరాజ్యము నుండి బయలు పడునట్లు చేసెను. మీననాథునికి ఒక కుమారుడు కూడ పుట్టెను. అతని పేరు బిందునాథుడు.

గోరక్షనాథుని పేరు బౌద్ధ తాంత్రిక సంప్రదాయములో గాని, బౌద్ధేతర సంప్రదాయములో గాని మొదట లేదు. ఈ పేరు తొలిసారిగా జోతీశ్వరుడు రచించిన 'వర్ణన రత్నాకరము' లో ఎలుబది నలుగురు సిద్ధపురుషులలో కనబ

డును. గోరక్షనాధుని సంప్రదాయమునకు మూలము హిమాలయ పర్వత ప్రా
ములోని ప్రజల వ్యవహారము కావచ్చును. ముఖ్యముగా 'గోర్ఖా' అను
వారి నామము ఈ విషయమును ఋజువుచేయును.

అ. నేపాలీ పరంపరలో మత్స్యేంద్రనాధుడు.

నేపాలులో రచించిన బౌద్ధ కథలను బట్టి మత్స్యేంద్రనాథుడు అవల
తేశ్వరుని అవతారముగా పూజింపబడుచున్నాడు. వీరు మత్స్యేంద్రనాథుని కౌ
మార్గ ప్రవర్తకునిగా భావింతురు. అనేక సాధన మార్గములకీతడు ప్రవ
కుడని అనుయాయులు భావింతురు. ఈతనిని గూర్చిన కథలనేకములు సామా
ప్రజలలో వ్యాపించియున్నవి. మత్స్యేంద్రనాథుడు తన మంత్ర బలముచే
నేపాలును పండ్రెండేండ్ల దుర్భిక్షము నుండి కాపాడెనట. ఇప్పటికిని భాగమ
పర్వతముపై గోరక్షనాథ - మత్స్యేంద్రనాథుల మందిరములున్నవి. ఈ
లన్నింటిలో భిన్నాంశములనేకములున్నప్పటికిని, సామాన్యాంశమొకటి గలద
గోరక్షనాథుడు మత్స్యేంద్రనాథుని ముఖ్యశిష్యుడని ఎల్లకథలును ఉద్ఘాటించుచున్న

మార్వాడీ కథలలో మత్స్యేంద్రనాథుడు :

జోద్‌పూర్ గ్రంథాలయములో మీననాథ చరిత్ర (మీననాథ చరిత్ర
నాథపురాణ, మేఘమాల మొదలగు గ్రంథములున్నవి. వీనిలో మత్స్యేంద్రనా
నికి సంబంధించిన కథలు గలవు.

1. ఒకసారి మత్స్యేంద్రనాథుడు దేశసంచారము చేయుచు ఒక నగరమున
వచ్చెను. ఆ నగరాధిపతి అకాలమరణము చెంది యుండెను. మత్స్యేంద్రనా
తన శరీరమును శిష్యుల స్వాధీనముచేసి పరకాయ ప్రవేశ విద్య ద్వారా రా
మృత శరీరములో ప్రవేశించెను. రాజు పునరుజ్జీవితుడయ్యెను. మత్స్యేంద్రు
రాజు రూపములోనే భోగవిలాసములలో నిమగ్నుడయ్యెను. గోరక్షనాథు
హరిద్వారలో జరిగిన యోగుల సమ్మేళనములో పాల్గొనెను. అచ్చట అత
వారితో వాదోపవాదములు చేసెను. తరువాత గోరక్షనాథుడు భోగవిలాసములల
మునిగిన గురువైన మత్స్యేంద్రనాథుని విముక్తినొందించుటకు వచ్చెను. రా
పట్టమహాదేవి విమలాదేవి అనునామె. మత్స్యేంద్రనాథుడు గోరక్షుని వెం
పోయిన తరువాత రాణి అగ్నిప్రవేశము చేసెను.

ఈ విధముగానే మరియొక గాథ కూడ కలదు :-

2. ''ఒక పర్యాయము మత్స్యేంద్రనాథుడు కామరూపదేశమునకు పోయి తపస్సు చేయదొడగెను. అచ్చటి రాజు మరణించి యుండగా మత్స్యేంద్రు డాతని శరీరములో ప్రవేశించెను. అట అతడు 'మంగళ' అను పేరుగల రాణితో సుఖభోగములనుభవించెను. మత్స్యేంద్రనాథుని వలన ఇద్దరు పుత్రులు కూడ కలిగిరి. గోరక్షనాథుడు రాజధానికి వచ్చెను. మత్స్యేంద్రనాథునికి భోగవిలాస, సువర్ణ, రత్నములపైన మిక్కిలి ఇష్టముండెను. గురువుకు కల్గిన ఈ భ్రాంతిని తొలగించు నిమిత్తము గోరక్షుడు ఒక బంగారు పర్వతమునే అతని ముందు నిలిపెను.'' 5

మత్స్యేంద్రనాథుని పేరునుగూర్చి ఏకవాక్యత లేదు. మత్స్యేంద్రనాథుడే స్వయముగా రచించిన గ్రంథములలోనే 'కాలజ్ఞాన నిర్ణయము' లో 'మచ్ఛఘ్నపాద, మచ్ఛేంద్రపాద, మత్స్యేంద్రపాద, మీనపాద' అనియు, 'అకులవీర తంత్రము-ఏ' లో మీననాథ అనియు, 'అకులవీర తంత్రము-బి' లో మచ్ఛేంద్రపాద అనియు, 'కులానంద' లో మత్స్యేంద్ర అనియు, 'జ్ఞానకారిక' లో మచ్ఛింద్రనాథ పాద' అనియు వివిధరూపములలో నున్నవి. ఈ పదములన్నియు 'మత్స్యేంద్ర' యను శబ్దము యొక్క అపభ్రంశ రూపములు గావచ్చును. కాని 'మత్స్యేంద్ర' శబ్దము యొక్క ప్రాకృత రూపములు గావని చెప్పజాలము.

అనేక కథలను బట్టి మత్స్యేంద్రుడు శివుని అవతారము, కొందరతనిని విష్ణ్వవతార మందురు. అన్ని కథలందును మత్స్యేంద్రనాథుని ప్రథమ శిష్యుడు గోరక్షుడు. మొదట మత్స్యేంద్రనాథుడు యోగమార్గ ప్రవర్తకుడు. తలవని తలంపుగా అతడు తాంత్రికుడిగా మారినాడు. తర్వాత అతడు స్త్రీ సుఖములను అనుభవించెను. అతనికి మీననాథుడు- మేఘనాథుడు- ధర్మనాథుడు అను పేర్లుగల ఒకే పుత్రుడు వుండినట్లు కొన్ని గ్రంథములవలన తెలియును. కొన్ని గ్రంథములలో అతనికి 'పరిమళ- మంగళ- మైనాకినీ' అను పేర్లు గల ఒక భార్య ఉన్నట్లు తెలియును. మత్స్యేంద్రుడు అనేక విధములైన సిద్ధులు, చమత్కారములు కలవాడు. అతడు ఎందరికో విభూతి దానము చేసెను. అతడు పరకాయ ప్రవేశము చేసెను. వామ మార్గమునకు చెందిన తాంత్రికుల ప్రభా

మును, శాస్త్రుల ప్రభావము మత్స్యేంద్రనాథుని మీద గలదు. ఇతని కాలము క్రీ॥శ॥ 8-9 శతాబ్దముల మధ్య అని తెలియును. అభినవగుప్తుని 'తంత్రాలోకము'నుబట్టి అతని కాలము 9వ శతాబ్దము. తంత్రాలోకము క్రీ॥శ॥ 1015లో రచింపబడినది. అనేకాధారములను బట్టి మత్స్యేంద్రనాథుడు క్రీ॥శ॥ 10వ శతాబ్దమునకు చెందినవాడని చెప్పుట ఉచితముగా నుండును.

మత్స్యేంద్రనాథుడు స్త్రీ సుఖమును, రాజ్యసుఖమును అనుభవించెనని చెప్పుట కూడ కలదు. ఆ దేశములు కదళీదేశము, సింహళ ద్వీపము, త్రియా దేశము, మల్లాన మున్నగునవిగా చెప్పుదురు. ఈ దేశములో కదళీదేశమనునది ఎచ్చటనున్నది అను ప్రశ్న ఉదయించును. 'మీన చేతన, గోరక్ష విజయము' లనుబట్టి స్త్రీ రాజ్యము కదళీదేశములోనే యుండును. క్రీ॥శ॥ 7వ శతాబ్దములో సుస్త్రీక్షేత్రము పేరుగల ఒక దేశము హిమాలయ పూర్వభాగమున బ్రహ్మపుత్ర నుండి పశ్చిమ దిశలో నుండెను. అది నేటి గడవాల్. కాని ప్రాచీనకాలములో అది స్త్రీ దేశము. ఈ విషయమును విక్రమాంక చరిత్ర, గరుడపురాణములు బలపరచును. ఈ దేశమునకు చెందిన రాణి 'ప్రమీల' అర్జునునితో యుద్ధము చేసినట్లు జైమిని భారతమున కలదు. 'కులూత' లేక 'కుల్లు' దేశమే స్త్రీ దేశమని చెప్పుదురు. కామరూప దేశమే స్త్రీ దేశమని కొందరు పండితులు చెప్పుదురు. కదళీవనములో అశ్వత్థామ, బలి, వ్యాసుడు, హనుమంతుడు, విభీషణుడు, కృపాచార్యుడు, పరశురాముడు - ఈ ఏడుగురును చిరంజీవులుగా నున్నారని భారతీయుల విశ్వాసము. ఈ క్షేత్రమును సిద్ధలోకమని, దీనిలోనికి మానవులకు ప్రవేశము లేదని చెప్పుదురు. ఈ కదళీవనమునకు సమీపమున 'దురారోహ' పర్వతమున్నదని అచ్చటికి సిద్ధులు మాత్రమే పోగలరని హనుమంతుడు భీమునికి చెప్పెను.' (సంస్కృత భారతము-వనపర్వము- 146-92-93).

ఈ కదళీ వనమును కర్దళీవనము, కజరీవనము, కద్రీవనము అని కూడ పిలుతురు. ఈ వనము దక్షిణ కర్ణాటకకు చెందిన మంగళూరు ప్రాంతములో నున్నదని కొందరు చెప్పుదురు. కన్నడ సాహిత్యములో దీనిని 'కద్రీవనము' అనిపిలిచిరి. దక్షిణాదిన శ్రీశైల పర్వత ప్రదేశములో కదళీవనమున్నట్లు కూడ కొందరు చెప్పుదురు. ఔత్తరాహులైన కవులు ఈ ప్రాంతము హిమాలయ పూర్వ భాగమున నున్నదని అభిప్రాయపడి యుండగా, గోరక్ష మత్స్యేంద్రనాథుడు

రాజు మృతశరీరములో పరకాయ ప్రవేశము చేసిన పట్టణము 'పొంగారు మ
హాం బుధి తీరమునను, మంగళాన్విత మగు మహనీయమైన, ఘటభేదన
దాయకో యొకు వేళ' (నవ.చ.పు. 176) అని వ్రాసెను. కావున మత్స్యేం
నాథుడు రాజు మృతశరీరములో ప్రవేశించి స్త్రీల సంపర్కముతో గడిపిన
ణము పశ్చిమాంబుధి తీరముననున్నది. కాని పూర్వ సముద్ర ప్రాంతము మా
ముగా దని భావింపవలసి యున్నది. ఏలననగా గౌరన శ్రీ పట్టణము (దేశ
పశ్చిమాంబుధి తీరమున నున్నదనుట వలనను, గోరక్షనాథుడు మరల సిద్
గొనిపోవుచున్న సమయమున వారు నర్మదానదిలో స్నానమాచరించిరని
(నవ.చ.పుట 195) ఆ తర్వాత వారు ఉజ్జయిని పట్టణమునకేగి 'మహాకాళ
దర్శించిరనియు (నవ.చ.పుట 198) వ్రాసెను. కావున నర్మదానది, ఉజ్జ
పట్టణము నేటి మధ్యప్రదేశ్ ప్రాంతములో నున్నవి. కావున గౌరన ఉద్దే
మున మత్స్యేంద్రనాథుడు పరకాయ ప్రవేశము చేసిన పట్టణము శ్రీ మధ్యప్ర
ప్రాంతమునకు సమీపములోనే ఉండియుండును. గౌరన మత్స్యేంద్రనాథు
మీననాథుడు మాళవదేశములో తపముచేసి కొనుచుండెననియు. ఆ తర్వాత
దేశపు రాజైన రాజమహేంద్రుడు తన కుమారుడగు సారంగధరునకు కరచ
ఖండనము చేయించగా మీననాథుడా రాజకుమారునికి యోగిక చికిత్సచేసి, మ
అతనికి కాలుసేతులు మొలచునట్లుచేసి 'చౌరంగి' యనిపేరుపెట్టి, శిష్యునిగ స్వీ
కరించెనని వ్రాయుట వలన ఈ ఊహకు మరింత బలము చేకూరుచున్నది. '
నాథ చరిత్ర పీఠికాకారులగు కోరాడ రామకృష్ణయ్య నవనాథుల చర్యలకు ప్ర
రంగము మహారాష్ట్ర దేశభాగముగా గనబడుచున్నదని వ్రాసిరి.'' 6

ఈ విధముగా మత్స్యేంద్రనాథుడు అనేక భాషాసాహిత్యముల న
రించి ఎంతకాలమార్గీయో అంత బౌద్ధ తాంత్రికుడు, యోగి, శైవుడు, వైష్ణవు
కౌలాచారము వలన అతడు సిద్ధపురుషుడయినాడు. నేపాళ సంప్రదాయములో అ
అవలోకితేశ్వరునిగా పూజింపబడినాడు. కాశ్మీర శైవ సంప్రదాయములో అ
గౌరవస్థానమును పొందినాడు. మత్స్యేంద్రనాథుడు పస్తుతః మధ్య యుగ
నకు చెందిన సంధికాలములో జన్మించెను. అతడు అనేక సాధన మార్గము
ప్రవర్తకుడనుట తప్పదు. ఈ ప్రమాణములన్నిటిని బట్టి యోగి మత్స్యేం
నాథుడు ఒక పర్యాయము శైవుడగును, మరియొక పర్యాయము వైష్ణవుడగు
మరియొక పర్యాయము కౌలమార్గానువర్తి యగును.

గోరక్షనాథుని గురించిన కథలు :-

నాథ సంప్రదాయ గ్రంథములనుబట్టి గోరక్షుని చరిత్ర అనేక అద్భుతములతో చమత్కారములతో కూడినది.

1. 'నవనాథభక్తిసారము'న గోరక్షమీననాథుల ప్రస్తావన విరివిగా కలదు. ఇందు గోరక్షనాథుడు సర్వత్ర ప్రసిద్ధిచెందెను. ఇతని అద్భుత జన్మకథ జనప్రియమైనది. ఇందు కవి గోరక్షనాథుని 'విరక్తగౌరనందన' అని కూడ పేర్కొనినాడు (21-100).

2. ఆదినాథభైరవుడు (క్రీ.శ. 1834లో) మహారాష్ట్ర భాషలో రచించిన 'శ్రీనాథ లీలామృతము'లో గోరక్షుని వృత్తాంతము కలదు. అందు అతడు గోరక్షుని విష్ణ్వవతారముగా పేర్కొనినాడు. (2-45). గోరక్షుడు గోబ్రాహ్మణులను సుఖముగా నుంచుమని ఆయా రాజపుత్రులకు ఉపదేశమిచ్చినట్లు కవి పేర్కొనినాడు. "గో బ్రాహ్మణాం నా సుఖీ కరావే" (5-85). గోరక్షనాథుడు రాజులను ప్రజలను ఉద్దేశించి సర్పపూజ చేయుమని చెప్పినట్లు మరియొక చోట వర్ణింపబడినది. (10-58)

3. మహారాష్ట్ర భాషలో శ్రీపతినాథుడు (క్రీ.శ. 1883లో) రచించిన 'శ్రీ సిద్ధ చరిత్ర'లో గోరక్షనాథుని కథ కలదు. గ్రంథకర్త అభిప్రాయము ప్రకారము మత్స్యేంద్రనాథుడు సాక్షాత్ విష్ణుని అవతారము. మత్స్యేంద్రనాథుడు 'శిరాలే' అను గ్రామములో సంతానము లేని ఒక బ్రాహ్మణ స్త్రీకి విభూతినీయగా ఆమెకు ఒక కుమారుడు పుట్టెను. మత్స్యేంద్రనాథుడు పండ్రెండేండ్ల తరువాత వచ్చి ఆ బాలునికి గోరక్షుడని పేరుపెట్టి వేదగ్రహణము జ్ఞానోపదేశము చేసెను. సంప్రదాయము ప్రకారము 'సోఽహం' ఉపదేశించెను. రాజయోగమును వివరించెను.

4. మహారాష్ట్ర భాషలో రాజరాయప్రసాది రచించిన (శక.సం. 1756) 'భక్తమంజరిమాల' లో శ్రీనవనాథ చరిత్ర కలదు. ఇందు మత్స్యేంద్ర గోరక్షులు 'అనాది సిద్ధ మహాయోగి శివవిష్ణుచే అవతార జగీం' అని వర్ణింపబడిరి.

5. చింతామణినాథుడు (శక.సం. 1632లో) మహారాష్ట్ర భాషలో రచించిన 'జ్ఞాన కైవల్యమ్' లో గోరక్ష మత్స్యేంద్రనాథుల ప్రసక్తి గలదు. ఇందు మత్స్యేంద్రుడు విష్ణు స్వరూపుడని పేర్కొనినాడు.

6. సంస్కృతమున స్కంద పురాణము, నారద పురాణము లందును గోరక్ష నాథుని గురించిన ప్రస్తావన కలదు. స్కంద పురాణము నందు 'బ్రహ్మ నారద సంవాదే బ్రహ్మాలిక స్థానే భగవత్ గోరక్షనాథావతార'' అని వర్ణింపబడినది. (మహారాష్ట్ర గ్రంథములలో ఉదాహృతమైన వాక్యము)

7. కన్నడ కవి చామరస రచించిన (క్రీ.శ. 1430) 'ప్రభులింగలీలే' ను బ్రహ్మదాసు 'లీలావిశ్వంభర' అను పేర మహారాష్ట్ర భాషలోనికి (క్రీ.శ. 1722) అనువదించెను. ఈ రెండు కావ్యములలో గోరక్షనాథుని ప్రశంస కలదు. శ్రీశైలములో అల్లమ ప్రభువు గోరక్షనాథుని కలిసికొన్నట్లును, వజ్రదేహి అయిన గోరక్షునికి, నిర్దేహి అయిన అల్లమ ప్రభువునకు మధ్య సంభాషణము జరిగినట్లును వర్ణింపబడినది. తుదకు అల్లమ ప్రభువు గోరక్షునికి జ్ఞానవైరాగ్యములనుపదేశించెను.

చౌరంగిని గురించిన కథలు (సారంగధరుడు) :

మత్స్యేంద్ర గోరక్షనాథులవలె చౌరంగిని గురించిన ప్రస్తావన హిందీ, పంజాబీ, టిబెట్టు, తెలుగు భాషలలో కలదు.

. టిబెట్టు సంప్రదాయమును అనుసరించి చౌరంగినాథుడు గోరక్షనాథుని 'గురుభాయి' అని పండిత రాహుల్ సాంకృత్యాయన్ గంగాపురాతత్త్వ సంచిక (పుట 260) లో వ్రాసెను.

. చౌరంగిచే రచింపబడిన 'ప్రాణసంకలి' రావల్‌పిండి జైన గ్రంథాలయములో భద్రపరచబడియున్నది. దీనిలో ఆతడు 'రాజా సాలభాహనుని' కుమారుడనని, మచ్ఛీంద్రనాథుని శిష్యుడనని, గోరక్షనాథుని 'గురుభాయి' నని చెప్పినాడు. ందతని సవతితల్లి ఇతని కాలుసేతులను నరికించినదని కూడ పేర్కొనెను. 7

పంజాబీ భాషలో 'పూరణ్ భగత్-రాజా రసాలు' గూర్చిన కథలు పంజాబు

ప్రాంతములోనే గాక, ఆఫ్ఘనిస్థాన్ వరకు వ్యాపించి ప్రసిద్ధిచెందినవి. వీనిద్దర 'సియాల్‌కోట' రాజు 'సల్వాన్' (సాలవాహనుడు - శాలివాహనుడు) పుత్రుడని చెప్పబడినది. పూరణ్‌భగత్ యనువాడు పెద్ద యోగియై చౌరంగినాథుడను పేర ప్రసిద్ధిచెందెను

4. 'యోగ సంప్రదాయావిష్కృతి' యందు పూరణ్‌భగత్ (చౌరంగినాథుని) ప్రసక్తి గలదు. (పుట 872). ఇందు శియాల్‌కోటకు మారుగా శాలిపురమను పేరు గలదు. గ్రంథకారుడు 'శ్యాల' కు శుద్ధ సంస్కృత రూపముగు 'శాలి'గ భావించినట్లు తోచును. కాని వాస్తవముగ 'సాకల' అని దీని ప్రాచీన నామము.

5. క్రీ.శ. 1884 లో 'టెంపుల్' అను ఇంగ్లీషు దొర ఈ కథను గూర్చి (పూరణ్‌భగత్-రాజారసాలు) లోతుగా పరిశీలన జరిపిన తర్వాత రసాలు కాలము క్రీ.శ. 8వ శతాబ్దమని చెప్పెను. 'టెంపుల్' గారు ఇతనిని 'రిసల్' అని పేర్కొనెను. ఆ తర్వాత 'గోరఖ్‌నాథ్ అండ్ ది కాన్‌ఫటా యోగీస్' గ్రంథకర్త 'బ్రిగ్స్' రసాలు కాలము 11వ శతాబ్దమునకు పూర్వమేనని అభిప్రాయపడెను.

6. మహారాష్ట్ర భాషలో మాలూ నరహరి పండితునిచే (క్రీ.శ. 1519) రచింపబడిన 'నవనాథ భక్తిసారము' ను బచ్చురామన్నగుప్త తెలుగున కనువదించిన 'భక్తిసార నవనాథ చరిత్రము' లో సారంగధరుని కథనుబోలిన కథ యొకటి గలదు. అందు కౌండిన్య నగరాధిపతియగు 'శశాంగనృపాలు' ని పుత్రుడు 'కృష్ణాగరుడ' ని కలడు. ఇంతీతడు పినతల్లి అగు 'భుజావంతి' దుర్బోధనల వలన తండ్రిచే కాలుసేతులు నరికింపబడెనని గలదు.

7. కన్నడ భాషలో కూడ సారంగధరుని కథ 'కుమార రాముని కథ' అను పేరుతో చెప్పబడినది. 8

8. ఒంగోలు వేంకట రంగయ్యగారు 'భారతి' మార్చి 1940 లో వ్రాసిన వ్యాసమును బట్టి మహారాష్ట్ర దేశస్థులగు ధార్వాడ కంపెనీవారు రాజమహేంద్రిని మాళవాధిపతిగానే పేర్కొనిరి. కావున చేతడు మాళవాధిపతి యనుటయే సమంజసముగా నుండును.

తెలుగు భాషలో చౌరంగినాథుని (సారంగధరుని) గురించి అనేక గ్రంథములు, నాటకములు వెలువడెను.

1. వేమనూరు వేంకట కవి (క్రీ.శ. 17వ శతాబ్దము) సారంగధర చరిత్రను వ్రాసెను. ఇందితడు సారంగధరుని గౌరనవలె మాళవదేశాధిపతి పుత్త్రుడని పేర్కొనెను. (సా.చ. 1-6)

2. శ్రీ ధర్మవరము కృష్ణమాచార్యులు రచించిన 'విషాద సారంగధర' అను నాటకములో కూడ సారంగధరుని మాళవదేశపు రాజగు 'రాజరాజనరేంద్రు'ని పుత్రుడనిరి.

3. బాణాల శంభుదాసుడు, కూచిమంచి తిమ్మకవులు మాత్రము సారంగధర చరిత్రను ద్విపదలుగా రచించి, అందు సారంగధరుని ఆంధ్రదేశస్థునిగా పేర్కొనిరి.

4. ఆంధ్రదేశమునకు సారంగధర కథను ముడిపెట్టినవారిలో ప్రథముడు ద్విపదబాల భాగవతకర్త యగు దోనూరు కోనేరునాథుడు (1547).

5. 17 వ శతాబ్దములో అప్పకవి చెప్పిన కథలో సారంగధరుడు ఆంధ్రదేశపు రాజైన రాజనరేంద్రుని పుత్రుడని పేర్కొనబడినది. బహుశః అప్పకవి చెప్పిన కథ నాధారముగా చేసికొని బాణాల శంభుదాసుడు, కూచిమంచి తిమ్మకవులు సారంగధరుని ఆంధ్రదేశమునకు సంబంధించిన రాజనరేంద్రుని పుత్రునిగా పేర్కొనియుండవచ్చును.

దీనిని బట్టి దక్షిణదేశములోనే గాక ఉత్తర భారతదేశమంతటను నాథులు, నాథ సంప్రదాయము ప్రసిద్ధి చెందినటుల విశదమగును. దక్షిణ దేశములోని నాథపంథకును ఉత్తర దేశములోని నాథపంథకును ఒక ప్రధానమైన భేదము కనిపించును. అది ఏమనగా దక్షిణ దేశములోని నాథులు శివాధిక్యమును ప్రకటింపగా, ఉత్తరదేశములోని నాథులు విష్ణ్వాధిక్యమును ప్రకటించిరి.

గౌరన ముక్తికాంత భిక్షావృత్తి రాయుల కాల నిర్ణయము.

గౌరన నవనాథ చరిత్రమును శ్రీశైల భిక్షావృత్తి మఠమునకు చెందిన

శ్రీ ముక్తికాంత భిక్షావృత్తిరాయని ప్రేరణచే రచించి, శ్రీశైల మల్లి స్వామికంకిత మొనగెను. ఆ శాంతభిక్షావృత్తిరాయడే శ్రీనాథునిచే మాహాత్మ్యమును తన భృత్యుడగు ముమ్మిడి శాంతయ్యకు కృతినిప్పి అందువలన గౌరన, శ్రీనాథుడు, ముక్తికాంత భిక్షావృత్తిరాయ వీరు ముగ్గురు సమకాలికులే.

ముక్తికాంత భిక్షావృత్తిరాయడు యతీశ్వరుడేయైనను మహా భోగము ననుభవించుచుండెను. అట్లు కొలువుండి అవిరళ యోగ విద్యాధ్ధ నవనాథుల పుణ్య చరిత్రము శ్రీగిరి కవిచే పద్యప్రబంధముగా చెప్పిన సర్వజనసుబోధకముగా ద్విపదకావ్యముగా జెప్పింపతలచి 'సరస సాహిత్య వివేకమతుడును భవ్యపురాంతక వరప్రాప్త విచిత్ర విమల సాహిత్య ప్రవీణ గౌరనను పిలిపించి 'మధురమై వెలయు సన్నుత నవనాథ చరితంబు కావ్యంబుగా జెప్పి కమలజ విష్ణు సేవ్యమానునకును శ్రీశైల సంకితం బొనరింపుమని చెప్పి కర్పూరతాంబూలములొసగి గౌరవించెను. దీని నవనాథుల పుణ్య చరితము అనగా శ్రీగిరికవి*___ పద్య ప్రబంధముగా కావ్యము ఇతః పూర్వమే ప్రసిద్ధిపొంది యుండి ప్రజలలో వ్యాప్తిలోను తెలియుచున్నది. ఇట్లు ప్రోత్సహించుట శైవసిద్ధుల కథలను జనసామాన వ్యాప్తినొందించిన శైవమతవ్యాప్తి చేయుటకే అని తెలియును. సామాన్య వైదిక మతము అగ్రవర్ణముల వారి ఆదరమును బడసినదగుటచే, సా జనమును ఆకర్షించుటకు మతప్రచారము ప్రధానముగా నెంచిన శైవ గు సర్వజన సుబోధకమైన సులభ శైలిని ద్విపద కావ్యరచనమును ప్రోత్సహి

గౌరన కుటుంబము ప్రసిద్ధమైన రాచకొండ మంత్రులకు చెంది గౌరన పెదతండ్రి పోతరాజు రాచకొండపాలకుడైన సింగయ మాధ మరియు తండ్రి అయ్యల మంత్రి దేవరకొండలో గల మాదానాయ (క్రీ.శ. 1361-1384) మంత్రులుగనుండిరి.

గౌరన రచనలు మూడింటిలోను (నవనాథ చరిత్ర, హరిశ్చ పాఖ్యానము, లక్షణ దీపికలు) అతని పెదతండ్రి పోతరాజు, రాజగు సిం

---

* శ్రీగిరికవి ___చూడుము అనుబంధము (పుటలు 484-486)

మాధవుల ప్రస్తావన గలదు. కావున గౌరన కాలమును తెలుసుకొనవలయునన్న ముందు పోతరాజు, సింగయ మాధవుల కాలమును తెలుసుకొనవలెను.

గౌరన తన హరిశ్చంద్రోపాఖ్యానమున 'పొగడొందు పెద్దనపోతరాజునకు' (పుట 4) అని, నవనాథ చరిత్రమున 'మంత్రిపుంగవుడై యొప్పు పోతరాజునకు' (పుట 5) అని చెప్పిన మాటలు నాటి పరిస్థితిని తెలుపుచున్నవి. కావున గౌరన తన కావ్యములు రచించునాటికే పెదతండ్రియగు పోతరాజు మంత్రిత్వము కొనసాగుచుండవచ్చును. మరియొక ముఖ్య సాక్ష్యము సింగయ సింగయ మాధవుని 'ఉమామహేశ్వర శాసనము' పోతరాజు మంత్రిత్వ విషయమును విపులముగా తెలుపుచున్నది.

ఈ శాసనము నందు

'శ్రీ మతో మాధవేంద్రస్య రాజ్యాంగైక ధురంధరః
మంత్రీ పోతనా మాసీత ర్వ శాస్త్ర విశారదః
యస్యా మాత్య శిఖామణేః కవివర స్తోత్రైక పాత్రీకృతాం
మత్వా వాక్పతి రిద్ధనీతి సుభగాం వాగ్మ్యై ఖరీం లజ్జతే
సోయం పెద్దన మంత్రి పర్యతనయః శ్రీ పోతరాజోన్వహం
దేవసాస్య మహోపకార రచనాం సమ్యఙ్ముదాచీకరత్'

శ్రీ గిరి నాథాయనమః
(శ్రీశ్రీశ్రీ పెద్దిరాజు కొడుకు పోతరాజు వ్రాలు)

ఉమామహేశ్వర శాసనము (క్రీ.శ. 1376 HAS 19 M.N 35 P. 73)

పోతరాజు మంత్రిగా నున్న సింగయ మాధవుని కాలము (1361-1384) ఉమామహేశ్వర శాసనకాలము 1376. శాసనకాలమే అతిముఖ్యమైనది. కనుక ఆ శాసనము ననుసరించి మంత్రి పోతరాజు కాలము, అతని తమ్ముడగు అయ్యలమంత్రి కుమారుడగు గౌరన కాలము నిర్ణయింపవలెను. ఉమామహేశ్వర శాసన కాలము 1376 కనుక ఆనాటికి మంత్రి పోతరాజు వయస్సు 56 సంవత్సరములున్న దనుకొన్నచో అతని సోదరుడైన అయ్యలమంత్రి వయస్సు సుమారు 40 సంవత్సరములైన నుండును. ఇక గౌరన కవికి ఆనాటికి 25 సంవత్సరము

లయుండను చప్పరి యుండును. అప్పుడు అతని జననము 1351 ప్రాంతః
కాలమనియున్నది. సుమారు 75 సంవత్సరములైనను గౌరన జీవించె
తలచినచో 1351 నుండి 1425వ సంవత్సరముల వరకు ఈతని జీవితకాలమగున
ఈ కాలము తక్కిన అంశములకును భిన్నముకాదు.

నాగంటి శేషయ్య గారు ముక్తిశాంత భిక్షావృత్తిరాయని గూర్చి ఇ
చెప్పిరి. 9 శ్రీశైలమున జంగమ మఠమొకటి యున్నది. దానికి భిక్షావృత్తి
మఠమని పేరు. ఈ మఠమునకు జంగములే పరిపాలకులుగా నుందురు. వా
నామములకు ముందు 'భిక్షావృత్తి' యను శబ్దమును చేర్చుచుందురు. శ్రీనాథు
కాలమున మఠమును పరిపాలించు నాతడు శాంత భిక్షావృత్తి యతీశ్వరుడు
గౌరన కవిచే నవనాథ చరిత్రమును శ్రీ మల్లికార్జునస్వామి పేర కృతి యిప్పిం
చినవాడే. ఆంధ్రకవిత్వము నందీతని కెక్కువ ప్రీతి గలదు. ఈతడాంధ్రుడై
యుండుటయే దీనికి కారణము. ప్రవ్వలపు శాంతయ్య యీతనికి సమ
భృత్యుడు. శాంతభిక్షావృత్తి యతీశ్వరుడు శివరాత్రి మాహాత్మ్యమును
ప్రవ్వలపు శాంతయ్యకు కృతినిమ్మని శ్రీనాథుని కోరెను. అపుడు యతియగుట
తాను స్వయముగా కృతిపతియగుట కిష్టపడక యుండును. దీనికి అనుగుణముగనే
అతడు గౌరనచే నవనాథ చరిత్రమును రచింపజేసి శ్రీశైల మల్లికార్జునునక
అంకితమిప్పించెను.

గౌరన కాలమును గురించి ప్రసిద్ధ చరిత్రకారులు క్రీ.శే. మల్లంపల్లి
సోమశేఖరశర్మగారి అభిప్రాయమిది. 10

'పెద్దన పోతరాజు బహుశా మాధవ-ప్రథముని మంత్రి. అంతియే
కాని అతడు మాధవ-ద్వితీయుని మంత్రికాదు. పెద్దన పోతరాజు కాలము
శక. సంవత్సరము 1298 అయినచో తమ్ముని కుమారుడైన గౌరన కాలము
శక. సంవత్సరము పదునాలుగవ శతాబ్ది పూర్వార్థముగా నిర్ణయింపవచ్చును.'
దీనినిబట్టి గౌరన కాలము క్రీ.శ. పదునైదవ శతాబ్ది పూర్వార్ధమగును.

'శివరాత్రి మాహాత్మ్యము పీఠిక యందు 'శ్రీనాథుడు చిత్తశాంతికై
శ్రీశైలమునకు కడపటిసారిగా పోయి, శాంతభిక్షావృత్తి యతీశ్వరుల యాదేశమున
క్రీ.శ. 1440 ప్రాంతములందు దీనిని రచించినట్లు శ్రీ కట్టి సాంబమూర్తి గారు

(శివరాత్రి మాహాత్మ్యము - పూర్వ ముద్రణ పీఠిక) నిర్ణయించినారు' తరువాత శ్రీయుతులు వేటూరు ప్రభాకరశాస్త్రి (శృంగార శ్రీనాథము, పుట 276) శ్రీ బండారు తమ్మయ్యగారలు (రెడ్డి సంచిక, పుట 301), దాగంటి శేషయ్య గారలు (ఆంధ్రకవి తరంగిణి, సంపుటము-5, పుట 166) తదితరులందరును అటులే తలంచినారు.

ఆచార్య తుమ్మపూడి కోటీశ్వరరావుగారు తన 'అముద్రిత నవనాథ చరిత్ర - పీఠిక' యందు గౌరన కాలమును గూర్చి ప్రస్తావించుచు 'శాంతభిక్షా వృత్తిరాయని' గూర్చి ఇట్లు వ్రాసిరి. 'శాంతభిక్షావృత్తి గౌరన గురువు. శ్రీశైల మఠాధిపతి. ఇతని ఆనతిచేతనే శ్రీనాథుడు కూడ 'శివరాత్రి మాహాత్మ్యాన్ని' ముమ్మడి శాంతయ్యకు కృతివివ్వటం జరిగింది. అది క్రీ.శ. 1445 నాటి ముచ్చటన్నారు డా. కొర్లపాటి వారు తమ 'శ్రీనాథుడు' అన్న గ్రంథంలో'.

శాంతభిక్షావృత్తి శ్రీశైల శాసనం క్రీ.శ. 1448, ఇతని గురువు సిద్ధ భిక్షావృత్తి. ఆతని శాసనం కూడ ఉంది. అది దాడిపత్రిలో ముమ్మడి శాంతయ్య వేయించినది. దాని కాలం 1432 (శక. 1354). ఈ శాసన కాలానికి శాంతభిక్షావృత్తి - గురువుగారి కంతేవాసి. నవనాథ చరిత్ర ఇతని ఆనతిచేత వ్రాయబడది. నాటికాతడు పీఠాధిపతి. కనుక 1450-70 ప్రాంతపు రచన నవనాథ చరిత్ర.

గౌరన కాలమును గూర్చి చర్చించుచు గౌరన శ్రీనాథులు సమవయస్కులనిరి. 'ఎందుకంటే 1450 నాటికి - శివరాత్రి మాహాత్మ్యరచనా కాలానికి శ్రీనాథుని వయస్సు 75 ఏళ్ళుగా 'శ్రీనాథుడు' గ్రంథకర్తగారి అంచనా. బహుశా నవనాథ చరిత్ర రచనా కాలానికి గౌరన వయస్సు అంతే. కనుక గౌరన కాలం 1360/70 - 1450/60' అని నిర్ణయించిరి.

క్రీ.శే. చిలుకూరి వీరభద్రరావుగారు 'శ్రీనాథ కవి జీవితము' (పుటలు 248 - 251) నందు'.... 1450 సంవత్సరమునకు పిమ్మట శ్రీనాథ కవి మరల దేశాటనము ప్రారంభించి.... శ్రీశైల యాత్రకు బయలు వెడలెను. శివరాత్రి మాహాత్మ్య సమయమున శాంతభిక్షావృత్తి యతీశ్వరుడు.... తన ప్రియభృత్యు డగు శాంతయ్యను (శ్రీనాథునిచే గృతిగొమ్మని ప్రబోధించినట్లు శివరాత్రి

మాహాత్మ్యమున జెప్పబడినది.... హరిశ్చంద్రోపాఖ్యానమును ద్విపద కావ రచించిన గౌరన మహాకవి తన పెదతండ్రి పోతరాజు దేవరకొండ (పలియగు సింగయ మాధవక్షితి పాలమణికి మంత్రిగా నుండెనని చెప్పియ చేతను, సింగన మాధవ భూపాలుడు క్రీ.శ. 1423 లో రామాయణమును రచించినాడని వీని భార్యయగు 'నాగాంబిక' రాచకొండ ఉత్తరమున నాగా మను తటాకమును త్రవ్వించి వ్రాయించిన శిలాశాసనములో నుండుట గౌరన తన నవనాథ చరిత్ర పీఠికలో శాంతభిక్షావృత్తి యతీశ్వరుని విశే నభివర్ణించి యుండుట చేతను, 1430 ప్రాంతముననున్న పోతన మంత్రి త కుమారుడైన గౌరన 1450 ప్రాంతములో నుండుట సత్యమునకు విర గాకుండుటచేతను, గౌరన నవనాథచరిత్ర పీఠికలో శాంతభిక్షావృత్తి యతీ ప్రాభవమును విశేషముగా నభివర్ణించి యుండుట చేతను. శాంతభిక్షా యతీశ్వరుడు కూడ నాకాలము నందున్నాడనుట సత్యమునకు విరుద్ధము నమన్వయమిది సమంజసమని డాక్టర్ కొర్లపాటి శ్రీరామమూర్తి గారు 'శ్రీనా అను పుస్తకమున వ్రాసిరి. 12

శ్రీ బందారు తమ్మయ్యగారి యభిప్రాయమిది (రెడ్డి సంచిక 300-301). 'రాజమహేంద్రవరమును విడిచి వచ్చిన యాకడపటి దినము శ్రీనాథుడు మనశ్శాంతికై మఠలనొకసారి శ్రీశైలమునకు జని శాంతభిక్షా యతీశ్వరుని సందర్శించెను. అతడును భృత్యుడగు ముమ్మడి శాంతయ్య నొక శైవ ప్రబంధమును రచింపుమని యాజ్ఞాపించెను. వల్లెయని.... రచించె

నమన్వయమిది కూడ సమంజసమని డాక్టర్ కొర్లపాటి శ్రీ మూర్తి గారు 'శ్రీనాథుడు' అను పుస్తకమున వ్రాసిరి. 13

డాక్టర్ కొర్లపాటి శ్రీరామమూర్తి గారు 'శ్రీనాథుడు' అను గ్రం నందు తాడిపత్రి శాసనమును గూర్చి ఇట్లు ప్రస్తావించిరి. 14 'ఈ శాస నందలి శాంతయ 'శివరాత్రి మాహాత్మ్య' కృతిపతియేయని నిశ్చయింపవచ్చున పరీధావి సంవత్సరము శా.శ. 1394 (క్రీ.శ. 1472). ఈ శాసనమును యీతడు సిద్ధభిక్షావృత్తి యొద్ద ఉద్యోగియైనుండెనని తెలియుచున్నది. గ్రం నందున్న యీతడు శాంతభిక్షావృత్తి గాని సిద్ధభిక్షావృత్తి కాదు, శాంతభిక్షావృ విమ్మట సిద్ధభిక్షాచారమునకు వచ్చినట్లు కన్పట్టు చున్నది.....'

'కాడిపర్తి శాసనము నందు సిద్ధభిక్షావృత్తి ఆజ్ఞా..టుచు కెము దేవని శాంతయ్య యని కలదు..... కాని శాసనము నందు శక సంవత్సర సంఖ్యలేదు. 'పరీధావి సంవత్సర ఆశ్వీజ' అని కలదు. కాని వారము లేదు. వారమును బట్టి సంవత్సరమును నిర్ణయించుట సుకరము. కాని పరీధావి సంవత్సరము 1472 సంవత్సరమని శేషయ్యగారి నిర్ణయము. కాని 1472వ సంవత్సరము పరీధావి సంవత్సరము కాదు. దుర్ముఖి సంవత్సరము. పదునైదవ శతాబ్దిని 1432వ సంవత్సరము. 1492వ సంవత్సరము మాత్రమే పరీధావి సంవత్సరమగును. ఇందు శ్రీనాథుని కాలమున నున్న పరీధావి సంవత్సరము 1432వ సంవత్సరమే. 1432 వ సంవత్సరము పరీధావి సంవత్సరమగుటకు పరిగణనమే గాక శాసన ప్రమాణములు గలవు.

1. 'శాకాబ్దే పరీధావి నామ్ని శుగేర్యే మాఘ మాసే శుభే'
2. 'శ్రీ శుభాభ్యుదయశకవర్షంబులు 1354 అగు నేటి పరీధావి సంవత్సర వైశాఖ శు.... .... '

శక వర్షములు 1354 అనగా క్రీస్తు శకము 1432 వ సంవత్సరమే. కనుక కె (మి) దేవని శాంతయ శాసన కాలము 1432 వ సంవత్సరముగాని 1492 వ సంవత్సరముగాని యగుట నిర్ధారకము. శాసనమునందలి శాంతయ్య శివరాత్రి మాహాత్మ్య కృతి భర్తయైన శాంతయ్య యగుచో శాసన కాలము 1432 వ సంవత్సరమే అగును. అయిన 1432 వ సంవత్సరమున శ్రీశైలమున మఠాధిపతి సిద్ధ భిక్షావృత్తి ఆ సిద్ధ భిక్షావృత్తి యనంతరము శాంత భిక్షావృత్తి మఠాధిపతి యయినతనికిని శాంతయ్య భృత్యుడగుట సంగతము. శాంతభిక్షావృత్తి మఠాధిపతియైన కాలమే శివరాత్రి మాహాత్మ్య రచనాకాలము. ఈ శాసనమునుబట్టి శివరాత్రి మాహాత్మ్య రచనాకాలము 1440వ సంవత్సరమగుట స్థూల నిర్ణయము.' శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మ గారి అభిప్రాయము ననుసరించి శాంతభిక్షావృత్తి శాసన కాలము 1448 వ సంవత్సరమని స్పష్టీకరించిరి. అనగా నిది శాంతభిక్షావృత్తి 1448 సంవత్సరమున గలదనుటకు నిర్ధారకము.

'ముక్తి శాంతభిక్షావృత్తి యతీశ్వరుని శాసనకాలము 1448వ సం॥ము. కె (మి) దేవని శాంతయ్య శాసన కాలము 1432 వ సంవత్సరము కావచ్చును.

అయిన కె (మి) దేవని శాంతయ్య శివరాత్రి మాహాత్మ్య కృతి భర్త మమ్మ దేవయ శాంతయ్యయగుట సంగతము. 1432 వ సంవత్సరపు శాసనమున నున్న భిక్షావృత్తి సిద్ధభిక్షావృత్తి, అతని యనంతరము శాంతభిక్షావృత్తి మఠాధిపతియైన శాంతభిక్షావృత్తి కాలమును స్థూలముగా 1435-1455 సంవత్సరముల మధ్యకాలముగునని.' (శ్రీనాథుడు - పుటలు 173-174) డాక్టర్ కొర్లపాటి శ్రీరామమూర్తి గారు వక్కాణించిరి. 16 ఈ చర్చనుబట్టి గౌరన కాలము శ్రీనాథుని కాలమె నౌకచే. అది 1360-1450 ప్రాంతము.

గౌరన కాల నిర్ణయము వాదోపవాదములు :-

గౌరన తన రెండు గ్రంథములందు 'నవనాథ చరిత్ర, హరిశ్చంద్రోపాఖ్యానములందు' సింగయ మాధవుని మంత్రియగు 'పోతరాజు' తన పెదతండ్రి యని చెప్పుకొనినాడు.

1. దీనిని బట్టి శాసన ప్రమాణముతో శ్రీ వీరేశలింగం పంతులుగారు గౌరన 1440-50 ప్రాంతములందుండి యుండునని చెప్పిరి. 17

2. ఇది సరికాదని డాక్టర్ నేలటూరి వేంకటరమణయ్యగారు 'గౌరన 1500 1400 ప్రాంతముల నడుమ గ్రంథ రచనకు ఉపక్రమించెనని వ్రాసిరి. 18

3. శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు 'గౌరన మంత్రి-సింగయ మాధవుడు' అను వ్యాసమున పైన నేలటూరి వేంకట రమణయ్య గారు సూచించిన కాలము సమర్థించిరి. 19

4. శ్రీ చిలుకూరి పాపయ్య శాస్త్రిగారు నేలటూరి వారి, సోమశేఖరశర్మ గారి అభిప్రాయముతో ఏకీభవింపక గౌరన కాలము 1400 - 1450 మధ్య కాలమని వాదనిరి. ఈతని అభిప్రాయము వీరేశలింగము గారి అభిప్రాయముతో దాదాపు ఏకీభవించుచున్నది.

వాని పైన పేర్కొనిన వారందరును తమ వ్యాసములలో గౌరన శ్రీనాథుని కాలము వాడని అంగీకరించి స్పష్టపఱచిరి. గౌరన తన నవనాథ చరిత్రమును శ్రీశైల మఠాధీశ్వరుడగు శ్రీ ముక్తిశాంత భిక్షావృత్తి రాయ

కోరికచే ద్విపదలో రచించి శ్రీశైల మల్లికార్జునస్వామికి అంకితమిచ్చెను. ఆ సుక్తికాంత భిక్షావృత్తి రాయని ప్రేరణచే శ్రీనాథుడు 'శివరాత్రి మాహాత్మ్యము' రచించి. ఆ భిక్షావృత్తిరాయని ఆదేశానుసారము ముమ్మడి శాంతయ్యకు అంకిత మొనర్చెను. కావున నవనాథ చరిత్ర, శివరాత్రి మాహాత్మ్యములను రెండు గ్రంథములు శ్రీ సుక్తికాంత భిక్షావృత్తి రాయని ప్రేరణచే గౌరన శ్రీనాథులు రచించుట వలన వారిద్దరు సమకాలికులనుట స్పష్టము. దీనినిబట్టి గౌరన, శ్రీనాథుడు - శ్రీ సుక్తికాంత భిక్షావృత్తిరాయడు వీరు ముగ్గురి కాలము ఒక్కటేయనుటకు ఎట్టి సందేహము లేదు. గౌరన కాలమును గూర్చి పలువురు పరిశోధకులు పలువిధములుగా చెప్పిరి. వారి కాలనిర్ణయములు.

1.	వీరేశలింగముగారు	— 1380 - 1440 - 1450	
2.	చాగంటి శేషయ్యగారు	— 1385 - 1445	వీరిరువురి అభిప్రాయములు
3.	ఆరుద్రగారు	— 1385 - 1445	ఏకీభవించుచున్నవి.
4.	శ్రీపతి యశోదారెడ్డి	— 1380 - 1455	
5.	తేరాల సత్యనారాయణశర్మ	— 1356 - 1425	

పై పరిశోధకులు (విమర్శకులు) అందరు గౌరన కాలమును నిర్ణయించిరి. అందరి అభిప్రాయములలోను పది సంవత్సరముల తేడా కన్పించుచున్నది.

గౌరన తన రెండు గ్రంథములలోను (నవ. చరిత్ర. హరిశ్చంద్రోపాఖ్యానములందు) రాచకొండ పాలకుడైన సింగయ మాధవుని మంత్రియగు పోతరాజు తన పెదతండ్రియని చెప్పుట వలనను, మరియు పోతరాజు తమ్ముడగు అయ్యలమంత్రి తన తండ్రియని చెప్పినాడు. ఈ అయ్యలమంత్రి దేవరకొండ రాజ్యాధిపతియగు మాదానేనికి (మాదానాయకునకు) (క్రీ.శ. 1376-) మంత్రిగా పనిచేసినాడు. గౌరన పెదతండ్రి పోతరాజు మంత్రిగానున్న రాచకొండతోను, తండ్రి అయ్యలమంత్రి మంత్రిగానున్న దేవరకొండతోను సంబంధము కలిగియుండును.

రాచకొండ రాజులలో మాధవనాయుడేయుండ టుగ్గురుండుట వల గౌరన కాలనిర్ణయమును చేయుటకు కొంత ఇబ్బందిని కలిగించుచున్నది.

శ్రీ తేరాల సత్యనారాయణశర్మ గారు 'అవతారికలు - చరిత్ర' లో గౌరన మొదటి సింగయ పుత్రుడైన మాధవుని కాలమువాడే గాని, (అన 1361 - 1384) రెండవ సింగయ పుత్రుడైన మాదవుని కాలమువాడు మాత్రమ కాడని నిర్ధారించిరి. వీరి అభిప్రాయము ప్రకారము గౌరన కాలము 1356 1425 కాగలదు. దీనితో శ్రీనాథుని అవసానదశ యందు గౌరన యున్నట్ల తెలియును. 20

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి వారు ప్రచురించిన 'గౌరన హ శ్చంద్రోపాఖ్యానము' పీఠికలో శ్రీమతి యశోదారెడ్డి గారు 'గౌరన కాలమ 1380 - 1455 అని నిర్ణయించిరి. 21

శ్రీనిడుదవోలు వేంకటరావుగారు 'నవనాథ చరిత్ర' ప్రోత్సాహకుడగ శ్రీ ముక్తి శాంతభిక్షావృత్తి రాయని కాలమును గూర్చిన శాసనము శ్రీశైలములో ఒకటి కలదని, ఆ శాసనకాలము క్రీ.శ. 1449 అని, కావున గౌరన ఈ కాలమువాడే అని చెప్పిరి. 22 'కావున గౌరన కాలమును గురించి యశో గారు 1380 - 1455 అని, తేరాల సత్యనారాయణ శర్మ గారు 1356 - 142 అని నిర్ణయించినారు. వీరి అభిప్రాయములు సమంజసముగా కలవని శ్రీ రంగాచార్య గారు వక్కాణించిరి. 23

కావ్యరచనా ప్రచోదన

గౌరన కాలములో బౌద్ధమత శాఖలైన వజ్రయాన, సహజయాన, హీనయాన, మహాయాన మతములు ప్రసిద్ధి చెందియుండెను. ఆ విధముగానే జైన మతమునకు చెందిన దిగంబర శ్వేతాంబర శాఖీయులు కూడ కన్నడ ఆంధ్ర ప్రాంతములలో క్రియాన్వితులై యుండిరి. అన్నిటికన్న మించి బసవేశ్వరుని వీరశైవ మతము కర్ణాటక ఆంధ్ర ప్రాంతములలో సామాన్య ప్రజాభిమానమును చూరగొనుచుండెను. ఈ మతములన్నియు పరస్పరము వ్యతిరేకమైనను 'వర్ణాశ్రమ ధర్మమును' ఒక్కుమ్మడిగా ధిక్కరించుచుండెను. 'అవశ బ్రాహ్మణో నహంతవ్య' అని శివాధిక్యము నెంచిన నన్నెచోడుడు చెప్పుచుండగా[24] పాల్కురికి సోమనాధుడు దానిని పరపర చేయవలెనని ఉద్బోధించుచుండెను.[25] (బసవ పురాణము - ఆరవ ఆశ్వాసములోని అలియుమ కథ దీని ప్రబల తార్కాణము) బసవేశ్వరుడు తనకు వడుగు వలదని తండ్రితో వాదించినట్లు పాల్కురికి సోమనాథుడు బసవపురాణములో వ్రాసెను. ఆ సందర్భములో బసవేశ్వరుడు 'జాతి గోత్రాతీతు సద్గురు జాతు-జాతి గోత్ర క్రియాశ్రయు జే దెట్టుల కులస్థుడైయున్న యభవుని భక్తునికి నేకులంబని నిర్ణయించెదవు?[26] అ 'బ్రాహ్మణుడేనియు భక్తుడెట్లగును? బ్రాహ్మణుడెట్లగు భక్తుడేనియును? 'బహు దేవతా సేవ బ్రాహ్మణ పథము', 'వెలయాలి యట్టులవిప్ర మార్గంబు' అ బసవేశ్వరుడు తండ్రితో వాదించెను.[27] బసవేశ్వరుని బాసలలో 'భక్తు యెగ్గులు బట్టని బాస - భక్తులకుల మెత్తి పలుకని బాస' ఒకటి అని పాల్కురికి సోమనాథుడు పేర్కొనెను.[28]

నన్నెచోడుడు వర్ణాశ్రమ ధర్మములను అనుసరించెనని, వేదమత ప్రకారము యజ్ఞయాగాదులు గావించెనని, అతని కుమార సంభవముబట్టి తె యును.[29] ఈ దారుణ పరిస్థితులలో ఆంధ్రదేశము అట్టుడికినట్లుండె గౌరన శివాధిక్యము నెంచిన శైవుడైనను వర్ణాశ్రమ ధర్మములను పునః ప్రతిష్ఠి వగొనెను. నవనాథ చరిత్రను రచించుటలో వర్ణాశ్రమ ధర్మములను పు ప్రతిష్ఠాపనోద్దేశ్యము కూడ ఒకటియని స్పష్టమగును.

హరిశ్చంద్రోపాఖ్యాన - నవనాథ చరిత్రల పౌర్వాపర్యములు :

గౌరన రచించిన హరిశ్చంద్రోపాఖ్యానము, నవనాథ చరిత్రములలో ది ముందు రచింపబడెనో చెప్పుట కష్టము. కాని ఈ ఉభయ కావ్యములలో ప్రతిబింబించిన గౌరన కల్లోల మానసిక స్థితిని పరిశీలింపగా నవనాథ చరిత్రయే లి కావ్యమని తోచును. శివ కవులు మానవుల చరిత్రలను కావ్యవస్తువుగా స్వీకరింపక, 'శివలీలలు, శరణుల చరిత్రలు, వైదిక పురాణ గాథలు కావ్యవస్తువుగా స్వీకరింతురు. [30] దీనికనుగుణముగనే కన్నడ శైవ కవులైన హరిహరుడు పంపాశతకము, రక్షా శతకము, గిరిజా కల్యాణము, శివ శరణుల రగడలను, రాఘవాంకుడు సోమనాథచరితె, సిద్ధరామపురాణ, వీరేశచరితె, హరిశ్చంద్ర చరిత అను కావ్యములను రచించిరి. రాఘవాంకుడు 'హరిశ్చంద్ర' కావ్యమును రచించినప్పుడు అతని గురువైన హరీశ్వరుడు అతనిని ఆక్షేపించినట్లు తెలియును. గౌరన తొలిసారిగా రచించిన 'హరిశ్చంద్రోపాఖ్యానము' ఒక మానవుని చరిత్రయే. హరిశ్చంద్రుడు శివభక్తుడేయైనను ఒక రాజు, ఒక మానవుడు. గౌరనకు రాజులయందు విశ్వాసము సడలి వైరాగ్య భావము ప్రబలిన కాలములో నవనాథ చరిత్రను రచించెనని చెప్పవచ్చును. నవనాథ చరిత్రలోని పాత్రలు ముఖ్యముగా మత్స్యేంద్ర, గోరక్షనాథుల పాత్రలు సాక్షాత్ శివావతారములేయని గౌరన విశ్వాసము.

గౌరన తన వంశాదికములను గురించి విపులముగా నవనాథ చరిత్రలో పేర్కొనలేదు. సాధారణంగా కవులు తమ వంశాదికములను గురించి విపులముగా వారి ప్రథమ గ్రంథములోనే చెప్పుకొనుట పరిపాటి. గౌరన తన వంశాదికములను గురించి హరిశ్చంద్రోపాఖ్యానమున విపులముగా చెప్పుకొనుట వలన అదియే యాతని తొలికావ్యమని చెప్పనొప్పును. గౌరన తన్ను 'చతుర సామాన్య లక్షణ చక్రవర్తి' నని చెప్పుకొనుట వలన, [31] అతడు ఏదేని ఒక లక్షణ గ్రంథమును కూడ రచించి యుండునని ఊహించుటకు వీలున్నది. బహుశ అది గౌరన సంస్కృతమున రచించిన 'లక్షణదీపిక' కావచ్చును. గౌరన నవనాథ చరిత్రను శ్రీశైలములో రచించినట్లు నవనాథ చరిత్రను బట్టి తెలియును. గౌరన పలుచోట్ల తన కావ్యములో శ్రీశైల వర్ణనమును గావించెను. ముఖ్యముగా నాగార్జునుని శిష్యుడు సిద్ధ నాగార్జునుడు శ్రీశైలమును హాటకమయముగాచేయ సంకల్పించినట్లు

పేర్కొనుట వలనను (పుట 232 - 247), గోరక్షుడు శ్రీశైలమునకేగి అల్లమ ప్రభువుతో సంవాదము జరిపి, అతనివలన 'శూన్యలక్ష్యంబు, శివమార్గమోక్షంబు, సమ్యక్‌జ్ఞాన సాహోదయంబు' (పుట 231) తెలిసికొని, మహిమోపేతుడైనట్లు వర్ణించుట వలన గౌరన నవనాథ చరిత్రను శ్రీశైలములో రచించినట్లు తోచును. మరియు గౌరన నవనాథ చరిత్రలో యోగ, ఆధ్యాత్మిక విద్యలను గురించి, పునర్జన్మలను గురించి, తత్త్వమును, పరకాయ ప్రవేశమును గురించి చెప్పెను. హరిశ్చంద్రోపాఖ్యానమున ఇట్టి వానిని గురించి చెప్పలేదు. గౌరన నవనాథ చరిత్రమును శ్రీశైలములో రచించి, భ్రమరాంబికా భక్తుడై ఆమె అనుగ్రహమును బడసి ముక్తుడయ్యెనని భావింపవచ్చును. కావున గౌరన నవనాథ చరిత్రము మలి కావ్యమని చెప్పవచ్చును.

ఇష్ట దేవతాస్తుతి :

గౌరన హరిశ్చంద్రోపాఖ్యానములో సరస్వతిని స్మరించి బ్రహ్మను, ఎందుకు స్మరించలేదను ప్రశ్న జనించును. విష్ణువు, బ్రహ్మ - వీరిరువురు శివభక్తుల నుండి ఆవిర్భూతమైన వారే. కాబట్టి వీరిని ప్రత్యేకముగా స్మరింప నవసరము లేదని భావమై యుండెను గాబోలు. 'హరిశ్చంద్రోపాఖ్యానము'లో గౌరన మొదట శివుని తరువాత మహాశక్తిని స్తుతించి, ఆటు పిమ్మట వరుసగా విఘ్నేశ్వరుని, సరస్వతిని, కాళిదాసాది మహాకవులను స్మరించినాడు. తాను 'మాతనాయక పాదపూజాధురంధర'నని చెప్పినాడు. 32 అతడు హరిశ్చంద్రోపాఖ్యాన కృత్యవతారికలో 'భ్రమరాంబికా మహాశక్తి దయక మముల దయసేయ గోరిచి' నట్లు (హరి. పుట 323), మరియు కావ్యాంతములో తాను 'సత్యసంధుడు హరిశ్చంద్రుని చరిత, నిత్యసత్కీర్తులు నెగడ రచించి' నట్లు (హరి. పుట 324) పేర్కొనినాడు. తాను 'భ్రమరాంబప్రసాద సంప్రాప్త కవిత్వ, సుమహిత సామ్రాజ్య సుఖ పరాయణుడ' నని తెల్పినాడు. (హరి. పుట 324) దీనిని బట్టి ఇతడు శక్తిని ఉపాసించినాడని భావింపవలసియున్నది.

గౌరన తన 'నవనాథ చరిత్ర' కృత్యాదిలో 'భ్రమరాంబా సహిత మల్లికార్జున మహాదేవుని, హేరంబుని, భద్రకాళీ సహిత వీరభద్రుని, నందికేశ్వరుని, ప్రమథగణములను స్తుతించెను. 'అభిమత ఫలసిద్ధి నెరయునట్లు' 'భ్రమరాంబను' తన చిత్తమున భావించి సేవించెను. బాణాది సత్కవులను

మెచ్చుకొనెను (పుట 2). గౌరన హరిశ్చంద్రోపాఖ్యానము, నవనాథ చరిత్రములు రెండింటిలోను బాణ, కాళిదాసాది సంస్కృత కవులను మాత్రమే స్మరిం తెలుగు కవులందరినీ విస్మరించుటకు కారణము తెలియరాదు.

భిక్షావృత్తి :

ముక్తికాంతభిక్షావృత్తిరాయడు మహానంబరథ (?) జైన కోలాహలుడని, శ్వేతాంబర ప్రాణ వితత జీమూత జాత మహోదగ్ర ఝంఝానిలుం (పుట 8) అని గౌరన పేర్కొనెను. దీనినిబట్టి ముక్తికాంతభిక్షావృత్తిరాయ జైన మతములో ముఖ్యముగా శ్వేతాంబర శాఖను గర్హించినట్లు తెల్లమగును అతడు 'పర సమయాంభోధి బడబానలుం'డని (పుట 8) అని గౌరన పేర్కొనుట జరిగినది. కాని జైన శ్వేతాంబర శాఖనుతప్ప గౌరన మరి ఏ యిత మతములనుగాని, మత శాఖలనుగాని నిందించలేదు. గౌరన కాలము నాటి శ్వేతాంబరులు కూడ జైనాగమములను కాలదన్ని విలాసయుత జీవితమునకు అ వాటుపడినట్లు, శ్రావకుల నుండి కానుకలనుకూడ స్వీకరించుచు వచ్చినట్లు దక్షి భారతదేశములో జైనమత చరిత్రను బట్టి స్పష్టమగును. అందువలన విరాగియై గౌరన శ్వేతాంబరులను తీవ్రముగా గర్హించెనునాబోలు.

ముక్తికాంత భిక్షావృత్తిరాయని 'అవికల యోగ విద్యానిధి, అపరశివమూర్తి' అని గౌరన వర్ణించెను. అతడు 'రత్నసింహాసనమును అధిష్ఠించె నట. అతని కర్ణభూషణంబుల గల వజ్రమణులు వరగి నభోమణి ప్రభల నణగునట్లు ఉండినవట. అతడు 'స్వామిభ వర్గము గొల్వ రజితాద్రిమీద, బ్రహ మారగనున్న పరమేశు' డనునట్లుండెనట. యోగులు భోగులుగా పరివర్తి చెందుచున్న కాలమును ఈ వర్ణన సూచించును. అతడు కొలువులో బహు క గోష్ఠివిశేషములలో నుండగా అతనికి 'ఇప్పుడు గల సుకవీంద్రులలో, ఇత గుణములతోడను కుశలులు 'అలవడిన వాడెవ్వడను ప్రశ్న పుట్టెను. నవ ధానముగా అతనికి 'గౌతమ గోత్రజుడైన' గౌరన స్ఫురించెను. అతడు గౌర నుద్దేశించి శ్రీగిరి కవి పద్య ప్రబంధముగా వించిన నవనాథ చరిత్రను ద్విపదకావ ముగా వ్రాయుమని, దానిని శ్రీశైలపతి యగు మల్లికార్జునునికి అంకితమిమ్మ చెప్పి, కర్పూర పూరితంబైన తాంబూలంబు లొసగెను.' (పుట 6). ముక్తికాం

భిక్షావృత్తి రాయడు 'దుర్వారదైవ సింహుర మృగేంద్రుడు' (పుట 6) అని కవి పరిమెుక పర్యాయము చెప్పెను.

సర్వభోగముల ననుభవించుచు అభిప్రాయమా నున్నట్లు నటించుట వాల్జాన లక్షణము. 'అవిరళయోగ విద్యానిధి' యైన ముక్తికాంత భిక్షావృత్తి రాయడు 'రత్న సింహాసనసుద్ధిష్ఠించి' నభోమణి ప్రభలపై నఘగునట్లు సజ్జ రుచులు పరగిన కర్ణభూషణములను దాల్చియుండెను. సన్నెబోడుడు రాజై నను శివుని కొలువు పేరోలగమును ఇంత ధగధగాయమానముగా వర్ణించియుండలేదు. అతడు శివుని దళన సామాన్యములను, పచనమృతౌఘ ప్రవాహమును, కరతలారుణ దీప్తి కరుకుహ ద్యుతులను, ద్యుమ్మరీపులను మాత్రమే వర్ణించి, 'శివుడు దేవతల కెల్ల గరుణ గొలువిచ్చి పేరోలగమున నుండె' నని చెప్పి ముగించెను. 33

శ్రీశైల ప్రాంతము నందు జంగాలనుచు భిక్షులున్నారు. వారు భిక్షాటన వలన జీవింతురు. వారు తమ్ము జంగములమని చెప్పుదురు. భిక్షావృత్తి సంగడమునకు చేరిన వారు 'శ్రీశైల మల్లికార్జున స్వామి అర్చకులు' అని 'కాన్య సింహాసన (పుట 314) మున' పేర్కొనబడినది. 'జంగమక్కె కులవిల్ల, లింగక్కె ఒలవిల్ల' అను కన్నడ సామెత కలదు. జంగముప్రభేదముగల వారికి అన్ని కులములకు చెందినవారున్నారు. ముక్తికాంత భిక్షావృత్తి రాయడు జంగముడై గురుపీఠము నధిష్ఠించినట్లు తోచును.

భిక్షావృత్తి పంథ :

భిక్షావృత్తి పంగడము వారు శ్రీశైల మల్లికార్జున స్వామి అర్చకులు. శ్రీశైల పీఠము వృషభగణమునకు చెందినది. 'ఈ శాఖ వారు ఇష్టలింగధారులై నట్టి యజ్ఞోపవీత ధారులగుదురు. సారంగ మఠము వారు హరిహర సంగమ క్షేత్రములో విభూతికై పడివీరుతెచ్చు 'మేల్పావుడ' శాఖ వారు. జంగమ శాఖీయులలో అన్ని జాతుల వారున్నారు. 'జంగమక్కె కుల విల్ల లింగక్కె ఒలవిల్ల' అని కన్నడమున సామెత. బసవేశ్వరుడు అనేక జంగములకు 'ఇలువేల్పు' —అనగా వారి గోత్ర పురుషుడాయెను. నాయకణహట్ట తిప్పేరుద్ర స్వామి కాలములో (క్రీ.శ. 1760) అనేకులు లింగధారు జంగములైరి. తిప్పే రుద్రస్వామి ఆ జంగములకు 'ఇలువేల్పు' అయ్యెను. (తోంటద సిద్ధ లింగ కాలములో (క్రీ॥శ॥ 1480) ఏడుపందల 'బసగట్టు' లుండెను. తుంబూరు,

కొరటగిరి, మధుగిరి, పావగడ, గౌరిబిదనూరు (గౌరిబిదనూరు), కోలా
జిల్లాలోని కొన్ని ప్రాంతములలో వీరశైవ పంచమ శాఖ వారున్నారు. ఈ అని
పంగడములవారు అయ్యా - వారమువారు కావచ్చును. ఇది సనాతన వీరశై
సంప్రదాయము. ఈ వర్గము వారు 'అయ్య' అని చెప్పుకొను విధముననే శాస్త్రి
దేవరు, శర్మ, ఒడయరు, ఆరాధ్య, మఠ అను పేర్లు పెట్టుకొనుచున్నారు. [3]

నాథపంథ పండ్రెండవ శతాబ్దిలో కర్ణాటకలో వ్యాపించెను. శివు
ఆదినాథుడై అవతరించెను. 'నాథ' అనగా యాచకుడు, ఉపతాపకుడు, ఈశ్వ
రుడు, ఆశీర్వాద దాత - అని నాలుగు అర్థము లుండినటుల 'సిద్ధ సిద్ధాంతపద్ధ
అను గ్రంథములో చెప్పబడినది. మహేశ్వరుడు నాథ రూపములో లో
కల్యాణార్థమై భక్త గృహములకడ 'జయ్ అలఖ్ నిరంజన' అని భిక్షాట
చేయును. ఈ గురునాథుడు భక్తులొసగు యాచకత్వ రూప మాలిన్యము నం
టిని స్వయముగా స్వీకరించి భక్తుల అభీష్టములను నెరవేర్చి, వారికి మోక్షరూ
పరమపదమును అనుగ్రహించును. 'భిక్షా గురు ధర్మ కారుణ్య భిక్షా' నేటికి
వీరశైవులం దున్నది. 'ఉపతాపకుడు' అనగా అవిద్యాది పంచక్లేశములను ని
రించుటకు సమర్థుడు. 'ఈశ్వరుడ'నగా అణిమాది అష్టసిద్ధులుగల ప్రభువ
అర్థము, 'ఆశీర్వాద దాత' అనగా భక్తకోటి దుఃఖములను పరిహరించి వా
శుభమును కలిగించువాడని సిద్ధసిద్ధాంత పద్ధతి గ్రంథములో చెప్పబడిన
దీనిని యోగ సంప్రదాయ మందురు. [35]

వీరశైవమునకు ముఖ్య పీఠములు ఐదు. వానిలో శ్రీశైలపీ
మొకటి. ఇది కర్నూలు జిల్లా నందికొట్కూరు తాలూకాలో కృష్ణా నదీ తీ
మందున్నది. ఇది ఖాస్య సింహాసనమని ప్రసిద్ధి చెందినది. ఈ పీఠ పరంప
ఎక్కడను లిఖింపబడలేదు. వేర్వేరు కాలములలో జగద్గురు పండితారాధ్యుడు
మల్లికార్జున పండితారాధ్యుడు, శంకర శివాచార్యుడు, కేదారార్యుడు
దోనమార్యుడు— ఈ గురు పరంపరలో నున్నట్లగుపడును. దేవాలయమ
నకు వెనుక భాగమున ఈ పీఠ ప్రాచీన గురు పరంపరకు చెంది
మల్లికార్జున శివాచార్యుని గద్దియ యున్నది. ఈ పీఠాచార్యుడు గుంతకల్లు సూరి
సింహాసన మఠమునందు నెలకొనెను. ఆత్మకూరు (కర్నూలు జిల్లా)లో మా

వీరి మఠము ఒకటి కలదు. నేటి శ్రీశైల పీఠాధీశ్వరుడు శ్రీ వాగీశ శివాచార్యుడు. అంతకు ముందు శ్రీ నాగలూటి భిక్షావృత్తి శివాచార్యుడు ఈ పీఠాధీశ్వరుడుగా నుండెను.

డాక్టర్ చిలుకూరి నారాయణరావుగారు 'పండితారాధ్య చరిత్ర' పీఠికలో ఇట్లు వ్రాసిరి. 36

'శ్రీశైలము మీద అయిదు ముఖ్య మఠముల స్థాపితములయిన వనియు, వాటిలో 'వీరశైవ సిద్ధ భిక్షావృత్తి మఠము' ప్రసిద్ధి కెక్కినదనియు శాసన పరిశోధకులంటున్నారు. కాని, ఈ మఠమును గురించి శాసనములేమియు చెప్పకున్నవి. వీరశైవ సిద్ధ భిక్షావృత్తి అయ్యవారు అనే వ్యక్తి శక 1474 (క్రీ.శ. 1552) సంవత్సరములో కర్నూలు జిల్లాలో, నందికొట్కూరు తాలూకా, ఆత్మకూరు గ్రామములోని సిద్ధేశ్వర స్వామి వారి ఆలయమునకు అయిదు తూములభూమి దానము చేసెనట్లున్న (సూయెలు: ప్రాచీన చారిత్రక విషయముల జాబితాలు : సంపుటము 1, పుట 87, దత్తమండలముల శాసనములు పుట 456, నం 125 రు) కడప జిల్లా, పుల్లంపేట తాలూకా, ఓబలి గ్రామములోని సంగమేశ్వరాలయములోని ఒక శాసనములో పై అయ్యవారి ముద్రాకర్త అయిన మందుల బసవయ్య సమక్షములో వీరముష్టి సింగారము వీరయ్య ఓపిలి గ్రామము నుంచి తనకు రావలసిన ఆదాయమును వీరేశ్వరాలయమునకు దానము చేసినాడనియు వీరశైవ సిద్ధ భిక్షావృత్తి అయ్యంగారి శిష్యులయిన పర్వతయ్య, అతని భార్య శక. సం 1440 (క్రీ.శ. 1518) శ్రీశైల మల్లికార్జునునకు దానము చేసినారనియు (ఎ.పి.రి. 1915, 12 నం) మూడు ప్రమాణముల మాత్రము కనబడుచున్నవి. శ్రీశైలము మీది వీరశైవ భిక్షావృత్తి మఠము ఇతని పేరనే వెలసి ఉంటుందను కొంటే, అది పదహారో శతాబ్దమునుంచియు ఉన్నదని మాత్రము చెప్పవలెను. అంతకు పూర్వపు శాసనములలో ఈ మఠము పేరు కానరాదు? 'శాసనముల ప్రకారము శ్రీశైలము మీద ఉండే మఠములు. 1. నరలోక సూరియన్ తిరుమడము (ఎ.పి. రిపోర్టు 1915, నం 4) ఈ శాసనము త్రిభువన చక్రవర్తిన్ కోనేరిన్ మైకొండాన్ అనే రాజు పదమూడో సంవత్సరము 306 దినము నాటిది. 2. బసవ మఠము, శక 1451 (క్రీ.శ. 1529) సంవత్సరమునాటి శాసనము 3. గణమఠము 4. అరసిమఠము

5. కలుమఠము (ఎ.పి. రిపోర్టు 1915, సం 41, శక 1527 క్రీ.శ. 1405)
6. సారంగ మఠము (ఎ.పి. రి. 1915, సం 44, శక. 1507) (క్రీ.శ. 1585)
7. గోళగి మఠము (కర్నూలు జిల్లా, మార్కాపురం తాలూకా, త్రిపురాంతకము, (ఎ.పి. రిపో 1915, సం 195, శక. 1174) క్రీ.శ. 1252 కాకతీయ గణపతి దేవునిది) అనేవి తెలియవస్తున్నవి. వీటిలో నరాలోక స్వామియన్ తిరుమఠ మున్ను, గోళగిమఠమున్ను పురాతనములు. వీటిలో ఏకోరాముడో, పండితా రాధ్యుడో స్థాపించిన మఠమేదో తెలియరాదు.'

దీనిని బట్టి వీరశైవ సిద్ధ భిక్షావృత్తి మఠము వారు గౌరన అనంతరము అనగా క్రీ.శ. 1518 లేక క్రీ.శ. 1652 ప్రాంతములలో ఉన్నట్లు స్పష్టమగును. 'శూన్యసింహాసన' గ్రంథకర్త శ్రీ ఓ. యన్. లింగణ్ణయ్యగారి అభిప్రాయమునసరించి నేటి నాగలూటి భిక్షావృత్తి శివాచార్యుడు ఏదియో ఒక మఠమునకు అధికారిగా నున్నట్లు తెలియుచున్నది. క్రీ.శ. 1518 నుండి నేటి వరకు వీరశైవ సిద్ధ భిక్షావృత్తి గలవారు మఠాధిపతులై ఉండగా గౌరన కాలము లోనే (క్రీ.శ. 1450) లేరని చెప్పజాలము. క్రీ.శ, 1518 క్రీ.శ. 1450 సంవత్సరముల నడుమ రెండుమూడు తరముల వ్యత్యాసమే కలదు. అయినను నవనాథ చరిత్ర రచనకు గౌరనను ప్రోత్సహించిన మఠాధిపతి 'వీరశైవ భిక్షావృత్తి రాయడు' అని కాకుండ కేవలము 'ముక్తి శాంత భిక్షావృత్తి రాయడు' అని గౌరన పేర్కొనుటచేత ఇతడు సిద్ధభిక్షావృత్తి రాయనికి ప్రాచీనుడు. భిక్షావృత్తి గలవారి నందరిని 'వీరశైవ సిద్ధ భిక్షావృత్తి అయ్యంగార్లు, అని పిలుచుట సర్వ సామాన్యమే కావున గౌరన దీనిని చెప్పకుండ విడిచిపెట్టి యుండవచ్చును.

ముక్తి శాంత భిక్షావృత్తి రాయని భిక్షావృత్తి మఠము :—

గౌరన శ్రీశైల భిక్షావృత్తి మఠమునకు చెందిన వీరశైవ ముక్తి శాంత రాయని ప్రోత్సాహముతో నవనాథ సిద్ధులను గూర్చిన 'నవనాథ చరిత్రము'ను రచించి శ్రీశైల మల్లికార్జున దేవునికి అంకిత మిచ్చెనట. శాంతభిక్షావృత్తి కదళీ భిక్షావృత్తికి దగ్గర వాడనుద్దైనట్లు తోచును.37 'కదళీభిక్షావృత్తి' శ్రీశైలము నందలి 'అక్కగవి'కి సుమారు 10 కిలోమీటర్ల దూరమునగల కృష్ణానదికి అవతల యున్న కదళీవనము వద్దగల కదళీ భిక్షావృత్తి మఠమునకు అధిపతి

అయ్యెను. బుగ్గవాగు సమీపమున అక్కగవి వద్ద క్రీ॥శ॥ 14వ శతాబ్దమునకు చెందిన ఒక శాసనము కలదు. దానిని బట్టి శ్రీగిరి దేవయ్య అను నాతడు ఆ మఠమును నిర్మించినట్లు తెలియును. 38 ఇతడు గౌరన పేర్కొన్న శ్రీగిరి అయ్యగారు అవునో కాదో తెలియదు. గౌరన చెప్పిన దానిని బట్టి అతడు తెలుగులో నవనాథ చరిత్రమును పద్య కావ్యముగా రచించి యుండవచ్చును. ఈ కృతినేడు అనుపలబ్దము. కదళీ భిక్షావృత్తి మఠమేకాక శాసనములలో వీరశైవ భిక్షావృత్తి మఠము, సిద్ధ భిక్షావృత్తి మఠము, అజాతి వీరశైవ భిక్షావృత్తి మఠములు కూడ పేర్కొనబడినవి. ఈ మఠములన్నియు వేర్వేరు సంస్థలలో లేక శ్రీశైలము నందున్న ఏకైక భిక్షావృత్తి మఠమునకు చెందిన శాఖలో తెలియదు. కొందరు పండితుల అభిప్రాయమును బట్టి చూడగా వెను కటి పాశుపత మఠములు కాకతీయ యుగములో ఆరాధ్య వీరశైవుల యొక్క భిక్షావృత్తి మఠముగా పరివర్తన చెందెను. 39 అయితే పాశుపతులు రాజాశ్రయము కొరకు కాలక్రమములో ఆ మఠములను విడిచిపెట్టిరని, శైవ మఠముల ఆనాడు విజృంభించుచున్న ఆరాధ్య వీరశైవులకు అవకాశమిచ్చెనని తోచును. 40

భిక్షావృత్తి మఠమునకు చెందిన రెండు తామ్ర శాసనములు నేటికి లభించినవి.

1. అలంపురమునకు చెందినది. దాని కాలము క్రీ॥శ॥ 1467. దీనినిబట్టి విజయనగర రాజు మల్లికార్జున రాయని అనుజ్ఞపై శ్రీశైల సింహాసనమును అధిష్ఠించిన కదళీ భిక్షావృత్తి రాయని అనుమతితో 'పెదకాచెప్ప' వశయలింగారు గంగులపల్లి సమీపాల్ల వద్ద 'సారంగపుర'మను పేరుగల ఒక గ్రామమును నిర్మించి దానిని కెమిదేవుని వీరయ్యగారికి దానము చేసెను.

2. ఇది క్రీ॥శ॥ 1506కు చెందినది. దానిని బట్టి కాంతయ్య కుమారుడు, వీరయ్య మనుమడు, కెమిదేవునికి మునిమనుమడైన 'కుమార లింగయ్య' సిద్ధ భిక్షావృత్తి అయ్యంగారికి (శ్రీశైల వీరశైవ మఠాధిపతి) ఆజ్ఞాధారిగా వుండెను. సిద్ధభిక్షావృత్తి అయ్యగారు రామసముద్ర గ్రామమును పదముగ్గురు (13) మహాజనులకు (బ్రాహ్మణులకు) దానముగా నొసగెను. తన తల్లి రామమ్మ, పిన తల్లులు శివసాయుజ్యమును పొందిన సమయములో ఇట్లు జరిగెను. ఇట్లు ఈ వీరశైవ అయ్యగార్లకు సంబంధించిన నాలుగు శాసనములు మనకు లభించును.

కెమిదేవుడు, అతని కుమారుడు వీరయ్య, అతని కుమారుడు కాంతయ్య, అతని కుమారుడు లింగయ్య. వారి కాలము సుమారు క్రీ॥శ॥ 1450 - 1630. శ్రీశైలములో గల సారంగ మఠము భిక్షావృత్తి మఠమునకు శాఖా మఠముగా వుండెను.

ఈ కుటుంబమునకు చెందిన కాంతయ్య గొప్ప పలుకుబడిగల వ్యక్తి అని, 'వెలుగోటి వారి వంశావళి' అను గ్రంథమును బట్టి అతనికిని, విజయ నగర పరిపాలకుడైన కృష్ణదేవరాయ, అచ్యుతరాయలకును ఘర్షణ ఏర్పడెనని అతడు విజయనగర పరిపాలకులకు సామంతు లైన 'గని తిమ్మనాయని' చేతిలో ఓడిపోయెనని తెలియును. కాంతభిక్షావృత్తి అయ్యగారిని వెలమ కుటుంబములో వెనుకటి తరమునకు చెందిన 'లింగమనేడు' అను నాతడు శ్రీశైల మఠాధిపతిగా జేసెనని తెలియును. 41 ఈ సందర్భములో ప్రస్తావింపబడిన కాంతభిక్షావృత్తి అయ్యగారు ఎవరో తెలియదు.

శ్రీ పి. వి. పరబ్రహ్మశాస్త్రిగారు యుక్తిఁ కాంతభిక్షావృత్తి రాయడు వీర శైవ మఠమునకు చెందినవాడని నృష్టీకరించిరి. కాని గౌరన నవనాథ చరిత్ర ములో 'వీరశైవ' అను పదము కనిపించదు. కవి వీరశైవ మతాభిమాని అని చెప్పుటకు కూడ వీలుపడదు.

కవి కుల గోత్ర - మనస్తత్వములు

1. కులగోత్రములు ;

'భువనిమీది విలసు బ్రాహ్మణంబుతో పొత్తు వదల లేను నేను బసవ లింగ అని పండితారాధ్యుడు 'శివతత్త్వసారము'లో పేర్కొనుట ద్వారా శివుడు కుల గోత్రములకు అతీతుడను సిద్ధాంతమును తిరస్కరించి, బ్రాహ్మణాధికత్వను చాటిచెప్పెను. ఆ విధముగానే 'నవనాథ చరిత్ర'ను ద్విపద కావ్యముగా రచించిన గౌరన కృత్యాదిలో తన కుల గోత్రములను స్వయముగా చెప్పక 'భ్రమరాంభికా పరస్పా విచిత్ర విమల సాహిత్య ప్రవీణాధికుండ'నని ఒక చేతితో వ్రాయుచు, రెండవ చేతితో గౌరన 'కుల శీలములు' గలవాడని, 'గౌతమ గోత్రజుండ'ని కృతి ప్రోత్సాహకర్త యుక్తిఁ కాంత భిక్షావృత్తి రాయనిచే చెప్పించెను. 'కర్పూర పూరితంబైన తాంబూలంబులను' యుక్తిఁ కాంత భిక్షావృత్తిరాయనిచే అందుకొని,

తన హృదయ పద్మములో భ్రమరాంబను నిలిపి 'పరశివ సమయ నిర్వాణ ధుర్యుడు' అయిన ముక్తి కాంత భిక్షావృత్తి రాయనికి శివుడు 'అనవరతాభ్యుదయాభివృద్ధి', ఘనతపో రాజ్య సౌఖ్యప్రసిద్ధు' ల నొసగుగాక అని ఆశీర్వదించెను. 'కమలజ విష్ణు సేవ్యమానుడైన శ్రీ మల్లికార్జునునికి, శ్రీ మహాదేవునికి— అనగా శివునికే ఈ కావ్యమును అంకిత మిచ్చెను. "బ్రహ్మ శిరోహరు బ్రమథైక వంశ్యు-బ్రహ్మ వంశ్యుండని భావించెదెట్లు? జాతిగోత్రాతీతు సద్గురు జాతు జాతి గోత్రక్రియాశ్రయుజేసెదెట్టు? ల కులస్థుడై యున్న యభవుని భక్తునికి నేకులంబని నిర్ణయించెదవు? అని బసవుడు తనకు వడుగువలదని తండ్రితో వాదించిన సందర్భములో ప్రశ్నించెను. (బ.పు.పుట-16) అయినను కులగోత్రములను పాటించు గౌరనకు 'భ్రమరాంబికా వరప్రాప్తి' ఎట్లు లభించెనో తెలియదు.

గౌరన తాను శైవుడనని చెప్పికొన్నను, వైదిక మతము పట్లగల అభిమానమును వదలుకొనలేకపోయెను. అందుచేతనే 'నవనాథ చరిత్ర' లో శైవాచారములను ఎంత శ్రద్ధగా వర్ణించెనో వైదికాచారములను కూడ అంతే శ్రద్ధతో వర్ణించెను. 'ఈతనికి శైవమతమునందంత పట్టుదలలేనట్లున్నది.' అని పీఠికాకర్త శ్రీ.శే. కోరాడ రామకృష్ణయ్యగారు కూడ చెప్పిరి. నవనాథ చరిత్రలోని శ్రీనగ వర్ణన, హరిశ్చంద్రోపాఖ్యానములోని విశ్వామిత్రాశ్రమ వర్ణన ఒకదానితో నొకటి సామ్యము కలిగి, 'ఒకటి శైవ మహాక్షేత్రమున్ను, రెండవది వైదికాచారసంపత్తిగల ఋష్యాశ్రమమును అయి సందర్భరమణీయములై యున్నవని' పేర్కొనిరి.(పీఠిక పుట14). ఇది సందర్భ రమణీయమను మాటట్లుండగా, గౌరనలోని వైరుధ్యాలను సూచించును.

కవి మనస్తత్వము :

గౌరన శివాధిక్యమును మన్నించిన వాడైనను వర్ణాశ్రమ వ్యవస్థయందు దృఢవిశ్వాసముకలవాడని స్పష్టమగును. ముక్తికాంత భిక్షావృత్తి రాయడు కూడ ఈ వ్యవస్థను బలపరచినవాడగుటచేత 'కులశీలములను' గలిగిన గౌరననే కావ్య రచనకు ప్రోత్సహించెను. బసవేశ్వరాదులు శివుడు కులగోత్రాతీతుడని నొక్కి వక్కాణించిరి. గౌరన వర్ణవ్యవస్థయందు విశ్వాసముగల

వాడగుటచే తన కులగోత్రములను గూర్చి చెప్పికొనెను. వర్ణవ్యవస్థను నిః లించదలచిన వాడగుటచే పాల్కురికి సోమనాథుడు పండితారాధ్యచరిత్రలో ఇ 'బసవన్న యిలువుట్టు జానిన కొడుక' (దీక్ష పుట 14) నని చెప్పికొనె గొరన నాథులలో ప్రముఖుడైన మత్స్యేంద్రుని నోట కూడ కులశీలము తడవించెను. (నవ. చ. పుట - 158)

కలియుగములో 'సామర్థ్యమును దగ్గు జడతయు గల్గు
సంతతము మేనుల నాశ్రిమ ధర్మ
ములు నల్ప మాచారములు గర్మములును
గలిగి వర్తిల్లును'.... ....(నవ.చ. పుట 24)

అని గొరన పేర్కొనెను. మాల్యవంతములో మీననాథునికి హోమాగ్ను వేదనాదములు వినబడినవి. పర్ణశాలలు కనబడినవి. (నవ.చ.పుట 98). నాథసంప్రదాయమునకు వ్యతిరేకమైన భావము. నాథులు తపస్సును గ్ర నట్లు ఆ సంప్రదాయ చరిత్రనుబట్టి తెలియును. విరూపాక్షనాథుడను ఒ పులిని చంపి, ఒక విప్రుని, అతని భార్యా పుత్రులను కాపాడెను. అ మృగయా వినోదార్థమై వచ్చి ఒక కొలనిలో నీరుత్రావపోవుచు ఆపులిని చ కొట్టబోయెను. అంతకుముందే నీరు త్రావవచ్చిన విప్రుని కుటుంబము ఎదురుగాపడగా అది విప్రుని తీవ్రముగా గాయపరచి, అతని భార్యవెంట పడె అప్పుడు రాజు దానిని బాణముతో కొట్టి విప్రకాంతను రక్షించెను. గాయప విప్రుడు శ్రీపుడు. రాజు అతనిని తోడ్కొనిపోయి సేదతీర్చెను. కాని అతడు పోవు స్థితిలో నుండెను. తనకుమారుని చేరబిలిచి తాను నడపెడి ఆ విధులను కొనసాగింపుమని, నిత్యము వేద శాస్త్రాభ్యాసము చేయుమని నుగివె ఇంకమీరు మునిపల్లెలో నుండుడని భార్యాపుత్రులకు చెప్పెను. ఈ సంద ములో 'కులశీల మేమరకుండు' మని (పుట 129) భార్యను హెచ్చరించెను.

తక్కిన నాథులందరికిని ప్రియశిష్యుడైన గోరక్షుని చేతనే యిప్పించిన మత్స్యేంద్రనాథుడు రాజపుత్రుడైన చౌరంగి గోపాలకుడైన గో లకు మాత్రమే స్వయముగా దీక్షనొసగెను. ఆ తర్వాత దీక్షపొందిన వారి శూద్రులెవ్వరును లేరు. వారిలో అత్యధికులు బ్రాహ్మణులేనని తెలియు మత్స్యేంద్రుడు చెప్పిన ప్రకారము గోరక్షుడు పైనపేర్కొన్న విప్రకుమా

నికి దీక్ష యొసగెను మేఘధ్వని చేత జనించినందువలన అతనికి మేఘనాథు డని మత్స్యేంద్రుడు నామకరణము గావించెను. (పుట 134.) ఆ విప్రకుమారుని కాపాడిన రాజగు విరూపాక్షుడు తన్ను సిద్ధునిగా చేయుమని మత్స్యేంద్రుని ప్రార్థింపగా, అతడు సందేహించెను. దానికి కారణమేమి? అతడు విప్రుడు కాడు. 'విరూపాక్షుడు పూర్వ జన్మమున కళింగ దేశీయుడైన ఒక సద్బ్రాహ్మణుని పుత్రు' డనిన ఆకాశవాణి వాక్యములను విశ్వసించి గోరక్షునితో అతనికి యోగ విద్యాభ్యాసములను దెలుపుమని ఆజ్ఞాపించును. గోరక్షుడు బ్రాహ్మణ కుటుంబమున జన్మించినట్లు, 'భక్తిసార నవనాథ చరిత్ర'ను బట్టి తెలియును.[42] గౌడ దేశమున చంద్రగిరి అను పట్టణముండెను. మత్స్యేంద్రుడు దేశాటన చేయుచు ఆ పట్టణములో భిక్షాటనకై ఒక విప్రుని ఇంటికరిగెను. ఆ విప్రదంపతులు సంతాన హీనులు. మత్స్యేంద్రనాథుడు ఆ విప్రకాంతకు ఒక చిటికెడు భస్మమునిచ్చి దీని వలన నీకు సంతాన ప్రాప్తి అగునని చెప్పిపోయెను. కాని ఆమె యిరుగుపొరుగు అమ్మలక్కల మాటలను విని ఆ భస్మమును పెంటకుప్పలో పారవైచెను. ఆ పెంటకుప్పనుండి ఆవిర్భవించిన వాడే గోరక్షుడని తెలియును.[43] గౌరన ఈ వృత్తాంతమును మరుగున పరచి గోరక్షుడు రాజమహేంద్రుని పశువుల కాపరిగా నుండినట్టుల రచించెను.

సింహాళుడను రాజు యొక్క కన్యను వలచి ఎన్నో కపటోపాయముల పన్నిన పంచక పురోహితునికి ఎట్టి రాజదండనము విధింపబడలేదు. 'కామమునకు ముదుకకు ఘనము' (నవ.చ. 3-140 నుండి 155) అని విప్రుని నోట పలికించి అతనిని అపహాస్యము చేయుటతోనే గౌరన తృప్తిచెందుట ఆశ్చర్యమును కలిగించును.

జైన, వైదిక, శైవ కవులనేకులు మున్యాశ్రమ వర్ణనలు చేయుచు అచ్చట పశుపక్ష్యాదులు పరస్పరవైర భావములనుడిగి వసించినట్లు చెప్పుట కలదు. ఆ విధముగానే గౌరన కూడ చతుర్థాశ్వాస ప్రారంభములో మున్యాశ్రమ వర్ణనము తలపింపజేయును. అచ్చటి మునికుమారులు సమిత్కుశ కందమూలఫలములను అన్వేషించు చుండిరి. మునులు దాలుగడ్డములు, కుండలములు మెడలవేళ్ళలు జన్నిదములు, వ్రేళ్ల దర్భలు, మూతిపూతలు.... నుండ రుద్రాక్ష తావళములు కలిగియుండిరి. (నవ. పుట 166). వారు శివయోగులవలె కనబ

దురు. వారు మత్స్యేంద్రుని శివావతారముగానే భావించిరి. తమ మఖశాలలను జూచి తమ్ము కృతార్థుల జేయుమని వారు మత్స్యేంద్రుని కోరిరి. నాథ సంప్రదాయులకు తపస్సు మీద ఎట్టి విశ్వాసమును లేదని నాథ సంప్రదాయ చరిత్రలను బట్టి తెలియును. అట్టియెడ 'మఖశాలలను' వారు ఆదరింతురని చెప్పలేము కదా! నన్నెచోడుని 'కుమార సంభవము షష్ఠాశ్వాసములో మాత్రమే యిట్టి వర్ణనము కలదు. ఆ ఆశ్రమములో 'సకలాభీష్ట విరక్తులు మౌనులు' (కు. సం 6-60), 'నిష్ఠాపరులురు వేదానుష్ఠాన సమాదరులు' (కు. సం 6-61), 'మహామహేశ్వర తత్త్వనిష్కృత బుద్ధులు, సిద్ధులు (కు. సం 6-62). వారు దివ్యఋషులు, ఆది దివ్య ఋషుల పల్లి, నాథులు యజ్ఞ యాగాదులకు వ్యతిరేకులు. గౌరన శివాద్వైతమునకు నాథమత ప్రచారము గావించెనని దీనినిబట్టి స్పష్టమగును. బసవేశ్వరుడు 'పుట్టినాడ కులము వరులు వోనాడ' అని చెప్పెను. 44 మరియు రుద్రాక్ష భసితాది ముద్రలు దాల్చి, క్షుద్ర ముద్రలు, దాల్పగూడునే చెప్పుమా' అని గద్దించెను. 45 యజ్ఞయాగాదులను నిరసించెను.

భల్లూకముచే గాయపడిన చండాల పురోహితుడు మత్స్యేంద్రునికి అగపడెను. విప్రుడు కుమ్మరి దారుణ కృత్యముగావించెనని మత్స్యేంద్రునికి తెలిసినను 'ఇతని దుర్గుణము మాకెన్న నేమిటికి' (పుట 157) అని పలికెను. తనకు దీక్ష నొసగుమని చండాల పురోహితుడు కోరగా మత్స్యేంద్రుడు కలకల నవ్వి 'నీవంటి బ్రాహ్మణునికి నుపదేశమిక మఱెవ్వరికిచ్చెదవేము నీకులంబట్టిది' (పుట 158) అనెను. కాని అతడు విప్రుని శీలమును శంకించి అతనికి గోరక్షునిచే దీక్ష యిప్పించదయ్యెను. 'పొమ్మెక్కడికైన' అని చెప్పెను. దీనినిబట్టి దీక్షాధారణలో కులశీలములు రెండింటికిని ప్రాధాన్యమీయబడినట్లు తెలియును. చండాల పురోహితుడు ఉపదేశము పొందుటకు కులమురీత్యా అర్హుడని, కాని శీలము రీత్యా అనర్హుడని మత్స్యేంద్రుని భావమైనట్లు తెలియును. అయితే సచ్చీలము గలిగిన నీచ జాతికి మత్స్యేంద్రుడు ఉపదేశమిప్పించిన జాడ లేవియు కానరావు. నాథ సంప్రదాయమును బట్టి వారి మతము కులగోత్రముల కతీతమైనది. వారు చేయునగా శివుడు అతులుడు. శివావతారమైన మత్స్యేంద్రుని నోట ఈమాట వెలువడుట ఉచితమా? అని సందేహము కలుగును. నాథుల దేశ సంచారముగావించుట, వీలునకు వ్యతిరేకముగా ప్రచారము చేసినట్లు

వారి సంప్రదాయ చరిత్ర ఉద్ఘోషించును. కాని వర్ణాశ్రమ వ్యవస్థను కాపాడుట నాథుల లక్ష్యములలో నొకటని గౌరన చిత్రించుట అది నాటిస్థితినే సూచించును. ఉదాహరణకు నవనాథ చరిత్రలో గోరక్షుని వృత్తాంతము (పంచమాశ్వాసము) పరిశీలింపుడు:- 'చనవరి' అను మంత్రి రాజు దురాలోచనమును గమనించి అతనిని తూలనాడెను. రాజు నాథుడైన గోరక్షనాథుని చంపింపదలచెను. 'చనవరి' అను మంత్రి అతనిని మందలించుచు.... 'దేవయాతపట కర్మమునదగునె వర్ణాశ్రమ ధర్మ బోధకుల దెగనాజ్ఞ సేయ ధాత్రీనాయకులకు' (పుట 260) అని ప్రశ్నించెను. దీనినిబట్టి నాథుల ఉద్దేశ్యము 'వర్ణాశ్రమ ధర్మ పునః ప్రతిష్ఠాపన మని' గౌరన చెప్పదలచెను. కాని యిది వాస్తవమును తలక్రిందులు చేయుటయే యగును. గౌరన నాథుల సంప్రదాయమును సరిగా అవగాహన చేసికొనలేదా? అని సందేహింపవలసి వచ్చును. అట్లుగాక అతడు బుద్ధిపూర్వకముగానే నాథులను తన లక్ష్యసాధనకు— 'వర్ణాశ్రమ ధర్మ పునః ప్రతిష్ఠాపనకు' ఉపయోగించె నేమో!

జైన తీర్థంకరులందరును పూర్వజన్మ స్మరణను కలిగి యుందురు. వారిలో ఒకరైన నేమినాథునికి అష్ట జన్మముల జాతి స్మరణ కలిగెను. నవమ జన్మములో అతడు తీర్థంకరు డయ్యెను. [46] పూర్వ జన్మము నందు చేసిన సుకృత దుష్కృతముల ప్రభావము మరు జన్మమునందు తప్పకయుండునని వైదిక మతము చెప్పును. జైన తీర్థంకరుల ప్రకారము మానవులందరు ఒక జన్మము లోనే విముక్తి పొందుదురు. వారి మతము ప్రకారము స్వర్గము లనేకము. ఈశ్వరుడు మానవుల సుకృత దుష్కృతములకు కర్త గాడు, అతడు మానవులను వారి దుష్కృతములను బట్టి శిక్షింపడు, వారి సుకృతమును బట్టి విశేష సుఖములను కలిగింపడు. మానవులే తమ సుఖ దుఃఖములకు బాధ్యత వహింతురు. వైదిక శైవ ధర్మములు జైనుల అభిప్రాయములతో విభేదించును. 'కర్మాధీశుఁడీశుండు కర్మఫలదాత మాయువనాపతియే' 'మేటి కర్మము గర్త ప్రేరకుఁడు' అని పాల్కురికి సోమనాథుడు చెప్పెను. [47] ఈ జన్మములో పాపములు చేసిన యెడల రాబోవు జన్మములో తగు ఫలితమును అనుభవింపక తప్పదని మానవులను హెచ్చరించును.

రాచరిక వ్యవస్థపై గౌరన ఆగ్రహము :

భారతదేశ చరిత్రను సూక్ష్మముగా పరిశీలించినయెడల అనేక మత ములు రాజాశ్రయము లభించినట్లు తెలియును. క్రీ.శ. 8వ శతాబ్దిలో బెంగ పాలరాజు బౌద్ధమతము నుండి వైదొలగి శైవమతమునకు ఆశ్రయమిచ్చె క్రీ.శ. 11-12 శతాబ్దులలో ఘూర్జర దేశములో మూల (సిద్ధ) రాజు కూడ శై మతమునకు ఆశ్రయమొసగెను. అటు పిమ్మట కుమార పాల ఘూర్జర జైనమతమునకు పట్టుకొమ్మగా నిలిచెను. ఇట్లే దక్షిణ దేశములో రాజులనేక జైన, శైవ మతములకు ఆశ్రయమిచ్చినట్లు చరిత్రను బట్టి తెలియును. రాజాశ్రయములేక జీవించిన మతము వీరశైవ, నాథమతములు రెండే తోచును. కావ్యములో అచ్చటచ్చట రాజ నిందచేయుటచే గౌరనకు రాజరిక సంధు విశ్వాసము లేదనిపించును. ఏది ఏమైనను భోగలాలసులై, ప్రజల విస్మరించిన రాజులను నిశితముగా విమర్శించిన దాక్షిణాత్య కవులలో గౌరన ప్రథముడు. అటు పిమ్మట 'పోతన' రాజులను 'ఇమ్మనుజేశ్వరాధములు' అ పద్యములో ఖండించెను. అటివారిచ్చిన 'సొమ్ములు' కొన్ని పుచ్చుకొని వా తన భాగవతమును అంకితముచేయుట కతడంగీకరింపలేదు. అట్లు చేయుట 'పడుపువృత్తి'తో పోల్చెను. అతడు తన కావ్యమును శ్రీరామ చంద్రుని అంకితమొసగెను. రాజులను అపహాస్యమునకు గురిచేసిన వారిలో పో ద్వితీయుడు. రాజులను 'మత్తులు'గా పేర్కొని ధూర్జటి తృతీయ స్థానము అలంకరించెను. గౌరన ఏ రాజాశ్రయమును కోరనివాడు కాడు. ఇతని తంత్రి పోతరాజు. తండ్రి అయ్యలమంత్రి దేవరకొండ రాజాశ్రయమున జీవిం వాడు. అతని తమ్ముడు 'మరణ' మంత్రి కూడా రాజాశ్రయముననున్న తోచును. కాని గౌరనకు అట్టి వాంఛలేవియు లేవు. నవనాథ చరిత్రలో వ్యాళిసిద్ధుడు రాజులను గూర్చి చేసిన ప్రసంగమును బట్టి గౌరనకు రాజుల నమ్మకమిసుమంతయులేదని స్పష్టమగును. వ్యాళిసిద్ధుడు రాజులను నమ్ముట మేలులేదనియు, వారు 'సంతత వ్యసనవర్తనులై కుటిలచింతా పరాయణ చిత్తు రాజ్యమత్తులై వర్తింతురని' రాజుతోనే పలికెను. (పుట 250).

గౌరన తన కాలము నాటి రాజరిక వ్యవస్థలో ఎన్నియో కటుకమ అనుభవములను పొందినట్లు తెలియును. ఆ అనుభవములను అతడు నవనా

చరిత్రలో పూసగ్రుచ్చినట్లు వివరించెను. మత్స్యేంద్రుడు చౌరంగికి దీక్షయిచ్చి మాల్యవంతమునకు పోవుచు అప్పటి వరకు గోపాలకుడుగా నుండిన గోరక్షునికి దీక్షనొసగుమని చెప్పెను. కాని రాజులకు సహజముగాగల దురహంకారమును ప్రదర్శించి చౌరంగి గోపాలకునికి చెప్పకుండగనే గురుదర్శనార్థము మాల్యవంతమునకేగెను. గురు నాజ్ఞ ధిక్కరించినవాడు గావున మత్స్యేంద్రుడు చౌరంగికి శిష్యసంతతి లేకుండ జేసెను. మత్స్యేంద్రుడు ఈ సందర్భములో చౌరంగిని మందలించుచు చెప్పిన మాటలతో గౌరనకూడ ఏకీభవించినట్లు తోచును.

'క్షత్రియుల్ దమపని సమకూరుదనుక
మిత్రులంబోలి నమ్మిక పుట్ట నుండి
యచ్చి వచ్చినవేళ నభియాతులట్లు
చెచ్చెర నొక కీడు చేసి పోవుదురు' (నవ.చ. పుట 107)

అని మత్స్యేంద్రుడు చౌరంగి మిషమున రాజులందరిని దూషించెను. అతడు లేనిసమయములో కూడ గోపాలకుడు పాలు తెచ్చియిచ్చి చౌరంగి ప్రాణములను కాపాడిన సంగతి చౌరంగి విస్మరించినందులకు మత్స్యేంద్రుడు మిక్కిలి కోపించెను. చౌరంగికి జరిగిన అన్యాయమును మత్స్యేంద్రుడు ప్రస్తావించి, కఠినాత్ముడైన వాని కడుపున పుట్టినవాడు కఠినాత్ముడే యగునని ధ్రువీకరించెను.

కావ్యములో ప్రస్తావింపబడిన విద్యలు.

పరకాయ ప్రవేశ విద్య :

మత్స్యేంద్రుడు ప్రథమమున 'కౌలమార్గానుయాయి' యని గౌరనకు తెలిసియుండెను గాబోలు. కాని గౌరన తన కావ్యములో 'కౌలమార్గ' ప్రస్తావనయే చేయలేదు. 'కామిగాక మోక్షగామికాడు' అని వేమన చెప్పిన మాటలకు అలనాడే మత్స్యేంద్రనాథుడు నాంది పలికెనని ఈ వృత్తాంతము తెలియజేయును. కౌలమార్గీయులు పరకాయ ప్రవేశ విద్యను పరమశివుల నుండి స్వీకరించినటు తెలియును. ఆదినాథుడు ఈ విద్యను మత్స్యేంద్రనాథునికి స్వయముగా ఉపదేశించెనట. (పుట 17). గౌరనకు పూర్వము, తదనంతరము

దీనికి సంబంధించిన కథలు ఆంధ్రదేశములో వ్యాప్తిగాంచినట్లు కనపడును. భట్టి విక్రమార్కుల వృత్తాంతము అట్టి కథలలో నొకటి. 'తమిళదేశము నందలి' అఱువత్తు మువ్వరు' శివభక్తులలో తిరుమూలదేవుడు ఒకరు. అతనికి మూలదేవుడని నామాంతరము కలదు. అతడు ఉత్తర భారతదేశమునకు చెందిన వైష్ణవుడు. అతడు భారతదేశములో సంచారము చేయుచుండగా ఒకచోట ఆవులకాపరి చచ్చిపడియుండెను. ఆవులు అతని కళేబరమును విడువక అక్కడనే కన్నీరు కార్చుచు నిలబడెను. అతనికి జాలి కలిగి యోగబలముచేత తన దేహమును ఒక పొదచాటున దాచి ఆవులకాపరి కళేబరములో ప్రవేశించెను. అతడు సజీవుడై యుండుట గమనించి ఆవులు మేత మేయసాగెను. సాయంత్రము అతడు ఆవులను ఇంటికి తోలుకొనిపోయి ఆ రాత్రి అచ్చటనే గడిపెను. ఆవులకాపరి భార్య తనభర్త శివనామస్మరణ చేయుటచూచి వెఱగుపడెను. ఉదయము యథాప్రకారము అతడు ఆవులను తోలుకొనిపోయెను. తన కళేబరము కొరకు గాలించగా, అది ఎచ్చటను కనబడలేదు. అందువలన అతడు జీవితాంతము శైవుడుగానే ఉండిపోయెను.48 తమిళనాడులో అతడు 'తిరుమూలర్' గా ప్రసిద్ధిచెందెను. అతడు శంకరాచార్యులకు కొంచెము పూర్వుడు, తిరుజ్ఞాన సంబంధర్ సమకాలికుడు, శివ కవిత్రయములో ఒకడు. ఈ కథ తమిళనాడులో మిక్కిలి వ్యాప్తినొందినది. యోగులు పరకాయప్రవేశ విద్యను కూడ అభ్యసించి తమ కాలమందలి ప్రజలను ఆకర్షించినటుల అనేక దృష్టాంతములను బట్టి తెలియును. గౌరనకు పూర్వుడైన పాల్కురికి సోమనాథుడు 'పండితారాధ్య చరిత్ర' పర్వత ప్రకరణములో నందికేశ్వరపురము నందు గారుడాదులు పరకాయప్రవేశ భూరిదివ్యౌషధములు మొదలైన దష్టసిద్ధులు లభించునని చెప్పెను.49 శ్రీశైలమునకేగు శివభక్తులు మార్గములో శ్రీశైల మాహాత్మ్యమును గూర్చి సంభాషించుకొనుచు శ్రీశైలమున అణిమాదులైన ఇష్టసిద్ధులు, దృష్టాదృష్ట సౌఖ్యములు లభించునని వారు ఆశించిరట. (పండితా. పర్వత. పుట 399)

శైవమత శాఖలలో నేవియు పరకాయ ప్రవేశ విద్యకు ప్రాధాన్యమిచ్చినట్లుగపడదు. పునర్జన్మ లేకుండ లింగైక్యము, శివైక్యము చెందుటకు వారు ప్రయత్నించిరి. అందువలన పూర్వజన్మలనుగాని పునర్జన్మలనుగాని వారు తమ గ్రంథములలో ప్రస్తావింపరైరి. వీనిని విస్తృతముగా ప్రస్తావించినది జైనులే అని చెప్పవచ్చును. ఇట్టి స్థితిలో గౌరన పునర్జన్మ సిద్ధాంతమునకు పరకాయప్రవేశ

విద్యకు ఏక కాలములో ప్రాధాన్యమిచ్చెను. పునర్జన్మ సిద్ధాంతమును విశ్వసించిన వారికి పరకాయ ప్రవేశవిద్యపై నమ్మకము కుదరదు. పరకాయ ప్రవేశవిద్యను విశ్వసించిన వారికి పునర్జన్మ సిద్ధాంతముపై నమ్మకము కుదరదు.

పాల్కురికి సోమనాథుడు 'పండితారాధ్య చరిత్ర' పర్వత ప్రకరణములో ఒక కోతి ఒకానొక ఫలమును నమలగా దానికి చిలుక శరీరము సిద్ధించెనని, అది ఒకవృక్షశాఖపై గల పుష్పశయ్యమీద పరుండగా దానికి తుమ్మెద తనువు సిద్ధించెనని చెప్పెను.[50] పాల్కురికి సోమనాథునికి జాతిస్మరత్వము, పూర్వజన్మముల మీద విశ్వాసము ఉన్నను వానిని గూర్చి విస్తరించి చెప్పినట్లు కనపడదు. పరకాయప్రవేశ విద్యను అతడు విశ్వసించినను దానికి తన రచనలో అంతప్రాముఖ్యమీయలేదు. కోతి, చిలుక, తుమ్మెదల వృత్తాంతములు కేవలము వినోదార్థము రచించినవేయని తోచును. కాని గౌరన ఒక సిద్ధాంతముగానే పూర్వజన్మ, పునర్జన్మలను తన కావ్యములో నుంచెను.

నన్నెచోడుడు మున్యాశ్రమ వర్ణనలో శివాద్వైత తత్త్వమును ప్రతిబోధించెను. కామియై అటు పిమ్మట మోక్షగామి యగుదునని చెప్పువారిని అతడిట్లు పరిహసించెను.

గీ. అనుభవించి తనిసి యట మఱి విషయముల్
విడుతు నవి తలంచు వెడఁగుదలపు
లఖిల శిఖి శిఖాశియం దింధనాజ్యముల్
గమియ పైచ యార్పఁగడఁగునట్లు.[51]

మత్స్యేంద్రుని బోటి కౌలమార్గీయులను దృష్టి యందిడుకొని నన్నెచోడుడు ఈ మాటలు చెప్పినట్లు తోచును.

మత్స్యేంద్రనాథుడు మంగళావృతములో విషయభోగములను అనుభవించుచు ఈశ్వరుడిచ్చిన 'సర్వసిద్ధులను' మరచినట్లు గోరక్షుడు ఆరోపించెను. (పుట 186). మత్స్యేంద్రుడు 'కనుగాన లేక యీ కష్ట సంసార జలధిలో బడి మూఢ జనుని చందమున దెలియనేరడు' (పుట186) అని గోరక్షుడు భావించెను. ఒకసారి సంసార బంధములో తగులుకొనినవాడు మరల దానినుండి విముక్తుడ

గింట వచ్చునని నన్నెచోడ, పాల్కురికి సోమనాథులు చెప్పిరి. గోరక్షు పతనిః బలవంతముగా గొనిపోవునట్లు కనపడును గాని నన్నెచోడుని మాటలలో అతడు 'అనుభవించి రసిసి, ఆట మరి విషయములు విడిచినవాడు' కానేరడు. ఒకవేళ మత్స్యేంద్రనాథుడు అట్లు భావించియుండినచో అవి నన్నెచోడుని మాటలలోనే 'చెవసు దలపులు' అగును.

వాక్సిద్ధి అనగానేమి :

గౌరన నవనాథ చరిత్రలో పేర్కొనిన సిద్ధులలో 'వాక్సిద్ధి' ఒకటి. చౌరంగికి (సారంగధరునికి) కరచరణములు వ్యవహార యోగ్యములైనవి. అతడు గుహవెడలి బయటికి వచ్చెను. ఒక పలువైన రాతిపై కూర్చుండెను. పెటికలలో నున్నవి 'ఏమిటి' వని వ్యాపారిని అడుగగా, చౌరంగిని మోసపరిగా భావించి భయపడి అతడు 'బొన్న' అని పలికెను. అతడు వర్తకమునకు పోయి పెటికలను విప్పిచూడగా చౌరంగి చెప్పిన మాట నిజమైనట్లు తేలెను. వ్యాపారి తన తప్పునకు చింతించి పెటికలతో మరల చౌరంగి యొద్దకు వచ్చెను. చౌరంగి యథాప్రకారము 'అవి ఏమిటి'? అని అడిగెను. అవి మిర్యాలు అని వ్యాపారి చెప్పగా అట్లే జరిగెను. వ్యాపారి చౌరంగితో 'నీ వాక్యమది దేవతా వాక్యము' అని చెప్పి అతనిని పీఠ్యా-నిని (పుట 98-99). తనకు ఇప్పుడు శరీర సిద్ధియేగాక 'వాక్సిద్ధి' (పుట 99) కూడా కలిగెనని చౌరంగికి ధ్రువపడెను. దీనినిబట్టి ఇతర సిద్ధులు కూడ దనకు లభించినట్లు భావించెను. సిద్ధులమాట తప్పదని ప్రతీతి. నారదుడు ఒక పర్యాయము హిమవంతుని గృహమును సందర్శించెను. శక్తిస్వరూపిణియైన పార్వతిని జూచి ఈ దేవి 'మహాదేవునకగ్ర మహిషి' అగునని ఆదేశముచేసి పోయెను.52 (కు. సం 1-84) అది సిద్ధాదేశము.

'అశ్వాటిపీయ్య సంభవుండైన కుమారుచేతం దారకుండు పరాజితుం డగునని బ్రహ్మయుని యాదేశంబు' గలదట.53

కుమార సంభవ దశమాశ్వాసములో కుమార జనన వృత్తాంతము కలదు. సురగురువు క్రౌంచాసురుని మాహాత్మ్యమును గూర్చి కుమారునికి

వివరించినాడు. అతనిని 'జయించినవారికు సర్వపదంబున జయింపనగునని సిద్ధాదేశంబుసుం గలదని' కుమారునకు తెలిపినాడట.[54] వాక్సిద్ధిగలవారు సిద్ధులు. అట్టి వాక్సిద్ధి లభించెనని పై వృత్తాంతమునుబట్టి మనకు తెలియును.

సిద్ధులకు తాము కోరిన అవతారమును దాల్చు శక్తి కలదని నన్నయ భారతమునుబట్టి తెలియును. నన్నయ భీమహనుమంతుల సంభాషణను ఇట్లు తీర్చెను. భీముడు హనుమంతుని జూచి 'నీవు కపిరూపధరుండవైన సిద్ధుండవో, గంధర్వుండవో దేవ వరుండవో నాకెఱిగింపు' మని పలికెను.[55]

ఇది పరకాయ ప్రవేశవిద్య వంటిదికాదు.

గౌరన తన కావ్యములో పలుచోట్ల 'కాయసంసిద్ధి (పుట 225) సిద్ధదేహము (226) దేహసిద్ధము (226) దేహసిద్ధి (228, 249) ఘన వజ్రదేహుడు (249) వజ్రకాయుడు (251) దివ్యదేహము (134)' అని ప్రయోగించెను. వీనిలో కాయసిద్ధి, సిద్ధ దేహము, దేహసిద్ధి అనునవి దాదాపు ఒకే అర్థములో ప్రయోగించినట్లు తోచును.

గౌరన 'మేఘనాథ సిద్ధుని' కథలో 'దివ్యదేహ' మను శబ్ద ప్రయోగము చేసెను. విప్ర దంపతులు అమరలోకమునకు ఏగిరని, యిప్పుడు వారి 'దివ్యదేహములకు' అలజడి కలిగించవలసిన పనిలేదని మత్స్యేంద్రుడు విరూపాక్షునితో చెప్పెను (పుట 134). కాని శైవులకు పరలోకము కైలాసమే అను సంగతి గౌరన మరచి వైదిక పరిభాషనుపయోగించెను. సందర్భమును బట్టి దివ్యదేహమనగా అమరలోకమున నుండగా ధరించు దేహమని స్ఫురించును. అందువలన అమరులందరు దివ్యదేహులై రేగా! మత్స్యేంద్రుడు ఈ సందర్భములో 'సంజీవ కరణి' అను విద్యను కూడ ప్రస్తావించెను. 'అది పొడిపొడిగా గాలిపోయిన నైనదదయక బాలుని తల్లిదండ్రులను మెరవుగా బ్రతికింప వేలయు సంజీవకరణి నేనట చేయగాదు.... (పుట 133) అని చెప్పెను. 'సంధానకరణి' అనునది ఉన్నట్లు అది రెండు ముక్కలను ఒకటిగా కూర్చగలదని పాల్కురికి సోమనాథుడు పండితారాధ్య చరిత్రలో సూచించెను.[56] 'తిరుజ్ఞాన సంబంధర్' ఒక బాలిక మృతినొందగా ఒక ఘటములో పెట్టి తొమ్మిదేండ్ల క్రిందట భూస్థాపితము చేసిన కన్య ఒడలిని బయటికి తీయించి విభూతితో ఆ కన్యను బ్రతికించిన

ఘటన ఒకటి పండితారాధ్య చరిత్రలో కలదు. 57 జరారుజలు లేకుండ జీవన్ముక్తి పొందుటకు తగిన స్థితిలో కాయము నుంచుటయే 'కాయసిద్ధి' అని గోరక్ష అభిప్రాయము.

గోరక్ష 'వజ్రకాయము లేక ఘన వజ్రదేహము'లను దాదాపు ఒకే అర్థములో ప్రయోగించెను. నాథ మతము 'కాయసాధన' అను పేరుగల ఒక విశేష మనోరసాయనిక ప్రక్రియకు ప్రాధాన్యమిచ్చును. దాని లక్ష్యము అచట పూర్ణకాయము ద్వారమున అమర ఆధ్యాత్మిక జీవనమును పొందుట. ఈ సిద్ధ మతము (నాథమతము) ప్రాచీన రసేశ్వర మతముతో సంబంధము కలిగియుండె నట. 58

నవనాథ చరిత్రలో నాగార్జునుడు నవనాథులలో ఒకనిగా గోరక్ష పేర్కొనెను. ఈ నాగార్జునుడు కేవలము ఒక్కరిని మాత్రమే శిష్యునిగాఎంచెను. అతనికి వివిధౌషధములను, మణిమంత్రయోగాది మర్మ కర్మలను, అణిమాది సిద్ధులను, ఆత్మప్రణీత రసవాద సార శాస్త్రములను తెలిపెను. శరీరమును ఏమరక నీవింక సంచరించుటకు పొమ్మని ఆంధ్రదేశమునకు పంపెను. నాగార్జునుడు హిమవత్పర్వతమునకుపోయి అచ్చట మీననాథుని సేవించుచుండెను. (పుట 232) అతని శిష్యుని పేరు వివాదాస్పదముగా నున్నది. నవనాథ చరిత్రలో ఆశిష్యుడు తాను సిద్ధులలోన ప్రసిద్ధుడెంతయును, సిద్ధనాగార్జున శిష్యుడ నని చెప్పికొనెను. (పుట 234) మరియొకచోట అతనికి 'నాగార్జును'డను (పుట 238) పేరున్నట్లు గోరక్ష తెలిపెను. అంతియే కాదు 'నాగార్జునుండను వాసిగా నాపేర వరగిరి దుర్గమిచేరువను రచియించి నీవుండు, మాచవింపుము మదీయాంగ రక్షణము' (పుటలు-238-239) అని స్వయముగా నాగార్జునుడే రాజుతో చెప్పెను. అతడు తన్ను ఆశ్రయించిన త్యాగ నాగార్జునునకు నృపునితో మాట్లాడుచు తన గురువైన నాగార్జునుడు తనకు ఆత్రేయ నామకరణము చేసినట్లు తెలిపెను (పుట 238). గురువుమీదగల భక్తికొలది ఆత్రేయుడు తాను సిద్ధనాగార్జున శిష్యుడనని, నాగార్జునుడనని చెప్పికొనినట్లు తెలియును. అల్లమ ప్రభువుకూడ తన తల్లిదండ్రుల నిజమైన పేళ్లను చెప్పక తండ్రి నిరహంకారుడని, తన తల్లి 'సుజ్ఞాని' అని చెప్పెను. పాల్కురికి సోమనాథుడు పండితారాధ్య చరిత్రలో తాను బసవన్నయులు పుట్టు బానిస కొడుక'నని తన తల్లి దండ్రులు పార్వతీ పరమేశ్వరులని, తన కొడుకు పేరుకు 'బసవ పురాణ'మని చెప్పికొనెను. 59

'ధర సుమా మతా, పితా రుద్ర యనగ వరపురాణోక్తి నీశ్వరకుం జుండ, బసవపురాణ ప్రబంధమన్ పేరి బసవపురాణమన్ పట్టి గలాడ.' దీనిని బట్టి ఆత్రేయుడు శివోత్కర్షకు ప్రాధాన్య మీయలేదని గురునామమునకే విలువ నిచ్చెనని బోధపడును. అతని గురువు నాగార్జునుడు లేక సిద్ధ నాగార్జునుడని చెప్పవచ్చును.

నాగార్జునుడు క్రీ.శ. 175 ప్రాంతమున జీవించినవాడు.60 ఇతడు శూన్యవాది. ఇతడు విదర్భలో ఒక బ్రాహ్మణ కుటుంబమున జన్మించెను. ఇతడు గొప్ప ప్రతిభావంతుడు. వైదిక గ్రంథములను కూలంకషముగా అధ్యయనము చేసెను. భిక్షుడైన పిమ్మట బౌద్ధగ్రంథములను కూడ శ్రద్ధగా పఠించెను. మున్ముందు అతడు శ్రీ పర్వతము (నాగార్జున కొండ, గుంటూరు) ను తన నివాసస్థానము గావించుకొనెను. అది నాగార్జునుని ఖ్యాతిని ఇనుమడింపజేయు నట్టి సిద్ధస్థానమయ్యెను. నాగార్జునుడు వైద్య రసాయన శాస్త్రములకు కూడ ఆచార్యుడు. అతని 'అష్టాంగ హృదయము' నేటికిని టిబెట్టు వైద్యులకు అత్యంత ప్రామాణిక గ్రంథము. కాని నాగార్జునుని సిద్ధత్వము, తంత్రమంత్రములను గురించి ఎన్నో గాథలు గలవు. అవన్నియు ఆ పిమ్మట వెలసిన బౌద్ధ సాహిత్యము నందు లభించును. వానితో మన దార్శనిక నాగార్జునికి ఎట్టి సంబంధమును లేదు.

నాగార్జునుడు ఆంధ్రరాజగు గౌతమీపుత్ర యజ్ఞశ్రీ (క్రీ.శ. 166-196) సమకాలికుడని వింటర్ నిట్జ్ వెల్లడించిన అభిప్రాయము యుక్తియుక్తముగా నున్నదని రాహుల్ సాంకృత్యాయన్ తన గ్రంథములో చెప్పెను.

నాగార్జునుని పేర అనేక గ్రంథములు ప్రసిద్ధిచెందినవి. కాని వానిలో ముఖ్యమైనవి. 1. మాధ్యమిక కారిక 2. యుక్తి షష్ఠిక 3. ప్రమాణ విధ్వంసన 4. ఉపాయ కౌశల్య 5. విగ్రహవ్యావర్తిని. వీనిలో మాధ్యమిక కారిక, విగ్రహవ్యావర్తిని మాత్రమే మూల సంస్కృతములో లభ్యమగును.

మహా పండిత రాహుల్ సాంకృత్యాయన్ చెప్పిన అభిప్రాయముతో తెలుగు విజ్ఞాన సర్వస్వము (సంపుటము-70 పుటలు 101-103) ఏకీభవించు చున్నది :— సంగ్రహముగా నాగార్జునుని చరిత్ర యిది— 'ప్రజ్ఞాపారమితా

సాహిత్యమును ఆధారముగగొని అపార ప్రతిభాసంపన్నుడగు నాగార్జునుడు (క్రీ.శ. 175) శూన్యవాదమును అభివృద్ధిచేసెను. అతడు అనేక గ్రంథములను రచించెను. నేడు మనకు లభ్యమైన గ్రంథములు— 1. విగ్రహవ్యావర్తిని 2. మాధ్యమిక కారిక. ఇవి సంస్కృతమున రచింపబడినవి. అస్తి, నాస్తి యను ఉభయాంతముల వివర్జించిన మార్గము గాన నాగార్జునుని మార్గము మాధ్యమిక (మధ్యమ) మార్గ మందురు. వస్తుతత్త్వము శూన్యము, అనగా భావాభావరహితము, ఇట్లు బోధించు ఈ దర్శనము మాధ్యమిక దర్శనము. 'మాధ్యమికులు ప్రమాణములను, లక్ష్యలక్షణములను, హేతువాదమును, గతి గంతా గంతవ్యములను, దృష్టాద్రష్టవ్య దర్శనములను, రూపాది స్కంధములను, సంస్కృత ధర్మములను, వస్తుభేదమును, కర్మకారకాదులను, పుద్గలాస్తిత్వమును, సంసార సత్తను, కర్మ కర్మఫల తత్సంబంధములను, ఆర్య సత్యములను, తథాగతాస్తిత్వమును ఖండించి, 'అంతయు శూన్యము, అనిర్వచనీయము' అని స్థాపింప యత్నించిరి. శూన్యవాద పరమార్థము తెలిసికొనుట దుస్తరమని నాగార్జునుడు హెచ్చరించెను.'61

గొరిగ పేర్కొనిన సిద్ధ నాగార్జునుడు వేరు. బౌద్ధమతము అనేక శాఖలుగా చీలిపోయిన కాలమున ఆచార్య నాగార్జునునికే సిద్ధనాగార్జునుడను నామము కల్పింపబడినట్లు తోచును. మహారాష్ట్ర భాషలో (మరాఠి) రచించిన 'నాథసంప్రదాయ్' అను గ్రంథమునుబట్టి 'ఈ నాగార్జునుడు క్రీ.శ. 7వ శతాబ్ది నాటి ప్రసిద్ధ బౌద్ధ సిద్ధుడు, రసాయన శాస్త్రజ్ఞుడు సిద్ధ నాగార్జునుడు వేఱు, ఆదినాగార్జునుడు వేఱు, సిద్ధ నాగార్జునుడు తంత్ర శాస్త్రజ్ఞుడు. ఇతడు తాంత్రిక సాధనలో ప్రవీణుడు. బౌద్ధ నాగార్జునుడు వేఱు. ఇతడు క్రీ.శ. 10వ శతాబ్దిలో బ్రాహ్మణ కులమున జన్మించెను. ఇతడు శాస్త్ర సంపన్నుడు, మాంత్రికుడు. ఇతడు బౌద్ధమత ప్రచారము గావించెను: మహాయాన సంప్రదాయమునకు అంతర్గతముగా మాధ్యమిక శాస్త్రమును లేదా శూన్యవాదమును నెలకొల్పెను. అతని రచనలవి ప్రజ్ఞాపారమిత శాస్త్రము, ప్రజ్ఞామూల శాస్త్ర టీక, ప్రజ్ఞా ప్రదీప శాస్త్రము, మూల మాధ్యమిక శాస్త్రము, మధ్యాంతానుగమ శాస్త్రము, దశభూమి, విభాష శాస్త్రము, ద్వాదశనికాయ శాస్త్రము, మహాయాన వింశతి మొదలైన అనేక గ్రంథములను రచించెను. మహాయాన మత ప్రచా

రము నిమిత్తము మాళవ, ఒరిస్సా, బెంగాలు మొదలైన ప్రాంతములలో పర్యటించెను. అనేక విహారములను స్థాపించెను. ఇతడు ఆంధ్రదేశములో శ్రీపర్వతము నందు తపస్సు చేయుచు కాలము గడిపెను.' 62

నాగార్జునుడను పేరుగల ఇంకొక వ్యక్తి వైద్యశాస్త్రములో నిపుణుడై 'నాగార్జునె కల్పవె' మొదలైన అనేక గ్రంథములను రచించెనని, రసవాదములో పారంగతుడై కొండల నన్నిటిని బంగారుగా చేసెనని ప్రతీతి కలదు. కన్నడ రాజావళీ కథలో (దేవచంద్ర కృతము - క్రీ.శ. 1838 - జైన రాజుల కథల సంపుటి) నాగార్జునుడు పూజ్యపాదుని (క్రీ.శ. 600) మేనల్లుడని, పూజ్యపాదుని ఉపదేశమహిమచేత ఇతడు బంగారు చేయుటను నేర్చుకొనెనని, దేశాటన చేయుచు యంత్ర మంత్ర తంత్రాదులను కల్పించి 'సిద్ధ నాగార్జున' అను కీర్తి దిగంతములను వ్యాపించునట్లు శ్రీశైలమును స్వర్ణమయముచేసి, మల్లికార్జునుని ప్రతిష్ఠచేసి. ఉత్తరదేశమునకు పోయి ఒకటి, రెండు పర్వతములను స్వర్ణమయము చేయుటకు యత్నించి ముందుకుపోగా ఇద్దరు స్త్రీలు వంచన చేసి యితనిని చంపిరని 'కర్ణాటక కవి చరిత్ర'లో కలదు.63

జైనుడుగా పరిగణింపబడుచున్న ఈ నాగార్జునుడు నవనాథ చరిత్రలో సిద్ధుడయ్యెను.

నాగార్జునుని శిష్యుడు ఆత్రేయుడు శ్రీశైలమునే స్వర్ణమయము కావింప సంకల్పించినట్లు గౌరన నవనాథ చరిత్రలో పేర్కొనెను. కాని ఇది వాస్తవమునకు విరుద్ధము. ఆ విధముగానే ఆదినాగార్జునునికిగల ప్రతిభాసంపత్తులు సిద్ధ నాగార్జునునికి వర్తింపజేయబడినవి. ఆ యిరువురికి మధ్యకాలము దాదాపు ఎనిమిది వందల యేండ్లు(800). గౌరన తన కాలమున వ్యాపించిన వదంతులను బట్టి ఆదినాగార్జుననినే సిద్ధనాగార్జునుడుగా భావించినట్లు తోచును. దానికనుగుణముగానే నవనాథచరిత్రలో 'నాగార్జునుని శిష్యుడు-రసవాదము'అను గాథను పంచమాశ్వాసమున కల్పించెను. ఏది ఏమైనను రసవాదమనునది ఆ కాలమున బహుళ ప్రచారము నొందినట్లు అగపడును.

నవనాథ చరిత్రలో గౌరన పేర్కొనిన 'మంగళావృత' స్థల నిర్దేశమును గురించి ఔత్తరాహులైన పలువురు రచయితలు భిన్నాభిప్రాయములను

వెలిబుచ్చిరి. ఆవిధముగనే గౌరన రసవాద చర్చ సందర్భమున పేర్కొ శ్రీనగము (శ్రీశైలము) నకును, దర్శన—దిగ్దర్శన, విజ్ఞాన సర్వస్వ (సంపుటము-7) పేర్కొనిన శ్రీ పర్వతము (నాగార్జున కొండ) లకు సాప లేదు.

రసేశ్వర సంప్రదాయము :

ఆదినాథుడగు శంకరుని పూజించు సంప్రదాయమునకు రసేశ సంప్రదాయమని పేరు. వారిలో శుక్ర, సోమేశ్వర, గోవింద భగవత్పా చార్య, గోవింద నాయక చర్పటి, కపిల, వ్యాళి (గౌరన నవనాథ చరిత్రలో పాత్ర)): కుండలాయన మొదలైన ఆచార్యులు కలరు. రస సిద్ధనాగార్జు రసరత్నాకర, గోవింద భగవత్పాదపాచార్యుని 'రసహృదయ': విష్ణుస్వా 'సాకార సిద్ధి' వీరి ముఖ్య గ్రంథములు.

'జీవేశ్వరైక్యమునకు మానవ దేహము సుస్థిరముగా వుండవలె వీరు వాదింతురు. పారద భస్మము ద్వారా సాధన మగునట్టివి: దేహము స ర్థవంతముగా తేజోవంతముగా వుండును. నానావిధములగు రోగముల ను వ్యాధుల నుండి శరీరము కాపాడబడును. మోక్ష సాధనకు మార్గమేర్పడు: పారద రసాయనము సేవించిన యెడల శరీరము దృఢముగా రోగరహితము వుండగలదని వీరు చెప్పిరి. సర్వ వ్యాధులు నివారణ అయి ఆత్మ జ్ఞాన సులభము కాగలదని నుడివిరి. అభ్రకము, పార - ఈ రెంటి మిశ్రమము ఒక రసాయనము చేయుదురు. అది అజరామరమైనది. చనిపోయిన వా కూడ అది బ్రతికించును. దీనిని సేవించిన యెడల ఆకాశ గమనము చే వచ్చునట. నాథ మార్గీయుల హఠయోగమునకు రసేశ్వర వాదుల మార్గమున సన్నిహిత సంబంధము కలదు. 61

చౌరంగికి కరపాదఖండనము చేయబడగా మత్స్యేంద్రుడు ఏదియొ ఓషధములనుపయోగించి అతని గాయములను మాన్పి, తిరిగి అతనికి కరపా ములు మొలచునట్లు చేసెను. దీనికి మత్స్యేంద్రనాథుడు ఏయే ఓషధములన ఉపయోగించెనో ఈ కావ్యమును బట్టి మనకు తెలియదు. 'చౌరంగి' యన పేరుకలుగుటకు కారణమును గౌరన యుక్తియుక్తముగా చెప్పెను.

'నయమెక్క మొండ్లను నాల్గింటి యందు
నయముగ రంగ వర్ణంబులై మొలచెఁ
గరములుఁ బదములుఁ గమనీయలీల
నెరువులై యున్నజాడెఱిఁగి యాతనికి
నరుదార చౌరంగి యనునామ మొసఁగి (పుట 95-96)

గాయములు దోరపడునప్పుడు పొందు మార్పులను ఈ వర్ణనము చక్కగా సూచించును. దోరపడిన పిమ్మటనే యే గాయములైనను మానును. భక్తిసార నవ నాథ చరిత్రమునుబట్టి చతురంగ పీఠము పై కరచరణములు ఖండింప బడినందున అతనికి చౌరంగి నాథుడని నామకరణము చేయబడెను. 65

చౌరంగి గోపాలకునికి దీక్ష నొసగనందులకు, మత్స్యేంద్రుడు కోప పడి నీవు సంతాన హీనుడవై యుండుమని శపించెను. (పుట 109) దీనినిబట్టి చౌరంగికి శిష్య సంతానము పుండదని అర్థము. దీనినే మత్స్యేంద్రు డింకను ఇట్లు వివరించెను. 'ఏను నీకు వెలయ నిచ్చిన యోగ విద్యయు నెన్నగల సిద్ధియును, మరి గాయ సిద్ధియును దప్పదు, సిద్ధ సంతతి లేదుగాని' (పుట 110) సిద్ధుని సంతతి వృద్ధియగుట అనగా శిష్యుల సంఖ్య వృద్ధి యగుట. దీనికిని గృహస్థ సంతానమునకును పోలిక లేదు. మత్స్యేంద్రుడు అచ్చటయున్న ఒక చెట్టును చూపి దీని కొమ్మను నరికి ఎక్కడైనను పాతినచో అది చిగిర్చి జీవించును. అదియే నీ సంతానముగా ప్రసిద్ధి చెందు' నని చెప్పెను. కలుజువ్వి, మర్రి, మేడి, అత్తి మొదలైన చెట్టు కొమ్మలను నరికి తెచ్చి పాతినచో అవి బ్రతుకును. సరంగధరుని కాలుసేతులు తరిగినట్లే ఆ చెట్టుకొమ్మలకు గల రెమ్మలను, ఆకులను తొలగించి నాటుదురు. ఆ కొమ్మలు చిగుర్చుటకై వాని మ్రోడులపైన ఆవు పేడను పెట్టుట నేటికిని ఆచారముగా నున్నది. అది మత్స్యేంద్రనాథుడు చౌరంగికి చేసిన చికిత్సను పోలినది. ఈ చెట్టు బావుల లోపల గట్లపైన తమంతతామే అభివృద్ధి చెందుటకూడ కలదు. 'మేడిపండు చూడ మేలిమై యుండును పొట్ట విప్పిచూడ పురుగులుండు' అని వేమన చెప్పెను. ఈ పండు చౌరంగికి కలిగిన కుచ్చిత బుద్ధిని కలిగి పురుగులతో బిలబిలలాడు చుండునని వేమన భావము కాబోలును. పాలుగారునట్టి జాతికి చెందిన యిట్టి యేదో యొక చెట్టుపై నుండి ఫణీంద్రుడు (సర్పరూప

మొందిన గంధర్వుని కథ— (పుట 116) కొలనిలోనికి వంగి నీరు త్రాగియుండును, ఇట్టి చెట్లను ప్రజలు పవిత్రముగా నెంతురు. వీనిని ఎవ్వరును ఎక్కరు. వీనికి పూజలు చేయుదురు. ఇవి పూయకనే ఫలించును. వీనిలో నొకటైన 'అత్తి' బోళుల పతాక చిహ్నము.

మహా పండిత రాహుల్ సాంకృత్యాయన్ 'గంగా పురాతత్త్వ' సంచికలో ప్రకటించిన సహజయాన సిద్ధులలో ఒకరు 'వ్యాళి'.66 ఇతడు క్రీ.శ.1245 కాలమునాటి వాడని ఆంధ్రదేశము నెల్లూరు జిల్లా ఉదయగిరి తాలూకాలో లభించిన శాసనమును బట్టి తెలియును. ఈ శాసనములో సిద్ధ వ్యాళి, నాగార్జున, సిద్ధ బుద్ధుల పేర్లు పేర్కొనబడినవి. ఈ వ్యాళి సిద్ధుడు శరీర ధర్మ శాస్త్రజ్ఞుడు, ఆయుర్వేద శాస్త్రజ్ఞుడు, బౌద్ధ తాంత్రికుడు అయినట్లు తోచును. శరీరమును నూనెలో పడవేసి ఒకదాని తరువాత ఒకటి చొప్పున ఔషధములను వేయగా అది ఎట్టి మార్పులను పొందునో గొప్ప విస్తారముగా వర్ణించెను. ఈ సందర్భములో ప్రయోగించిన ఔషధములివి: శల్య కరణి, సంధాన కరణి, వజ్రకరణి, సంజీవ కరణి. (పుట 251). తన కాలమున లభించిన సమాచారమునుబట్టి గొప్ప యుక్తి వర్ణన చేసెను. మత్సర పూరితుడైన ఒక రాజు దుశ్చర్యకు వ్యాళి సిద్ధుడు బలి అయ్యెను. వ్యాళితో గాకపోయినను నవనాథులకు సహజయాన సిద్ధులతో సన్నిహిత సంబంధమున్నది.

సిద్ధులకు పాదరసమునకు గల సంబంధమును నన్నెచోడుడు తన కుమార సంభవములో చక్కగా వర్ణించెను. అతడు పాదరసమును వెన్నెలతో పోల్చి యిట్లు చెప్పెను.67

'పాదరసం బుర్విఁ బరఁగెనో యని సిద్ధ
నికరంబు కలశముల్ నించి కొనఁగ

....

....

నచ్చవెన్నెల విమల మై యలరి కాసె (పుట 8-118) పాదరసమును అతడు వెన్నెలతో పోల్చియుండుట గమనార్హము. అతని కాలమున బంగారు తయారు చేయుటను గూర్చి, సిద్ధులు అహర్నిశలు శ్రమించు చుండినటుల దీనిని బట్టి స్పష్టమగును.

వృషభేశుడు 'దృష్టాదృష్ట సిద్ధి' కలుగజేయునని పాల్కురికి సోమనాథుడు పండితారాధ్య చరిత్రలో పేర్కొనెను.68 నందికేశ్వర పురములో 'గరుడాదులు పరకాయ ప్రవేశభూరి దివ్యౌషధములు' మొదలైన 'దృష్ట సిద్ధులు' లభించునని ఆ ప్రకరణములోనే పేర్కొనబడినది.69 శ్రీశైలములో శివభక్తులకు అణిమాదులైన ఇష్టసిద్ధులు, దృష్టాదృష్ట సౌఖ్యములు లభించుచుండినట్లు పేర్కొనబడినది.70 కాని 'రసమంత్రవాద సిద్ధు' లను పాల్కురికి సోమనాథుడు ఖండించెను.71 పురాతన ప్రకరణములో వీరశైవ భక్తుడు చేటల వేమయ్య కథ దీనికి దృష్టాంతము.72

చేటల వేమయ్యను చూడవలెనని ఒక రససిద్ధుడు వచ్చెను. వేమయ్య తన కాయకలబ్ధిద్వారా శివభక్తులను ఆదరించుట సిద్ధుడు గమనించెను. తన మాహాత్మ్యము అయిన రస సిద్ధిని వేమయ్యకు చూపదలచెను. ఒక రస ఘుటికను రూపొందించి వేమయ్య పాదపద్మముల యొద్ద పెట్టిపోయెను.

సిద్ధ రసము వలన కోట్లకొలది ధనము లభించునని దానితో జంగమ సమారాధన సులభముగా జరుపవచ్చునని సిద్ధుడు చెప్పనైనను లేదు. చేటల వేమయ్య యికమీదట కాయకలబ్ధితో సమారాధన చేయవలసిన అగత్యము లేదని సిద్ధుని భావము. కాని వేమయ్య రసఘుటికను 'పరరసము' అని భావింపక దానిలో 'పూరి పుడక' అయినను తీసికొనక తన కాయకలబ్ధితోనే జంగమారాధనలను యథారీతి కొనసాగించెను. ఇట్లుండగా జంగమలలో ఎవరో ఒక భక్తుడు 'పరరస ఘుటికను' ఇతరులకు తెలియకుండ తీసికొనిపోయెను. దీనితో అతడు అతని భార్యాపుత్రులు సుఖముగా జీవించుచుండిరి. కొంత కాలమైన పిమ్మట ఆ సిద్ధునికి వేమయ్య గుర్తు వచ్చి అతని స్థితిగతులను ప్రత్యక్షముగా చూడ తలచెను. 'రససిద్ధి' వలన వేమయ్య 'రాజులకురాజు' కాకయుండునా! అని భావించెను. ఇట్లు తలపోయుచు అతడు వేమయ్య వద్దకు వచ్చెను. కాని వేమయ్య జీవనములో ఎట్టి మార్పు కనవడలేదు. వేమయ్యది 'నిష్ప్రియత్వమో లెక్కగొనమి గర్వమో' 'యొల్లకునికియో, భక్తి మహిమయో' అని సిద్ధుడు భావించెను.73 అతనికి కోపము వచ్చి 'యింకేల మాసొమ్ము మెసుమ్మ,' 'మహానమూల్యంబగు మారసఘుటిక' అని గద్దించి అడిగెను.74 అంతట వేమయ్య 'అయ్యా! అది సిద్ధరసమా! దాని గొప్పతనము మాకు తెలియలేదే! మిణమిణ

మొదటను 'ముని వెండిపూస ఏది ఉండును గదా! అదిగో అక్కడ నీవు పెట్టిన చోటనే ఉండవచ్చును, లేదా నీవు మునుపు చెప్పగా విని యితరుల కన్ను మొరగి దానినైనను తీసికొనిపోయిరేమో! లేదా ఆడుకొను బాలురు బొమ్మల అటిక పూసల కొరకై దానిని పుచ్చుకొనిరేమో! లేదా చేటలుకొనుటకై వచ్చిన వారు ఇటు నటు తిరుగుచు నేలత్రుంగ త్రొక్కిరేమో! లేదా కసువునూకు నప్పుడు దానిలో కలిసి పోయెనేమో! లేదా ఆ ప్రక్కన ఎండుచున్న ప్రత్తి గింజలలో కలిసిపోగా ఆ పత్తి పెట్టిన ప్రత్తి గింజలను గోవులు తినెనేమో! పెట్టినచోటనే ఏ వస్తువైనా ఉండునా! దానికి దుమ్ముధూళి కొట్టుకొని మరుగైన పడెనేమో! అనాడు ఇదిగో ఈ రసమిచ్చుచున్నాను, తీసికొమ్మని పెట్టిపోయితివా! నీవు నా ఎదుట చేసినే దానిని అక్కడ పెట్టుట ఎందుకు? ఇప్పుడు వచ్చి ఆ రస ఘుటిక కొరకు గాలించుచున్నావు. నీవు ఎవరిచేతికిచ్చితివి? ఏల వచ్చితివి? ఎవరినడి గెదవు? ఏల కలతచెందెదవు? దానిని తీసికొనిన వారు కోటీశ్వరులైనచో, అది పెట్టిన చోటను ఉండవచ్చును, లేకుండ వచ్చును. నిజముగా సిద్ధరసమే అయినా అది ఎట్లు చెడును? నేలపాలు ఎట్లగును. అది నాచేత కానిపని అనుకొంటివా? అని వేమయ్య అడిగెను. నీ ఘుటికకు బదిపుణుగులుగ' నిచ్చెదనని చెప్పి. 'అల దిన నిజలలాటాంకిత ఘర్మ జల మిశ్రిత విభూతి' ని నలుపుచు దానిని ఘుటికగా చేసి ఆ రస సిద్ధునిచేతిలో పెట్టెను. రససిద్ధుడు చకితుడై దశపరీక్షలు చేసినను అది పొడిచకుని ఋజువయ్యెను. అతడు వేమయ్యను అనేక విధముల కీర్తించెను. అతడు ఆనందమును పొంది అచ్చటి నుంచి వెడలిపోయెను.

లోహములు బంగారు అగునను విశ్వాసము భారతదేశములో అనాదిగా ఉన్నదని అనంతుని (క్రీ.శ. 1485) భోజరాజీయమును బట్టి తెలియును.75 భోజరాజు చరిత్రలో ఇట్టి వర్ణన ఒకటి కలదు. పాదరసమును ముద్దగాచేసి బంగారు గావించు యోగము కూడ ఒకటి కలదు. దానిని 'రసవాద విద్య' అందురని భోజరాజీయమునకు పీఠిక రచించిన శ్రీ కొండూరు వీర రాఘవాచార్యులు తెలిపిరి.76

వేమన, సింహాద్రి విశ్వనాథావధూత మొదలైన సిద్ధులు ఈ రసవాదమును గొంత ఇటీవలి కాలములో పరిశ్రమించి, కొంత వరకు ఆ సిద్ధిని పొందిరని పెద్దలు చెప్పెదరు. భోజరాజీయములో భోజుడు 'సర్పటి' తపస్వి (ఆశ్రమ

మహారాష్ట్ర భాషలోని నవనాథ భక్తి సారములోని చర్పటినాథుడు కావచ్చును) చేత బంగారు చేయుట నేర్చుకొనెను. 'ధూమవేది' చేత సర్పటి బంగారము చేసెను. 'శబ్దభేది, చూట ధనుర్విద్యలో' వినుపించును, కాని బంగారు చేయు యోగములలో లేదు అని పీఠికా కర్తలు తెలిపిరి. 77

'భోజుడు ఒకనాడు వేటకేగి, అలసి ఒక పట్టి చెట్టుక్రింద విశ్రమించెను. ఆ చెట్టుపైన సర్పటి తలక్రిందులుగా తపస్సు చేయుచుండగా, అతనిని భోజుడు పలుకరించెను. భోజుని కోరిక పై అతడు ధారానగరమున కేగెను. అతడు భోజునకు ఏదియో ఒక మేలుచేసి పోదలచెను. 'పంచలోహ కల్పితం బగు నతని కొలువు చవికె సువర్ణంబు గావించ' (భోజ 2-89) నిశ్చయించెను. 'అందున్న దీపశిఖపై నొక్క యౌషధంబెవ్వరు నెఱుంగ కుండునట్లుగా వైచి యభేద్యంబనియె' అని అనంతుడు వ్రాసినాడు. మరునాడు పంచలోహమయ విభాషితంబగు మన యనుగు మేడ పసిడియయ్యె'నని ఇద్దరు భృత్యులు భోజునికి విన్నవించిరి. భోజుడు తన శరీరమును, పరిజనుల శరీరమును కలయజూచెను.

> "పసుపున నానిన చీరలు
> మసుగు పడిన యట్లు దేహమునఁ జీతయుచుర్
> పొసగిన యవి కనక గృహము
> వసియించు వారున్నియుని నృపతి వెఱగందెన్" (భోజ 2-101)

ఆ సిద్ధుని కొఱకు భోజుడు ఎంత వెదకినను కనబడలేదు. శబ్దభేది తనవద్ద వున్నదని తలచి, సిద్ధుని తన వద్దకు రప్పించుకొనవలెనని భోజుడు ఎత్తువేసెను. అది సర్పటికి చోద్యమును కలిగించెను. శబ్దభేది కొరకు భోజుని యొద్దకు వచ్చెను. నీ ధూమవేధి యిచ్చిన యెడల నా శబ్దభేది సిద్ధుసని భోజుడు చెప్పుచెప్పెను. సర్పటి ధూమవేధిని ఇచ్చెను కాని భోజుడు ఇయ్యవేకపోయెను. ధూమవేది విద్యను గ్రహించుటకై యిది భోజుడు పన్నిన కపటోపాయమని తెలిసికొనెను. 'నీవు సంతాన రహితుడవగుదువు గాక' అని సర్పటి శపించి వెడలిపోయెను. 78

కర్ణాటకకు చెందిన చిత్రదుర్గములో సిద్ధేశ్వరాలయ మున్నది. దీనిని 'సింపిగె సిద్ధేశ్వర గుహ' అని కూడ పిలుతురు. కొండపై నున్న గుహాంతర్గత బౌద్ధాలయములలో ఇది యొకటి. నేను గర్భగుడిలో దక్షిణ భాగమున ఒకయూల

సిద్ధుని విగ్రహము కలదు. గుడికి చుట్టు ప్రక్కల, దాని వెనుక, విశాల గుహలు కలవు. పూర్వమక్కడ సామాన్య లోహమును బంగారముగా చేయగల ఐదు సిద్ధులు తపస్సు చేసికొనుచుండిరని తెలియును. చిత్రదుర్గ పులలో (పాలెగాళ్లు) ప్రథముడైన 'మత్తి తిమ్మణ్ణ నాయకుడు గొప్ప వేట . అతడు ఒకనాడు తన కుక్కలతో అడవికిపోయి, వేటాడి సేదదీర్చు నిమిత్తము ఒక చోట పరుండెను. అతని కుక్కలు ఎక్కడికోపోయి, తాగివచ్చినవి వాని మూతులను పరీక్షింపగా స్వర్ణధూళి అంటినట్లుకనబడెను. నాయకుడు కుక్కలు నీరు త్రాగివచ్చినచోటును పరీక్షించుటకై పోయెను. కి సిద్ధుల దర్శనముకాగా, వారికి భక్తితో ప్రణమిల్లెను. సిద్ధులు సంతోష అతనికి సిద్ధ రసము, బాణము, విభూతి మొదలగునవి ఇచ్చి సుఖముగా ముగా రాజ్యపాలన చేయుమని దీవించిరి.

ఈ ప్రాచీన కాలము నుండి యోగులలో సిద్ధిపట్ల మోహము ఏర్పడి స్థ చెప్పును. 'రాజస్థాన్‌కు చెందిన ఒక ప్రాచీన గ్రామము నేటికిని హా కింవదంతులు వ్యాపించినవి. వానినిబట్టి మధ్య యుగోత్తర కాలములో మహమ్మదీయుల పరిపాలన కాలములోకూడ రసేశ్వర సంప్రదాయముతో ముగా ఈ యోగులకు సంబంధము కలదని తోచునని 'గోరఖ్‌నాథ్ అండ్ యుగ'లో పేర్కొనబడినది. 79 శ సిద్ధి ప్రయోగమును కబీరు ముగా ఖండించెను. సిద్ధి పొందుటయే అన్నిటికంటె గొప్ప సంగతేమియు ఎందుకనగాఅది కాల వ్యవధిని బంధించును. పుణ్యము క్షయమైన సిద్ధికూడ క్షయము కాగలదని అతడు చెప్పెను.

విద్య :

సౌరాష్ట్రాధిపతి తన మనస్సులో తలచిన సుందరిని ఆకర్షింపుమని కు గోరక్షుని కోరగా అతడు మంత్రాది దేవతను దలచి జపించెను. పైకి జూచుచు హుంకారనాదము చేసెను. రాజు అప్పుడు చింతాభావనము చేయుచుండెను. అయినను సిద్ధుడు తన విద్యచే రాజు ఎదుటకు ఆమెను ఆహ్వానించెను. రాజు ఆమెను సమీ గోరక్షుడు అతనిని వారించెను. ఆకర్షణ ప్రభావమున వచ్చిన శ

స్త్రీకి తెలివి చాలదు. మంత్రదేవత కూడ ఆమె శరీరములో ఉన్నది. ఈమెను వెనుకకు పంపుట ఉచితమనెను. రాజునుమతితో అతడు ఆమెను వెనుకకు పంపెను. పిమ్మట రాజు 'బాలికాకర్షణము' చేయుమని సిద్ధుని కోరెను. తాను అట్లే చేయుదునని సిద్ధుడనెను. రాజు తన కొలువులోని కన్యకా సమూహములోని ఒక బాలికను తన మనస్సులో తలచి ఆమె నామమును, నివాస స్థానమును సిద్ధుని తెలిగించెను. గోరక్షసిద్ధుడు మంత్రాధి దేవతను స్మరించి చేయెత్తి ఆకర్షింపగా ఆ బాలిక వచ్చి రాజు ఎదుట నిలిచెను. అప్పుడు రాజు సమాకర్షణ విద్యగల ఈ సిద్ధుడు 'ఎవ్వని ప్రియ భామినినైన రప్పించి నిజేచ్ఛను క్రీడింపగలవాడు కాబట్టి ఇతనిని ఏవిధముగానైన చంపవలెనని తలంచి, విఫల ప్రయత్నము చేసెను. గోరక్షునివలె అతని శిష్యుడైన గోరక్కుడు కూడ 'వజ్రకాయసిద్ధి' పొంది ఉండుట చేత రాజు ప్రయత్నములన్నియు విఫలమైనవి.

అతి ప్రాచీనకాలము నుండి మన దేశములో ఈ వశీకరణ తంత్రము ఆచరింపబడినదనుటకు దృష్టాంతము లెన్నియోగలవు. పురుషులు స్త్రీలను వశము గావించుటకు చేసిన ప్రయత్నములేగాక స్త్రీలు కూడ పురుషులను వశపరచుకొనుటకు చేసిన ప్రయత్నములు కలవు. గౌరనకు పూర్వుడైన నాచనసోమన రచించిన 'ఉత్తర హరివంశము'లో ఇట్టి వృత్తాంతమొకటి కలదు. 'దనుజాధిపతి యగు బాణాసురుని కూతురు తన కలలో ఒక సుందరాకారుడైన ఒక పురుషుని పొందు చేసెను. ఆమె ఈ వృత్తాంతమును తన చెలికత్తెయగు చిత్రరేఖ కెఱిగించి అతనిని ఎట్లైనను తనకు సమకూర్చుమని వేడెను. అది కలలో కాంచిన రూప మగుటచేత ఉషాకన్య అతని రూపరేఖావిలాసములను జాతినామాదులను ప్రకటింపనేరదయ్యెను. అందువలన చిత్రరేఖయే సకల లోకములందు గల రాకుమారులను ఒక ఫలకముపై చిత్రించి ఉషాకన్యకు చూపగా ఆమె శ్రీకృష్ణుని మనుమడైన, యదువంశ సంభూతుడైన అనిరుద్ధుని' తన ప్రియునిగా ఎన్నిక చేసెను. అంతట చిత్రరేఖ మిక్కిలి సంతోషించి విద్యాధరులకు గల మాయాబలముచేత అనిరుద్ధుని మూడు ముహూర్తములలోనే తెచ్చి ఉషాకన్య అంతఃపురములో, ఆమె శయనాగారములో పరుండబెట్టెను.[80]

శ్రీ భంవరలాల్ నహటా 'కుశలనిర్దేశ'అను మాసపత్రిక, సంచిక-2, ఫిబ్రవరి 1981 లో ఒక వ్యాసమును వ్రాయుచు 'అస్సాము దేశము మంత్ర

తంత్రములందు అసమాన ప్రసిద్ధి చెందినది. యోగీశ్వర గోరఖనాథుని గురువగు మత్స్యేంద్రనాథుడు కూడ అక్కడి మంత్ర తంత్రములకు గురి అయ్యెను. ఆ దేశము అతనిని 'మేకను' గ మార్చివేసెను. అస్సాము మంత్ర తంత్రములు ఒక ప్రత్యేక శాస్త్రము. దీనిని గురించి అనేక విధములైన జనశ్రుతులు కలవు. (కింవదంతులు' కామరూపు) కామరూపదేశ స్త్రీలు తమ శక్తి ద్వారా పురుషుని లొంగదీసుకొనుటయే గాక అతనిని పొట్టేలుగా చేసి రాత్రిపూట పురుషునిగా మార్చి పగలు గొఱ్ఱెగా (పశువునిగా) చేయుదురని చెప్పుదురు. ఇట్లు మార్పు పొందిన పురుషుడు స్వదేశమునకు తిరిగివెళ్ళలేనివాడై యుండును. ఈ కారణము చేతనే పర్యాటక ప్రవాసాదులు ఆ స్త్రీల మొదటి కామదృష్టి నుండి పూర్తిగా జాగ్రత్త వహించి యుందురు. యంత్ర తంత్రములలో అచటి పురుషులు కూడ నిష్ణాతులే. సంధ్యాకాల సమయమున ఒక నౌకరు అన్నముతో నిండిన పాత్రను ఒప్పజెప్పినట్లుగా అందముగా నింపివేసెనట. ఒక వ్యక్తికి చాలాకాలము నుండి తన స్వదేశ సమాచారము తెలియకుండుటవలన చింతనలో మునిగెను. అప్పుడు మంత్రవాది మిత్రుడు 'చాటి' చేసి అతనిని ఒక వృక్షము కింద కూర్చుండబెట్టి స్వదేశమునకు పంపెనట. అతడు మరునాడు ప్రాతఃకాలమునకు పూర్వమే తన ఇంటి నుండి తిరిగి బయలుదేరి అదే వృక్షము క్రింద కూర్చుండి తిరిగి వచ్చెనట. ఇంతవరకు మంత్రవాది అతనివెంట ఉండి చేసెను.

ఆంధ్ర మహాభారతములో 'సత్యాద్రౌపదీ సంవాదము' కలదు. 81 సత్యభామ ద్రౌపదితో మాట్లాడుచు 'నీకు ఏవురు భర్తలున్నను వారందరు నీ యందు బద్ధానురాగులై యుందురు. ఇది 'నీ మంత్రౌషధ వైభవమా ఏమి?' అని అడిగెను. (అరణ్య. 5-291). ఇది విని ద్రౌపది సత్యభామ అవివేకమును నిందించి ఇట్లనెను :-

ఉ. అలయక మంత్ర తంత్ర వివిధౌషధ సంగతులజేసి యెంతయున్
వలపించుకొనాథులంత మగువా కడు చేల తనంబు గానయున్
గలిగిన ప్రేమయుం దొలియుగాని యొకండును సిద్ధిబొందద
ప్రాణములతోడి మన్కియమిఁకొత్తుగ జూచు విభుండెఱింగినన్ (5-290)

చ. మగువ యొనర్చు వశ్య విధి మందులు మాకులు నొందు చందమై
మగనికి దెబ్బరోగములు, మానకమూక జడాది భావముల్
మొగి నొనరించు సద్గతిమూర్ దనచేసిన చేతలై తుదిన్
జగమున కెక్కు నిందయును సద్గతి హానియు వచ్చు నింతికిన్ (5-297

ప్రాచీనకాలము నుండియు వశీకరణ తంత్రమును గురించి భేదాభిప్రాయములున్నట్లు మనము గ్రహించగలము. గౌరనకు పూర్వుడైన శివాద్వైతి నన్నెచోడుడు కూడ వశీకరణ తంత్రముల ఎడల తన అవిశ్వాసమును కుమారసంభవములో వెల్లడించినట్లు తెలియును.92 'దారిద్ర్య విద్రావణ' అను మకుటము క్రింద అతడు రచించిన ఒక పద్యమును పరిశీలింతము.

“నలినాత్మవ్యవసాయ వాదులును గన్యావాదులుం మంత్ర వా
దులు దివ్యౌషధ వశ్యధాతువస వాదుల్, మోహులై తద్దయా
కులము(త)ంబొందుదు రాశపెట్టి, వియకోలిప్పుండమిన్ భక్త వ
త్సల సర్వేశ్వర నిన్ను 'గొల్వ కెదలన్' దారిద్ర్య విద్రావణా'

(కు. సం. 10-98)

నాథ సంప్రదాయ చరిత్రలో వశీకరణ తంత్రమునెడల నాథులకు విశ్వాసమున్నట్లు దృష్టాంతము లెవ్వియు లేవు. కాని కాలక్రమమున నివన్నియు నాథ సంప్రదాయములో చేర్చబడి ప్రజలకు వినోదహేతువులైనవని తెలియును. దీనితో ఆ మోక్ష విద్యా సంప్రదాయము నశించినది.

కాయసిద్ధి :

నవనాథ చరిత్రలో నాథ సిద్ధులు నిశరీరమును 'ఏమరుకుండునది' అని మత్స్యేంద్రనాథుని చేత పలుమార్లు హెచ్చరికలు చేయబడిన దృష్టాంతములు గలవు. పునర్జన్మలో రాక ఈ జన్మము నందే నాథులు మోక్షము పొందదలచినట్లు నాథ సంప్రదాయమును బట్టి తెలియును. దీనికి జరారుజలు లేని కాయము, అత్యంత దీర్ఘ కాలము జీవించగల కాయము, వజ్రాయుధము చేతనైన దుర్భేద్య

ర కాయము అనబడును.* ఇట్టి కాయమును పొందిన నాథులు 'కాయ సిద్ధి' ందినట్లు చెప్పుట వారి సంప్రదాయము.

నవనాథ చరిత్రలో దేహసిద్ధి (పుట 94, 249), కాయసిద్ధి (పుట 210) సిద్ధి (115), వజ్రకాయము (251), ఘన వజ్రదేహుడు (250) మొదలగు భాషిక పదములు గోచరించును. పాదరసము అభ్రకము ఈ రెంటింటి మిశ్ర తో సిద్ధపడిన ఔషధమును సేవించగా సిద్ధులకు కాయసిద్ధి లేక వజ్రకాయ లభించినదో లేక కేవలము యోగము ద్వారానే లభించినదో మనకు స్పష్టముగా దు. కాని అనేక సందర్భములలో మత్స్యేంద్రనాథుడు ఏవియో కొన్ని షధములను తన శిష్యుల కొసగినట్లు, వాని వలన వారికి కాయసిద్ధి లభించి ఊహించుటకు వీలగుచున్నది.

మత్స్యేంద్ర, గోరక్ష, చౌరంగులు మాల్యవంతములో 'కాలవంచక రంతమైన ప్రకటసమాధి' లో (పుట 112) నుండిరని గౌరన వ్రాసెను. చన యనగా మరణమును జయించి దీర్ఘకాలము జీవించుట. వారు లు మరణమునకై జయము పొందిరని దీనిని బట్టి స్పష్టముకాగలదు. నగరుడును అంతక గోచరుడు' (పుట 113) అయ్యెనని అతని తండ్రి రాజ చున్నట్లు భావించగా అతడు కాలవంచకుడయ్యెను. నవనాథ చరిత్రలో నబడిన నాథులలో 'నాగార్జునుడు తప్ప తక్కిన నాథులందరు ప్రకట చేత 'కాలవంచకులు' అయిరనియే తోచును. వారు నేటికిని జీవించి రని గౌరన అభిప్రాయము.

ష్ణుని కపట విప్రుని జేయుచున సిద్ధ నాగార్జునుని యొద్దకు వచ్చెను. నాగార్జునునితో సంభాషించుచు శరీరమునకు విధి కాకుండ చేయు ను తెలిపెను. యోగ శక్తి వలన అది సాధ్యమని, అది యోగ

నవనాథచరిత్రలో సిద్ధుడు ప్రవరునితో 'మాకు ముసలితనంబును, రోగంబును . అవి మేము సిద్ధులమగుటచే మాకడకు వచ్చుటకు భయపడునని చెప్పెను.

''విషయమ్ము జరయు రుజయును
వెసనంటగ వెఱచు మమ్ము సిద్ధులమగుటన్'' (నవ.చ, 1-74)

విహిత సత్క్రియ యని సిద్ధ నాగార్జునుడతనికి చెప్పెను. అంతట విప్రుడు ఆ మందు మహిమను నాకు దృష్టముగా జేయుమనెను. సిద్ధనాగార్జునుడు అచ్చట నున్న ఒక పదునైన కత్తిని విప్రుని చేతికందించెను. దానితో తన్ను వ్రేయుమని (పుట 245) చెప్పుచు శరీరమును అప్పగించెను. విప్రుడతనిని కత్తితో కొట్టగా కాంస్యమును వ్రేసినట్లు ఖంగున తాకినది. శరీరకాఠిన్యము వలన ఖడ్గధారలు మడిగిపోయెను. విప్రుడు చకితుడై ఆ మహనీయ దివ్యౌషధమును తనకు జూపుమని సిద్ధుని కోరెను. అతడు తన యోగ దృష్టితో ఆ విప్రుని తెలిసికొనలేకపోయెను. అతని సాధుత్వ సౌమ్యాకారములను నమ్మి, 'పుక్కిట నున్న ఘుటికె' ను అతని అరచేతనిడెను. కపట విప్రుడు విష్ణువుగా సాక్షాత్కరించెను. తన చక్రాయుధమును ప్రయోగించి సిద్ధనాగార్జునుని తలను త్రుంచి వైచి, ఆ మందును (ఘుటికెను) గైకొనిపోయెను.

ఈ ఖడ్గ-ఘుటికెల వృత్తాంతమును బట్టి కాయసిద్ధికి యోగాభ్యాసము, ఔషధములు-రెండును తోడ్పడునట్లు బోధపడును. సలసల కాగుచున్న నూనెలో శరీరమును పడవైచి వివిధౌషధములచే దానికి క్రొత్త మెఱుగులు దిద్దుట ద్వారా కాయసిద్ధి పొందినట్లు తెలియును. దీనికి గౌరన నవనాథ చరిత్రలోని వ్యాళి సిద్ధుని వృత్తాంతము ప్రబల తార్కాణము. (పుటలు- 249-253) వ్యాళి సిద్ధుడు శరీర ధర్మశాస్త్రజ్ఞుడు, ఆయుర్వేద శాస్త్రజ్ఞుడు, బౌద్ధ తాంత్రికుడుగా తోచును. ఇతడు ఒక పెద్ద కటాహము నిండ నూనెపోయించి దానిని సలసల క్రాగ పెట్టించెను. అందరును చూచుచుండగా దానిలో దుమికెను. క్రాగుచున్న నూనెను శరీరము పొందు దశలను బట్టి మధ్య మధ్య కొన్ని ఔషధములను వేయుమని అతడు కోరగా మత్సరపూరితుడైన రాజు ఆ విధముగా చేయింపడయ్యెను. ఆ రాజు దుశ్చర్యతో వ్యాళిసిద్ధుడు ఆహుతి అయిపోయెను. వ్యాళి చెప్పినట్లు చేసి యుండినచో, అతడు 'ఘనవజ్రదేహుడు' అయి యుండును. (పుట 249). అతనికి ఎల యవ్వనము లభించి యుండును. అతడు ఇలకెల్ల ఒడయడై ఎదురు లేని బలపరాక్రమములతో భాసిల్లును. ఇట్టి ఉద్దేశ్యము చేతనే అతడు నూనెలో దుమికెను. వ్యాళి బ్రతికినచో అతడే తన రాజ్యమునకు రాజగునని భావించి ఆరాజు ఔషధములను వేయనీయక అతనిని చంపించెను.

నవనాథులలో మరియొక వజ్రకాయుడు గోరక్షుడు, అతడు గోరక్షనాథుని శిష్యుడు. అతడు బాలికాకర్షణ విద్యను నేర్చినవాడై యుండును.

సౌరాష్ట్రాధిపతి అతనిపై మాత్సర్యము వహించి అతనిని చంపుమని భటులను ఆజ్ఞాపించెను. గోరక్షుడు బ్రతికి యుండిన యెడల అతడు ఎవ్వరిని ప్రియ భామినినైనను ముహూర్తమాత్రమున పొందగలడని అతడు ఈర్ష్యచెందెను. రాజభటులు దారిలో గోరక్షుని అడ్డగించి కత్తితో అతని కంఠమును ఖండింప బూనిరి. కత్తితో వ్రేయగా అది గోరక్షుని కంఠమును తాకి శతఖండములై నేలమీద పడెను. వారు చకితులై కుంతములతో పొడవగా అవియు పొడి అయ్యెను. శిలలతో కొట్టగా అవియు పిండి పిండి అయ్యెను. వారు గోరక్షుని సీల మునుగ, నిప్పు దరికొల్పి దానిపై వైచిరి. కాని అగ్నియే భస్మమయ్యెను. (పుట 262) మరల గోరక్షుని మెడకు ఒక కోలుగుండు కట్టి లోతైన మడుగులో పడత్రోసిరి. తేలకుండునట్లు అతనిపై రాళ్ళు వైచిరి. కాని వారు రాజస్థానమునకు చేరిపోక మునుపే గోరక్షుడు బంధవిముక్తుడయి వచ్చి రాజు ఎదుట నిలిచెను. కాయసిద్ధి పొందిన వారు తప్ప మరెవ్వరు నిట్టి యద్భుతకార్యములను చేయలేరని దీనినిబట్టి స్పష్టమగును.

మత్స్యేంద్రనాథునిచే యోగ సామ్రాజ్యమునకు పట్టాభిషిక్తుడైన గోరక్షునికాధ వజ్రకాయుడు. తారానాథుని కథల ననుసరించి బౌద్ధరూపములో గోరక్షుని పేరు అనంగ వజ్రుడు, కాని పండిత హరిప్రసాదశాస్త్రి ననుసరించి 'రమణ వజ్రుడు' అని డాక్టర్ రాంగేయ రాఘవ తెలిపిరి. 83 అల్లమ ప్రభువు దేశ సంచారము చేయుచు శ్రీపర్వతమున కేగెను. అచ్చట గోరక్షుడు తన సిద్ధి చేత వజ్రదేహుడై, అదే ముక్తియని భావించినట్లు గ్రహించెను. అల్లమ ప్రభువు అతనితో 'ఈ తనువు స్వయముగా కాలుని నిలయము. నీవు వీనిని నమ్మియున్నావు. కాని మాయయను నిన్ను విడిచిపెట్టునా?' అని ప్రశ్నించెను. అప్పుడు గోరక్షుడు ఇదిగో పట్టుకొనుము. ఈ కత్తి చేత నన్ను కొట్టిచూడుము. నా ఒక రోమమును ఖండించినను నేను సిద్ధుడను కాను' అని చెప్పి, అల్లమ ప్రభువు చేతికి కత్తిని అందించెను. అప్పుడు అల్లమ ప్రభువు అతని శరీరమును బాగా కొట్టెను. 'ఖణిల్లు ఖణిల్లు' మని వజ్రము మీద పడినట్లు శబ్దమగుచు ఏమి బాధ కలిగించలేదు. అప్పుడు సిద్ధుడు నవ్వుచు 'రోగ రుజాదులను మృత్యువును చేతను బాధనొందనటువంటి శరీరమును ఇట్లు బలపరచుకొని యుంట మోక్షము గాకపోయిన మరి మోక్షమేది.' అని అడిగెను. అంతట అల్లమ ప్రభువు ఆ కత్తిని గోరక్షుని చేతికందించి 'నన్ను కొట్టి చూడుము', నీకు

తెలియునని చెప్పెను. గోరక్షుడు అల్లమ ప్రభువును కొట్టగా బయలును కొట్టి నట్లే అయి శబ్దముకూడ కాలేదు. గోరక్షుడాశ్చర్యపడి 'ఇట్లు నిర్దేహి యగు రహస్యమును నాకెరిగింపు' మని వేడుకొనెను. అంతట నల్లమ ప్రభువతనికి 'శివమార్గ మోక్షము' నుపదేశించెను. (పుట 231) అల్లమ ప్రభువతనికి 'వీర శైవోపదేశమును చేసెనని కన్నడ ప్రభులింగలీలె పీఠికలో వ్రాయబడి నది. 84 'గోరక్షదిగళిగె ఉపదేశ' అను శీర్షిక క్రింద చామరస రచిత 'ప్రభు లింగ లీలె'లో అల్లమ ప్రభువు గోరక్షునికి ప్రీతితో 'అనుపమ నాథ పదవి'నిచ్చి గోరక్షునిచేత గురుపూజను స్వీకరించినట్లు చెప్పబడెను. 85

కావ్య పరిశీలన

వావివరసలు_వాని సమర్థన :

కామాంధురాలైన చిత్రాంగి మోహమును సారంగధరుడు తిరస్కరించెను. అంత చిత్రాంగి తన కామశాస్త్ర విద్యా నైపుణ్యముచే నాతనితో నిట్లనెను.

"ఎక్కడి పాపంబు లెక్కడివావు
లెక్కడి కొడుకులు ఎక్కడి తల్లి
యిల వారకామిను లెవ్వరియాండ్రు
వలచిపట్టిన దాని వదలక నడుపు
వలచుట కష్టమా వలవదే రంభ
నలకూబరునకును నలమహీపతికి
వలవదే దమయంతి నలరాజు నకును
వలవదె రతిదేవి వలపేమి చేసె
వలవదే గౌతమ వనిత కింద్రుండు
నిలుకడచాలదె నీకంటె ఘను (లు)." (సవ.చ. పుట 49)

చిత్రాంగి సారంగధరునకనేక దృష్టాంతములను చూపి యాతనిని మోహింప జూచెను. ఆమె సారంగధరునితో పలికిన పలుకులలో కామము పరాకాష్ఠ చెందినది. కాని సారంగధరుడు వానిని లెక్కపెట్టక త్రోసిపుచ్చి బయటికి వచ్చెను.

చిత్రాంగి రాజమహేంద్రుని భార్య. అందువలన ఆమె సారంగధరునకు పినతల్లి అగును. ఇది లోకసహజమైన వావి. కాని కామాంధయైన చిత్రాంగి దీనిని కాదని సారంగధరుని పిలచి బలాత్కరించెను. అందులకామె చేసిన వాదనలన్నియు నీతి మార్గమునకు దూరమైనవి. వావి వరుసలు తప్పిన వారి నామె యాదర్శముగా గ్రహించి నీవు వారికంటె ఘనుడవా? యని ప్రశ్నించెను.

కామాంధులైన వారికి వావి వరుసలు కనబడవు. ఇట్టి భావము వివిధ కావ్యములలో నాయాపాత్రల ద్వారా వ్యక్తమగుచున్నది.

చేమకూర వేంకటకవి 'సారంగధర చరిత్రము' లోని చిత్రాంగి సారంగధరుల సంభాషణమునకు గౌరన రచన ఒరవడి యనిపించుచున్నది.

క. వలవదురా రతి మరునకు
వలవదు రా రంభ యక్షవరసూనునకున్
వలవ దురాశలఁ బెట్టఁగ
వలవదు రా వట్టి జాలి వార్తలు విడరా.

సీ. దారువన స్త్రీలఁ దగిలెఁ గాని యదేమొ
నీవలె ముక్కంటి నేరఁ డయ్యె
గారాబుఁగూఁతనే గవిసెఁ గాని యదేమొ
నీవలెఁ బరమేష్ఠి నేరఁ డయ్యె
వలయహల్యాకాంత నంటెఁ గాని యదేమొ
నీవలె జంభారి నేరఁ డయ్యె
గురునియిల్లాలితోఁ గూడెఁ గాని యదేమొ
నీవలె నుడురాజు నేరఁ డయ్యె

గీ॥ వారికంటెను హెచ్చైనవాఁడ వౌర
నీకుఁ గలబుద్ధి వారికి లేకపోయె
నీవు నాఁటికి లేక పోయితివి గాక
చేరి వారల యోజలు తెలుప లేవె. (సా. చ. 2-119, 120)

అర్జునుడు దేవేంద్రుని పనుపున తనయొద్ద కరుదెంచిన ఊర్వసిని గాంచి 'నను బుత్ర స్నేహంబున మనమున మన్నించి శుభ సమగ్రుని జేయం, జనుదెంచితీవు ముదమున, జనయిత్రీ యేగ్కృత్తార్థ జన్ముడనైతి' (ఆరణ్య 1-359) నని చెప్పెను. ఊర్వసి అర్జునునితో ' .... నేను గోరగానను జనయిత్రి పంచునొక న్యాయము పల్కెదు పక్షిభాషలన్' (1-361) అని, సాగదీసి 'నీకు నేనాటి తల్లని నిజము చెప్పుము, యమర లోకంబు వేశ్యలమైన మాకు, నిట్టి తగవులు సదసమీస బాహు! వీర్య యిచ్చట వావులు వెదకజనదు' (1-362) అని తన వాక్చాతుర్యముతో ఆ అభిప్రాయమునే మరింత సాగదీసెను. ఈ సందర్భమున అర్జునుడు భూలోకముని మర్యాదలను పాటించుచుండగా, ఊర్వశి దేవలోకములోని మర్యాదల నేకరువుపెట్టెను.

కామాతురుడైన కీచకునుద్దేశించి ద్రౌపతి 'ఓయన్న' (విరాట 2-49) యని సంబోధించి, 'ఆడు బుట్టువులతోడ నీవును బుట్టినాడవు' (2-50) అని ధిక్కరించెను. కాని మదోన్మాదియైన కీచకుడీ పలుకులను పెడచెవిని బెట్టెను. 'అన్న' యని సంబోధించిన స్త్రీ యెవ్వరైనను తనకు తోబుట్టువని భావించుట సజ్జనుల ధర్మము. అయినను కీచకుడిట్టి పలుకుల ససహజమైనవిగా నెంచెను. అతనికి వావి వరుసలేమియు కాన్పించ లేదు. ఈ కామాంధత్వమే యతని మరణమునకు కారణమైనది.

శ్రీనాథుని 'హరవిలాసము' లో అర్జునునిపై మరులుగొన్న యూర్వశి రాత్రివేళ అతనిని గవయ బూనెను. అతడామె కోరికను తిరస్కరింపగా ఊర్వశి అర్జునునితో—

తే. ఏల యెన్నొ తరంబుల నీడఁబడ్డ
పెద్ద వావులు శోధించి కుద్దలింప?
వార కాంతా జనములకు వావి గలదె?
మాను మర్జున1 మొగమాట లేని మాట (7-128)

అని నిష్కర్షగా పలికెను.

మనుచరిత్రలో వరూధిని ప్రవరునితో

సీ॥ వెలిపెట్టిరే బాడబులు పరాశరుఁ బట్టి
దాశకన్యాకేళిఁ దప్పుసేసి
కులములో ప్ఖ్యాతకెక్కవ యయ్యెనే గాధి
పట్టికి మేనక చుట్టరికము
సనువు గాఁడై వేల్పునాగవాసముఁ గూడి
మహిమఁ గోల్పడియెనే మాందకర్ణి
స్వారాజ్య మేలంగనీ రైరె సుర లహ
ల్యాజారుఁడైన జంభాసురారి

తే॥ వారికంటెను నీమహత్త్వంబు ఘనమె
పవనపర్ణాంబు భక్షులై నవసి యినుప
కచ్చడాల్ గట్టుకొనుమునిముచ్చు లెల్లఁ
దామరసనేత్రలిండ్ల బందాలుగారె. (మను. చరిత్ర 2.73)

అని నిలదీసి ప్రశ్నించినది.

నాటి నుండి నేటి వరకు జనబాహుళ్యములో అత్యధికులు వావివరుసలను పాటించుచున్నారు. వ్రేళ్ళ మీద లెక్కపెట్టదగిన కొన్ని దుస్సంఘటనలను పునశ్చరణ చేసినంత మాత్రమున ఈ కామాంధులు చేసిన వాదన సరియైనదని ఒప్పుకొనుటకు వీలులేదు.

సర్పమునకుగల యనేక నామములలో చక్షుశ్శ్రవమొకటి. అమర కోశము (గురుబాల ప్రబోధిక) లో నిట్లు కలదు. 86

సర్పః పృదాకు ర్భుజగో భుజంగో హి ర్భుజంగమః
ఆశీవిషో విషధర శ్చక్రీ వ్యాళ స్సరీసృపః,
కుండలీ గూఢపా చ్చక్షుశ్శ్రవాః కాకోదరః ఫణీ,
దర్వీకరో దీర్ఘపృష్ఠో దన్దశూకో బిలేశయః,
ఉరగః పన్నగో భోగీ జిహ్మగః పవనాశనః.
(లేలిహానో ద్విరసనో వ్యాళః కుమ్భీనసో హరిః.)

గౌరన మున్యాశ్రమమును వర్ణించుచు మునికుమారకులు చదువు మనో హర సామగానముల, గన్నుల వినిసొక్కు గడలు కొనంగ, బన్నుగా నటి యించు పన్నగంబులను' (హరి నవ. చ. 217-218) వర్ణించెను. కన్నుల విను టెచ్చటనైనను కలదా? అను జిజ్ఞాస యేర్పడును. కాని సర్పము చక్షుశ్శ్రవము. దానికి చెవులు వేరుగా లేవు. అది కన్నులతోనే వినును. కాబట్టి దానికి చక్షుశ్శ్రవము అను పేరు వచ్చినది. ఈ శబ్దోత్పత్తి నెరిగిన వాడగుటచేత గౌరన దీనిని సందర్భోచితముగా నుపయోగించెను. ఇది ఎక్కుడి ప్రశంసనీయము.

గోరక్ష ప్రసక్తి :—

గోరక్షనాథుడు ఆస్తికుడా? నాస్తికుడా?, అను వివాదము కలదు. కాని గోరక్షుడు పూర్వజన్మ వాదమును అంగీకరింపను. ప్రారబ్ధ కర్మమును తప్పక నిర్మూలించు కొనవలెనని అతని సిద్ధాంతము. స్వర్గ నరకములను గురించి అతడేమియు చెప్పడు. ఈ శరీరము ఉండగానే ఈ లోకములోనే జీవన్ముక్తి పొందుట అతని లక్ష్యము. అతడు స్వేచ్ఛా మరణమును అంగీకరించును. అతడు పౌరాణిక స్వర్గజాలములో పడినట్లు కనబడును. అతనికి ఒక పరమాత్మ తత్త్వములో సర్వవ్యాపకుడైన, సర్వశక్తిమంతుడైన పరమాత్మలో విశ్వాసము కలదు. అతనిని అనుసరించి పరమత తత్త్వము నిమిత్తకారణము, ఉపాదాన కారణము రెండును అగును.87

గోరక్షనాథుడు వేదములోని స్థూలభాగమును అంగీకరింపడు. 'గోరక్ష సిద్ధాంత సంగ్రహము' అనుసరించి వేదములోని ఉత్తర భాగము లేక వేదాంత భాగమునకు తాత్పర్యము యోగము, కాబట్టి ఇదియే స్వీకార్యము. అందువలన గోరక్షుడు స్థూలవేదమును ఖండించెను. ఎందుకనగా అది ప్రపంచమును ప్రసారము చేయును. భ్రాంతము ను.88

దీనిని బట్టి గోరక్షుడు కర్మనాదము ఈశ్వరవాదము ఆధారముగా ఆస్తి కుడు. కాని పాతంజల యోగము, ఉత్తర మీమాంస, పూర్వమీమాంసాదులు స్వీకరించిన పద్ధతిలో గోరక్షుడు వేద ప్రామాణ్యమును అంగీకరింపడు. కావున అతని యోగ సాధనను సిద్ధాంతమును ఆస్తికమని చెప్పవలసి యుండును.

పూర్వజన్మ వృత్తాంతములు :

నాథులు ఈ జన్మముతోనే జీవన్ముక్తి పొందునిమిత్తము శరీరవ జరాదులు లేకుండ కాపాడుకొనదలచిరి. కాయసిద్ధి, దేహసిద్ధి, సిద్ధదేహ సంప్రదాయము అని నాథులు చెప్పుట దానికొరకే. గౌరన నవనాథ చరిత్రలో సాధించిన విషయములు పలుతావుల కనిపించును. నాథుల సంప్రదాయమున ప్రత్యేకముగా గౌరన పూర్వజన్మ వృత్తాంతములను ఏల తడవెనో తెలియదు. బహుశః అది వైదిక మతప్రభావము నుండి పూర్తిగా బయటపడలేదు గాబోలు. కీ శేషులు శ్రీ బండారు తమ్మయ్యగారిట్లు చెప్పిరి,49 మోక్షము నేకజన్మమున సాధించుట సిద్ధాంతముగా విధింపబడినది.

"అన్యేషా మపి శైవానాం వీరశైవం మహోత్తమం,
ఏకేన జన్మనా ముక్తిర్వీరాణాం తు మహేశ్వరి 1
అన్యేషా మపి శైవానాం ముక్తిర్జన్మత్రయేణచ"

అని పరమేశ్వరుడు పార్వతికి బోధించినట్లు శివాగమములుద్ఘాటించుచున్నవి.

గౌరన తన కావ్యములో అనేక పూర్వజన్మ వృత్తాంతములను ప్రస్తావించెను. ఇవి ఆయావ్యక్తులకు ఆకాశవాణి, లేక ధర్మదేవత ఎఱిగించిన వృత్తాంతములు.

1. శశి చంద్రుడను రాజు మంత్రులలో జయంతుడు తన తోడిమంత్రియైన సుమంతునిపై పగబూని, రాజు వేశ్యమంచము క్రింద అతని (సుమంతుని) చెప్పకుండ ఉంచి, రాజుచే అతనికి కరపాద ఖండనము చేయించెను. మఱు జన్మమునందు సుమంత, జయంతులే, రాజమహేంద్ర, సారంగధరులై జన్మించిరి. రాజమహేంద్రుడు తన వేశ్య అయిన చిత్రాంగి చెప్పిన మాటలను విని సారంగ ధరుని కరపాద ఖండనము గావించెను.

2. మత్స్యేంద్రనాథుడు పూర్వజన్మమున కళింగ దేశములో ఒక విప్రకుమారుడు. అతడు బాలుడుగానే ఉండగా, తండ్రి చనిపోయెను, అటుపిమ్మట అతని తల్లి వేశ్యగా మారెను. ఆ సంగతి తెలియక కుమారుడు మాతృగమనము చేసెను.

వాస్తవము తెలిసికొని, అతడు ప్రయాగపుణ్యతోయములలోబడి ప్రాణ త్యాగము చేసెను. మఱుజన్మలో అతడు ఘూర్జర దేశాధిపతి అయి పుట్టెను. అతని పేరే విరూపాక్షనాథుడు.

3. నాగార్జునుడు పూర్వజన్మమున నరేంద్రజిత్తు కుమారుడు. నరేంద్రజిత్తు ఒక దేశాధిపతి. అతని కుమారుడు ఒకనాడు వేటకేగి, దారిలో ఒక ఉరగ కళేబరమును చూచి, పాంథులెవ్వరైనను దానిని తొక్కుదురని భావించి, దూరముగా పాఱవైచెను. అది సమీపమున తపస్సుచేయుచున్న క్షణికుడను ముని మెడలో పడెను. అతడు క్రుద్ధుడై నీవు ఉరగమగుదువుగాక అని శపించెను. జరిగిన సంగతి తెలిసికొని క్షణికుడు మిక్కిలి పశ్చాత్తాపపడెను. ఆత్మహత్యచేసికొన సంకల్పించెను. అంతట ధర్మదేవత అతనితో నీ ప్రాయశ్చిత్తముతోడనే పాపనాశనమయ్యెనని ఓదార్చెను. పిమ్మట రాజకుమారుని ఉద్దేశించి, 'నీవు పూర్వ జన్మములో ఉరగకళేబరమును ధరించి, విప్రుని, విప్రకాంతను ఉలికించితివి. విప్రుడది చూచి భీతిల్లి ప్రాణములు విడిచెను. అంతట విప్రకాంత నీవు ఉరగమవ్వుదువుగమ్మని శపించి అగ్నిలోబడి చనిపోయెను. కత్రిమ వేషము ధరించిన రాజకుమారుడవు నీవు (నాగార్జునుడు). కృత్రిమ వేషమును చూచి భీతిల్లి మరణించిన విప్రుడు క్షణికుడు. ఉరగకళేబరమే ఫ్లాతుల' మని చెప్పెను. దీనిని బట్టి మానవులందరికిని పూర్వజన్మ కలదని బోధించుట గౌరవ ఉద్దేశ్యము. కాని ప్రతియొక్కరికి ఆకాశవాణి లేక ధర్మదేవత చెప్పిన తప్ప, తమ పూర్వ జన్మ వృత్తాంతము నెఱుగు మార్గము లేదు.

ఆదియుగములో మానవులు దాదాపు పశుజీవితమును గడిపినట్లు 'సమాజ వికాశ శాస్త్రమును' బట్టి తెలియును. ఆ కాలములో నొక కుటుంబము లోని బాలబాలికలకాకుటుంబములోని పెద్దలందరు తల్లిదండ్రులే. పురుషులందరు నాకుటుంబములోని స్త్రీలకు భర్తలే. స్త్రీలందరు నాకుటుంబములోని పురుషులకు భార్యలే. యుక్తవయస్సు వచ్చినవారందరు వావి వరుసలు లేక జంతువుల వలె సంగమమును చేసిరి. కుటుంబమునందలి పెద్దతండ్రిగాను, తక్కిన పురుషులందరు పినతండ్రులుగాను పరిగణింపబడిన కాలమది. పూర్వజన్మవాదమును విశ్వసించినచో పూర్వజన్మము కలదని విశ్వాసమేర్పడును. పురాకృత పాప పుణ్యములను బట్టి పునర్జన్మలో వాని ఫలితములను అనుభవింప వలసియుండు

నమునను వర్ణించినది పూర్వజన్మములో మనము ఏవో పుణ్యపాపములు చేయుండుట తప్పదు. ఇట్లు ఆలోచించిన యెడల ప్రతిమానవుడు పూర్వజన్మము మానవుడుగానే పుట్టియుండునని ఎట్లు చెప్పగలము? అతడు ఎనుబది నాలుగు కోట్ల జీవరాసులలో దేనిగాగాని, నదిగాగాని పుట్టియుండ కూడదా? గౌరన పలికిన పూర్వజన్మ వృత్తాంతము లన్నియు మానవులకు సంబంధించినవే. అందు కాని మాతృగమనము చేసిన ఒక మానవుని వృత్తాంతము కలదు. వేశ్యాలోలత్వమును గాని, పరసతీగమనమును కాని నిర్మూలించు నిమిత్తము గౌరన ఆ వృత్తాంతమును చెప్పి యుండవచ్చును. సంసారమునందు, సంసారసుఖము లందు విరక్తి కలిగించుటకిది యొక మార్గమేమో! వేశ్యాలోలురైన వారికి వేశ్యలందరు మాతృసమానులుగా, పరసతీగమనాభిలాషులైన వారందరికీ నా పరసతులు మాతృమూర్తులుగా అగుపించవలెనని గౌరన భావమేమో! పరసతీసంగమమును కూడదని చెప్పుటకే కాబోలు, వేమన ధరణిజనులకెల్ల తల్లియే పెండ్లాము' అని చెప్పెను. కాని ఈ డొంక తిరుగుడు సిద్ధాంతములను నాథులు అనుసరించక, రాము నైష్ఠికబ్రహ్మచారులుగా నుండవలెననియే నిశ్చయించిరి.

మత్స్యేంద్రనాథుని పరకాయ ప్రవేశము :

నవనాథులలో ప్రథమ స్థానమును అలంకరించిన మత్స్యేంద్రనాథుడు బ్రహ్మచర్యమును త్యజించి కొంత కాలము గృహస్థ జీవితమును గడిపినట్లు నవనాథ చరిత్రలో కలదు. యోగులు భోగులుగా పరివర్తన చెందిరని చెప్పుటకిది మరియొక ప్రబల దృష్టాంతము. అతడు శంకరునిపై ఆనపెట్టి తన శిష్యుడైన గోరక్షుని మాట వినక పశ్చిమాంబుధి తీరమున గల 'మంగళావర్తము' ను ప్రవేశించెను. అప్పటి వరకు గోరక్షునికి కూడ పరకాయప్రవేశ విద్యపై నమ్మక ముండెనేమో! ఆ పురాధిపుడు మరణించి యుండగా మత్స్యేంద్రనాధుడు పరకాయ ప్రవేశ విద్య ద్వారా అతని శరీరములో ప్రవేశించి రాజకాంతలకు, బంధుజనులకు, అమితానందమును కలిగించెను. ఆ రాజ కాంతలను మాతృసమానులుగా భావించి క్రొత్తగా పంద్రెండుగురిని మరల వివాహమాడెను. వారితో ఇంద్రభోగములననుభవించుచు దీర్ఘకాలమచ్చట గడిపెను. గురువు రాకకై యెదురుచూచిన గోరక్షుడు మిక్కిలి విసుగుచెంది జోగివేషమున మత్స్యేంద్రుని ఆస్థానమునకు వచ్చెను. గోరక్షుడు తన్ను పిలుచుకొని పోవుటకై వచ్చినట్లు

గ్రహించినను తక్షణమే అతని వెంట పోనొల్లక మత్స్యేంద్రుడు యిక్కడనే యాగు చేసెను. తాను పొందిన సంసారసుఖముల నెంతయో సంతోషముతో గోరక్షుని క్కొగించుచు వచ్చెను. గృహస్థాశ్రమము అత్యుత్తమమైనదని పాఠకుల మన స్సునకు హత్తుకొనునట్లు గౌరన వర్ణించెను. పాఠకునికి మత్స్యేంద్రుని మీద అభిమానము గోరక్షుని మీద నత్యంతద్వేషము కలుగును. గౌరన కవితాప్రతిభ యెట్టిదో యిక్కడ భాసించును.

సిద్ధనాగార్జునుడు - రసవాదము :

నాగార్జునుని శిష్యుడు సిద్ధనాగార్జునుడు రసవాదముచే శ్రీశైలమును హాటకమయము చేయ సంకల్పించెను. సిద్ధనాగార్జునుడు తన శిష్యులతో ప్రజలు పసిడిని తమ ప్రాణముల కంటె మిన్నగా భావింతురు. కాబట్టి ఎవ్వరేమి కీడు చేయుదురో అనెను. ఇట్లుండగా 'త్యాగ నాగార్జును'డను రాజు మంది మార్బల ముతో అచ్చటికి వచ్చెను. ఈ సిద్ధుని సహాయముతో శత్రువును నిర్జించుట అతని ఆగమనోద్దేశ్యము. అతడు సిద్ధనాగార్జునునికి మ్రొక్కి తన శత్రువర్గము తన్ను రాజ్యహీనునిగా, నిర్గతైశ్వర్యునిగా చేసినదని, నీవు వానిని మరల రప్పిం పుమని వేడెను. అంత సిద్ధనాగార్జునుడు రాజుల సహజ స్వభావమును తడవెను. అతడు రాజుతో 'రాజులు పసిడి కొరకు బంధువులనైనను చంపుదురు. వారు ధనలోభ నిరతులు. సమయము కొరకు వేచియుందురు. వారిని వర్ణించుటకు మాటలు చాలవు' అనెను. కాని అతనికి రాజాశ్రయము అవసరమై యుండెను. తన పేర దుర్గమును నిర్మింపుమని ఆరాజునే కోరెను. త్యాగనాగార్జునుడు సిద్ధుని ఆజ్ఞ ప్రకారము ఒక దుర్గమును నిర్మించి, సిద్ధునికి అవసరమైన సహాయమం తయు చేసెను. సిద్ధనాగార్జునుడు శ్రీశైల పర్వతమును స్వర్ణమయము చేయు టకు మునుపే అతడు విష్ణువుచేత మడిసెను. అట్లు కాని యెడల సిద్ధనాగార్జు నుడు ఏమి చేసియుండునో అతని మాటలలోనే 'ధనలోభ నిరతుడైన రాజు' అతనికెట్టి కీడు కలిగించి యుండునో మనకు తెలియదు.

గౌరనకు పురాణములోని ఒక గాథ యీ సందర్భములో స్మరణకు వచ్చినది. పరశురాముడింట లేని సమయమున కార్తవీర్యార్జునుడు జమదగ్ని

ఆతిథ్యమును స్వీకరించి, వారి కామధేనువును బలవంతముగా తీసికొనిపోయె ఇది 'చెప్పనుంటి వాసాలు లెక్కపెట్టుట'. రాజులు కేవలము నీతి విహీనులు చెప్పుటకు గౌరన యీ గాథను ఉదాహరించెను. (పుట 236-237)

విష్ణువు సిద్ధనాగార్జునుని సంహరించుటకు చెప్పిన కారణము మిక్కి హాస్యాస్పద మైనది. శ్రీశైలము స్వర్ణమయమైన యెడల ప్రజలు తమకుతా రాజులై .... 'అల్పులధికులు వనువాసి లేక' (పుట 248) పోపునని విష్ణు చెప్పెను. సృష్టి స్థితి లయకారులలో విష్ణువు స్థితికారుడని, అతడు పరి క్షేమము నరయునని వేద మతముద్ఘోషించును. శ్రీశైలము స్వర్ణమయమైన నది యందరి కంటె బలవంతుడైన రాజునకు దక్కును. దీని నతడు ? స్వార్థమున కుపయోగించుకొనిన యెడల విష్ణువు జోక్యమవసర మగును. ప్ర కంటకుడైన రాజు ఆ సువర్ణమును దుర్వినియోగము చేసిన సందర్భముకూడ ని తటస్థింపలేదు. గౌరన కాలములో సమతావాదము ' ను గూర్చి మన యోచించుటసంగతము. అయినను గౌరన విష్ణువు నడ్డుపెట్టుకొని తన అ ప్రాయమునే వెల్లడించినట్లు తెలియును. తన సమకాలీన సమాజములో నల్పు ధికులుండ వలెననియే గౌరన మతము కాబోలును. కుమార సంభవ కావ్యక నన్నెచోడుడు గౌరన కంటె పూర్వమే యిట్టి అభిప్రాయమును తన కావ్యమ వెల్లడించెను. నిమ్నోన్నతముల గుర్తెరుగక యంధకారము సర్వత్ర సమా ముగా వ్యాపించినను అతనికి గిట్టదయ్యెను. నన్నెచోడు డంధకార వ్యాప్తి దుర్వివేక రాజ్యముతో పోల్చెను. 90

క॥ 'సుతవర్ణాంతరనిమ్నో
స్నతతలనిఖిలోచ్చనీచనానావస్తు
స్థితి సమము చేసె గతగా
రత(జీకటి దుర్వివేకి రాజ్యము పోలెన్.'

గౌరన వర్ణముల మధ్య యంతరము నార్థిక రంగమునకు కూడ వర్తింపజేసెన నేటి పాఠకులిట్టి అభిప్రాయములను హర్షింపజాలరు.

నవనాథ చరిత్ర కాలమునాటి సాంఘిక పరిస్థితులు

ప్రపంచములోని ఏభాషా సాహిత్య మందైనను సాహిత్య రచనలు సామాన్యముగ సమకాలీన సాంఘిక జీవితమునకు ప్రతిబింబములుగా నుండును. ఒక జాతియొక్క సాంఘిక రాజకీయాది చరిత్ర నిర్మాణమునకు శాసనాధారము లతోబాటు కవుల కావ్యములును ఎక్కువ సహాయకారులగును. డబ్ల్యు. హెచ్. హడ్సన్ తన గ్రంథములో "A nation's literature is not a miscellaneous collection of books which happen to have been written in the same tongue or within a certain geographical area. It is the progressive revelation, age by age, of such nation's mind and character'. 91 అని నుడివినట్లుగ, ఆయాకాలములందు రచింపబడిన కృత లందు సమకాలిక సాంఘిక జీవన విధానములు ప్రతిబింబితము లగును.

భావాంబర వీధిలో ఎంతగా విహరించినను, కవి సంఘము నధికమిం పోలేదు. కవి సంఘముతో సన్నిహిత సంబంధమును కలిగియుండును. అతే సంఘములోని ప్రజల ఆచార వ్యవహారములను, వేష భాషలను, చక్కగా త కావ్యములలో చిత్రించును. 'కేవలము' పౌరాణికము, చారిత్రకము, దివ్యమ నయిన కథావస్తువును గ్రహించి రచింపబడిన రచనలలో కూడ కొద్దిగనో, గా గనో సమకాలిక సాంఘిక విశేషములు వ్యక్తమగు చుండును.' 92

'తెలుగు దేశపు సాంఘిక జీవిత చరిత్రను నిర్మించుటకు నన్న కాలము నుండి వెలసిన తెలుగు కావ్యములు కొంతవరకు ఉపకరించుచున్న తెలుగు సాహిత్యములో చంపూ కావ్య ప్రబంధములలో ప్రతిబింబితమైన సాంఘి జీవిత విశేషాదులన్నియు ద్విపద రచనల యందును ప్రతిబింబితములై యున్న కాని ద్విపద రచనలలో ప్రతిబింబితములైన వన్నియు ఆయాకాలములందు వ పడిన చంపూ కావ్య ప్రబంధములలో లేవనిన అతిశయోక్తి కాదు'.93

గౌరన రచించిన నవనాథ చరిత్రము క్రీ.శ. 15వ శతాబ్దము ఆంధ్రదేశ సాంఘిక పరిస్థితులను తెలిసికొనుటకు ఎంతగానో ఉపకరించుచున్న

ప్రస్తుతము గౌరన కాలము నాటి సాంఘిక, రాజకీయ, చారిత్రకాది పరిస్థితులను పరిశీలింతము :—

1. శ్రీశైలమఠాధిపతియగు ముక్తికాంత భిక్షావృత్తి రాయని కాలమునాటికి (నవనాథ చరిత్ర రచనాకాలము నాటికి) శైవ మతము యొక్క పట్టు కొంత తగ్గియుండుటచే, అసామాన్యమైన శైవ మత ప్రచారమునకై అతడు గౌరనను ద్విపద నవనాథ చరిత్రమును రచింపుమని ప్రోత్సహించిన సందర్భమున నాటి మతపరిస్థితులు తెలియనగును.

"మహానందపథ (?) శైవ కోలాహలుండు
మహిత బిజ్జలరాయ మాన మర్దనుండు
సన్నుత శైవదీక్షా గురుం డనగ
సన్నాహ గణపతి సప్తాంగ హారు
శ్వేతాంబర ప్రాణ వితత జీమూత" (పుట 2-3)

2. ఆనాటి మఠాధిపతులు రాజులను మించిన మహావైభవమునను భవించు చుండెడివారు. మఠాధిపతులు వారివారి మత సంప్రదాయములను ప్రచారము చేయుచు, సాహిత్య పోషణము గావించెడివారు.

"అనుపమంబైన మహా వైభవంబు
దనర విచిత్ర వితాన రమ్యమును
ఘన రుచిరంచిత హేమ కలశ భాసురము
కర్పూర హిమజల కాశ్మీర మిళిత
దర్పసారాంబుసిక్త ప్రదేశమును
కమనీయకాల కాంతరగత ధూప
విపుల సౌరభ సముజ్జ్వల గంధవాహ
వాసిత దశదిశా వలయంబు నగుచు
వాసిల్లు నిజసభా భవనంబునందు
శ్రీసముజ్జ్వల రత్న సింహాసనమున
నాసీనుండై బిరుదంబె ....' (పుట 3-4)

3. ఆనాడు వారు పసగల కోటీరపద్మరాగములు, క్రొమ్మించులు, పసిడి హంసావళి రంగుతో జిగధగధగ యను చీనాంబరములు, రత్నాల కటి సూత్రములు, పచ్చల పదకములు, మౌక్తిక హారములు, తళతళ మెరయు నవతంస మాణిక్యములు మున్నగు ఆభరణములు, భూషణములను ధరించెడివారు. (పుట 4)

4. వాద్య విశేషములు :- మురజనాదములు, గీతరవము, వీణ వీరి వాద్య విశేషములు. (పుట 8)

5. ఆనాడు తోటలలో, పొలములలో మాతులుంగ, కాసార, జంబీర, పనస, పారిభద్ర, హింతాళ, తాళ, తమాల, చందన, సిందువార, సాల, కౌలీయ, కేసర, సురదార, నాగకేసర, పూగ, పున్నాగ, కర్పూర, ఖర్జూర, మందార, కేతక, కదంబ, తిందుక, కదలికా, తింత్రిణీ మున్నగు చెట్లను పెంచెడివారు. (పుట 11)

6. వేట సాధనములు - ఆయుధములు :- పల్లంబుదాలు, వజ్రాలపిడి, కరాచూరి, బిరుదు తలాటములు, పీలి జల్లెదలు మున్నగు ఆయుధములను ధరించి, వేటకుబోవు సమయమున వీరు శరీరమునకు గంధమును పూసికొని, తిరుమణి బొట్టుగాదీర్చి, చేమంతి, విరుల రేకులను కొప్పులోనుంచుకొని, చిఱుత కత్తులు చెంపలకు పెట్టుకొనెడివారు. (పుట 56)

7. వర్తక వ్యాపారములు :- ఆ కాలపు వర్తకులు రత్నములు, బంగారము, వెండి, వస్త్రములు మున్నగు వానితో క్రయవిక్రయములొనర్చెడివారు. వీరికి వ్యాపారవిషయికమున నొక ప్రత్యేకమైన బాస యుండెడిది; నవనాథ చరిత్రమున-

'తక్కటి సెట్లు నాతనిఁ బిలిపింపఁ
జేరి కోమటి బాస జెప్పఁ' బట్టింపు
భూరాము సల్లెడు భూరాము లొండె
మరికెంబు బోడదమ్మని నొండె నతని
దరిమి గాలము త్రాట దమ్ముల నొండె
మలుచంపు బుడుగుల మానల్లె దొండె
మలయక కాలము మానల్లెడైన
వెలకుల నొండేను వెన జెర్వులోనఁ
దిలకింత మనుచుఁ జింతింపు చున్నాడు

చిరుపలపెట్టి జెప్పెట నొండు కడకు
మరిఁగించి మనసు పంజులలోన నొరుల
మనిపె చేసును మేపు నొరపిన ఖీలి (పుట 276)

అని కోమటి దాసరో చెప్పినట్లు వర్ణింపబడినది. ఈ పాటలకీవాడు స్పష్టార్థము తెలియకున్నది.

8. పశువుల రోగములు :- కంటి రోగముల భేదములను, వాని పేర్లను తెలిసికొనుటకు ద్విపద బసవ పురాణము మనకాధారమగుచున్నది. (65-66) పశు రోగ ప్రశంస కొద్దిగా తిక్కన విరాట పర్వమునను కన్పించుచున్నది. వీటన్నిటి కంటె గౌరన నవనాథ చరిత్రములో పశురోగ ప్రశంస అధికముగా కలదు. 'అరుమ కన్ను, నీరు నాలిక చేర్లు, దురదెవ్పులు, కంటికురుపు, కట్టూర్పు, కప్ప నొప్పురు, నాలిగట్టుపల్, తిక్క, బుప్పి, పంపర, ఊడుబొడ్డు, బొల్లూత, మొల విచె, సెలదెబ్బలు, ముకుబంతి, కషటు, తలయేరు, తొడరువాతము, కల్లవాపు, నల్ల దొబ్బ తెవులు మొదలగునవి. (30)

గొల్లలు దూడ చచ్చిన ఆవులను సేపునట్లు చేయుట, కడుపు లోపలనే చూడి చచ్చిన ఆవులకు మందులిచ్చుట ఎఱిగి యుండిరి.

9. గొల్లల వేషములు - పరికరములు :- నవనాథ చరిత్రయందు గొల్లనికి సంబంధించిన విశేషములు ఎక్కువగా నున్నవి. పాల్కురికి సోమనాథుని బసవ పురాణములోని గొల్లని వర్ణనలో వికృతరూప వర్ణన ఎక్కువ. గొల్లని వేష భాషలకు సంబంధించిన వర్ణన తక్కువ. (బసవ పురాణము పుట 84)

గౌరన తన నవనాథ చరిత్రమున గొల్లని (గోపాలుని) వర్ణనమిట్లు గావించెను :—

ముప్పాగము మొలఁ బెట్టిన పిల్లఁ
గ్రోలు మూఁపున నిడుకొన్న గొడ్డలియు
నొసవు (?)నా మునుఁగిడ్డ యోర గొంగడియుఁ
గిసిన గుదియయుఁ గెంపారు గురిజ
పూసల పేరును నొంగుఁ గోలయును
నాసెవట్టియు మీఁదఁ గదియ బిగించి

చుట్టిన యుదుద్రాడు నొంపారు చెంప
గట్టిన యెద్దుల కురుచ కొయ్యలును
...   .
...   .
పొలయకయున్న చూపులు పట్టు మడఁగి (పుట 27)

పిలిపాగ, పిల్లగ్రోలు, గొంగడి, గుదియ, గుంజ, పూసల పేర్లు, బొంగుకోల, చుట్టిన యుత్రిద్రాడు, కాసెదట్టి, బెబ్బులుల వాకట్టు బదనికలు, చీరణములు నించిన తిత్తి, జింకకొమ్ము, జల్లి చిక్కము, కాపుకుక్కలు, -ఇవి ఆనాటి ఒక గొల్లని పరికరములు. గొంగడి, గొడ్డలి, బొంగుకోల, చిక్కము, ఉట్రితాళ్లు, తిత్తి, అను వస్తువులు ఈ కాలమునను గొల్లలుపయోగించు సామాగ్రియే.

10. గోపాలుర నిత్య కృత్యములు : ఆనాడు గొల్లలు గొఱ్ఱెల మందలనేగాక ఆవులను కూడ కాచెడివారు. తొలికోడికూయగనే లేచి తనతోడి గొల్లలతోచేరి ఆవులను పేర్లుపెట్టి పిలిచి, పాలు పిదికి, నగరికి పంపి, తర్వాత మేపుటకై పొలమునకు వాటిని తోలుకొనిపోయి, దొంగల నుండి, మెకముల నుండి మాపటి వరకు రక్షించి మరల ఇల్లు చేరెడివారు.

''తొలికోడి కూయు ప్రొద్దున మేలుకాంచి
వలనొప్ప గోపాల వరులును నేను
బ్రిదులక పేర్కొని పిలిచి ధేనువులఁ
బిదికి కుండలపాలు బిందెలఁ బోసి
కాఁపించి నగరికిఁ గావళ్ల వనిపి
....
....
కుత్తికి లేఁగప్పెఁ గ్రూమ్మెఁ బుట్టింతు,' (పుట 29)

11. రాజుల సింహాసనములానాడు బంగారము, నవపుష్యరాగములు, రత్నములు వైఢూర్యములు, పద్మరాగములు, గోమేధికము, హరినీలమణులు, కీలుబొమ్మల మలచిన పటికములు, తళ తళ మెరయు దంతములు మున్నగు వానితో చేయించెడి వారు. దీనినిబట్టి ఆనాటి రాజుల ఆర్థికస్థితి చక్కగా తెలియును. (పుట 45)

12. రాకుమారులు ఆనాడు పావురపు పందెములాడెడివారు. రాజులు మృగయా వినోదార్థము వేటకు పోయెడివారు. (పుటలు 36-38)

13. ఆ కాలపు నాటి రాజులు గోబ్రాహ్మణులను రక్షించుచు ప్రాచీన హైందవ మత సంస్కృతులను చక్కగా పరీక్షించిరి.

14. చెంచుల వేషములు:— చెంచులు తిలకము నొసట దిద్దుకొని, తలచుట్టు పూలదండలు చుట్టి, చిన్న మోదుగు మొగ్గ చెవిలో పెట్టుకొని, మెడకు పూల మాలను వేసికొని, సత్తగురిజ పూసలు మెడకు గట్టుకొని, నడుముకు పులితోలు బిగించికొని విల్లు చేతియందు ధరించెడివారు. (పుట 34)

15. కానుకలు:— చెంచులు ఆనాడు రాజులకు కానుకలుగా పచ్చి కస్తూరియు, బసనిజల్లులు, ముత్యములు మున్నగునవి సమర్పించెడివారు. (పుట 34)

16. పుళిందుల వేషములు :— గౌరన నవనాథ చరిత్ర మూలమున ఆనాటి పుళిందుల వేషాది విశేషములు చక్కగా తెలియుచున్నవి.

ఎక్కు పెట్టిన విల్లు నేర్చిన (యమ్ము)
చిక్కువెండ్రుక కొప్పు చెవినున్న పీక
గోరోజనము బొట్టు గురువెంద పేరు
పారుటాకులకాసె పచ్చని కోక
పీలిసొబగుజుట్టు పెంచపూదండ
లీలఁ జెన్నారు పుళిందుఁ డొక్కరుఁడు' (పుట 123)

17. కమ్మరివారే ఆయుధములను, లోహపు పనిముట్లను చేసెడివారు. వారు కుంపటిలో చిన్న చిన్న లోహములను కాచి ఆయుధములను చేయుచుండిరి. వారు తయారుచేయు ఆయుధములలో బల్లెము, ఈటె, డాలు, చిఱుకత్తి ముఖ్యమైనవి.

18. పేర్లు :— బ్రాహ్మణులకు ఆనాడున్న నామములలో కొన్ని వింతగా అనిపించును. పప్పుకూచి, భాస్కరుడు, అప్పలకాయి, జంధ్యాల కేశవుడు, గోవింద భట్టు, దేవవిఠ్ఠలుడు, దోరాల వీరయ, వీధి మాధవుడు మున్నగునవి ఆనాటి పేర్లు. (పుట 151)

సంఘమున పురోహితులకు ఆకాలమున ఎక్కువ గౌరవము వుండెను. ఆ కులమున కానాడు సంఘమున అధిక ప్రాధాన్యముండెను. గౌరన నవ చిత్రమున పురోహితుని జీవనమును (వంచక పురోహితుని) జుగుప్సాకర చిత్రించెను.

తృతీయాశ్వాసము'లోని వంచక పురోహితుని వృత్తాంతములో గౌరన నాతుని ఆచార విశేషములను, చేష్టలను చాల హేయముగా చిత్రించి, అతి ప్రియమైన బ్రాహ్మణునిచేత వగ్గు కోతికి సిగము వచ్చిన రీతి గోవింద గంతు' కూడ కొన్ని వేయించెను. (పుట 140-159)

ఆ నాటి స్త్రీలు సంతానమును, ఐశ్వర్యమును బడయుటకు విశేషముగా లను కొలిచి వ్రతములను సలుపుచుండిరి. (పుట 32)

తీర్థయాత్రలు :— ప్రజలానాడు తీర్థయాత్రలను సాగించునపుడు అవసర వస్తువులను తమవెంట తీసికొనివెళ్ళు సాధనమును 'కరతిత్తిక'యనెడివారు. తిత్తి అనగా వస్త్రపు సంచి. ఇదికాక 'కంచికావడి' అనునదికూడ యొకటి కాలమున గలదు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రములలో 'కంచి' ఒకటి. యాత్రికులు యాత్రలను ముగించుకొని వచ్చు సమయమునందిట్టి కావళ్ళు తెచ్చుకొనెడివారు కే 'కంచికావళ్ళు' అని అందురు. నవనాథ చరిత్రమున తైర్థికుల (తీర్థయా కుల) విధానమును గూర్చి గౌరన నిట్లు వర్ణించెను.

'అందఱును
దీర్ఘయాత్రలు సేయు తెఱఁగు నటించి
కుఱుపట్టు గొడుగులుఁ గోలలుఁ గావి
యుఱల దోవతులు నోరచ్చు చెప్పులను
దేవపూజలుఁ గరదిత్తులు గంచి
కావళ్ల మూత్రలుఁ గైకొని వెడలి' (పుట 275)

2. సిద్ధుల మహిమలు : ఆనాటి సిద్ధులు మణిమంతులను, ఆకర్షణ విద్య హెగాదుల మర్మములను, అణిమాది సిద్ధులను, రసవాదసార శాస్త్రమును. గాయసిద్ధి, పరకాయ ప్రవేశము, యౌగిక చికిత్సలను ఎరిగియుండిరి.

సిద్ధుల మహిమలలో 'పరుసవేది(125), రసవాదసార శాస్త్రము(232), పరకాయ ప్రవేశము (178), కాయసిద్ధి (110, 247), అణిమాదిసిద్ధి (176, 232), తనుసిద్ధి (97), దేహసిద్ధి (94), వాక్సిద్ధి (99), సంధానకరణీ (104), చింతామణి (125), కాలవంచక శక్తి (112), ప్రకట సమాధి (112), సంజీవకరణి (133), 'శల్యకరణి, సంధానకరణి, సవర్ణకరణి, సంజీవకరణి (251), అదృశ్య విద్య (256), కర్మయోగము, రాజయోగము (178), యోగమార్గము (183), చతుర్విధయోగము (186), ధాతువాదము, రసవాదము (242)' మున్నగునవి ముఖ్యమైనవి.

23. సిద్ధుల జాలి :— ఆనాటి సిద్ధులు భూతదయ కలవారు. ప్రజలకు మేలు చేసినవారు. అందులకే వారి చరిత్రను ముక్తికాంత క్షితిపతిరాయుడు గౌరన చేత 'నవనాథ చరిత్ర'గా వ్రాయించెను.

కృష్ణకంధర భూపుడను రాజు తటాకమును త్రవ్వించుచుండగా జలదేవత కనబడి 'పదివేలమంది శూద్రులనో, వేయిమంది వైశ్యులనో, నూరుమంది క్షత్రియులనో, పదిమంది బ్రాహ్మణులనో లేక ఒక సిద్ధునినో బలియిమ్మని చెప్పినదట. రాజు ఎవరిని బలియిచ్చునో యని రాజ్యమునందలి ప్రజలందరు తల్లడిల్లిపోయిరి. ఆ సమయమున గోరక్షుని శిష్యుడగు గోరంటకుడను సిద్ధుడు ప్రజలపై జాలిని చూపెను. దీనినిబట్టి సిద్ధుని గొప్పదనము చెప్పక చెప్పబడినది. పదివేల మంది శూద్రులకు ఒక సిద్ధుడే సమానము. ఆ సిద్ధుని జాలిని గౌరన చక్కగా వర్ణించెను.

> ''దయలేక యెక్కట ధరణీశ్వరుండు
> నయమేది పాపంబునకు రోయండయ్యె
> దీనుల నాటలంగాఁ దెగటార్చి పిదపఁ
> దానితాఁజేసిన పుణ్య మేమిటికి
> మును ''అహింసా పరమో ధర్మ'' యనుచు
> వినుతింతురటుగాన విడిపింతు వీరి
> నే వెరపున్నైన నిప్పుడే యనుచు (పుట 278)

24. కఠిన శిక్షలు :- 16 వ శతాబ్దమున నేరము చేసినవారిని రాజులు బంధుప్రీతి, తరతమ భేదములేకుండ కఠినముగా శిక్షించెడివారు. రాజమహేంద్రుడు

చిత్రాంగి మాటలను విని కన్నకుమారుడైన సారంగధరుడు దోషియని భావించి ఘోరాటవిలో నడురేయి కరచరణములు ఖండింపుడని తలవరుల నాజ్ఞాపించెను. దీనినిబట్టి ఆనాటి రాజులు భోగసతుల మాటలను గ్రుడ్డిగా నమ్మి కన్నకొడుకును చంపుటకు కూడ వెనుకాడరని స్పష్టమగును. ఆ కాలమున కఠిన శిక్షవేసిన వారి నెటులలంకరించెడివారో, యేవిధముగా నడిపించెడివారో గౌరన చక్కగా వర్ణించెను.

> నడురేయి యగుటయు నగరరక్షకులు
> తడయక సారంగధరుని బంధములు
> సడలించి వీడిన జడ(జక్క నల్లి
> మొగలిరేకులు మీ(ద మురువుగా(జెరివి
> మృగనాభితిలకంబు మెచ్చుగా(దీర్చి
> పలుచగా(గుంకుమ పంకంబు నల(ది
> ....
> పటుఖడ్గఖేటక పాణులై యతని
> నటు తోడుకొనుచును నరుగు నవ్వేళ (పుట 73)

ఆ రోజులలో బ్రాహ్మణులకు 'కుక్కచ్చు' ఒత్తించుట గొప్పశిక్ష. ఈ కుక్కచ్చు కలకాలము ఉండిపోవును. కుక్కచ్చు అనగా కుక్క పాదమువలె కనుపించు బొట్టు. నవనాథ చరిత్ర తృతీయాశ్వాసములోని వంచక పురోహితుడు తన శిష్యులతో తాను రాకుమారిని పలచినట్లును, ఆమెను నదిలో విడిచి పెట్టిన రాజ్యమునకరిష్టముండదని రాజుతో అసత్య జ్యోతిష్యము చెప్పినట్లు తెలిసినచో రాజు తనను శిక్షించునని, ఈ సంగతి అన్యులకు తెలియనీయగూడదని శిష్యులతో చెప్పిన సందర్భములోనిది.

> ''మేదినీనాథు(
> డిట్టి నా దుర్వృత్త మెఱి(గిన వెడల(
> గొట్టించు మేనెల్ల(గుక్కచ్చులొత్తి'' (పుట 157)

25. మూఢ విశ్వాసములు: రాజులకు ఆ కాలమున మూఢ విశ్వాసములపై నమ్మకముండెను. ఆనాటి పురోహితులు, మంత్రులు, భోగపు స్త్రీలు చెప్పిన

మాటలు రాణులకు వేదవాక్కు. వారు ఏమి చెప్పినను రాజు నిజము తెలియ కుండగనే తరతమ భేదములేక శిక్షించెడివారు.

నవనాథ చరిత్ర 'తృతీయాశ్వాసములో' వంచన పురోహితుడు రాకుమారిని వలచి, యామెను పొందుటకై రాజుతో నీ పుత్రిక ఇంటనున్న రాజ్యమునకరిష్టమని తెల్పి ఆమెను నదిలో విడిచిపెట్టుమని బోధించగా, రాజు పురోహితుని మాటలను నమ్మి కన్నకూతురును సైతము నదిలో విడిచిపెట్టెను. (పుట 140-158)

మరియు నవనాథచరిత్ర 'ప్రథమ ద్వితీయాశ్వాసములలో సారంగధర కథలో రాజు చిత్రాంగి మాటలు నిక్కమని తలంచి కన్నకుమారుడైన సారంగ ధరుని కరచరణములు ఖండింపుమని తలవరులకాజ్ఞ నిచ్చెను. ఈ విధముగా సతదితరులు చెప్పిన మాటలు నిక్కమని గ్రుడ్డిగా నమ్మి కన్న బిడ్డను సైతము చంపుటకు వెనుకాడలేదు. (పుట 66-67)

26. రసవాదము :— నాగార్జునుని శిష్యుడైన సిద్ధనాగార్జునుడు (ఆత్రేయుడు) శ్రీశైలమును హాటకమయముచేయ సంకల్పించగా, శ్రీ మహావిష్ణువు ఈ విష యము నెరిగి నాతని తన చక్రముచే సంహరించెను. ఇతడు బంగారు, వెండి, చేయుట కనిపెట్టెనో లేదో కాని తన కాలమందు ప్రపంచమం దంతటను రసా యన శాస్త్రవేత్త లందగ్రగణ్యుడని పేరుపొందెను. చీనాలో అతడు మహిమో పేతుడని ప్రశస్తి వ్యాపించెను. గౌరన తన కాలమునాటి రసవాద విద్యను నవనాథ చరిత్రములో నిట్లు వర్ణించెను.

''ప్రచుర హేమక్రియా పారీణులైన
వారల నెందు నెవ్వరిఁగాన నేను
వారాశివలయిత వసుధాతలమున,
బరగు రసగ్రంథ పటలంబు లందు
....
యిల రసవాదంబు లేల సిద్ధించు' (పుట 241-242)

27. మతము :— ఈ కాలమున నాథ మతము లేక సిద్ధమతమనునది కలదు. ఈ నాథ మతమునకు సంబంధించిన గురు పరంపరను వర్ణించు కావ్యమే గౌరన

నవనాథ చరిత్ర. నవనాథులలో నొకతగు నాగార్జునుడు మళయాళ, బర్బర, మగధ, ఆంధ్ర, చోళ భూములను దర్శించినట్లు నవనాథ చరిత్రవలన తెలియు చున్నది.

'మళయాళ బర్బర మగధాంధ్ర పాండ్య
చోళ భూములు చన జొచ్చె విజ్ఞాన
శీలి నాగార్జున సిద్ధు డింపార' (పుట 211)

ఈ నాగార్జునుని శిష్యుడైన ఆత్రేయుడు (సిద్ధనాగార్జునుడు) రసయోగ శాస్త్ర నిర్మాత. ఇతడు రసవాద పాటవముచే శ్రీశైలమును బంగారుమయము చేయ సంకల్పింపగా, శ్రీ మహావిష్ణువు తన చక్రముచే ఖండించెను. మరియు మీననాథుని శిష్యుడైన గోరక్షుడు శ్రీశైలమునకేగి, అట మహిత యోగానంద మగ్నుడైయుండగా, అల్లమ ప్రభువు అక్కడికిరాగా, అతనితో సంవాదముచేసి, అతని మాహాత్మ్యమును తెలిసికొని, అతనిని గురువుగా భావించి, ఆ మహానుభావుని కరుణ వలన 'శూన్య లక్ష్యంబు మోచిదాశివ మార్గ మోక్షంబు నప్పుడుపదేశ మొనరింప', 'సమ్యక్ జ్ఞానసారోదయంబు' కలిగినటుల వర్ణింపబడినది. దీనిని బట్టి ఆనాడు నాగార్జున, గోరక్షనాథులు ఆంధ్రదేశమున పర్యటించి ముఖ్యముగా శ్రీశైల పరిసర ప్రాంతములందు పర్యటించి వారి మత వ్యాప్తిని చేసిరని తెలియును. గౌరనకు పూర్వుడైన జక్కన తన 'విక్రమార్క చరిత్రము'న (క్రీ.శ. 1375-1404) నవనాథులను గురించి వర్ణించెను. దీనినిబట్టి ఆనాడు నవనాథ సిద్ధుల చరిత్రములు, మహిమలు ప్రజలలో బహుళ ప్రచారములోనున్నట్లు తెలియును.

'ఆదినాథుని యపరావతారము పూని
మత్స్యేంద్ర నాథుని మహిమ దనరి
... ...
... ...
మోహనాకృతి యితడను మూర్తి దనరి
విస్మయస్వాంతుడగు నొక్క సిద్ధవరుడు (విక్ర. చ. 6-4)

28. గౌరన కాలమున తమ బిడ్డలను సాగనంపునప్పుడు చెక్కిట ముద్దునిడి వీడుకొలుపుచుండిరి. శివుని యానతి ప్రకారము మత్స్యేంద్రుడు యోగాభ్యాస నిమిత్తము బయలుదేరుచుండగా పార్వతీ పరమేశ్వరులతని

'ఎలమిఁ జెక్కిట నుద్దునిడి వీడుకొలిపె' (పుట 23)

నట్లు వర్ణింపబడినది.

29. స్త్రీలానాడు ఇతరులను నమ్మించుటకై చిలుకపై ఒట్టు పెట్టుకొనుచుండిరి. వారు చిలుకలకు ప్రీతితో పలుకులు నేర్పుచుండిరి. అట్టి స్త్రీలను 'చిలుకలకొలికి' అని పిలుచుచుండిరి. సాధారణముగా స్త్రీలు తమకిష్టమున్న వానిపై వొట్టుపెట్టి కొందురు. పురుషులితరులను నమ్మించుటకు బ్రాహ్మణులపై నొట్టుపెట్టుకొను చుండిరి.

రతిరాజునాన నా రాచిలుకతోడు (పుట 48)

నీకు బ్రాహ్మల యాన .... (పుట 164)

శివయోగులకు శివునకన్న ఎక్కువ భక్తి. గురువులు తమ శిష్యులకు ఉపదేశమిచ్చినను లేక రహస్యములు చెప్పినను వానిని పొక్కనీయ రాదని 'శంకరు నాన మాచరణంబులాన' (పుట 178), అని చెప్పుచుండిరి. అటులనే శిష్యులుకూడ తాము అసత్యములాడుట లేదని, గురువు చెప్పినది తప్పక పాటింతు మన్ని 'శంకరు నాన మాచరణంబులాన (పుట 190) అని పలుకుచుండిరి. వీనిని బట్టి ఆనలు పెట్టుకొనుట (ఒట్లు) నాటి సంప్రదాయమైనట్లు తోచును.

30. దోషులైన వారిని వధ్యస్థానమునకు కొనిపోయి చంపబోవు నప్పుడిష్ట దైవమును కడసారిగా ప్రార్థించుట కవకాశమిచ్చు టానాటి ధర్మము. సారంగధరుని వధ్యస్థానమునకు కొనిపోయిన తలవరులతనితో 'తలుపుము నీయిష్ట దైవంబు' (పుట 75) ననిరి.

31. ఆనాడు మిర్యములకు జొన్నల మార్పిడి వ్యాపారము జరుగుచుండెను. మిర్యముల మీద సుంకము కూడ నుండెను. సుంకరుల బారినుండి తప్పించు కొనుటకు వ్యాపారులు మిర్యములను జొన్నలని అబద్ధము చెప్పుచుండిరి. ఈ విధానము నేడు కూడ కొనసాగుచున్నది. నేటి చెక్‌పోస్టులు నాటి సుంకపు విధానమును తలపింప జేయును. (పుట 98-99)

32. కొందరు స్త్రీలు కులటలై తమ కన్న పిల్లలను చంపుచుండిరి. ఆనాడు వేశ్యావృత్తి ప్రచురముగా నుండెను. ఒక బ్రాహ్మణ యువకుడు వ్యాపార నిమి

…సు దూర భూములకేగి, వేశ్యయైయున్న తన తల్లిని తెలియక పొందుటను …ంచిన తన కావ్యములో వ్రాసెను. (పుట 137-138)

3. బ్రాహ్మణులు పంచాంగము చెప్పుచుండిరి. రాజులు కూడ వారు చెప్పినట్లు ప్రవర్తించుచుండిరి. ముఖ్యముగా రాజులు బ్రాహ్మణ జ్యోతిష్కుల మాటలను నమ్మి తమ కన్న సంతానమును కూడ ఎడబాయుటకు వెనుదియ్యకుండిరి. ఆనాడు సహజా జ్యోతిష్కులైన బ్రాహ్మణులు పంచాంగము చెప్పిన తీరు ఇది—

“చంక
నచ్చుగా నిదిన పంచాంగంబు ముష్టిc
జెచ్చెర విప్పి వీక్షించి నాcటితిథి
వారతారాదులు వరుసతోcజెప్పి
యూరకె పెరగొంది మొకకొంత సేపు” (పుట 142)

34. కొందరు ధనికులు ప్రజల ఆస్తులను ఆయకము పెట్టుకొని అప్పులిచ్చు చుండిరి. వారవడ్డీ సంప్రదాయముకూడ నుండెను. ఈ పద్ధతి నేటికిని జనపదములలో కలదు.

ఆహితంబులcబెట్టి యప్పులు వార
వృద్ధి కొసంగుదు వేలుపుచెప్పు
పద్ధతి నేర్తు .... (పుట 153)

35. తినుబండారములు : నెయ్యి, పప్పుపాకము, రొట్టెలు, బెల్లము పప్పు, పంచదార, గండమండెగలు, గారెలు, బూరెలు నేతపండిన అట్లు, నానవాల పాయసము, లడ్డువంబులు (లడ్డులు), బెల్లము బూరెలు, ఇడ్డెనలు, కుడుములు, పప్పుమండెగలు, పాయసాన్నము, అప్పాలు మొదలగు పదార్థములను ప్రజలు భుజించుచుండిరి. (పుట 150-154)

36. రాకుమారుల యాభరణములు : ఆనాటి రాకుమారులు పచ్చల పదకమును, తళుకుల రావిరేకు, ఇంద్రనీలముల మద్దికాయలు, పుష్యరాగముల బొద్దులు, గురువిందముల విలసిల్లు (గురిగింజల) ముద్దుటుంగరములు, ముత్యాల సరులు, పులి

గోరువేసళంబులు, అందమైన నులి కడియములు, నూపురములు, కనక ఘంటలు, మూగలు, గజ్జెలు మొదలగు ఆభరణములను ధరించుచుండిరి. (పుట 186-187)

37. స్త్రీలు ధరించు ఆభరణములు : స్త్రీలు అందెలు, మొలనూలు, మాణిక్యముల నాభరణములుగా ధరించెడివారు. (పుట 43)

38. ముక్తి ; కాశిలో మరణించిన వారు శివసాయుజ్యమును పొందుదురని యానాటి ప్రజల నమ్మకము. కావున పెక్కురు ప్రజలు వృద్ధాప్యమున కాశికేగి యచ్చట తనువులను చాలించు చుండిరి. (పుట 203)

39. సహగమనము ; ఆనాడు బ్రాహ్మణ స్త్రీలు భర్త చనిపోయినచో నతనితో పాటు వారును చనిపోవుచుండిరి. ఇది ఆనాటి సహగమనమునకు నిదర్శనము. ఒక పులి విప్రుని తీవ్రముగా గాయపరచగా నాతడు చనిపోయెను. మరల నాపులి విప్రుని భార్యాపుత్రులపైకి పోవగా, మృగయావినోదార్థమై ఆయరణ్యమునకు వచ్చిన రాజు దానిని చూచి బాణముతో కొట్టి చంపెను. ఆ రాజు తాను బాలుని పోషింతునని చెప్పగా నావిప్రవనిత బాలుని రాజునకొసగి సహగమనముచేసెను. (పుటలు 127-132)

40. ఆనాటి రాజులు సిద్ధులను పూజించెడివారు.

"భూమండలాధిపులు
సిద్ధులనెలమిఁ బూజింతురు" (పుట 262)

41. లంచము : ప్రాణభీతితో పరుగెత్తువారు తమకడ్డమై 'యదలించి యిది యేమి యనియెడువారి'కి లంచంబులొసగెడివారు. (పుట 277)

అధస్సూచికలు

రెండవ ప్రకరణము :—

1. నాథ సంప్రదాయ్ - డా॥ ప్రహ్లాద నరహరి జోషి -పుట 302
2. ,, ,, -పుట 303
3. భక్తిసార నవనాథ చరిత్రము - బచ్చురామన్న గుప్త -పుట 48
4. నాథ సంప్రదాయ - డా॥ ప్రహ్లాద నరహరి జోషి -పుట 258
5. ,, ,, -పుటలు 259-260
6. నవనాథ చరిత్ర - పీఠిక - కోరాడ రామకృష్ణయ్య -పుట 15
7. నాథ సంప్రదాయ్ - డా॥ ప్రహ్లాద నరహరి జోషి -పుటలు 137-138
8. నవనాథ చరిత్ర - పీఠిక- కోరాడ రామకృష్ణయ్య -పుట 25
9. ఆంధ్రకవి తరంగిణి - సంపుటము -5 చాగంటి శేషయ్య -పుట 106
10. హిస్టరీ ఆఫ్ ది రెడ్డి కింగ్‌డమ్స్ - మల్లంపల్లి సోమశేఖరశర్మ -పుట 533
11. నవనాథ చరిత్ర అముద్రిత పీఠిక - ఆచార్యతుమ్మపూడి కోటీశ్వర
    రావు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి వారు ప్రచురించగలరు.
12. శ్రీనాథుడు - డా॥ కొర్లపాటి శ్రీరామమూర్తి -పుట 170
13. ,, ,, -పుట 171
14. ,, ,, -పుటలు 171-172
15. హిస్టరీ ఆఫ్ ది రెడ్డి కింగ్‌డమ్స్- మల్లంపల్లి సోమశేఖరశర్మ -పుట 525
16. శ్రీనాథుడు - డా॥ కొర్లపాటి శ్రీరామమూర్తి -పుటలు 173-174
17. ఆంధ్ర కవుల చరిత్ర (ప్రథమ భాగము)
    శ్రీ వీరేశలింగం పంతులు -పుట 595
18. వ్యాస మంజరి - డా॥ నేలటూరి వేంకట రమణయ్య -పుట 32
19. మల్లాది సూర్యనారాయణ శాస్త్రి షష్టి పూర్తి సంచిక -
    శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మ -పుట 49
20. అవతారికలు - చరిత్ర - తేరాల సత్యనారాయణ శర్మ -పుట 132
21. గౌరన హరిశ్చంద్రోపాఖ్యానము - పీఠిక -
    శ్రీమతి యశోదారెడ్డి -పుట 7

22. భారతి, 1965, అక్టోబర్, శ్రీ నిడదవోలు వేంకటరావు -పుట 77

23. శ్రీరంగమహత్త్వము(భైరవికవి) పీఠిక- శ్రీరంగాచార్యులు -పుట 23-24

24. కుమార సంభవము - నన్నెచోడుడు 2-95

25. బసవపురాణము - పాల్కురికి సోమనాథకవి -పుటలు 170-171

26. ,, ,, -పుట 16

27. ,, ,, -పుట 18

28. ,, ,, -పుట 27

29. కుమార సంభవము - నన్నెచోడుడు 2-32

30. దక్షిణ భారత సాహిత్యములు - కన్నడ సాహిత్య చరిత్ర
గడియారం రామకృష్ణ శర్మ -పుట 84

31. హరిశ్చంద్రోపాఖ్యానము - గౌరన -పుట 324

32. ,, ,, -పుట 4

33. కుమార సంభవము - నన్నెచోడుడు 7-157

34. శూన్య సింహాసన - ఓ. యస్. లింగణ్ణయ్య -పుట 314

35. ,, ,, -పుట 40

36. పండితారాధ్య చరిత (పాల్కురికి సోమనాథ కవి) ఉపోద్ఘాతము
-డా॥ చిలకూరి నారాయణ రావు -పుటలు 346-348

37. శ్రీశైలము, ఇట్స్ హిస్టరీ అండ్ కల్ట్ పి.వి. పరబ్రహ్మశాస్త్రి
-పుట 37

38. అన్యుల్ రిపోర్టు ఆన్ ఎపిగ్రఫి (ఎ.పి) 1965, నం. 246

39. భారతి, 1977 నవంబరు, పుటలు 24-25 యస్. సుందరేశ్వరరావు

40. శ్రీశైలము, ఇట్స్ హిస్టరీ అండ్ కల్ట్స -
పి.వి. పరబ్రహ్మశాస్త్రి -పుట 38

41. వెలుగోటివారి వంశావళి -పుటలు 78-51

42. భక్తిసార నవనాథ చరిత్రము - బచ్చు రామన్న గుప్త -పుటలు 19-21

43. ,, ,, -పుటలు 47-49

44. బసవ పురాణము - పాల్కురికి సోమనాథకవి -పుట 17

45. ,, ,, -పుట 16

46. జైన రత్న-చౌబిస్ తీర్థంకర చరిత్ర -క్రిష్ణాలాల్‌వర్మ -పుటలు 222-260

47. బసవ పురాణము - పాల్కురికి సోమనాథ కవి -పుట 174

48. పండితారాధ్య చరిత్ర - పాల్కురికి సోమనాథకవి ఉపోద్ఘాతము
డా॥ చిలుకూరి నారాయణరావు -పుట 267
49. పండితారాధ్య చరిత్ర - పాల్కురికి సోమనాథకవి పర్వత ప్రకరణము
(డా॥ చిలుకూరి నారాయణరావు) -పుట 502
50. ,, ,, -పుట 516
51. కుమార సంభవము - నన్నెచోడుడు 6-69
52. ,, ,, 3-84
53. ,, ,, 10-133
54. ,, ,, 10-120
55. ఆంధ్ర మహాభారతము - నన్నయ - అరణ్యపర్వము 3-30
56. పండితారాధ్య చరిత్ర - పాల్కురికి సోమనాథకవి - పర్వత
ప్రకరణము -పుట 513
57. పండితారాధ్య చరిత్ర - పాల్కురికి పురాతన ప్రకరణము
పుటలు 293-294
58. అట్ స్క్వార్ రిలిజియస్ కల్ట్సు - డా॥ శశిభూషణదాసుగుప్త
-పుటలు 191-193
59. పండితారాధ్య చరిత్ర - పాల్కురికి సోమనాథకవి దీక్షా ప్రకరణము
-పుటలు 13-14
60. దర్శన-దిగ్దర్శన - రాహుల్ సాంకృత్యాయన్ -పుట 570
61. విజ్ఞాన సర్వస్వము, సంపుటము -7 -పుటలు 101-103
62. నాథ సంప్రదాయ్ డా॥ ప్రహ్లాద నరహరిజోషి -పుటలు 222-223
63. కర్ణాటక కవి చరితె - ఆర్. నరసింహాచార్య -పుట 12
64. నాథ సంప్రదాయ్ - డా॥ ప్రహ్లాద నరహరి జోషి -పుట 83
65. భక్తిసార నవనాథ చరిత్రము - బచ్చురామన్న గుప్త -పుట 197
66. పురాతత్వ నిబంధావలి - రాహుల్ సాంకృత్యాయన్,
పుటలు 146 మరియు 148-154
67. కుమార సంభవము - నన్నెచోడుడు 8-118
68. పండితారాధ్య చరిత్ర - పాల్కురికి సోమనాథకవి - పర్వత ప్రకరణము
-పుట 501

69. పండితారాధ్యచరిత్ర-పాల్కురికి సోమనాథకవి పర్వతప్రకరణము-పుట 502

70. ,, ,, -పుట 399

71. ,, ,, వాద ప్రకరణము -పుట 507

72. ,, ,, పురాతన ప్రకరణము -పుటలు 481-483

73. ,, ,, -పుట 480

74. ,, ,, -పుట 480

75. భోజరాజీయము - అనంతమాత్యుడు - సం. కొంతూరు వీరరాఘవాచార్యులు, పీఠిక -పుటలు 28-56

76. ,, ,, -పుట 49

77. ,, ,, -పుట 49

78. ,, ,, -పుటలు 28-56

79. గోరఖ్‌నాథ్ ఔర్ ఉన్‌కా యుగ్ - డా॥ రాంగేయ రాఘవ -పుట 19

80. ఉత్తర హరివంశము - నాచన సోమన 5-82-216

81. ఆంధ్ర మహాభారతము - నన్నయ - అరణ్యపర్వము (5-291-312)

82. కుమార సంభవము - నన్నెచోడుడు 10-98

83. గోరఖ్‌నాథ్ ఔర్ ఉన్‌కా యుగ్ - డా॥ రాంగేయ రాఘవ -పుట-56

84. చామరస ప్రభులింగ లీలె (కన్నడము) పీఠిక -పుట 33

85. ,, గతి 13-411

86. అమరకోశము (గురుబాల ప్రబోధిక) -పుట 109

87. గోరఖ బాణి - డా॥ పీతాంబర్ దత్ బడథ్వాల్, 15, 151, 152 164, పద 55, 108-109

88. గోరక్ష సిద్ధాంత సంగ్రహము - డా॥ గోపీనాథ్ కవిరాజ్ -పుట 23

89. ద్విపద ప్రభులింగలీల - పీఠిక - డా బండారు తమ్మయ్య -పుట 3

90. కుమార సంభవము - నన్నెచోడుడు, 8-93

91. యాన్ ఇంట్రడక్షన్ టు ది స్టడీ ఆఫ్ లిటరేచర్ - డబ్ల్యు హెచ్. హడ్సన్ -పుట 32

92. ద్విపద వాఙ్మయము - డా॥ జి. నాగయ్య. -పుట 483

93. ,, ,, -పుటలు 483-484

మూడవ ప్రకరణము

వర్ణనలు

'వర్ణ' మనగా రంగు, అక్షరమనీ, వర్ణనమనగా చిత్తరువు వ్రాయుట, యొకయంశమును వివరించి చెప్పుట' యని అర్థములు.1 చిత్రకారుడు రంగులతో చిత్తరువును వేసినట్లు, కవి అక్షరములతో వర్ణన చేయును. తాను దర్శించిన సుందర దృశ్యములను పాఠకుల కన్నులకు కట్టినట్లుగా చూపవలెననెడు కవి తపన ఫలితమే వర్ణన.

ఒక వస్తువు యొక్క స్వరూప స్వభావములను గూర్చి వివరించుట వర్ణన, ప్రతిభావంతుడైన కవి యీపనిని సమర్థమంతముగా నిర్వహించును. కథను వివరించి చెప్పుచున్నాడనగా వర్ణించుచున్నాడనియే అర్థము, కవులు కథ నాధారముగా చేసికొని వర్ణనలు చేయుదురు. అవి మూడు విధములు

1. వస్తు 2. రూప 3. భావ వర్ణనలు

1. వస్తు వర్ణనలనగా ప్రకృతి పరమైన వర్ణనలు.

2. రూప వర్ణనలనగా పాత్రల రూపరేఖా విలాసములను వర్ణించునవి.

3. భావ వర్ణనలనగా పాత్రల మనోగతాభిప్రాయముల ననగా భావములను వర్ణించునవి. వర్ణన కవిభావనకు సంబంధించినది. కవి తాను చూచిన వస్తుస్వరూప స్వభావములను మనస సంయుక్తము చేసి (భావించి), ఆవిష్కరించుట వర్ణన. వర్ణన హృదయాహ్లాద కరమగుట శిల్పము.'2

'ముఖము సుఖముగా వున్నదనుటకంటె, చంద్రబింబముగా వున్న దన్నచో ముఖములోని తీర్పు, ప్రసన్నత ద్యోతకమగును. మనిషి తెల్లగా వున్నదనుటకంటె, మగ్గు బుట్టవలె వున్నదన్నచో ఆ తెల్లదనము తొంగిచూచును. తాతయ్య 'గొల్లున' నవ్వె ననుటకంటె, ఆ శబ్దము 'గాజు

గ్లాసు' పగిలినట్లున్నదనుటలో మనము కూడ నవ్వెదము. కండ్లు పెట్టిగా పున్న వనుటకంటె, మంట మిరపకాయను బోలి పున్నవన్నచో, కండ్లు నింపుకున్న కోపము ఉరిమి చూచినట్లుండును. కనుక వస్తు సౌందర్య కథన రామణీయ కమే వర్ణన శిల్పము.

పై ఉదాహరణములను బట్టి ఒక వస్తువును ఇంకొక వస్తువుతో పోల్చుట మాత్రమే వర్ణనమను భావము కలుగును. కాని వస్తు స్వరూప స్వభావములను ఉన్నది ఉన్నట్లుగా చెప్పినను వర్ణన కాగలదు. పాల్కురికి 'తొలికోడి కనువిచ్చి ....' అను కోడిరెక్క విదిల్చి లేచు వర్ణనలో పోలికలు లేవు. అక్కడ కేవల కవి పరిశీలన తెలియును. ప్రకృతిలోని ప్రతి చలనమును క్రమముతప్పక చెప్పుటయు వర్ణనయే. అది కూడ తక్కువ పనికాదు. కాని, అక్కడ భావనకు అవకాశము వుండదు. దీనినిబట్టి వర్ణనలో పరిశీలన, భావన అను రెండంశములు ఉండునని తేలినదని' డాక్టర్ చంద్రశేఖరరెడ్డిగారు అభిప్రాయపడిరి. 3

భామహుడు సర్గబంధమును మహాకావ్యమని చెప్పి, అందు మంత్ర, దూత, ప్రయాణ, ఆజి, నాయకాభ్యుదయములను నైదు వర్ణనలను పేర్కొనెను'

'మంత్ర దూత ప్రయాణాజి నాయకాభ్యుదయైశ్చయత్
పంచభిస్సంధి భిర్యుక్తం జాతివ్యాఖ్యేయ మృద్ధిమత్'

(కావ్యాలంకారము.... 1-19)

దండి 'కావ్యాదర్శము'న అష్టాదశ వర్ణనలను పేర్కొనెను.

'నగరార్ణవ శైలర్తు చంద్రార్కోదయ వర్ణనైః
ఉద్యాన సలిలక్రీడా మధుపానరతోత్సవైః
విప్రలంభై ర్వివాహైశ్చ కుమారోదయ వర్ణనైః
మంత్రదూత ప్రయాణాజి నాయకాభ్యుదయైరపి'

(కావ్యాదర్శము 1-16-17)

ఇందు చివరి యైదు వర్ణనలు భామహుడు చెప్పినవే. మిగిలినవి దండి ప్రతిపాదితములు. ఆ తర్వాతి వాడగు విద్యానాథుడు (క్రీ.శ. 14వ శతాబ్దము) తన ఆంధ్ర ప్రతాపరుద్ర యశోభూషణమున దండి కావ్యాదర్శము ననుస

రించి అష్టాదశ వర్ణనలను పేర్కొనెను (పుట 156-157). విశ్వనాథుడు కూ
సాహిత్య దర్పణమున (6.619-621) ఇరువది నాలుగు వర్ణనలను పేర్కొనెను
సంస్కృతలాక్షణికులు చెప్పిన వర్ణనలనే ప్రబంధకవులు గ్రహించిరి
నన్నెచోడ మహాకవి కుమారసంభవమున అష్టాదశ వర్ణనలను పేర్కొనెను.

'వనజలకేళీ రవిశశి
తనయోదయ మంత్ర గతి రతశిశు పరిణాం
బునిధి మధ్వుఋతుపురో ద్వా
హనగ విరహయుత్య వర్ణనాష్టాదశమున్.' (కు. సం. 1-44)

పాల్కురికి సోమనాథుడు (పండితారాధ్య చరిత్రము, దీక్షాప్రకరణప
పుట 17-18) విన్నకోట పెద్దన (కావ్యాలంకార చూడామణి-3 ఉల్లా. 92) అ
దశ వర్ణనలను చెప్పిరి. అప్పకవి మాత్రము ప్రబంధము నందిరువది రెం
వర్ణనములుండవలెనని తెలిపి, యందు కొన్ని వర్ణనలు లేకున్నను నాకావ్య
ప్రబంధమనబడునని చెప్పెను. కాని అప్పకవి దండి, విద్యానాథులు పేర్కొన
'కన్యాంగ సౌందర్య కథనదౌహృద వనవిహార మున్యాశ్రమ' వర్ణనలనధిక
చెప్పెను. వీనినన్నిటిని అప్పకవి 'వనవిహార మున్యాశ్రమములు'గా చెప్పినాడ
ఇట్లొక్కొక్క రొక్కొక్క విధముగా వర్ణనలను తమ గ్రంథములం
పేర్కొనిరి.

వర్ణనలు విస్తృతమైనచో కథాభంజకములగును. కొందరు కవు
కథను కేవలము నిమిత్త మాత్రముగా గ్రహించి వర్ణనలనధికముగా చేతుర
అప్పుడు వీరిదృష్టి కథా కథనముపై నుండక వర్ణనలపై నుండును. వర్ణనలు ప
మితమైనచో కథా వేగము పెరుగును. కావున స్వాభావికత నెఱిగి వర్ణనలు చే
వలెను. ఈ స్వాభావికత వర్ణనకు రెండవ ప్రాణము. ఈ వర్ణనలు రసపో
ణమునకును, ఔచిత్య పరిపోషణమునకునుదోహదము చేయును. కావున కొల
వర్ణనలతో కథను ముడివేసి, రచన సాగించుట యుక్తమైన పద్ధతి.

ఆనందప్రదమైన దృశ్యమునుగాని, దుఃఖప్రదమైన దృశ్యమునుగా
చూచి భావోత్కంఠితుడైన కవి తన అనుభూతిని ఇతరులకు పంచగోరి వర్ణ
చేయుచున్నాడు. అందువలన అతడాత్మతృప్తిని బొందుచున్నాడు. ప్రకృ

వలన ఉద్దీపనము పొంది భావానందమును పొందిన కవి, పాఠకులు నందమును పొందుట కొఱకు ప్రకృతి వర్ణన చేయును.

సామాన్యముగా కవులు ప్రకృతి వర్ణనలను సుందరముగ ప్రతిభాప్రదర్శకముగ వర్ణనాపూర్ణముగ కావ్యమును చెప్పుట కొఱకి రని డా. అంతటి నరసింహముగారి అభిప్రాయము. 1

గౌరన వసంతఋతు, జలకేళి, పుత్రోదయ, పురి, వన మృగయా, హంసి, గంగానది, సరోవర, ఆశ్రమ, శివ, వృషభేంద్ర మల్లికార్జున ప్రాసాద, కాశీ, చంద్రోదయ, వర్షవర్ణనలను చేసెను. వలననెన్నియో విషయములందు గౌరనకు గల పాండిత్యము [illegible] చున్నది.

1. <u>వనవర్ణన</u> :—

''మాతులుంగకాసార జంబీర
పనస పాటల పారిభద్ర హింతాళ
తాళ తమాల చందన సిందువార
సాల కౌలేయ కేసర సురదారు
నాగకేసర వట నారంగ లికుచ
పూగ పున్నాగ కర్పూర ఖర్జూర
మందార కేతకీ తిలక కదంబ
తింధుక కదళికా తింత్రిణీ ప్రముఖ
వినుత పాదపముల విలసిల్లునొక్క
వనము ప్రవేశించి.... ....
....
విపుల పల్లవ తాళ వృంతానిలముల........
ననుభవింపుచు'' (పుటలు 11-13)

నన్నెచోడుడు 'కుమార సంభవమున' (8-77 నుండి 84 వన కేళికి పూర్వమే పార్వతీ పరమేశ్వరుల జలకేళిని ప్రవేశపెట్టగా, గౌర:

తరువాత జలకేళిని ప్రవేశపెట్టెను. (వనకేళి వలన సహజముగా కలుగు శ్రమ స్వేదమును తీర్చుకొనుటకా యనునట్లు జలకేళి ప్రవేశపెట్టబడినది) కాని వన యనంతరము జలకేళి ప్రవేశపెట్టుటలో గౌరన కొక ప్రత్యేకమైన యుద్దేశ్య కలదు. పుత్రప్రాప్తికిదే మంచి సమయమని యతడు భావించి యుండును.

గౌరన వనకేళిని సుదీర్ఘముగా మనోజ్ఞముగా వర్ణించెను.

''పసిఁడిబంతులఁ బోలు పండ్లకు మూఁగి
తీగలం దూఁగి పూఁ దేనెలఁ దోఁగి
బాగైన గురువింద పందిరు లీఁగి
పొదరిండ్ల డాగి పుప్పొళ్లెల్ల మేఁగి
నొదమ జొంపములపై నొయ్యన మూఁగి'' (పుట 13)

మొదలగు అంత్యప్రాసములతో ఈ వర్ణనను సుందరతరము చేసెను.

అన్ని కావ్యములందును వన వర్ణనము వసంత ఋతువున యుండును. వసంతోద్యాన వర్ణన సమయమున నాయిక నూత్న యౌవనదశ నుండును. శృంగార కావ్యములందు నాయికా నాయకులు యౌవనులే గౌ ఈ ప్రకారమే శివపార్వతుల వనకేళిని వసంతఋతువునందే గావించెను. కా ములందు వనవర్ణన యొక మనోహర ప్రక్రియ. వర్ణనా వైవిధ్యమును, వ నైపుణ్యమును ప్రదర్శించుటకు వనవర్ణన యనువైన స్థానము.

2. జలకేళి వర్ణన :—

''జలకేలి సలుపంగ జయ్యన నాత్మఁ
దలఁకొను వేడ్కఁ భూధర రాజపుత్రి
ధరి నీరు సొచ్చునత్తఱిఁ దన్ముఖమును
నరవిందమును దేంట్లు నలకపంక్తియును
గలికి కన్నులు నల్ల కలువలు నలరు
తెలినవ్వు నురువును దియ్యమోవియును
బొలుపారు బంధూకమును, గంధరంబుఁ

చెలువారు శంఖంబుఁ జేతులం దొనరఁగ
ఘనములఁ జక్కవల్ బిగువుఁ జన్నులును
నసలారు నాభియు నావర్తనంబు
నవ రోమరాజియు నాచుఁ దీగెయును
సవని పిఱుందులు సైకతస్థలులు
నడుములు దరుణారవిందములు
....
....
హల్లకంబులను పెట్లాడియు నిట్లు
జలకేళి సలిపి (8)'' (పుటలు 14-16)

పార్వతీపరమేశ్వరుల జలకేళియిట వర్ణింపబడినది. మదపుటేనుగు సరోవరములో ప్రవేశించినచో దానిని బురద గుంట చేసివేయును. పార్వతి యత్యంత సుకుమారి. ఆమె సరోవరములో జలక్రీడలాడి యందలి వస్తు సంతతికిని, ప్రాణికోటికినెట్టి ప్రమాదమును కలిగింపక జలక్రీడానంతరమొడ్డునకు చేరును. ఆమె ముఖమరవిందము (పద్మము), అలకలు తేంట్లు, కన్నులు నల్లకలువలు, నవ్వు నురుగు, పెదవి దొండపండు, మెడ శంఖము, చేతులు తామర తూడులు, చన్నులు జక్కవ కవ, నాభి సుడి, రోమములు నాచుతీగ, పిఱుదలు సైకతస్థలులు, అడుగుబొట్టని తామరలు, ఇట్టి సుకుమారి పాత్రమే యాసరోవరములో జలకేళి సలుపుట కెంతయు తగియున్నదని కవి భావము.

ఆ సరోవరమున నందున్నవి, యాపరిసరప్రాంతమందున్నవి మాత్రమే యామె శరీరావయవములుగా నున్నవి. వానితోనివి భేదించుటలేదు. అవే యివి. అందువలన నామె యాసరోవరమునకు ప్రత్యేకము కాదు., అందులోని భాగమే. ఆమె భూధర రాజపుత్రియయినను సుకుమారి. ఆమె సరోవరములోనున్నను లేనట్లే.

తదనంతరము జరిగిన జలక్రీడను గౌరన యత్యంత సహజముగా వర్ణించెను. శివుడు పార్వతిని సమీపించి యామెకు కై దండనిచ్చెనట. ఆమెను చనుకట్టు బంటిలోతుననే నిలిపి, నీటిలో గ్రుంకుమని యడిగెను. ఆమె తామర పూవులుగల ప్రదేశములో కొంత తడవు మునిగి యదిరిపడిలేచి శివునిగట్టిగా

కౌగిలించుకొనెను. అంతటితో నామెపక్కపతీరలేదు. అతనిని జడపట్టిముంచెను. శివుడు లేచి యొకచోటమునిగి వేరొకచోటతేలెను. తన్నుకనుగొనలేని పార్వతిని జూచి యతడు నవ్వెను. ఆమె దూరము నుండి యీదుకొనిపోయి యతనిని సమీపించెను. ఆమె మరల శివుని నీటిలోనికి ముంచగా నతడు నీటిలోనే దాగుచు దూరముగా నీదెను. ఆమెకాశ్చర్యము కలిగించుటకై మరియొకచోట తేలెను. ఇట పార్వతి తనచనుగవకు శ్రీగంధమునలదికొని యుండెను. హంసల రెక్కల గాలికి పద్మములనుండి పుప్పొడి రాలుచుండెను. ఒక వంక పార్వతి యలదిన శ్రీగంధపు సువాసన యాపుప్పొడులతావి యామెకు సంతోషమును కలిగించు చుండెను. పార్వతీపరమేశ్వరులొకరి నొకరు పట్టుకొనుటకు ప్రయత్నించుచుండిరి. కాని పట్టుబడక దాగుచుండిరి. ఇట్లు వారొకరి నొకరలయించుచుండిరి. ఒకరి వెంట మరియొకరు తగులుచుండిరి. పార్వతి యొకసారి శివుని వెనుకదిక్కుననేలేచి యతని జడపట్టి పలుమారు ముంచెను. వారు పాణియంత్రములతో నీరు చల్లు కొనిరి. నల్లతెల్లకలువలతో నొకరినొకరు కొట్టుకొనిరి. అప్పుడుగాని వారి మనస్సునకు తృప్తి కలుగలేదు.

ఆ తరువాత జరగబోవు నొక మహాత్మ్యమునకు - మీననాథ జనన మునకు - ఇది పూర్వరంగము. అందువలననే యింతసుదీర్ఘముగా, సుందర ముగా వర్ణింపబడినది.

3. వసంత వర్ణనము :

"తరులపాలియవృమందు తావులపొందు
విరహుల మంట కోవిల గమి పంట
రతిసుఖంబుల దొక్క రసికుల మ్రొక్కు
రతిరాజు జోక విచిత్రలఘాక
పువ్వుఁదేనెల పెచ్చు భోగుల మెచ్చు
వెలయ వసంత మహోత్సవ నెల్లెడలఁ
గలయంగఁ బదనింకి కడపల్లు వాడి
జిగి దప్పి చెలుఁగులు చిరుబీట పెత్తి

... .
... ...

గుమురులు నయ మెక్కి క్రొమ్మోను లొదవి
కొమరార నిగురొత్తి కెంపు సొంపెసఁగి
... ...
... ...
జొక్కుపై పీతెంచె సోమరిగాలి
దొలకరి మెఱుఁగులఁ బోలఁను ముత్యాల
తళుకులు వెదజిన తరతర మందు
వలరాజుసరిచేతి వజ్ర దర్పణము
పొలుపున మెఱుఁగెక్కెఁ బూర్ణచంద్రుండు'' (పుట 8-10)

శివపార్వతుల వన, జలకేళికి ముందుచేయబడిన వర్ణనమిది.

వసంత వర్ణన మొదటి ఘట్టములో శివునికి పార్వతిపై మోహము కలుగుట, శివుని రేతము జలములందు పడగా నా రేతము నొక పెంటిమీను మ్రింగుట మున్నగునవి సందర్భోచితముగా నున్నవి. ''ఈ వర్ణనలు ప్రకృతి సౌందర్య నిరూపకములు. ఇది శివుని కేళికి నేపథ్య''మని ఆచార్య తుమ్మపూడి కోటీశ్వర రావు గారు అభిప్రాయపడిరి. (సకలనాథ చరిత్ర పరిశీలిక-అముద్రితము).

గౌరన వసంతఋతువును శోభావహముగ, కథాసందర్భముతో కలిపి, కొలువున్న నీలకంధరుని కొలువవచ్చినట్లు ప్రవేశపెట్టెను. వసంతము శ్యామలము, కొలువవచ్చినది నీలకంధరుని. నీలకంధర శబ్దము కోకిలమును వర్తించును. కావున గౌరన చేసిన వసంత ఋతు ప్రవేశ కల్పన రసానుయోగ్య రమణీయము.

ప్రారంభమున కవి వసంతమును ''తరులప్రాయపుమందుగను, తావుల పొందుగను, విరహుల మంటగను, కోవిల గమిపంటగను, రతిసుఖంబుల చొక్కుగను, రసికుల మెక్కుగను, రతిరాజు జోకగను, విరక్తులథాకగను పుష్పిణుల యుబ్బుగను, పుష్పదేవుల పెద్దగను, భోగులమెచ్చుగను వసంత ఋతుశోభను ప్రకృతి గుణగణభాసురముగ నూహించి, పవనింకి కడపళ్ళవాడి బిగి దప్పి, చెఱఁగులు చిరుబీటలెత్తి వగులుదు బిరుసనై పలఁకినవాటఁ దొడిమెలు వదివాడ, తుదగాలితూలి, కడువడి నందంద రాలాకు రాలినదని'' స్వాభావికముగ వర్ణించెను. అనంతరము___

'గుబురులు నయమెక్కి క్రొమ్మోసు లొదవి
కొమరార నిగురొత్తి కెంపు సొంపెసగ
మట్టంపుఁ జిగురు రెమ్మలు తొంగలించి
దట్టంపు నన లొత్తి తళతళ మించు
....
... ...
కాయలై పులుసున గరిగట్టఁ గలిగి
పాయక ఫలములై పదియారు వన్నె
బంగారు చాయ రాబండిన పండ్లు
పొంగారు కొమ్మల పొలుపున వీగు
వనమహీరుహములు వరుస బెంపెసగె'' (పుట 9)

నని నూతన ఫలోదయమును రమణీయముగా వర్ణించెను. మగకోకిలముల పల్లవ ఖాదన క్రీడను కవిప్రేమ పూర్వక రసమయ వాచాఫణితిలో చిత్రించెను.

''మనమున నెచరించి మగకోకిలములు
ముక్కులు ఱెక్కలు ముదుపుగా దీర్చి
చొక్కంపు లేమావి నునుకొమ్మలెక్కి
వెలసి లేగొన లెత్తి వెలవుల ద్రుంచి
కలగొన లుకలుక గానప్పళించి
....
....
నిక్కించి తమకమున్ నెరయఁ గూటములఁ
బొక్కించి పంచమ శ్రుతిఁ బిసాళించి
ముదమునఁ జెలగిన'' (పుట 8) విధమును గౌరన ద్విపద

గీతులలో తియ్యతియ్యగ శ్రుతిగలిపెను.

తరువాతి కవి చిలుకల విందును వర్ణించు సందర్భమున నొక వాక్చిత్రమునే మనముందుంచెను. చిలుక గళమును చాచి ద్రాక్షపండు నెట్టనిముక్కుతో నందుకొనుట, పండ్లరసము నానుట, దానికి మత్తెక్కుట మన కన్నులకు కటి నట్లున్నది. మోదుగు మొగ్గలవలె నెట్టని ముక్కులు గల ముద్దు కీరములు ద్రాక్ష గుత్తుల నరమోడ్పుకన్నుఁగవతో చింపుట కన్నులకు గాన్పించును. మోదుగు

మొగ్గను చిలుక ముక్కుతో నుపమించిన తొలి తెనుగు కవి గౌరనయే నాబోలును. మోదుగు మొగ్గ చిలుక ముక్కువలె వంగి యుండును. గౌరన చేసిన పై వర్ణన ప్రకృతి పరిశీలనము నందతనికిగల ప్రజ్ఞను విదితము చేయును. అతడు సృష్టించిన నవీన భావనా జగత్తు ఇది :

'త్రిజగంబులను గెల్వఁ దివురు మన్మథుని
విజయశంఖము లొత్తు విధమున మిగులఁ
బొగడొంది వికసించు బొండుమల్లియల
మొగడలపై నుండి మొరసెఁ దుమ్మెదలు
పొలుపు సుధారసం బునఁ జాల నాని
వెలచిన ముత్యంపు మొలకలో యనఁగఁ
....
....
చెక్కుల నెనఁగులేఁ జెమట లార్చుచును
జొక్కమై వీతెంచె సోమరిగాలి
దొలకరి మెఱుఁగులఁ దొలఁచు ముత్యాల
తళుకులు వెలిచిన తళతళ మించు
వలరాజు సతిచేతి వజ్రదర్పణము
పొలుపున మెఱఁ గెక్కెఁ బూర్ణచంద్రుండు'' (పుట 10)

కామినీ కాముకులకు మందమారుతము(సోమరిగాలి)కూడ అవసరమే. అది తక్షణమే వచ్చి అప్పటి స్త్రీల లేజెమట లార్పదొడగెనట.

గౌరన వసంత ఋతువును లయబద్ధముగా దేశీయచ్ఛందమగు ద్విపదలో మనోహరముగ చిత్రించి, తద్వారా ప్రకృతిగత జీవకోటికి, అనురాగ మధువును చిలికెను. ఈ వర్ణనలో 'సోమరిగాలి' యని ప్రయోగించుట అర్థవంతము: నవీన కవితా సమ్మోహన సౌందర్య వీచి సమ్మిశ్రితము.

పార్వతీ పరమేశ్వరులు లోకకల్యాణ నిమిత్తమొక పుత్రుని నసగా మత్స్యేంద్రనాథుని కనవలెను. మదనాంతకుడైన శివునకు కామోద్దీపన కలిగించుటకై యిట యీ వసంత వర్ణన చేయబడినది.

4. సంధ్యాసమయ వర్ణన :

'అయ్యెడ నినుఁడు దోషాగమ శంకఁ
జయ్యనఁ దొలగిన జాత నస్తాద్రి
చాటున కరుగ నిజప్రియు జూచి
సూటి నమ్మని నింకఁ జూడ నారాజు
నైన నున్నట్లు గాఢానురాగమును
బూని పద్మిని రయంబున మోముమంచె
దెసల సంధ్యా జలస్థితంబు లగుచు
ససులొత్తు తిమిర బీజంబులో యనఁగ
వనజాతముల వెలువడి వికసింప
మొనయు నీలోత్పల ముకుళ జాతముల
నలమి పాదుల మూతు లల్లనఁ జేర్చి
యెలదేఁటి కదుపు లెల్లెడ నుల్లసిల్లె
నలి నాకభువనంబునకు సుధాశనులు
తళుకుసుపాణి ముత్యాల మేల్కట్లు
గట్టిన గతి తారకా వితానంబు
దట్టమై యంబర స్థలి బొల్చుమీఱెఁ
గినుకఁ గైకొని మీన కేతుఁడు విరహి
జనముపై వైచిన చక్ర మనంగఁ
గ్రొత్త మించులు గిటికొనఁ దూర్పుఁ గొండ
నెత్తంబుపై దోచె నీరజారాతి (పుటలు 258-250)

గోరక్షుని యాకర్షణ విద్యా ప్రదర్శనకు మెచ్చి సౌరాష్ట్రాధిపతి యత నికి మణి భూషణాదులనీయగా తనకవి యేటికని యచ్చటనున్న యర్థులకు పంచి పెట్టి తన విడిదికేగెను. ఈ సందర్భములో సంధ్యా సమయ వర్ణన మనోహర ముగా నున్నది.

ఆ సమయమున సూర్యుడు చీకటిపడునని యనుమానముచే పడమటి కొండచాటున కరిగెను. అతని సతియగు 'పద్మిని' యీ విషయము నెఱిగి తాని తరుల ముఖమును తుదకు రాజు (చంద్రుని) ముఖమును కూడ చూడకూడదని

తలచెనో యన్నట్లు తన ప్రియుని మీద గల గాఢానురాగము (ఎఱుపుదనము) చే తన మోమును పంచెను. ఆ సమయమున పడమటి భాగమంతయు కెంపెక్కెనని తాత్పర్యము. అప్పటి వరకు తెల్లగలువల (వనజాతముల) మధ్య మొగ్గ రూపములో నుండిన నల్లగలువలు (నీలోత్పలములు) వికసింపమొదగగా నవి చీకటి విత్తులో (తిమిర బీజంబులో) యన్నట్లుండెనట. అంతట నానల్లగలువల పొదులతో తమ మూతులను మెల్లగా చేర్చి యెలదేంట్లు సమూహములెల్లెడల నుత్సహించెనట. నేలకును నింగికిని ననగా మర్త్య లోకమునకును దేవలోకమునకును మెఱుమిట్లు గొల్పునట్లుగా దేవతలు (సువాసినులు) ముత్యాల మేల్కట్లు కట్టిరో యన్నట్లు చుక్కల గుంపాకసమంతట దట్టముగా నలిమికొనెనట. ఇదంతయుచూచి మన్మథుడు కలుషించి విరహిజనముపై వైచిన చక్రమోయన్నట్లు క్రొత్త కాంతులను వ్యాపింపజేయుచు. తూర్పు కొండ శిఖరముపై సూర్యోదయమయ్యెనట.

ఆకర్షణ విద్యనేర్చిన గోరక్కుడెవ్వరి భార్యనైన నెలమిచే రప్పించి యామెతో క్రీడింపగలవాడని సౌరాష్ట్ర దేశాధిపతి యతనిని చంపుటకు శతథా ప్రయత్నించెను. విరహిణీ విరహులపైకి మీనకేతుడు చక్రమును పంపినటులే 'బాలికాకర్షణ' విద్య నేర్చిన గోరక్కునిపై సౌరాష్ట్రాధిపతి తన సేవకులను (మృత్యుదేవతా సదృశులగువారిని) ఉసికొల్పెను.

5. చంద్రోదయ వర్ణన :—

"తోయజంబులనేచి తొగల నిక్కించి
యాయిఱ్ఱి కందు మేనందు చెన్నొంద
వెలది మించులకుప్ప వెన్నెల లప్ప
కలువల యొప్పు చీకటి మూక విప్పు
రమణుల కనుమించు రసికుల పొంచు
అమృతంబు ముద్ద తియ్యంబుల లొద్ద
విరహుల బలుమంట విబుధుల పంట
సురతంబులకు నింట సొబగుల వెంట
హరు తలపువ్వు సౌఖ్యంబుల కొవ్వు
చిరయశోధార రాజీవాప్త మేర

గడలిరాయని పట్టి గగనంబు ముట్టి
పొడిచెఁ జల్లని వేల్పు భువనముల్ పొగడ
నప్పుడు మత్స్యేంద్రుఁడా కొండనుండి
యొప్పారు గుహలలో నుండి దా వెడలి
రాకుమారుని యార్తరవము కర్ణముల
సోఁకిన నాలించి పొద్దెంబు నొంది'' (పుటలు 81-82)

కరచరణములు ఖండింప బడిన సారంగధరుని యాక్రందనమును విని గుహ నుండి మత్స్యేంద్రనాథుడచ్చటికి బయలుదేరెను. ఆపద్బాంధవుడైన అతడు అమృతాంశునివలె, శీతాంశుని వలె బయటికి వెడలెనా యనునట్లుండును.

సారంగధరుడు దుఃఖముతో దిక్కుతోచని స్థితిలో నుండెను. వెన్నెల చీకటిని పారద్రోలునట్లే మత్స్యేంద్రనాథుడు సారంగధరుని శోకతమమును బాపుటకై యేతెంచెను. అందువలన నప్పుడు చంద్రుడు 'చీకటి మూక విప్పు' కరచరణ ఖండితుడైన సారంగధరుడు బ్రతికియుండియు చచ్చినవానివలె నుండెను. అతనిని పునర్జీవితునిగా చేయవలసిన సందర్భము. అప్పుడు చంద్రుడు 'అమృతంబు ముద్ద. అతనిని దుఃఖమును బాపవలసిన యవసరమేర్పడెను. అప్పుడు చంద్రుడు 'తియ్యంబుల లొద్ద'. మత్స్యేంద్రనాథుడు, సారంగధరుడు నిరువురు నీశ్వర వరజనితులు. హరుతలపువ్వు', పొడిచె జల్లని వేల్పు అనుట హరుని వలన జన్మించిన మత్స్యేంద్రనాథుడు వచ్చుచుండుటను సూచించుచున్నది. వచ్చినది కూడ హరప్రసాద జనితుడైన సారంగధరుని బాధోపశమనమునకై. ఇట్టి వర్ణన యెంతయో సందర్భోచితముగా నున్నది.

6. ప్రత్యోదయ వర్ణనము :—

''రత్నాంగికి నానెల మసలి
వింతగా నాదవె వేవిళ్లను నోరుఁ
దనులత వాడి యెంతయు దళుకొత్తె
నునుపారె మూరులు నూగారు మెఱసె
గొబ్బున, గలిమి గైకొనెఁ జేద నడుము

గుబ్బపాలిండ్ల ముక్కులు నల్లనాయెఁ
దగగలకన్నుల తెలుపు రెట్టించె
డిగి ధగద్ధగయను చెక్కులు వరికె
వదనపద్మంబు మృద్వాసననెసఁగెఁ
బొదలెఁ గోర్కులు చాలు బోణులనుట్టఁ
బరువడినిండారు పదియవనెలను
సురగురుఁ దేవపదో నుండునంత
నుడురాజురా! నాయుష్మంతుఁడైన
కొడుకుదయించె నా కుసుమకోమలికి" (పుటలు 32-33)

అష్టాదశ వర్ణనలలో పుత్త్రోదయ వర్ణనమొకటియని నన్నెచోడుఁ పేర్కొనెను. రాజమహేంద్రునికి రత్నాంగి వలన తనయోదయమగుట యిఁ వర్ణితము. రత్నాంగి 'వదన పద్మంబు మృద్వాసన నెసగె'నట. శిశువు గర్భములో నుండగా తల్లికి క్రొత్త మన్ను తినవలెనని బుద్ధిపుట్టును. తమకందుబాటుతో గఁ యెట్టుమన్ను లేక నల్లమన్ను తినుట గర్భిణికి కష్టము. అనేక విధములైన రుచుఁ నామె కోరును. అవి యడుగంటగా మట్టి రుచి యామెకు మిగులును. అంఁ వలన నామెనోటినుండి మృద్వాసన వచ్చుచున్నది. కవి నిశిత పరిశీలనమున కిఁ తార్కాణము.

నన్నని నడుము లావెక్కెనదని సామాన్యముగా చెప్పవలసిన చోఁ 'గొబ్బున కలిమిగైకొనెఁ బేద నడు'మని చమత్కారముగా, గంభీరముగా చెప్పటలో కవి ప్రతిభ కనిపించు చున్నది.

సురగురుడేడింట నుండగా చంద్రరాశిలో నుదయించిన సారంగధరుని జాతకమిట్లు పేర్కొనబడినది.*

"సారంగధరుడు మేషలగ్నములో నుద్భవించి కుంభములో శని యుండి, చంద్రునికి, కుజునికి మధ్య రవి యుండుట వలన కరపాద ఖండనము

---

* యజమానం పాండురంగ శర్మ (జ్యోతిష, వాస్తు, హస్త, యంత్ర శాస్త్రజ్ఞులు, రెండవ రోడ్డు, అనంతపురం.

చేయబడినది. అందులో లగ్నాత్ షష్ఠస్థానములో గురు, శుక్రుల క
వలన వాని వరుసలు తెలియక పినతల్లి యతనిని ప్రేమించినది.

రాజ్యస్థానములో గురువుండినను లాభస్థానములో (అనగా కుం
శనియుండుటవలన నతడు రాజ్య పాలకుడు కాకుండెను. గురువు వ్యయ
యగుట వలన రాజ్యమునకు రాజు కాలేదు.

7. పుర వర్ణన :

"మాంధాతనుపురము
సంగడి నంచలచాలు గ్రీడించు
చెంగల్వ కొలఁకులుఁ జిలుకలు పలుకు
శృంగార వనములుఁ జెఱకుఁ దోఁటలును
బొంగారు చెఱువులుఁ బొడ వగ్గలించు
కోటలు నట్టళ్లఁ గొలువు కూటములు
నాటక శాలలు నలిన దీర్ఘికలు
ముత్తెంపు వాచూరు మొగడల మించు
గుత్తంపుఁ జవికలుఁ గొప్పత్తబా గొదవఁ
చిత్తరు వపర వ్రాసిన గోపురములుఁ
చిత్తంబు లలరించు శివమందిరములు
వినుతికెక్కిన బహు విధ వస్తువులు
నొనరంగఁ బచరించి యున్న యంగళ్లఁ
దెలఁగొప్ప నద్దముల్ తెరవుచ్చినట్లు
మెఱుఁగారు వీథుల మిన్నులఁ గ్రాలు
పలుదెఱంగులఁ బట్టుఁ బడగల ప్రభలఁ
దులకించు రత్నాల తోరణంబులును
రాజులు రవుతులు రసికులు భటులుఁ
దేజీలు మదమెత్తి తిరుగునేనుఁగులు
వీరులు సూరెల విలసిల్లు పసిడి
తేరులు ధీరులుఁ దేఁకువమీఱు

భోగులుద్యోగులు పొలుపొంద మెఱుఁగుఁ
దీగెలలాగుల తెఱవలఁగలిగి
పొందొందు నప్పురిఁ బొలఁతుల నడపు
లందు జాడ్యంబునీలాలక పఙ్క్తు
లందు వక్రత మనోహర పయోధరము
లందు కాఠిన్య మపాంగ వీక్షణము
లందు మదంబులు నటఁ గల్గుఁదక్కు
లందు లేవనుచు నందంద వీనులకు
విందుగా వర్ణింప విని చూచు వేడ్క
నందు'' (పుటలు 25-26).

విన్నకోట పెద్దన అష్టాదశ వర్ణనల నుల్లేఖించుచు పుర వర్ణన చేయు సమయమున 'దుర్గము, పరిఖ, బలానీకము, చాతుర్వర్ణ్యము, సంపద, వనము, జలము' మొదలగు నంశముల వర్ణింపవలెనని నుడివెను. (కావ్యాలంకార చూడామణి 3-93)

కేశవమిశ్రుడు 'అట్ట, పరిఖ, వప్రము, తోరణము, ధ్వజము, ప్రాసాదములు, ఆరామము, వాపి, నదీసరస్సులు, వేశ్యలు,' మొదలగు వానిని పుర వర్ణన చేయు సందర్భమున వర్ణింపవలెనన్నాడు. (అలంకార శేఖర 16-1)

మాంధాతపురమునకు రాజు రాజమహేంద్రుడు. ఈ పురములో శివ మందిరములుండెనని చెప్పుట కథా సందర్భమునకుచితముగానే యున్నది.

ఈ వర్ణనలో గౌరన స్త్రీల యొయ్యారపు నడకను, వారి ముంగురుల వక్రతను, చనుముల కాఠిన్యమును, వీక్షణముల మదమును సూచించెను. దీనిని 'విందుగా వర్ణింప విని చూచువేడ్క' (పుట 26)తో యోగివరుడైన మత్స్యేంద్రు నాథుడరిగినట్లు తెలిపెను. విలాసవతులను చూడవలెనను కాంక్షయేలేని యోగి పుంగవునకు గూడ 'చూచువేడ్క' కలిగించిన వనితల సౌందర్యమెంతటిదో తెలియుచున్నది. తద్ద్వారా యాపురి శోభ యినుమడించు చున్నది.

ఈ వర్ణన వలన మాళవ దేశములోని మాంధాతపురమును పాలించు రాజమహేంద్రుని యౌన్నత్యముతో బాటా దేశసంపద సువ్యక్తమగును.

8. వేట వర్ణన :—

"పసిండి గుబ్బల మెత్తపట్టు క్రొమ్మెఱుంగు
లెసంగు కళ్లెమును బెంపెక్కిన పట్ట
పట్టెడయును గచ్చు పల్లంబు దాలు
పెట్టిన వజ్రాల పిడి కరాచూరి
బిరుదుతలాటంబు పీలిజల్లెడలు
పరంగబన్నిన యట్టి పాదరసంబు
కరణి భంగిళ్లు ద్రొక్కని చోట్లం ద్రొక్కు
తురగరత్నము నెక్కి తూర్యముల్ మొరయ
తీవినాదనకుం బట్టిన నీలి గొడుగు
....
....
ధరణీశ్వరుండు చొచ్చె దండకావనము
....
....
విరుసున మృగముల వేంచంబులణంచె' (పుటలు 36-38).

ఆ కాలమున రాజులు రాచకార్యార్థమై యెట్టి యాడంబరములతో బయలుదేరెడివారో మృగయా వినోదమునకేగు నప్పుడు నట్లే వెడలు చుండిరి. ఈ క్రింది వర్ణన దీనిని చాటిచెప్పును. రాజు గుఱ్ఱమునెక్కి పోవుచుండగా నతని నీలిగొడుగు పట్టువాడు నుండెనట. గుఱ్ఱము వేగముగా పరుగెత్తుకొలఁది వాడున నావేగము నందుకొనవలసి వచ్చుచుండెను.

పసిండి గుబ్బల మెత్తపట్టు క్రొమ్మెఱుంగు
....
....
జనపల్లఘుండు వేట సనిమొ నచ్చొడను (పుట 36)

గౌరన పేటరాంధ్ర దుస్తులను, పేట సామగ్రి యనగా వలలు, వేట కుక్కలు, బదనికలు, వాటిట్లు మొదలైన వానిని గూడ విస్తారముగా వర్ణించెను. ఇవి యతడు స్వయముగా చూసిన దృశ్యములే, అతని అనుభవములోనికి వచ్చిన ఘటనలేయని పాఠకులకు దోచును. కారణమేమనగా గౌరన పెదతండ్రి, తండ్రి యిరువురు రాజాస్థానములలో మంత్రులుగుట చేత గౌరన వారితోపాటు వేట కేగి యచ్చటి దృశ్యములను ప్రత్యక్షముగా చూచియుండును.

పెట్టులు నిగుడ నమ్మేదినీ నాథు

....

ధరణీశ్వరుడు దొప్పె దండకావనము (పుటలు 36-37)

రాజ పరివారము చేసిన యార్భాటమునకు వన్యసంతతి (సంతానము) మిక్కిలి గగ్గోలు పడెను. ఆ దృశ్యము మన కన్నులకు కట్టినట్లు గౌరన చిత్రించెను.

'అప్పుడు పులుల తోయములు బల్లములు

....

కలగుడు పడుచున్న గని సంభ్రమమున' (పుట 37)

నోరులేని యామృగ పంక్తిని పేటరాంధ్రెట్లు బాధించిరో యీ వర్ణన విశదము చేయును.

బలములెల్లను మృగ పంక్తి నిజుట్టి
అడియెడె పొదలందు సలజడి బిట్టు
కదలు మార్గంబులు గట్టి వేగమున
దొడుపుడ కదియుండ పోనీకుండనును

....

చెంగి యార్చిన నృపశేఖరుం డలరి
గహనంబుగల తమగంబుపై నుండి
తమకంబు మిగుల గోదండ మెక్కించి
పదినారి మోయ గ్రొవ్వాడి బాణముల

నెడపక తొడిగి పెల్లేసి చిత్రముగ,
బదములు ఖండించి బరులు జక్కాడి
....
....   —   ....   —
బియసున మృగముల పీఁచంబు లణచి' (పుటలు 37-38)

విలుకాండ్రు బాణములతో జంతువులను కొట్టి చంపిన ఘటనలిందు గలవు. ఖడ్గములతో జంతువులను క్రూరముగా వధించు దృశ్యములు నిందు గలవు. వారి వినోదమును మనసు కన్నులార చూచుచున్నట్లే యుండును.

9. అరణ్య వర్ణన :—

'తఱచుగా శశముల తఱుమఁ జెండాడి
తొఱఁగు రేచులను క్రందుగ గుంపుగూడి
యఱచు నక్కలు నిట్టు నట్టుగ బిట్టు
పఱచు తోడేళ్ళను బటుకుఠాగ్రములఁ
గఱచు దుప్పులవేగఁ గఱచి బొండుగలు
విఱిచి నెత్తురు ద్రావు పేగులగములు
మెఱుఁగుఁగోరలుదోఁప మెడనెత్తి నోళ్ళు
దెఱచి పై నుఱికిన దిశదప్పఁ దాఁట.
మఱచి పల్లడిగొను మన్నుబోతులను
గఱచి గర్జించెడి కడిది బెబ్బులులు
....
....
జిఱుతలు గౌనిపాఱి చీలు చిమ్మటలు
నఱిముఱి వాపోవు నట్టి కాఱడవి' (పుటలు 73-74)

ఈ వర్ణన యందు కుందేళ్ళను వెంటాడి చేల్చి చెండాడెడి రేచు కుక్కలు, గుంపులు గుంపులుగా కూడి యరచుచున్న నక్కలు, నటునిటు వరుగిడుచున్న తోడేళ్ళు, దర్భల కొనలను మేయుచున్న దుప్పులను బట్టి కంఠము విరిచి నెత్తురు త్రాగుచున్న పులుల సమూహములు; మెడ పైకెత్తి కోరలయొక్క

కాంతులు వ్యాపించగా నోళ్ళు తెరచుకొని దారితోచక దుముకుచు పరిగెత్తుచున్న యడవి దున్నలు, గర్జించుచున్న పెద్దపులులు, వాగుల నుండి ప్రవహించెడి నీరు త్రాగుటకై పోయెడి ముళ్ళ పందులు, నా ముళ్ళ పందులను పట్టుకొనుటకై పొంచియున్న దుప్పులు, కాకుల మెడలను తునుముటకై చేరిన గుడ్లగూబల సమూహములచే నిండిన చెట్ల కొమ్మలు, నా చెట్ల కొమ్మలను పట్టుకొని తూగుటుయ్యాలవలె నూగుచున్న యెలుగుబంట్లు, వానికి భయపడి పరుగులు తీయుచున్న జింకలు, కలత చెంది భయముతో నరచుచున్న యీలపురుగులతో కూడియున్న యీ భయంకరారణ్యమునకు కరచరణ ఖండమునకై సారంగధరుడు కొనిపోబడెను.

రాజమహేంద్రుడు సారంగధరునికి విధించినది కఠినమైన శిక్ష. దాని నాచరణలో పెట్టవలసిన స్థానముకూడ తదనుగుణముగానే యుండవలెనని కవి అభిప్రాయము. ఈ కారణముచేత నొక భయంకరారణ్యమును వధ్యస్థానముగా నెన్నిక చేసెను. భయంకర వాతావరణములో నిందితుడు తన నేరము నొప్పుకొనవచ్చును, తాను చేసిన నేరమునకు పశ్చాత్తాప పడవచ్చును. లేక యీఘటనను గూర్చి వినిన వారిట్టి దుష్కార్యములు చేయక భయభక్తులతో మెలగుదురు. తన పుత్రునికే యిట్టి దండన విధించినవాడు తమ్మూరకనే విడిచిపెట్టడని ప్రజలు దిగ్భ్రాంతి చెందెదరు.

ఈ యుద్దేశ్యముతోడనే యీ వర్ణన యింత భయంకరముగా చేయబడినది.

10. ఆశ్రమ వర్ణన :—

"శ్రీవిలసిల్ల నాసిద్ధ యోగీంద్రుఁ
డావలఁ గొంత దవ్వరుగుచునుండ
నెలుకలుఁ బిల్లులు నెలమిపై గూడి
పులులును గోవులుఁ బొందొంది పొసఁగ
సంగంబులును గప శ్రేణులెసంగ
ముంగిసలును సర్పములును బొందొంది
గడిఁది రేపులు శశకములును గదిసి
పదిమేలు లేళ్లు శివంగులుఁ గదిసి

బలుసాళువములును బక్షులుఁ దొరసి
చెలఁగ ... .
....
మునుల పుణ్యాశ్రమంబులఁ గల్గుప్రాణు
లనిశంబు వైరమునోవ్యస్యంబు నొంద'' (పుట 165)

ఆలంకారికులష్టాదశ వర్ణనలలో మున్యాశ్రమమును చేర్చలేదు. అప్పకవి మున్యాశ్రమాదులను జేర్చి వర్ణన లిరువది రెండనెను. మున్యాశ్రమము లందు రామణీయకమైన ప్రకృతిని దర్శించి ముగ్ధులైన కవులు దానిని కావ్యములలో సందర్భానుసారముగ నిక్షిప్త మొనరించినారు. ఆశ్రమ వర్ణనమున గన్పట్టు భావ ములన్ని కావ్యములందు సామాన్యముగా నొకటిగానే యుండును.

ఈ వర్ణనకు నన్నెచోడుని వర్ణన మూలమైనట్లు తోచును.

క॥ ఎలుకలుఁ బిల్లులు లేళ్ళుం
బులులు మదేభములు సింహములుఁ గప్పలుఁ బా
ములు గువ్వలుఁ డేగలుఁ బిక
ములుఁ గాకులుఁ గూడి యాడు మునిపల్లి పదిన్'
(కు. సం. 6-67)

మున్యాశ్రమములోని పశు పక్ష్యాదుల జీవితము మానవు లాదర్శ ముగా గ్రహింప వలెనని కవుల యుద్దేశ్యము కాదోలును.

ఆశ్రమము లందు మునులత్యంత ప్రశాంత జీవనమును గడుపుదుం దురు. ఆ ప్రభావముచేత నా ప్రాంతమందలి మృగ పక్షి సంతతి సతతము సహజ విరోధమును మరచి, యన్యోన్య మైత్రిగలిగి మెలగుచుండును.

11. కాసార వర్ణన :

'అంతఁ జొరంగిము నమ్మాల్యవంత
చెంతను వడ యెండచే దప్పి దదిసి
వెరవార జలములు వెదకుచుఁ బోయి

సరసిజ కుముద విస్తారంబు చక్ర
సారస హంస పరివారంబు పంక
దూరంబు వాసనా తులితపానీయ
పూరంబు పుష్పిత భూరుహోదార
తీరంబు నుల్లస ద్వీచి వితాన
సారంబు నైన కాసారంబుఁగనియె' (పుటలు 101-102)

సరస్సులను తలచినంతనే పద్మములు, కువలయములు వివిధ విధము లగు పక్షిజాతులు, తీర భూములందలి వృక్షసంతతి, పుష్పభరితములగు లతా గుల్మములు మన కన్నుల యెదుట సాక్షాత్కరించును. ఈ వాతావరణ వర్ణనయే కాసార వర్ణన.

ఎండచే దాహమును గొని చౌరంగి మాల్యవంతము దగ్గర జలములకై వెదకుచుపోయి యొక కాసారమును చూచెను. అది పద్మములచేత, కుముదముల చేత నిండియున్నది. అందు చక్రవాకములు, సారస పక్షులు, హంసలు తిరుగు చున్నవి. సరస్సు నిర్మలముగా నున్నది. సువాసనలతో కూడిన నీటిని, పుష్పించిన చెట్ల సమూహములను కలిగిన గట్టును, లేచిపడెడి యలల సమూహములను కలిగియున్నది. గట్టుపై పుష్పించెడి చెట్లు గుంపులు గుంపులుగానున్నవి.

మత్స్యేంద్రనాథుడు మాల్యవంతమున కేగియుండెను. అతనిని చూచ వలెనని చౌరంగి తహతహపడుచుండెను. మార్గాయాసము నొందిన యతనికి విశ్రాంతి యవసరమై యుండెను. తలవని తలంపుగా నతనికొక కాసారము కనబడెను. అతడు కుతూహలము చెంది యాసరస్సునందలి జలములను తామరా కుల దోనెతో గ్రోలెను. అచ్చటతడు కొంతవడి విశ్రాంతి గైకొనెను.

12. సరోవర వర్ణన :—

"వీచికాందోళన వికచారవింద
కుముద నీలోత్పల కుసుమపరాగ
సముదయ వాసిత సలిలమై, విపిన

దేవతాకరతల స్థిత దర్పణంబు
కై వడిఁ గడునొప్పు కమలాకరంబు'' (పుట 255)

వేదములందలి నదీ సరోవర వర్ణనలు కావ్యములందు ప్రవేశించి, వర్ణనా నియమమునందు చోటుచేసికొన్నవి. రామాయణమున గంగ, సరయు, గోదావరి నదుల వర్ణన, పంపా పంపాసరోవర వర్ణనలును కలవు. 'నదీ సరోవర వర్ణనలు చేయుతటి హంస సారసములను, తీరవనములను, పుష్పఫలములను, చిలుకలను, చక్రవాకములను, మయూరములను, గజములను, పద్మములను, పనస, తమాల, ఆమ్రాది వృక్షములను' వర్ణింపవలెను. ఈ విధముగానే వాల్మీకి రామాయణమున పై వానిని సరోవర వర్ణనమందు గావించినాడు. (ప్రబంధములలో ప్రకృతి వర్ణనలు పుట 266)

గోరక్షుని శిష్యుడగు గోరక్కుడెన్నియో దేశములందు పర్యటించుచు సౌరాష్ట్ర సోమేశుని యాలయమున కరిగెను. ఆ దేవుని దర్శించుటకై వచ్చిన యామండలాధీశ్వరుడతని నటనుండి పల్లకిలో తన పట్టణమునకు గొనిపోవుచుండెను. మార్గమధ్యమున నారాజొక సరోవరమును గాంచెను. 'పిల్లగాడ్పుల తాకిడికి కదలుచు నా సరోవరమందలి పద్మములు వికసించుచుండెను. వాని యందలి పుప్పొడి నీటియందు రాలి యానీరు సువాసనతో నొప్పుచుండెను. ఆ సరోవర మరణ్యదేవత కరతలమందలి దర్పణమా!' యనునట్లుండెనట.

రతి కేళికి పురిగొల్పు నీవాతావరణములో రాజు కొంతవడి విశ్రమించెను; మఱికొంతవడి వనకేళి సలిపెను. ఈ సందర్భములో నతని కొకతలిరాకుబోఁడి జ్ఞప్తికి వచ్చెను. ఆకర్షణ విద్య జూపి యామెను తనయెదుట బెట్టుమని రాజు గోరక్కు నర్థించెను.

13. హంసి వర్ణన :—

''ఒక రాజ హంసి తన మదిఁ
గందర్ప కేళికిఁ గౌతుకం బెసఁగ
విభు క్రేవఁ బుచ్ఛంబు విప్పుచుఁ గదిసి
యభినవలీలఁ దదగ్రభాగమునఁ

క్రీడించి మలయుచుఁ గేకరింపుచును
జోడువాయక యీఁదుచును గొలుచాఁచి
క్రొంకుచు ముక్కున కొన మోపుకొనుచుఁ
బైకొనఁ గత్తర పడక మొగ్గుచును
- - - - -
- - - - -
పొడవైన తామర పూగద్దె యెక్కి
పడినది చుట్టిరా వచ్చిన నెరలి
పొడుచు ముక్కున నంతపోటు సహించి
తడయక నెయ్యంబుఁ దార్కొనఁజేసి (పుటలు 161-162)

దేవేంద్రుడు తన సతీమణియగు శచీదేవితో భూలోకమునకుదిగివచ్చెను అతడొక సరోవరము నొద్ద నీరాజ హంసిని చూచెను. కామపరవశయైన యా రాజ హంసియే యతనిని శచీదేవితో రతిక్రీడకు పురికొల్పెను. ఇది గౌరన నిశిత పరిశీలనమునకు మరియొక దృష్టాంతము. పరదారగమనము చేయు భర్త యెడ కులవధువెట్లు ప్రవర్తించునో రాజహంసి కూడ తన విభుని యెడ నటులనే ప్రవర్తించినది. చిత్రమునకు కూడ అందని హంసి గమనమును గౌరన పై వర్ణనలో చిత్రించెను.

14. గంగానదీ వర్ణన :—

'అలినీలకుంతలి నావర్తనాభిఁ
గమనీయ చక్రవాక స్తనిం జారు
కుముద గంధిని బిస కోమలహస్త
నతుల శైవాల రోమావళీ కలిత
నతిసమున్నత సైకతాంచిత జఘనఁ
గలహంసగతిమంద గతిజలజాస్య
లలిత శీకర హార లతికా సమేత
జాహ్నవీకన్య నింపారఁ గాంచి
- - - -
- - - -

చలిగొండ కూఁతురు సవతి యీ గంగ
మలహరు జడలలో మలయు నీ గంగ

- - - - -
- - - - -

పతితోని మేటి పాపంబుల నెల్లఁ
జెలుచిఁ గైవల్యంబు చేర్చు నీ గంగ' (పుటలు 201-202)

నదీ వర్ణనమందు 'జల ప్రవాహము, గజములు, పద్మములు, షట్పదములు, హంసలు, నదీ పవిత్రత, తీరోద్యానములు, స్త్రీ. పాంథులను వర్ణింపవలెను. అష్టాదశ వర్ణనలో జలకేళి యున్నది, ఈ జలకేళి నదియందుగాని, సరస్సునందుగాని జరుగును.

జలకేళి వర్ణనలో 'నీరు చెంగలువలు, వీచికలు, పద్మములు, కచ యంత్రపయోధారలు, ఆవర్తములు' మున్నగునవి తప్పని సరిగా పాటించవలెనని విన్నకోట పెద్దన సూచించెను. (కావ్యాలంకార చూడామణి 3-117)

ఈ సూచనను మన్నించుచునే గౌరన కైవల్యము నొసగు గంగను వర్ణించినాడు.

యోగి వరుడైన మత్స్యేంద్రనాథుడు తన శిష్యులతో కలసి హిమవంతమునకు పోవుచు మార్గమధ్యమున, పాపములను హరించి కైవల్యము నొసగు గంగానదిని గాంచి, దాని గొప్పతనమును తన శిష్యులకెరుక పఱచెను.

16. శివుని వర్ణన :—

''కన్నువినుకలి కంకణమును దమ్మి
గన్నపాపనిపుత్తె కంచంబు నలఁతి
వెన్నెలపువ్వును పెడవింటి జోడుఁ
దిన్నట్టి కన్నును ద్రివిధము బాఱు
నేఱును మెడకప్పు నెమ్ములపూస
పేరుగాంచిన బెబ్బులి తోలు
మూఁడు ముల్కుల పోటు ముసుపేర్లు జడలు

గూడఁదీర్చిన కోర కొప్పుఁ దామరలఁ
గురువల నగుపించు కన్నులు నాల
పలుపులఁదగిలించు వాహనోత్తముఁ
గరిగి నెమ్మది వెండి గట్టు నెత్తమున
నలవడ''   (పుట 203)

పరమేశ్వరుడు సర్పశ్రేష్ఠమును కంకణముగా, బ్రహ్మకపాలమును కంచముగా, బాలచంద్రుని తలపువ్వుగా, మన్మథుని నీఱు, (బూడిద) గావించిన కంటిని మూడవ కన్నుగా గలవాడు. అతడు మూడు పాయలుగా ప్రవహించు నాకాశగంగను శిరమున ధరించినవాడు. కాలకూటమును మ్రింగి మెడ కప్పుగా (నల్లగా) కలవాడు. ఎముకలను దండగా ధరించినవాడు. పులి తోలును వస్త్రముగా నలంకరించుకొనిన వాడు. త్రిశూలమును చేతబట్టినవాడు. వ్రేలుజడలను కూడదీర్చి కోరకొప్పు బెట్టినవాడు. నందీశ్వరుని వాహనముగా గలవాడు. రజతపర్వతమును నివాసస్థానముగా గలవాడు.

ఇట్టి యాకారముగల శివుని దర్శింపవలెనని నాథముఖ్యుడగు మత్స్యేంద్రనాథుడు కాశీనగరమున కరిగెను. ఆ నగరములో సెట్టివారైనను తమ పాపములను బాపుకొందురని తన శిష్యులతో చెప్పెను.

16. వృషభేంద్రుని వర్ణన :—

''ఘనతరంబగు మేను గగనంబు దాఁక
నురుజవంబున లేచి నుంకించి వడిని
ధర క్రుంగి ఫణిరాజు తలలంత నడుమఁ
బటువజ్రనిష్ఠుర పాదఘట్టనలఁ
బటుచూర్ణమయి శిలా ప్రతతి రూపణఁగఁ
దోరంపు గొరిజలఁ దూరి కెంధూళి
ధోరుస బయలెల్లఁ బొరుపీఱ లెసఁగ
....
....

ఘల్లని మ్రోయంగఁ గలధౌత శైల
మల్లన నెదురుగా నరుదెంచు కరణి
వచ్చిన వృషభేంద్రుని''వదనంబు గనను (పుటలు 23-24)

వృషభేంద్రుడు శివపార్వతుల యొద్దకు బయలుదేరెను. పృథుకాయము గల యా వృషభము మేనుపెంచగా నదియాకాశమును తాకునట్లుండెను. అంతకు ముందది నేల మీద మేను వాల్చియుండెను. దృఢకాయముగల యావృషభేంద్రు డొక యల్ప జంతువువలె లేచునా? అది లేచుటలో కూడ వేగముండెను. లేచుట యందలి పాదఘట్టనలకు ధర క్రుంగిపోయినట్లయ్యెను. 'ధరాతలమును మోయుచున్న ఫణీంద్రునికి కూడ యా తాకిడితగిలెను. దాని పడగలు క్రింది కణగిపోయెను. వృషభేంద్రుడడుగులు వేయుచుండగా వజ్రప్రహారము సల్పు నట్లుండెను. అడుగుల క్రింద పడిన కఠిన శిలలెల్ల నుగ్గయి పోవుచుండెను. దాని కాలి గిట్టెలు పెద్దవై యసాధారణముగా నుండెను. అది పరుగెత్తుచుండగా కెంధూళిరేగి నింగి యంతట వ్యాపించు చుండెను. అది క్రమముగా గమన వేగము నందుకొనెను. ఆ వేగమున కిరుప్రక్కల నున్న వృక్షములు పెనుగాలి తాకిడికి కూలినట్లు కూలి తునకలై పోవుచుండెను. మార్గ మధ్యమున కొమ్ము లతో నేలను పాఱజిమ్మగా నందలి రాలు నింగికెగిసిపోయి, చుక్కలకు తగులు చుండెను. అప్పుడా రెండును కలసి యింకను పైపైకెగిరి పోవుచుండెను. వృషభేంద్రుడు చిఱుకొట్టుచుండగా నాధ్వని దిక్కరుల చెవులను చిల్లులుచేయు చుండెను. గిట్టలను తాకుచున్న తన వాలము నల్లాడించి 'ఖణిల్లుమని' రంకె వేయుచుండెను. అది సూర్యబింబమునే మ్రింగివేయునా? యన్నట్లాస్ఫటించు చుండెను.

వాహనమే యింతటిదైనచో దాని నధిరోహించు శివుడెంతటివాడో! ఆతని యాధిక్యము చెప్పక చెప్పబడుటకై యాతని వాహనమింతగా వర్ణింపబడినది నగర వర్ణనలో చతురంగబల వర్ణన మున్నది. అందులోని రథాశ్వగజ స్థాన మున నీవర్ణన గ్రహింపదగినది.

17. కాశీ విశ్వేశ్వరుల వర్ణన :—

'శ్రీ కాశి హతఘోరదురిత
పటుగతి కాసొప్పగఁ బ్రవేశించి

యనవరతంబును నఖిలాగమముల
విని ముక్తి గలదను విశ్వాసమునను
....
... ...
మహనీయమగు ముక్తి మంటపంబులను
బహుపుణ్య కథలు చెప్పఁగ విన్న వారి
వరుసఁ జాంద్రాయణ వ్రతములు నెలలు
జరుపుచు మృతికి వాచ్చుచెడివారు
... ...
....
పరులను జూచుచు ... . ' (పుటలు 203-204)

నాథముఖ్యుడగు మీననాథుడు పాపములను హరించెడి కాశీ నగరమున ప్రవేశించుట సందర్భము. ఆ కాశీ నగరమున వేదములను వినుటచే ముక్తి లభించునను విశ్వాసముతో పరదేశముల నుండి గుంపులు గుంపులుగా వచ్చెడి వారును, పుణ్యప్రదములైన ముక్తి మంటపముల యందు పుణ్య కథలు చెప్పు చుండగా వినుచుండెడివారును, నెలల తరబడి చాంద్రాయణ వ్రతములు చేయుచు మరణమునకై చింతిల్లువారును, జింకలు, పులులు, సింహములు, శరభమృగములు - వీని చర్మములపై శంఖ, మయూర, గోముఖ, కుక్కుట, మత్స్య, సింహములను పేరుగల ఆసనములు వేసికొని నడుముల కొడ్డాణములు బిగించి పొడువుగా పైకినిక్కి ముక్కు కొనలపై చూపులు నిలిపి పెదవులు కొలదిగా కదలుచుండ రుద్రాక్షమాలికలను వ్రేళ్ళచే త్రిప్పుచు మంత్రములను నిష్ఠతో పఠించెడివారును, దేహమందంతటను విభూతి నలదికొని రుద్రాక్షమాలలను ధరించి పరమేశ్వరుని, దేవేంద్రుడు మొదలైన దేవతలు మ్రొక్కునప్పుడు వారి కిరీటము లందలి మాణిక్యదీప సమూహముచే ప్రకాశించెడి పాదాంబుజములు కలవానిని, మన్మథ సంహారుని, సంసార రోగమునకు వైద్యుడైన వానిని, విశ్వనాథు, నాశ్రితులకు కల్పవృక్షము వంటి వానిని, సర్పములను భూషణములుగా కలవాని, నీశ్వరుని షోడశోపచారములతో పూజించు వారును, బిల్వపత్రములతో నేయి కలిసిన బియ్యముతో వివిధములైన ఫలములు, పల్లవములు, అంకురములతోడను నేయి, పెరుగు, పాయసము, అన్నము మొదలైన వానిని యజ్ఞము నందు వ్రేల్చువారును నయిన ధార్మికులను, యతులను, వ్రతులను, శివభక్తులను చూచుచు సంతోష నా విశ్వనాథునకు సాష్టాంగ నమస్కారము చేసెను.

ఈ వర్ణనను బట్టి కాశీ నగరము భక్తులకు నిలయమని, యక్కడ క్తితో శ్రీ విశ్వనాథుని జపించిన మోక్షము కలుగునని తెలియుచున్నది.

8. శ్రీశైల వర్ణన :—

"శ్రీ మల్లికార్జున శ్రీమహాదేవు
సోమార్ధ శేఖరుఁ జూచు కౌతుకము
మనమున నిండార మహిమ మీఱఁగను
నెనయు శ్రీనగమున కేతెంచి యచట
వినఁజూడ నరునార వింతఁ దాఁ జూచెఁ
దనరు మజరుల నెత్తావులఁ జల్లు
భూరుహంబుల మునిపుత్రులు ప్రమద
మార భిక్షాందేహి యనుచు దగ్గఱినఁ
బరిపక్వ ఫలములు పత్రముల్ నిండఁ
గురియు పాదపముల గుంపుగాఁ దొడలి
తిరముగా నీడలు తిరుగని తరుల
....
....
నెమ్మది నుండెడు నెలవుల నిలువు
నతి మహిమోన్నతి నమరు శ్రీనగముఁ (పుటలు 216-219)

గౌరన చేసిన శ్రీశైల వర్ణనకును కన్నడమున చామరస 'ప్రభులింగ లెలో చేసిన వర్ణనకును సన్నిహిత సంబంధము కలదు. బసవపురాణ ప్రభా ము దీనిపై నున్నది. 'నీడలు తిరుగని నిత్య శైలము' లని పాల్కురికి సోమ థుడు శ్రీశైల వర్ణనలో ననెను. (పుట 80) ఆ భావమే ఈ వర్ణనలో నశ్చరణ చేయబడెను.

పర్వత వర్ణన ప్రకృతి వర్ణనలలో నెల్ల ప్రముఖ స్థానము నలంక ంచినది. ఈ వర్ణన యష్టాదశ వర్ణనలలో నొకటిగా పరిగణింపబడినది. పర్వత ర్ణన మనగానే హిమవన్నగ, మేరు పర్వత, వింధ్య పర్వతముల వర్ణనలు మన నఃఫలకముల ప్రతిఫలించును. హిమవన్నగ (కైలాస) వర్ణన మనగానే మనకు

పార్వతీ పరమేశ్వరులు స్ఫురణకు వత్తురు. కారణమానగము వారి నివాసస్థాన మగుటయే. ప్రబంధకవులనంద మవకుకులై కమనీయ వాక్కులతో తమ కావ్యము లందు పర్వత వర్ణన చేసిరి. జనకవులందరు నీవర్ణనను భౌతిక దృష్టితోడను, రసదృష్టితోడను చేసియున్నారు.

పర్వత వర్ణనలో ఆచలత, ఉన్నతత, ఖచర వినోదిత, కనకాదిధాతు యుక్తత మొదలగునవి యుండవలెనని విన్నకోట పెద్దన చెప్పినాడు.

(కావ్యాలం 3-97).

గౌరన చేసిన యీ వర్ణనలో శ్రీనగమందలి కోతులు వృద్ధమునులకు ఫలపుష్పములనిచ్చుట, పరభృతములు పంచాక్షరీ మంత్ర పఠనము చేయుట, పాములు రంధ్ర ద్వారముల దలలెత్తి మునికుమారకులు చేయు సామగానములను విని సొక్కి యాడుచుండుట, శివపారాయణము చేయు నద్భక్తి నివహంబునకు చెట్టులు తమ ఛాయంబు నొసగు సిద్ధియలుగా జేయుట మొదలగువాని వర్ణనము స్వభావోక్త్యనుగుణముగా నుండి, శ్రీశైల క్షేత్ర మాహాత్మ్యమును పేనోళ్ళ పొగడుచున్నది. ఈ వర్ణన శైవమహాక్షేత్రమును వర్ణించుచు సందర్భ రమణీయ మైనది. అంతేగాక గౌరన యీ వర్ణనలో సలిలాశయములు, శృంగములు, కామధేనువులు, పుణ్యవాహినులు, దేవఖాతంబులు, దివ్యౌషధములు, దివ్య లింగములు, పరుసవేదులు, చింతామణి వేదికాస్థలములు, సిద్ధరస కూపములు మున్నగు వానికి నిలయమై శ్రీశైలమతిమహోన్నత స్థితిలో నలరారు చుండెనని వర్ణించెను.

19. వర్ష వర్ణనము :—

"పొడిచెఁ బఱ్ఱమమునఁ బురుహూతు చాప
ముమువీథిఁ బర్వె నొండొండ మేఘములు
కొనసాగె నుఱుముల ఘుమఘుమ ధ్వనులు
ఘనవృష్టి తతులు నగ్గలముగాఁ గురిసె
పదిర వేగంబులై యుప్పొంగె నేళ్లు
నొదిగి చూపకును నొప్పె సస్యంబు
పెసఁగె మేదినియందు నింద్ర గోపములు

ప్రసవించెఁ గేతకి ప్రసవ వాసనలు
మలయుచు నటియించె మద మయూరములు
చెలగెను జన వన స్థితిఁ జాతకములు' (పుటలు 271-272)

వర్ష వర్ణనము నందు మేఘములు, వర్షధారలు, చాతకములు, కొక్కెరలు, నింద్రగోపములు (ఆర్ద్ర పురుగులు), నెమళ్ళు, తుమ్మెదలు, భేకధ్వనులు పక్షులు, యువతులు ప్రియము పొందుట మొదలగునవి వర్ణింపబడవలెను.

గౌరన చేసిన యీ వర్ణనము నందు పశ్చిమ దిక్కులో నింద్ర ధనుస్సు పొడిచినది. ఆకాశమున దట్టముగా మేఘములు క్రమ్ముకొన్నవి. ఉరుముల యొక్క ఘుమఘుమ ధ్వనులతో వర్ష మధికముగా కురియ సాగెను. అధిక వేగముతో సెలయేళ్ళుప్పొంగి ప్రవహింపజొచ్చెను. వర్షము తాకిడికి పైరులు నేలకు వంగిపోయెను. నేలపై నింద్రగోపములు పారాడసాగినవి. మొగిలి పూల వాసనలు నలుగడల వ్యాపింపదొడగినది. మదించిన నెమళ్ళు సంతోషముతో నాట్యమాడినవి. ఆ వర్షధారలచే జనులు ముదమందగా వనములు, చాతకపక్షులు పులకించినవి.

గౌరన యతని సమకాలికుడైన శ్రీనాథుడు చేసిన వర్ష వర్ణనము సమముగా నుండుట గమనించదగిన విషయము. బహు వాసరములు జడివట్టుననీ కంచి పౌరులు బాధపడిరి. 'పాముపేర్రిలం గట్టిన భంగి, నింగి యవిసి కారిన చందంబున, సముద్రంబు వెల్లవిరిసిన లీలం, బిలంబు తెరచిన వడుపున' వర్షము వెల్లువాయెను. (హర. 2-19 నుండి 26).

తే॥ పశ్చిమంబున నింద్ర చాపంబు వొడిచె
నిందు నెలఁజుట్టెఁ బరివేష మండలంబు
గగన మార్గంబునందు నాగటప లెగసె
నంబుధర మాలికలు దక్షిణంబు నడచె. (హర. 2-17)

క॥ ఉబ్బు ముత్రిమి మూల గొప్పలు
వలచి విసరఁ బొల్చె మదన సంహారు దెసఁ గ్రొ
మ్మెఱుఁ గుద్భవించెఁ గప్పలు
గఱపఱ మిక్కుటపడఁ దగ ట్టని యఱచెన్. (హర 2-18

పాత్ర చిత్రణము

కావ్యములో పాత్రలు రసావిష్కృతికి కథాగతికి ఆలంబనములు. రసము నాయికా నాయకాశ్రితము. 'కవి రసభావములను నాయికా నాయకులపై ఆరోపించి, పరిసర ప్రకృతిని వారి ఉద్దీపనముగా చేసి, రసావిష్కరణచేయును ఇతివృత్తము పాత్రల నాశ్రయించియే అల్లబడును. పాత్రల సంభాషణలనుబట్టి పాఠకుడు కథాగమనమును తెలిసికొనుచుండును. కావ్యమున గుణాలంకారాదులు పాత్ర మనస్తత్వమును అనుసరించియేవుండు'నని డా॥ ఆర్. చంద్రశేఖరరెడ్డి గారి అభిప్రాయము.

కవిపాత్ర చిత్రణ చేయుననగా పాత్రల నున్మీలింపజేయునని యర్థము. కవి పాత్రలను కథానుకూలముగ చిత్రించుచు, కావ్యార్థమైన రసమును పరిపుష్టము చేయును.

సామాన్యముగా కవులు నాటక ప్రదర్శనములో పాత్రల కనుగుణమైన వ్యక్తులను మొదట ఎన్నుకొందురు. ఆ వ్యక్తులాపాత్రల కనుగుణమైన వేషభూషణములతో రంగస్థలము మీద సాక్షాత్కరింతురు. కావున సన్నివేశ వర్ణనలో వాచికాదులతో నాటపాత్రల యొక్క సాత్త్వికభావములను, రూపురేఖలను, వేషభూషణములను, గుణాలంకారాదులను, అంగచలనాదులను, శ్రవ్య కావ్య కవి తప్పక చెప్పవలెను. ఈ వర్ణన నంతటిని కలిపి 'రూపచిత్రణ' అని చెప్పవచ్చును. ఈ రూప చిత్రణము ద్వారా కవి కావ్యగత పాత్రలను పాఠకులకు సజీవముగా నుండునట్లు చేయును. కాని శ్రవ్యకావ్యములో కవి పాత్రల కట్టుబొట్టుల తీరు మున్నగునవి వర్ణించుటవలన పాఠకుల కాపాత్రల స్వరూపమే కాక వాని మనస్తత్వము కూడ పరిపూర్ణముగా తెలియును.

నాటక రచయిత కన్న కావ్య రచయిత కు పాత్రపోషణమునందు సంపూర్ణమగు దృష్టియు, దానిని నిర్వహించు నదుపాయము నుండును. వర్ణనాత్మకమైన పద్ధతియైనదో కవులు పాత్రల యంతరంగ ..ములను సంపూర్ణముగా వర్ణింప

పిలగసు. అందువలన పాత్రల శీల స్వభావాదులు మన కన్నులకు కట్టినట్లు చిత్రింపబడును. ఉన్నతమైన భావములు నిగూఢములుగాక స్పష్టముగా నుండవలెని డా. జి. నాగయ్యగారు అభిప్రాయపడిరి.6 కావ్యములో పాత్రలు రసపోషణము, కథాగమనమునకు, కావ్యనిర్మాణమునకు దోహదమొనరించును. కావున పాత్ర పోషణపట్ల కవి జాగ్రత్త వహింపవలయును.

'పాత్ర చిత్రణలో స్వరూప, స్వభావ చిత్రణములను రెండు విభాగ ములు కలవు. స్వరూప చిత్రణమనగా శారీరక వర్ణన. స్వభావ చిత్రణమనగా మానసిక వర్ణన. పాత్రచిత్రణ మరల రెండు విధములు. ఒకటి పరోక్ష పద్ధతి, రెండు ప్రత్యక్ష పద్ధతి. పరోక్షపద్ధతిలో కవి పాత్రల స్వరూప స్వభావములు నాపాత్ర లేక మరియొక పాత్ర సంభాషణల ద్వారా వ్యక్తము చేయును. ప్రత్యక్ష పద్ధతిలో పాత్రల స్వరూప స్వభావములను కవి స్వయముగా వర్ణించును. ఇట్లు వర్ణింపబడిన పాత్రలలో చైతన్యముండ దని పింగళి లక్ష్మీకాంతమ్మగారి అభిప్రాయము.7

'పఠితల భావ ప్రపంచము నుద్రేకింపజేసి వారి యనుభవములను దర్ప ణమున వలె సాక్షాత్కరింపజేయు పాత్ర చిత్రణయే రససిద్ధికి జీవకర్ర'యని కేశవ పంతుల నరసింహశాస్త్రిగారు అభిప్రాయపడిరి. 8

పాత్రలు సజీవములు, నిర్జీవములని రెండు విధములు. సజీవపాత్ర నిర్మాణమనగా పాత్రలు కొరడు పారిన కొయ్యబొమ్మల వలెగాక చైతన్యవంతము లుగా నుండుట. సజీవ పాత్ర చిత్రణమునకు పెద్దన వరూధిని ప్రవర పాత్రలు చక్కని ప్రతీకలు. ఆంధ్ర సాహిత్యమునందు సజీవ పాత్రచిత్రణమునకు భారతము నిధానము. 'పాత్రల సహజ వికృతుల నుద్ధరించుట యందు భారత మును మించిన గ్రంథమే ప్రపంచమునందెక్కడను లేదని కట్టమంచి రామలింగా రెడ్డిగారి అభిప్రాయము 9 నిర్జీవ పాత్ర నిర్మాణమనగా అలంకార శాస్త్రమును నచ్చిన, పాత్రలను విగ్రహములవలె పోతపోయుట. నిర్మలమైన ప్రకృతిని చూచి విని వెల్ల పులకింపలేనివి, కవి కదిపినగాని కదలలేనివి నిర్జీవములు. మానసిక చైతన్యము కలవి సజీవపాత్రలు.

'స్వభావోన్మీలన చాతుర్యమునందు గౌరన అందెవేసిన చేయి. ఆ పాత్రలు కృత్రిమములు గాక సజీవము లైనవి. తిక్కనవలె నితడు కథా సాత్త్విల వర్ణనమును తక్కిన పాత్రలచే చేయించు'నని డా॥ జి. నాగయ్య గా పేర్కొనిరి. [10]

గౌరన చిత్రించిన పాత్రలు స్వభావోన్మీలన చాతుర్యముతో నె సజీవములై యున్నవి. పాత్రల మనోగత భావములు స్వభావానుగుణము ప్రస్ఫుటీకరించునట్లు సహజత్వ ముట్టిపడునట్లు చిత్రింపబడినవి. వా పరిశీలింతము.

1. సారంగధరుడు :

నవనాథ చరిత్రమున మీననాథుని తర్వాత గణించదగిన పాత్ర సా గధరునిది. సారంగధరుడు రాజమహేంద్ర భూ విభునికి రత్నాంగికి లేక శశాంక శేఖరుని వరమున కల్గిన కుమారుడు. ఇతడు 'భూమిఁ జనులెల్ల కొ గోరిమతించు గుణములు' కలవాడు, 'పతివ్రతగన్న చెలువుడు', 'మదనాంత దక్క మనుజులెరుగని భావ సంశుద్ధి' కలవాడు (నవ. చ. పుట 48). 'స శీలి', గురుభక్తి నిరతుడు', 'కోమలాంగుడు', 'దురితదూరుడు', 'బం మానఘనుడు', 'వినయభూషణుడు', అతివిమల మానసుడు' (నవ.చ.పుట

పావురమును తెచ్చుటకై చిత్రాంగి మేడకేగుచుండగా వారిం సుబుద్ధితో సారంగధరుడు—

'వామాక్షు లెటువంటి వారైననేమి
భూమీశ్వరుఁడు పేటఁ బోయిననేమి
మాతల్లి రత్నాంగి మాఋ చిత్రాంగి
పాతకంబనక నాపైఁ దప్పులెన్ని
పతితోడ నేలకోపము పుట్టఁజెప్ప
నతఁడేల ననుఁబుత్త్రుఁడనక దండించుఁ (పుట 41)

ననుటవలన చిత్రాంగిపై నాతనికి గల పరిపూర్ణ మాతృభావము, గౌరవ తండ్రిపైగల విశ్వాసము, అతని అమాయకత్వము తెలియును.

'పుష్పపాయకు సామ్రాజ్యలక్ష్మియైన చిత్రాంగి'

'నిగనిగమను జాతి నీలాల రంగు
నిగుడు వక్రలగల నెఱివేణి వానిఁ
గలువలచెలికాని కలకలనవ్వు
కళగలయటిముఖ కమలంబువానిఁ
చెలిదమ్మిరేకుల తెలివినొందించి
తలచుట్టి పాఱునేత్రంబులవానిఁ
బసిఁడి మించిన మంచి పసిఁడిమెయిపన్నె
కొనరించుమైచాయ, గొమరారువాని
....
....
భువన సమ్మోహనంబుగ నుదయించఁ
దిపురుయౌవనలక్ష్మిఁ దిలకించువాని
సారంగధరు రూప సంపన్నుఁగన్ను
లారంగ తెప్పలల్లార్పక చూచె'' (పుట 42)

ననగా అతడెంతటి సౌందర్యమూర్తియో తెలియుచున్నది. ఈ విషయమును మతిమంతుడను మంత్రి వాచ్యముగా చెప్పనే చెప్పినాడు. 'నీకుమారుని రూప విర్జితమదనుఁ జూచి' (పుట 61) చిత్రాంగి కామించగా ఆతడు తిరస్కరించి యుండునని, నిజముగా సారంగధరుడు నిర్దోషియని, శివుని వరమున పుట్టిన వాడట్లుచేయడని నొక్కి వక్కాణించుటచే సారంగధరునిపై వారికి గల అభిప్రాయము స్పష్టమగును.

చిత్రాంగి తనకోర్కను వెల్లడించినప్పుడు సారంగధరుడు వినయముతో నిట్లనెను.

''పినతల్లివని నిన్నుఁ బెద్దము నమ్మి
చనుదేర నిట్టి మోసము చాలఁగలిగెఁ
దలపోయ విన జెప్ప దగునె యీపలుకు
నిలుపక వాక్రుచ్చ నెట్లాడె నోరు
....

తల్లియే దైవంబు దలపోయ ననుచు
నుల్లమారంగఁ జెప్పుచుందురు బుధులు
....
....
వదలు మీతల్పు భూపల్లభునాన' (పుటలు 47-48) అని దీనివలన సారంగధరుని సచ్ఛీలత వ్యక్తమగుచున్నది.

చిత్రాంగి సారంగధరుని ఆకర్షించుటకై తన మృదు సంభాషణను కొనసాగించుచు అతనితో—

"సారంగధర భూమి జనులెల్ల కడలఁ
గోరి నుతించు నీ గుణములు నీవు
తెలుపుకోనేల పతివ్రత గన్న
చెలువుండ వపుడువు చిత్తంబు గంటి
దైవంబుగాను నీ తల్లిని గాను
భావింప నృపభోగ భామినిగాని
....
వావులేటికి ధర్మవర్తనం బేల
రతిరాజునాన నారాచిలుక తోడు
చతురత నీతోడి సరససంభోగ
లీలఁదేలక వదలి చనిపో లేను
వాలాయమ్మిక నని వాకిలి మూయఁ" (పుట 48)

సంకల్పించగా సారంగధరుడామెతో "తరళాయతాక్షి! నాతల్లివి నీవు, ఎలనాగ రత్నాంగి యేమి నీవేమి' అని ప్రార్థించి, యామె మాటలను పెడచెవిని బెట్టి బయటికి వచ్చుచుండగా నాతని జలుగు దుప్పటి ఆమెకు లభించెను. అంత సారంగధరునితో.

'నా కల్ల నీమీఁద
విపరీతముగఁజెప్పి విరస మెక్కించి
తోడపచ్చంబు నీ దుప్పటిఁజూపి

వీడెల్లఁగనుఁగొన విఱిచి కట్టించి
పనిచిన పదములఁ బొణి పద్మసులు
గనెలుగాఁగోయింతు' (పుట 51) నని ఆమె

ప్రతిజ్ఞ చేసినను సారంగధరుడు మారుమాటాడక నెమ్మదిగా తన మందిరమున కేగుట అతని గుండె దిటువునకు తార్కాణము.

రాజు చిత్రాంగి చెప్పిన మాటలను నమ్మి కన్నపుత్రు డైన సారంగధరుని కాలుసేతులను ఖండింపుడని తలవరుల కానతిచ్చెను. ఈ విషయము తెలిసి మిగుల దుఃఖించు తల్లిని రాజాజ్ఞ మీఱరాదని చెప్పి ఓదార్చుచు, సారంగధరుడు

'చెలిమిఁ దప్పకు మమ్మ చిత్రాంగిదేవి
నాహూర్మి లెంకల నాయిష్టసఖుల
నాకయివడిఁ జూడు నన్నింక మఱవు (పుట 72) మని చెప్పుట

వలన నతనికి గల సహన భావము, ఆర్ద్రత విదితమగును.

రాజు పంపగా మంత్రులు వచ్చి నిజమును విచారించు సమయమున సారంగధరుడు వారితో—

'జననాయకుని ప్రోలఁ జనులెల్ల వినఁగ
పాటించి నావిన్నపముగాఁగ మీరు
మాటలు విన్నవింపఁగవలెఁ గొన్ని
నిర్మలమతిఁ బూని నీతిమార్గమున
ధర్మంబు పెంపొంద ధర నేలురాజు
తప్పు విచారించి దానికిఁ దగిన
చొప్పున దండించి శుభమునఁ బొందుఁ
గావున నీకళంకము నాకుఁ బాయ
దేవతాముఖమైన దిబ్బఁ బట్టించి
మన్నింపు మనుఁడుపిమ్మట మాటలేల
తన్నుఁ జిత్రాంగి ముందటఁ బెట్టి నిపిపి
తెలియ నాడించిన దెస నిట్టి కల్ల
కలిగిన శిక్షగాఁగావింపు మనుఁ''డని (పుట 64)

చెప్పుటవలన 'నొచ్చియును గీడు పలుకని' ఆతని యొప్పయిన నడవడిక కనుల గట్టును.

రాజాజ్ఞ ననుసరించి ఘోరాటవిలోనికి గొనిపోయి తనను చంపకున్న తలవరులతో సారంగధరుడు—

'మీరు నాబిడ్డలుఁ మీకు బాపంబు
చేర చేరికపంపు చేయంగఁ బూని
కొలిచినవారికిఁ గొంకక తండ్రిఁ
బొలియింపు మన్నను బొరిగొనవలయు
అలుకక చేయుఁ డేపైనను జేయఁ
గలదేత'   (పుట.75) యని వారి భయ

సందేహములను పటాపంచలొనరించెను. ధైర్యముతో రాజాజ్ఞమేరకు తనను చంపుడని తలవరులతో చెప్పుట వలన సారంగధరుని యాత్మస్థైర్యము, విధినిర్వాహణ ప్రోత్సాహము విదితమగును.

చిత్రాంగి తనపై రాజుతో కొండెములు చెప్పి కాలుసేతులను ఖండించునట్లు చేయగా, నాకటిన శిక్ష నోర్పుతో, మారుమాటాడక యనుభవించిన ధైర్యశాలి సారంగధరుడు.

తలవరులు సారంగధరుని కాలుసేతులను ఖండింపగా నెత్తురు వరదలై పారసాగినను, కీలూడిన బొమ్మవలె భూమిపైబడి మూర్ఛనొందినను, గాయములపై వ్రాలిన యీగలను చోపుటకు నైనను చేతులు లేకున్నను సారంగధరుడు తన మనస్సును ధైర్యముగా నిలిపి

పాయునే తన కర్మఫలమని వగచు
మాయురే చిత్రాంగి మాయని పొగడుఁ
గటకటా దైవమా! కరుణింపు'   (పుట 77)

మని ప్రార్థించుట యాతని యాధ్యాత్మ చింతనకు పరాకాష్ఠ.

దివి నుండి స్వయముగా ధర్మదేవతయే వచ్చి బాధపడుచున్న సారంగధరుని కతని పూర్వజన్మ వృత్తాంతమును చెప్పి యాతని నోదార్చు టాతని యదృష్ట విశేషము.

2. చిత్రాంగి :

చిత్రాంగి రాజమహేంద్రుని 'భోగసతి', పుష్పసాయకు సామ్రాజ్య లక్ష్మి', 'చిత్త విభ్రమ కళాశృంగారసీమ'. (పుట 39)

పావురమును గొనిపోవుటకై తన మేడకు వచ్చి, సవినయముగా తనకు నమస్కరించిన సారంగధరుని

'నీరూపు రేఖలు నీ జాణతనము
నీరాజనంబును నిచ్చుచుఁ బొగడ
వీనుల విందుగా వినివినిచేర్కఁ
గానఁగా వేడుక గంటి నిన్నిపుడు
తలఁపులు తలకూడె దైవంబు దెచ్చె
గలిగెఁగన్నుల విందుగా జూడ నిన్ను
నేవనికైన మాకిఁకనీవు గలుగ
భూపాలునెడ భయంబులు వొందనేల
మెచ్చువన్నెలు చూని మేడలో పలకి
వచ్చి యొకించుక వడి విశ్రమింద
విచ్చేయు'' (పుట 44) మనిపేడుట వలన

నామె కాముకత్వమేస్థితిలో నున్నదో తెలియును. సారంగధరుడామెను పినతల్లిగా మదినెంచి తాను పావురమును కొని పోదుననగా నామె కామోద్దీపితురాలై యాతనిని తన మేడ మీదికి కొనిపోయి

''అచ్చటఁ జిత్తమున
రతులకు నేర్పుగా రాజీవ ముఖులు
పతులలోఁ జొసీతి బంధనంబులను
గ్రీడించు గతులఁజి త్రించు మెఱుంగు
గోడల' (పుట 45) మీది శృంగార

చిత్రపటములను చూపుట, ఉడకామె స్త్రీ సహజమైన సిగ్గును విడిచి, ఆతనిపై పడబోవుట, అతడు 'తల్లి నే' జనుదెంచి తడవాయె' ననిచెప్పి, పరిపరివిధముల ప్రార్థించి బయటికి వచ్చుచుండగా చిత్రాంగి వాకిట నడ్డముగా నిలిచి

"కందర్పునకు నన్నుఁ గట్టొప్పగించి
యెందు బోఁదలఁచెద వింక నీవనుచు" (పుట 46)

నాతని నాపయత్నించుటామె కామాంధత్వమున కద్దము పట్టుచున్నది.

"కలలోనఁ బరకాంతఁ గదియుటనాకు
చెలియరిగామించి చేపట్టుకొనుట" (పుట 47) యని

సారంగధరుడు తన మనోనిశ్చయమును తెలుపగా చిత్రాంగి

"సారంగధర భూమి జనునెల్ల కడలఁ
గోరి నుతించు నీ గుణములు నీవు
తెలుపుకోనేల పతివ్రత గన్న
చెలువుండ నవుదువు చిత్తంబు గంటి
ద్వైపంబు గాను నీతల్లిని గాను
భావింప నృపభోగ భామినిగాని
భావజు గుటిబారిఁ బాటిన పిదప
వావులేటికి ధర్మవర్తనం బేల
రతిరాజునాన నారాచిలుక తోడు
చతురత నీతోడి సరససంభోగ
లీలఁదేలక వదలి చనిపో లేను
వాలాయమిఁక" నని........ (పుట 4?)

వాకిటుచూపెను. ఈ సందర్భమున చిత్రాంగి జాణతనము, చతురత స్పష్టమగు

తన తండ్రి చేపట్టుట వలన తన తల్లికి నామెకు భేదమునుమంత.
లేదని సారంగధరుడు చెప్పగా చిత్రాంగి

'ఎక్కడి పాపంబు లెక్కడివావు
లెక్కడి కొడుకులు ఎక్కడితల్లి
యిల వారికామిను లెవ్వరియాండ్రు
వలచిపట్టిన దాని వదలక నడుపు" (పుట 49) మని

సారంగధరునితో తనకు గల కామాతురతను వెల్లడించెను. ఈమె కామ పిశా

యనుటకు వావివరుసలను పాటింప తామె సారంగధరునితో పలికిన పలుకులే పరమ ప్రమాణములు.

సారంగధ్వరుడెన్ని నీతులను చెప్పినను అతనినాకర్షించుటకై చిత్రాంగి యత్యంత నైపుణ్యముతో ననేక దృష్టాంతములను చూపెను.

"వలచుట కిష్టమా వలవదే రంభ
నలకూబరునకును నలమహీపతికి
వలవదె దమయంతి వలరాజు నకును
వలవదె రతిదేవి వలపేమి చేసె
వించు విల్కాఁడుదు హేంద్రజాలకుడు
మంచివాడవు నీవు మరప్పు మీవట్టి
జగదాలిమాటల జరిపెదు పొద్దు
సుగుణులు గారాకో సురలును దొల్లి
మరఁగడె కూఁతు దామరసాసనుండు
వలవఁడే గౌతమ వనిత కిందుర్గిందు
నిలుకడచాలదె నీకంటె ఘను ...... (పుట 49) అనుట

చిత్రాంగి కామశాస్త్రోపాధ్యాయత్వమును చాటిచెప్పను.

చిత్రాంగి సారంగధరుడు తన కోరికను తిరస్కరించిన పిమ్మట రాజుతో సారంగధ్రురుడుటకు వచ్చి తనను బలాత్కరించెనని, యామె సిగ్గువిడిచి తన పైట కొంగును తీసి (తానే స్వయముగా నేర్పరచుకొనిన) నఖక్షతములతో గూడిన కుచములను చూపి డగ్గుత్తికతో—

"ప్రాణేశ! నీకు
నీవిధం బంతయు నెఱిగింపఁ గోరి
నీవు వచ్చినదాఁక నిలిచితిఁ గాని
చావఁ బంతము నాకు సారంగధరుఁడు
వావిరిఁ జేయఁబట్ట వచ్చిన యపుడె
నాకు మామవు నీవు నాయంబు దప్పి
నీకుఁ గోడలి మట్ట నింద వాటిల్లు

సరుగును నీవు చిత్రాంగి సంగడికి
సురత సౌఖ్యంబుల సొక్కింప నేర్చు''   (పుట 59) నని

యా మాయలాడి రాజుతో చెప్పి, అంతటితో పోనీయక రాజు యొక్క వాయల సిదెము (బాకు)తో తన గొంతును నఱకుకొన పోగా రాజు వారించెను.

రాజాజ్ఞ మేరకు మంత్రులు చిత్రాంగి వద్దకు వచ్చి సారంగధరుడా మెను బలాత్కరించెనని రాజుతో నామెచెప్పిన విషయమును ప్రస్తావించి, నిజము చెప్పుమని వారు (మంత్రులు) అడిగినపుడు చిత్రాంగి చేసిన ప్రసంగము చేష్టలు నామె గయ్యాళి తనమును చక్కగా సూచించును.

'ఎలుగెత్తి యొకరీతి నేడ్చుచు బిట్టు
చలపట్టి నన్నేల చంపెదో రాజ
రచ్చల కెక్కించి రట్టు చేసెదవు
వచ్చిన బావయ్యె సరివారిలోన
వెగి బావఁబోయినఁ బిలిచి పట్టెదవు
నగుబాటు చేసితి నాలజ్జఁ గొంటి
నీకు లే దటిసిగ్గు నేఁడు నాకేల
నీకార్యవాదులు నీవుఁ గన్నార
నిటు జూచెదని వారి యెదుటికిఁ వచ్చి
కుటిలాత్మురాలు పై కొంగు వోఁదివిచ్చి
కలయంగఁ బుసనీళ్లు గ్రమ్ముచు నున్న
వలుద చన్నుల మీఁది వ్రాప్పలు చూపి
యివియెల్ల నాతప్పు లీ దుష్టటియును
అవునో గాదోయని యది చూడ విభుఁని
యుండట నిచెఁగింక ముప్పరి గొనఁగ' (పుట 66)

చిత్రాంగి స్త్రీ సహజమైన సిగ్గును విడిచి పైటకొంగును తీసి తన కుచములను మంత్రులకు చూపుట మిక్కిలి లజ్జాకరముగా నున్నది. దీనినిబట్టి చిత్రాంగి తానను కొనినది సాధించుటకై యభిమానమును విడిచి యెట్టి హీనమైన పనిచేయుటకైనను వెనుకాడదని విశదమగును.

ఆకాశవాణి సారంగధరుని నిర్దోషిత్వమును, చిత్రాంగి యన్యాయ ప్రవర్తనమును, సారంగధరుని పూర్వజన్మ వృత్తాంతమును విపులీకరించి చెప్పినది. ముగ్గురు సారంగధరునికి చెప్పెను. అది వినిన తలవరులు రాజుతో నీ విషయ మును పూసగ్రుచ్చినట్లు విన్నవింపగా, రాజు చిత్రాంగితో ఆకాశవాణి చెప్పిన మాటలను చెప్పి, నిజము చెప్పుమని గద్దించి అడిగిన రాజుతో నామె—

'తలవరులకు నెల్ల దగులంచ మిచ్చి
తన తనూభవుఁబారి తలఁగంగ'

జేయుటకై రత్నాంగి (పుట 88) దేవియే యీ నాటక మాడించినదని సరళ బొంకి, ఆకాశవాణి కూడ అబద్ధ మాడుచున్నదనిపించుటకు ప్రయత్నిం చెను. రంకు నేర్చినమ్మ బొంకు నేరదా! ఇంతలో ఆకాశవాణి రెండవసారి సారంగధరుడు నిర్దోషియని చెప్పగా రాజు చిత్రాంగి నొక లోతైన నూతిలోనికి త్రోయించెను.

సారంగధర కథకు చిత్రాంగి పాత్ర ప్రాణము. ఈ పాత్రలేనిచో సారంగధర కథ లేదు. ఈ కథలో నీమె నాయిక. చిత్రాంగి సారంగధరుని కాలుసేతులను నరకుటకు కారణభూతురాలయి, రూపు రేఖావిలాసముతో, మాయ లాడితనముతో వావి వరుసలను పాటింపని కాముకురాలుగా చిత్రింప బడినను ఇదొక చైతన్యవంతమైన పాత్ర.

3. మీననాథుడు :—

శివుని వీర్యము వలన నొక పెంటి మీనమునకు గర్భమయ్యెను. ఆ మీన గర్భస్థ శిశువు

'హస్తములను
మొగిచి పొలఁతలమ్మును గదియించి
ధగధగ మించు కుందనమున చెన్నుఁ
గొనరించు మేనును గుజుచ కెంజడలు
బిసరుహభాతి నొప్పెడు వదనంబు
నాజాను బాహులు నన్నువనడుము

రాజిల్లు పెదఁదయు రంబును జెప్పులఁ
గదిసిన వాలారు కన్నులుఁ గలిగి
పది దిక్కులను నిజ ప్రభ లుల్లసిల్ల' (పుట 20)

నుదయించెను. అతడే మీననాథుడు. అతడు ప్రవిపుల జ్ఞాన సంపన్నుడు. శివునిచేత సకల యోగములను పొందినవాడు.

'అకలంక చరిత నీవతులిత మహిమ
దీపింప నఖిల సత్ సిద్ధుల కెల్ల
నేపార గురుఁడవై యెసఁగుము నుండు (పుట 22)

మని శివునిచే దీవెనలు బడసినవాడు.

మీననాథుడు విశ్వనాథు నానతిని మనసున దలచి మాళవ దేశమున మాంధాతపుర పరిసర ప్రాంత కాంతార గుహలో తపస్సు చేసికొనుచుండెను. అప్పుడతడు___

'తుహినాంశుకాంతి
దళుకొత్తు పలుచని తనువు నద్దెసకుఁ
బొలయక యున్న చూపులు మట్టు మడఁగి
నిలిచిన మనసును నిటలభాగమునఁ
బొలుచు త్రిపుండ్రంబు పూఁతవిభూతి
తళతళ మించు దంతంపు లాతాము
పొలుపారుపటికెంపుఁ బూసలపేరు
చిలుతకెంజెడలును సింగినాదంబు
నెలపట్టు గంతయు నిగనిగమించు
లడలెడుమణుల కామాక్షిలు మెఱయఁ
దొడలపైఁ జేతులొత్తుగ నూఁది నడుము
నిక్కించి నిజముఖ నీరజం బెత్తి
తక్కకదృష్టిలోఁ దగుల మగుడిచి
మహనీయ యోగ సమాధిఁ గూర్చున్న
యహిమాంశుతేజుఁడే' .... (పుటలు 27-28)

ఖండితాంగుడైన సారంగధరుడు చేయు రోదనమును విని అచటికి వచ్చిన మీననాథుడు

'కుఱుచ కెంజడలలోఁ గొప్పుగా నెవిరి
చిఱుకొమ్ము లలవడఁ జెవివి వెన్నెలలు
మునుఁగుగా ననలొత్తు భూతి మైనెల్ల
నునుపుగా నలఁది వీసులఁ గ్రొత్తమించు
దళుకొత్తు చంద్రకాంతంపుఁగాపూషి
అలవడి నించి కట్టాణి ముత్యములఁ
జోలఁజాతెడు శంఖ పూసలమాల
మాలికగాఁ బూని మఱి సమానంబు
గౌళరుద్రాక్షలు గరుడపచ్చలును
జాలఁగూర్చిన పేరు జాతిగాఁ బూని
కడునొప్పు పద్మరాగంబులడాలు
కడులొత్తు నెరిపట్టు గంత వహించి
యలఘువిచిత్ర దివ్యౌషధములు
గల కక్షపాలయుఁ గరపంకజమున
లాగైన పటికంపు లాతంబు వింత
బాగుగాఁ గైకొని పచ్చవన్నియలఁ
బసను మించిన యోగ పట్టె బిగించి
మిసమిసమని జిగి మీఱెడు పొడల
నొఱపైన యొడ్డాణ మొనర బిగించి
మెఱుఁగులు గిఱికొని మెఱయు దంతముల
పోగుల రవసు గొబ్బున వ్రేయ నెట్టి
యాగిరి డిగ్గి యల్లల్లన వచ్చి'   (పుట 82)

సారంగధరుని కడకేగి అతని వృత్తాంతమును ఓర్పుతో అడిగి తెలిసికొని జాలిపడెను. సారంగధరుని శరీరమంతయు నిమిరి, అతడు ప్రాణములు విడువవలసిన పనిలేదని చెప్పెను. ఎవరికైనను కర్మఫలము ననుభవింపక తీరదని వాలి, కృష్ణుల వృత్తాంతముల నుదాహరించెను. పరమేశ్వరుని చిత్తములో

నిలిపిన యెడల ఆపదలన్నియు తొలగి సర్వ సౌఖ్యములు సిద్ధించునని బుజ్జగించెను. ఇందువలన మీననాథుని దయార్ద్ర హృదయము తెలియును.

మీననాథుడు సారంగధరుని గుహలోనికి కొనిపోయి శరీరమును నీటిలో కడుగుటనుబట్టి, గోపాలకుడు తనకు సమర్పించిన పాలనతనికి త్రాపి, యౌగిక శక్తిచే నతని ఖండితావయవములు మొలచునట్లు చేయుటనుబట్టి, 'చౌరంగి' యని నామమిడి అతని శిష్యునిగా స్వీకరించుటను బట్టి మీననాథుని [illegible] [illegible].

మీననాథుడు మాల్యవంతమునకు పోవుచు గోపాలునికి దీక్ష నొసగుమని చౌరంగితో చెప్పెను. చౌరంగి గురువును దర్శింపవలెనను కుతూహలముచే గోపకునకు చెప్పకుండ మాల్యవంతమున కేగెను. గోపకుడు చౌరంగిని గుహలో గానక మిక్కిలి పరితాపము నొందుచుండగా మీననాథుడు గోపకునకు కలలో కనబడి తానే స్వయముగా వచ్చి దీక్ష నొసగెదనని చెప్పెను. ఈ సందర్భమున చౌరంగిచేసిన తప్పునకు మీననాథుడు—

'కనలు తాలుము నాటి కసిగినట్లయిన
నుల్లంబు గరంగి బిట్టులికి బాష్పములు
వెల్లగా చౌరంగిం జేర్చి దుఃఖమున
నలగుచు' (పుట 107)

పట్టరాని కోపముతో చౌరంగిని శపించెను. పిమ్మట చౌరంగి తన తప్పును సహింపుమని వేడగా దయాసాగరుడైన మీననాథు డాతనిని క్షమించి, సిద్ధసంతతి మాత్రము చేయుంచునట్లు చేసెను. మీననాథుడే స్వయముగా వచ్చి గోపాలకునికి దీక్షనొసగుట వలన నాతనికి శిష్యులపైగల వాత్సల్యానురాగము లెంతటివో బోధపడును.

మీననాథుడు [illegible]. అతడు మంగళావృతములో రాజు మృతదేహములో ప్రవేశించినప్పుడు రాజకాంతలను పుట్టక, నూతనముగా సంక్రమించినని వివాహాది వారికి 'కాంతా కన్యక' అను పట్టమును కట్టించి వారితో నానందాబ్ధి నోలలాడెను. అతని పెద్ద భార్యయగు రమణితాదేవికి కుమారుడు పుట్టగా వానికి కుమార మంజునని పేరు పెట్టిరి. యోగి యయినను నొక

సారి భోగియైనవాడు సంసారసాగరములో పూర్తిగా నిమగ్నుడగు ననుటకు మీన నాథుడు తన పుత్రుడైన కుమారమంజునియెడల చూపిన ప్రేమాతిశయముతో ప్రబల తార్కాణము. మీననాథునిలో పరదారాగమ నాభిలాషయును మెండుగను చేసెండెను. అతని పుత్రవాత్సల్యము నిరుపమానమైనది.

శిష్యుడైన గోరక్షుడు మీననాథుని
శ్రీగురునాథ సుస్థిర దయోదార
యోగిపుంగవ దివ్య యోగసంస్తుత్య
యోగిపీయూష పయోనిధి చంద్ర
నాగేంద్ర వలయనందన భువన్మహిమ
బ్రణుతింప భాషాధి పతియును శేష
ఫణియును జాలరే పట్టు నైన
పృథ్వి జనంబుల కల్ప మరులకుం దరమె' (పుట 193)

యనుట వలన మీననాథుని మహిమ, గొప్పతనము లెంతటివో విదితమగును.

మీననాథుడు నవనాథ చరిత్ర కావ్యమునకు ప్రాణము వంటివాడు. అతడు లేనిచో కావ్యమేలేదు. శివుని యానతిని తలదాల్చి యతడు యోగాభ్యా సమును వదలకుండుటకన్నను. మీననాథుని శిష్య వాత్సల్యము, వారిని శిష్యులుగా స్వీకరించి సిద్ధుల నొసగుటయే ముఖ్యమని కావ్యమర్మజ్ఞులకు బోధకట్టకమానదు.

4. గోరక్షనాథుడు :

గోరక్షనాథుడు 'సుకృతాత్ముడు', 'శుద్ధచారిత్ర్యుడు', 'గురుభక్తి నిర తుడు', 'సద్గుణ విభూషణుడు', 'పరహితవ్రతలోలుడు', 'పరమ కళ్యాణు'డని (పుట 107) మీననాథు నంతటివాడు చౌరంగితోననిన మాటలనుబట్టి యతని గుణ ములు స్పష్టమగును.

గోరక్షనాథుడు ప్రథమమున రాజమహేంద్రుని గోపాలకుడు (గోరక్ష నికి గోరక్షకుడనియు రూపాంతరము గలదు. పుట 194)

'తొలికోడి కూయ ప్రొద్దున మేలుకాంచి
పలనొప్ప గోపాల వరులును నేను
ప్రియములక వేర్వేఱ విడిచి ధేనువులఁ
దిదికి కుండలపాలు దిండెలఁబోసి
కాఁచించి నగరికిఁ గావళ్ళ వనిపి
దాఁటక నన్నంబు దాఁ గుడిచి యంతఁ
గనువు గదలించి కనపును నీరు
మున పూరఁ గలిగిన పొలముకుఁదోలి
....
....
నొక్కొరైతన కేర్పు నొల్లకపోవు
కుక్షికి లేఁగపైఁ బూర్మిఁ బుట్టింతు' (పుట 29)

అని తానే స్వయముగా చెప్పుట వలన నాతని నిత్యకృత్యములతోబాటు, నోరుమాలిన తెంపులపై నాతనికిగల శ్రద్ధ, దయార్ద్ర బుద్ధి వ్యక్తమగును.

గోపాలుడు నిత్యము పాలనొసగి భక్తితో మీననాథుని సేవించుచుండుటవలన నాతడు శుద్ధ చారిత్రుడని, గురుభక్తి నిరతుడని విదితమగును.

గోపాలుడు మీననాథు నానతి ప్రకారము చౌరంగికి పాలనొసగుటను బట్టి, యితడు కనుటఁబడుటచే 'ఏ మృగములు పట్టి ప్రాణములు గొనిపోయెనో, కొనిపోయి యెచ్చట నాతని దునుమ ఘాతంబులు తొడిబడ దినెనో తెలుపు చెప్పెనో' (పుట 100) యని మిక్కిలి బాధ పడుటను బట్టి యితడు గురుభక్తి నిరతుడని, సద్గుణ విభూషణుడని స్పష్టమగును.

గోపాలునకు మీననాథుడే స్వయముగా దీక్షనొసగబూని

'నిను సిద్ధుఁగావింప నేనె వచ్చితిని
నీ గురుభక్తికి నీ నడవడికి
నీ గోపాలనమునకు నీ ధర్మరతికి
నిచ్చలో మెచ్చితి నింక నిక్కముగ
నిచ్చెద నాకు భూతేశుఁడు గణుక
నిచ్చిన సామర్థ్య మింక నీ' (పుట 111)

ని తనకు శివుడిచ్చిన సిద్ధులన్నియు ప్రదానముచేసి, సిద్ధులలో ప్రసిద్ధునిగాచేసి, యతనిని శిష్యునిగా స్వీకరించెను. మీననాథుడే స్వయముగా దీక్ష నొసగిన యిద్దరిలో గోపాలకు (గోరక్షు) డొకడు. మీననాథుడితరులకు దీక్షను శిష్యుడైన గోరక్షునిచేతనే యిప్పించుటచే గోరక్షునకెంత ప్రాధాన్యమున్నదో తెలియు చున్నది.

మీననాథుడు గోపాలకునకు

"ఎప్పు
డెడిగెడి గోవుల నింద్రియంబులను
వడలక రక్షించు వాఁడు గావునను
అప్పుగా గోరక్షుఁ డనియెడి" (పుట 112) నామమిడెను.

మీననాథుడు గోరక్షునితో

"వెలయ శరీర
సిద్ధులాదిగఁగల సిద్ధులన్నియును
సిద్ధించె మును మీకు శీతాంశుధరుఁడు
మన్నన నొసఁగిన మహనీయమహిమ
లన్నియు నొసఁగెద మవి నీవు దాల్చు
ప్రథమ శిష్యుండు చౌరంగి మా కయిన
బుధగుణంబులను నిపుణుఁడుగానఁ
బ్రఖ్యాత రాజ్యభారముఁ దాల్చి సిద్ధ
ముఖ్యుండవై నీవు ముదమున శిష్య
జనబోధకరయోగ శాస్త్రంబు తెలిమి
నొనరింపు" మనెను. (పుట 115)

గోరక్షుడు గురునానతిని తలదాల్చి లాట, గౌళ, అభీర, భోట జన పదములను పర్యటించి రతనఘోరక, లోక, అచ్యుత, గగన, చంద్రి, పశ్చిమ, యోని, నరదేవనాథ, మయూరసిద్ధ, కీర్తిశ్రీ, బాలగోవిందదాదులకు దీక్షనొసగి వారిని శిష్యులుగా స్వీకరించెను.

రాజు మృత శరీరములో మీననాథుడు ప్రవేశించి సంసార బంధము చిక్కినప్పుడు గురుభక్తి నిరతుడైన గోరక్షుడతనిని మరల యోగ మార్గమునకు మ్రిప్పదలచెను. ఈ సందర్భమున గోరక్షుడు మీననాథునితో

"ఏమి వోయెనయ్య మీయొక్క మహాత్మ్య
కటాకటా మున్నెఱుంగనివారి(దెలుప
నిరవగు నెఱి(గియు నెఱు(గనివారి(
దరమౌనె దెలుప నీమహాత్మ్యనకైన
రాజశేఖరు(డు గారవమున మీకు
నొసగ(గలిపిన యోగమార్గమున(
చేజంబు మీరు వర్తింపుట మేలు
రాజపై పెంపున రంజిల్లు కంటె
నలరునాభరణాదులను వస్త్రములను
బొలు(తుల నందలంబుల గజంబులను
నొలుపొందు ఘన సౌధములు పట్టణములు
నిలువక చెడుటది నిక్కంబుగాన
వీనిపై మక్కువ విడిచి వేంచేసి
దీనుత భవదీయ దేహంబుగాదు" (పుటలు 183-184)

మని పలుమార్లతనిని వేడెను. ఈ సందర్భమున నితడు ప్రదర్శించిన గురుభక్తి నిరుపమానము. గురువునకే సంసారబంధమును విడనాడుమని బోధించిన బుద్ధిసంపన్నుడైన శిష్యుడితడు. గురువు మోక్షమునకు దూరమగు చున్నాడను బాధ, గురుభక్తిపై మాటలలో నిమిడియున్నది. దీనివలన గోరక్షుని ధైర్యము, ధర్మగ్లాని నెదుర్కొనవలెననెడి తపన వ్యక్తమగును.

సంసారబంధమును వీడి తనననుసరింపుమని గోరక్షుడు కోరగా అందుకు మీననాథుడు నిరాకరించెను. తనతల తఱిగి అతని పాదములముందు పెట్టుటకు నిశ్చయించి ఖడ్గమును తనగళమున చేర్చి మీననాథునికి జ్ఞానోదయమును కలిగించిన త్యాగశీలి గోరక్షనాథుడు.

"నాకహార్మి శిష్యుండు
గోరక్షనాథుండి గుణవిభూషణు"డని (పుట 191)

త్తు మీననాథుడే పొగడుటవలన గోరక్షుని గుణగణముల యాధిక్యము
యును.

"నీయట్టి శిష్యుండు గలఁడె" (పుట 194) అని మీననాథు డబ్బుర
ందుట వలన నాథసంప్రదాయ ప్రవర్తకుడైన మీననాథుని శిష్యులలో గోరక్షు
తటి స్థానము కలదో విదితమగును.

మీననాథుడు తన శిష్యులతో
' ఘనుడు గోరక్షుఁ
డెలమి మీఱఁగ మీకు నెల్లఁబూజ్యుండు
పరగ శాశ్వత సిద్ధ పట్టభద్రుండు

గురుభక్తి ప్రాప్తించుకొని యుండుఁ డతని" నని (పుట 196)
ప్పుట వలన మీననాథుని శిష్యులలో గోరక్షునికి గల ప్రాధాన్యము చెప్పక
ప్పబడుచున్నది. మీననాథుని మాటలనుబట్టి మీననాథుని తరువాత మిగిలిన
షులందరికి గోరక్షుడు పూజ్యుడు, శాశ్వత సిద్ధ పట్టభద్రుడని స్పష్టమగును.

గోరక్షుడు శ్రీశైలములో మహిత యోగానందమగ్నుడై యున్నపు
ల్లమ ప్రభువచ్చుటికి రాగా, గోరక్షుడు మొదట "ఆమహాత్ముని చరణాంబు
ంబులకుఁ దామ్రొక్క నొల్లక తద్దయు బిగిసి" (పుట 222) యుండెను.
ర్వాత మనస్సులో బింకమును నహంకారమును సడలగా చేతులు జోడించి
తనిని గురుతరాసనమున కూర్చుండబెట్టి యితడాగి మ్రొక్కెను. అల్లమ ప్రభు
తనికి కాయసిద్ధి పట్ల గల దురభిమానమును పారద్రోలగా, గోరక్షుడల్లమ
భునితో

"దుర్మదాంధుండనై యింతదాఁక
నూరక బిగిసియునుంటి నావలని
నేరమి లోఁగొని నిండారు కరుణ
నవలోకనము సేయు"మనుచు ప్రార్థించి

"యువతిఁ గాఁగిలి మ్రొక్కి హస్తముల్ మొగిచి
భయభక్తులొదవఁ దత్పాదపద్మముల
పయిఁదనఫాలంబుఁ దత్పాదపద్మముల
మ్రొక్కుచునుండెను" (పుట 227-228)

అప్పుడల్లమ ప్రభువు గోరక్షకునికి శివమార్గము ద్వారా మోక్షమును పొందు పద్ధతిని, మాన్య లక్ష్యమును బోధించెను. (పుట 231) దీనినిబట్టి గోరక్షుని అహంకారము, తర్వాతనతడు చేసినతప్పును తెలిసికొని పశ్చాత్తాపపడుట మొదలగునవి చక్కగా విదితమగును.

"గురులకు శిష్యులు పుత్రు"లను నారోక్తిని గోరక్షుడక్షరశః అనుసరించినాడు.

5. సుబుద్ధి :

సుబుద్ధి సార్థక నామధేయుడు. అంతేగాక అతడు దూరదృష్టి కలవాడు. సుబుద్ధి రాబోవు ఆపదను ముందుగా ఊహించి చిత్రాంగి మేడకుపోవలదని సారంగధరునితో చెప్పెను. సారంగధరుడతని మాటలను లెక్కచేయక చిత్రాంగి మేడకు పోయెను. ఆమెచే బలాత్కరింపబడి, ఆపదలో చిక్కుకొనెను. ఆసమయమున సారంగధరుడు సుబుద్ధిచేసిన హితవచనములను జ్ఞాపకమునకు తెచ్చుకొని చింతించెను.

సుబుద్ధి వెలయాండ్ర మనస్తత్వమును గూర్చి సారంగధరునికి చేసిన హెచ్చరిక ఇది —

"అలలకునన్ వెలయాండ్లకు మదిని
కలకాలమునను నెక్కడివి నిల్కడలు
పతిలేని మెద నొంటిపడి పూవుఁబోణు
లతనుచిత్తంబున నలయుచున్నెడకుఁ
జక్కని వారికిఁ జనుటుచితంబె
. . . .
. . . .

పారువ వలతో నీప్రాణంబువలతో
యేకాంతమున నున్నయెడ మగవారి
నాకాంతమది(గోరు ననయంబు వదలి
యెవ్వని కనః(కైన నేగెడుబాణ
మెవ్వని ధృతి(గాడు నెదురుతా(కైన
నొరుపుగా వలరాయ(దొడ్డినయురులు
ఎలమితో మించుల యింతి వాగురులు
వొలుచు మన్మథుని తీపుల వింటిబొమలు
నెల(తల జిగిమించు నెలపంకతూపు
ననవిల్తు వా(డిబాణంబుల మొనలు
వనరుహాక్షుల నిడువాలు గన్గొలు
కాయజుసతి చేతి గజ నిమ్మపండ్లు
తోయజాక్షులమించు తొలుకు పాలిండ్లు
పలుకులు బొంకులు వసలువేసాలు
వలపులు వెడవెడ వావులు సున్న'' (పుట 40)

) సుబుద్ధి చెప్పిన హితవచనములు యథార్థములు.

సుబుద్ధి సారంగధరునికి రాబోవు ఆపదను ముందుగానే ఊహించి
ష్ట హెచ్చరించెను.

"ఆ బింబోష్ఠి నిన్ను
వలపంత(జేపట్టి వదలక రతికి
బలవంతమున(దీసి పై(బడ(దివురు(
బరలోకభీతి నా పద్మాక్షి సరవి
జరగక విడనాడి చనుదెంచితేని
నృపునితో నొండు రెండును గాను జెప్పి
కపట మేర్పడ(బెట్టి కల్లతనంబు

నీమీ(ద మోపుట నిక్కం'' (పుట 41) అని సుబుద్ధి పలికిన
లుకులు ప్రత్యక్షర సత్యములు. అతని లోకజ్ఞతకు, భావ్యర్థగ్రహణమునకు నివి
దర్శనములు. అతడు చెప్పినట్లే తు.చ. తప్పకుండ జరుగుట ఆశ్చర్యమును
లిగించును.

సుబుద్ధి సారంగధరునికి హితముచెప్పుట జనార్దనుడు హంసడిభకులకు హితమును చెప్పుటను బోలియున్నది.

1. బ్రహ్మదత్తుని కుమారులైన హంసడిభకులు తమబలగర్వముచే దుర్వాసముసీంద్రుని అవమానింపబోగా వారిమంత్రియైన జనార్దనుడు "మహాపురుషులకెగ్గుసేయఁ దలపోయఁగ వాయమె పోయెఁ బాపమై" (ఉ. హ. పంచ 4-55) అని పందలించిన ఘట్టము సుబుద్ధి సారంగధరునికి చేసిన హితమును స్మరణకు దెచ్చును. జనార్దనుని మాటలను పెడచెవిని బెట్టి హంసడిభకులు దుర్వాసమునీంద్రుని అనేక విధముల అవమానించిరి. దానికి ప్రతిఫలముగా వారు యుద్ధమున మడిసిరి. జనార్దనుని మాటలను లెక్కపెట్టక హంసడిభకులు ఎట్టి దుర్గతి పొందిరో, సారంగధరుడు కూడ చెలికాడగు సుబుద్ధిమాటలను వినక (పావురము కొఱకు చిత్రాంగి మేడకేగి) అట్టి దుర్గతి పాలయ్యెను.

2. హంసడిభకులొకనాడు తమతండ్రి యగు బ్రహ్మదత్తునితో రాజసూయయాగము చేయుమని, తాముదిగ్విజయయాత్రచేసి యజ్ఞసంభారములన్నిటిని తెత్తుమని చెప్పిరి. బ్రహ్మదత్తుడు అందులకు సమ్మతింపగా మంత్రియగు జనార్దనుడు వారితో రాజులందురు అధీనులైనగాని రాజసూయము నెరవేరదనెను. అతడు ఈ సందర్భమున భీష్మ, బాహ్లిక, భీమ, కృష్ణుల పరాక్రమములను ఉదాహరించి, వారిని గెలుచుట సాధ్యముగాదని చెప్పెను. హంసడిభకులు దుర్వాసుని అవమానించినందున అతడు శ్రీకృష్ణుని కడకేగి జరిగిన అవమానమును అతనికి తెలిపి వైరము నింకను పెంచెనని, అందువలన యాదవ సమూహము రాజసూయయాగమును సహింపదని పేర్కొనెను. ఒప్పైనను తప్పైనను తనకు తోచిన హితమును ఆప్తమంత్రులైనవారు రాజులకు చెప్పవలెనని, ఆ సంప్రదాయమును అనుసరించి మనకు రాజసూయము చేయదగినదని జనార్దనుడు పలికెను. జనార్దనుని మాటలను పాటింపక హంసడిభకులు యాదవులతో తలపడి యుద్ధముచేసి నిహతులైరి. ఆప్తుడుగా, చెలికాడుగా సుబుద్ధి చెప్పిన హితవచనములను లెక్కింపక చిత్రాంగి మేడ కేగిన సారంగధరుని కరపాదములు ఖండింపబడెను.

6. మతిమంతుడు :

మతిమంతుడు రాజమహేంద్రుని మంత్రి. మతిమంతుడు బుద్ధి, జ్ఞానములను కలిగిన మంత్రిపుంగవుడు.

చిత్రాంగి రాజమహేంద్రునికి సారంగధరునిపై కొండెములు చెప్పెను. రాజమహేంద్రుడు ఆమె బాధను ఉపశమింపజేయ నెంచెను. అంతరంగికులైన మంత్రులను పిలిపించి జరిగిన విషయమును చెప్పి సారంగధరునకు తగిన శిక్షను విధింపుడని కోరెను. వెంటనే సయ్యాజ్జితుడను మంత్రి పినతల్లిని పట్టిన వానికి కాలుసేతులను ఖండింపుటయే తగిన శిక్ష అని చెప్పెను. అప్పుడు మతిమంతుడు రాజుతో సాధారణముగా తరుణులు తాముచేయు తప్పులన్నిటిని పురుషులపై మోపుట కద్దని చెప్పెను. "ఇంతుల మనోగతి కానరాదను" టను అతడు అనేక దృష్టాంతముల ద్వారా వివరించి తన అభిప్రాయమును ఇట్లు వ్యక్తీకరించెను.

"నాకుఁజూడ గ నరనాథ చిత్రాంగి
నీకుమారుని రూప నిర్జిత మదనుఁ
జూచి తాలిమిఁ దూలి ప్రక్కకు పట్టి
లోఁచిన వాఁడటు లోను గాకున్న
నలిగి యీరీతిమాయలు పన్నెఁ గాని
తలపోయ సారంగ ధరుఁడటు వంటి
దోషంబునకు నేల తొడరు" (పుట 61)

సనిఖండితముగా చెప్పుటవలన నాతని సునిశిత బుద్ధి తెలియును.

సారంగధరుని కరపాద ఖండనమునకనుజ్ఞనిచ్చిన పిమ్మట రాజ మహేంద్రుడు పొందిన వేదన యింతింతకాదు. అతడు "అరిమాటకు రాము నడవులంబనిచి, జాలిఁబొరలిన దశరథుని పగిది" (పుట 61) నుండెనని మతిమంతుడు చేసిన వ్యాఖ్యానమెంతయు సమంజసముగా నున్నది. ఈ వ్యాఖ్యానము ద్వారా మతిమంతుడు సార్థకనామధేయుడయ్యెను.

పుత్రుడైన సుబుద్ధి సారంగధరునితో రాణివాసపు నాపదను ముందుగానే ఊహించి చెప్పగా, తండ్రియైన మతిమంతుడు రాజమహేంద్రునితో సారంగధరుడు నిర్దోషి అని, చిత్రాంగియే మాయలు పన్నియతనిని (సారంగధరుని) బలాత్కరించి యుండునని జ్యోతిష్యనిపుణ వక్కాణించెను. సుబుద్ధి తండ్రిని మించిన కొడుకుకాగా, మతిమంతుడు కొడుకును మించిన తండ్రి అయ్యెను.

మతిమంతుడు, సుబుద్ధి అతి ప్రజ్ఞాశాలురని, ధీశాలురని వారి పలుకులు విశదము చేయును. ఆకాశవాణి చెప్పిన మాటలను తలవరులు రాజమహేంద్రునికి తెలుపగా నతడు (రాజు) మిక్కిలి బాధపడి చిత్రాంగిని నూతిలోన త్రోయించెను. సారంగధరుని కొఱకు విలపించుచున్న రాజును -

''పాయక చేసిన పనికి రోదనము
సేయుట గతజల సేతుబంధనము
నీకు లోకములోన నింద రావలసి
చేకొనవైతివి చెప్పినబుద్ధి
పరమేశువరమునఁ బడసినయట్టి
పరమ పుణ్యుండగు భక్తవత్సలుడు
ధరణీశ సారంగధరుఁ డేల హానిఁ
బొరయు శుభంబులు పొందు నయ్యనఘు'' (పుట 90)

యని మతిమంతుడూరడించెను.

ఇతడు ప్రభుభక్తి పరాయణుడు, పరేంగితజ్ఞాని, దీర్ఘదర్శి, సక్రమ సమగ్రాలోచనాపరుడు. సుబుద్ధియను సుపుత్రునిగన్న సుకృతి.

7. నీతిజ్ఞుడు :

రాజమహేంద్రుని మంత్రులలో నీతిజ్ఞుడు ద్వితీయస్థానము నలంకరించినవాడు. నీతిజ్ఞుడనగా నీతి నెరిగినవాడు. అతడు సార్థకనామధేయుడు.

మతిమంతుడను మంత్రి రాజమహేంద్రునితో నాగేంద్ర భూషణుని వరమున బుట్టిన సారంగధరుడు నిర్దోషియని, నిజముగా చిత్రాంగియే సారంగధరుని మోహించగా, నతడు తిరస్కరించియుండునని, యామెయే ''దోషి''

యనిచెప్పగా. నీతిజ్ఞుడు రాజుతో మతిమంతుడు చెప్పిన మాటలు వాస్తవమని పలికెను. ఈ సందర్భమున నతడు రాజుతో -

"అలఘు మత్తేభ కర్ణాగ్రంబు కంటెఁ
జలదళ పల్లవాంచలములకంటెఁ
బొడవు సౌధధ్వజ స్ఫురణల కంటెఁ
గడుఁ జంచలము కలకంఠుల మనసు" పుట (62)

అని తెల్పగా బలికెను. సారంగధర చిత్రాంగుల కడకు బుద్ధిమంతులను పంపి జరిగిన విషయమును విచారింపుడని సూచించెను.

దిక్కుతోచని స్థితిలోనున్న రాజును నీతిజ్ఞుని మాటలు కదలించినవి. దానిమీదట రాజమహేంద్రుడు తన సన్నిహితులైన బంధువులను సారంగధర చిత్రాంగుల కడకు పంపు విచారణను చేయించుటకు సిద్ధపడెను.

రసము

'రశ్యతే ఆస్వాద్యత ఇతిరసః – రస ఆస్వాదనే. ఆస్వాదింపబడినది రస"మని రస శబ్దమునకర్థము. 11

'రస్యంతే ఆస్వాద్యంతే సామాజికైః" . రసము సామాజికులచే ఆస్వాదింపబడును.

పాఠకుడు కావ్యమును చదువుచున్నప్పుడందలి వర్ణనల మూలమున నాయికానాయకుల సుఖదుఃఖములను తనవిగా భావించి, వారితో తాదాత్మ్యము చెందును. ఆ తాదాత్మ్యమొక అనుభూతి. అదియే రసానుభూతి. అది ఆనంద రూపకము. నాటకమున రసము పాత్రల యభినయాదులచే నాట్యయమానము చేయబడుచుండగా, శ్రవ్యకావ్యమున నది వర్ణనలచే ప్రత్యక్షము చేయబడుచున్నది. • వర్ణనాచమత్కారములచే వైశద్యములచే ప్రౌఢపరీపాకములచే నుద్యానములుకాని.

కాంతులువాని, చంద్ర చందనాదులుగాని సమ్యక్ అర్పితములగును. సంధాన నాటకయందున సామాజికులు వాని ప్రత్యక్షానుభూతినందికొందు' నాట్యవేదము పేర్కొనుచున్నది. *12*

కావ్యగత సర్వ వర్ణనలు రస సన్నివిష్టములు. వర్ణనలు సహృదయహృదయమునకు సహకారులు. పాఠకుడు కావ్యపఠనములో నిమగ్నుడగును. ఇది తన్మయము, ఏక ఘనమగు చిత్రవృత్తి. అట్టిస్థితిలో పాఠకునికి, పాత్రలతో తాదాత్మ్యము సిద్ధించును. దీనికి పాఠకుని యొక్క ఘనమగు చిత్తవృత్తి కారణము. 'నిరంతర ఘనమయిన యిట్టి చిత్తవృత్తి రూపముగానే నిష్పన్నమగు స్వసంవేదన విశ్రాంతి కలుగును. ఇట్టి స్వసంవిద్విశ్రాంతినే రసనము అనును" అని యందుమని నాట్యవేద" మభిప్రాయపడుచున్నది. *13* రసనమను వ్యాపారముచే రసము సంగ్రహీతమైనది.

"విభావానుభావ వ్యభిచారి సంయోగాద్రస నిష్పత్తిః" అని భరతుడు నాట్యశాస్త్రములో నిర్వచించెను. విభావాదుల సంయోగము వలన రసముత్పన్నమగునని భరతుడభిప్రాయపడెను. రసమనునది యనిర్వచనీయమైన యానందానుభవము. నవరసము లనెడి వ్యవహారము లోకమున ప్రసిద్ధముగా నున్నది. శాస్త్రకారులలో ననేకుల సిద్ధాంతమిదియే, నవరసములుగా రూఢికెక్కిన వానిలో 'శాంతము' తప్ప తక్కిన యెనిమిదింటి నతడంగీకరించెను. దశరూపక కర్త ధనంజయుడు కూడ భరతుని మతమునే సమర్థించెను.

శృంగార, హాస్య, కరుణ, రౌద్రాద్భుత, భయానక, వీర, బీభత్స శాంతములు నవరసములుగా లోకమున ప్రసిద్ధి చెందినవి.

నవరసములలో శృంగార, హాస్య, కరుణ శాంతములు, కోమలములు, వీర, రౌద్ర, భయానక, భీభత్సములుద్ధతములు, అద్భుతముభయ గుణాత్మకము. కోమల రసములందే హృదయ మార్దవము శీఘ్రముగా జరుగును. ఉద్ధతరసము హృదయమున ఉద్వేగమును, ప్రజ్వలనమును కలిగించును. చరమదశలో నన్ని రసములు నానంద పర్యవసానములేయైనను రససిద్ధికి హృదయ ద్రవీకరణమే ప్రధానము. కనుక కోమల రసములలో రసోదయము శీఘ్రముగా జరుగును. అందువలననే నాభిప్రాయమున శృంగారమే శ్రేష్ఠము.

కావ్యములో రసనిర్ణయమెన్నుకొనిన కథావస్తువుపై, పోషింపబడిన పాత్రల స్వభావానుగుణ్యముపై, వర్ణనలపై నాధారపడి యుండును. కావ్యము వీరరసప్రధానమైనచో దాని కనుగుణమైన యుద్ధము, నిబాహము మొదలగు నుద్వేగపూరితములైన వర్ణనము లుండును. వీరాద్భుతము లకు వరుసగా నుత్సాహ విస్మయములు స్థాయి భావములు. శృంగార రసమునకు శృంగారోచితములైన వసంతఋతు, వన, జలకేళి వర్ణనాదులు బొదసూప్ప మండును. అనగా అలంకారాదులైన నాయికా నాయకులు కుదిరవద విధానము లైన ఆరామ విహారాదులు తోడ్పడి రస పుష్టిని కలిగించును. తరువాత అనుభావ సాత్త్విక, సంచారి భావములు రససిద్ధిని కలుగజేయును.

సామాన్యముగా కావ్యములో వర్ణింపబడిన పాత్రల మనోగతాభి ప్రాయములకు తగిన చేష్టలు కూడ వర్ణింపబడుచుండును. ఆ చేష్టల పర్యవసా నము కూడ నొక విధముగా రస నిర్ణయమునకు తోడ్పడును. ప్రత్యేకముగా తీసి కొన్న కథాంశముపైననే రసనిర్ణయము చేయుట పరిపాటి. వర్ణనాదులు కూడ ప్రధాన రసమునకు పరిపోషకములుగనే యుండును. మిగిలిన రసములంగ ములుగా నుండవచ్చును.

రసమనునది సాధారణముగా కావ్యములందేక నాయకాశ్రయమై యుండును. గౌరన కృతమగు నవనాథ చరిత్రమందు రాజయోగ, మార్గమున, సిద్ధిపొందిన తొమ్మిదిమంది సిద్ధుల కథలు, మహిమలు విస్తారముగా వర్ణింపబడి నవి. కావున నీగ్రంథమున కేవలమొకే రసమును వర్ణించుటకు వలనుపడదు. ఇందు ప్రధానేతి వృత్తము మీననాథుని చరిత్రయే. నాథ సంప్రదాయమునకు మూలపురుషుడైన యా యోగి పుంగవునితో బాటు చౌరంగి గోరక్షనాథాదుల చరిత్రలుగూడ వర్ణింపబడినవి. వీరందరును మీననాథుని యనుగ్రహముచే ప్రభావితులై సిద్ధత్వమును బడసి, యతనికి శిష్యులైరి.

నవనాథ చరిత్రలోని కొన్ని సంఘటనలు మనకద్భుతమును, విస్మయ మును కలిగించును. మత్స్యేంద్రనాథుని పరకాయ ప్రవేశము, కుండిజాంగుడై న సారంగధరునికి మీననాథుడు చేసిన యౌగికచికిత్స, మీననాథుడు చెంచునాతు చెప్పిన వింతమాటలను పరీక్షించుట, సిద్ధనాగార్జునుడు శ్రీశైలమును బంగారు

మయముచేయ సంకల్పించినప్పుడు విష్ణువు సుదర్శన చక్రముచే నతని కంఠము నుత్తరించుట, వ్యాళిసిద్ధుడు ప్రదర్శించిన కాయసిద్ధి, గోరక్షుడు సౌరాష్ట్ర దేశాధిపతి కొడుకపై 'బాలికాకర్షణ' విద్యను ప్రదర్శించుట మున్నగునవి పాఠకులకు విస్మయము కలిగించును. విస్మయమద్భుతరసమునకు స్థాయి భావము.

నవరససాహిత్యలక్షణ చక్రవర్తియని ప్రసిద్ధిగాంచిన గౌరన నవనాథ చరిత్రయందు సందర్భానుసారముగా చేసిన రసపోషణను గురించిన చర్చ యిట స్థూలముగా చేయబడినది.

నవనాథ చరిత్రయందంగిరసము శాంతము, శృంగార, భయానక, బీభత్సాద్భుత, కరుణ, హాస్యాదులంగరసములు.

శాంత రసము మోక్షప్రధానము. ధర్మార్థకామ మోక్షములలో ధర్మార్థ కామములు ప్రవృత్తి ధర్మరూపములు. మోక్షము నివృత్తి ధర్మరూపము. అందుచే నివృత్తి ధర్మరూప ఫలప్రదమైన శాంతము ప్రధానము. ఇట్టి శాంత రసము మహాభారతమునందును ప్రధానస్థానము నాక్రమించుచున్నది. ఈ గ్రంథమునందును శాంతరసము భారతమునందు వలెనే ప్రధానస్థానమాక్రమించు చున్నది. ఈ కావ్యమునకు మీననాథుడు (మత్స్యేంద్రనాథుడు) కథానాయకుడు. హరవీర్యము వలన మెంటిమీనమునకు జన్మించినవాడు. ఇతడు శివుని యానతి ప్రకారము మహితయోగాభ్యాసమొనరించుచు, నవనాథులలో నపారమహిమాన్వితుడై, సిద్ధగురువుగా ప్రసిద్ధిపొందుటవలన శాంతరసమున కవలంబమగుచున్నది. శివుడు శాంతమునకు శుభమునకు ప్రతీక. శివుని వలన పుట్టిన యీ మీననాథుడు కూడ నంతే.

1. శృంగారాభాసము :-

సారంగధరుని పినతల్లియగు చిత్రాంగి యితనిపై వలపుగొనుట తగనిది. అందుకే యామెపట్ల శృంగారమాభాసము పాలైనది. ఇచ్చట ననౌచిత్యము ప్రవర్తిల్లినది. లోకమర్యాద నతిక్రమించి వర్తించుట యనౌచిత్యము. శృంగార రసాభాసము మూడు విధములు.

"ఏకత్రైవానురాగ శ్చేత్ తిర్యక్ మ్లేచ్ఛ గతోపివా
యోషితోబహు సక్తిశ్చేత్ రసాభాస స్త్రిధామతః" 14

1. స్త్రీ పురుషులలో నొక్కరికి మాత్రమే యనురాగముండుట.

2. తిర్యగ్జంతువుల పరస్పరానురాగము.

3. మ్లేచ్ఛాదులగు ననాగరిక జాతులలోని స్త్రీ పురుషుల పరస్పరానురాగము. (తిర్యగ్జంతువుల యనురాగమే రసాభాసమని చెప్పబడినచో నిక నదీ పర్వతములు జడములు వాని యనురాగమును రసాభాసమే యగును.)

(నవనాథ చరిత్రయందలి) చిత్రాంగి సారంగధరుల శృంగారము నందలి రతిభావ మొక్క చిత్రాంగిలోనే యున్నది. కావున "ఏకత్రైవానురాగశ్చేత్" అనుమాటప్రకారమిది రసాభాసము (రసాభాసమనగా రసమువలె భాసించి యానందము నొసగునదియని యర్థము.) ప్రేమించిన వ్యక్తి సమ్మతింపక తానే పెనఁగులాడు చున్నట్లు స్ఫురించుట రసాభాసము.

చిత్రాంగి సారంగధరుల వృత్తాంతమున రతియుభయనిష్ఠము కాక పోవుటచే నచట శృంగారము రసాభాసమే యగును. చిత్రాంగి గత రతిస్థాయిక శృంగారమును తిరస్కరించి సారంగధరుడు తప్పించుకొని బయటపడెను. అంత చిత్రాంగి గత శృంగారమోడిపోయి శృంగారాభాసమైనది. మఱియు నీవృత్తాంతమున సారంగధరుడు ధర్మ నిరతుడు కాన నితని ధర్మ నిరతి యాభాసము కాలేదు. ధర్మానుగుణ వైరాగ్యమే యితనికి దక్కినది. ఇతడు పరమేశ్వరాంశ సంభూతుడు. అతని స్వరూపమే యితని వైరాగ్యదశ కాలంబనమై యంతమున శాంత రసమును స్థిరీకృత మొనరించుచున్నది.

ఈ గ్రంథమున కథానుకూలముగా శాంతమంగరసముగా, నంతర్వాహినిగా శృంగార, భయానక, బీభత్సాద్భుత, కరుణహాస్యాదులంగరసములుగా నున్నను నంతమున శాంతమే కనబడుచున్నది.

కవి చిత్రాంగిని "భూకాంతుని భోగసతి, పుష్పసాయకు సామ్రాజ్య లక్ష్మి, చిత్తవిభ్రమ కళాశృంగారసీమ" (పుట 39)గా చిత్రించి యామె చిత్త వృత్తిని సూచన ప్రాయముగా తెలియజేసెను. అట్టి చిత్రాంగి పుత్రప్రాయుడైన సారంగధరుని కన్నులారంగ జెప్పలల్లార్పక చూచెను.

చిత్రాంగి సారంగధరునితో

"నీరూపు రేఖలు నీ జాణతనము
నీరాజసంబును నిచ్చలుఁ దొగడ
వీనుల విందుగా విని విని వేడ్కఁ
గానఁగా వేచుక గంటి నిన్నిపుడు
తలఁపులు తలఁపూడే దైవంబు దెచ్చె
గలిగె గన్నుల విందుగా జూడ నిన్ను
నేపనికైన మా కింకనీవు గలుగ
చూపాలునెడ భయంబులు వొందనేల
మెచ్చవన్నెలు మాని మేడలోపలికి
వచ్చి యొకించుక పడి విశ్రమించ
విచ్చేయు" మనెను. (పుట 44)

సారంగధరుడు బయటికి వచ్చుచుండగా చిత్రాంగి—

మానంబు పెట్టి మఱచి చిత్రాంగి
వానికి నడ్డమై వాకిట నిలిచి
కందర్పునకు నన్నుఁ గట్టొప్పగించి
యెందు పోఁదలఁచెద వింక నీవనుచు
గుణవంతు చిత్రాంగి కొడుకుఁ బోనీక

....
....
... ... భావజాకార
నిన్నులకెన్నటి కిసుకడుఁ బాయఁ
జెన్నారఁగోరి చూచిన సుఖం బయ్యె
జక్కనినీవ రాజసము బిసాళించు
చక్కని నాగుబ్బ చన్నుల మొనలు
దాకొని నీయుర స్థలమున నొత్తి
తాకొన సౌఖ్యంబు దొరకదని" (పుట 46-47)

చెప్పి అతని నాపజూచెను. కాని సారంగధరుడామెతో

''పినతల్లివని నిన్నుఁ బెద్దయు నమ్మి
చనుదేర నిట్టి మోసము చాలఁగలిగెఁ
దలపోయ పినఁజెప్పఁదగునె యీపలుకు
నిలువక వాక్రువ్వ నెట్లాడె నోరు
ఎలనాగ యెదిరియె త్తెఱుఁగక పట్టి
వలవంతఁ బొరలెదు పాపి వోవిడిచి
తల్లియే దైవంబు దలపోయ ననుచు
నుల్లమారఁగఁ జెప్పుచుందురు బుధులు
కలలోనఁ బరకాంతఁ గదియుట నాకు
చెలియలి గామించి చేపట్టుకొనుట

... ...
కులశీలములుమదిగోరి రత్నాంగి
కలవడజన్మించినట్టి నా కేల
మదికింపుగాని దుర్మార్గ వర్తనము
వదలు మీతల్పు భూవల్లభు నాన
పదివేలు నేల నాభావ సంశుద్ధి
మదనాంతకుఁడు దక్క మనుజు లెర్గుదురె" అనెను (పుటలు 47-48)

అంత చిత్రాంగి లజ్జావిహీనయై సారంగధరునితో

''దైవంబుగాను నీతల్లినిగాను
భావింప నృపభోగ భామినిగాని
భావజు గులికారిఁ బాటిన పిదప
వావులేటికి ధర్మవర్తనంబేల
రతిరాజునాన నా రాచిలుక తోడు
చతురత నీతోడి సరససంభోగ
లీలఁదేలక వదలిచనిపోలేను
వాలాయమికఁ నని వాకిలి మూయఁ'' (పుట 48) బోయెను

సారంగధరుడామెతో—

"పరగ మాతంగ్రి చేపట్టిన యప్పుడె
తరళాయతాక్షి నాతల్లి వినీవు
ఎలనాగ రత్నాంగి యేమి నీవేమి'' (పుట 48)

అని సవినయముగా చెప్పగా కామశాస్త్ర ప్రవీణురాలైన చిత్రాంగి యతనితో

"ఎక్కడి పాపంబు లెక్కడివాడు
రెక్కడి కొడుకులు ఎక్కడి తల్లి
యిల వారకామిను లెవ్వరియాంద్రు
వలచిపట్టిన దాని వదలక నడుపు
వలచుట కష్టమా వలవదే రంభ
నలకూబరుననుసు నలమహీపతికి
... ...
వలవ(దె గౌతమ వనిత కింద్రు'' డని (పుట 49)

దృష్టాంతములను జూపి వాదించెను.

సారంగధరుడడుగడుగున నామెను తల్లీ! యని సంబోధించెను.

అతడామెతో—

"ఈ వెడమాటలు ఇవియేలతల్లి
క్రమమున జగములు గల్పింప(బ్రోవ
సమయింప గర్తలై సన్నుతి (గన్న)
... ...
దేవుగాకటు వలె దేవనన్యులకు
రమణినీ వెన్నిన రంభయు రతియు
దమయంతి యనుబట్టి ... ...,
... ... భావజు కేళి
కలిచిరే యపకీర్తి(గలగవు లేచి
తొల(గవు దురితంబు త్రోవడుమున్న
కల(గవు ... ...

మెలఁగవు నామాట మెయికొని బుద్ధిఁ
జెలఁగవు ముద్దుఁబంటు చేతికి నేల
వాయిపో బొమ్మ''నను (పుట 50)

ఇట్లు చిత్రాంగి మనస్తత్త్వమును, నామెచేష్టా విధానములు నొకప్రక్క, సారంగ ధరుని మనస్తత్త్వమును, నాతని చేష్టాస్వభావములను మరియొక ప్రక్క కన్నులకు గట్టినట్లు కవి చిత్రించి చూపినాడు. చిత్రాంగి సారంగధరుల సంవాదములలో నభిప్రాయములకు గల సంఘర్షణము చిత్రింపబడినది. ఈ సంఘర్షణ ఫలితముగ చిత్రాంగి మనోరథము విఫలమైనట్లు తెలియుచున్నది. అదియే శృంగారాభాసము. (చిత్రాంగి సారంగధరునకు తల్లివంటిది. వివాహిత, అట్టియామె వచ్చి సారంగ ధరుని పిలుచుట జుగుప్సా హేతువేయగును కాని శృంగార రసస్ఫోరకము కానేరదు. కాన ఈఘట్టములన్నియు శృంగార రసాభాసములే)

2. హాస్యము :-

''హాస్యమునకు వికృతవేషధారులగు విదూషకాదులు ఆలంబనము. దేశకాల పాత్రాది విరుద్ధములైన కేశ, వస్త్రధారణ విచిత్ర వాక్యనటన భూషణాదులు ఉద్దీపనములు. నాసి కౌష్ఠకపోలస్పందన దృష్టి వ్యాకోచాకుంచన స్వేదాస్య రాగ పార్శ్వగ్రహణాదులు అనుభావములు. నిద్రాతంద్రావహిత్థత, పాలస్యాదులు వ్యభిచారులు. ఓష్ఠనాసాకపోల స్పందన దృష్టి వ్యాకోచ స్వేదాలస్య రాగ పార్శ్వగ్రహాదులచే అభినయింపదగు''నని చర్లగణపతి శాస్త్రిగారు పేర్కొనిరి.[15]

ఈ కావ్యములో వంచక పురోహితుని వికృతాకార వర్ణన గలదు. ఆంధ్ర కావ్యములలో హాస్యరస పోషణము చాల తక్కువ. గౌరన తన గ్రంథములో నీయవకాశమును వినియోగించుకొని యున్నాడు. వంచక పురోహితుని కథలో గౌరన చక్కని హాస్యమును పోషించినాడు. వికృత రూపదర్శనమునను వికృత వచశ్శ్రవణము వలనను, వికృతపు చేష్టల మూలమునను హాస్యము జనించును. గౌరన వంచక పురోహితుని కథలో నీమూడింటిని సమ్మిశ్ర

పొసగించి హాస్యమును పోషించినాడు. ముఖ్యముగా వంచక పురో
యాచారవిహారములు, పురోహితు పంచాంగ బ్రాహ్మణుని చర్యలు, సం
కలిగినప్పుడు వంచకపురోహితుడు 'గోవిందగంతులు' వేయుట మున్న
హాస్యరసపోషకములుగా నున్నవి.

1. "పొడవైన పెనుబొల్లి బొట్టును మొదలఁ
దెగసి రాలుచునున్న పెడతల నరల
దులచినసికయు సందులఁబాఁకు పట్టి
బలుపు గప్పిన గొగ్గిపండ్లును బిట్టు
పడికి కంపెసఁగెడి బడబాకినోరు
దెగసు చెవులుఁ గుఱు పీఁచు గడ్డమును
బరుసు మీసముఁ జెక్కుపైఁ బులిపిరియు
సులుకబొడ్డును మేననాదవిన దద్దుఁ
బిల్లికన్నులు బల్ల పెరిఁగినకడుపు
గిల్లచూపులుఁ జాల గిరకొన్న బొచ్చు
బొలిబొట్టు గూనివీపును బుఱ్ఱముక్కుఁ
గలుకను మెడమీఁది కంతియు నీచ
పోయిన పిఱ్ఱుదును"... ... ... (పుట 149)

ఇవి వంచక పురోహితుని యాచారము. ఇది యధమ ప్రకృతికి చెంఁ

వంచక పురోహితుని వేషము :-

"బుస్తుదోవతియు
దాయ జంక నిడిన దప్పసంబెలయుఁ
గోలయుఁ గుఱుమెట్లు గొడుగును మూటికి
పేలికెయును ముళ్లువిట్టిన జంధ్య
ములును బంచాంగంబు ముష్టియుఁ జిల్లి
బొలసిన కరతిత్తియును నలవడఁగ" (పుట 149-150)

అనుభావములలో స్వేదమొకటి. వంచకపురోహితుడు
హేయమై దుర్గంధ మెసగగఁజెమట
పడియంగఁ గుసుకుచు వచ్చె"... ... ... (పుట 150)

2. శిష్యులెదురుగా వచ్చి మందసము "మనకులోబడిమి" నని చెప్పగా వంచక పురోహితుడు తన శిష్యులను మెచ్చుకొని, కౌగిలించుకొని సంతోషముతో గోవింద గంతులు వేయసాగెను. ఆ సందర్భములో వంచక పురోహితుని నృత్యమును కవి యిట్లు వర్ణించెను.

"సాము చేయుచు మల్లసరచుచు గోల
వేమారు విసరదు విస్తూప మెసఁగఁ
బనసలు చెప్పుచు బ్రమసి పొఱుచును
గునియుచుఁ జప్పట్లు గొట్టి యాడుచును
వెగ్గలంబుగ నోరు విప్పి నవ్వుచును
వగ్గు కోఁతికి సివము వచ్చిన రీతి
కనుఁగొని హాస్యంబు గా వికారంబు
లొనరించి మఱియు శిష్యులనెల్లఁ జూచి
మా వేడుకింతట మానదు మీకు
గోవిందగంతులు కొన్ని వేసెదము
అనుచు ధోవతి మొలనంట బిగించి
....
....
సూత్రపుమల్లనికి జోస్యుల ధర్మనికిని
గూడ ముప్పది రెండు గోవిందగంతు
లీడేర నేసితి నింకోప ననుచుఁ' (పుటలు 150-151)

వంచకపురోహితుడు సాముచేయుచు మల్ల సరచుచు తనచేతి యందలి కోలను సంతోషముతో విసరదొడగెను. తనకు రానుమాని దక్కినటులే బ్రమసి యిటునటు పరుగులు తీయసాగెను. 'కునియుచు జప్పట్లు కొట్టి యాడ" సాగెను. వికారముగా నోరువిప్పి నవ్వెను. 'వగ్గుకోతికి సివము వచ్చినరీతి' వికారములు చేసెను. పిమ్మట తన శిష్యులను జూచి 'మీకు గోవింద గంతులు' కొన్ని వేసి చూపినకాని నావేడుక పూర్తికాదని చెప్పెను. ఇట్లనుచు నతడు తన ధోవతి మొలనంట బిగించి, మూటలటుపెట్టి గోవింద గంతులు వేయదొడగెను. అతడు గంతులు వేయుచుండగా "మడమలు పిఱుదున మాటిమాటికిని" తాకుచుండెను.

అప్పుడప్పుడు పొట్టకదలు చుండెను. ముఖము చెమర్చుచుండెను, ఊర్పులు సందడించు చుండెను. నెత్తిపిలక పిట్టపడుచుండెను, నరముల మెలియుచుండెను జంధ్యపు పోగులు తెగిపోవుచుండెను. "పల్లిపెద్దికి మూడు, పప్పుకూచికి నాలుగు ఖాస్కారుక్తైదు ..." ఇట్లోపలేసన్ని గోవింద గంతులు వేసెను.

3. పంచక పురోహితుడు రాకుమారితో చేసిన సంభాషణ శ్రోతలకు నవ్వు పుట్టించును.

"నీకు బ్రాహ్మల యాన నెయ్యియుఁ బప్పుఁ
గాకంబు రొట్టెలుఁ బంచదారయును
గండమండెఁగలును గారెలు నేత
పండినట్లును నాన వాలపాయసము
లడ్డువంబులును బెల్లంబు బూరెలును
ఇడ్డెనల్ కుడుములు నిదె తెచ్చి నాఁడఁ
గోమలి పొత్తులఁ గడుతను దమ్ము
... ...
... ...
జాతిగాఁ గొక్కోకశాస్త్ర మంతయును
విన్నాడ నందుల విధమునఁ గపయ
కన్న లతాంగినీ కోడినవాఁడ
వృద్ధని చూచితి వేని కామంబు
బుద్ధిఁ బోలింపంగ మొదకకు ఘనము
నామాతి నాభిటత్వము జాణతనము
నామాట నమ్మవే నాకార్య గనుగు
... ...
... ...
మలయజగంధి నామాటకు మాఱు
పలుకవు నకిల్లి పడియెనో చెప్పుము
దొరకెనా పెనుముద్దు దుకిగినో నోర
నెదయ దప్పులమాటలేల మూకనుము

వెలుపల ధోవతివేసి లోపలికిఁ
దలఁదూర్చి మోకాళ్లఁ దడవుచుఁ జొచ్చి
తలుపు దగ్గఱమూయ''   (పుట 154-155)

వంచక పురోహితుడు 'బ్రాహ్మలయానవెట్టి' యామెకు నెయ్యి, పప్పు పాకము, రొట్టెలు, పంచదార, గండమండెగలు, నూనెలతో కాక నేత వండిన గారెలు. నానవాలపాయసము, లడ్డువములు, బెల్లము బూరె, లిడ్డెనలు, కుడుములు తెచ్చితినని పలికెను. ''కోమలి! కొత్తుల కుడుతము ర''మ్మని యామెను మురిపించెను. శ్రాద్ధమను పేరు సమయమందు తానొక ''కడివెడు'' నెయ్యిత్రాగి యందరికి వెఱగు పుట్టించినట్లు తెలిపెను.

వంచక పురోహితుడు కొక్కోక శాస్త్రమును కూలంకషముగా విని నట్లు చెప్పెను. దానిలో చెప్పినరీతి రాకుమారితో రతికేళిసలుపని యెడల నామెకు ''ఓడినవాడ'' ననెను. తనను వృద్ధునిగా చూడదగదని కాముడు వృద్ధునికే యధికమని నుడివెను. ''నా విటత్వము జాణ తనము'' నమ్ముమని, తన భార్య నడిగిన యెడల తెలియునని నమ్మింప జూచెను. ''అభినవ మన్మథుండ''ని తన నందరును పొగడుదురని, తానంతటి చక్కనివాడనని చెప్పికొనెను. తన నేభామయైన పరీక్షించి చూచిన యెడల నిజము బయట పడునని, యెకసారి చవిచూచిన భామలు రెండవసారి మన్మథునికూడ ''కానుకు కొన''రని స్వోత్కర్షను వెల్లడించెను.

వంచక పురోహితుడు తన వాచాలత్వమును కొనసాగించుచు రాకుమారి తనమాటలకు మాఱుపలుకకుండుటను గుర్తుకు తెచ్చెను. ఆమెను ''నక్కిళ్లు పడియెనో, చెవుడు దొడరెనో, పెనుముద్ద దుఱిగికో నోర''నని ప్రశ్నించెను. అవన్నియు ''దవ్వుల మాటలని'' యవి తన కపసరమని చెప్పుచు ''వెలుపల ధోవతివేసి లోపలికి తలదూర్చి మోకాళ్ల దడవుచు'' మందసము లోనికి ప్రవేశించి తలుపు మూసికొనెను.

3. కరుణము :-

''ఇష్టనాశము. అనిష్ట ప్రాప్తివలన కలుగు శోకము స్థాయి భావముచేత పరిపుష్టమగునది కరుణ రసము. అటుపిమ్మట యుచ్ఛ్వాస నిశ్వాసములు,

రోదనము, స్తంభము ప్రలాపము మొదలైనవి దీని కనుభావములు. నిద్ర, అప స్మారము, దైన్యము, వ్యాధి, మరణము, ఆలస్యము, సంభ్రమము, విషాదము జడత్వము, ఉన్మాదము, చింత మొదలైనవి దీనికి వ్యభిచారి భావములు"— (దశరూ. 4-81, 82)

1. రత్నాంగి తన తనయుడైన సారంగధరునకు పట్టిన దుర్గతిని తలచి మిక్కిలి శోకించెను. సారంగధరుడామెకు లేక లేక కలిగిన ముద్దు కసంతానము. అతనిని రాజాజ్ఞమేరకు వధ్యస్థానమునకు కొనిపోయి తలవరులు చంపబోవు సందర్భమున రత్నాంగికి దుఃఖము పెల్లుబికి వచ్చెను. ఆమె రోదనము విని పఠితల హృదయము కరుణతో నార్ద్రమైపోవును. ఆమె శోకమునకు ప్రేక్షకులు కూడ భాగస్వాములగుదురు.

తనయునకు పట్టిన దురవస్థను గాంచి రత్నాంగి
"దంటినోములు నోచి తగ గొడ్డువీఁగి
కడపటనీయట్టి కల్యాణకేలుఁ
గొడుకుగాఁ గని ప్రాప్తి గుడువలేనైతిఁ
జన్నిచ్చి యింతగా సవరించి పిదప
నిన్నుఁ జిత్రాంగికై నేఁడు గొంపోయి
యొఱుక మాలిన వసుధేశుని జారి
గొఱియఁగా నొప్పించి కోయింపవలసెఁ
బసిబిడ్డనాఁడు నీ పాదపద్మముల
నెసగు వ్రాతలఁ జూచి యెఱిఁగినవారు
ఎన్నిక మీఱ ననేకకాలంబు
సన్నొంద మను నని చెప్పిరి గాని
నడుమేయి కరచరణంబుల కోత
పడె వచ్చునని యేరుఁ బలుకరు తనయ" (పుట 71)

యని విలపించెను. సారంగధరుడు తలవరులచే వధింపబడనుండుట యిష్ట నాశము, సనిష్ట ప్రాప్తివలన కలుగు శోకము, ఆమె దీనిని తలచుకొని మిక్కిలి రోదించినది, ప్రలాపించినది. ఇవి కరుణరసమున కనుభావములు. దైన్యము,

విషాదము, చింత. రత్నాంగి ప్రలాపమును రోదనమును విని పతితలకిట్టి భావము కలుగును.

2. రత్నాంగి రాజమహేంద్రులు సారంగధరుని కానక యతనికై యడవిలో వెదకుచు చేసిన విలాపము కఠిన శిలలను కూడ కరగించును. ఈ వర్ణనము నందు కరుణ రసము వెల్లివిరియు చున్నది. ఇది భారతములో దమయంతి నలునన్వేషించు ఘట్టమును తలపింపజేయును. *16*

రత్నాంగి రాజమహేంద్రు లిరువురు భూమిపై బడి మూర్ఛనొంది, కొంతసేపటికి తేరుకొని యాయరణ్యములోని చరాచరములను నుద్దేశించి తమ కుమారుని జాడ తెలుపుడని వేడిరి. తమ కుమారుని ఖండిత కరపాదములు కనిపించినప్పుడు వానిని తమ యురములకు హత్తుకొని చేసిన విలాపమున కరుణ రసము పరాకాష్ఠనందినది.

"ఆమహీశుఁడును రత్నాంగిదేవియును
భూమిపైఁబడి మూర్ఛఁబొంది యొక్కింత
తడవుకుఁదెలిసి సుందరియును దాను
నడుగులు తడఁబడ నశ్రులు రాల
నాపొంత పొదరిండ్ల నచ్చటితరుల
నేపార గిరులను నెలమిఁ గొలఁకులఁ
బొదల వెలుంగెత్తి పుత్త్రునిఁ జీరి
వెదకుచు నోలతాబృందంబులార!
కరులార! గిరులార! ఖగపంక్తులార!
తరులార! హరులార! తాపసులార!
కానరే మాపుత్త్రుఁ గమలాప్తతేజుఁ
గానరే మాపట్టిఁ గాంతామనోజుఁ
గానరే మాసుతుఁ గల్మషదూరుఁ
గానరే మాసూనుఁ గనకాంద్రి ధీరు
నవియని విభ్రాంతులై నోళ్ల నొవ్వఁ
దనువులు చెమరింపఁ దనరు వారలకు

....
....

ఘనపుణ్యుఁ డెవ్వఁడు గైకొని చనెనొ
తనయ నిన్నెటువలెఁ దడయక మఱతు
నీచొప్పు నీరూపు నీ విలాసంబు
నీ యొప్పు నీచొప్పు నీరాజసంబు
నీమునెయ్యంబును నీ వినయంబు
నీదు చారిత్రంబు నెటువలె మఱతు
నను రత్నాంగి బిట్టడల భూవిభుఁడు
వినువారి కేడ్పురా విలపింపఁ దొడఁగె (పుట 91-93)

3. రాజాజ్ఞమేరకు కాలుసేతులు నరకుటకై తలవరులు సారంగ ధరునడవికర్థ రాత్రివేళ కొనిపోవునప్పుడు రత్నాంగి విలపించిన విధము హృదయ విదారకముగ నున్నది.

'ఆ వార్త వినియుల్లపగల రత్నాంగి
చాపుతో నరిఁజేయఁ జనుమూర్ఛనొంది
ధరణిపైఁబడికొంత తడవుకుఁ దెలిసి
పరిచారకులు దాను భయమున లేచి
యడుగులు దొట్రిల్ల సందియల్ ప్రోయ
పుడివిడి ప్రమ్ముడి మూపుపైఁ జాఱఁ
బగడంపువాతెర పద నింక లీల
డిగి.దప్పి పాపట చీకాకుపడఁగ
ఘనకుచంబుల మీద గపునగపేమునఁ
బెనఁగొని ముత్యాల పేరులుమాల
నీలాలకంబులు నెరిఁదప్పి చెదర
వాలుగన్నుల నీరు వరదలై పాఱ
నేలపఁయ్యెద చేర నెమ్మేను దిగె
సోలుచు నసియాడ సొంపులుజాఱ
పటనంబు నెమరింప'' నేడ్చెను. (పుట 69)

4. భయానకము :-

"ఏదేని ప్రాణి భయంకర స్వరము విన్నప్పుడు లేదా శరీరాదులను చూచినప్పుడుత్పన్నమగు భయము స్థాయి భావము, దాని పరిపోషణమే భయానక రసము. శరీరమంతటు కంపనము, స్వేదము గ్రమ్ముట, ముఖము వాడిపోవుట, రంగు మారుట మొదలైనవి దీనికనుభావములు. దైన్యము, భీతి, కింకర్తవ్య విమూఢత్వము, త్రాసము మొదలైన వ్యభిచారి భావములు దానికి సహోదరులు" (దశరూ 4 79-80)

తలవరులు రాజాజ్ఞను పాలించుటకై సారంగధరుని నడురేయి నగర బాహ్య ప్రదేశమునకు కొనివచ్చినప్పుడా ప్రదేశము కటుభయంకరముగా నుండి నట్లు కవివర్ణించెను. ఇది భయానక రసము నుద్భవింపజేయును.

"తఱచుగా శవముల తఱచుఁ జెండాడి
తొఱఁగు రేచులును కందుగ గుంపుగూడి
యఱచు నక్కలు నిట్టునట్టుగ బిట్టు
పఱచుతో దేళ్లను బటుకులాగ్రములఁ
గఱచుదుప్పులవేగఁ గఱచి బొందుగలు
విఱిచి నెత్తురుద్రావు పేగులగములు
మెఱుఁగుఁగోఱలుదోఁప మెడనెత్తి నోళ్ల
దెఱచి పైనుఱికిన దిశదప్పఁదాట
పఱచి పల్లడిగొను మన్నుబోతులను
గఱచి గర్జించెడి కడిదిబెబ్బులులు
వాఁగువంతల నూరి పఱలు నీరంబు
కేఁగునేఁదులఁ బట్ట నెడనెడ వెదకి
మూఁగుదుప్పులఁ బట్ట మూర్కొనలేక
తూగుకాకులమెడ తునుము నొంకొండ
మూఁగునులూక సమూహభారమున
వీఁగుబంధుర వటవృక్ష శాఖలను
చూఁగునుయ్యలఁబట్టి తూఁగుటుయ్యాల
లూఁగునెలుంగుల నోర్చుమృగములు
జఱుకులు గొనిపాఱిచీలు చిమ్మటలు" (పుట73- 74)

ఈ వర్ణనలో కుంద్రేళ్లను వెంటాడి చీల్చిచెండాడెడి రేచుకుక్కలు, ...ంపులు గుంపులుగా కూడి యరుచుచున్న నక్కలును, అటునిటు పరుగిడుచున్న ...దేళ్లను, దర్భల కొనలను మేయుచున్న దుప్పులను బట్టి కంఠము విరచినెత్తురు ...ాగుచున్న పేగులగములు, మెడపైకెత్తి కోరల యొక్క కాంతులు వ్యాపించగా ...శ్లు తెరచుకొని దారితోచక దుముకుచు పరుగెత్తుచున్న దున్నపోతులును, ...ఘ్రించుచున్న పెద్దపులులును, వాగులనుండి ప్రవహించెడి నీరుత్రాగుటకై ...యెటి మూలల పందులును, అపందులను పట్టుకొనుటకై పొంచియున్న దుప్పు...ను, కాకుల మెకలను తునుముటకై చేరిన గుడ్లగూబల సమూహములచే ...ండిన చెట్ల కొమ్మలును, ఆ చెట్ల కొమ్మలను పట్టుకొని తూగుటుయ్యాలవనె ...గుచున్న యెలుగుబంట్లను, వానికి భయపడి పరుగులు తీయుచున్న జింకలును, ...తచెంది భయముతో నణుచున్న యీల పురుగులను - నీరీతిగా నాయరణ్య...ంతయును చాల భయంకరముగా నుండెను. ఇట్లు భయంకరముగా నున్న ...డవిలోనికి తలవరులు సారంగధరుని కొనివచ్చిరి. ఆ క్రూరమృగాదుల యుకర్కశ ధ్వనులు సారంగధరునికే కాక తలవరులకు కూడ భయమును ...గించు చుండెను.

బీభత్సము :-

'జుగుప్స' యనుస్థాయి భావము వలన నుత్పన్నమగు రసము బీభత్స ...సము. ఇది మూడు విధములు - క్రిమికీటకాదులు, దుర్గంధము మొదలగు ...వముల వలన నుత్పన్నమగునది 'ఉద్వేగి బీభత్స' మగును. నెత్తురు, ...గులు, నెసుకలు, మద్యమాంసము మొదలగు విభావములచేత నుత్పన్నమగు ... 'క్షోభణ బీభత్స' మగును. జఘన, స్తనాద్యవయవముల యెడల వైరాగ్యము ...న నుత్పన్నమగు నసహ్యత 'శుద్ధ బీభత్స' మగును. ఇది ముక్కు, ...ఖమును సంకోచపరచుకొనుట మొదలగు ననుభావములచే కూడియుండును. ...లో నావేగము, వ్యాధి, శంక మొదలైన వ్యభిచారి భావములుండును. ...శ రూ. 4-73)

ఈ వివరణయందలి ఉద్వేగి, క్షోభణ బీభత్సములో క్రింది వర్ణనలో ...న్నవి.

ఇది తలవరులచే కరపాద ఖండనము చేయబడిన సారంగధరుని కృత్తాకారము. ఖండితావయవుడైన సారంగధరుని మనఃక్లేశముతో బాటు దేహ స్థితి వర్ణన జుగుప్సాకరమైనది.

బీభత్సమునకు - రమణీయ దర్శనములేని వారాలంబనము. వారి యుద్వాంతవ్రణ పూతి క్రిమికీటకాదుల దర్శన శ్రవణాదులు ఉద్దీపనము" అని శ్లో గణపతి శాస్త్రి పేర్కొనిరి. 17

1. గాయపడిన సారంగధరుని శరీరమునందు చీమలు బారులుతీరి యుండెను. ఈగలు మూగి జుమ్మనుచుండెను. రక్తము పొలుసుకంపు ట్టుచుండెను. ఇట్టి సారంగధరుని ఉద్వాంత వ్రణపూతి క్రిమికీటకాదుల ర్శనముద్దీపనము. సారంగధరునకు కలిగించిన యీ హీన స్థితిని గ్రహించి ఠకులు జుగుప్స చెందుదురు.

"వడివడి పంక్తులై పాఱు చీమలను
దుదువఁగోసిన గండ్లఁ దోఁగి జుమ్మనుచు
నేఁపి కాట్లాడిన యీఁగలఁ బోవఁ
జోఁపఁ జేతులులేక సుఱ్ఱున స్రుక్కి
పొరిఁబొరి రక్తంబు పొలుసుకంపునకు
నరుచెందు మృగముల నలిగి యదల్పఁ
ద్రాణయు లేకుండి" (పుట 70)

2. వంచక పురోహితుడు రాకుమారిని ప్రేమించి పరాభవమందెను. కుమారికి మాఱుగా మందసములో నుండి యొక యెలుగుబంటి బయటికి వచ్చి హితనిని క్రమముగా హింసించెను. ఎలుగు వంచక పురోహితుని చంపిన ట్టము బీభత్సము.

"క్రొత్త నెత్తురు లొత్తఁ గొవ్వాడి గోళ్లఁ
జిల్లులు వోవంగ సిరసును నురసు
గుల్లలతి త్రిగాఁ గొట్టియు మెదయుఁ
జరణయుగంబు గత్రములు నురంబుఁ
గరములు జిగిబిగిగా నొగలించి
విడిచె" (పుట 166)

6. అద్భుతము :-

అద్భుత రసమునకు "ఆశ్చర్యకర ప్రవర్తనలు చేసిన వారు ఆలంబ నము. దివ్యదర్శనము ఈప్సిత మనోరథావాప్తి యుపవన దేవాలయాది గమనము సభా విమానయానేంద్ర జాలాదికాయి శిల్ప కర్మాదులు విభావములు. నయన విస్తారానిమేష ప్రేక్షణ రోమాంచాశ్రు స్వేద సాధు వాద దాన హాహాకార చేలాంగుళి భ్రమణాదులు అనుభావములు. హర్షవేగ జడతాదులు వ్యభిచారులు. నయన విస్తారానిమేష ప్రేక్షణ రోమాంచాశ్రు స్వేదహర్ష సాధువాద దాన ప్రబంధ హాహాకార బహువదన చేలాంగుళి భ్రమణాదులచే అభినయింపనగు'నని చర్ల గణపతి శాస్త్రిగారి అభిప్రాయము.18

1. చెంచువాడు చెప్పిన ప్రకారము మత్స్యేంద్రుడు నగము నెక్కి-యొకరాతిని కదిసి కూర్చుండెను. ఆరాతిమీద నెల్లప్పుడు తేజము వెలుగొందు చుండునని దానిని సమీపించినచో శరీరమునకు పసిడి వన్నె యేర్పడునని చెప్పెను. ఆ మాటలను మత్స్యేంద్రుడు పరీక్షింపనెంచి, యారాతిని కదిసి కూర్చుండి శంకరుని తలంచి, రసదేవతను ప్రార్థించి చేతులొగ్గెను. అంతట జరిగిన యద్భుతమిది :

'గ్రక్కున నాశిలాగర్భంబు వెడలి
నిక్కిన మెఱుఁగులు నింగినిండార
రాజిత వజ్రకరండంబుతోడఁ
దేజరిల్లుచు మహాదేవు తేజంబు
చెచ్చెర వచ్చి దోసిటిలోన'' (పుట 124) పడెనట

2. నాగార్జునుని శిష్యుడగు సిద్ధనాగార్జునుడు శ్రీశైలమును బంగారు మయముగా చేయ సంకల్పించినప్పుడు విష్ణువు సుదర్శన చక్రమును ప్రయోగించి యాతని కంఠము నుత్తరించెను. ఈ ఘటన యద్భుతావహము.

తటుమన నతని మస్తక ముత్తరింప
నటు ప్రయోగించిన నద్దివ్యహేతి
పసమతె నాశిష్య వర్గంబు నపుడు.

4. భయానకము :-

"ఏదేని ప్రాణి భయంకర స్వరము వినినప్పుడు లేదా శవీరాదులను చూచినప్పుడుత్పన్నమగు భయము స్థాయి భావము, దాని పరిపోషణమే భయానక రసము. శరీరమంతట కంపనము, స్వేదము గ్రమ్ముట, ముఖము వాడిపోవుట, రంగు మారుట మొదలైనవి దీనికనుభావములు. దైన్యము, భీతి, కింకర్తవ్య విమూఢత్వము, త్రాసము మొదలైన వ్యభిచారి భావములు దానికి సహోదరులు" (దశరూ 4 79-80)

తలవరులు రాజాజ్ఞను పాలించుటకై సారంగధరుని నడురేయి నగర బాహ్య ప్రదేశమునకు కొనివచ్చినప్పుడా ప్రదేశము కడుభయంకరముగా నుండి నట్లు కవివర్ణించెను. ఇది భయానక రసము నుద్భవింపజేయును.

"తఱుఁగా శవముల తఱుచుఁ జెండాడి
తొఱఁగు రేచులును కందుగ గుంపుగూడి
యఱచు నక్కలు నిట్టునట్టుగ బిట్టు
పఱచుతోడేళ్లను బటుకుశాగ్రములఁ
గఱచుదుప్పులపేగఁ గఱచి బొందుగలు
విఱిచి నెత్తురుద్రావు పేగులగములు
మెఱుఁగుఁగోఱలుదోఁప మెడనెత్తి నోళ్ల
దెఱచి పైనుఱికిన దిశదప్పఁదాట
మఱచి పల్లదిగాను మన్నుబోతులను
గఱచి గర్జించెడి కడిదిబెబ్బులులు
వాఁగువంతల నూరి పఱలు నీరంబు
కేఁగునేఁదులఁ బట్ట నెడనెడ వెదకి
మూఁగుదుప్పులఁ బట్ట మార్కొనలేక
తూగుకాకులమెడ తునుప నొంటొంట
మూఁగునులూక సమూహభారమున
వీఁగుబంధుర వటవృక్ష శాఖలను
మూఁగునుయ్యలఁబట్టి తూఁగుటుయ్యాల
లూఁగునెలుంగుల నోర్చుమృగములు
జఱుకులు గొనిపాఱిచీలు చిమ్మటలు" (పుట73 - 74)

ఈ వర్ణనలో కుంచెళ్లను వెంటాసి చిప్పెచెందాదెడి రేదుకుక్కలు, గుంపులు గుంపులుగా కూడి యటుచుసున్న నక్కలును, అటునిటు పరుగిడుచున్న తోడేళ్లను. దర్భల కొనలను మేయుచున్న దుప్పులను బట్టి కంఠము విరచినెత్తురు త్రాగుచున్న పెద్దులగములు, మెడపైకెత్తి కోఱల యొక్క కాంతియు వ్యాపించగా నోళ్లు తెఱచుకొని దారితోచక దుముకుచు పరుగెత్తుచున్న దున్నపోతులును, గర్జించుచున్న పెద్దపులులును, వాగులనుండి ప్రవహించెడి నీరుత్రాగుటకై పోయెడి ముళ్ల పందులును, అపందులను పట్టుకొనుటకై పొంచియున్న దుప్పులును, రాతుల మెడలను తునుముటకై చేసిన గుద్దులగూబుల సమూహములచే నిండిన చెట్ల కొమ్మలును, ఆ చెట్ల కొమ్మలను పట్టుకొని తూగుటుయ్యాలవనె నూగుచున్న యెలుగుబంట్లను, వానికి భయపడి పరుగులు తీయుచున్న జింకలును, కలతచెంది భయముతో నఱచుచున్న యీల పురుగులను - నీటితో నాయరణ్య పంతయును చాల భయంకరముగా నుండెను. ఇట్లు భయంకరముగా నున్న కాఅడవిలోనికి తలవరులు సారంగధరుని కొనివచ్చిరి. ఆ క్రూరమృగాదుల చేయుకర్కశ ధ్వనులు సారంగధరునికే కాక తలవరులకు కూడ భయమును కలిగించు చుండెను.

5. బీభత్సము :-

'జుగుప్స' యనుస్థాయి భావము వలన నుత్పన్నమగు రసము బీభత్స రసము. ఇది మూడు విధములు - క్రిమికీటకాదులు, దుర్గంధము మొదలగు విభావముల వలన నుత్పన్నమగునది 'ఉద్వేగి బీభత్స' మగును. నెత్తురు, ప్రేగులు, ఎముకలు, మద్యమాంసము మొదలగు విభావములచేత నుత్పన్నమగు నది 'క్షోభణ బీభత్స' మగును. జఘన, స్తనాద్యవయవముల యెడల వైరాగ్యము వలన నుత్పన్నమగు నసహ్యత 'శుద్ధ బీభత్స' మగును. ఇది ముక్కు, ముఖమును సంకోచపరచుకొనుట మొదలగు ననుభావములచే కూడియుండును. దీనిలో నావేగము, వ్యాధి, శంక మొదలైన వ్యభిచారి భావములుండును. (దశ రూ. 4-73)

ఈ వివరణయందలి ఉద్వేగి, క్షోభణ బీభత్సములో క్రింది వర్ణనలో నున్నవి.

ఇది తలవరులచే కరపాద ఖండనము చేయబడిన సారంగధరుని వికృతాకారము, ఖండితావయవుడైన సారంగధరుని మనఃక్లేశముతో బాటు దేహ వ్యథ వర్ణన జుగుప్సాకరమైనది.

బీభత్సమునకు - రమణీయ దర్శనములేని వారాలంబనము. వారి యుద్వాంతవ్రణ పూతి క్రిమికీటకాదుల దర్శన శ్రవణాదులు ఉద్దీపనము" అని చర్ల గణపతి శాస్త్రి పేర్కొనిరి.17

1. గాయపడిన సారంగధరుని శరీరమునందు చీమలు బారులుతీరి పాఱుచుండెను, ఈగలు మూగి జుమ్మనుచుండెను, రక్తము వొలుసుకంపు కొట్టుచుండెను. ఇట్టి సారంగధరుని ఉద్వాంత వ్రణపూతి క్రిమికీటకాదుల దర్శనముద్దీపనము. సారంగధరునకు కలిగించిన యీ హీన స్థితిని గ్రహించి పాఠకులు జుగుప్స చెందుదురు.

"వడిపడి పంక్తులై పాఱు చీమలను
దుడువఁగోసిన గండ్లఁ దోఁగి జుమ్మనుచు
నేఁపి కాట్లాడిన యీఁగలఁ బోవఁ
జోఁపఁ జేతులులేక సుళ్ళున స్రుక్కి
వొరిఁబొరిఁ రక్తంబు వొలుసుకంపునకు
వరుదెంచు వృగముల నలిగి యదల్పఁ
ద్రాణయు లేకుండి" (పుట 76)

2. పంచక పురోహితుడు రాకుమారిని ప్రేమించి పరాభవమందెను. రాకుమారికి మాఱుగా వందనములో నుండి యొక యెలుగుబంటి బయటికి వచ్చి యతనిని రముగా హింసించెను. ఎలుగు పంచక పురోహితుని చంపిన ఘట్టము బీభత్సము.

"క్రొత్త నెత్తురు లొత్తఁ గ్రొవ్వాడి గోళ్లఁ
జిల్లులు వోవంగ సిరయును నురము
గుల్లలతిత్తిగాఁ గొట్టియు మెడయుఁ
జరణయుగంబు గఱ్ఱులు నురంబుఁ
గరములు జిగిబిగిగా నొగలించి
విడిచె" (పుట 156)

6. అద్భుతము :-

అద్భుత రసమునకు "ఆశ్చర్యకర ప్రవర్తనలు చేసిన వారు ఆలంబనము. దివ్యదర్శనము ఈప్సిత మనోరథావాప్తి ఉపవన దేవాలయాది గమనము సభా విమానయానేంద్ర జాలాతిశాయి శల్య కర్మాదులు విభావములు. నయన విస్తారానిమేష ప్రేక్షణ రోమాంచాశ్రు స్వేద సాధు వాద దాన హాహాకార చేలాంగుళి భ్రమణాదులు అనుభావములు. హర్షవేగ జడతాదులు వ్యభిచారులు. నయన విస్తారానిమేష ప్రేక్షణ రోమాంచాశ్రు స్వేదహర్ష సాధువాద దాన ప్రబంధ హాహాకార బహువదన చేలాంగుళీ భ్రమణాదులచే అభినయింపనగు'నని చర్ల గణపతి శాస్త్రిగారి అభిప్రాయము. *18*

1. చెంచువాడు చెప్పిన ప్రకారము మత్స్యేంద్రుడు నగము నెక్కి యొకరాతిని కదిసి కూర్చుండెను. ఆరాతిమీద నెల్లప్పుడు తేజము వెలుగొందుచుండునని దానిని సమీపించినచో శరీరమునకు పసిడి వన్నె యేర్పడునని చెప్పెను. ఆ మాటలను మత్స్యేంద్రుడు పరీక్షింపనెంచి, యారాతిని కదిసి కూర్చుండి శంకరుని తలంచి, రసదేవతను ప్రార్థించి చేతులొగ్గెను. అంతట జరిగిన యద్భుతమిది :

'గ్రక్కున నాశిలాగర్భంబు వెడలి
నిక్కిన మెఱుఁగులు నింగినిండార
రాజిత వజ్రకరండంబుతోడఁ
దేజరిల్లుచు మహాదేవు తేజంబు
చెచ్చెర వచ్చి దోసిటిలోన" (పుట 124) పడెనట

2. నాగార్జునుని శిష్యుడగు సిద్ధనాగార్జునుడు శ్రీశైలమును బంగారమయముగా చేయ సంకల్పించినప్పుడు విష్ణువు సుదర్శన చక్రమును ప్రయోగించి యాతని కంఠము నుత్తరించెను. ఈ ఘటన యద్భుతావహము.

తటుకున నతని మస్తక ముత్తరింప
నటు ప్రయోగించిన నద్దివ్యహేతి
పసమతో నాశిష్య వర్గంబు నపుడు

మసలక యామందు మాయా ద్విజుండు
కుదియించి వెస(బుచ్చు కొనుటయు(దునిమె
నదరి సుదర్శనం బతని శిరంబు
పటువజ్ర హతి(గ్రుల పర్వత శృంగ
మటువలె(గూలిన నట్లు గీలాల
ధారలుత్కటముగా ధరమీ(ద బిట్టు
వార నాగార్జున వర కళేబరము
వేగంబెచూచి యుద్వేగంబు గదుర
... ...
... ...
నతి రయంబున(బాటి యచలంబు ప్రాకి
రంతశిష్యులు విస్మయాక్రాంతులగుచు''   (పుట 245-246)

3. సౌరాష్ట్రదేశమునందు సోమేశుని దేవాలయమున నున్న గోరక్షుని మహిమను గూర్చి తెలిసికొని యాదేశాధిపతి తన పురమునకు తోడ్కొనిపోయి బాలికాకర్షణ విద్యను తనకు చూపుమని బతిమాలెను. అంతట గోరక్షుడు తన గురువును, మంత్రాధిదేవతను స్మరించి కరతలంబెత్తి, రాజు కోరిన ప్రకారము, రాజుకొలువులోని

రతికేళితమ్మినర్మంపు(జేచిలుక
లతకూన పసి(డిసలాక పూమొగ్గ
తొలకరి మెఱు(గు ముందల చంద్రరేఖ
కలికి పుత్తడి బొమ్మ కడిగిన కల్వ
యననొప్పు బాలిక నవనీతు మ్రోల
నునిచె''ను ... ...   (పుట 258)

ఇది చూపరులకు సంభ్రమాశ్చర్యములను కలిగించును.

అలంకారములు

''కావ్య శోభను గూర్చు ధర్మములు గుణములు, కావ్యశోభను అతిశయింపజేయునవి అలంకారములు అని వామనుడు, గుణములు సంఘటనను, అలంకారములు శబ్దార్థములను ఆశ్రయించి యుండునని విద్యానాథుడును సిద్ధాంతీకరించిరని చర్లగణపతి శాస్త్రిగారి అభిప్రాయము.19

సౌందర్య మలంకార :— అలంకారమనగా సౌందర్యము. అలంకరించునది అలంకారము.

''పరంపరగా రసము నలంకరించునది అలంకారము'' అని ఆంధ్ర ప్రతాప రుద్ర యశోభూషణము.20

స్త్రీ పురుషాదుల శరీర సౌందర్యమును నగలు పెంపొందించు విధమున కావ్యశరీర సౌందర్యమును అలంకారములు పెంపొందించుననియు. అవియే కావ్యమున ప్రధానమనియు ''భామహుడు నుడివెనని డా॥ దివాకర్ల వేంకటావధాని గారు అన్నారు.21

అలంకారములు కవిభావములను, కావ్యవస్తువును స్పష్టముగా దర్శింపజేయుటయేగాక వస్తురసవ్యంజకములునై సహృదయానందమును కలిగించును.

అలంకారము వలన కావ్యములకు ప్రౌఢత్వమును, సౌందర్యమును చేకూరును, ఉపమాద్యలంకారములు కొన్ని వర్ణనములందు అప్రత్యక్షమైయుండు సౌందర్యమును ప్రత్యక్షముచేసి యనుభవమునకు దెచ్చును.

కావ్యమున అలంకారములు సౌందర్యావహములే యైనను వానిని కూర్చుటలో కవులు మిక్కిలి శ్రద్ధ వహింపవలెను. లేనిచో నవి గణితి వంటివై డిలి) వికృతి చేకూర్చును. ప్రతిభావంతులైన కవులెన్నడు నలంకార యోజనకై యత్నింపరు. అవియు యత్నముగనే సిద్ధించునని యాలంకారికుల యభిప్రాయము. అలంకారములను కేవలమలంకారార్థమై యుపయోగింపకూడదు.

కావ్యమున అప్రయత్నముగా కవిచే ప్రయోగింపబడిన యలంకారములు సుందరికి సహజాలంకరణలవలె మిక్కిలి సొబగును చేకూర్చును. ఈ అర్థమునే మహాకవి శ్రీశ్రీ గారును సమర్థించిరి. 22

నిత్యవ్యవహారములో మానవుడు తనకు తెలియకుండగనే యనేకాలంకారములను ప్రయోగించుచుండును. అట్లు ప్రయోగించుట మనము వినుచున్నాము. ఉదాహరణమునకు "వానికి వాడేసాటి, వాడు రాక్షసుడు, చంద్రుని కొరకనాలుబోగు, ఆ మెరంభ, వాడు బకాసురుడు, వాడు గాడిద, గాడిదను బాదినట్లు, వాడుపంది, వాడు కోతి" ఇత్యాదులు. వాస్తవిక జీవితమునందు వలెనే కావ్యజీవితమున కూడ అలంకారము ప్రముఖ స్థానమాక్రమించియున్నది.

తాను చెప్పదలచుకొన్న విషయమును పాఠకుని మనసునకు హత్తుకొనునట్లుగా చేయుటలో కవికి అత్యంత సహకారి అలంకారము అందుకే అలంకారము కవికి చెలికారము.

'నవనాథచరిత్రము' నందు గౌరన ప్రయోగించిన కొన్ని అలంకారములను పరిశీలింతము.

1. ఉపమాలంకారము :

శ్రీవిగా(దనకు(బట్టి నసీలి గొడుగు
భావింప రోహణ పర్వతాగ్రమున(
గనుపట్టు నీలమేఘము లీల మెఱయ
జనవల్లభు(డు వేట సనియె" ... (పుట 38)

వేటకై బయలుదేరు రాజమహేంద్రునికి పట్టిన నీలిగొడుగు రోహణ పర్వతాగ్రముపై మెఱయు నీలమేఘము వలె నున్నది.

జనవల్లభునికి పట్టిన నీలిగొడుగుతో రోహణ పర్వతాగ్రముపై ప్రకాశించు నీలమేఘ ముపమించబడినది. 'మెఱయుట' సమాన ధర్మముగా, 'లీల' ఉపమావాచకముగా పూర్ణోపమ సిద్ధించినది.

రాజు నెత్తయిన పోల్చుట యతని ధైర్యమును. నౌన్నత్యః సూచించు. రాజు పోవుచున్నది వేటకు కావున నక్కడతడు వీర రసము నాయకుడు. వేట యుత్సాహవంతుని క్రీడ. ఉత్సాహము వీర రసస్థాయి భావ రాజును పర్వతముతో పోల్చి కవి యీసర్వ విషయమును ధ్వనించుచున్నా రాజునకు ఛత్రము పర్వతమునకు మేఘమువంటిది. పర్వతమునకు మే మేఘాలంకారప్రాయము, రాజు యొక్క రాచమర్యాదకు ఛత్రము చిహ్నము.

'కంకుభట్టు' వేషములో వచ్చుచున్న ధర్మరాజును చూచి విరాటరా "ఘనశాత పత్రముల్ దయిదుగా నేలాకో పట్టరు మౌక్తిక ప్రభలు వెలుగ" యాశ్చర్యపడెను. (విరాట 1-188). దీనిని బట్టి రాజునకు ఛత్రమనివార్యమైన దనుచున్నది. వేటజరుగునది పర్వత ప్రాంతములో కనుక పర్వత మేఘము లను ఉపమానములుగా గ్రహించుట సందర్భోచితముగా నున్నది.

2. "దుర్మార్గుఁడై తల్లి దొరలిన పాప
కర్మ నిప్పుడె పట్టి కట్టి తెప్పించి
వెసఁబాము గఱచిన వ్రేలును బోలె
నుసలక ఖండించి పనుట కార్యంబు" (పుటలు 60-61)

పాము కఱచిన వెంటనే యా వ్రేలిని ఖండించుట ప్రాచీన వైద్య విధానములో నొక భాగము. అట్లు ఖండింపని యెడల విషము రక్తము ద్వార శరీరమంతటను వ్యాపించి యా మనుష్యుడు దుర్మరణము పాలగును. రాజ మహేంద్రుని వంశము రక్తమువలె పవిత్రమైనది. సారంగధరుడు తల్లిదొరలిన పాపకర్ముడు. అతనిని ఖండింపక క్షమించిన యెడల - విషము వలన రక్తము చెడిపోవునట్లే - తన వంశము కూడ అపవిత్రమగును. ఆ కారణమున అతనిని ఖండింపవలెనని మంత్రి ప్రతిపాదనము ఇది క్షత్రియ ధర్మానుగుణము.

ఈ సందర్భములలో నన్నయ తిక్కనల పలుకులు స్మరణీయములు.

1. దుర్యోధనుడు పుట్టినప్పుడనేక దుర్నిమిత్తములు పుట్టెను. ఒక నాడు భీష్మ విదురాది బంధుజనములు, పురోహిత, ప్రముఖ బ్రాహ్మణ వరులు వచ్చి ధృతరాష్ట్రునితో —

"కులమునకు నఖిలలోకం
బులకు నపాయంబు సేయు పురుషాధముని
మ్ముల దూషించి జగంబును
గులమును రక్షించుటయుడె కువలయనాథా!"

(భారతము - ఆది. 5-111) యనిరి.

పురుషాధముని 'వధియించి' కులమును లోకమును రక్షించుట తగునని చెప్పిరి. ('దూషించి' యను పదమునకు 'వధియించి' యని పాఠాంతరమున్నది.)

2. రాయబారిగా వచ్చిన తన మాటను పెడ చెవిని బెట్టి సభనుండి వెడలిపోయిన దుర్యోధనుని గురించి శ్రీకృష్ణుడు భీష్మాదులతో—

ఉ. కంసుడు నిట్ల తండ్రి మది కందెడు చంద మొనర్చి ధర్మవి
ధ్వంసము చేసినం గులము వారలు నాకెఱిగింప నేను ద్రు
ర్మాంసము గోయు వైద్యుని క్రమంబున నాతనిఁద్రుంచి యన్వయో
త్తంసముఁ జేయనే జనకుఁ దద్విధ మొప్పదె మీరుఁ జేసినన్"

(ఉద్యోగ. 3-379)

అని సలహానొసగెను.

3. "అలి మాటకు రాము నడవులం బనిచి
జాలిఁ బొరలిన దశరథుని పగిది
తొడిఁబడఁ బుత్త్రునిఁ దునిమించి పిదపఁ
బొదము శోకాగ్నులఁ బొరలుదు వీవు" (పుటలు 61-62)

కైకేయి మాటలను విని రాముని అడవులకు పంపి, పిదప విలపించిన దశరథమహారాజువలె చిత్రాంగి మాటలను విని సారంగధరుని కరపాద ఖండన మొనరింపజేసి నీవును శోకాగ్నులలో మునుగుదువని మతిమంతుడను మంత్రి రాజమహేంద్రునితో చెప్పెను.

దశరథుడు కైకేయి మాటలను విని రాముని నడవులకు పంపెను. పిదప శోకాగ్నులలో పొరలెను. రాజమహేంద్రుడు భోగసతియైన చిత్రాంగి మాటలను విని సారంగధరుని కరపాద ఖండనమునకనుజ్ఞనీయబోవుచుండెను.

ఇక్ష్వాకురాజు చర్యలను మరియొక ప్రసిద్ధుడైన రాజు చర్యలతో పోల్చుట ఉచితము అట్లుగాక యొక సామాన్యుని చేష్టలతో పోల్చుట అసంగతమగును. రాజ చర్యలతోనే పోల్చుట వలన నతని నాలోచనామగ్నుని చేసినట్లగును. అందు వలననే రాజమహేంద్రుని దశరథునితో పోల్చుట జరిగెను. ఇక్కడ ఉపమ నాంశము అధికమైనది తప్ప న్యూనము కాదు. న్యూనోపమ చెప్పినచో రాజ నిందయు. వినుట కుమ్మఖుడుగాడు దశరథుడు జాలిబొరలినవాడు'. వాని స్థానమున నిక్కడ రాజున్నాడు. రాముని స్థానమున సారంగధరుడు, చిత్రాంగిస్థానమున కైకేయి. ఈ పోలికచేత సారంగధరుని ఔన్నత్యము ప్రస్ఫుటీకరింపబడుచున్నది లేక వ్యంజింపబడుచున్నది.

కవి రామకథ ననేకపర్యాయములు స్మరించుట కానవగును. కవికి దానియందున్న భక్తి శ్రద్ధలు నిరుపమానములనిపించును. కనుక కవి దృష్టి వైశాల్య మిందు ధ్వనించుచున్నది.

4. ఉప్పు తిల్లిన వెతసుర్విని గీళ్ల
తప్పిన బొమ్మ చందంబున వ్రాలి
పతి మూర్ఛ మునింగిన పావనిం జూచి (పుట 75-76)

తోలు బొమ్మలాటనే కీలుబొమ్మలాట అనుట కలదు. బొమ్మలకుగల అంగప్రత్యంగములను సూత్రములతో బంధించి యుందురు. అట్టి సూత్రములనే 'కీళ్లు' అందురు. బొమ్మలనాడించు సమయములో తఱచు కీళ్లు జారి యవి నేలవ్రాలి యుపహాస్యమునకు గురియగును. అట్లు జరుగకుండ బొమ్మలాటగాండ్రు తగు జాగ్రత్త వహింతురు.

సాధారణముగా తోలు బొమ్మలాటలో నొకసారి బొమ్మ కీలుతప్పి తలక్రింద పడగా, మరియొకసారి కాలుసేతులు క్రింద పడుట కలదు. కరపాద ఖండనము గావింపబడిన సారంగధరుని స్థితికూడ ఇటులనే యుండును. కీళ్లు తప్పిన బొమ్మ నేలమీద పడునట్లే కరపాద ఖండనము గావింపబడిన సారంగ ధరుడు కూడ హఠాత్తుగా నేలకూలెను. అతని స్థితిని కీళ్లు తప్పిన బొమ్మతో పోల్చుటెంతయు సమయోచితముగా నున్నది. ఇంతేకాక చరణ ఖండనమున నతడు పడిన విధము నది బొమ్మ కట్టించుచున్నది.

ఇంతేకాక జీవిత వ్యర్థత్వము - వైయర్థ్యము - సాగినంత మేర బాగుగా సాగును. ఎక్కడో ఎదురుదెబ్బ తగులుటతో జీవితము నిస్సారమనిపించు చున్నది. ఈ దృష్టిని చెప్పునదే బొమ్మ ఉపమానము. ఇది వేందాత శాస్త్ర సంబంధమైనది. ఈ కావ్యవస్తువిదే కనుక యోగ లేక దైవ రహితమైన కేవల శరీరము బొమ్మ. కనుక ఈ యలంకారము కావ్యోచితము. పై వివరణ ప్రకరణోచితము.

5. ఉల్లంబు ఝల్లని యులికి యాయబల
వెల్లనై కన్నీరు వెడల నయ్యువిద
వడగాలిఁ గంపించు వనలతఁ బోలి
నొడలు వడంక దానొండాడ లేక (పుట 70)

దవళచంద్రుడను రాజు నిజము తెలిసికొనుటకై గద్దించుచున్నాడు. భువనసుందరి (ఆరాజు భోగకాంత) నిర్దోషి. కాని తన నిర్దోషిత్వమును ఋజువుపరచుకొనుటకు మార్గాంతరము లేకుండెను. ఆమె దోషిత్వము ఋజువగుటకే కావలసినంత సాక్ష్యముండెను. ఏమి చేయవలెనో దిక్కుతోచని స్థితిలో నామె కొట్టుమిట్టాడు చుండెను. ఆమె మానసిక స్థితికి ఇదిబాహ్యరూపము. లోపల మనసెట్లల్లాడి పోవు చుండెనో ఆమె బాహ్య చేష్ట వ్యక్తము చేయును. కవి దీనిని సందర్భరమణీయ ముగా చిత్రించెను. ఆమె కన్నీరు రాల్చుచుండెను. శరీరము వణకుచుండెను. నోటమాట రాకుండెను. ఆమె కాలి బ్రొటనవేలితో నేలను రాచుచుండెను. ఇది యత్యంత మనోహరమైన చిత్రణ. ఆమె సుకుమారి. ఆమె దేహము వనలతను బోలియుండెను. గ్రీష్మకాలమున గాలికి వనలత కంపించి పోవును. కంపించుటే కాదు కమిలిపోవుచున్నది. ఇది ఊహ్యము. ఆ విధముగానే దుస్థితిలో చిక్కిన ఆ యబల శరీరము కంపించి పోవుచుండెనని చెప్పి కమిలిపోవుట సూహకు వదులుటలో నొక యర్థము భావింపనగుచున్నది. ఈ కములుట-మనోవిషయము తప్ప భౌతికము కాదు. కావున కంపించుటయన్న శరీర లక్షణము ద్వారా కము లుట యన్న మనోదుఃఖము - దైన్యము ధ్వనింపచేయుట రమణీయము. ఆమె పవిత్రత సౌందర్యము వనలతోపమానము ద్వారా కవివ్యక్తీకరించెను.

1. <u>ప్రతీపాలంకారము :-</u>

"మలయు బేడిసల
మఱఁగించు కన్నులు మణి దర్పణముల
తెఱఁగగు చెక్కులుఁ దిలకుసుమంబు
మిగులు నాసికయును మేలిమి మొల్ల
మొగడల నగు దంతములు బింబఫలము
దలఁపించు నధరంబు దర్పకుశంఖ
కలితసౌభాగ్యంబుఁ గడచిన గళము
బిసముల నటమటింపెడి బాహులతలుఁ
గిసలయంబుల పెంపు గెలుచు హస్తములు" (పుట 141)

ఇచ్చట కన్నులు బేడిసలను మరపించుచున్నవి. ఉపమేయమైన కన్నులే గాని ఉపమానమైన బేడిసలు గుర్తునకు వచ్చుట లేదు. కాబట్టి ఉపమేయమునకు ఆధిక్యము చెప్పబడినది.

నాసిక నువ్వుబువ్వును గెలుచుచున్నది. దంతములు మొల్ల మొగ్గలను చూచి నవ్వును. అధరము బింబ ఫలమును గుర్తునకు తెచ్చుచున్నది. గళము మన్మథుని శంఖము యొక్క సౌభాగ్యమును గెలిచినది. బాహులతలు బిసములను అటమటింపజేయుచున్నవి. హస్తములు కిసలయముల యొక్క పెంపును గెలుచుచున్నవి - ఇట్లు ఉపమేయమునకు ఆధిక్యము చెప్పబడి, ఉపమానము నాదరింపబడినది.

అంజినిని మోహించిన పురోహితునికి బేడిసలు గుర్తురాలేదు. ఆమె కనుగవయే మిక్కిలి అందముగా అగపడెను. బేడిసల అందచందములు విస్మరింపబడెను. పురోహితునికి అందమైన నూగు బువ్వు స్మరణకు రాలేదు. అంజిని ముక్కు ఎంతో అందముగా నుండెను. అది నూగు బువ్వును మరపించినట్టి అందమును కలిగియుండెను. కామపీడితుడైన వానికి వస్తువే ప్రధానము. దానికి సాటియైన ఇతరవస్తువులు గౌణము. ఒకటి స్థిరముగా నిలుచును, రెండవది స్మృతిపథము నుండి వైదొలగును. నిష్పక్షపాతముగా నున్నప్పుడు ఇవి ఒకదానికొకటి సాటియగును. కంటి ఎదుట తారసిల్లు

అందమైన వస్తువునే ఏ వ్యక్తియైనను ప్రధానముగా నెంచును. దానికి దిగదుడుపుగా నున్న వస్తువును తన స్మృతి పథములోనికి అడుగు పెట్టనీయడు. ఇది మానవ సహజమే! పురోహితుడు నిష్పక్షపాతియైన సౌందర్యారాధకుడు కాడు. అతని దృష్టి వస్తుగత సౌందర్యమునే చేరెను. దీనిని గౌరన చక్కగా వర్ణించెను.

3. రూపకాలంకారము :-

నీలోత్పలాస్త్రంబు నిగనిగ మెఱుఁగు
నీలపుత్రిక మరు నెలఁతుక కేలఁ
గేళిశుకంబు నాఁ గీర్తింపఁదగిన
బాల యొక్కతె తన పజ్జ నేతేర (పుట 123)

ఇచ్చట చెంచెత నీలోత్పలాస్త్రముగా, నిగనిగమెఱుఁగు నీలపుత్రికగా, రతీదేవి ముంజేతి మీదనున్న ఆట చిలుకగా రూపింపబడినది.

ఇక్కడ విషయము చెంచెత, విషయి మన్మథుని బాణము, నీలపుత్రిక, రతీదేవి ఆట చిలుక.

చెంచెంత శరీరము ఛాయ, కాంతి, ఆమె ముద్దు పలుకులు పాఠకుని మనస్సును రంజింపజేయును.

విషయమునకు విషయి యొక్క అభేదము చేతను, తాద్రూప్యము చేతను పాఠకునికి హృదయరంజనము కలిగించును. కాబట్టి ఇదిరూపకాలంకారము

ఇట రూపకాలంకారముతో పాటు ఉల్లేఖాలంకారము కూడ కూర్చబడినది.

"అనేక విధముల గ్రహించు నవేకులు లేకపోయినప్పటికి నొకవస్తువును వివిధముగ నుల్లేఖించినను నుల్లేఖాలంకారమే యగును."

ఇట చెంచెత నీలోత్పలాస్త్రముగా, నిగనిగమెఱుగు నీల పుత్రికగా, మరునెలంతుక కేలఁ గేళి శుకముగా నుల్లేఖింపబడినది. కావుననిది ఉల్లేఖా లంకారము.

4. రూపకాభేద తాద్రూప్యము :-

ఒరుపుగా వలరాయఁ డొడ్డిన యురులు
ఎలమితో మించుల యింతి వాగురులు
పొలుచు మన్మథుని తీపుల వింటి బొమలు
నెలతల జిగిమించు నెలవంక తూపు
ననవిల్తు వాఁడి బాణంబుల మొనలు
వనరుహాక్షుల నిదువాలు గన్నొనలు
కాయజు సతి చేతి గజ నిమ్మపండ్లు
తోయజాక్షులమించు తొలుకు పాలిండ్లు (పుట 40)

చిత్రాంగి యొద్దకు పోవు సారంగధరుని వారించుచు, 'సుబుద్ధి' హితోపదేశ మొనర్చుట సందర్భము.

ఇట ఇంతివాగురులు మన్మథుపొడ్డిన ఉరులతోను, నెలవంక తూపులు మన్మథుని తీపుల వింటి బొమలతోను, వనరుహాక్షివాలు కన్గొనలు మన్మథుని వాడి బాణముల మొనలతోను, తోయజాక్షి తొలుకు పాలిండ్లు మన్మథుని చేతి గజ నిమ్మపండ్లతోను తాద్రూప్యము రూపింపబడుటచే నిది అభేద తాద్రూప్యమైన రూపకాలంకారము.

ఇట జిగిమించు నెలవంక తూపులు మన్మథుని యించువింటి బొమ్మలతో పోల్చబడెను. నెలవంక తూపులనగా బాలచంద్రునివంటి ఆకారముగల బాణములని అర్థము. అర్ధ చంద్రాకార బాణములను దృష్టిలో నిడికొని కవి ఇట్లు ప్రయోగించి యుండును. రెండు అర్ధచంద్రాకార బాణములను ప్రక్క పక్కన పెట్టి చూడగా అది వింటిని పోలియుండును. ఈ కారణముచేత కవి నెలవంక తూపులను మన్మథుని ఇంచువింటి బొమలతో పోల్చినట్లు అగపడును. బొమలను వింటితో పోల్చిన కవులు కలరుగాని తూపులతో పోల్చిన కవులు అరుదు.

నవయువతి లక్షణములను సుబుద్ధి యేకరువు పెట్టి, ఆ వలలో తగులు కొనవలదని సారంగధరుని హెచ్చరించెను. లోకము పోకడ తెలిసిన వారు తది తరులకు ఇట్టి నీతి బోధగావించుట సహజమే. ఔన్నత్యములో అల్పత్వము, ఉదాత్తతలో అనుదాత్తత, సౌందర్యములో వికారము కూడ కలదు. స్త్రీ సౌంద ర్యము కామోద్రేకమును కలిగించుట యొక వికారమే అని దీని తాత్పర్యము.

5. ఉల్లేఖాలంకారము :-

' లక్షణ మంగళాంగి
పలుక నేర్చిన మంచి బంగారు ప్రతిమ
మెలఁగెడి దొలుకారు మెఱపు పుష్పాస్త్రు
పొలతుక కేళి పూఁబోణి జీవంబు
గల చిత్ర రూపు పుల్ గడిగిన రత్న
కులశ కందర్పుఁడు కరసాన దీడి
పొదినేర్చి వైకొన్న పూమొగ్గతూపు
మదచకోరంబు కోమల పుష్పలతిక
చిలుకలకొలికి గొజ్జెఁగ మించు చంద్ర
కళ నాఁగ రూపరేఖా విలాసములఁ
... ...
యన్నాతి భవవన మోహనముగా నొదవు
చున్న యవ్వనలక్ష్మి నొప్పారు కన్య'' (పుట 140)

సింహళుతను రాజు కుమార్తె బంగారు ప్రతిమవలె, సంచలించుచున్న తొలుకారు మెఱపువలె, రతిదేవి ఆట చెలిమిక తైవలె, ప్రాణము కల చిత్రము వలె, బాగుగా కడిగిన రత్నకలశమువలె, మన్మథుడు సానబెట్టిపొదిలో నుండి తీసిన పూమొగ్గ బాణము వలె, మదించిన చకోరపక్షి వలె, మెత్తని పూలతీగవలె, చిలుకల కొలికివలె, చంద్రకళవలె, రూపు రేఖావిలాసముల నొప్పుచుండినట్లు ఉల్లేఖింపబడినది. కావున నిది ఉల్లేఖాలంకారము.

కవి యామెను 'లక్షణ మంగళాంగి' యని యాది యందే పేర్కొ నెను. ఆమెకు గల లక్షణములన్నియు మంచివేనని నిరూపించెను. ఆఉద్దేశ్యము

చేత కవియిట్లు వర్ణించెను. కవి కామె యిన్నిరూపములలో నగపడెను. దీ నతడు, తృప్తిజెందక యామె 'భువన మోహనముగా' నుండెనని యంతవ చెప్పెను. కురూపియైన యొక వంచకపురోహితుని కామె రూపలావణ్యా మతిన్రిమణమును కలిగించెను. సౌందర్యము వస్తువు నాశ్రయించి యుం అది రొ వించిన యెడల నెదుటి వారి యనుభూతిలో కూడ పరివర్తన యేర్పడ సౌందర్యము వస్తుగతమైన దనుట కింతకంటె మించిన దృష్టాంతముండదు.

ఇట నుల్లేఖాలంకారముతో పాటు రూపకాలంకారము కూడ రు బకుట విశేషము. ఇది కవి గొప్పతనమును సూచించును. ఇచ్చట సింహళ రాజు కుమార్తె బంగారు ప్రతిమగా, సంచలించుచున్న తొలుకారు మెఱుప రతీదేవి యాట చెలిమి కత్తెగా, ప్రాణముగల చిత్రముగా, బాగుగా కడిగిన ి కలశముగా, మన్మథుడు సానబెట్టి పొదిలో నుండి తీసిన పూమొగ్గ బాణము పదించిన చకోర పక్షిగా, మెత్తని పూలతీగగా, చిలుకల కొలికిగా, చంద్రక రూపింపబడినది.

ఇక్కడ విషయము రాజకుమార్తె. విషయి బంగారు ప్రతి తొలుకారు మెఱుపు, రతీదేవి యాట చెలిమికత్తె, ప్రాణముగల చిత్రము, ర కలశము. మన్మథుని పూమొగ్గ బాణము. మదించిన చకోరపక్షి, పూల (చిలుకల కొలికి, చంద్రకళ.

విషయమునకు విషయి యొక్క యభేదము చేతను, తాద్రూప్య చేతను పాఠకునికి హృదయ రంజనము కలిగించును. కాబట్టి రూపకాలంకారము.

6. ఉత్ప్రేక్షాలంకారము :-

"అల మహానటుడు సంధ్యాతాండవంబు
లలి నటియించి కళాసింధగతిని
కేలెత్తి కంకణాకృతి భుజగేంద్ర
లోల ఫణామణులోకగిచి పైదోదు
మురువు క్రొమ్మించుల మొలకలుని గుడ

బోరిఁబోరి నక్షత్రములు పొడసూపెఁ
దివిరి భూతము కేలఁద్రిప్పెడి కొఱవి
నవియు స్ఫులింగంబు లదరు చందమున
నెడ నెడ మెఱయుచు నెల్ల దిక్కులను
మిణుఁగురుఁ బురువులు మెఱసె''   (పుటలు 67-68)

ఇది సంధ్యా వర్ణనము. ఆకాశమున నక్షత్రముల యొక్క పుట్టుక ఇందు ఉత్ప్రేక్షింపబడినది.

మహానటుడు (శివుడు) సంధ్యాకాలమున తాండవము చేయునపుడు కంకణాలంకారములైన భుజగేంద్రుని యొక్క పడగయందలి మణుల యొక్క కాంతిప్రసారమా! అన్నట్లు నక్షత్రములు పొడసూపినవి. కావున నిది ఉత్ప్రేక్షాలంకారము.

నక్షత్రములు పొడసూపినవి. ఆ నక్షత్రము లెట్లున్నవనగా సాయంత్రము శివుడు తాండవముచేసి కళాసించిన తరువాత నతని యాభరణములైన భుజగేంద్రముల యొక్క శిరస్సులోని 'మణు'లో యన్నట్లు ఉన్నవి.

నక్షత్రముల లక్షణము మెరయుట. మణిలక్షణము మెరయుట. ఆకాశములో నక్షత్రములు ఫణుల తలమీది మణులవలె నుండెను. ఇది యుత్ప్రేక్ష. ఈ యలంకారము ప్రయోగించిన సందర్భమునందు ప్రత్యేకత కలదు. సారంగధరుడు నిర్దోషి. కాని చిత్రాంగి పన్నిన కుట్రవలన నతడు దోషిగా భావింపబడి శిక్షణకు పాత్రుడగు చున్నాడు, సత్యమసత్యముచేత పాపముచేత కబళింపబడుచున్నది. ఇది భరింపరానిది. ''ధర్మ విస్తారకమయ్యు సత్య శుభదాయకమయ్యును దైవముండెడి''నని కదా ఆర్యోక్తి. సత్యధర్మ రక్షణకై ఇచట శివతాండవ ప్రసక్తి వచ్చినది. ఇది పరమోచితముగా నున్నది. ప్రకృతియే మనుష్యుని మీద సానుభూతి చూపించినట్లు చెప్పెడి కావ్యసంప్రదాయము నీకవి కూడ పాటించినాడు.

మణికి పాము శిరస్సు నేపథ్యము, నక్షత్రమున కాకాశము నేపథ్యము. ఫణిని ధరించిన శివుడు ఆకాశములో తాండవము చేయునని సంప్రదాయము చెప్పుచున్నది. కనుక ఉపమానోపమేయములను కవి చిత్రముగా ననుసంధించి, సాయంకాల వర్ణన నద్భుతముగా నిర్వహించినాడు.

7. అతిశయోక్తి :-

"ఘనతరంబగు మేను గగనంబు దాఁక
నురు జవంబున లేప నుంకించి వడిని
ధర క్రుంగి ఫణిరాజు తలలంద నమరఁ
బటు వజ్ర నిష్ఠుర పాద ఘట్టనలఁ
బటు చూర్ణమయి శిలాప్రతతి రూపణఁగఁ
దోరంపు గొరిజలఁ దూలి కెందూళి
ఘోరున బయలెల్లఁ బొరిబ్బి తెసఁగ
గమన వేగంబున గమకమై గాలి
దుసురుగా వృషపంక్తులు నేలఁద్రెళ్లఁ
జెలగి కొమ్ములఁ బొడిఁ జిమ్మిన గండ
శిలలు తారలతోడఁ జెదరిపో నడప '   (పుట 23)

శివుడు మనస్సున తలంపగా వృషభేంద్రుడు కైలాసమున కేతెంచెను. ఆ రాక ఇందు వర్ణితము. అతని శరీరము గగనమును తాకుట ధరక్రుంగి ఆది శేషుని తలలు వంగుట, కొండలు పాదఘట్టనములచే చూర్ణములగుట, గమన వేగముచే వృక్ష పంక్తులు వ్రేళ్లతో పెకలించబడుట, కొమ్ములతో చిమ్మిన వెంటనే గండశిలలు నక్షత్రముల వలె చెదరిపోవుట - ఇవి అన్నియును అతి శయోక్తులు.

కైలాసము ఒక మహోత్తుంగ పర్వతము. అందు అధివసించు శివుడు ఉన్నతోన్నతుడు. అతనికి వాహనముగా నుండదగిన వృషభేంద్రుడు కూడ మహోన్నతుడుగా నుండవలెను. సాధారణ వృషభమై దారడుగులకు మించి ఎత్తుండదు. అది నడుచునప్పుడు గిట్టలు, బురదలో దిగబడును. పదధ్వని వినబడును, గులక రాళ్ల పిండి యగును. చెట్లయాకులు, రెమ్మలు విరిగిపడును. ఈ వృషభేంద్రుని శరీరము గగనమును తాకెను. నడచుచుండగా భూమిదక్రుంగి దానిని మోయుచున్న ఆదిశేషుని తలలు వంగిపోయెను. నడచుచున్నప్పుడు కొండలు పిండి యయ్యెను. ఇది నడచుచుండగా వృక్ష పంక్తులు వ్రేళ్లతో పెకలింపబడెను. వృషభేంద్రుడు కొమ్ముల నాడించిన గండశిలలు సైతము

ఎగిరిపోయి నక్షత్రములతో కలిసెను. వృషభమునకు సహజముగాగల ప్రవృత్తులే అతిశయముగా చెప్పబడినవి.

శివుని వాహనమైన వృషభేంద్రుని ఔన్నత్యము చెప్పుట చేత శివుని యొక్క ఔన్నత్యము చెప్పక చెప్పబడినది.

8. దృష్టాంతాలంకారము :-

"మదిఁ దమ్మెఱుంగని మంద బుద్ధులకు
నెదిరి యంత స్థంబు నెఱుఁగుట దలఁపఁ
జీకు దర్పణము వీక్షించిన యట్లు" (పుట 223)

ఇచ్చట మంద బుద్ధుల ఇతరుల అంతస్థము నెరుగుట ఉపమేయము చీకు దర్పణము వీక్షించుట ఉపమానము, ఈ రెండింటి ధర్మములు వేరైనను. రెండును కుదరనివి అను ధర్మముచే బింబ ప్రతిబింబ భావము చెప్పుటచే నిది దృష్టాంతాలంకారము.

తనను తానెఱుగనివాడు అనగా ఆత్మజ్ఞాని కాని వాడు ఎదుటి వారిని ఎఱుగడు. ఎదుటి వారిని ఎఱుగుట తన్నెఱుగుటపై నసగా ఆత్మజ్ఞాని యగుటపైన ఆధారపడియుండును. దీనికి ఒక దృష్టాంతము కావలసియుండును. అప్పుడుగాని దీని మర్మము సుబోధకము కాదు. అందుకే కవి దృష్టాంతమును వెదకెను. అది ' చీకు దర్పణమును వీక్షించుట" అనగా గ్రుడ్డివాడు అద్దమును చూచుట. ఇది అసంభవము. ఏలయనగా గ్రుడ్డివానికి తన స్వరూపమే తెలియదు. అనగా అతడు తన్ను ఎరుగడు. ఆత్మ స్వరూపము అతనికి తెలియదు. అతడు ఎదుటి వారి అంతస్థము నేమి యెఱుగును? ఆత్మస్వరూపమును గ్రహింపలేనివాడు పరస్వరూపమును అనగా పరమాత్మ స్వరూపము నేమెరుగును? ఎదుటివారి అంతస్థము నెరుగుట తన్నెరుగుటపైన నెట్లాధారపడియుండునో పరమాత్మ స్వరూపము నెరుగుట కూడ ఆత్మస్వరూపము నెరుగుటపైన ఆధారపడియుండును ఈ విషయమును గోరక్షునిచే చక్కగా గ్రహింపజేయుటకై అల్లమ ప్రభువు "చీకు దర్పణమును వీక్షించుట" అను దృష్టాంతమును చెప్పెను. అతని దృష్టిలో గోరక్షుడు అంధుడు అనగా ఆత్మస్వరూపము నెరుగడు. అట్టివాడు పరమాత్మ స్వరూపమును అనగా పరతత్త్వమును గ్రహింపలేడు.

9. యథా సంఖ్యాలంకారము :-

"నీ నెరికురులకు నీమోమునకును
నీ నయనములకు నీపల్కులకును
నీ చేతులకు నొప్పు నీ చన్నులకును
నీ చిఱుఁ దొడలకు నీ పదంబులకు
సరి సమానము జోడు సవ తెన సాటి
తర మెనయిక యని తమ్ము తాఁ బొగడి
వాని వానికిఁ బోల్చి వర్ణింప లజ్జ
నూని నీకును వెఱచి యూడ నింకాతిఁ
చిఱుత తేంట్లు భ్రమాని చిల్లులు సొచ్చె
నెఱి చంద్రుడు దయాద్రి నెత్తంబు నెక్కె
గఱు చెడి బేడిసలే గలిసె పెన్ వలద
వలు రాచిలుకలు వదనముల్ వ్రాల్చె
వడిగొనఁ బాఱి తీవలు చెట్లఁ బ్రాకె
నడఁగెఁ జక్కవలు వనంబుల నడుమ
విరుల విల్లును జూడ వెనుకకు వంగెఁ
బరగనేలలు వట్టె బయలు దామరులు" (పుట 57-58)

ఇచ్చట కురులకు సరి చిఱుత తేంట్లు, మోమునకు సమానము నెఱి చంద్రుడు, నయనములకు జోడు బేడిసలు, పల్కులకు సవతి రాచిలుకలు, చేతుల కెన తీవలు, చన్నులకు సాటి జక్కవలు, తొడలకు తరము విల్లు, పదముల కెనయిక తామరలు, వర్ణ్యావర్ణ్యములు సమాన వాచకములు వరుసగా పేర్కొన బడినవి, కావున నిది యథా సంఖ్యాలంకారము.

ఇందు ఒకే చోట యథాసంఖ్యాలంకారముతోపాటు ప్రతీపాలంకార మును కూర్చబడినది. ఇది కవి ప్రతిభకు నిదర్శనము.

వర్ణ్యము వలన మఱియొక వస్తువున కనాదరము కలుగుట ప్రతీపా లంకార లక్షణము, ఇట వర్ణనము చిత్రాంగి కురులు, మోము, నయనములు,

పల్కులు, చేతులు, చన్నులు, తొడలు, పదములు, అవర్ణ్యము చిఱుత తేంట్లు, నెటి చంద్రుడు, బేడిసలు, రాచిలుకలు, తీవలు, జక్కవలు, విల్లు, తామరలు.

ఇచ్చట చిత్రాంగి కురులను చిఱుత తేంట్లతో పోల్చ నెంచగా అవి లజ్జించి, భయపడి గ్రమ్మని చిల్లులు చొచ్చెనట. ఆమె మోమును నెటిచందురునితో పోల్చనెంచగా చంద్రుడు వెలచి ఉదయాద్రి శిఖరము మఱుగున దాగెనట - ఈ విధముగా చిత్రాంగి అంగములకు (ఉపమేయములకు) ఆధిక్యము. ఉపమానముల కనాదరము చెప్పబడినది. కావున నిది ప్రతీపాలంకారము.

ఇక్కడ అలంకారము వర్ణనాత్మకముగా నున్నది. చిఱుతతేంట్లు అనక వాని చేష్టలను వర్ణించుటచేత ఇది చేష్టా రూపాలంకారముల నవచ్చును. చేష్టను వర్ణించుటచేత అలంకారము సూచన మాత్రము కాక - వర్ణనాత్మకమగుటచేత ఉపమానములు పారిపోయిన వనుటచేత - ఉపమేయాంశ సౌందర్యాధిక్యము సూచింప బడుచున్నది.

కోపగృహములో నున్న చిత్రాంగిని రాజమహేంద్రుడు ప్రాధేయ పడుచున్నాడు. సన్నివేశము శృంగారాత్మకము, ప్రాధేయపడుటలో కూడ శృంగారమున్నది. రాజు ఆమె సౌందర్యమును మెచ్చుకొనుచున్నాడు. సౌందర్య వర్ణన కురుల నుండి పాదముల వరకు అనగా పై నుండి క్రిందికి కొనసాగినది. (దేవతలను ఆపాదమస్తకముగను, మానవులను మస్తకము నుండి పాదముల వరకును వర్ణించు ప్రాచీన కవి సంప్రదాయమిట ననుసరింపబడినది.)

10. స్వభావోక్తి :-

"మృగములు బిట్టులిక్కి మెడలెత్తి చెవులు
దిగదిగ నిక్కించి దిశలాలకించి
బెదరి సూకలు కకావికలుగా విఱిగి
చెదరి చిల్లాపోల్ల జేరగణంగి
కలుగుడు పడుచున్న .... " (పుట 37)

రాజు వేటాడు చుండగా మృగముల యొక్క సంక్షోభమిందు వర్ణితము.

నెమ్మదిగా నెమరు పెట్టుచున్న జింకలు వేటకాండ్రి యార్భాటమునకు వెంటనే భయపడి మెడలెత్తి చెవులు నిక్కిపొడిచి యాలకించుట, గుంపులు

గుంపులుగా చెదరి పరుగెత్తి పోవుట - ఇవన్నియు సహజమైన గుణములు. కావున నిది స్వభావోక్త్యలంకారము.

ఈ దృశ్యములు పాఠకులకు కన్నులకు కట్టినట్లున్నవి. ప్రత్యక్ష సంబంధములేని వారు సహితము ఈ వర్ణనమును పఠించి తద్వారా ఒక అనిర్వచనీయమైన అనుభూతిని పొందుదురు.

అ థ స్సూ చి క లు

మూడవ ప్రకరణము:—

1. శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు, 7వ సంపుటము, -పుటలు 78-79
2. శిల్ప ప్రభావతి డా॥ ఆర్. చంద్రశేఖర రెడ్డి -పుట 193
3. ,, ,, వ్రాతప్రతి
4. ప్రబంధములలో ప్రకృతి వర్ణనలు - డా॥ అంతటి నరసింహము -పుటలు 10-11
5. శిల్ప ప్రభావతి - డా॥ చంద్రశేఖర రెడ్డి -పుట 141
6. ద్విపద వాఙ్మయము - డా॥ జి. నాగయ్య -పుట 404
7. ఆంధ్ర సాహిత్య చరిత్ర - పింగళి లక్ష్మీకాంతము -పుట 224
8. ప్రబంధ పాత్రలు - కేశవ పంతుల నరసింహ శాస్త్రి -పుట 13
9. కవితత్త్వ విచారము - కట్టమంచి రామలింగా రెడ్డి -పుట 25
10. ద్విపద వాఙ్మయము - డా॥ జి. నాగయ్య -పుట 405
11. అమరకోశము (గురుబాల ప్రబోధిక) -పుట 115
12. నాట్యవేదము - జమ్ముల మడక మాధవరాయశర్మ -పుట 190
13. ,, ,, -పుట 149

14. ప్రబంధ వాఙ్మయ వికాసము - మొదటి సంపుటము
- డా॥ పల్లా దుర్గయ్య -పుట 327

15. సాహిత్య సౌందర్య దర్శనము - చర్ల గణపతి శాస్త్రి -పుట 213

16. ఆంధ్ర మహాభారతము - నన్నయ - అరణ్య పర్వము (2-95)

17. సాహిత్య దర్శనము - చర్లగణపతి శాస్త్రి -పుట 213

18. ,, ,, -పుట 213

19. ,, ,, -పుట 393

20. ఆంధ్రప్రతాప రుద్ర యశోభూషణము - చెలమ చెర్ల రంగాచార్యులు
-పుట 404

21. సాహిత్య సోపానములు - డా॥ దివాకర్ల వేంకటావధాని -పుట 105

22. ''భాష కొరక స్థాయి నిచ్చే
ప్రాసలు యతులలంకృతులయ్యో
పై సొగసు పూతకై తే
చేసేదేమున్నదింక? సిరి సిరి మువ్వా!
(మరో మూడు యాభయులు - శ్రీశ్రీ -పుట 12

నాలుగవ ప్రకరణము

గౌరన నవనాథ చరిత్రలోని సారంగధరుని కథకును చేమకూర వేంకటకవి సారంగధర చరిత్రకును గల పోలికలు

గౌరన నవనాథ చరిత్ర కావ్యములో సారంగధరుని కథ ప్రథమ ద్వితీయాశ్వాసములలో గలదు. సారంగధరుని కథ బహుళ ప్రచారమును బొంది చంపూ, ద్విపద, నాటకములుగా యక్షగానములుగా రూపు దిద్దుకొన్నది. ఈ కథ నెరుగనివారు అరుదు.

గౌరన నవనాథ చరిత్రలోని సారంగధరుని కథకును చేమకూర వేంకటకవి సారంగధర చరిత్రములోని కథకును చాల సామ్యము గలదు. గౌరన కావ్యమును చూచి చేమకూర వేంకటకవి తన సారంగధర చరిత్రను వ్రాసెననుటలో ఎట్టి సందేహము లేదు. ఎందు వలననగా గౌరన నవనాథ చరిత్రలోని భావముతో పాటుగా ద్విపద పాదములే చేమకూర వేంకటకవి పద్య సారంగధర చరిత్రలో పొదిగింపబడినవి. ఈ కవి కథా విషయమునందే గాక పద ప్రయోగమునందును గౌరనను అనుసరించినటుల స్పష్టమగుచున్నది. గౌరన సారంగధర కథలోని ద్విపదలు చేమకూర వేంకటకవి పద్య సారంగధర చరిత్రములో ఎట్లు చోటుచేసికొనినవో పరిశీలింతము :-

1. గౌరన సారంగధరుని తండ్రి పేరు రాజమహేంద్రుడని, అతడు మాళవ దేశములోని మాంధాతపురమునకు రాజు అని వర్ణించగా, చేమకూర వేంకటకవి కూడ గౌరన వలె రాజనరేంద్రుని మాళవాధిపతిగానే వర్ణించినాడు.

> " ... ...మాళవదేశంబు చొచ్చి
> ... ...
> ఏలిక రాజమహేంద్ర నరేంద్రుఁ
> డోలరు తక్కిన భూభుజల్లె
> ... ...
> దనర వసించు మాంధాతనుపురము
>
> (నవ. చ. పుట 24-25)

మహిని రాజనరేంద్రుడు మాళపపతి
రాజరాజనరేంద్రుడు రాజరాజు
సనఁగఁ జే రెన్నికకు నెక్కి యతిశయిల్లు
నింద్ర విభవుండు రాజమహేంద్ర విభుడు. (సా.చ. 1-3)

అదే విధముగా గౌరన రాజమహేంద్రునకు 'రత్నాంగి' యను పట్టపురాణి 'చిత్రాంగి' యను భోగసతి పుష్పసాయకు సామ్రాజ్యలక్ష్మి (పుట 39) వోలె నున్నదని చెప్పగా చేమకూర వేంకటకవి కూడ గ్రంథారంభముననే గౌరనవలె రాజునకు 'రత్నాంగి' యను కులసతియు, 'చిత్రాంగి' యను 'భోగకుటిల శిరోజాతిలక' మున్నట్లు పేర్కొనెను.

కల రాయిలరాయనికిం
గులసతి రత్నాంగి భోగకుటిలశిరోజా
తిలకము చిత్రాంగియు నన
నెలజవ్వను తిరుపురంబు జేందునిభాస్యల్ (సా.చ. 1-4) అని

2. చిత్రాంగి సారంగధరునిపై కినుక వహించి, అతనిపై నేరమారోపించి రాజునకు చెప్పు సందర్భమున గౌరన.

"ప్రాణేశ! నీకు
నీవిధంబంతయు నెఱిఁగింపఁ గోరి
నీవు వచ్చినదాఁక నిలిచితిఁ గాని
చావఁ బంతము నాకు సారంగధరుఁడు
వావిరిఁ జెయిఁబట్ట వచ్చిన యపుడె
నాకు మాపవు నీవు న్యాయంబు దప్పి
నీకుఁ గోడలి ముట్ట నింద వాటిల్లు
నరుగుము నీవు రత్నాంగి సంగతికి
సురత సౌఖ్యంబుల సొక్కింప నేర్చు (నవ.చ. పుట 59)

ఉ. ఇంతకుఁ గీర్తి రాఁగఁ ద్యజియించెద ప్రాణము దెంత యీవిధం
బంతయు నీకుఁ దెల్పుటకు నై యిటు లుంటిని నీదుపట్టి న
న్నెంతయు ప్రేమఁ బట్టి రమియించిన యప్పుడె మామ వైతినీ
కింతటనుండి కోడలఁ జూమీ నను ముట్టకు రాజశేఖరా. (2-232)

గీ. కలికి రత్నాంగి నీ కులాంగన రమించు
మించుమేడకు నరుగు మమ్మెయిఁగుఁ బోఁడి
పోఁడిమిగ నిన్ను రతిఁ దేల్చి పొందఁ జాలుఁ
జాలు నాతోడి గొడవ నీ కేల యధిప. (సా.చ. 2-233)

3. రాజమహేంద్రుడు చిత్రాంగితో నిన్ను అవమానము చేసిన వారెవ్వరని, సుతుడైనను తప్పక శిక్షించి నీయొక్క బాధను తీర్తునని చెప్పు సందర్భమున గారన—

దాని కిట్లనియె జందన గంధి నిన్ను
మానంబు గొనిన దుర్మార్గవర్తనునిఁ
గరుణమై సుతుఁడని కాచి పోనియక
పొరిగొలిపించి నీపొగులు వారింతు (నవ.చ. పుట 59)

నిను మానము గొను హీనుని
ననుమానము మాని సూనుఁ డనుమోహముచే
తను మానక తునుమాడుదు
వినుమా యణుమాత్ర మధ్య వెత వీడ్కొనుమా. (సా.చ. 2-237)

4. రాజమహేంద్రుడు కొలువు కూటమునకేగి కోలలవారిచే మంత్రులను బంధువులను, దొరలను, ఆప్తులను పిలిపించి, వారితో జరిగిన వృత్తాంతమును వివరించి చెప్పి, కార్య నిశ్చయము చేయుడని కోరగా వారు మారు మాటలాడక చిత్తరువులోని బొమ్మలవలె నిశ్చలముగా నుండిరి. అప్పుడు 'నయార్జితు'డను మంత్రి పాపు గరచిన ప్రేలును ఖండించవలెనని చెప్పెను. ఆ సందర్భమున 'మతిమంతు'డను మంత్రి రాజుతో పలికిన పలుకులు—

మనుజేశ నయశాస్త్ర మత మిది గాదు
ధనము వోయిన మనస్తాప మొందినను
దనయింట దుశ్చరిత్రము పుట్టినైన
వెలవెల్లనై వెల్లి విరివి గావింప
వల దనియెడి నీతి వాక్యంబు గలదు
తనయులు తమ పినతల్లు లింద్లకును

జనవున నొకవేళఁ జనుట తప్పేమి
తరుణులు తమచేయు తప్పులన్నియును
బురుషులపై (జూపి బొంకు సేయుదురు
కుసుమ సౌరభములు గుది (గువ్వవచ్చు
నిసుక బొమ్మల నీట నీ(దింపవచ్చు
....
....
ఆలిమాటకు రాము నడవులం బనిచి
జాలిఁ బొరలిన దశరథునిపగిది
తొడి(బడ(బుత్త్రునిఁ దునిమించి పిదపఁ
బొడము శోకాగ్నులఁ బొరలుదు వీవు (నవ.చ. పుట 61-62)

గీ. అధిప యిది శాస్త్రమతముగా దరసి చూడ
ధనము వోయిన ఘనమనస్తాప మయిన
నొకటి తనయింట దుశ్శీల మొదవిన నది
బయలు సేయంగఁ దగ దమనయము గలదు. (సా.చ. 2-243)

చ. చనవున నొక్కవేళ రభసంబు మెయిఁజా బినతల్లులిండ్లకుఁజా
దనయులు (ప్రేమతోఁ జనుట తప్పగునే తమచేయు తప్పు లె
ల్లను పగవారిపై నిడి చలంబున బొంకొనరింతు రెందు జ
వ్వనుల మనోగతు ల్దెలియువారిల నెంతటివారు గావలెఁజా.
(సా.చ. 2-244)

క. చెలిమాటలకై తొడి(బడి
ఖలుఁ డని సుతుఁ దునిమితేని కైకకొఁబుకుఁ గా
నలకు రఘురాము ననిచిన
యలదశరథుమాడ్కిఁ బిదప నడలుదువు సుమీ. (సా.చ. 2-252)

౧. రాజు సారంగధరునకు కరచరణములు ఖండింపుడని శిక్షవిధించిన వార్త విని రత్నాంగి రాజునొద్దకు పోయి మిగుల దుఃఖముతో—

పురము వెల్వడఁగొట్టి పొమ్మన్ననైన
నరిగి తాపసవృత్తి నడవులలోన
నాకులు భక్షించి నర్థి నుండెదము
నాకోడలును నేను నా కూర్మిసుతుఁడు
దూరభూములకైన నేఁ దొలఁగిపోయెదము
ఈరాజ్య భోగంబు లింతియే చాలు (నవ. పుట 70)

చ. అడవుల కేఁగి యాకలము లైన భుజించెద మయ్య దీమసం
బెడలఁగ దూరదేశముల కేనియుఁ బోయెదమయ్య కోడలుం
గొడుకును నేను రాచసిరికూటము లప్పుడె వచ్చె మాకుఁజా
ల్విడవుఁ డనంగదయ్య నవవిభ్రమమోహన కోమలాంగునిన్
(సా.చ. 3-73)

6. గౌరన సారంగధరునకు కరచరణములు ఖండించిన పిదప నాతడు విలవిల వాపోవుచుండగా నాతని రోదనము విని, ఈ ఘోరారణ్యమున అర్ధరాత్రి వేళ నింతగా విలపించుటకు కారణమేమని తలంచి, సారంగధరుని యొద్దకు వచ్చిన మత్స్యేంద్రనాథుని చక్కగా చిత్రించెను.

కులుచకెంజడల లోఁ గొప్పుగా నిడి
చిలుకొమ్ము లలవడఁ జెవి వెన్నెలలు
ఘనముగా నవలొత్తు భూతిమైనెల్ల
ననుపుగా నలఁది వీనులఁ గ్రొత్తమించు
దళుకొత్తు చంద్రకాంతంపుఁ గామాషు
అలవడ నించి కట్టాణి ముత్యములఁ
బోలఁజాలెడు శంఖ పూసలమాల
మాలికగాఁ బూని మఱి సమానంబు
గాళరుద్రాక్షలు గరుడపచ్చలును
జాలఁ గూర్చిన పేరు జాతిగాఁ బూని
కడునొప్పు పద్మరాగంబులడాలు
....
....

మిసమిసమని జిగి మీఱెడు పొడల
నొఱవైన యొడ్డాణ మొనర బిగించి
... ...
యాగిరి డిగ్గి యల్లల్లన.... ... (నవ.చ. పుట 82)

సీ. పెనఁచి కెంజడలు నెత్తిని దిండుగాఁ జుట్టి
సింగినాదము కొమ్ము చెంపఁ బెట్టి
పంచవన్నెల యోగపట్టె పొందుగ వైచి
పొలుపునిద్దపుమేన బూది పూసి
పొడల యొడ్డాణంబు నడుమున బిగియించి
వెలిపట్టుగంతపై నలవరించి
పెళ పెళ మనెడు బెబ్బులితోలు మొలఁ గట్టి
చికిలిలాతపుఁ గోలఁ జేతఁబట్టి

గీ. యక్షమాల సువస్తులకక్షిపాల
చెవుల నెలరాలకామాక్షి లవటుసీమ
సన్నవిడి గొడ రుద్రాక్షసరము లమర
గిలుకుఁ బావలు దొడిగి కుక్కలము డిగి. (సా.చ. 3-180)

7. గౌరన 'నవనాథ చరిత్ర'ములో మత్స్యేంద్రనాథుడు సారంగధరునకు కరచరణములు మొలపింపజూచిన విధమును కన్నులకు కట్టినట్లుగా వర్ణించెను. చేమకూర వేంకటకవి కూడ ఈ భావమును ఇట్లే తెలిపెను.

నయమెక్క మొండ్లను నాల్గింటియందు
నయముగ రంగవర్ణంబులై మొలచెఁ
గరములుఁ బదములుఁ గమనీయలీల
నెరుపులై యున్నజాడెఱిఁగి యాతనికి
నరువార చౌరంగి యనునామ మొసఁగి (నవ.చ. పుట 95-96)

గీ. నాఁడు నాఁటికి నేరీతి నడవ నేర్పఁ
గొన్నినాళ్లకు నలవడి కొంకు దీఱి
లెస్సలై కరపదములు లీలఁ దనరఁ
బ్రేమఁ జౌరంగి యనియెడి పేరొసంగి. (సా.చ. 3-258)

గౌరన చేమకూర వేంకట కవులిరువురు కూడ సారంగధరునకు మత్స్యేంద్ర నాథుని అనుగ్రహము వలన కరచరణములు మొలచినట్లుగను, అతనిచే 'చౌరంగి' యని నామకరణము చేయబడినట్లు వ్రాసిరి.

ఈవిధముగా గౌరన నవనాథ చరిత్రములోని సారంగధర కథలోని భావమును చేమకూర వేంకట కవిగై కొని కొన్నిచోట్ల గౌరన ద్విపద భాగములనే పద్యములుగా మలచెను. కాని గోరక్షుడు ప్రకట సమాధి నుండి మేల్కొని తన ఆలమందలవైపు బయలుదేర సంకల్పించెను. గురునాజ్ఞ కోరగా ఆ పుమర నేల గలసినట్లు చెప్పెను. అయినను మత్స్యేంద్రుడు 'చౌరంగి గోరక్షులు' గల ఖ్యాంతిని నిర్మూలింపు నిమిత్తము వారితో 'మీ పురంబును రాజు మీ గోకులంబు నేపారవీక్షించి యేగిరండని' (పుట 114) చెప్పి పంపెను. వారు వచ్చి చూడగా మాంధాతపురమంతయు జనశూన్యమైనది. ఈ సంసార సుఖము నీటి బుగ్గల కంచెను మిక్కిలి నిస్సారమైనదని వారికి తోచెను. వారు తిరిగి మత్స్యేంద్రనాథుని యొద్దకు వచ్చి అతడు చెప్పినట్లే తమదుర్మోహము పటాపంచ లైనట్లు తెలిపినటుల గౌరన తన కావ్యములో వ్రాయగా చౌరంగికి ఖండిత కరచరణములు మొలచిన తరువాత మత్స్యేంద్రనాథుని అనుజ్ఞ తీసికొని తన తల్లిదండ్రుల యొద్దకు వెళ్లి వారిని చూడగా, వారు అతనిని రాజ్యమేలు కొనుమని చెప్పగా, నాతడు తనకు మత్స్యేంద్రనాథుని కరుణ వలన యోగ సామ్రాజ్యము లభించినదని, దానికి మించిన సుఖములు లేవని, తాను రాజ్యభోగేచ్ఛ చేత నిటకు రాలేదని తెలిపి, వారికి 'జ్ఞాన మార్గంబు దెలిపి వారి ధన్యులుగ జేసి' (పుట 3-266), వారికింకొక కుమారుడుద్భవించునని భవిష్యము చెప్పి తిరిగి గురువు దగ్గరకు వెళ్లిపోయినట్లు చిన్న మార్పునుచేసి వేంకటకవి తన సారంగధర చరిత్ర కావ్యమును ముగించినాడు.

మత్స్యేంద్రనాథుని కృపవలన సిద్ధుడై 'చౌరంగి' యను నామమున ప్రసిద్ధిచెందిన సారంగధరుని కథ పలు ప్రాంతములలో, పలు విధములుగా ప్రచారమునందున్నది.

"సారంగధర కథ రాజమహేంద్రవరముననే, రాజరాజనరేంద్రునింటనే జరిగినదనియు, దేశము మాత్రము మాళవ దేశమనియు వేంకట కవి అనందిగ్గముగా

చెప్పినాడు. దీనిని బట్టి సారంగధర చరిత్రమునకును, ఆంధ్రదేశమునందలి రాజమహేంద్రమునకును, దానికధిపతి యగు రాజరాజనరేంద్రునకును సంబంధము కల్పించు కథలు వేంకట కవికి పూర్వమే జన సామాన్యమున ప్రబలి యుండినవని యనుమానింప వచ్చును. చిరకాలానుగతమగు ఈ కథకు వ్యతిరేకముగా వ్రాయ లేక, సత్యమును పూర్తిగా కప్పి పుచ్చలేక వేంకటకవి ఇట్లు అసందిగ్ధముగా వ్రాసి యుండు నని డాక్టర్. జి.నాగయ్య గారు తన ద్విపద వాఙ్మయమున వ్రాసెను.

గౌరన సారంగధరుని భార్యపేరు మంగళాంగి అని చెప్పగా వేంకట కవి మంజువాణి యని పేర్కొనెను. కానివీరిద్దరి కావ్యములలోను ఆమెకు దేమాత్రము ప్రాముఖ్యము లేదు. సారంగధరునకు శిక్ష విధించినపుడు దుఃఖించిన వారి 'జాబితా'లో కూడ నామెను పేర్కొనలేదు. కాని రెండు కావ్యములలోను రత్నాంగి రాజుతో నీవు సారంగధరునకు శిక్ష విధింపనియెడల నాకొడలు, నేను నా కుమారుడు దూరభూములకు తొలగి పోయెదమని చెప్పెను.

గౌరన ద్విపద నవనాథ చరిత్ర
హరిశ్చంద్రోపాఖ్యానములలోని సామ్యములు

"చతురసామాన్య లక్షణ చక్రవర్తి" (హరి - 324), "సరస సాహిత్య లక్షణ విచక్షణుడు" (న.చ. - 5) అను బిరుదములను పొందిన గౌరన హరిశ్చంద్రోపాఖ్యాన, నవనాథ చరిత్రములను ద్విపద కావ్యములుగా రచించెను. ఈ రెండు కావ్యములలో అనేక సందర్భములందు పెక్కు సామ్యములు కలవు. కొన్ని చోట్ల నొక కావ్యములోని వాక్యములును, ద్విపద పాదములును మఱియొక కావ్యములో కనబడుచుండును. ఒకే ఘట్టమును లేదా సదృశమైన ఘట్టములను వేరువేరు కవులు వ్రాసినప్పుడే సామ్యములు తప్పనప్పుడు ఒకే కవి వ్రాసినచో ఇక చెప్పవలెనా?

గౌరన హరిశ్చంద్రోపాఖ్యాన - నవనాథ చరిత్రములలోని సామ్యములు :-

1. నవనాథ చరిత్రములోని శ్రీశైల భిక్షావృత్తి మఠాధిపతియగు ముక్తికాంత భిక్షావృత్తి రాయని కొలువుకూటమును వర్ణించు సందర్భము హరిశ్చంద్రోపాఖ్యానములోని దేవేంద్రుని సభ వర్ణనను బోలియున్నది.

"కలిగి నానాధూపగంధ బంధురముఁ
బొలుపొంద యవనికాభోగ భాసురముఁ
గర్పూర చందనకాశ్మీరమిళిత
దర్పసారాంబుసిక్త ప్రదేశంబు
నై దీపావళిఁ బర్వ నతులిత ప్రభల
దేదీప్యమాన మై తిరముగా మెఱయు
నిరుపమనిజసభానిలయంబునందుఁ
బరఁగు చింతామణి భద్రపీఠమునఁ
దనర నాసీనుఁడై ...." (పుటలు 14-15 హ.రి)

'తనర విచిత్ర వితాన రమ్యమును
కన దుదంచిత హేమ కలశ భాసురము
కర్పూర హిమజల కాశ్మీరమిళిత
దర్పసా రాంబుసిక్త ప్రదేశమును
దపనీయ జాల కాంతరగత ధూప
విపుల సౌరభ సమన్విత గంధవాహ
వాసిత దశదిశాఁవలయంబు నగుచు
భాసిల్లు నిజసభా భవనంబునందు
శ్రీసముజ్జ్వల రత్న సింహాసనమున
నాసీనుఁ డై ... . (నవ.చ. 3-4)

2. నవనాథ చరిత్రమున మీననాథుడు తన శిష్యులతో కలిసి హిమవంతము నకు పోవుచు మార్గమధ్యమున చూచిన గంగానది వర్ణన హరిశ్చంద్రోపాఖ్యానములో

హరిశ్చంద్రుడు కాశికి పోవుచు మార్గమధ్యమున గంగానదిని చూచుటను తలపించు చున్నది.

"సరససైకతసీమ గాంగ
సురుచిరం బగుమేటిసుడి నాభి గాంగ
గర మొప్పుచిఱుతరంగలు వళుల్ గాంగ
నునుదీంగనాచు లేనూంగారు గాంగ
నెనయ జక్కవలు పాలిండ్లును గాంగ
జెలువంపునిసములు నేతులు గాంగ
వెరిదమ్మి వదనారవిందమ్ము గాంగ
గలికిబేటిసలు వాల్గన్నులు గాంగ
నెలకొన్న జలవేణి నెఱివేణి గాంగ
సరవిఁ దెల్లనగెడు జలకణ పంక్తు
లరు దారుమౌక్తికహారముల్ గాంగ (హరి. 2-157, 158)

"అరినీలకుంతలి నావర్తనాభిఁ
గమనీయ చక్రవాక స్తనింజారు
కుముద గంధిని బిసకోమలహస్త
సతులశైవాల రోమావళీ కలిత
నవసముస్సుత సైకతాంచితజఘనఁ
గలహంసగతి మందగతిజలజాస్య
లలిత శీకర హారలతికా సమేత" (నవ. చ పుట 201)

3. నవనాథ చరిత్రములో మీననాథుడు తన శిష్యులతో కలిసి హిమవంతము నకు పోవునప్పుడు మార్గమధ్యమున కాశిని దర్శించుట, 'హరిశ్చంద్రో పాఖ్యానము'లో హరిశ్చంద్రుడు కాశికిపోవుచు ఆ కాశీక్షేత్ర మహిమను చంద్రమతితో చెప్పుటను పోలియున్నది. కాశీవర్ణనము రెండు గ్రంథములందు ఇంచుమించు ఒకేవిధముగా నున్నది.

"వామాక్షి విప్రుని వధియించునతఁడు
కామాంధుఁడై తల్లిఁ గదిసినయతఁడు
నుడుగక సురఁ ద్రాగు చుండెడునతఁడుఁ

దొడరి సువర్ణంబు దొంగిలునతఁడుఁ
వనితల శిశువుల వధియించునతఁడుఁ
గినుకమై ధేనువుఁ గెడపిన యతఁడుఁ
గొండీఁడు గృహదాహకుఁడు గరదుండుఁ
జండాలు డఖిలదూషకుఁడును మఱియుఁ
క్రిమి పశు మృగ పక్షికీటాది జంతు
సముదాయమైన నిచ్చట మృతిఁ బొంది
మిన్నేఱుజడలును మిక్కిలిగన్నుఁ
గ్రొన్నెలపువ్వును గుత్తుకనలుపుఁ
బులితోలు కాసెయుఁ బుసుకకంచంబు
వలుఁదశూలము నస్థి వనమాలికయును
గలయిత డాతడై కమనీయరత్న
కలితమై తలఁచినకడలనే మెలఁగు
నతుల విమానంబు నందు దన్నెలమిఁ
బ్రతిదినంబును ససంభ్రమముగాఁ గదిసి
....
....
నునుచుఁ జిత్రంబుగా నచ్చటి మహిమ
మన మార నాచంద్రమతికిఁ జెప్పుంచును (హరి. 2-160-161)

"వినుఁడు విప్రునిఁ దెగవేసినవాఁడు
అనిశంబు అనృతంబు లాడెడువాఁడు
గురుదేవతాదూషకుఁడు కృతఘ్నుండు
పరసతిలోలుండు బాలఘాతకుఁడు
కామించి గురుపత్నిఁ గవసినవాఁడు
తాపసంబునఁగల్లు ద్రావినవాఁడు
మొఱఁగి సువర్ణంబు మ్రుచ్చిలినతఁడు
తెఱపల గోవులఁ దెగటార్చునతఁడు
విరసంబు తలకొని విషమిడునతఁడు
కెరలి యింగలమును గీలించువాఁడు

ఖలుఁడును నాదిగాఁగల పాపరతులు
సొలవక వచ్చి యిచ్చోట మృతిఁబొంది
కన్నువినుకలి కంకణమును దమ్మి
గన్న పాపనిష్క్రతి కంచంబు నలఁతి
వెన్నెలపువ్వును వెడవింటి జోదుఁ
దిన్నట్టి కన్నును ద్రివిధము గాఁబు
నేఱును మెడకప్పు నెమ్ములపూస
పేరుగావించిన బెబ్బులి తోలు
....
....
నలపడ విహరింత (రు) ....'' (నవ. చ. పుట 202-203)

4. హరిశ్చంద్రోపాఖ్యానములోని కాశీవిశ్వేశ్వరుని నగరు వర్ణనము నవనాథ చరిత్రములోని శ్రీశైల మల్లికార్జునుని ప్రాసాదవర్ణనము అదే ఇదియను నంతగా పోలియున్నవి.

ధవళగోపుర చతుర్ద్వారబంధురము
ప్రవిమల ముక్తాత పత్ర సుందరము
నరుణవితాన రమ్యమును సమీర
తరళిత వృషభ కేతన భాసురంబు
మణిరంగవల్లికా మంట పోజ్జ్వలము
ప్రణుత గుగ్గులు ధూప పటలవాసితము
పటహా భేరి శంఖ పణవ మృదంగ
పటు ఘంటికానేక బహువాద్యరవము
కాంతా సమర్పిత కర్పూరశకల
కాంత నీరాజనకాంతి శోభితము
నగణిత కనక కుంభాభిరామంబు
నగు విశ్వనాథ మహాదేవునగరుఁ (హరి. పుటలు 161-163)

"ధవళ గోపుర చతుర్ద్వారబంధురము
ప్రవిమలముక్తాత పత్రరాజితము

సరుణవితాన రమ్యమును సమీర
తరళిత వృషభ కేతన భాసురమును
మణిరంగవల్లికా మంటపోజ్జ్వలముఁ
గ్రుంభితనాధూప పటలవాసితముఁ
గాంచానమర్పిత కర్పూరకళిక
కాంతి నీరాజన కాంతిశోభితముఁ
బటహభేరీశంఖ పణవమృదంగ
పటుఘంటికాముఖ్య బహువాద్యరవము
నైన శ్రీమహామల్లికార్జున నగర (నవ. చ. పుట 219)

రెండు వర్ణనలు శివునిగురించినవే కనుక హరిశ్చంద్రోపాఖ్యానములోనిచే ఇచటకు తెచ్చుకొన్నాడు గౌరన.

5. నవనాథ చరిత్రములోని వంచక పురోహితుని ఆకారవర్ణనకు, చేష్టలకు, హరిశ్చంద్రోపాఖ్యానమునందలి కాలకౌశికుని వర్ణనమునకు పోలికలున్నవి. ఈ వంచకపురోహిత పంచాంగ బ్రాహ్మణుల ఆకార చేష్టలను ఆధారముగా గొని గౌరన తన రెండు కావ్యములలో చక్కని హాస్యరసమును పోషించినాడు.

''పేలు రాలెడునిగ పెడతలఁ గణితి
పిల్లి కన్నులుఁ గుబుసీఁచుమీనములు
సుల్లిగడ్డంబు నక్కుగ్రదృష్టియును
దళమైనపట్టె వర్ణనములు వ్రేళ్ల
నులిచిన దర్భలు నుదిటిపై బొరుసు
నోరుగునోరును వెలి కుటికినపండ్లు
యరవి దోవతియు పంచాంగంబు మూష్టిఁ
బరఁగిన కరతిత్తి పత్రాల సంచి'' (హరి. పుట 186)

'పొడవైన పెసుబొల్లి బొట్టును మొదలఁ
జెడసి రాలుచున్న పెడతల నరల
దులిచినసికయు సందులఁబొఁకు వట్టి
బలువు గప్పిన గొగ్గి పండ్లును బిట్టు

పసికి కంపెసఁగెడి బడబాకినోరు
పెనుప చెప్పులఁగుఱు పీఁచు గడ్డమును
బడుగు మేనయుఁ జెక్కపైఁ బులిపిరియు
సులుకుపొట్టును మేన నొదవిన దద్దుఁ
పిల్లికన్నులు బల్ల పెరిఁగినకడుపు
గిల్లచూపులుఁ గాల గిరికొన్న బొద్దు
నొరిబొట్టు గూనివీఁపును బుజ్జుముక్కుఁ
గలుకును మెడకిందికంతియు నీచ
దోలున పెఱుఁదును బుస్తుదోవతియు
నాయ జంక నిడిన దర్భసంబెలయుఁ
గోలయుఁ గుఱుమెట్లు గొడుగును సుటికి
పేరికెయును ముళ్లు బెట్టిన జంధ్య
ములును బంచాంగంబు ముష్టియుఁ జిల్లు
రాలసిన ఏరత్తియును వలవడగ''   (నవ.చ. 149-150)

8. పంచక పురోహితుడు మందసములోనున్న భల్లూకమును రాకుమారి యని భావించి యామెకు తనపై ప్రేమ కలుగుటకై చెప్పినమాటలు హరిశ్చంద్రోపాఖ్యానములో (ద్వితీయాశ్వాసము) హరిశ్చంద్ర చంద్రమతులను తనచే విక్రయించుకొనుటకు పూర్వము కాలకౌశికుడను విప్రునిలో పొడమిన దుశ్చింతలను స్మరణకు దెచ్చును. హరిశ్చంద్రోపాఖ్యానములోని కాలకౌశికుని వృత్తాంతమును పంచక పురోహితుని మాటలు స్మరణకు దెచ్చును.

''ప్రేతదాహకునిగాఁ బిలువ రెవ్వరును
గ్రాఁతిగా వెడలింప బడుగులు లేవు
బొమ్మరాకాసుల భోజనమ్ములకు
రమ్మని ప్రార్థింప రాఁడొక్కఁ డుండు
పిండివంటలు నెయ్యి బెల్లంబు పప్పు
గండశాంతులఁ దృప్తిగాఁ దిన లేదు
సప్తకంబులఁ బాయసము నెయ్యి పెరుఁగు

తప్తాస్థగా జుట్టి త్రేస్వంగ లేదు
కడికడి కొక మాట గ్రహణకాలమున
పడి పీడ దోపతి వదిలించుకొనుచు
బరు లుల్చఁ బృష్ఠోష్ఠ పర్యంతముగను
బెరుఁగువంటకము పేర్పెడు దిన లేదు (హరి. 186-187)

"బడుగులు వెళ్లింతు, బ్రహ్మరాక్షసికిఁ
గుడుతుఁ బీనుఁగు మోచి కొంపోదుఁగాల
పురుషము సుభయతో ముఖి మృతిశయ్య
మరిమేషియును మృత్యు మహిషియు లవణ
తిలపిష్ట గుడఘృత ధేనుకార్పాస
తిలపర్వతంబును దిలవర్తికయును
గృష్ణాజినము నాల కృత్తియు నార్ద్రి
కృష్ణాజినంబనఁగీర్తింపఁ బడిన
ధరియింపరాని దుర్దానముల్ గొందు
ఖరకిరహిమకర గ్రహణకాలములఁ
గడికి నొక్కొక్క నిష్కముచేత నిడఁగఁ
గుడుతును బులగము కుత్తుకమోవ
....
.... నెయ్యియుఁ లప్పుఁ
బాకంబు రొట్టెలుఁ బంచదారయును
గండమండెఁగలును గారెలు నేత
వంటినట్లును నాన వాలపాయసము
లడ్డువంబులును బెల్లంబుబూరెలును
ఇడ్డెనల్ కుడుములు.... ...." (నవ. చ. 153-154)

పంచకపురోహితుడు మందసములోనున్న భల్లూకమును రాజపుత్రిక యని తలంచి, యామె తనకిక దక్కినదని భావించి పట్టరాని సంతోషముతో సాముచేయుచు, చప్పట్లుకొట్టి ఆడుచు 'పగ్గు కోతికి సివము వచ్చిన రీతిగా'

ప్రవర్తించిన విధము హరిశ్చంద్రోపాఖ్యానములో చంద్రమతితోబాటు ఆమె పుత్రుసహిత తనకు వేలములో దక్కినందున కాలకౌశికుడు సంబరపడిన విధమును తలపించును. గౌరన కాలకౌశికుని ఉత్సాహమును ఇట్లు వర్ణించెను.

"వెక్కిరించుచు(గోల విసరుచు నోరు
వెక్కసంబుగ విచ్చి వెడనవ్వు నవ్వి
గంతులు వైచుచు(గరతాళగతుల
సంతసంత నాడుచు నంతట(బోక
పదుగు లాల్పగ(జుట్టు(బరువులు వాటి
తిరుగ(గి చూచెడివారి(గదల(దోలుచును
బలువిస్వరంబుల(బసనలు గొన్ని
చెల(గి త్రప్పలు మీద(జిలుక(జెప్పుచును
జెనటి గో(తికి వీర్ల శివమెత్తినట్లు (హరి. 205)

"సాము చేయుచు మల్ల విసరచుచు(గోల
పేహాటు విసరుచు విస్తూప మెస(గ(
బసనలు చెప్పుచు బ్రమసి పొఱలుచును
గునియుచు(జప్పట్లు గొట్టి యాడుచును
వెగ్గలంబుగ నోరు విప్పి నవ్వుచును
వగ్గు కోతి(కి సివము వచ్చిన రీతి" (నవ. చ. 150)

8. గోరషని శిష్యుడగు గోరక్కుదెన్నియో దేశములందు పర్యటించుచు సౌరాష్ట్ర సోమేశుని యాలయమునకరిగెను. ఆదేవుని దర్శించుటకై వచ్చిన యామండలాధీశ్వరుడతనిని నటనుండి పల్లకిలో తన పట్టణమునకు కొనిపోవుచుండెను. మార్గమధ్యమున నారాజు చూచిన సరోవరము హరిశ్చంద్రోపాఖ్యానములో హరిశ్చంద్రుడు విశ్వామిత్రుని ఆశ్రమమునకు పోవుచు అడవిలో చూచిన సరోవరము ఒకే తీరుగా నున్నవి.

"కమనీయ విలసిత కమల కల్హార
కుముద నీలోత్పల కుసుమ సుగంధ
మధుకర ఘన సమ్మదకరమ్ముదుల

మధుతర సంగీత మహిత తరంగ
లలితడోలా కేళిలాలస చక్ర
కలహంస బక బిస కంఠికా క్రౌంచ
సరస టిట్టిభ మద సారసప్రముఖ
పరజల ఖగకుల ధ్వనుల నింపెసఁగ
సారలామజ్జక జలద కచ్ఛార
సౌరభవాసితసలిలమై చైత్ర
దర్పితవన దేవతా కరస్ఫటిక
దర్పణంబునుబోలెఁ దనరారుచున్న
కొలను గనుఁగొని కువలయేశ్వరుఁడు''　　　(హరి. 49-50)

''వీచికాందోళన వికచారవింద
కుముద నీలోత్పల కుసుమపరాగ
సముదయ వాసిత సలిలమై విపిన
దేవతా కరతల స్థిత దర్పణంబు
కైవడిఁ గడునొప్పు కమలాకరంబు''　　　(నవ. ద. 255)

9. శ్రీశైలమునందు కోతులు వృద్ధమునులకు ఫలపుష్పముల నొసగుట, కోకిలములు పంచాక్షరీ మంత్ర పఠనమొనరించుట, చిలుకలు బ్రహ్మ మంత్ర జపముచేయుట, పాములు రంధ్ర ద్వారములలో సంతోషముతో తలలెత్తి ముని కుమారులు చేయు సామగానముల నాలించి సొక్కియాడు చుండుట మొదలగు వాని వర్ణనము హరిశ్చంద్రోపాఖ్యానములోని విశ్వామిత్రుని ఆశ్రమ వర్ణనను పోలియున్నది. ఈ రెండు గ్రంథములలో మునుల పుణ్యాశ్రమములలో మృగములు పక్షులు పరస్పర వైరభావమును విస్మరించి స్నేహ భావముతో మెలగుచుండుట కన్నులకు కట్టినట్లుగా వర్ణితమైనది,

''చల్లనినీడల జాతివైరంబు
చెల్లను విడిచి పేరెలమితోఁ బొదలి
కొదమ సింగములను గోరి తుండముల
ముదమున నొయ్యనఁ బుడుకునేనుఁగులు
వాని చెక్కుల తీట వక్రనఖాళిఁ

బూని గోఁకుచు నున్న పులులను వాని
కూనలకును జన్నుఁగుడిపెడు లేళ్లు
వానితోఁ జెరలాడ వచ్చు రేఁచులను
వానితోఁ గ్రీడించి వఱలు ముంగిసలు
వానితోఁ గ్రాకెడు వరపన్నగములు
వానికి నీడగా వాలు నెమిళ్లు
వానివీఁపులమీఁద వచ్చు పిల్లులను
వానిప్రక్కలఁ గూర్కువర మూషికములు
వీనుల కెంతయు విన నింపు గాఁగ
సామంబు లలవడఁ జదువు కోవెలలఁ
గామించి మినుకులఁ గఱపుచిల్కలును
గలయఁ గమ్మనియాజ్య గంధముల్ మేన
నొలయంగ వెదచల్లు హోమధూమములఁ
గలుగు విశ్వామిత్రు ఘనతపోవనము'' (హరి. పుటలు 48-49)

''ఎలుకలఁ బిల్లులు నెలమిమైఁ గూడి
పులులను గోవులఁ బొందొంది పొసఁగ
సింగంబులును గరిశ్రేణులెసంగ
ముంగిసలును సర్పములును బొందొంచి
గడిఁది రేచులు శశకములును గదిసి
వడిమీఱు లేళ్ల శివంగులఁ గదిసి
బలుసాళువములును బక్షులఁ దొరసి
చెలఁగ నచ్చెరువంది శిష్యులందఱును
మదమాఱఁ గరముల మొగిచి యిట్లనిరి
....
....
మునుల పుణ్యాశ్రమంబులఁ గల్గు ప్రాణు
లనిశంబు వైరమనోన్యంబునొందఁ'' (నవ. చ. 165)

ఇందులో కవి పరస్పరవైరభావముగల జంతువులను ఒకే పాదమున నిలిపి, చెప్పదలచిన అర్థమును రచనద్వారా చూపినాడు. హరిశ్చంద్రోపాఖ్యానమున

వైరభావముతోనున్న జంతుజాలము నొకదానితోనొకటికి లంకెవేసి, మంచి చిత్ర పటమును కవి మన కనులముందుంచినాడు.

2) గౌరన శ్రీశైల పర్వతమును వర్ణించుచు అచ్చట కోతులు వృద్ధ మునులకు ఫలపుష్పములనిచ్చుట, చిలుకలు బ్రహ్మమంత్ర జపము చేయుట, కోకిలములు పంచాక్షరి మంత్ర పఠనము చేయుట మొదలగువాని వర్ణనము గావించి శ్రీశైల క్షేత్రమాహాత్మ్యమును చక్కగా సూచించినాడు.

"పొగడొందు ఫలదళ పుష్పమూలంబు
లొగి వృద్ధమునులకు నొసఁగు కోఁతులను
మరిగి పంచల బ్రహ్మ మంత్రజపంబుఁ
బరుపడిఁ బలికెడుబాలకీరములఁ
బంచాక్షరీమంత్ర పఠనమ్మైఁ బొందు
పంచమశ్రుతిసేయు పరభృతంబులను
గ్రందుగాఁ బథపరిశ్రాంత మానసుల
నిందింద రందు మీరట మహీజముల
నీడల నొక్కింత నిలువఁదీపండ్లు
వేడుకఁ గొండను విహగసంతతులఁ
బరమేశ్వర ధ్యాన పరిణతానంద
పరిపూర్ణచిత్తులై బాహ్యంబు మఱచి
యున్న యోగీంద్రుల నొడళులఁ గదిసి
నున్నని మేనుల నూల్కొను తీఁట
నపహరింపగ రాయు హరిణపోతములఁ
దపసులుచోప రంధ్రద్వారములను
ముదమునఁ దలయెత్తి ముని కుమారకులు
చదువు మనోహర సామ గానములఁ
గన్నుల విని సొక్కు గదలుకొనంగఁ
బన్నుగా నటియించు పన్నగంబులను
....
....

దాటుసేయుచు నాకసంబున వచ్చు
మేటినమల్లను మృదువాక్యసరణి
శివపరాయణములు సేయు సద్భక్త
నివహంబులకు నిజ స్నిగ్ధచ్ఛాయంబు
లొరగుగద్దియలుగా నొగి నిశ్చలతల
వరలు బెబ్బులుల'' (పుటలు 217-218)

10. నవనాథ చరిత్రములోని రాజమహేంద్రుని భోగసతియగు చిత్రాంగి సౌందర్య వర్ణనము హరిశ్చంద్రోపాఖ్యానములోని మతంగ కన్యకల (మాతెతల) సౌందర్య వర్ణనను తలపించుచున్నది.

''రతినాయకుని యాజ్ఞ ఉంతుగాఁ జాటు
గతి నందియలు గల్లు గల్లన మ్రోయ
మొలనూళ్ల గజ్జల మ్రోఁతకు రత్న
కలితకంకణములు గమకంబుఁ జూప
దంతకుందంబుల తళుకులు మెఱసి
వింతగాఁ జెక్కుల వెన్నెలల్ గాయ
రాజిల్లునునుఁబట్టుఱవికలమీఁదఁ
దేజుమై నాణిముత్యపుఁ జేరు లమరఁ
దెలిమోము లఁబదోఁపఁ దిగిచినఁ గావి
జిలుఁగుముసుంగులోఁ జెంగల్వరేకు
లొనపరిగాఁ దోపి యున్న కల్హార
కుసుమగంధంబు లాగుబ్బగా నొలయ
మృదులగోరోచనమృగనాభిసంకు
మదవిమిశ్రిత వక్త్రవిమలయజతిలక
నవఘర్మకణముల నఖరాంకురముల
నివురుచు సాంజననేత్రాంచలముల
సొలపునఁ జూపుచు సోలి యంతంత
నిలుచుచుఁ జనుదెంచి .... (హరి. 60-62)

గమకించి యందెలు ఘల్లుఘల్లనఁగ
మొలనూలురంతుగా మ్రోయ మాణిక్య
కలితకంకణఝుణత్కారంబు లెసఁగ
నొసపరి బాగుగా నొదవిన నడల
దుసికిలఁ బాఱి సంధులనాభిదోఁప
దిన్నని నూఁగారు తీగె చూపట్టి
యన్నువ నెన్నడు మందంద వణఁక
గొబ్బునఁ బయ్యెద కొంగు ధ్వాలంగ
గుబ్బచన్నుల మించు గురువులు దాఁటి
తరళహారంబుల తళుకులు చెదర
నెరయు వెన్నెలగాయు నెఱినవ్వు దోఁప
ఘనరత్న తాటంక కాంతులు వొలయఁ
గనుఁదోయి మెఱుఁగు దొక్కని చోట్లఁద్రొక్క
ముద్దుఁగ్రుమ్మడి వీడి మొనగోర లీల
దిద్దిన కస్తూరి తిలకంబు గరఁగ
సీమంత మౌక్తిక శ్రేణి నెమ్మోము
తామరపువ్వుపైఁ దళతళలాడఁ
గురులు తూఁగంగను గ్రొన్నెలసోగ
మరువంపు రెమ్మ మన్మథుకరవాలు
చిత్తరురూపును చెంగల్వ జోక
మత్త చకోరంబు మలయు క్రొమ్మించు
రతిపువ్వుఁబోడి భారతి ముద్దు చిలుక
లత యనఁ బసిఁడి సలాకన నొప్పు
గరువంబు మురువును కలికితనంబు
మురిపెంబు నొయ్యారమును దడబడఁగఁ
గలహంస నడకల కస్తూరిమృగము
పొలసిన లీల నపూర్వవాసనలు
కలసి కదంబింపఁగా నరుజూచి
వలచి యేతెంచు నూర్వశి చందమునను
వచ్చు చిత్రాంగి .... (నవ. చ. 43-44)

ఇట్లొకే కవి వ్రాసిన రెండు కావ్యములందును ఒకే కవితా శైలి కన్పించుట సహజమే. కాళిదాసాదులందు నింతే. పూర్వ కావ్య శైలీ వర్ణనాదుల పరకావ్యములందు కవికి తెలిసియో తెలియకయో జాల్వారును, అదే పద్ధతి గౌరన కావ్యములందును కన్పించును.

గౌరన నవనాథ చరిత్ర - చామరస కన్నడ ప్రభులింగలీలె - పిడుపర్తి సోమనాథుని ద్విపద 'ప్రభులింగ లీల' లలోని సామ్యములు

నవనాథ చరిత్ర పంచమాశ్వాసములోని 'గోరక్ష—అల్లమ ప్రభువుల కథను, చామరస ప్రభులింగలీలె (క్రీ. శ. 1430) (కన్నడము) త్రయోదశ గతికి (అశ్వాసమునకు) మరియు పిడుపర్తి సోమనాథకవి ద్విపద 'ప్రభులింగలీల' (క్రీ.శ. 1530-1560)లోని గోరక్షునిగతి, ముసులగతికిని సన్నిహిత సంబంధము కలదు. గోరక్షుడు శ్రీశైల దృశ్యములను చూచినట్లు చామరస మఱియు పిడుపర్తి సోమనలు వర్ణించిరి. అల్లమ ప్రభువు శ్రీశైల పర్వతమున సంచరించుచుండగా, "గోరక్షుడెంబ సమస్త సాధకను ("గోరక్షుడు సమస్త సాధకుడు) అగపడినట్లు చామరస పేర్కొనెను. (షట్పది 380). గోరక్షుడు శ్రీశైల పర్వతమున సంచరించుచు ఒక గుహనునివాసముగ చేసికొని "మహిత యోగానందమగ్నుడయ్యె"నని గౌరన వ్రాసెను.

'కన్నడ ప్రభులింగలీలె' ప్రకారము అల్లమప్రభువు బళ్లిగావె (బెళ్గాము) నుండి సొన్నలాపురము, కళ్యాణపట్టణము మీదుగా శ్రీశైలమునకు పోయెను. ఆ కాలమున ఈ మూడును మతోద్ధరణ కేంద్రములుగా నుండెను. సిద్ధరామయ్య కర్మ యోగతత్పరుడై సొన్నలాపుర క్షేత్రపతిగా నుండెను.

జనవనభక్తి యోగతత్పరుడై కళ్యాణపట్టణ క్షేత్రపతిగా నుండెను. పరశివ మూర్తిగా ప్రసిద్ధి చెందిన అల్లమ ప్రభువు జ్ఞానయోగతత్పరుడై బళ్లిగావె, బనవస ప్రాంతములకు క్షేత్రపతిగా నుండెను. కర్మ, భక్తి, జ్ఞాన మార్గములను కళ్యాణ పట్టణములో ఏకముచేసి, వీరశైవ మతోద్ధరణ కార్యము నిర్వహించుటమే ఉత్తమమని అల్లమ ప్రభువు భావించినట్లు తోచును. ఈ కారణముచేత అతడు సొన్నలాపురమునుండి కళ్యాణ పట్టణమునకు వచ్చి, శివానుభవ గోష్ఠికి అధ్యక్షత వహించెను. అతడు శైవ మతమునకు సంబంధించిన కర్మ, భక్తి, జ్ఞాన శాఖలను ఏకీకృతముచేయ సంకల్పించినట్లు దీనినిబట్టి స్పష్టమగును. అతడు శైవమత శాఖల సంఘటన కర్తగా గోచరించును *

గౌరన 'నవనాథ చరిత్ర' పంచమాశ్వాసములో అల్లమ ప్రభువు కళ్యాణకటకమునుండి శ్రీశైలమునకు వచ్చినట్లు వర్ణింపబడెను. "ఈ వసుంధర నెవ్వరెవ్వారలెట్టి, యాచారమొనరింతు రట్టివారలకు నాచరిత్రకు దగునటువంటి సుప్రసన్నత గృపజేసి చరియించుట" అతని ఆగమనోద్దేశ్యమైనట్లు గౌరన తెలిపెను (పుటలు 219-220). ఈ సందర్భములో అతడు చేసిన శ్రీశైలపర్వత వర్ణనకును, చామరస చేసిన వర్ణనకును మఱియు పిడుపర్తి సోమన చేసిన వర్ణనకును సన్నిహిత సంబంధము కలదు. కొన్ని ఉదాహరణములు :

1. నవ. చ. :-

అటుజని ముందట నల్లమ ప్రభువు
దటముల దివ్యౌషధంబులు గనులు
నిధినిధానంబులు నిర్మలంబైన
....

*అల్లమ ప్రభువు కాలము క్రీ.శ. 1160 ఇతనికి 'మాయా కోలాహల' అను బిరుదముండినటుల తెలియును. ఇతడు శ్రీశైలమునకేగి 'కదళీ' వనములో బయలయ్యెను. ఇతడు 'శూన్యసంపాదనె' అనుపేర వచనములను రచించెను. ఇతని తండ్రి నిరహంకారుడు, తల్లి సుజ్ఞాని యని చెప్పుదురు. ఈపేళ్ళు అతని శూన్యవాద సూచకములైన ప్రతీకలుతప్ప వ్యక్తినామాలు కావనిపించును.

సురల పాదపములు జూడఁ జిత్రంబు
లగు బిల్వప్రతతులు నంజనంబులును
దగు సిద్ధరసములఁ దలపు రత్నములు (పుటలు 220-221)

చామరస. ప్ర. లీ. :-

"నిధియ చింతామణియదివ్యౌ
షధియ పరుషద కణి యసులలిత
సుధెయ నిలగళసిద్ధరస పాదుకెయనంజనవ
విధివిధానద వస్తుగళ త
న్మొదితల బసువ సాధకర తవ
నిధియెనిప శ్రీగిరియ కండను బరుత ప్రభురాయ"

(గతి 13-386)

పిడుపర్తి. ప్ర. లీ. :-

పరికించి కాంచె శ్రీపర్వతేంద్రంబు
నందుల మహిమ శేషాహికినైనఁ
బొందుగాఁ జెప్పంగఁ బోల దెట్లనిన
వాదమయస్తంభవశౌషధములు
పాదుకాసిద్ధులు పరుసవేదులును
నాకర్షణమున దృశ్యాంజనసిద్ధు
లేకమూలికలును నేకౌషధములు
నమృతకుండంబులు సర్వసిద్ధులును
విమలచింతామణుల్ వేల్పుటావులును
రససిద్ధు లాదిగా రమ్యవస్తువులు
పసగ సాధింతు రాపర్వతంబునను
సిద్ధులమునిమంద శివు మూలకంద
పిద్ధర శ్రీగిరి కేగిరి సాటి? (పుట 141)

కుడిద యంతఃకరణ శుద్ధియ
కొడువ నుడుగళు జాతివైరవ
తొడద ఖగమృగమెఱెదవా సిరిగిరి యశిఖరద " (గతి 13.337)

"ఏడునోడలు సత్యలోకకె
పొడి సువ గిరి శిఖరగళుమిగె
మెటి హొక్కడె సప్తపాతాళద సహూడికెయ!
తోటి సువ బింకద బిలంగళు
సాటి సాధక రేన బగెదుద
హోటి కొడువ సువస్తు విర్ధప పర్వతాగ్రదలి" (గతి 13.338)

పిడుపర్తి ప్ర. లీ. :-

నడయాడు లతికలు నగునగంబులును
నుడుగక మాటాడు చుండెడి శిలలు
పండెడి మ్రాఁకులు పగుడిచూచినను
బండినమ్రాఁకులై ఘాసిల్లు నందు
నీరు గ్రోలినమాత్ర నిత్యత్వ మొసఁగు
సారవాఃపూరకాసారంబులందు
జలముఁ జొచ్చినమాత్ర జాతిస్మరత్వ
మలవడఁగా నిచ్చు నట్టి మడుఁగు
అన్యోన్యవైరంబు లాత్మలఁబాసి
వన్యమృగంబు లేవంకఁ జూచినను
నెక్కడ దలంచిన నెక్కడికైన
గ్రక్కునఁ గొనిపోవఁ గలుగు శృంగములు
పరగఁ జొచ్చినమాత్రఁ బాతాళమునకుఁ
దెరువులు చూపెడు దివ్య బిలములు (పుట 141)

నవ. చ. :-

తనుఁగొని యామీఁదఁ గామితార్థములు
తనుఁజెందు ననుచు నుద్దామ విముక్తి

గొనసాగ నున్నయా గోరక్షనాథుఁ
డనియెడి యట్టి సమర్థసాధకుని
నెలవును గనిపట్టి నిర్మల మూర్తి
....
....
కరుణ దీపింపఁ జక్కన చనుదేర
నా మహాత్ముని చరణాంబుజంబులకుఁ
దాఁ మ్రొక్క నొల్లక తద్దయు బిగిసి
కడు బింకమును నహంకారంబు నాత్మ
నడలఁగాఁ జరణ హస్తంబులు మొగిచి
గురుతరాసనమునఁ గూర్చుండ నునిచి
పరిపాటి నొయ్యన భావించి ప్రభున
కిరవొంద మరి యతండిలఁ జాఁగి మ్రొక్కి
పరమసమ్మదమునఁ బలికె .... (పుటలు 221-222)

ామరస ప్ర. లీ. :-

'ఆ మహా శ్రీగిరియ శిఖరది
కామితార్థవ హడెవెనెందు
ద్దామతెయ గోరక్షనెంబ సమస్త సాధకను
ప్రేమ దిందరు తిరలికాదిన
మీ మనోహర మూర్తిన్ మయని
స్సీమ నల్లమ నల్లిగెయ్తందను వినోదదలి'' (గతి 13-389)

''బరలికా ప్రభురాయ నడిగిలి
గెలగలొల్లదె హమ్మినిందలి
బెటెటు బింకద బిమ్మనలి కై ముగిదు శరణెందు,
ఉరుతరాసన దల్లి మిగె కు
ళ్లిరిస కూర్మెయలొయ్య నొయ్యనె
పరివిడియ లల్లమగె బిన్నైసిదను గోరక్ష'' (గతి 13-390)

పిడుపర్తి ప్రి. లి. :-

సాధకులేమేమి సాధింపఁ దలఁతు
రాధరాధరమున నన్నియుఁ గలవు
అట్టి శ్రీగిరియందు నఖిల సిద్ధులును
గట్టిగాఁ బడసినఘనుఁడనే ననుచు
గోరక్షుఁ డుండంగ గొబ్బునఁ గరుణఁ
జేరంగఁ బోయె ....
నల్లను ప్రభులాయఁ దరుదేరఁ జూచి.
తల్లడపడి లేచి దండంబు పెట్టి
యంజలి యొనరించి యాసీనుఁ జేసి
పంజులౌ స్త్రుల నల్లమకు నిట్టులనియె. (పుట 141-142)

4. నవ. చ. :-

"ఎందుండి
ఎచటికి విచ్చేసితి రేమి కారణము
పటుగతి ననుఁబంపు పని తెరంగేమి
యల మీర లేతెందు టతులితభాగ్య
ఫలసిద్ధిమూలంబు పరికింప మాకు
నని సముచిత భాషలాడు గోరక్ష
వినతోక్తులు .... (పుట 222)

బాపనన ప్రి. లి. :-

అని కడెయుం విజయ మాడిది
రాజకారణ బంద బరవెను
గావుప్పై చెన నేను హదను నిరూపిసా ప్రభువే
నీవు బహుదె మగధుళ భాగ్య ఫ
లావళిగె కారణవలా మహా
దేవ ఎనుతలి ఉచిత వచనవ నుడిద గోరక్ష" (13.391)

పిడుపర్తి ప్ర. లి. :-

ఎచ్చటినుండి మీ రిచ్చటి కిపుడు
విచ్చేసినారు మీవిహరణంబునకుఁ
గారణం బేమైనఁ గలిగెనా నాకుఁ
గారుణ్యమునఁ జెప్పఁగాఁ దగుఁ బ్రభువ!
దేవర యిచటి కేతెంచుట మేము
గావించినట్టి భాగ్యము గాదె? యనుచు
నుచితవాక్యంబుల నుపచరింపంగఁ
బ్రచురవాక్ప్రౌఢి నా ప్రభు విట్ఠలనియె (పుట 142)

5. నవ. చ. :-

.... మహాపురుష
నిను నిక్కముగ నిదానించి యెందైన
నంతస్థ మెఱుఁగ నిన్నరయ నాతరమె
వింత నీజాడ యెవ్విధమున నింక
నెఱిఁగెద మనఁబోల దేమి నీచొప్ప
నెఱయ నా యెఱుకకు నిగుడదు చనువు
నీవె యెఱుంగుదు నీయున్న నిజము" (పుట 223)

చామరస ప్ర. లి. :-

"ఎలె మహాపురుషా! నిధానిసి
తిళియె నిన్నంతస్థ వెంబుదు
నిలుక దెమ్మియ మతిగె నిన్నయ రీతి హొసతాగి।
హొలబు హొగదెమ్మఱివు గిఱివిన
సలుగె సల్లదు సాకు నిమ్మయ
నెలెయనీనే బల్లె యెందను బళిక గోరక్ష" (గతి 13-394)

పిడుపర్తి ప్ర. లి. :-

అనఘ! నీతెఱుఁగునే నరసియుఁ గాన
వింతలై యున్నవి వేషభాషలును
నంతరంగముశుద్ధి యదియెట్లొ కాని
నిన్ను నెఱుంగక నినుఁ గొల్వఁగూడ
దన్న నల్లమ సప్పి యతని కిట్లనియెఁ (పుట 142)

గౌ. నవ. చ, :-

నాపుడు గోరక్షునకు ప్రభు వనియె
పదిఁ దమ్మెఱుంగని మందబుద్ధులకు
నెదిరి యంతస్తంబు నెఱుఁగుట దలఁప
జీఁకు దర్పణము వీక్షించినయట్లు
నాకలరూపు మిన్నక నిదానించి
రేటగా నెవ్వరు తెలియలేరనిన
మాటనేర్పులకు నీపది సాధ్య మగునె
యనిన గోరక్షుడా యల్లమ ప్రభుపుఁ (పుట 223)

చామరస ప్ర. లి. :-

తన్ననఱియద మంద మత (తి) గళి
గిన్ను పెఱరంతస్థ వెంబుదు
కణ్ణు గాణద కురుడ కన్నడి విడిద తెఱనంతె
నన్న నిజద నిరాళవను బళి
కిన్ను బల్లవరారు మాతిన
నిన్నలి గరిగె సాధ్యవే గోరక్ష కేళెంద (గతి 13-39[illegible]

పిడుపర్తి ప్ర. లి. :-

తన్ముఁనెఱుంగనితామసచిత్తు
లెమ్మెయిఁ బరులలోఁ దెరుఁగంగఁ గలరు?

కానని వానికేఁ గన్నడి యున్న
గానంగరా దట్లకాదె విజ్ఞాన
నేత్రంబు వెలువంగ నేరఁడే బాహ్య
నేత్రముల్ రెండు నుండియు నేమిభ్రాంతి
మాటల నేర్పుల మత్తిగాంభ్రకును
నేటికి సాధ్యమా తెలుక గోరక్ష! (పుట 142-143)

నవ. చ :-

.... మాయయో కరణిఁ తాఁ దానఁ
దగుదేహ మగు మరిఁ దనకు నాటిదిన
మగునట్టి యెఱుకచే మాయ ధర్మమునఁ
బరగు కాపాలిక పథమునఁ దన్ను
నెఱుఁగు నుపాయ మదేమి చిత్రంబు
పనిలేని మాటలఁ బలిమినే మధికు
లనిపించుకొనువార మా ప్రభురాయ (పుట 223)

మరస ప్రి. లి. :-

'కాయ వెంబుదు తాను మాయా
ఛాయ వాగి హరిఁతు తన్నొం
దాయ తద తిక్షవెంబుదిదు కాపాల మార్గ దలి!
న్యాయధర్మవు నన్న నలివ వి
డాయ వెనగేరిదు ప్రభుపే
బాయ నుడిగళి బల్లిదరు నాపల్ల కేళింద (గతి 13-306)

నవ. చ.:-

అనిన నల్లమప్రభు వనియె గోరక్ష
విను నెమ్ములును దోలు విణ్మూత్రములును
నెత్తురు ముఱికియు నిండారు రోత

తిత్తియై కుళ్లిన తెక్కలి డొక్క
తాననియెడు మూర్ఖతన్నట్టు తెలుఁగఁ
గానెట్లు చెల్లునె కాపాల సంప్ర
దాయంబునను నుండఁ దగునె యీ కొఱతి
యాయత సంప్రదాయ స్థితి నింక
నెఱుఁగఁగఁ జాలఁ బోయినది నాపుడును (పు

చామరస ప్ర. లి. :-

''ఎలు తొగలు మలమూత్ర నెత్తురు
కొళచి యాగిహ హేసికె య రని
గొళెయొడలు తానెంబ మూర్ఖను తన్ననఱిదవనె
నలువు దే కాపాల మార్గకె
హాళివరహరే సంప్రదాయద
నెలెయ నఱివుదు నూఱెయె గోరక్షకేళెంద (గ

పిడుపర్తి ప్ర. లి. :-

(9-10) కాయమే తత్త్వంబు కాయంబునందుఁ
బాయక ముక్తి సంపాదింపవచ్చుఁ
గాయంబు లేకున్నఁ గనఁడు ముక్తికిని
పాయంబు ననుట కాపాలిక మతము
తోలు మాంసంబు నెత్తురు నరంబులును
మూలుగులును మలమూత్రంబులందుఁ
గాయంబు తానను కాపాలసంప్ర
దాయంబులను ముక్తి దానెట్లు కలుగు? (పుట

9. నవ. చ. :-

''మఱియు గోరక్షుఁడమ్మహాత్ము కనియెఁ
జేయనేరని జడ చిత్తుల కరయ
కాయంబు రోఁతౌట గలదేని నిజము

చాయనేర్చిన రీతి సరసమై తనర
నే యుపాయము లేక యీ శరీరంబు
నిత్యమై మాయ బోజిమి విచ్చపలదు
మృత్యుదేవత కడిమిని వెక్కిరించు
దనపునిద్ధము ప్రసిద్ధమే సుమ్మి" యనిన (పుటలు 223-224)

చాపురస ప్రి. లి. :-

మాతలటి యదవంగె కొలదయ
మాడపీ తను తప్పదై దిట
మాడ బల్లదె ఈ శరీరవె రన్నవాగి హుడు
బోడిగాలె పుదు మాయెగియె య
నేడి సువుదా మృత్యుగిత్యు వ
రూఢియలి తను సిద్ధరాపై ప్రవుపె కేశెంద (గతి 13.308)

ఏడుప త్రి ప్రి. లి. :-

వినుము సిద్ధాంతంబు విధిసాధకులకు
గాయ మఖ్యానసంగతి విర్చేనేని
మాయయు గేయయు మార్కొనలేవు
మృత్యువు గిత్యువు మెలగంగ వెఱుచు
నత్యంతవజ్రమయం బగు సదియు
గాయకంబులు పల్కగా లేము గాని
కాయసిద్ధులు చూప గలము మే మనిన (పుట 143)

0. నవ. చ. :-

అచిదంబు దృఢముష్టి నమరించి కదిసి
వడియుశిపించి నత్వంబునం బూని
పెడచేలి పెట్టుగా బిట్టు వ్రేయుటయు
ఖణిఖణింగున మ్రోత గడలుకొనంగ

దనప్పేటు చేతికెంతయు బిరుసైన
వసయంబు వెలుగందె నల్లమ్రపభువు
కొండలు గంపించె గుంభిని వణఁకె
నొండంట వెస దొత్లె సురుగండశిలలు
నొడల గోరక్షున కొకరోమమైనఁ
జెడఁడెగ డేటి విచిత్రమోకాని (పుట 225)

చామరస ప్రా. లీ. :-

"హిడిదు హింగదె బలిదు ఝళపిసి
ఒడిదు హొంబక్కై యింద ఖణిఖట
లిడలికా ప్రభువబ్బరిసి బిఱు హొయ్లునెఱగిదడెః
నడుగిదుదు నెల శిలెగళను మై
గొడ హిదుదు గిరి ఒ దు కూదలు
కడియనా గోరక్ష నలి ఏనెంబెనచ్చఁరియ (గతి 13-402)

పిడుపర్తి ప్రా. లీ. :-

పట్టెంబు ఝుళిపించి పదనుగాఁ దీటి
కొట్టె బిట్టురవడిఁ గొండ అల్లాడ
నట్టిదో వెంద్రుకంతైనను దెగక
గ్రక్కున వజ్రంబు గదిసినకొండ
ఢంగి శబ్దము పుట్ట ... . (పుట 144)

11. నవ. చ. :-

ఆయల్లమ ప్రభు వనియె నట్లైన
నీయుగ్రకరవాల మెడపకపూని
నీచేతి లావెల్ల నెరయ నా తనువుఁ
బూఁచివేయుము ఖడ్గమున నన్నుఁదాఁక
వచ్చెదు మాటలు వర్ణింపనేల
చెచ్చెర నిజము వీక్షింపు గోరక్ష (పుట 226)

చామరస ప్రి. లి. :-

హిడిదుకో ఖండెయ పనాదడె
హొడెదు నోడెమ్మువను ముంగై
ముడి హుఁగెనితుళ్లనితు నిన్నయ సర్వసత్వదలి
ఖడుగముఖదలి కాబుదల్లదె
నుడిదు నుణ్ణి సలేను కారణ
తడివిదేతకె తథ్యవను గోరక్ష నోడెంద (గతి 13.404)

పిడుపర్తి ప్రి. లి. :-

నీ వన్నయట్ల యేనిక్కంబు మాట
లేమియుఁ బనికిరావిల ఖడ్గధార
నామేను వ్రేయు మంతటఁ గాయసిద్ధి
క్రమమిదిగాఁ యని కనియెదవనినఁ (పుట 145)

12. నవ. చ. :-

అనిన నల్లమప్రభు వాతనితోడ
ననియె గోరక్ష కాయంబు తానెంత
బలిసిన నంతియె బలియు నామాయ
బలియంగ మాయయు బలియును మూఁడు
బలిసిన సిద్ధిచేపడదట్లు గానఁ
గలిసి యిన్నియు సిద్ధిఁ గట్టిన యట్టి
మాయఁదలంగించి మన నేర్చువాఁడు
నేయెడ సిద్ధుల కెల్లను రాజు (పుట 227)

చామరస ప్రి. లి. :-

కాయబలిదడె మాయ బలివుదు
మాయ బలిదడె ఛాయబలివుదు
కాయ మాయ ఛాయ బలిదడె సిద్ధనవనల్ల

కాయ మాయా ఛాయ దాగిన
దాయవను నెఱి కలెద నాదదె
రాయ నాతను సిద్ధరలి గోరక్ష కేళెంద (గతి 13-408)

పడుప త్రి ప్రి. రి. :-

కాయంబు గట్టియై కనఁబడునేని
మాయయుఁగట్టియైమనుచుండునచటఁ
గాయమాయలు రెండు గట్టియై యెచటఁ
బాయక నిలుచుఁ బ్రాపంచకవ్యాయ
కాయమాయలచేతఁ గదలకయున్న
నేయెడఁదనుసిద్ధి కెడ గలదంద్రు
కావున నాకెంటఁ గడకొత్తినేని
కేవలసిద్ధుఁ దీక్షితి నతఁడనిన (పుట 145)

13. నవ. చ :-

.... అప్పుడు గుహోక్షయుఁడు
గ్రక్కున నెరయఁ గ్రాఁగిన యట్టి పదను
గని లోహ మదికిన కరణి గోరక్ష
ఘనభావపరిపాక గతియును మంచి
తనయును దెలిసి యాతని కుపదేశ
మొనరింతు నింకని యల్లంబులోన
నెనఁగిన కృపఁ బ్రియం బెనఁగంగ నతవి
నొనలంటి పున్నన సూల్కొన నెత్త (పుట 228)

పరన ప్రి. లి. :-

"విసియ హదనను తిలిచు లోహవ
పెసువ వాలం పరిపాక భావద
హసన నటిదిన్ని తగుపదేశువెనెందెనుత

ఒసెదు హణె విడి దెత్తి కరుణన
పసరి సుత గోరక్ష నసుమ
న్నిసిద నెమ్మయ గురు గుహేశ్వరలింగ లీలెయలి ' (గతి 13-410)

పిడుపర్తి ప్ర. లీ. :-

పావన సంతోషభరితునిం జేసి
యరయ లోహము కాఁక సతుకుకొన్నటు
పరిపాక మొదవక ఫలసిద్ధి గూడ
దనుచు గోరక్షుని నల్లమ కరుణఁ
గనుఁగొన్నమాత్రాన కనకనిపాతె
మదమత్సరాదులు మాటాడినపుడె
కదలి కంతలుపట్టె గర్వంబు బరువు
కరము శిరంబునఁ గదియింపఁ దడవఁ
గరఁగెఁ గాయములోని కావరంబెల్ల (పుట 146)

ప్రభులింగలీలెను బట్టి అల్లమప్రభువు గోరక్షునికి "నాథపదవి" నిచ్చి అతనిచే గురుపూజను స్వీకరించినట్లు తెలియును. అల్లమప్రభువు గోరక్షుని నుండి వీడ్కోలునంది భూతలము నందలి జ్ఞానులందఱను సుజ్ఞానులుగా నొనరింపుమని చెప్పి అచ్చటి నుండి వెడలిపోయెను. 'ప్రభులింగ లీలె' యందలి షట్పదీ వృత్తములః దిగువనీయబడినది.

"ప్రీతి యలి గోరక్ష గనుపమ
నాథ పదవియనిత్తు బళికొళి
దాత నలిగురు పూజయెనుకైకొండు కరుణదలి
భూతళ దల జ్ఞాని గళని
న్నోతు సుజ్ఞాని గళమాడుపే
సీత గళ నెందెను తలా ప్రభురాయబరుతిర్ద" (గతి 13-411)

14. నవ. చ. :-

ఆ ప్రభులింగ మప్పుడు
నెఱయ శిష్యుఁడును దానే గురువనుచు
నెఱిఁగెడు నట్లుగానేఁ బరీక్షించి
యిచ్చగా శిష్యత్వమంగీకరించి
యిచ్చెద గురుకృప నితనికి ననుచు
గోరక్షుతో నను గురు వితం డేను
వీరి శిష్యుండనే వీని సామాన్య
బుద్ధిఁ జూడకు సత్య పురుషుండ వైతి
సిద్ధపటంబు రక్షించె నీకరుణ
దనర గోరక్షుఁడు దనసాధకత్వ
మును లక్షభంగులఁ బొగడు సత్కరుణఁ
జూచి పొగిడెదనంచు శూన్యలక్ష్యంబు
నొచి దా శివమార్గ మోక్షంబు నప్పు
డుపదేశ మొనరింప నొప్పెడు వలపు
విపులమై పసిఁడికి వింత పరిమళము (పుట 231)

సింహపర్తి ప్ర. చి. :-

ప్రభువును గోరక్షునకును
దీక్ష నిదలఁచి ముక్తికి బాత్రుఁ గాఁగ
లక్షణ విధము లల్లనఁ బరీక్షించి
సకల సిద్ధులతోడిజడ్డును బాపి
సుకర మోక్షదమైన శూన్యతత్త్వంబు
క్రమము దెల్పినమాత్రఁ గనకంబునకును
విమల సౌరభ్యంబు వెసఁ గల్గినట్లు (పుట 148)

అని వివరించెను,

గౌరన నవనాథ చరిత్ర కాలము సుమారు 1460. చామరసు కాలము నింతే. కనుక ఒకరినొకరనుకరించిరనుట కష్టము. బహుశః వారిద్దరు శ్రీగిరికవి

నవనాథ చరిత్రను చూచి, వ్రాసియుందురేమో. లేక జనశ్రుతి ననుసరించిరో! లేక చామరసు - గౌరన లిరువురు కలిసికొని వ్రాసిరా? చెప్పుట క్లిష్టము. ఏమైనను ఈ కవులు శైవులు కనుక అల్లమప్రభు కథ వారికసూచానముగ సంక్రమించిన వారసత్వము అతనికి ప్రాధాన్య మిచ్చుటయు వారికిష్టమే.

గౌరన నవనాథ చరిత్ర పంచమాశ్వాసములో అల్లమప్రభు - గోరక్షుల సంవాదము ప్రవేశపెట్టెను. అల్లమప్రభువు కరుణవలన గోరక్షునికి 'సమ్యక్ జ్ఞాన సారోదయంబు' కలిగినట్లు (పుట 231) పేర్కొనెను. పిమ్మట అల్లమ ప్రభువు ఎక్కడకు పోయెనో చెప్పక దాటవేసెను. గుహేశ్వరుడు (పుట 228), గుహేశ్వర దేవుడు (పుట 229) అని గౌరనచే కీర్తింపబడిన అల్లమ ప్రభువు గోరక్షుని వీడ్కొని మున్యాశ్రమములను చూచుటకు పోయినట్లు చామరస కృత 'ప్రభులింగ లీలె'కు తెలుగుసేత అయిన పిడుపర్తి సోమనాథుని ద్విపద 'ప్రభులింగలీల'ను బట్టి విదితమగును. 'మునుల గతి' అను శీర్షిక క్రింద పిడుపర్తి సోమనాథుడు చేసిన వర్ణనము పరిశీలింతము. అల్లమ ప్రభువు గోరక్షునికి సిద్ధనాథ పదంబుచేకూర్చి, యతడు శ్రద్ధగావించిన సత్కార పూజగైకొని అచ్చటినుండి బయలుదేరెను.

పిడుపర్తి సోమనాథుని ప్రభులింగలీలనుబట్టి అల్లమ ప్రభువు ఒక యోగిని 'సారవిజ్ఞానైక సంపన్ను'గా చేసెను (పుట 152). "మౌనులయ్యును గాన మానినీమణుల, మానక కూడుండు మౌనికింకరుల మేనిలోఁగుండలి మేల్కొలిపెను' (పుట 152). వారు "అతివలగోష్ఠి విడిచి విరక్తులై విహరించునట్లు "రససిద్ధి గోరు పారాశరులకు" ఆత్మ బిందువు నెఱుగునట్లు చేసెను. రసఘుటికా సిద్ధి ప్రార్థించునట్టి, పినవెట్టులను జూచి బిందువే రసము" (పుట 152) అని ఉపదేశించెను.

పిడుపర్తి సోమనాథుడు అటుపిమ్మట చేసిన వర్ణనలో "కవులకైదండలు గైకొని వృద్ధ తపసులు నదనదీ తటముల కరుగు" చున్నట్లు కలదు. (పుట 153). ఆ మునులు "మౌనోపవాసాది మహితవ్రతస్థు" లగుటచేత ఆసన స్థిరతను అలసిపోవుచుండినట్లు వారు పంచాగ్ని మధ్యతపః క్రియారతులై" నట్లు తెలిపెను, ముసలితపస్సులకు ముంజిదారములు, దర్భకసవులు, యజ్ఞసూత్రములు, ఎట్లు లభించుచుండెనో వివరించెను. ఛాత్రులు సమిధలు సమకూర్చుచున్న నగ్ని

పల్లాటునోయని వృద్ధకవులు దగ్గటి సమిధలు తగరాజఁబెట్టు" చుండినవట. హో మానఁగ నెమళ్ల పురిపిచ్చి వెనరి ధగధగ దీక్షితాగ్నులను వెలిగించుచు ఉండినవట "మునులనుష్ఠానంబు మొనసిన నోరిగి కనుమోడ్పగా" నిద్రాభంగముగాకుండ సింహములు కాపలా ఉండినవట. అచ్చట వేదత్రయ అధ్యయనము, తర్కశాస్త్ర తర్కోపన్యాసము, మంత్రశాస్త్ర రహస్యమతము, తంత్రభాగముల మంతన ములు జరుగుచుండినవట. (పుటలు 153-154). శ్రౌషడ్వషట్స్వధాస్వాహాస్వరాది ఘోషణంబులు" వనమెల్ల వినబడుచుండినవట. మునులు "భస్మ రుద్రాక్ష సంపన్నాంగు"లై ఉండిరట (పుట 154). ఇదంతయు అల్లమప్రభువు చూచెను. వారిని ఉద్దేశించి "ఈ చందమున నూళ్ల నిండ్లును విడిచి, యీచక్కి కేతెంచి యైశ్వర్యభ్యాస మాకాంక్షఁజేయక యజ్ఞానులగుచు, నాకునలము దిని యజ్ఞాది కర్మలంపటులగుచు నేలాక్రమించెదరు? అని అడిగెను. (పుట 154). మీకర్మ యాగములందు హింసయే ముఖ్యమైయుండునని చెప్పగా వారు "కర్మయజ్ఞము లెల్లఁగాల్లను దన్ని, నిర్మల విజ్ఞాన నిత్యయజ్ఞము"నకు అందఱు అల్లమ ప్రభువు చేత అనుమతి పొందిరి. "జపములఁ దపముల సంధ్యల శాస్త్ర, నిపుణత్వముల యోగనిష్ఠల వేదపారాయణంబుల బ్రహ్మపూజలను, వారక నిష్ఠలు వదలి యంతర్విచార పారగులైరి" (పుట 156) అని, అల్లమ ప్రభువు మునులకు 'స్థిరముక్తిపదము'ను ఉపదేశించెనని తెలిపెను. (పుట 157).

అల్లమ ప్రభువు పర్యటనోద్దేశ్యమును గౌరన ఈ విధముగా దాట వేసెను. ఈ వర్ణనసే చతుర్థాశ్వాసములో చేసి మత్స్యేంద్రనాథుడు యజ్ఞయాగాదుల సుముఖమేనని చెప్పబూనెను. చామరస ప్రభులింగలీలలో గోరక్షుడి గ గ ఉపదేశ" (13 గతి) అనే శీర్షిక క్రింద రచించిన భాగములో

ప్రీతి యలి గోరక్ష గనుపమ

నాథ పదవియనిత్తు బళికాలి

నాత నలిగురు పూజయనుకైకొండు కరుణదలి (13-411) అని చెప్పబడెను.

పిడుపర్తి సోమనాథుడు దీనిని "ఆరీతి గోరక్షుననుకంపఁ జూచి సారవిద్యోపదేశంబు గావించి సిద్ధనాథపదంబు చేకూర్చి యతఁడు. శ్రద్ధఁ గావించిన సత్కారపూజగైకొని" (పుట 149) అని అనువదించెను. "ప్రభు

రాయ బరుత్తిర'' అను చామరస చెప్పిన మాటను (13_411) పిడుపర్తి సోమనాథుడు "అచ్చోటు గదలిపోవునను" అని సూచించెను. (పుట 149). గోరన 'సమ్యక్జ్ఞాన సారోదయంబు గబియెక్కె' (పుట 231) అని వ్రాసిన దానిని పిడుపర్తి సోమనాథుడు 'సారవిద్యోపదేశంబు' అని అనువదించెను. (పుట 149) 'ప్రభువును గోరక్షునకును దీక్ష నీదలంచి ముక్తికిఁ బాత్ర్యాగాగ, లక్షణ విధము లల్లనఁ బరీకించి సకల సిద్ధులతోడి జడ్డును బాపి, సుకరమోక్షదమైన శూన్యతత్త్వంబు క్రమము దెల్పినమాత్రఁ గనకంబునకును, విమలసౌరభ్యంబు వెనఁ గల్గినట్లు' అయినదని పిడుపర్తి సోమనాథుడు వ్రాసెను. (పుట 148) గోరన ప్రకారము అల్లమప్రభుపు 'శూన్యలక్ష్యంబు మెచి-కి-మార్గ మోక్షంబు నప్పు దుపదేశ మొనరింప నొప్పెడు వలపు విపులమై పసిఁడికి వింతపరిమళము, చెలువంబు మించిన చెలువుకు బండు గలిగినకరణి నక్షయ గురుకరుణ గలిగె.... ....' (పుట 231). పిడుపర్తి సోమనాథుడు గోరక్షుడు 'అల్లమప్రభు కరుణామృతావాప్తిఁ, జిల్లర సిద్ధుల పిలుగులఁ బాసి మాయాత మోరాశి వట్టి పల్లాడి, కాయగుణంబులఁ ఖండించి వైచి యారసి స్థూలసూక్ష్మంగముల్ మిర్రింగి, కారణ తనువునఁ గదలక నిలిచి వరవజ్రకాయదుర్వాంఛ వోవిడిచి, స్థిరచిత్తరాకాశ దేహంబుతోడ భ్రామరకీటస్థితిఁ బ్రభుకృపాలబ్ధి, విమలాద్వైతజ్ఞాని యగుచు భవితనంబులఁ బాసి భవమును రోసి, శివచిహ్నములు దాల్చి శివభక్తి యుక్తి నీరసాతలమున నిపుడు నున్నాఁడు. గోరక్షుఁడల్లముగురువు సత్కృపను. (పుట 148). గోరన ప్రకారము (గోరక్షుడు)

''అతండు నెఱపిన మాయ
యోపుదొలఁగె రాజ యోగంబు గలిగె
దీపించె పొంగమై దిగ్గన నాత్మ
యదరు మాయాబద్ధమగు విచిత్రంబు
జదిసి సమ్యక్జ్ఞాన సారోదయంబు
గబియెక్కె సిద్ధసూక్ష్మ స్థూల తనువు
లెఱిఁగించుకొని కారణాఖ్య కాయమున
నుండియు నుండని యొరవున వెలసి
యుండె గోరక్షుఁడత్యున్నత మహిమ

సరసంబు కీటంబు చంచరీకంబు
పరినిల్చి తత్క్షణ మాత్రన తాను
సుమ్మెద రూపమునొందునను'' అని గౌరన వ్రాసెను.

(పుటలు 231-232)

గోరక్షుడు ప్రారంభములో అల్లమప్రభువునకు మ్రొక్కలేదని చామ రస ప్రభులింగలీలను అనుసరించి గౌరన వ్రాసెనేమో. చామరస 'బరలికా ప్రభురాయ నడిగళ గెలగ లొల్లదెహమ్మ నిందలి బెతెతు బింకద బిమ్మనలి కైము గిదరెందు' (13-390) అని వ్రాయగా, గౌరన 'ఆ మహాత్ముని చరణాంబు జములకు మ్రొక్క నొల్లక తద్దయ బిగిసి (పుట 222) అని వ్రాసెను. కాని మూర్తి సోమనాథుడు 'అల్లమప్రభురాయం డరుదేరఁ జూచి. తల్లడపడి లేచి కంబు పెట్టి యంజలి యొనరించి యాసీనుఁజేసి.... ....' (పుట 142) అని రన రచనను సవరించెను.

గౌరన నవనాథ చరిత్రములోని మీననాథ సిద్ధుని ఆకార వర్ణనకు షుని హార విలాసములోని వృద్ధయోగి, మిండ జంగమ రూప వర్ణనకు నవచరిత్రలోని సిద్ధుని వర్ణనకు గల సాదృశ్యములు.

గౌరన కవి నవనాథ చరిత్రము నందలి ద్వితీయాశ్వాసమున కాలు ఖండింపఁబడిన సారంగధరుని యాక్రందనమును విని యాతనిని చూడ మీననాథ సిద్ధుని రూపము నిట్లు వర్ణించెను :-

''ఉబుచ కెంజడల లోఁ గొప్పుగా నివిరి
చిలుకొమ్ములలవడఁ జెరివి వెన్నెలలు
మునుముగా ననలొత్తు భూతి మైనెల్ల
నునుపుగా నలఁది వీనులఁ గ్రొత్తమించు
చనకొత్తు చంద్రకాంతంపుఁగామాక్షు
లలవడ నించి కట్టాణి ముత్యములఁ
బోలఁజాలెడు శంఖు పూసలమాల
మాలికగాఁ బూని మణి సమానంబు
గొరగు ...

జాల గూర్చిన పేరు జాతిగాఁ బూని
కడునొప్పు పద్మరాగంబులదాలు
కడలొత్తు నెరిపట్టు గంత వహించి
యలఘువిచిత్ర దివ్యౌషధమణులు
గల కక్షపాలయుఁ గరపంకజమున
లాగైన పటికంపు లాతంబు వింత
బాగునఁ గైకొని వచ్చువన్నియలఁ
బసను మించిన యోగ పట్టె బిగించి
మిసమిసమని జిగి మీఱెడు పొడల
నొఱపైన యొడ్డాణ మొనర బిగించ
మెఱుఁగులు గిఱికొని మెఱయు దంతముల
పోగుల రవముగొబ్బున ప్రోయ మెట్టి
యాగిరి డిగ్గి యల్లల్లన .... (పుట 82)

దయాసాగరుడైన మీననాథుడు సారంగధరుని యాక్రందనము విని యాతనిని చూడ వచ్చుటను గౌరన స్వాభావికముగా వర్ణించెను.

గౌరన చేసిన ఈ వర్ణనను శ్రీనాథుడు* హరవిలాసములోను, పెద్దన మను చరిత్రమునందును అనుసరించిరి.

శ్రీనాథుడు హరవిలాసమున చేసిన వృద్ధయోగి వర్ణన :-

సీ. చిఱుతొండఁ డా వృద్ధ శివయోగిపుంగవుఁ
ప్రబల కుష్ఠవ్యాధి బాధితాంగు
వీపుమీఁద ధరించి వెనువెంట గుఱ్ఱవ్వ
కోలూఁదికొని రాఁగఁ గూర్చుకొనుచు
బూది బొక్కణ లాతమును కమండలువును
బులి కళానముఁ గరంబున వహించి
శరణు వెదుర్పడ్డ శరణార్థి సేయుచు
నొయ్యొయ్య సందడి కోసరిలుచు

* గౌరన శ్రీనాథులు సమకాలికులు ఎవరినెవరనుసరించిరో చెప్పలేము.

చంద్రశేఖర! భూతేశ! శర్వ! రుద్ర!
పార్వతీనాథ! శంకర! భవ! గిరీశ!
కాలకంధర! హర! కాలకాల! యనుచు
వచ్చె నింటికి జనకోటి పిచ్చలింప. (హర. 2 88)

:ంత జంగమ రూపమున దేవదారు వనమున భిక్షాటనము గావించు శివుని ర్ణనము :-

నందికేశ్వరు నొక్క నవ శాద్వలంబున
హరితాంకురములు మేయంగఁ బనిచి
....
....

పసిఁడి కప్పెర లాతాపు బచ్చకోల
జోగపట్టియ కకపాల జోలెసంచి
కలికి కాటుక గిర్బొట్టు పలు గుపేరు
జాతిగాఁ దాల్చి నెఱి మిడజంగ మగడు. (హర. 5-41)

పచ్చి బాలెంతరాలై వచ్చి పార్వతి తిరువెంగనాంచి యొక్క పుత్రి గాహము నుద్దీపింపజేయుటకు ప్రయత్నించుట సందర్భము :-

ఫాల పట్టికయందు భస్మ త్రిపుండ్రంబుఁ
గర్ణంబులను రాగి కమ్మదోయి
కంఠమందిత్తడి కంబింపుఁ గంటియ
ఘన కుచంబులమీఁద గావి గంత
కటి మండలంబునఁ గరకంచుఁ బుట్టంబు
కుడిసంది గిరి పెండ్లి కొడుకుఁ గుబ్బ
కేలుఁ దామరయందుఁ గేదార వలయంబు
జడకుచ్చు మీదఁ బచ్చడపుఁ గండ

సంతరించి పదాఱు వర్షముల వయసు
పచ్చి బాలెంతరాలు తాపస పురంధ్రి
నంబిభామినిఁ దిరువెంగనాంచిఁ జేజి
పాలుపోయింపు చిన్ని పాపనికి ననియె (హర. 2.91)

మనుచరిత్రమున సిద్ధుడు పులితోలుతో చేయబడిన కుల్లాయియు పంచలోహములు చేర్చి చేసిన కడియమును, కకపాలయును, యోగదండమును, ఆడుజింక తోలుతో జేసిన నడికట్టు పట్టెయు, యోగపట్టమును ధరించి, పసుపువన్నెగలదేహమునందు విభూతి పూసికొని, రుద్రాక్ష పోగులు పెట్టుకొని, కావి చొక్కాయ తొడిగి, నీళ్ళతోడి కమండలమును చేతపట్టిన వాడై ప్రవరుని ఇంటికి వచ్చెను. ఈ సందర్భమున పెద్దన చేసిన వర్ణనమిది :-

సీ. ముడిచినయొంటి కెంజడ మూయ మువ్వన్నె
మెగముతోలు కిరీటముగ ధరించి
కకపాల కేదారకటక ముద్రితపాణిఁ
గుఱుచలాతాముతోఁ గూర్చి పట్టి
యైణేయ మైన యొడ్డాణంబులవణిచే
నక్కళించిల పొట్ట మక్కళించి
యారకూటచ్ఛాయ నవఘళింపఁగఁ జాలు
బడుగుదేహంబున భస్మ మలఁది

తే. మిట్టయురమున నిడుయోగపట్టె మెఱయఁ
జెవుల రుద్రాక్షపోఁగులు చవుకళింపఁ
గావికుబుసంబు జలకుండికయును బూని
చెలెఁ దద్గేహ మౌషధసిద్ధుఁ డొకఁడు (మను 1-59)

జక్కన 'తపసిని' వర్ణించుచు

సీ. అచ్చవెన్నెల మించు నపహసించు విభూతి
యంగ రాగంబుగా నలవరించి
....
....
జమిలి మొలత్రాట నినుపకచ్చడ మమర్చి
కక్కపాలయు ౹గక్ష భాగమున ౹బూని (వి. చ. 2-97)

అని వర్ణించెను.

చేమకూర వేంకటకవి మీననాథ సిద్ధుని ఆకారమును గౌరన వర్ణన ననుసరించి చేసెను.

పెనఁచి కెంజడలు నెత్తిని దిండుగాఁ జుట్టి
సింగినాదముకొమ్ము చెంపఁ బెట్టి
పంచవన్నెల యోగపట్టె పొందుగ వైచి
పొలుపునిద్దపు మేన బూది పూసి
....
....

యక్షమాల సువస్తులకక్షపాల
చెవుల నెలరాలకామాక్షి లవటుసీమ
సన్నవిడిగాడరుద్రాక్షసరము లమర
గిలుకుఁ బావలు దొడిగి కత్తికలము దిగి (సా. చ. 3-180)

సారంగధరుని యాక్రందనము విని మీననాథుడు అల్లన వచ్చినట్లు ర్ణించెను.

పైన చూపిన వర్ణనములలో కెల్ల పెద్దన మనుచరిత్రము నందలి సిని ఆకార వర్ణన గౌరన నవనాథ చరిత్రములో మీననాథ సిద్ధుని వర్ణనకు రగా నున్నది.

గౌరన సారంగధర కథకు
ఆంధ్రప్రదేశముతో సంబంధములేదని నిరూపణ

గౌరన నవనాథ చరిత్రలోని 'సారంగధరకథ' తెలుగుదేశమున ర. ద్విపద, యక్షగాన, నాటక ప్రక్రియలద్వారా మిక్కిలి ప్రసిద్ధిగాంచినది.

సారంగధరునికథ చాలకాలమునుండి ఆంధ్రదేశమునకు, అందును రాజ
ంద్రివర రాజరాజునకు సంబంధించినదిగను చెప్పబడినది. ఇట్లు ఎందుకు
ంబడుచున్నదో తెలియరాకున్నది. ఈ విషయమును గూర్చి సంగ్రహముగా
లింతము -

గౌరన నవనాథ చరిత్రమున ప్రథమ ద్వితీయాశ్వాసములలో సారంగ
ి కథను ద్విపదలో జనరంజకముగా రచించెను. అందు సారంగధర కథకు
ంగము మాళవదేశములోని మాంధాతపురమని, ఆపురాధిపతి రాజ
గాంద్రుడని స్పష్టముగా పేర్కొనబడినది. మీననాథుడు శివుని ఆనతిపై
వ్యాప్తికై కాళింగ, బంగాళ, కరహాట, లాట, గౌళ, కేరళ, చోళ, కర్ణాట,
బ, కుకుర, కోంకణ, పౌండ్ర, కురు, కోసలాది సకలదేశములు, సాగర
ం. దీవులు, పురములు, తీర్థములు, గిరులు, దేవాలయములను తిరిగి
నుచు

మాళవదేశంబు చొచ్చి
....
....
పాడియుఁ బంటయు బహుళ సంపదలుఁ
గలిగి నెమ్మదినుండ గనుచుఁ దా వారి
వలన నాదేశంబు వల నొప్ప నేలు
నేలిక రాజమహేంద్ర నరేంద్రుఁ
బోలరు తక్కిన భూభుజలెల్ల
దేజంబునను గాంతిఁదేఁకువ నిధుల
రాజనంబున గ్రిహరాజును రాజు
రాజశేఖరు రాజరాజు రారాజు
ననిన నవ్విభుఁడు మహా వైభవమునఁ
దనర వసించు మాంధాతపురము
....
....
తనరారుచున్న మాంధాతపురంబు

గన్నులు విలసిల్ల గాఁజూచి యందుఁ
గొన్నిదినంబులు గొఱఁతగాఁ మూడు
మానంబులుండి యా మత్స్యనాథుండు
భాసిల్లు తత్పుర ప్రాంత కాంతార
భూమధ్యమున నున్న పొడువైన కొండ'' (పుటలు 23-26)

గుహలో నివాసమేర్పరుచుకొని తపస్సుచేయు చుండెను. ఈ రాజు చిత్రాంగి చేసిన దుర్బోధనలను విని కుమారుడగు సారంగధరుని కాలుసేతులను ఖండించగా, నాతని ఆక్రందనము విని, మరల నాతనికి కాలుసేతులను మొలచునట్లు చేసి 'చౌరంగి' యని పేరిడి, శిష్యునిగా స్వీకరించెను. రాజమహేంద్రుని ఆలమందలనుగాచు గోపాలకుడు కూడ మీననాథునకు ప్రతిదినము తీపుపాలను తెచ్చియిచ్చి, భక్తిశ్రద్ధలతో సేవించెను. అతని అనుగ్రహమున 'గోరక్షుడు'' అను పేరున ముఖ్యశిష్యుడై, యోగసామ్రాజ్య పట్టభద్రుడయ్యెను. కావున మీననాథుడుగాని, సారంగధరుడుకాని ఆంధ్రదేశమున సంచరించినట్లు గౌరన చెప్పలేదు. కాని మీననాథుని శిష్యుడగు సిద్ధనాగార్జునుడు మాత్రము ఆంధ్రదేశమున సంచరించినట్లు, శ్రీశైలమును తన రసవాద పాటవముచే బంగారుమయము చేయబూని, తుదకు విష్ణువుచే సంహరించబడినట్లు పేర్కొనెను. గోరక్షుడు శ్రీశైలమునకేగి అట అల్లమ ప్రభువుతో సంవాదముచేసి తుదకాతని గురువుగ స్వీకరించెను.

గౌరన రచించిన 'సారంగధరుని కథ' ప్రాచీనమై, దేశకాలస్థితిగతులనుబట్టి పెక్కుమార్పులనుచెంది, ప్రజలలో బహుళప్రచారము పొందినది. సారంగధరుని కథను బోలిన కథలు మహారాష్ట్ర భాషలోని మాలూ పండితుని 'నవనాథభక్తిసార' మందును, టిబెట్టు సంప్రదాయమందును, కన్నడభాషలోని మహారదాసుని కథలోను, హిందీభాషలో చౌరంగిచే స్వయముగా రచింపబడిన 'ప్రాణ సంకలి' యందును, యోగసంపదాయావిష్కృతి యందును కలవు. పంజాబీ భాషలో 'పూరణ్ భగత్-రాజారసాలు' గూర్చిన కథలు ప్రసిద్ధిచెందినవి. ఈ కథ సారంగధరుని కథనుబోలి, 'పూరణ్ భగత్' తుదకు పెద్ద యోగియై చౌరంగినాథుడని ప్రసిద్ధిచెందినట్లు చెప్పబడినది.

సారంగధర చరిత్రను పద్యకావ్యముగా రచించిన చేమకూర వేంకటకవి (క్రీ.శ. 1630) కూడ గౌరన వలె రాజగు రాజమహేంద్రుని మాళవాధిపతిగనే వర్ణించినాడు.

1. మహిని రాజనరేంద్రుండు మాళవపతి
రాజ రాజనరేంద్రుండు రాజరాజు
ననఁగ బేరెన్నికకు నెక్కి యతిశయిల్లు
నింద్రవిభవుండు రాజమహేంద్రవిభుఁడు (1-8)

కాని వేంకటకవి ఈ కథ రాజమహేంద్రవరముననే, రాజరాజనరేంద్రునింటనే జరిగినదనియు, కాని దేశము మాత్రము మాళవదేశమని అసందిగ్ధముగా వ్రాసినాడు. దీనినిబట్టి సారంగధర చరిత్రమునకును ఆంధ్రదేశమునకు చెందిన రాజమహేంద్రవరమునకును, రాజగు రాజనరేంద్రునకును సంబంధమును కల్పించు కథలు వేంకటకవికి పూర్వమే ప్రచారములో నున్నట్లు తెలియుచున్నది, అట్టిఎడ జనసామాన్యమున ప్రచారములోనున్న ఈ కథకు వ్యతిరేకముగా వ్రాయలేక మరియు సత్యమును పూర్తిగా కప్పిపుచ్చుకొనలేక రాజనరేంద్రుడనియు, మాళవదేశాధిపతియనియు రచించినాడు.

ఇతని తరువాతి వాడగు కూచిమంచి తిమ్మకవి కూడ సారంగధరుని కథ గౌతమీ తీరమునందలి రాజమహేంద్ర వరముననే జరిగినదని చెప్పినాడు.

''తిలకింప గౌతమీతీరదేశమున
....
రాజమహేంద్రవరంబను వీడు
ఆ వీడు పాలించు నసయంబు వేల్పు
టావీడితని కంచునర్థులు వొఁగడ
రాజరాజనరేంద్ర రాజన్య మరుఁడు''
(కూచిమంచి తిమ్మకవి సారంగధర చరిత్ర)

ఇతని తరువాత బాణాల శంభుదాసుడు (క్రీ.శ. 12వ శతాబ్దివాడు) కూడ సారంగధర చరిత్రను ఇట్లే వ్రాసెను.

"క్రీ.శ. 1570 ప్రాంతమున దోనేరు కోనేరునాథుడను కవి ద్విపద భాగవతమును రచించి గ్రంథావసానమున సారంగధరుని విషయము కొంత

తెల్పియున్నాడని" శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారు పేర్కొనిరి. కోనే నాథుడు తనకృతిని అరవీటి వంశస్థుల కంకితమిచ్చుటచే వారి వంశోత్కర్ష తెలుపుటకు పురాణ పురుషులనుండి వంశక్రమమును చెప్పుచు, అందు రాజనరేంద్రుడు వేంగిదేశపురాజనియు, నాతనికుమారుడే సారంగధరుడనియు రాజు యొక్క చిన్నభార్యయైన చిత్రాంగి సారంగధరునిపై నేదియో ఆపదతెచ్చెననియు, అందువలన సారంగధరుడు 'చౌరంగి' యను పేర సిద్ధుడయ్యెననియు చెప్పెను. కాని ఈతడు సారంగధరునకు ఫక్కితో నన్నయ సంబంధము నేమియు చెప్పకుండుటవలనను, ఈ వంశక్రమమునతెల్పిన రాజులుజగదేకమల్లు, విశ్వేశ్వర కృష్ణకంబాళరాయ, కల్యాణబిజ్జలులు పశ్చిమదేశము నేలిన వారగుటవలనను ఈవంశక్రమము రాజమహేంద్రపరమును పాలించిన రాజరాజ నరేంద్రునకు సంబంధించినదిగ తోచదు. కావున దీనిని గురించిన చారిత్రకాధారములు లేవు కాని శాసనములలో గుర్తింపదగిన వరకును రాజరాజునకు అమ్మంగదేవి, దేవ దేవియను భార్యలును, రాజేంద్ర చోళుడను పుత్రుడును ఉండినట్లును మాత్రమే కలదు. కాని రాజరాజునకు రత్నాంగియను భార్యగాని, చిత్రాంగియను వేశ్య గాని సారంగధరుడను పుత్రుడుగాని ఉన్నట్లు తెలియుటలేదు. తరువాత అప్పకవి (1656లో) నన్నయ ఫక్కితో సారంగధరునకు సంబంధమును కల్పించినాడు. సారంగధరుడు రాజరాజనరేంద్రుని పుత్రుడైనచో అప్పకవి కాలము నాటికి ఆరు వందల ఏండ్లవాడై ఉండును. అప్పకవి కథనంగీకరించినచో మనము దీనిని కూడ విశ్వసింపవలయును. కావున అప్పకవి కథ కేవలము కల్పితమే అని ఊహింపవచ్చును. ఈ విషయమును గూర్చి నవనాథ చరిత్ర పీఠికాకారులగు శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారు విపులముగా వివరించినారు. కావున రాజ మహేంద్రవరము నేలిన రాజరాజ నరేంద్రుని తాతపేరు కూడ 'రాజరాజ కేసరి' యని ఇద్దరిపేరులలో మొదట 'రాజరాజు' అను రెండు పదములు ఉన్నందు వలన నన్నయ గౌరవార్థమై నరేంద్రుడని చేర్చినాడని. తరువాతి కాలము వారీ సంగతిని గ్రహింపజాలక అతని నామమే రాజరాజనరేంద్రుడని భావించినారని శ్రీ భావరాజు వేంకటకృష్ణారావు గారు అభిప్రాయపడిరి. (రాజ రాజనరేంద్ర పట్టాభిషేక సంచిక - వ్యాసము 'సారంగధరుడు'). కావున రాజరాజనరేంద్రునికి రాజమహేంద్రుడని పేరుండటవలన కాబోలు మాళవ దేశాధిపతియగు రాజ మహేంద్రుని కథ యీతని యందు ఆరోపింపబడి ఉండవచ్చును. చారిత్రక

విషయములకు, జనవాదమునకు కొన్ని విషయములందెట్టి సంబంధముండ దనుటకు ఈ సారంగధరుని కథ చక్కని తార్కాణము.

'విషాదసారంగధర' అను నాటకమును వ్రాసిన ధర్మవరము కృష్ణమాచార్యులు తననాటకమునందు కూడ రాజరాజనరేంద్రుని సభను వర్ణించుచు అతనిని మాళవదేశాధిపతిగా వర్ణించినాడు.

మహారాష్ట్ర భాషనుండి బద్దురామన్న గుప్త తెనుగునకనువదించిన వచన 'భక్తిసార నవనాథ చరిత్రము' నందుకూడ 'చౌరంగి' కథ కలదు. ఈ కథయందితని మొదటిపేరు కృష్ణాగరుడు. ఈతడు కౌండిన్య నగరాధిపతియైన శశాంక నృపుని కుమారుడు. చిన్నభార్య 'భుజావంతి' చేసిన దుర్బోధల వలన రాజు తన కుమారుని కరపాద ఖండనము చేయించెను. బాధపడుచున్న కృష్ణాగరుని మత్స్యేంద్ర గోరక్షనాథులు రక్షించి, తిరిగి అవయములు మొలుచునట్లుచేసి 'చౌరంగి' యను నామమిడి శిష్యునిగ స్వీకరించిరి. ఈ కథనుబట్టి కూడ 'చౌరంగి' కథకాంధ్రదేశముతో నెట్టి సంబంధము లేదని స్పష్టమగును.

గౌరన తరువాత సారంగధరుని కథను ద్విపదలుగా తీర్చిదిద్దిన బాణాల శంభుదాసుడు, కూచిమంచి తిమ్మకవి మాత్రము రాజనరేంద్ర, సారంగధరులను అప్పకవి కథనాధారముగా చేసికొని ఆంధ్రదేశస్థులుగా వర్ణించిరి. ఎందువలన ననగా కథ తమదేశమునకు సంబంధించినదని చెప్పినచో ఆంధ్రులుత్సాహముతో పఠింతురని భావించి ఉండవచ్చును, నేటికిని కొన్ని ప్రాంతముల పల్లెలలో సంచార జాతియైన 'గుణము దాసరి వారు' సారంగధర చరిత్రను బయలు నాటక ముగా ప్రదర్శించుచున్నారు.

గౌరన సారంగధరుని కథకును ఆంధ్రదేశమునకును ఎట్టిసంబంధమును కల్పింపలేదు. మీననాథుని అనుగ్రహమువలన సిద్ధుడైన చౌరంగియేసారంగధరుడని అతడు మాళవదేశములోని మాంధాతపురమును పాలించు రాజమహేంద్రుని పుత్రుడని స్పష్టముగా పేర్కొనెను. గౌరన నర్మదానది యొడ్డునగల మాంధాత పురము నేలు రాజమహేంద్రుని కుమారుడే సారంగధరుడని, రాజు యొక్క భోగసతి చిత్రాంగి దుర్బోధలవలన రాజు తన కన్నకుమారుడైన సారంగధరుని గాలుసేతులను నరికించెనని వ్రాసెను. నర్మదా నదీతీరమందు గల మాంధాత

పురము నేడు గొప్ప పుణ్యక్షేత్రమని, అందు నవనాథుడను సిద్ధేశ్వరునకాలయము కూడ కలదనియు 'ఇంపీరియలు గెజటీరు' నందు వ్రాయబడియున్నదని శ్రీ భావరాజు వేంకట కృష్ణారావు గారు (రాజరాజనరేంద్ర పట్టాభిషేక సంచిక - 'సారంగధర వ్యాసము') లో వ్రాసిరి. కావున ఈ సారంగధర కథకు ఆంధ్ర దేశముతో సంబంధముగలదనుటకు నిదర్శనములేదు. అప్పకవికి పూర్వమే ఆంధ్ర దేశీయుడైన గౌరన రాజమహేంద్ర సారంగధరుల కథను కావ్యబద్ధము చేసెను. అప్పటికి ఈకథ ఆంధ్రదేశమునకు సంబంధించినదను భావమే ప్రబలి ఉండినచో రాజమహేంద్రుని రాజమహేంద్రవరమును రాజధానిగా ఆంధ్రదేశమును పాలించిన రాజుగాను, ఆ కథ ఆంధ్రదేశముననే జరిగినదిగను వర్ణింపకుండునా? కావున గౌరన రచించిన సారంగధరుని కథ మాళవదేశమందలి మంధాత పురమునకు సంబంధించినదిగాను, సారంగధరునకు ఖండిత కరచరణములు మీన నాథుని కృపవలన మొలచిన పిదప 'చౌరంగి' యనిపేర సిద్ధుడయ్యెననియు, అచ్చటినుండి మీననాథుడు మాల్యవంతమునకును, పిదప పశ్చిమదేశభాగము మీదుగానే హిమవత్పర్వతమునకు బోయినట్లును, నాగార్జునసిద్ధుడు మాత్రము ఆంధ్రదేశమున సంచారము చేసినట్లును వర్ణింపబడినది, కావున గౌరన కాలము నాటికి సారంగధరుని గూర్చిన కథ ఆంధ్రదేశమున జరిగినదనిగాని, సారంగధరు డాంధ్ర దేశీయుడై ఆంధ్రభాష నెఱింగి తల్లక్షణము నేర్చినవాడనిగాని, వాడుకలో మాత్రమున్నట్లగపడదు. కావున నన్నయ భక్తితో సారంగధరునకు గల సంబంధము అప్పకవి కల్పించినదేయని తోచుచున్నది.

నాలగవ ప్రకరణము :—

ద్విపద వాఙ్మయము	- డా॥ జి. నాగయ్య.		పుట	210
నవనాథ చరిత్ర	- గౌరన.		పుట	213
నవనాథ చరిత్ర	- పీఠిక	- కోరాడ రామకృష్ణయ్య	పుట	23
,,		,,	పుట	17

ఉపయుక్త గ్రంథములు

తెలుగు :-

1. ఆంధ్ర కవి తరంగిణి - 4, 5, సంపుటములు - శ్రీ చాగంటి శేషయ్య హిందూ ధర్మ శాస్త్ర గ్రంథ నిలయము, కపిలేశ్వర పురం, తూర్పు గోదావరి జిల్లా ద్వితీయ ముద్రణము, 1960.

2. ఆంధ్ర కవుల చరిత్ర - శ్రీ వీరేశలింగం పంతులు, కందుకూరి మనోరమా ముద్రాక్షర శాల, రాజమహేంద్రవరము, 1971.

3. ఆంధ్ర ద్విపద సాహిత్య చరిత్ర - డా॥ టి. సుశీల, ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్, ప్రథమ ముద్రణ, ఆగష్టు, 1979.

4. ఆంధ్ర సాహిత్య చరిత్ర - డా॥ పింగళి లక్ష్మీకాంతం, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, కళాభవన్, సైఫాబాదు, హైదరాబాదు, ప్రథమ ముద్రణ, 1874.

5. ఆంధ్ర సాహిత్య చరిత్ర సంగ్రహము - ఖండవల్లి లక్ష్మీరంజనం, వేంకటరమణ పబ్లికేషన్సు, సుల్తాన్ బజారు, హైదరాబాదు, 1958.

6. ఆంధ్రుల సాంఘిక చరిత్ర - సురవరం ప్రతాపరెడ్డి, సురవరపు ప్రతాప రెడ్డి సాహిత్య వైజయంతి ప్రచురణ, హైదరాబాదు, తృతీయ ముద్రణ, 1982.

7. ఆంధ్ర ప్రతాప రుద్రయశోభూషణము - శ్రీ విద్యానాథుని కృతికి ఆంధ్రానువాదము - చెలమచర్ల రంగాచార్యులు, తృతీయ ముద్రణ, 1967. చెలమచెర్ల రంగాచార్యులు, 1-9-625/8, శ్రీనివాస విలాసము, విద్యానగరము - హైదరాబాదు - 7.

8. ఆంధ్ర మహాభారతము-అలంకార సమీక్ష - డా॥ యస్.యల్. నరసింహరావు, యస్. పాండురంగారావు, 10-11-22, కోట, హిందూపురం - 515 201, ప్రథమ ముద్రణ 1981.

9. ఆంధ్ర మహాభారతము - ఛందః శిల్పము - డా॥ పాటిబండ మాధవ శ
అభినవభారతి ప్రచురణము, శివాజీప్రెస్, సికిందరాబాదు ప్ర
ముద్రణ డిసెంబరు. 1966.

10. ఆంధ్రసాహిత్యవికాసము - శ్రీమతి పి. యశోదారెడ్డి, సుధర్మాపల్లి శేష
3-4-574, నారాయణగూడ, హైదరాబాదు 20, ప్రథమ ముద్రణ
1974

11. ఆంధ్ర సాహిత్య సాంఘిక జీవన ప్రతిఫలనము - డా॥ నందూరి వేంక
సత్యరామారావు, శ్రీ నందూరి మాణిక్యాలరావు, కృష్ణాయపాలెం
(వయా) తాడేపల్లి గూడెం (ప.గో. జిల్లా), ప్రథమ ముద్రణ, 197
జూలై శ్రీవైష్ణవ ప్రెస్, పెంటపాడు,

12. ఆంధ్రవాఙ్మయ చరిత్రము - దివాకర్ల వేంకటావధాని, ఆంధ్రసారస్వత
పరిషత్తు, తిలక్ రోడ్ హైదరాబాదు, 10వ ముద్రణ, 1981.

13. ఆంధ్రుల చరిత్ర సంస్కృతి - ఖండవల్లి లక్ష్మీరంజనము, బాలసరస్వతి
బుక్ డిపో, కర్నూలు, మద్రాసు, 1951 మరియు 1957.

14. ఆముక్త మాల్యదా సౌందర్యము - టి. కోటీశ్వర రావు, మలయమారుత
ప్రచురణలు, ముద్రణ - ఫ్రీడమ్ ప్రెస్, 188, ఎ.టి.హెచ్. రోడ్,
మద్రాసు-21, ప్రథమ ముద్రణ - 1971.

15. ఉత్తర హరివంశము - శ్రీనాచన సోమనాథ ప్రణీతము, వావిళ్ల రామ
స్వామి శాస్త్రులు అండ్ సన్స్), చెన్నపురి, 1967.

16. కన్నడ సాహిత్య చరిత్ర - డా. ఆర్వీ.యస్. సుందరం, ఆంధ్రప్రదేశ్
సాహిత్య అకాడమి, కళాభవన్, హైదరాబాదు, 1977.

17. కుమార సంభవము - కవిరాజ శిఖామణి నన్నెచోడుడు, వావిళ్ల రామ
స్వామి శాస్త్రులు అండ్ సన్స్, చెన్నపురి, 1965.

18. గురుబాల ప్రబోధికా (నామలింగానుశాసనము అను అమరకోశము లింగా
భట్టీయ గురుబాల ప్రబోధికా సహితము) వావిళ్ల రామస్వామి శాస్త్రులు
అండ్ సన్స్, 1933.

19. గౌతమి వ్యాసములు - పింగళిలక్ష్మీకాంతం, యమ్. యస్. ఆర్. మూర్తి అండ్ కో. విశాఖపట్టణము, చతుర్థ ముద్రణము, డిసెంబరు 1964.

20. తెలుగు ఛందో వికాసము - కోవెల సంపత్కుమారాచార్యులు, కులపతి సమితి, ఓరుగల్లు, 1962.

21. తెలుగులో జానపదగేయ సాహిత్యము - డాక్టర్ బి. రామరాజు, ఆంధ్ర రచయితల సంఘము, హైదరాబాదు, ప్రథమ ముద్రణము, డిసెంబరు 1958.

22. తెలుగు సామెతలు - సం. డా॥ విశ్వనాథ సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, హైదరాబాదు, 1965. ద్వితీయ ముద్రణము.

23. చైతన్యలహరి, యువభారతి, సాహితీ సాంస్కృతిక సంస్థ, 5, కింగ్స్‌వే సికింద్రాబాదు-3, ప్రథమ ముద్రణ, ఆగష్టు, 6, 1972.

24. దక్షిణ భారత సాహిత్యములు - ప్రచురణ :- ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, కళాభవన్, సైఫాబాదు, హైద్రాబాదు, ద్వితీయ ముద్రణము, 1979.

25. ద్విపద వాఙ్మయము - డా॥ జి. నాగయ్య, మాలికో ప్రింటర్స్, తిరుపతి, 1967.

26. ద్విపద హరిశ్చంద్రోపాఖ్యానము (గౌరనకవి) (సం.) శ్రీమతి పి. యశోదారెడ్డి, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, హైదరాబాదు -4. ప్రథమ ముద్రణము 1967.

27. నవనాథచరిత్రము - (సం.) శ్రీ కోరాడ రామకృష్ణయ్య. ఆనందముద్రాక్షరాలయ ముద్రితము, మద్రాసు, 1937.

28. నాట్యవేదము - జమ్ములమడక మాధవరామశర్మ, వెల్‌కంప్రెస్ (ప్ర) లిమిటెడ్, గుంటూరు - 2లి. 1879.

29. నాట్యశాస్త్రము - డా॥ పోణంగి శ్రీరామ అప్పారావు, (గుప్తభావప్రకాశికా సహితము) ప్రథమ ముద్రణము 1959.) ప్రతులకు డా॥ పి. సాంబశివ రావు, 306 మరియు 307, సీమ్‌కార్ బ్లాక్స్, చిక్కడపల్లి, హైదరాబాదు.

30. పండితారాధ్య చరిత్ర - పాల్కురికి సోమనాథ కవి - సం. డాక్టర్ చిలుకూరి నారాయణరావు, ఆంధ్రపత్రికా ముద్రణాలయము, చెన్నపురి 1939

31. ప్రకృతికాంత - డా॥ రేవూరు అనంతపద్మనాభరావు, (శ్రీమతి ఆర్. శోభాదేవి, C/o. డా॥ ఆర్. ఎ. పద్మనాభరావు, ఆకాశవాణి, కడప నవంబరు 1977.

32. ప్రకృతి ప్రబంధము - చేమకూరి చెన్న కృష్ణయ్య, చేమకూరి చెన్న కృష్ణయ్య లక్ష్మీ కేశవనిలయము, 12, బాగలింగంపల్లి (?) కాలని, హైదరాబాదు-2 ఏప్రిల్ 1972, (ముద్రణ - కరుణశ్రీ ప్రింటర్స్ మహంకాళీ వీథి, సికిందరాబాద్ - 3.

33. ప్రథమాంధ్ర మహాపురాణము - ప్రబంధకథామూలము - డా॥ జి. వి. సుబ్రహ్మణ్యం, జి. సుశీల జి. రాధాకృష్ణ, హైదరాబాదు, ప్రథమ ముద్రణ 1973,

34. ప్రబంధములలో ప్రకృతి వర్ణనలు - డా॥ అంతటి నరసింహం, సమతా సాహితి, 3-4-7054, నారాయణగూడ, హైదరాబాదు, డిసెంబరు 1979.

35. ప్రబంధపాత్రలు - కేశవపంతుల నరసింహశాస్త్రి, ఆంధ్రసారస్వత పరిషత్తు, తిలక్ రోడ్, హైదరాబాదు - 1, పంచమ ముద్రణము, 1977.

36. ప్రబంధ వాఙ్మయ వికాసము - డా॥ పల్లా దుర్గయ్య - ఆంధ్రరచయితుల సహకారసంఘ ముద్రణాలయము, విద్యానగరము, హైదరాబాదు, ప్రథమ ముద్రణము. 1973 (సంపుటము -1)

37. ప్రభులింగలీల - (ద్విపద) -పిడుపర్తి సోమనాథకవి) సం. శ్రీ బండారు తమ్మయ్య, శ్రీమతి చక్కా కోటి వీరభద్రమ్మ వల్లూరుపాళెం, శ్రీపతి ముద్రణాలయం, కాకినాడ, ప్రథమ ముద్రణము, 1963.

38. బసవపురాణము - పాల్కురికి సోమనాథకవి) ఆంధ్రగ్రంథమాల, ముద్రణ ఆంధ్రపత్రికా ముద్రణాలయము, చెన్నపురి, ద్వితీయముద్రణము 1952.

39. భక్తిసార నవనాథ చరిత్రము - బచ్చురామన్న గుప్త, వావిళ్ల ప్రెస్, చెన్నపురి 1923.

40. భోజరాజీయము (అనంతామాత్యుడు) సం. కొండూరు వీరరాఘవాచార్యులు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, హైదరాబాదు 1969.

41. మనుచరిత్రము (అల్లసాని పెద్దన) వావిళ్ల రామస్వామి అండ్ సన్స్ 1964

42. మరో మూడు యాభయులు - శ్రీ శ్రీ యం. శేషాచలం అండ్ కంపెనీ మచిలీపట్నము, సికింద్రాబాదు, మద్రాసు, ప్రథమముద్రణం, అక్టోబర్ 1974.

43. శ్రీమదాంధ్ర భారతము - వావిళ్ల రామస్వామి శాస్త్రుల అండ్ సన్స్, 1964.

44. రాచకొండ చరిత్రము (1326-1482 ఎ.డి.) తేరాల సత్యనారాయణ శర్మ విజయభారతి నిలయము, నల్గొండ, ప్రథమ ముద్రణ 1970.

45. వాఙ్మయ వ్యాసమంజరి - నేలటూరి వేంకటరామనయ్య, ఆంధ్రసారస్వత పరిషత్తు తిలక్ రోడ్, హైదరాబాదు 1967.

46. విక్రమార్క చరిత్రము (జక్కనకవి) (సం.) డా॥ పల్లా దుర్గయ్య, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, హైదరాబాదు, ప్రథమ ముద్రణము, జనవరి 1968.

47. విజ్ఞాన సర్వస్వము, సంపుటములు, 3-7 తెలుగు భాషా సమితి.

48. శిల్పప్రభావతి - రాచపాళెం చంద్రశేఖర రెడ్డి (శ్రీమతి లక్ష్మీ కాంతమ్మ శిల్పి ప్రచురణలు, C/o ఆర్. చంద్రశేఖర రెడ్డి, పి.జి. సెంటర్, అనంతపురం, ప్రథమ ముద్రణ, 1980.

49. శ్రీనాథుడు - డా॥ కొర్లపాటి శ్రీరామమూర్తి, కళాభారతి, గుంటూరు, ప్రథమ ముద్రణము - 1971.

50. శ్రీనాథుని కవితాసౌందర్యము - డా॥ ముదిగంటి సుజాతారెడ్డి, 2-2-1105/21 రోహిణమ్, తిలక్ నగర్, హైదరాబాదు -4, ప్రథమ ముద్రణ - మార్చి - 1986.

51 శ్రీనాథుని సాహిత్య ప్రస్థానము - డా॥ జంధ్యాల జయకృష్ణ బాపూజీ, కల్యాణ భారతి, రవీంద్రనగర్, గుంటూరు, ప్రథమ ముద్రణ, మార్చి 1977.

52. శ్రీ రంగమహాత్మ్యము -(భైరవకవి) (సం.) శ్రీరంగాచార్య, ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ, హైదరాబాదు, మలి ప్రథమముద్రణ 1979.

53. శ్రీ సాహిత్యోపన్యాసములు (1-9 భాగములు) ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, హైదరాబాదు, మలికూర్పు (ద్వితీయ ముద్రణ) 1970.

54. సంగ్రహాంధ్ర విజ్ఞాన కోశము. (3-4 సంపుటములు) మామిడిపూడి వేంకటరంగయ్య, సంగ్రహ ఆంధ్రవిజ్ఞాన సమితి, హైదరాబాదు, 1974

55. సమగ్ర ఆంధ్రసాహిత్యము (3,5 సంపుటములు) ఆరుద్ర, శేషాచలం అండ్ కో. మద్రాసు, మచిలీపట్నం, సికింద్రాబాదు, ప్రథమముద్రణ జూన్, 1965.

56. సారంగధర చరిత్రము - చేమకూర వేంకటకవి, వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, చెన్నపురి.

57. సాహిత్య దర్శనము - ఆచార్య దివాకర్ల వేంకటరామ నరసింహం, కె. హరినాథ్ అండ్ బ్రదర్స్, విశాఖపట్నం-3. మార్చి 1973.

58. సాహిత్యసోపానములు -డా॥ దివాకర్ల వేంకటావధాని - ఆంధ్రసారస్వత పరిషత్తు, తిలక్‌రోడ్, హైదరాబాదు తృతీయ ముద్రణ, 1976.

59. సాహిత్య సౌందర్య దర్శనము - చర్ల గణపతి శాస్త్రి, లలితాప్రెస్, 6-2-977/1, ఖైరతాబాదు, హైదరాబాదు64, ప్రథమ ముద్రణ 1972.

60. సాహితీమంజూష - సం. డా॥ ఎం. కులశేఖరరావు, కళాస్రవంతి, న్యూ నల్లకుంట, హైదరాబాదు, అక్టోబరు, 1973.

61. హరవిలాసము - శ్రీనాథమహాకవి, ఎమెస్కో పాకెట్ ప్రచురణలు యం. శేషాచలం అండ్ కో. మచిలీపట్నం. ప్రథమముద్రణ మార్చి 1971

62. హరిశ్చంద్రో పాఖ్యానము (గౌరన కవి - ద్విపద) - తంజనగరము తేవప్పెరుమాళ్ళయ్యగారి లఘుటీక, ఆనంద ముద్రణాలయము, వేమూరు వేంకట కృష్ణమ శెట్టి అండ్ సన్స్, ప్రథమ ముద్రణ 1911.

సంస్కృతము :-

దశరూపకమ్ - ధనుంజయ, చౌఖంబాప్రచురణ, వారణాశి - 1967

GLISH :-

An introduction on to the study of literature - Hudson, W. H. George G. Harrap & Co, Ltd, London Toronto, Wellington Sydney, II nd Edition. 1913,

Gorakhnath and the Kanphata Yogis & Briggs G. W. Motilal Banarsidass, Delhi, Varanasi, Patna, I Edition 1938. Reprint, Delhi - 1973.

History of the Reddy Kingdoms - Somasekhara Sarma M. (Circa 1325 A D. to Circa 1448) Published by K. V. Gopalaswamy, Registrar, Andhra University, Waltair 1948.

. Mystic Tales of Lama Taranatha - A Religio - Sociological. History of Maheyana Buddhism - by Lema Taranatha Translated into English by - Bhupendranath Dutta, Ramakrishna Vedanta Math, Calcutta, 19 B, Raje Raj Krishna Street, Calcutta. English Translation First Published in 1944.

i. Srisailam, ITS History and Cult - P.V. Parabrahma Sastry, 2-1-514/A Nallakunta, Hyderabad, 1982.

3. The Cultural Heritage of India - Vol. IV - The Religions. - Bhattacharya, Haridas. The Ramakrishna Mission Institute of Culture, Calcutta, II nd Edition, 1969.

హింది :-

1. అబ్‌స్క్యూర్ రిలిజియస్ కల్ట్స్ - డా॥ శశిభూషణదాసుగుప్త - యూని వర్సిటీ ఆఫ్ కలకత్తా, 1946.

2. ఇండియన్ సాధుజ్ (స్) - జి.యస్. ఘూరె, పాపులర్ బుక్‌డిపో, లెమింగ్‌టన్ రోడ్, బొంబాయి, 7

3. యాన్ అవుట్‌లైన్ ఆఫ్ ది రిలిజియస్ లిటరేచర్ ఆఫ్ ఎ ఇండియా - డా॥ జె. యన్. ఫర్‌కుహర్, లండన్, 1920.

4. ఔరంగజేబ్ - సర్ జదునాథ్ సర్కార్ - హిందీ గ్రంథరత్నాకర కార్యాలయ్, బొంబాయి, 1950.

5. కాశ్మీర్ శైవిజమ్ - జగదీశ చంద్ర చటర్జీ, పార్ట్ - 1, ది కాశ్మీర్ సిరీస్ ఆఫ్ టెక్స్ట్స్ అండ్ స్టడీస్, శ్రీనగర్, కాశ్మీర్, 1914.

6. కబీర్ గ్రంథావళి - సం. శ్యామసుందరదాసు, నాగరీప్రచారిణి సభ, కాశీ, చతుర్థ ముద్రణ, విక్ర. సం. 2008.

7. కౌలజ్ఞాన నిర్ణయ - సంపాదకుడు - ప్రబోధ చంద్రబాగ్చి, కలకత్తా సంస్కృత సిరిస్, 1934,

8. గంగా పురాతత్త్వాంక - గంగాకార్యాలయ్, కృష్ణాగడ్, సుల్తానేగంజ్, బాగల్‌పూర్, బీహార్, 1933.

9. గోరక్షనాథ్ - డా॥ నాగేంద్రనాథ్ ఉపాధ్యాయ్, నాగరీప్రచారిణి సభ, వారణాశి, ప్రథమ ముద్రణ, సం. 2033 (విక్రమ).

10. గోరక్షనాథ్ ఔర్ ఉన్ కా యుగ్ - డాక్టర్ రాంగేయ రాఘవ-ఆత్మారామ్ అండ్ సన్స్ ప్రథమ ముద్రణ 1963.

11. గోరక్షనాథ్ సంహిత - (శ్రీ గోరక్ష విరచిత) - ఇంద్రజీ శర్మ ద్వారా ప్రకాశిత్, అహమ్మదాబాదు, 1950.

12. గోరక్ష సిద్ధాంత సంగ్రహము - సం. గోపీనాథ్ కవిరాజ్-గవర్నమెంటు సంస్కృత లైబ్రరీ బనారస్ 1925. సరస్వతీ భవన్ టెక్స్ట్స్ నెం. 18, పార్ట్ - 1.

13. గోరక్ష పద్ధతి - పండిత మహీధర్ శర్మకే భాషానువాద్ సహిత్, బొంబాయి విక్ర. సం 2110.

14. గోరఖ్ బాణి - (సంపాదక్ ఔర్ టీకాకార్) డా॥ పీతాంబర్‌దత్ బడత్వాల్, హిందీ సాహిత్య సమ్మేళన్, ప్రయాగ విక్ర సం. 2003.

15. చౌబిస్ తీర్థంకర చరిత్ర (జైనరత్న) - క్రిష్ణాలాల్ వర్మ-హిందీ ప్రొప్రయిటర్ గ్రంథ బండార్, లేడి హర్డింజ్ రోడ్డు మాటుంగా, బొంబాయి, 1935.

తంత్రాలోక్ - (అభినవగుప్త, ప్రథమభాగము) - సం. ముకుంద రామ్ శాస్త్రి, కాశ్మీర్ సిరీస్ ఆఫ్ టెక్ట్స్ అండ్ స్టడీస్, శ్రీనగర్. 1918.

తాంత్రిక్ బౌద్ధ సాధన ఔర్ సాహిత్య - డా॥ నాగేంద్రనాథ్ ఉపాధ్యాయ్ నాగరి ప్రచారిణి సభ, కాశి, 1958.

నాథసంప్రదాయ్ - హజారీప్రసాద్ ద్వివేది, హిందూస్థానీ అకాడమీ, ఉత్తరప్రదేశ్, అలహాబాదు, 1950.

నాథసంప్రదాయోర్ ఇతిహాస్, దర్శన్ ఓసాధనాప్రణాలి - డా॥ కల్యాణి మల్లిక్, కలకత్తా విశ్వవిద్యాలయ్. 1950.

నాథ సిద్ధోంకి బానియ - ప్రధానసంపాదక్ - రుద్రా కాశి కేయ్, సం, హజారీ ప్రసాద్ ద్వివేదీ, కాశి నాగరి ప్రచారణి సభ, ప్రథమ ముద్రణ, విక్ర.సం, 2014.

పురాతత్త్వ నిబంధావళి - రాహుల్ సాంకృత్యాయన్, ఇండియన్ ప్రెస్ లిమిటెడ్, అలహాబాదు, 1937.

భారతీయ దర్శన్ - పండిత బలదేవ ఉపాధ్యాయ్, శారదామందిర్, కాశి, ద్వితీయ ముద్రణ 1954, ఏడవ ముద్రణ - 1966.

మాలతీమాధవమ్ - జగద్గురు కృత - టీకాసహిత్, యమ్. ఆర్. కాలే ద్వారా సంపాదిత్, బొంబాయి, 1928.

రామానంద కీ హిందీ రచనాయే - ప్రధాన సంపాదక్ - హజారీ ప్రసాద్ ద్వివేది, సంపాదక్ - డా॥ పీతాంబరదత్ బడత్వాల్, నాగరీ ప్రచారిణీ సభ, కాశి, విక్ర. సం. 2012.

శైవ కల్ట్స్ ఇన్ నార్తరన్ ఇండియా - డా॥ పి.యస్. పాఠక్, ప్రాప్తి స్థాన్ మోతిలాల్ బనారసిదాస్, వారణాసి 1960.

శైవమత్ - డా॥ యదువంశీ, ప్రకాశక్ - బీహార్ రాష్ట్ర భాష పరిషత్ పాట్నా, 1955.

శ్వేతాశ్వతరోపనిషద్ ప్రభావదేవ ప్రసాదప్ప బ్రహ్మ (టీకాకారుడు) గీతాప్రెస్, గోరఖ్‌పూర్, విక్ర. సం. 2009.

సర్వదర్శన్ సంగ్రహ - శ్రీమన్ మాధవాచార్య ప్రణీతః ఆనందాశ్రమ సంస్కృత గ్రంథావళి, సంపుటము - 51, 1906.

29. సర్వదర్శన్ సంగ్రహ - సంపాదక్ అండ్ టీకాకార్ - ప్రొఫెసర్ ఉమాశంకర్ శర్మ, చౌకాంబ విద్యాభవన్, వారాణాశి, 1964.

30. సిద్ధసిద్ధాంత పద్ధతి - సం. కడవ్ః శంభుశర్మ - అనువాదక్ - యోగి నరహరి నాథ్ శాస్త్రి, ప్రకాశక్ - పీర్ చంద్రనాథ్ యోగి, రాజ యోగీశ్వర్ మఠ్ విఠ్ఠల్, (మైసూరు రాజ్య) సం. 2021.

31. సిద్ధసిద్ధాంత సంగ్రహ - సం. గోపీనాథ్ కవిరాజ్, గవర్నమెంట్ సంస్కృత లైబ్రరీ, సంపుటము - 13, బనారస్ - 1925.

32. హఠయోగ ప్రదీపిక - స్వాత్మారామ్ యోగీంద్ర విరచిత, క్షేమరాజ్ శ్రీకృష్ణదాస్, బొంబాయి, విక్ర. సం 2008, శక. 1974.

33. హిందీ సాహిత్య కా బృహత్ ఇతిహాస్, ప్రథమభాగ్ - సం. రాజబలి పాండే, నాగరీ ప్రచారిణీ సభ, వారాణాశి. విక్ర. సం. 2014.

మరాఠి :-

1. జ్ఞాన కైవల్యం - చింతామణినాథ్, సం.డేరే, సో.మా. వాలింబే, 1973

2. నవనాథ భక్తిసార్ - దుండీసుత మాలూనరహరి, నిర్ణయ సాగర్ ప్రెస్ 1914.

3. నాథసంప్రదాయ్ - (ఉదభ్ వ విస్తార్) డా॥ ప్రహ్లాద నరహర జోషి, రాజీవ్ ప్రకాశన్ - గ్రంథ ప్రకాశన్, విఠుకిణి నివాస్, చార్ యి. రాణే -1, 1899.

4. భగవాన్ బుద్ధ - ధర్మానంద కోసంబీ - సువిచార్ ప్రకాశన్ మండల్, పూణె, 1974.

5. శ్రీ అవధూతగీత - చంద్రనాథ్ సరస్వతి, క్షీరసాగర్ అండ్ కంపెని, పూణె, 1970.

6. శ్రీ గురు గోరక్షనాథ్ చరిత్ర ఆణిపరంపర - డేరె, వోరా అండ్, కంపెని, బొంబాయి. 1959.

7. శ్రీనాథలీలామృత్ - ఆదినాథభైరవ్ - దేరె, కె.బి. డవలె, బొంబాయి, 1972.

. శ్రీ భక్త మంజరీమాల - ఖండ - 2, వ. 4- రాజరామప్రసాది, సత్కారో తేజక్ సభ, గూలే, 1932.

9. శ్రీ సిద్ధ చరిత్ర - శ్రీపతినాథ - సం. సత్యదేవానంద్, 1970.

కన్నడ గ్రంథములు :-

1. కర్ణాటక కవి చరితె - ఆర్. నరసింహాచార్య. (మైసూరు విద్యాలయ ప్రచురణ) మార్చి, 1924.

2. ప్రభులింగ లీలె - చామరస కృతము (కన్నడము)
సంపాదకులు :- 1, యం. యస్. బసవలింగయ్య
2. యం. ఆర్. శ్రీనివాసమూర్తి
ప్రచురణ :- మైసూరు విశ్వవిద్యాలయము, తృతీయ ముద్రణ, 1970.

3. ప్రభుదేవర శూన్య సంపాదనె - సంపుటి 1, సం. శి. భూసనూర మఠ, రావూరు శ్రీ సిద్ధలింగేశ్వర మఠ మరియు ఆదవానికల్లు మఠ అధిపతులు. 1979.

4. శూన్య సింహాసన - శ్రీ ఓ. యన్. లింగణ్ణయ్య సహకార ముద్రణాలయము, చిత్రదుర్గము, 1978.

5. శూన్య సంపాదనేయ పరామర్శ - సం. ప్రొఫెసర్ సం. శి. భూసనూర మఠ, రావూరు శ్రీ సిద్ధ లింగేశ్వర మఠ మరియు ఆదవాని కల్లు మఠ అధిపతులు, 1979.

వ్యాసములు :-

1. ద్విపద కావ్యములు - వీరశైవ వాఙ్మయము - నిడదవోలు వేంకట రావు, భారతి, రజతోత్సవ సంచిక, నం 14. - 1949.

2. ద్విపద కవిత్వము - పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రి. ఆంధ్రపత్రిక ఉగాది సంచిక, సిద్ధార్థి పుట 193, 1919.

3. ద్విపద వాఙ్మయము - నిడదవోలు వేంకట రావు. భారతి, ఆగష్టు 44 (10) 34, 1967.

4. నవనాథ చరిత్ర - (సమీక్ష) - బులుసు వేంకట రమణయ్య, భారతి, మార్చి 15 (3). ఈశ్వర 275. 1938.

5. నవనాథ చరిత్ర-నిడదవోలు వేంకటరావు, ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక ఈశ్వర, 1937, సం. 26, సంచిక 6.

6. భిక్షావృత్తి మఠము - భారతి, నవంబర్, 1977, శ్రీ యన్. సుందరేశ్వర రావు, పుటలు 24-25.

7. శైవ వాఙ్మయము - నిడదవోలు వేంకటరావు, భారతి, ఏప్రెల్, 46 (4)57, 1969.

భాషావిశేషములు - ద్విపద నిర్మాణము

ఈ సిద్ధాంత వ్యాస ప్రయోజన దృష్టికి ఆనుషంగికముగా నీ కావ్యమందలి భాషా విశేషములను, ద్విపద నిర్మాణ విలక్షణతను ప్రస్తావించుట యవసరమగుచున్నది. ద్విపదలో రచింపబడిన రచనలన్నిటిలోను భాషాపరమైన ఆసక్తికరమైన అంశము వ్యావహారికత, పాల్కురికి, గోనబుద్ధారెడ్డి, గౌరన, శ్రీనాథుడాదిగాగల ద్విపద కవులందరి రచనలందును చంపూ కావ్య శబ్దమందలి అర్థ నియమ సంస్కారము కన్పించదు. సమగ్రాంధ్ర భాషా చరిత్ర వ్రాయు వారికీ దేశ్య-ఆచ్ఛిక భాషా స్వరూప పరిణామ మత్యంతముపయుక్తముకాగలదు. ఈ దృష్టితో నీ సిద్ధాంత వ్యాసరచయిత తనకున్న పరిమితులతో నింతకు పూర్వమే కోరాడ, నిడదవోలు, తుమ్మపూడి ప్రభృతులైన యాచార్యులు గుర్తించిన విలక్షణ భాషా సామగ్రిని విశ్లేషించి ప్రదర్శించుట జరుగుచున్నది.

భాషా విశేషములు/వర్ణ విభాగము

పదమధ్యాజ్లోపములు :-

1. -అ- లోపము.

1. వల్దు (146) వలదు, 2. మున్క (184) మునుక

2. -ఇ- లోపము.

1. తిగ్చి (65) తిగిచి, 2. విద్చి (99) విడిచి

3. -ఉ- లోపము.

1. పేద్క (14, 19, 56, 63, 83. 171, 177, 180, 200 207, 236, 260, 269) పేదుక

కుడ్పక (85) కుడుపక, కడ్పున (93) కడుపున

2. సంపాదింత్రు (230) సంపాదింతురు

3. వెన్క (113) వెనుక తన్వు (170) తనువు

నున్పు (181) నునుపు

4. ఇప్డు (176, 230, 331) ఇపుడు

5. పార్వము (41) పారువము

రెండు పదముల మధ్యాజ్లోపములు :-

1. -ఇ- లోపము.

1. తోడ్తెండని (144) తోడితెండని
2. అదిర్పడి (15) అదిరిపడి

2. -ఉ- లోపము.

1. తోడ్కొనుచు (140) తోడుకొనుచు
2. అలలకునున్ వెలయాండ్లకు (40) అలలకునును వెలయాండ్లకు
3. కన్గొని (60, 78, 116, 169, 182, 199, 207, 224, 261, 263) కనుగొని
   తరగలన్ తూలికా తల్పములన్ (80) తరగలను తూలికా తల్పములన్, పెన్పిడుగు (131) పెనుపిడుగు.
   వెన్వెంట (270) వెనువెంట.
4. వేర్వేలు (112, 163) వేరు వేలు.
   నిర్చేసితివి (142) నీరు చేసితివి,
   మర్నాడు (167) మరునాడు. మాల్పడి (241) మాలుపడి

ప్రత్యేకతలు :-

1. 'అ - ఎ' ల వినిమయము :-

కెంజెడు - (27)
కెంజడలు (20, 82); జడ - (15, 16, 20, 160, 174)
బదనికె (27) బదనిక (36)
రాకుమారితె (156) రాకుమారిత యనుటకు
కొదిమె సింగంబులు (156) కొదమ సింగంబులు

2. 'ఉ-ఇ' ల వినిమయము :-

కానిక (34) కానుక (165)

3. 'ఎ-అ' ల వినిమయము :-

చమట (10, 13, 145, 265) చెమట (150, 266)
చఱల (279) చెఱల, చంపలు (38) చెంపలు (143).
నమలి (233) నెమలి, నమళ్లు (218) నెమళ్లు

4. 'ఏ-ఆ' ల వినిమయము :-

చాయనేర్పిన రీతి సరసమై తనర (224) (యతి కొరకు)
చేయనేర్చిన రీతి యనుటకు

5. 'ఔ-అవు' ల వినిమయము :-

రవుతు (53) రౌతు
చవురంగి (98, 105) చౌరంగి (96, 97, 100, 101, 103
104, 105, 106, 109, 110, 111, 112, 113, 114, 115
116, ...)
కవుగిట (150) కౌగిట (15)

6. 'గ-వ' లవినిమయము :-

-వ- ఒనవు (105) కన్నుల పండువు (140, 174)
అగు (251) 'అవు' కనిపించుట లేదు.
అగుదురు (269)

7. డ-ట' ల వినిమయము :-

వెండ్రుకలు (36) వెంట్రుకలు (34)

8. 'డ-ణ' ల వినిమయము :-

-డ- అడఁగు (268) అణఁగు (55, 93)
వడఁకుచు (106) వణఁకుచు (47)

-ణ- పోణిమి (224) పోడిమి (95) యతిప్రాస కొరకు

నిత్యమై మాయ పోఁణిమి నిచ్చపఱచు (224) న-ణ లకు యతి

నాథు నాటికిఁ జాల నయమెక్కి వచ్చు

పోఁడిమి కానాథ ముఖ్యుఁడుల్లమున (95) ప్రాస కొరకు

9. 'ద-త' ల వినిమయము :-

-ద- పిదికి (29, 32)

వెదకుట (9, 101) వెతకుచు (100)

-త- బ్రతికింప (30) బతికింప (133)

10. 'యి-వి' ల వినిమయము :-

కోవిల (8) కోయిల (కృత్రిమ ప్రామాణికత వలననో. యతి కొఱకో 'వ' గా మారి ఉండవచ్చును)

విరహుల మంట కోవిల గమి పంట (8)

11. 'వ-బ' ల వినిమయ :-

శబము (170) శవము (180, 169)

"శబరుండు ముట్టంగఁ జాలనిభుజగ

శబము నీమీఁద కొంచక పట్టివైవ' (169-170) ప్రాసకొరకు*

12. 'శ-స' ల వినిమయము :-

శిరము (200) సిరము (36, 176)

శిలలు (107, 221, 225, 261) సిలలు (106)

తులశి (240) తులసి

13. దీర్ఘహ్రస్వముల వినిమయము :-

1. సహకర భూజంబు (102) సహకార భూజంబు
2. నిద్రహారములు (112) నిద్రాహారములు

* "సబము పయిన్నిగుడ్చిన నిశాత శిలీముఖ మెట్టి వెజ్జిదో" (హర 7-55)

3. మహాదేశము (211) మహాదేశము
4. శ్రీమహామల్లికార్జున (219) శ్రీమహామల్లికార్జున

14. వర్ణసమీకరణము :-

కసువు (26) కసవు (29), పొంగిండ్ల (277) పొరుగిండ్ల
ఉజ్జయనీపురి (198) ఉజ్జయినీపురి

15. ద్విత్వరహితత్వము :-

అటి (42, 66) అట్టి (67, 84, 90, 106, 107, 135, 173
179, 185, 194, 227, 228, 238, 240)

16. తాలవ్యీకరణము :-

చెందలి రాకు (53) < కెందలిరాకు
చెందమ్మి రేకులు (71) < కెందమ్మి రేకులు

17. అక్షరలోపము, తత్పూర్వ స్వర దీర్ఘము :-

కన్గోక (39) కనుగొనక, క్రమ్మకో (52) క్రమ్మకొన
తలారులు (74) తలవరులు (75, 76)

18. పుంప్వాదేశ, టుగాగమ రహితములు :-

1. పద్మరాగ పుంగరము (257) 'పద్మరాగపుటుంగరము' ప్రసిద్ధ రూపము.
(ఇక్కడ పుంప్వాదేశము మాత్రమే వచ్చినది. కాని టుగాగమము రాలేదు.)

2. పట్ట పేనుగు [177] 'పట్టపు పేనుగు' ప్రసిద్ధ రూపము.
ఇక్కడ పుంప్వాదేశ టుగాగమములు రెండును రాలేదు)

19. స్వర వ్యత్యయము :-

బాలకి [55] *
బాలిక (145, 146, 258) బాల (123)

---

*1. క్రీడాభిరామము-శ్రీనాథుడు - 91 పద్యము (ఎమెస్కో ముద్రణ) 1972
2. భోజరాజీయము - అనంతామాత్యుడు (3-175)

సంధి విభాగము

అత్వసంధులు :-

1. అల్ల + అప్పటి - అల్లప్పటి (18)
2. ఎల్ల + అందు - ఎల్లందు (22)
3. మాంధాత + అనుపురము - మాంధాతనుపురము (25)
4. గురుల + ఒద్ద - గురులొద్ద (26)
5. సలాక + ఆన - సలాకన (44)
6. శంక + అణుమాత్రంబు లేక - శంకణుమాత్రంబులేక (57)
7. కాక + అనుచు - కాకనుచు (62, 262)
8. జాడ + ఎఱిగి - జాడెఱిగి (96)
9. అల్ల + అప్పుడు - అల్లప్పుడు (103)
10. చనుట + ఒప్పు - చనుటొప్పు (116)
11. ఏల + అని - ఏలని (145)
12. చనుట + ఇప్పుడు - చనుటిప్పుడు (187)

2. ఇత్వసంధులు :-

1. ఒక్కటి + అప్పుడు - ఒక్కటప్పుడు (18)
2. చూడామణి + ఉన్న - చూడామణున్న (27)
3. అడిగితిమి + ఏమి - అడిగితిమేమి (65)
4. ఘోరాటవి + అందు - ఘోరాటవందు (67)
5. ఇవి + అయ్యె - ఇవయ్యె (91)
6. సుంకరి + అనుచు - సుంకరనుచు (99)
7. తొల్లిటి + అట్ల - తొల్లిటట్ల (109)
8. ఉన్నది + ఏనియు - ఉన్నదేనియు (116)
9. పరుసవేది + ఇది - పరుసవేదిది (125, 179)
10. నట్టడివి + అందు - నట్టడవందు (175)

3. క్త్వార్థేకార సంధి :-

1. పలికి + అటుమునిగి - పలికటు మునిగి (15) 'పలికియటు' అని యడాగమముండవలెను.
2. వెలిచి + ఉంటిమి - వెలిచుంటిమి (63)

3. పొంచి + ఉన్న - పొంచున్న (147)
4. అడిగి + అది - అడిగది (269)

4. 'ము' వర్ణలోపసంధి :-

లు :-

1. వేషము + లు - వేషాలు (40, 144)
2. మంత్రము + లు - మంత్రాలు (151)
3. పన్నము + లు - పన్నాలు (151)
4. అప్పము + లు - అప్పాలు (154)

ల :-

1. దుర్గము + ల - దుర్గాల (233)
2. ముత్యము + ల ముత్యాల (258)

న :-

1. మాత్రము + న - మాత్రాన (233)
2. శాపము + న - శాపాన (254)

5. గసడదవా దేశము :-

గసడదవాదేశము వాడుట శివకవుల సామాన్య లక్షణము. పాల్కురికి సోమనాథుని కావ్యములలో నివియెక్కువగా కనిపించును.

1. రసముట్టి + పడ - రసముట్టిపడ (13)
2. జడ + పట్టి - జడపట్టి (16)
3. ఈల + పెట్టి - ఈలపెట్టు (27)
4. మందులు + పెట్టి - మందులువెట్టి (30)
5. పేట + చనియె - పేటసనియె (36)
6. భయంబు + పొందనేల - భయంబువొందనేల (44)
7. నేలలు + పట్టె - నేలలువట్టె (58)

(61)

9. మంత్రి + పలికె - మంత్రి వలికె (62)
10. చెయి + పట్టె - చెయివట్టె (66)
11. కొందరు + పోయి - కొందరువోయి (74)
12. శుభంబులు + పొందు - శుభంబులువొందు
13. *ప్పన + చేసి - అప్పనసేసి (97)
14. ఏమి + చేయుదు - ఏమిసేయుదు (142)
15. కనుగొని + పలికె - కనుగొని వలికె (169)
16. రాజ్యంబు + చేయు - రాజ్యంబు సేయు (189, 265)
17. శిష్యులు + పోయి - శిష్యులు వోయి (247)
18. తాపసి + పలికె - తాపసివలికె (256)
19. అందు + పడియె - అందువడియె (272)
20. పేరము + పోవు - పేరము వోవు (276)

0. నగాగమ రహితములు :-

1. పొలముకు (29) 2. పోగుకు (37)
3. మోముకు (39) 4. రాజుకు (63
5. ధరణీశుకు (80) 6. మీననాథుకు (108, 135)
7. మాల్యవంతంబుకు (115) 8. అమరలోకముకు (132)
9. మత్స్యేంద్రుకు (133) 10. మానవేశ్వరుకు (144)
11. గోపాలుకు (151) 12. లోకముునకు (163)
13. గోరక్షనాథుకు (173) 14 గురునాథుకు (194)
15. గురుపదముకు (197) 16. ప్రభుదేవుకు (225)
17. గిరీశుకు (245) 18. నాగార్జునుకు (249)

ద్విపదలో విసంధులు

1. ఒకేపాదములో విసంధి :-

1. ఎక్కడి కొడుకులు ఎక్కడితల్లి (49)
2. ఈ పెడ మాటలు ఇవి యేలతల్లి (50)
3. భూ కాంతుఁడిదె పోలుఁబోలదు అనక (64)
4. కల్లచేయరు గదా కాఁగాదు అకట (151)

మొదటి రెండుదాహరణములలో యతిస్థానము దగ్గర విసంధి మనించదగినది. ఇది సంస్కృత యతినియమమునకు (పదము తెగిపోవుట) గ్గరగానున్నది

. ఒకే ద్విపదలోనే విసంధి :-

1. నిరుపమ దంత మాణిక్యపు రుచులు
అరుణాధరంబుపై నల్లన నిగుడ (17)

(రుచులు + అరుణ - 'రుచులరుణ' అని కావలసి యుండగా అట్లు కాలేదు.)

2. వచ్చు చిత్రాంగికి ఘనుడేశ సుతుడు
అచ్చుగా నెదురేగి యడుగుల కెఱగి (44)

3. రమణుల కనుమించు రసికులపొందు
అమృతంబు ముద్ద తియ్యంబుల లొద్ద (81)

4. చేరిన నతని వీక్షించి తక్షకుడు
ఈ రెప్పరిచటికి నేల వచ్చితిరి (119)

5. తనపురి కేగినదదనంతరంబు
అనువున జనుచున్న యా మందసంబు (148-149)

6. వినుడు విప్రుని దేగ వేసిన వాడు
అనిశంబు లన్నతంబు లాడెడు వాడు (202)

7. ఆ వేళ బ్రభురాయుడను మహాత్ముండు
ఈ వసుంధర నెవ్వ రెవ్వార లెట్టి (219)

3. ఒకే ద్విపదకు సంబంధించినవి :-

1. వలరాజు సతిచేతి వజ్ర దర్పణము
పొలుపున మెఱుగెక్క పూర్ణ చంద్రుండు
ఆవేళ బరమేలుడా రజతాద్రి (10)

2. వినయంబు సమకొన వెలుపల మఱచి
విసుమని పలికె నా విశ్వేశ్వరుంతు
అలరు జీవుల బ్రహ్మ కాదిని మొదట (17)

3. అతి భాగ్యవతికి రత్నాంగికిఁ బుట్టు
సుతుఁ డార్యనుతుఁడు విశ్రుత గుణోన్నతుఁడు
అని యానతిచ్చిన నంత మేల్కాంచి (32)

4. అరుదుగా నరిగి మహోర్పటం బెసఁగ
ధరణీశ్వరుఁడు చొచ్చె దంతకావనము
అప్పుడు మలల వోయములఁ బల్లముల (37)

ఇట్టివింకను నేబది యొకటి గలవు.

1. నామ విభాగము :-

నాగార్జున ఁడు (175) పుంలింగమహద్వాచక నామముల కుత్వడుజ్ఞాలు చేరుట వరిపాటి. కాని కొన్ని నామములకు కేవలము 'డుజ్' మాత్రమే చేరును. (ఉత్వము చేరదు.)

నాగార్జున + డుజ్ - నాగార్జునఁడు

(అటులనే బసవ + డుజ్ - బసవఁడు, గరుడ + డుజ్ - గరుడఁడు)

కొన్ని నామములకు కేవల ముత్వము మాత్రమే చేరును: డుజ్జు చేరదు.

1. పురుష	(20)	2. మతిమంతు	(62)
3. మూర్ఖ	(118)	4. వృద్ధు	(155)
4. పూర్ష	(132)	6. కుమార మంజు	(181)

2. నామరూపాంతరములు :-

1. పాయిరము (39) 2. పారువము (40)
3. పార్వము (41) 4. పారావతము (44, 45, 63, 65, 67)
5. చరియలు (212)
6. చరిజలు (212, 213) చరియకు రూపాంతరము.

3. సర్వనామములు :-

1. ఎము (65) నేము (187, 223, 245) 'మేము'
2. ఏనె (119) 'నేనె' 3. ఏను (72) 'నేను'
4. ఈరు (119) 'మీరు' 5. ఏరు (71) ఏవారు, ఎవ్వరు
6. తన్ను (76) 'నన్ను'

4. బహువచన నిష్పత్తి :-

పిల్ల(గోలు (27)
పిల్లగ్రోవి + లు – 'పిల్ల గ్రోవులు' కావలెను.
కాని 'పిల్ల(గో్రలు' అని ప్రయోగింపబడినది 'క్రోవికి బహువచనము.

5. 'ము వర్ణక లోపము :-

మాల్యవంత (101) 'ము' లోపము. కాని అదే పేజీలో 'మాల్య వంతమున' అని ప్రయోగించబడినది.

6. సంబోధనలో వైచిత్రి :-

ఇది యేమి చేసితివే తండ్రి యనుచు (71)
'చేసితివే' అను రూపము సాధారణముగా 'స్త్రీ' పరముగానే ప్రయోగించబడును. కాని ఇక్కడ పురుష సంబోధన పరముగా ప్రయోగించబడినది. ఇది ప్రేమ పూర్వకతను సూచించుచున్నది.

క్రియలు :-

1. 'కొని' కి 'క' :-

1. కట్టుక (88) 'కట్టుకొని'
2. చేసుక (210) 'చేసికొనుచు'
3. తప్పించుక పోదము (99) తప్పించుకొని పోదము.

2. సమస్త ధాతువుల ప్రత్యేకతలు :-

1. ఈలపెట్టు (27) 'ఈలవేయు' అనునది ప్రస్తుత రూపము.
2 మొలక నవ్వులు చేసి (54) 'మొలక నవ్వులు నవ్వి'

3. పదిలింపుము (125, 146, 148) 'పదిలపఱుపుము' అను ప్రయుక్త ధాతుపు స్థానమున నిందుగాగమము మాత్రమే ప్రయోగించబడినది.

4. కనుఁబెట్టు (58) 'కన్ను వైచు', 'కన్ను వేయు' అనునవి నేటి యాసములు.

వ్యాకరణాంశములు :-

1. రూప నిష్పత్తి :-

1. నడుపులు (25) 'నడకలు' అనుటకు-'నడచు ధాతువునకు 'క' యను కృత్ప్రత్యయము చేసి నడక' యని కావలెను. కాని 'నడపు' అయినది.

2. సింగంబులంటి (27)
దీనికి 'సింగంబు వంటి' యని పాఠాంతరము గలదు.

3. తప్పించుక పోవు (99) ('కొను' 'క' గా మారుట)

4. కూఁతురు చేవాల పలము (145) 'కూఁతు చేవ్రాల పలము.'

5. కూతురు తోఁడ (146) 'కూఁతు తోఁడ'

6. పోదాము (166) 'పోవుదము', 'పోదము'

7. పండ్రెండో యేఁట (168) 'పండ్రెండవ యేఁట'

8. అటు వంటి (210, 219, 236, 269), 'అట్టి'

2. సమాస నిర్మాణము :-

1. కలకంఠుడు (19, 125) 170)
2. పుడమీశుడు (51, 130, 183)
3. విఘాత మాటలకు (51)
4. పవిమల ప్రోగులు (240)
5. హేమ మేడ (260)

3. ఉచ్చారణకు సంబంధించినవి :-

1. పల (18) 'పల' 2. వెళ్లి (20) 'వెడలి'
3. కొమారుడు (186) 'కుమారుడు', 'కొమరుడు'

4 సమాస వైచిత్రి :-

1. చౌసీతి బంధములు (45) అరువది నాలుగు బంధములు.
2. బారహ కన్యకా పట్టణము (180) ద్వాదశ కన్యాపట్టణము.
3. మాల్యవంతమహీధరము (104)
4. మహాదేవుడు (75) 5 మహారాష్ట్రము (211)*
6. 'మాదిగాని సెలతుక' (263) ఈ పదబంధములో 'వాని' లోని 'వ' పోవుట గమనించదగును.

అన్యదేశ్యములు

మరాఠీ; పారసీ, అరబీ భాషలలో ప్రవర్తితములై తెలుగున ప్రవేశించి గౌరన చేత ప్రయుక్తములైన యన్యదేశ్యములకిచట వ్యుత్పత్తి వివరణము తీయబడినవి.*

1. సురదాణి :- పాలకుడు, ఏలిక.

"భావజు సురదాణి పచ్చ పక్కెరల" (10)

సురతాను యొక్క రూపాంతరము.

సురతాను < పారసి. సుల్తాన్ = సార్వభౌముడు. చక్రవర్తి: సర్వాధికారి.

సుల్తాన = చక్రవర్తిని, రాణి.

సుల్తానీ = సామ్రాజ్యము; చక్రవర్తికి సంబంధించిన. < అరబీ: సుల్ఠాన్.

---

* పై సమాసములను గౌరన శైవ కవి సంప్రదాయాను గుణముగ ప్రయోగించెనని కోరాడ రామకృష్ణయ్య గారు వ్రాసిరి. నవనాథ చరిత్ర పీఠిక. (పుట 39)

* ఆచార్య తూమాటి దొణప్ప గారి 'భాషా చారిత్రక వ్యాసావళి' నాధారముగా గొని యీ వ్యాసము వ్రాయబడినది. (పుట 145-213)

2. కుందనము :- మేలిమి బంగారు.

"భగభగ మించు కుందనమున చెన్ను" (20)

< మరాఠీ : కుందన, గుజరాతీ : కుందన్ = మేలిమి బంగారు

పారసి : కుందన్ = పరిశుద్ధ లోహము. కన్నడమునందలి 'కుందణ'

'కుందన' పదము దేశ్యమని కిట్టెల్ కన్నడ నిఘంటువు (పు-441)

1. గొంగడి :- కంబళి

"ముసుగిడ్డ యోర గొంగడియు" (27)

< మరాఠీ : ఘొంగ = దుప్పటి. ఘొంగడీ.

. సుపాణి :- రూ. సుప్పాణి. శుభ్రమయిన నీరుగల ముత్యము.

1. "సుపాణి ముత్యములు" (56)

2. తళుకు సుపాణి ముత్యాల పేర్కట్లు (250)

< మరాఠీ : సుపాణీ = తేజస్వి.

రొట్టెలు :- తియబండారము.

"వప్పు పాకంబు రొట్టెలుం బంచదారయును". (154)

< ఉర్దూ రోటీ – తెలుగు రొట్టె, ఠ > ర.

చౌక :- రూ. చౌక; తక్కువ, లోకువ.

"చౌక సేయక క్రుంకి నమ్మదం బెనగ" (205)

<'మరాఠీ : నవగ (ఘ) = అగ్గువ.

గుజరాతీ : సోంఘు = వెల తక్కువ; అపభ్రంశ భాషలో సుమగ్గ

(<సంస్కృత : సమర్ఘ)

గోరక్కుడు :- నవనాథులలో నొకడు; మత్స్యేంద్రనాథుని శిష్యుడు.

"గుణరత్న నిధియును గోరక్కుడనగ" (254)

< మరాఠీ : గోరక్ష – నవనాథులలో చౌక సిద్ధుడు.

8. శాలువ :- ఉత్తరీయముగా కప్పుకొని సకలాతి
"ఉదికిన శాలువు నొనర ధరించి" (266)

< మరాఠీ : శాలూ; పారసి: షాల్ = టిబెట్టు జాతి గొఱ్ఱెల ఉన్నితో తయారయిన మేలిరకము శాలువ; దర్వేషీలు కప్పుకొను ముదుక గొంగడి; తెల్లని ఉన్నితో నేసిన కంబళి.

ద్విపద నిర్మాణము

శబ్దమును బట్టి చూడగా ద్విపద యనునది సంస్కృత ఛందమువలె గోచరించుచున్నది. సంస్కృత నిఘంటువులందిది యొక వైదిక ఋక్ఛందో విశేషముగా, నానాసుకాలమై సంగీత శాస్త్రమునందు కూడ చోటు చేసికొన్న గీతికగా పేర్కొనబడినది. దీనికి ద్విపదికా, ద్విపదీ యను రూపాంతరము లున్నవి. కానీ దీనికితర ద్రావిడ భాషా ఛందోరీతులతోనున్న సామ్యమును బట్టి యిది దేశీయమైన ఛందమని చెప్ప నొప్పును. ద్విపద రెండు పాదములను కలుపగా నేర్పడు తరువోజ తెలుగు ప్రాచీన శాసనములందు తరచుగా సాక్షాత్కరించును.

ద్విపద యనునది రెండు పాదములు గలదని దానిపేరును బట్టియే తెలియుచున్నది. ఇందు ప్రతి పాదమునకు మూడింద్ర గణములు నొక సూర్య గణమును వరుసగా నుండును. (నల, నగ, సల, భ, ర, త లింద్ర గణములు; నగణ, హగణములు సూర్యగణములు). ఏ పాదమున కాపాదమున మూడవ గణము మొదటి యక్షరము యతి యతిలేనిచోట నెక్కడో యొకచోట ప్రాస యతి వాడుట కూడ గలదు. ప్రతి రెండు పాదముల కొకే యక్షరము ప్రాసగా నుండును, రెండు పాదములను కలిపి ద్విపద యందురు,

ద్విపదకు పాల్కురికి సోమనాథుడు గురుపీఠము. అతడు ద్విపద యనగా సామాన్యమైనది గాదనియు "నైహికాముష్మిక ద్విపద హేతువని" బసవ పురాణ, పండితారాధ్య చరిత్ర రచనల వలన నిరూపించినాడు.

ద్విపద కావ్యము తెలుగు భాషకు, ఛందస్సునకు జీవ గఱ్ఱ. దీనికి కారణమేమనగా "దేశీయమైన జానపద సారస్వతము నందు నూటికి తొంబది

పొన్న ద్విపద ఛందస్సున కొదుగు''నని విశ్వనాథ సత్యనారాయణ గారు పేర్కొనిరి. తెలుగు ఛందో వికాసము - శ్రీ విశ్వనాథ సత్యనారాయణ ప్రస్తావన, (పుట - 7). గానయోగ్యమగుట వలన ద్విపద జన బాహుళ్యములోనికి చొచ్చుకొని పోయినది. ద్విపద ప్రాచుర్యమును కబ్బుకపడి వైష్ణవ కవులను శైవ కవులననుసరించిరి. రంగనాథ రామాయణాదులిట్లు వెలసినవే.

తెలుగున పద్య ప్రబంధ రచన కాదరము పెరుగుచున్న కాలమున దేశీయ ఛందమగు ద్విపదలో, సులభశైలిలో చక్కని కవిత్వమును వెలయించిన వాడు గౌరన. అందు నంతకు పూర్వము పద్యకావ్యములుగ నున్న హరిశ్చంద్రో పాఖ్యాన, నవనాథ చరిత్రలను గైకొని యచటి కథలను సర్వజన సామాన్యములుగ జేయుటకై ద్విపదలుగా రచించెను.

ద్విపదలో నుపయోగించెడు నాలుగింద్ర గణములలో (నల, నగ, సల, ', ర, త, లల) నల భగణములు తప్ప తక్కిన నగ, సల, ర, తలు ఐదు మాత్రలగణములు. పంచమాత్రా గణముల ప్రయోగము వలన శ్రుతిసుభగత్వము లుగును. అందులకై నాలుగు మాత్రల గణములైన నల, భగణములను-చివర కొక్క మాత్రను కలిపి - నలల, భల యను నైదు మాత్రల గణములుగా సి గౌరన నవనాథ చరిత్రమున ప్రయోగించినాడు. రెండు చోట్ల తప్ప ప్రాస తిని ప్రయోగించలేదు. కర్ణపేయ మొనరించుటలో ప్రాస యతికన్న యతియే న్నయని యట్లొనరించి యుండును.

యతి విశేషములు :-

కొన్నిచోట్ల లక్షణ గ్రంథములలో గుర్తింపబడిన యతి నియమములు ంచుట లేదు.

1. కొమరార నిగురొత్తి కెంపు సొంపెసఁగి (9,
(కొ-కె'లకు యతి చెల్లినను ఇవి రెండును వివిధ వర్గములలోనివి)
'కొ-కె' లొకేవర్గములోని హల్లులైనను వానిపై నున్న యచ్చులు భిన్న వర్గములలోని వగుటచే యతి కుదరదు.

2. అనఘ రాజేంద్ర మహేంద్ర భూపాలు (88)
(అ-ఇ లు భిన్న వర్గములలోనివి)

3. నుడితివి నాతప్పు లోఁగొని నన్ను (84)
('ను-లో' లకు యతి కుదరదు)

4. చేయుము సుకృత సుతృప్తులఁ బొంద (129) (చే-తృ)

5. ఇల మహాత్ములఁ బొంది నట్టి తామసము (184) (ఇ-అ)

6 వచనములు నానిజంబు చెప్పెడు భక్తవరుల (230) (ము-పె)

7. అనిన మాతాదక భయపడి వగల (254) (అ-భ)

8. నరములు ద్రెంచి కెన్నెద తంతులకును (199) (న-నె)
ఇట యతి లోపము.

(కాని ఆచార్య తుమ్మపూడి కోటీశ్వరరావు గారు 'కిన్నర' అని యుండదగునని, లేనియెడల ప్రాసయతి చెప్పుకొనవలెనని నవనాథ చరిత్ర యముద్రిత పీఠికలో వ్రాసిరి.)

9. మహి కెక్క వనుదు గర్వంబును.... (240) (మ-గ)

10. వలయు మంత్రౌషధ మర్మ కర్మములు (249) (వ-మ)
'ఎక్కటి యతి' వలన 'అరమణవ' యనునవి తమకు తామే యతి చెల్లును. తదితరములకు చెల్లవు. అప్పకవి అగ్రాహ్యభేద వర్గ యతు'లను నేయే యక్షరములకు యతి చెల్లవో చెప్పుచు 'మ-వ' లకు యతి చెల్లదని పేర్కొనినాడు. కాని గౌరన మ-వ' లకు యతి వేసినాడు.

11. రాగల నాత్తిత్తుజున వేయుటయు (280) (రా-ఉ) లకు యతి, సాధు శకటరేఫలకు యతి చెల్లదు.

12. హరులును నీల మేఘంబుల కరణి (195) (హ-ఘ) లకు యతి. 'ఘ-హ' ల పుట్టుక స్థానము కంఠము. దీనిని పురస్కరించుకొని యీ యతి వేయబడి యుండును.

2. ఉచ్చారణసామ్య యతులు :-

ఉచ్చారణ సామ్యమునను సరించి యతిని నిర్మించిన సందర్భములు కొన్ని ఉన్నవి. గౌరన సాధారణముగా ఇ ఈ ఋ ౠ ఎ ఏ లకే యతి కూర్చినాడు.

1. ఇలనగును యశంబో మృత్యువాయనుచు (245) (ఇ-మృ)
2. ఏలిల మందుల మృత్యువుఁ గెలువ (243) (ఏ-మృ)
3. కృపమాలి పగ వాని కిర్యఁ దప్పుచేసి (89) (కృ-కి)
4 కృపయును దగుఁగాక తినుక మేలగునె (175 (కృ-కి)
5. చేరి తదున్నత శృంగంబు చూచు (170) (చే-శృ)
6. తిట్టక కొట్టక ధృతిఁ జదివింతు (151) (తి-ధృ)
7. ధృతిఁ జలుపుట నివర్తింపు నాతండు (249) (ధృ-తి)

కాని కొన్నిచోట్ల నుచ్చారణ ననుసరించి యతి కూర్చబడినది.

1. కొలువఁగా వచ్చితిఁ గృపఁగల చూడ్కి (29)
2. నృపునితో నొండు రెండును గాను జేప్పి (41)
   ఇచ్చట 'నృ' అను అక్షరమునకు 'ను' అను ఉచ్చారణమును బట్టి 'ణు' అనుఅక్షరముతో యతి కూర్చబడినది.
3. తొడరి దొప్పఁగఁదోఁగి ధృతిఁ దుప్పఁ దూలి (57)
   ఇచ్చట వ్రావడి కొమ్ము గల యక్షరముతో సమానముగా కొందరు ఉచ్చరించుటను పురస్కరించుకొని కాబోలు వర్తసుదితో గూడిన యక్షరమునకు 'ఒ' కారముతో యతి కూర్చుట తటస్థించినది.
4. కృపఁజేసి వెళ్ళి పోఁ గొట్టిన నైన (60)
   ఇచ్చట 'కృ' అను అక్షరమునకు 'క్రు' అను ఉచ్చారణమును బట్టి 'గొ' అను అక్షరముతో యతి కూర్పబడినది.

3. <u>కొన్ని విలక్షణయతులు :—</u>

గౌరన 'ఉ-వు' లకు యతిని పాటించినాడు. ఇట్టి యతి నేలాక్షణి కుడును పేర్కొనలేదు. ఉచ్చారణ సామ్యమును బట్టి యీ కవి వాడి యుండును. "అ-యి, ఇ-య, ఉ-యు" లకు యతి చెల్లినప్పుడు 'ఉ-వు' లకు యతి చెల్ల కుండుటలో సామంజస్యము లేదని కాబోలు స్వతంత్రించి గౌరన ఇటి ప్రౌఢత్వ ద్యోతకములైన ప్రయోగములను చేసెను.

1. ఒక్కనిడించి పోవుటయు భీతి (92) (ఒ-వు)
2. ఉండఁగ దగిన తావులను విశ్వాసు (177) (ఉ-వు)
3. నృప తసూభవుల పాయిరముల నెల్ల (39)

గౌరన యతి కొరకు 'పాయిరము' అని వ్రాసెను. 'పాయిరము'నకు 'పావురము' అను రూపాంతరము సూచింపబడినది. 'పావురము' అనినచో యతి కుదరదు. ఇక్కడ 'న్ఱ-యి' లకు యతి కూర్పబడినది.

4. .... మహాత్మునితోడ
సనువుగా నాగార్జునుఁడు చెప్పినట్లు (175)
ఇచ్చట గౌరన 'డుజ్' నకు ఉత్వ విధానము చెప్పక విధానము చెప్పినాడు. ఇది ప్రాచీన సంప్రదాయము. "చోడఁడు, భీమఁడు" మొదలగు రూపములును ప్రాచీన శాసనములలో తఱచుగ కన్పడుచున్నవి.*

5. జనకజ జెఱగొన్న చనటి రాక్షసుని (200)
ఇచ్చట 'చెనటి' అనురూపమును 'చనటి' గా భావించి ఈయతి చేయబడినది. గాని మరికొన్ని చోట్ల 'చెనటి' అనియే ప్రయోగించినాడు.

(1) సిద్ధి యొగతిఁ గాదు చెనటి దురాశ (228)
(2) చేతి విత్తమ్ము మున్ను చెనటి యై పోయె (242)

6. చేయింప వలెఁ బూర్వ శౌరీరిగాను (179)
(శాయంగల విన్నపములు)
చాయింపవలెనను నుచ్చారణమునను సరించి ఈ యతి చేయబడినది

అఖండయతులు :-

1. అచటఁ జిత్రాంగియు సంగజు కేళి
కచలించు తన కోర్కె కాదని సుతుడు (52)
(కేళికి + అచలించు)

---

* [illegible] (పుట 38)

2. నా యయ్య నన్నుఁ గామాతురంబునను (72)
(కామ + ఆతురంబు)

3. నాపుడు మాఱాడ నడఁకి పాలఁబు (134)
(మాఱాడన్ + అడఁకి)

4 మెచ్చరు గాని యేమేనియుఁ గీడు (144)
(ఏమి + ఏనియు)

5. పురిగోరు నేపికంబులు నందమైన
సులిగడియంబులు నూపురంబులును (186-187)
(అందమైన + ఉలి గడియంబులు)

6. లోకు రెఱింగిన లోకంబులోన
నపనది వచ్చును నమ్మరు పెంపు (195)
(లోకంబులోనన్ + అపనది)

7. వింవారు సత్కృప నీక్షించి మఱియు (198)
(కృపన్ + ఈక్షించి)

8. వనములు నదులు దేవాలయంబులును (199)
(దేవ + ఆలయంబులును)

9. వలయుమంతటు నాకు నివ్విధి నమ్మి (224)
(నాకును + ఇవ్విధి)

10. తెలెసు వాలుని దేమి చోద్యంబు (227)
(ఇది + ఏమి)

11. సిద్ధించె నాగురునాథు నానతి నెల్లకదకు (249)
(సిద్ధించెన్ + ఆగురునాథుని)

12. ప్రసరించి యమ కింకరాకృతి మెఱయు (277)
(కింకర + ఆకృతి)

ప్రాసయతులు :-

నవనాథ చరిత్ర తొలి పీఠికా కారులగు శ్రీ కోరాడ రామకృష్ణయ్య గారు "ద్విపద రచనలో సోమనాథుని వలె గౌరన ప్రాసయతిని ప్రయోగించుట

'ంగీకరింపలే" దని వ్రాసియున్నారు. (పీఠిక పుట 37) కాని ఈ క్రింది చోటుల ప్రాస యతిని కూర్చి యుండుట గమనింపదగిన విషయమని శ్రీ నిడదవోలు వేంకటరావు గుర్తించినారు.*

1. పొలుచు జవ్వాది లప్పలు సోడుముట్ట (36)
ఇక్కడ 'పొ-ప' లకు యతికుదరదు. కనుక 'లు-లు' లకు ప్రాస యతి కూర్పబడినది.

2. విరుల రేకులును జుంజురు వెండ్రుకలును (38)
'వి-జు' లకు యతికుదరదు. కావున 'రు-రు' లకు ప్రాసయతి కూర్చబడినది.

1. ప్రాస విశేషములు :-

1. కల్గుట యెఱిఁగి తక్కటి సిద్ధులెల్ల
గలిగె నటంచుఁ దాత్త్రియుండగుచు (99)
(కల్గెనటఁచు'నని ద్వితీయ పాదమున నఖోపము చేసినచోనరిపోవును)

2. ప్రాస పూర్వాక్షర నియమము :-

ఒకే ద్విపదలో నొక పాదములో గురువు, మరొక పాదములో లఘువు :-

1. ఒనవు (?) గాసుసుఁ గిడ్డ యోర గొంగడియుఁ
గీసిన గుదియయుఁ గెంపారు గుఱిజ (27)

2. కావున శౌర్యంబు గలిగి శంకరుని
భవునిఁ బార్వతిపతి భక్తవత్సలుని (85)

3. నృపతి యాకన్యఁ బాణిగ్రహణంబు
విప్రవమ్ముఖమున వెలయఁ గావించి (148)

---

* నవనాథ చరిత్ర - గౌరన - శ్రీ నిడదవోలు వేంకటరావు, ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక ఈశ్వర, సంపుటము 26, సంచిక 6, పుటలు 303-304.

6. అతిరయంబునఁ బాటి యచలంబు ప్రాకి
రంత శిష్యులు విస్మయాక్రాంతులగుచు (246)

(ప్రాసాక్షర మొకచోట కేవల హల్లు కలదు. ఇంకొకచోట పూర్ణానుస్వార పూర్వక హల్లు కలదు.)

3. కొన్ని విశేషప్రాసలు :-

1 డ - ద :-

1. తోడ మహా మహాత్ముల దపోమహిమ
రూఢికెక్కిన మునీంద్రులుఁ దత్వవిదులు (5)

2. రూఢికి నెక్కు విప్రుఁడ గాని మత్తి
గాఁడఁగా జన్మిద గాక పెండియును (153)

2. ద - ధ :-

1. కందారమును పురిగలదు తద్విభుడు
బంధుర కీర్తి సౌభాగ్య సంపన్ను (262-263)

ద్ద - ద్ధ :-

ముద్దులఁగడుఁ జిక్కి మొదలి దేహమున
సిద్ధులఁ దలఁపున జింతి ప మఱచి (181-182)

3. ణ - డ :-

అణఁచినారో చెప్పి ప్రాణదానంబు
తడయక చేయరే దయమీఱనటన (157)

4. న - ణ :-

చనదు పుత్రక సాహసంబు మదాత్మ
నణఁగిన దుమో హమణఁగె నీకతన (180)

5. ల - ళ :-

1 కళఁ దులకించు చక్కలకోడ మాఱు
మలయు మౌక్తిక కంఠమాలిక మెఱయ (4)

6. శ - స :-

1. మీ శరీరము తోడ మీయాత్మ గూడి
వాసి కెక్కిన యట్టి వనితకు(గన్న (183)

7. సబిందు నిర్బిందు ప్రాసములు :-

(అ) అర్ధానుస్వారము :-

1. ఏడ నెన్న(డు లేక యేచి భూప్రజలు
పాడి(యు(బంటయు బహుళ సంపదలు (24)

2. ఏడు గుఱ్ఱముల తేరెక్కి చరించు
వేడి తేజము గల వేలుపు గొలిచి (38)

3. కో(తల(బడి గోడు కుడువ నిమ్మనుచు
నాతి ప్రవేదన(బ్రాణముల్ విడిచె (60)

(ఆ) పూర్ణానుస్వారము :-

1. అంతనా చూసురు(డా మీననాథు
కాంతత భక్తి సాష్టాంగ ప్రణామ (157-158)
పూర్ణబిందు సహిత రహిత 'త' కార ప్రాసము.
(తొలిపాదమున పూర్ణానుస్వారము లేకున్నచో ప్రాస
పూర్వాక్షరము లఘువగును తరువాతి పాదమున ప్రాస
పూర్వాక్షరము గురువు)

2 క్రొంతుడు ముక్కున కొనమోపు కొనుచు
బైఠాన(దత్తర పడక మున్గుచును (161)
(పూర్ణ బిందు సహిత రహిత 'క' కార ప్రాస)

8. సంయుతాసంయుత ప్రాస :-

పూర్వాక్షరములు సహజముగా గురువులైనచో సంయుక్తా సంయుక్త
ములకు ప్రాస చెల్లును.

1. నా కల్లగా నరనాథుతోఁ జెప్పి
   యీ క్రియఁ గోయించె నింతియ కాని (83)

2. ఆ మహాత్ముని చరణాంబు జంబులకుఁ
   దా మ్రొక్కి నొల్లక తద్దయు బిగిచి (222)

అట్లుగాకున ను చెల్లించుట విశేషము.

   త్రేతాస్త్ర లాయాయి రీతులఁ నెల్ల
   బుత్త్రునిచే మంత్ర పూతంబుగాఁగ (132)

9. ర _ ల :-

1. అడుగుచు నంత సహకార భూజంబు
   చలిత శాఖాచ్ఛాయ జడిగొను చున్న (102)

2. బరువుగాఁ బూనిన పండ్ల పుట్టికయు
   జెలు వొందఁ జేత రాచిలుకల గూఁడు (122)

3. కలకలాలాప సంగతి విలసిల్లు
   సరయువు పొంతను జాలఁ బరిఘుల (190)

10. ర - అ :-

1. తరలక యుండె నత్తఱి వాఁడి మీఱ
   కుఱుచకత్తులు నూఱుకొని కుమారకుని (75)

2. గరకొను తమకంబు కతన నీ పంపు
   మఱచి వచ్చిన తప్పు మన్నన మీఱ (109)

(ఇట్టివింకను నిరునది యొకటి గలవు)

లక్షణ దృష్ట్యా గణ భంగములు

(క్రి గీతల చేత గణభంగములు గుర్తింపబడినవి)

1. వఱపుననిఁ । గఱవున । వైల । వలన (24) (నలల)
2. రతిరాజు । నాన నా । రాచిలుక । తోడు (48) (భల)

3. మనసిజు । దేవి దా । మధ్యమొక । జోక (55) (భల)
4. కొడుకుపై । బడి యేడ్చి । కొంత దడ । పునకు (71) (భల)
5. అంతకం । తకు వెలుఁగ । ....లలు (85) (నలల)
6. కలదాత । నికి ల । క్షణ మంగ । ళాంగి (140) (న)
7. వగ్గు కో । తికి సివము । వచ్చిన । రీతి (150) (నలల)
8. పరిణమిం । చితిఁ బూర్వ । భవసమున । నితడు (171) (నలల)
9. పోలనుని । చిన భూతి । బుబ్బ కా యయును (174) (భల)
10. రథసంబు । నను గో । రక్షుఁడు । గదలి (210) (న)
11. విపులమై । పసిఁడికి । వింత పరి । మళము (231) (భల)

-గణ భంగమని కాక గణమునకైదు మాత్రలు గ్రహించబడినవని చెప్పనొప్పును. (వరుససంఖ్యలలో 6, 10, 12, 13 తప్ప)

12. అనవుడు । నతఁ డంత । నా శిష్యుని । తోడ (270) (భల)
13. వడి బాలు । వాగె నమ్మహా । శ్వం బావ । హింప (280) (రవ)

భాషా ప్రయోగము

సామెతలు, పలుకుబడులు

సామెతలు :-

సామెతలు జన వ్యవహారములో వినవచ్చు మణి పూసల వంటి వాక్యములు. వ్యక్తి జీవితములోను, సంఘ జీవితములోను అనుభవముచేత గోచరములగు సత్యములు వీని యందు ప్రతిబింబించు చుండును. అన్నమునకు వ్యంజనము వలె సామెతలను ప్రసంగాను ప్రసక్తముగా జనులువాడు కొందురు. వాని వలన చెప్పదలచిన విషయము సంక్షిప్తముగను, సందిగ్ధ రహితముగను చెప్పుట జరుగును. చమత్కారము కూడ పొడసూపును. విషయము మనస్సులో గాఢముగా హత్తుకొని పోవును. 'సామెత'కు 'నానుడి,' సుద్ది, జనశ్రుతి, శాస్త్రము, మాట' యను పర్యాయ పదములు వ్యవహారములో నున్నవి. "అని

యన్నియు నేకార్థకములు కావు. వీనిలో ఒక్కొక్క దానికి ఒక్కొక్క ప్రత్యేక లక్షణమున్నది. ఒక్కొక్క అర్థవిశేషమున్నది. కాని జన వ్యవహారములో ఇవి అన్నియు సామెతలుగా పరిగణింపబడుచున్న''వని శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారు వక్కాణించిరి. 1

'సామెత' అను మాట 'సామ్యత' నుండి పుట్టినది. సామెతల ముఖ్య లక్షణములలో సామ్యమును చెప్పటము కూడ నొకటి.

కవిత్వమనునది సామెత యందు పరాకోటి నందుకొనును. కవితా కళకు పతాక స్థాయి సామెత యని కొందరి అభిప్రాయము. ఆకారమున స్వల్ప మైన పరమాణువు వలె సామెతకున్న శక్తి యనంతము. సామెతలు పదిసెల గుండ్లవలె దివ్వున వచ్చి హృదయమునకు తాకును.

సామెతలందు సునిశితమగు హాస్యము కూడ నుండును. వ్యక్తి తాను జీవించు సంఘములో ననుభవము చేత పుట్టు సత్యము లీసామెతల యందు దాగి యుండును.

సామెత లొక్కొక్క ప్రాంతములో నొక్కొక్క విధముగా నుండును. ప్రజల యాచారములు, విశ్వాసములు, పద్ధతులు, సంప్రదాయములు సామెతలలో నిగూఢముగా నుండును. సామెతలు జాతి యొక్క ఆయువు పట్టులు. సామెత భాషకొక చక్కని యలంకారము వంటిది. మన జీవితము మొత్తమును స్పృశించెడివి సామెతలు. ఇవి వీనుల విందుగా నుండును; చమత్కారముగను సాలంకారముగను ఉండుట, సహృదయ రంజకత కలిగించుట సామెతల ముఖ్య లక్షణము. జీవిత నౌకలకు సామెతలు చుక్కానుల వంటివి.

1. ముంజేతి కంకణంబున కద్దమేల ? (69)

ఇది లోకమున ప్రఖ్యాతినందిన సామెత. కనులకు నేరుగా కనిపించని దానిని చూచుట కద్దము సాహాయ్యము కావలెను. ముంజేతియందున్న కంకణ మును చూచుకొనుట కద్దమనవసరము. తేటతెల్లముగ నున్న విషయమును మరల చెప్పుట మెందులకను నర్థము. చిత్రాంగి సారంగధరునిపై కొండెములు

1. తెలుగు సామెతలు-పీఠిక - నం. విశ్వనాథ సత్యనారాయణ పుట 1.

చెప్పుచు రాజమహేంద్రునితో నిట్లనినది. సారంగధరుఁడామె యెడ గావించిన యత్యాచారమునకు నిదర్శనముగా నఖక్షతములు స్పష్టముగా కనబడుచున్నవనియు, దానికై సందేహింపనవసరము లేదనియు, నామె దృష్టాంతమును చూపుచున్నది. స్పష్టముగ కనిపించుచున్న దానికి వితర్కము లేల యని యిచ్చటి భావము.

2. గత జల సేతు బంధము :- (90) గతించినదానికి విచారించుట.

సారంగధరుడు నిర్దోషియని, చిత్రాంగియే దోషియని యాకాశవాణి రాజమహేంద్రునితో చెప్పగా, నాతడు సారంగధరుని గుణములను పలుమారు పేర్కొని మిక్కిలి పరితపించుచుండగా మతిమంతుడను మంత్రి రాజుతో-

''పాయక చేసిన పనికి ఖేదనము
సేయుట గత జల సేతుబంధన'' మని చెప్పెను.

3. బడుగు పిచ్చుక మీఁదఁ బాశుపతాస్త్ర మడరించు గతిమదినను కంపలేక. -109
దుర్బలునిపై పెద్ద యెత్తున దాడి వెడలుట

బడుగు పిచ్చుకను హతమార్చుట మిక్కిలి సులభము. పాశుపతాస్త్రము వంటి మహాయుధములత్యంత క్లిష్ట పరిస్థితియందు మాత్రమే ఉపయోగించవలెను గాని చిఱు పిచ్చుకపై నుపయోగించుట మూర్ఖత్వము; వ్యర్థము.

మీననాథుడు తన యాజ్ఞమేరకు గోపాలునకు దీక్ష నొసగనందులకు చౌరంగిని శపించెను. అంత చౌరంగి మీననాథుని 'పదములపై వ్రాలి బాష్పాంబు సంకలిత వదనుడై మగుడ లేనక గురునాథ బడుగు పిచ్చుక మీద బాశుపతాస్త్ర• ముపయోగించిన విధముగా నీ దీనునకు శాపమిచ్చితివని మిక్కిలి దుఃఖించెను.

4 కన్నంబులోన వడిఁద్రేలు గుట్టిన వానిచందమున :- (142)

వంచక పురోహితుడు రాకుమారిని వలచి యామె నెటులైనను పొందవలెనని తలంచెను, తానొక రాజునకు పుట్టిన యెడల నామె యతనిని వరించు భాగ్యమబ్బెడిదని, తన కులమును నిందించు కొనుచు, నిలిచిన చోట నొక నిమిషమైనను నిలువక. ''కూడు నీక్కను బాసి కడు జాలిఁ బొందుచుఁ గన్నంబులోన వడిఁ దేలుకుట్టిన వాని చందమున'' విలవిల పోవుచుండెను.

5. అటక దైవబలము ప్రతికూలమైన నేవని సిద్ధింబొందు (247)

సిద్ధ నాగార్జునుడు రసవాదముచే శ్రీశైలమును బంగ
రేయ సంకల్పింపగా, విష్ణువు కపట విప్రుని వేషము ధరించివచ్చి
సుదర్శన చక్రముచే సంహరించెను. ఈ విషయమును సిద్ధ నాగార్జున
త్యాగనాగార్జునుడను రాజునకు తెలుపగా, నతడు "కోకార్జుడై యకట
ప్రతికూలమైన నేవని సిద్ధింబొందు"నని వాపోయెను.

6. పండ నోర్చునె మును వాయింప నోర్వ కుండెడు కడవ (2…

తనకు దేహసిద్ధి కలదో లేదో పరీక్షించి చూడుమని గో…
ప్రసుపుతో చెప్పగా అతడు గోరక్షుని శరీరమును కత్తునుకలుగా చేయ
కర్మమని నుడివెను. అయినను గోరక్షుడు తన పట్టుదలను …
కస్త్రాభిహతిచే దాను చావకచ్చునని. అట్టి యెడ తనకు సద్గతి క…
చెప్పెను. దేహసిద్ధి మీద గోరక్షునికి సంపూర్ణమైన విశ్వాసమున్న …
తన తనువును ఖడ్గముతోకొట్టి చూడుమని అల్లమప్రభువును బలాత్కా…
'పండ నోరు, నెమును వాయింప నోర్వ కుండెడు కడవ" అని
పలికెను. క్రొత్త కడవను చేతి వ్రేళ్లతో కొట్టి వాయించిన గాని
కొనకొనరు, వాయింపులకే తాళ జాలక పగిలిపోవు కడవను వందుటకుపడ
యుతల దానిక అది ఓర్చుకొన గలదా, అనగా దానికి తాళ గలదాఅని
ఇట గోరక్షుని శరీరము కడవ. వాయించుటనగా కత్తితో కొట్టి చూడు

కవి సృష్టి చిన సామ్యత :-

సంక్షిప్త కొరకు, చెప్పదలచుకొన్న విషయము పాతకునకు
కొసట కొరకు కవిలోకమున రూఢియై యున్న సామెతలను ప్రయో
అట్టి సామెతల వంటి వాక్యములను తిరిగి లోకమున కందించును.
కొన్నిటి యీ క్రింది నీయబడినవి.

1. ధనము చాయిన పనసాప మొంచినను
దన యింట దుశ్చరిత్రము పుట్టెనేని
వెల వెల్లనై వెల్లి విరివిగావించ
పలచు ...."

2. తరుణులు తమ చేయు తప్పులన్నియును
బురుషులపైఁ జూపి బొంకు సేయుదురు (61)

3. అలఘు మత్తేభ కర్ణాగ్రంబు కంటెఁ
జల దళ పల్లవాంచలముల కంటెఁ
బొడవు సౌధధ్వజ స్ఫురణల కంటెఁ
గడుఁ జంచలము కలకంఠుల మనసు (62)

4. "పరభామపైఁ జూపు పరపని వారు
పరుల మర్మము లెత్తి పలుకని వారు
తలపోయఁగా దేవతాసములు ...." (71)

5. ఏకాలమున నెవ్వఁడేది గావించు
నా కాలమున వారి కటు కాక పోదు (80)

6 కలదె వివేకంబు కామాంధునకు (81)

7. జగతిపై నింబ బీజము నించియుంద
మొలచునే వింతగా ముదము దీపింప
సలలిత మధుర రసాల భూరుహము (107)

8. కాసిగా శిక్షింపఁ గలవారుపేక్ష
చేసిన దోషంబు సిద్ధించుఁ గాన (246)

9. దేశాంతరంబులఁ ద్రిమ్మరు మాకు
దేశాధినాథుల తెరువులవేల (248)

<u>సంస్కృత సూక్తులు :-</u>

1. బ్రాహ్మణో నహంతవ్య (254)
2. అహింసా పరమోధర్మ (278)

పలుకుబడులు :-

'పలుకుబడి' యనగా "రెండు మూడు పదములను కలిపి, ఆ పదము లన్నిటితో గాని, కొన్నిటితో గాని సంబంధము లేని ఒక విశేషార్థము నిచ్చున" దని సాహిత్యోపన్యాసములలో పేర్కొనబడినది [1]

ఏ పదముల యర్థమాపదములతోనే యాగక వాని నాధారముగాజేసి కొని విస్తరించునో యది పలుకుబడి యనబడును.

పలుకుబడులలో సాధారణముగా నూటికి తొంబది యయిదు పాళ్లు తెలుగు వాళ్ళ నోళ్లకు వచ్చిన పదహారణాల తెలుగుమాటలే, పలుకుబడి తెలుగు ప్రజలలో పుట్టి, తెలుగు ముద్రను పొంది, తెలుగుదేశములో వ్యాపించి 'తెలుగు జాతీయ' మను గౌరవమును సంపాదించుకొని, తెలుగు కవిత్వమునకు ఒక అందమును చేకూర్చినది. సముచితమైన పలుకుబడుల ప్రయోగముల వలన మన కవులు తమ కావ్యములను రసవంత మొనరించిరి.

పలుకుబడుల వలన సారస్వతములో కవి చెప్పబోవు విషయములు సూచన మగు చుండును. ఇందు స్థూలభావములను సూక్ష్మముగా చెప్పవచ్చును. జనుల వ్యవహారములో విశేష ప్రచారమును పొందినదే పలుకుబడి.

1 కకావికలు :- చెదరి చిల్లా పొల్ల (37, చెట్టుకొకరు పుట్ట కొకరు చెల్లాచెదరుగా అని అర్థము.

రాజమహేంద్రుని మృగయా వినోద సందర్భమున వేటగాండ్ర యార్భాటమును చూచి

"మృగములు బిట్టులికి ... కకావికలుగా విఱిగి చెదరి చిల్లా పొల్ల జేర(గణంగి కలగుండు పడుచున్న" (పుట 37, నని వర్ణితము. మనుష్యుల, పశు పక్ష్యాదుల భయ సంభ్రమముల నిది సూచించును.

'చిల్లా పొల్ల' అనగా 'చెల్లా పిల్లి', చెల్లాచెదరు అని యర్థము. ఇవి రెండును చెల్లా పొల్లకు రూపాంతరముగా తోచును.

---

1. సాహిత్యోపన్యాసములు-తెలుగు పలుకుబడులు - తాపీ ధర్మారావు. (పుట 80)

2. ఒండు రెండును గాను జెప్పి (41) ఒకటికి రెండు కల్పించి చెప్పుట

సారంగధరుడు పావురమును కొనితెచ్చుటకు చిత్రాంగి మేడకరుగు చుండగా సుబుద్ధి యాతనితో చిత్రాంగి నిన్ను మోహించుననీ, నీవు దానికంగీక రింపనిచో నామె రాజుతో నొకటికి రెండు కల్పించి చెప్పునని చెప్పెను.

3. తెప్పలల్లార్పక చూచుట (42) తదేక దృష్టితో వీక్షించుట

పావురమును గొనిపోవుటకు వచ్చుచున్న సారంగధరుని సౌందర్య మును గాంచి చిత్రాంగి 'కన్నులారంగ తెప్ప లలార్పక" చూచెను. 'అల్లార్చు' టనగా నల్లాడించుట, కదలించుట యని యర్థము.

4. మిన్నుపై బడుట (52) గొప్ప యాపద కల్గినట్లు

సారంగధరుడు చిత్రాంగి కోరికను తిరస్కరించిన పిమ్మట చిత్రాంగి యతనితో నీ దుష్పటిని రాజునకు జూపి నీ కరపాద ఖండనము జేయింతుననెను. అతడు (సారంగధరుడు) తన నగరికి వచ్చి తన నేరమికి మిక్కిలి పరితపించుచు మిన్నుపైఁ బడ్డట్లు మిన్నక యుండెను.

ఆకాశమొక్క మారుగా మీద పడిన నెట్టి నివ్వెరపాటు గల్గునో, విపరీతమైన బాధ సంభవించినపుడును మానవుడట్టి స్థితినే పొందును. ఈ యర్థమున "మిన్ను పైఁబడ్డ"ట్లను జాతీయము ప్రచారమునకు వచ్చినది.

5. పోతు టీగ (54) మగ ఈగ

రాజమహేంద్రుడు చిత్రాంగి యలుక నుపశమింపజేయు నిమిత్త మామెతో "ఇంతి నీ మీదఁ బోతు టీఁగకు నైన వాలసి పోరా"దని పలికెను.

అంతఃపురములో స్త్రీలకు మాత్రమే ప్రవేశముండును. పురుష ప్రవేశమచ్చట నిషిద్ధము. మగయీగకే చొరరాని చోటనగా మగవానిని గురించి చెప్పనక్కర లేదు.

6. చక్కఁగ వచ్చిన జాడగాఁ జనుము (58) 'వచ్చిన దారిని బట్టుమ 'వెనుకకు మరలుము'.

చిత్రాంగి రాజమహేంద్రునితో సారంగధరునిపై కొండెములు చెప్పుచు నీవెడ మాటలుడిగి "చక్కఁగ వచ్చిన జాడగాఁ జనుమ"ని తాను సారంగ ధరునితో చెప్పితి నని కల్లలాడెను.

7. వ్రాసిన చిత్ర రూపముల లీల (60) నిశ్చలముగా నని అర్థము,

చిత్రాంగి సారంగధరునిపై మోపిన నేరమును గూర్చి మంత్రి బంధు జనుల, యాప్తుల, దొరల యభిప్రాయములను రాజు తెలిసి కొనదల వారినందరిని కొలువు కూటమునకు రాబనిచెను. అప్పుడు వారు "బయలు వ్రాసి చిత్రి రూపముల లీల బలుకక మోములు వంచుకొని" యుండిరి. వారి నిశ్చేష్ట నిది సూచించును. చిత్రమెంత కళాత్మకముగా నున్నను, దానికి ప్రాణముండద చలనమంతకన్న నుండదు. సర్వావయవములు దానిలో చిత్రింపబడిన నిరెండున కొఱతగానే యుండును. కొలువు కూటమున నున్న వారందరు నిట్లే యుండిరన దీని భావము.

8. వేలు ముక్కున నిడి వెఱగందుట (62) గతించిన దానికి చకితుడగుట

సారంగధరుడు నిర్దోషియని మతిమంతుడను మంత్రి చెప్పగా రాజ మహేంద్రుడు దిక్కుతోచని స్థితిలో "వేలు ముక్కున నిడి వెఱగంది" యుండెను.

"వెఱగుపడి యుండుట" వ్రేలు ముక్కుపై నిడుట ద్వారా సూచితము.

9. చచ్చిన చావయ్యెసరి వారి లోన (66) బంధువర్గములో ఘోరావమానమును పొందవలసి వచ్చెనని దుఃఖించుట

రాజమహేంద్రుని యాజ్ఞయేరకు మంత్రులు చిత్రాంగి కడకేగి సారంగ ధరుడామెను బలాత్కరించిన మాట నిజమేనా? యని యడుగగా నామె యేద్చుచు రాజును జ్ఞప్తికి దెచ్చుకొనెను.

"దలపట్టి నన్నేల దంపెదో రాజ
రచ్చల కెక్కించి రట్టు చేసెదవు
చచ్చిన చావయ్యె సరివారిలోన" నని విలపించెను.

"ఆ చావు సావదగు నన్నీచునకు" నని గాంధారి పొలికలనిలో నవిన పలుకు లిక్కడ స్మరింపదగినవి. (స్త్రీ పర్వము 1-161)

"బ్రదికిన బ్రదుకు" కన్నట్టే చచ్చిన చావు కూడ సిద్ధించినది. ఇచ్చట పొలికలనిలో గాంధారి భీముల మధ్య సంభాషణ స్మరింపదగినవి. దుశ్శాసనుని దుచ్చేష్టలను భీముడు గాంధారి దృష్టికి కొనిరాగా నామె "ఆ చావు సావదగు నన్నీచునకు' నని తీర్పు చెప్పెను. చిత్రాంగి సరి వారి యెదుట తనకు ఘోర పరాభవము జరుగునుండెనని భావించి యట్లనెను.

10. పురపురఁ బొక్కు :- (71) మిక్కిలి దుఃఖించు

రాజమహేంద్రుడు సారంగధరుని కరపాద ఖండనము చేయ నిశ్చయించెను. ఈ వార్త వినిన తోడనే రత్నాంగి సారంగధరుని కడకేగి 'సొంపేది యున్న పుత్ర రత్నముఁ జూచి పురపురఁ బొక్కి.......... ముందలయును మొగంబును మోదు కొనుచుఁ గొడుకుపైఁబడి' యేడ్వసాగెను.

'పురపుర' యను ధ్వన్యనుకరణము శోకాన్ని తీవ్రతను తెలియ జేయును.

11. కీళ్లు తప్పిన బొమ్మ (75) "ఆలంబన లేక యాశ్రయమును కోల్పోయిన" దని యర్థము.

తలవరులు కరపాద ఖండనము చేయగా సారంగధరుడు కీళ్లు తప్పిన బొమ్మ చందంబున" నేల గూలెను. కరపాదము లతని శరీరమున కాలంబన ముగా నుండెను. అవి తొలగుట వలన నతని శరీరము నేలకు వ్రాలెను. సంకుసాల నృసింహ కవి 'కీలెడలిన జంత్రి" మని ప్రయోగించెను. (కవి.క. 2-107)

12. బుడి బుళ్లపోవుట (79) గునగున లాడుట యని యర్థము, 'చెవులు కొఱికి కొనుట'

దవళ చంద్రుడను రాజు తన వేశ్యా గృహమున నితరుని పాదదశలు కనబడగా రాజు దీనిని గూర్చి కొలువు కూటములో మంతనములు జరిపెను. అప్పుడు కొలువులోని మంత్రులు, పని ముఖంబుల వారు, రాజు బంధువులు బుధులు 'ముడిగి యొండొరుల మోములు చూచి కొనుచు బుడు బుళ్లటో' యిరి.

పాల్కురికి సోమనాథుడు, భైరవ కవి "బుడి బుళ్ల పోవు" అని టనన, (5-193, 7-5 వం.) (శ్రీరం, 5-1052) లలో ప్రయోగించిరి. మొనఃపూరితమైన యేడ్పులను బుడి బుడి యేడ్పులందురు.

13. పుడమి నంగుష్ఠాగ్రమున వ్రాయు (79) దిక్కుతోచని స్థితిలో నుండు

అన్యుల పాద రక్షలిట కెట్లువచ్చెనని ధవళ చంద్రుడు తన వేశ్యను గద్దించి యడుగగా నామె "యొండొరు లేక పుడమి నంగుష్ఠాగ్రమున వ్రాయు చుండె "ను.

సిగ్గుతోను, దిక్కులోచని స్థితిలోను ముఖ్యముగా స్త్రీలు తమ పాదాంగుష్ఠమున నేల వ్రాయుదురు.

14. పదివేలు చెప్పుట (109) 'ఎన్ని చెప్పినను' అనియర్థము

చౌరంగి గోపాలునికి దీక్షనొసగ నందులకు మీననాథుడు కోపించెను. అంతట చౌరంగి తన తప్పును క్షమింపుమని యతనిని (గురువగు మీననాథుని) పరిపరి విధముల ప్రార్థించెను. మీన నాథుడు చౌరంగితో-

"చెదరక నీ వొనర్చిన కల్లతనము
పదివేలు చెప్పిన పాయదుల్లమున" నని నొక్కి చెప్పెను.

నూరు చెప్పిన నని కొందరనగా, పదివేలు చెప్పిన నని కొందరు వ్యవహరింతురు. ఇట్లు చెప్పట కేదే నొక పెద్ద సంఖ్య నాశ్రయించుట పరిపాటి. 'వెలపకు మోటమూరి పదివేల విధంబుల నైన నిన్నునే మఱవ' నని శ్రీనాథుని ప్రయోగము (భీమ ఖండము 2-156)

. కడుపును బిసుకుచు (142) మిక్కిలి కలత చెంది యుండుట కిది చిహ్నము

వంచక పురోహితుడు రాకుమారిని వలచి యామె నెట్లైనను పొంద రెనని తలంచి యామె సౌందర్యమును స్మరణకు తెచ్చుకొని నొక రాజునకు ట్టియుండిన యెడల ఆ రాకుమారి పాణిగ్రహణ భాగ్యము తనకు లభించెడిదని లచెను. అతడట్లు తనలో తాను తర్కించు కొనుచు

"చెడితిరా యిక నేమి సేయుదు ననుచు
గడుపును బిసుకుచుఁగట కట" యని వాపోయెను.

ిందరు నెత్తి గీరుకొనుట ద్వారా తామేదో యపరాధమొనరించి యుండుటను హూచింతురు. రాజు కడుపులో పుట్టుట తనచేతిలోనిది కాకపోయినను జరిగిన గానికి 'కడుపును బిసుకు' కొనుట ద్వారా వంచక పురోహితుడు తన దుఃఖమును వ్యక్తీకరి చెను.

16. మీరాజ్యమొక గచ్చకాయ (153) ఏమియు విలువ లేనిదని యర్థము

వంచక పురోహితుడు మంటపములోనున్న యెలుగును రాకుమారి యని తలంచి యామెతో తన ఘనతను గూర్చి యెన్నో విధముల శ్లాఘించెను. తాను ధనసంపాదనలో కూడ నారితేరిన వాడనని చెప్పుచు

"ఊహింప మీ రాజ్యమొక గచ్చకాయ" యనెను.

ఇట 'గచ్చకాయ' యనగా నొక గడ్డిపోచ, చిల్లిగవ్వ యనికూడ అర్థము. గచ్చకాయలా కాలమున నూరకనే లభించు చుండెను కాబోలు; వానిని వెల పెట్టి యెవ్వరును కొని యున్నట్లు గోచరింపదు. అవి యడవిలో సులభముగా లభించు చుండెను. అందువలన గచ్చకాయ కెట్టి విలువ లేకుండెను.

17. తలల వంచుట (260) మిక్కిలి బాధపడుట

సౌరాష్ట్రాధిపతి గోరక్షుని చంపవలెనని తలంచి యావిషయమును మంత్రులకు తెలుపగా వారు మిక్కిలి బాధపడుచు నొండొరుల మొగంబుల చూచి తలల వంచిరి".

18. వినియు వినని చెవుల్ చేసి (260) పెడచెవిని బెట్టి యని అర్థము

గోరక్షుడు ప్రదర్శించిన స్త్రీ వశీకరణ విద్యను గాంచి సౌరాష్ట్ర దేశాధిపతి మత్సర పూరితుడై అతడు బ్రతికి యుండిన నెవ్వని ప్రియభామినైన, నెలమి రప్పించి నిజేచ్ఛ (గ్రీడింప గలడని) యాతని నెటులైనను చంపవలెనని తన మంత్రులతో నాలోచింపగా, వారు రాజుతో నీవే తొలుత ప్రార్థించి, యతనిని కొనితెచ్చి నిష్కారణముగా నాయోగిపై వైరము పూనుట తగదని చెప్పగా రాజు వారి మాటలను వినియు వినని చెవుల్ చేసె''ను. చెవిలోనికి మాటదూరిన నది చెవికెక్కకపోయిన యెడల వినినియట్లే భావింతురు. దీనినికవులు 'వినియు వినని చెవులు చేయుటగా' వ్యవహరించిరి. చెవులు వినుచున్నను మనసు పరధ్యానముగా నుండును. అట్లే కన్నులు చూచుచున్నను మనసు పరధ్యానముగా నుండును. చెవులు కన్నులు మనసుతోనేకము కానప్పుడది వినియు విననట్లే, కనియు కననట్లే.

9. చిలుకల కొలికి నీచిగురు వాతెరయు
నల బింబ ఫలములు నసుఁగు వియ్యములు (55) దగ్గరి 'బంధువులు'

0. ప్రసవ సుగంధి నీ బాహువల్లికలు
బిస కాండములు నొక్క పేగు బందుగులు (55) 'ఆత్మీయులు'

1. వనిత నీజిగిమించు వలుద పాలిండ్లు
నొనర జక్కవలును నొక గూటి పిల్లలు (55) 'తోబుట్టువులు'

. బాలకి నీపాద పల్లవంబులును
నేల కెందమ్ములు నెత్తురుఁ బొత్తు (55) రక్తబంధువులు'

మోగవైచిత్రి :-

అప్రసిద్ధ రూపకల్పన :-

కన్నుల పండువు (40, 174) అనునది ప్రసిద్ధము. కాని దాని న్యమున నేమో వీనుల పండువు (8) అని ప్రయోగించబడినది. వీనుల దు (17) అనునది ప్రసిద్ధము. వీనుల కింపు (35) అను ప్రయోగమును ను.

2. మూలార్థమున పదముల వాడుక :-

1. దివసము (33, 106, 204, 205, 265) నేడు అశుభార్థమున వాడబడు నీపదము సంస్కృతార్థమున ప్రయోగింపబడినది. 'దినము' (205, 248, 263, 268)

2. చీర (73, 188) వస్త్ర సామాన్య వాచిగా ప్రాచీనార్థము. నేడు స్త్రీలు ధరించు వస్త్రమునకే పరిమితము.*

విలక్షణ పద ప్రయోగములు :-

1. సుదకొమ్ములు (9) సుదగొమ్ము (102) 'కొమ్మ కొన' అని అర్థము.
2. కట్టు వగ్గంబులు (35 కట్టుకొను బట్టలు
3. అచలించు (52 ఉత్సహించు
4 సాకసాకలు (68, 195) జాడ
5. నింట (81) వెల్లువ
6. పాదలి ముందదీడు (148 — పొదలి = అధముడు, నీచుట
7. అహికంటులు (153) అహికములు
   (నిఘంటువులు 'అహకము' అని కలదు 'ఆయకము' అని యూహా తరము. అహకము = కుదువ బెట్టు, తాకట్టుబెట్టు అని అర్థము.)
8. పతారము (183) నగరు లోపలి భాగము ('పటారము' అని శబ్ద రత్నాకరమున గలదు. (పుట 690)
9. అపసడి (165) అపనింద

---

* ఎ స్టడీ ఆఫ్ తెలుగు సెమాంటిక్స్ — ఆచార్య జి.యన్. రెడ్డి శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయము, తిరుపతి. 1966 (పుట 99)

10. ఊలపూల గుడుసు (146,*
11. బొతళించు (156)
12. నట్టక నడుచేయు (107)
13. పచరణ (55) నటన
14. పచరించు 25, 63, 73, 78, 161, 181, 222, 230, 252, 267)
15. అతి సంతసించి (105)
16. కరఅత్తి (150, 153, 240, 275)
17. తీగ తెంచుట (187) సంతాన తంతుచ్ఛేదము
18. కెకరించు (49) కేకరింపుచును (161)
19. నగ్గన (137) నగ్గడ వాడు (267)
20. గరగవాడు (266)
21. గామిడి (158)
22. ఛంజిల్ల (182)
23. వయ్యాళి (182) 'వాహ్యాళి'
24 చరియలు (212) నాథ గురువుల గీతములు
25. పూంవు (268). ఇది 'పూవు' అన్న వ్యావహారిక ప్రయోగము కావచ్చునని.

---

* ఈ శబ్దముల ప్రయోగమున నవనాథ చరిత్ర యొకటియే యాధారముగా నిఘంటుకారులు గ్రహించినారని శ్రీ నిడదవోలు వెంకటరావు గారు వ్రాసిరి. (నవనాథ చరిత్ర - ఆంధ్ర సాహిత్య పరిషత్పత్త్రిక, ఈశ్వర, సంపుటము 26, సంచిక 6, పుట 308).

: సమాప్తం :

సంకేత పద సూచిక

. హ. వ.	....	ఉత్తర హరి వంశము.
వి. క.	....	కవి కర్ణ రసాయనము.
ావ్యాలం.	....	కావ్యాలంకార చూడామణి.
ు. సం.	....	కుమార సంభవము.
ా. ప్ర. లీ.	....	చామరస ప్రభులింగ లీల.
ా.	... .	డాక్టర్.
దశరూ.	... .	దశరూపకమ్.
ది. వా.	....	ద్విపద వాఙ్మయము.
దీక్షా.	....	దీక్షా ప్రకరణము.
నవ. చ.	... .	నవనాథ చరిత్రము.
పం. చ.	....	పండితారాధ్య చరిత్ర.
పి. ప్ర. లీల.	....	పిడుపర్తి సోమన ప్రభులింగ లీల.
బసవ.	....	బసవ పురాణము.
భోజ.	....	భోజరాజీయము.
మను.	....	మను చరిత్ర.
విక్ర. చ.	....	విక్రమార్క చరిత్రము.
శ్రీరం.	... .	శ్రీరంగ మహాత్మ్యము.
సం.	....	సంపాదకుడు.
సా. చ.	....	సారంగధర చరిత్ర.
హర.	....	హర విలాసము.
హరి.	....	హరిశ్చంద్రోపాఖ్యానము.



శారద ప్రింటింగ్ ప్రెస్, కమలానగర్, అనంతపురం.